GOVERNMENT OF TAMIL NADU

పన్నెండవ తరగతి

HIGHER SECONDARY SECOND YEAR

అర్థశాస్త్రము

ECONOMICS

TELUGU MEDIUM

Department of School Education

Untouchability is Inhuman and a Crime

12th_Economics_Telugu_Medium_Index_0.indd 1 10-03-2023 11:21:10

Government of Tamil Nadu

First Edition - 2021

Revised Edition - 2022, 2023

Reprint - 2024

(Published under New Syllabus)

Content Creation

State Council of Educational
Research and Training
© SCERT 2021

Printing & Publishing

Tamil NaduTextbook and Educational
Services Corporation

12th_Economics_Telugu_Medium_Index_0.indd 2 10-03-2023 11:21:10

HOW TO USE THE BOOK

Chapter content	It presents a complete overview of the chapter
Introduction	Summary of the presentation in every chapter
Objectives	Goals to transform the class room processes into learner centric with a list of bench marks
Think and Do	Amazing facts and rhetorical questions to lead students to economic inquiries
Boxes	Additional inputs to the content is provided
Activity	Directions are provided to students to conduct activities in order to explore and enrich the concept.
ZNYP5	To motivate the students to further explore and enrich the concept
ICT	The use of ICT for improving the teaching – learning skills is given
Schedules	Give the values derived from functions which are graphed in the diagrams
Concept Diagrams	Conceptual diagrams that depict relationships between concepts to enable students to learn the content schematically.
Figures	To illustrate the situations.
Glossary	Explanation of scientific terms
Model Question Papers	Evaluation
References	List of related books for further details of the topic
Web links	List of digital resources

12th_Economics_Telugu_Medium_Index_0.indd 3 10-03-2023 11:21:11

12th_Economics_Telugu_Medium_Index_0.indd 4

CAREER GUIDANCE

CAREER PROSPECTS IN ECONOMICS

The career prospects for economics graduates are many. Numerous fields are waiting for economic graduates both in public as well as private sectors. In the government sector, one may try for Indian Economic Services, jobs in Reserve Bank of India, PSUs and other public sector banks. All these jobs have wonderful career options. These jobs give social prestige along with financial stability. Private sector also offers jobs for economic graduates in the fields like private banks, MNCs, BPOs, KPOs, Business journals and newspapers. A good opportunity is also waiting for economic students in higher education. One can pursue Ph.D. in economics to enter into the field of teaching in schools, colleges and universities and research in hundreds of Research Institutes and funding agencies – national & international.

One makes a successful career as a Corporate Lawyer after BA in economics followed by LLB. BA in economics and MBA placed one at a better position in the private sector. Economic Journalism is another shining area for job perspective.

FAMOUS UNIVERSITIES AND COLLEGES OFFERING ECONOMICS

There are many institutes, colleges and universities that have economics in its BA, MA and Ph.D. level courses. Here are the lists of institutions offering economics. One can easily see other information related with the respective universities/colleges/institutes with their given website.

Delhi School of Economics www.econdse.org	**Sri Ram College of Commerce** www.srcc.edu	**University of Delhi, South Campus** www.south.du.ac.in	**University of Agriculture Science** www.uasbangalore.edu.in
Jawaharlal Nehru University, Delhi www.jnu.ac.in	**St. Stephen College, Delhi** www.ststephens.edu	**University of Bombay** www.mu.ac.in	**Ravenshaw University, Cuttack** www. ravenshawuniversity.ac.in
IIT Kanpur www.jnu.ac.in	**Madras School of Economics** www.mse.ac.in	**BITS –Pilani** www.bits-pilani.ac.in	**Gokhale Institute of Economics & Politics, Pune** www.gipe.ac.in
IIT Madras https://www.iitm.ac.in	**Presidency College, Kolkata** www.presiuniv.ac.in	**Indian Statistical Institute, Kolkata Bangalore** www. isical.ac.in	**Symbiosis School of Economics** www.sse.ac.in
Banaras Hindu University www.bhu.ac.in	**University of Hyderabad** www.uohyd.ernet.in	**IGIDR-Mumbai** www.igidr.ac.in	**Centre for Development Studies Thiruvananthapuram** www.cds.edu

For world recognised institution in the field of economics, everybody wishes to join London School of Economics

10-03-2023 11:21:13

12th_Economics_Telugu_Medium_Index_0.indd 5

Jobs in Economics Field

An array of employment opportunities is available in economics field. Meritorious candidates can get excellent job opportunities after successfully completing their BA or MA in economics.

Government Sectors

Economics graduates can get prestigious jobs in the government sectors like

- **Indian Civil Services**
- **Indian Economic Services**
- **Reserve Bank of India**
- **National Sample Survey**
- **Ministry of Economic Affairs**
- **Planning Board**
- **Planning Commission (State & Central)**
- **National Council for Applied Economic Research and**
- **National Institute of Public Finance and Policy.**

Other than Government Sectors

Job opportunities are also waiting in the private sectors, NGOs and International Aid Agencies. The firms like World Bank, Asian Development Bank, IMF, and other Development Banks, Aid agencies, Financial Consultancy firms are hiring the economic graduates for their various positions. One can assume in these organisations as economist, economic advisor, executive, analyst, consultant, researcher, financial analyst, business analyst, economic research analyst and stock market analyst. As far as salary is concerned, lots of candidates are hired through campus placement. The average salary is Rs. 4 to 8 lakh per annum. But for the deserving candidates, the field opens plethora of options and remuneration is also beyond expectation. The filed like accountancy, actuarial, banking, insurance also open many jobs opportunities.

Economics Employment Opportunities

The various fields are offering better job opportunity after passing BA or MA in economics. Some of the high demand sectors are given below where job prospects are huge.

CAREERS FOR AN ECONOMIST			
Banking and Finance	**Government and Public Sector**	**Education and Communications**	**Business**
Commodities Broker	Claims Examiner	Professor	Market Research Analyst
Bank Management Trainee	Foreign Trade analyst	Technical Writer	Retail Buyer
Financial Analyst	Tax Auditor	Journalist/Columnist	Staff Training and Development Specialist
Economic Forecaster	Public Administrator	Teacher	Insurance Underwriting Trainee
Investment Banker	Legislative Assistant	Higher Education, Administration	Management Consultant
Loan Counsellor	Regional/Urban Planner	Educational Television Advisor	Strategic Planner
Securities Analyst	Financial Planner	Information Analyst	Business Administrator

10-03-2023 11:21:13

విషయసూచిక

అర్థశాస్త్రము

అధ్యాయములు	పాఠ్యశీర్షిక	పుట సంఖ్య	నెల
అధ్యాయము 1	స్థూల ఆర్థికశాస్త్రం పరిచయం	1	జూన్
అధ్యాయము 2	జాతీయ ఆదాయము	19	జూన్
అధ్యాయము 3	ఆదాయము మరియు ఉద్యోగిత సిద్ధాంతాలు	38	జూన్
అధ్యాయము 4	వినియోగ మరియు పెట్టుబడి విధులు	53	జూలై
అధ్యాయము 5	ద్రవ్య ఆర్థికశాస్త్రము	77	జూలై
మొదటి కాలావధి పరీక్ష 1 నుండి 5 అధ్యాయాలు			
అధ్యాయము 6	బ్యాంకింగ్	96	ఆగస్టు
అధ్యాయము 7	అంతర్జాతీయ ఆర్థికశాస్త్రము	126	ఆగస్టు
అధ్యాయము 8	అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు	155	సెప్టెంబరు
త్రైమాసిక పరీక్ష 1 నుండి 8 అధ్యాయాలు			
అధ్యాయము 9	కోశ అర్థశాస్త్రము	177	అక్టోబరు
అధ్యాయము 10	పర్యావరణ ఆర్థికశాస్త్రము	213	అక్టోబరు
అధ్యాయము 11	ఆర్థిక అభివృద్ధి మరియు ప్రణాళిక రచన	239	నవంబరు
రెండవ కాలావధి పరీక్ష 9 నుండి 11 అధ్యాయాలు			
అధ్యాయము 12	గణాంక పద్ధతులు మరియు ఆర్థిక కొలతల పరిచయం	260	నవంబరు

4HRF3

అంతర్జాల పుస్తకము

JVZA5

మూల్యాంకనము

12th_Economics_Telugu_Medium_Index_0.indd 6 10-03-2023 11:21:13

అధ్యాయము

1

స్థూల ఆర్థికశాస్త్రం పరిచయం
(Introduction to Macro Economics)

"స్థూల ఆర్థిక శాస్త్రం అనునది వాస్తవాలు మరియు సిద్ధాంతాలను సమైక్యపరచుటయే'.

– డోర్స్ బుష్, ఫిషర్ మరియు స్టార్ట్

అభ్యసన లక్ష్యాలు

1. స్థూల ఆర్థికశాస్త్రం యొక్క పరిణామం, ప్రాముఖ్యత మరియు ప్రాథమిక భావనలను స్పష్టం చేయడం మరియు
2. ఆర్థిక వ్యవస్థ యొక్క పనితీరును అర్థం చేసుకోవడం

1.1 పరిచయము (Introduction)

ఆర్థికశాస్త్రం అనే విషయం రెండు శాఖలుగా వర్గీకరించబడింది, అవి: సూక్ష్మ ఆర్థికశాస్త్రం మరియు స్థూల ఆర్థికశాస్త్రం. నార్వే దేశపు ఆర్థికవేత్త మరియు ఆర్థిక శాస్త్రాలలో మొదటి నోబెల్ బహుమతి సహ గ్రహీత అయిన రాగ్నార్ ఫ్రిన్స్ 1933లో 'మైక్రో' అనగా సూక్ష్మ అని మరియు మాక్రో అనగా 'స్థూల' అను పదములను రూపొందించెను. అయితే, స్థూల ఆర్థికశాస్త్రము ఆధునిక రూపంలో, జాన్ మేనార్డ్ కీన్స్‌తో ప్రారంభమైంది. అతని గ్రంథం "ది జనరల్ థియరీ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్, ఇంట్రెస్ట్ అండ్ మనీ" 1936లో ప్రచురించబడింది. ప్రపంచ ఆర్థిక మాంద్యకాలంలో అమ్ముడుపోని వస్తువులు మరియు నిరుద్యోగ స్థితిలో ఉండిన కార్మికులు బయటపడుట గురించి కీన్స్ వివరణ ఇచ్చెను. అందువల్ల, కీన్స్‌ను 'ఆధునిక స్థూల ఆర్థికశాస్త్ర పితామహుడి'గా భావిస్తారు.



J.M. కీన్స్
ఆధునిక ఆర్థికశాస్త్ర పితామహుడు

1.2 స్థూల ఆర్థిక శాస్త్రం యొక్క అర్థం

'మాక్రోస్' అనే గ్రీకు పదం నుండి మాక్రో(స్థూల) అను పదం ఉద్భవించింది, దీని అర్థం 'పెద్దది': స్థూల ఆర్థికశాస్త్రం మొత్తం ఆర్థిక వ్యవస్థ అధ్యయనం. మరో మాటలో చెప్పాలంటే, స్థూల ఆర్థికశాస్త్రం జాతీయ ఆదాయం, ఉపాధి మరియు

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 1 07-02-2023 13:32:44

ఉత్పత్తి వంటి మొత్తాలతో వ్యవహరిస్తుంది. స్థూల ఆర్థికశాస్త్రమును 'ఆదాయ సిద్ధాంతం' అని కూడా అంటారు.



స్థూల ఆర్థికశాస్త్రంలో పొందుపరచబడిన అంశాలు ఉపాధి, జాతీయ ఆదాయం, ద్రవ్యోల్బణం, వ్యాపార చక్రం, పేదరికం, అసమానత, సమానత్వం పెట్టుబడి మరియు పొదుపు, మూలధన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, అంతర్జాతీయ వాణిజ్యం, వాణిజ్య సమతుల్యత మరియు చెల్లింపుల నిల్వ, మార్పిడి రేటు మరియుఆర్థిక వృద్ధి.

1.3 స్థూల ఆర్థికశాస్త్రం యొక్క ప్రాముఖ్యత

ఆర్థిక వ్యవస్థ యొక్క స్థూల దృక్పథాన్ని ప్రవేశపెట్టవలసిన ప్రాముఖ్యత మరియు ఆవశ్యకత క్రింద ఇవ్వబడ్డాయి:

- తగిన వ్యూహాలను రూపొందించడానికి మరియు ఆర్థిక వ్యవస్థలో ఉన్న ప్రాథమిక సమస్యలను పరిష్కరించడానికి మొత్తం స్థాయిలో ఆర్థిక వ్యవస్థ పనితీరును అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.
- ముందుజాగ్రత్త చర్యలను రూపొందించడానికి ఆర్థిక వ్యవస్థ యొక్క భవిష్యత్తు సమస్యలు, అవసరాలు మరియు సవాళ్ళను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.
- స్థూల ఆర్థికశాస్త్రం ఉపయోగించడానికి నమూనా వాస్తవికతకు శాస్త్రీయ పరిశోధన అవకాశాలను అందిస్తుంది.
- ఆర్థిక సూచికల యొక్క అర్థవంతమైన పోలిక మరియు విశ్లేషణ చేయడానికి స్థూల ఆర్థికశాస్త్రం సహాయపడుతుంది.
- స్థూల ఆర్థికశాస్త్రం భవిష్యత్తు గురించి మంచి అంచనా వేయడానికి మరియు ఆర్థిక సంక్షోభాలను నివారించడానికి తగిన విధానాలను రూపొందించడానికి సహాయపడుతుంది.

1.4 స్థూల ఆర్థికశాస్త్రం యొక్క పరిధి

స్థూల ఆర్థికశాస్త్రం యొక్క అధ్యయనం విస్తృత పరిధిని కలిగి ఉంది మరియు దీని ప్రధాన పరిధిని ఈ క్రింది విధంగా తెలుపవచ్చు.

- జాతీయ ఆదాయం: జాతీయ ఆదాయాన్ని కొలవడం మరియు రంగాల వారీగా దాని కూర్పు, స్థూల ఆర్థిక విశ్లేషణ యొక్క ప్రాథమిక అంశాలు, జాతీయ ఆదాయంలో ఉన్న పోకడలు మరియు దాని కూర్పు ఆర్థిక వ్యవస్థ యొక్క వృద్ధి ప్రక్రియపై దీర్ఘకాలిక అవగాహనను అందిస్తుంది.
- ద్రవ్యోల్బణం: ద్రవ్యోల్బణం సాధారణ ధరల స్థాయిలో స్థిరమైన పెరుగుదలను సూచిస్తుంది. టోకు వర్తక సూచీ, చిల్లర వర్తక సూచీ మొదలైన వివిధ ధరల సూచిక సంఖ్యలను నిర్మించడం ద్వారా సాధారణ ధర స్థాయిని అంచనా వేయడం అవసరం.
- వ్యాపార చక్రం: దాదాపు అన్ని ఆర్థిక వ్యవస్థలు వ్యాపార హెచ్చుతగ్గులు మరియు వ్యాపార చక్రాల సమస్యను ఎదుర్కొంటాయి. ఆర్థిక వ్యవస్థలో చక్రీయ కదలికలను (విస్ఫోటనము, తిరోగమనము మాంద్యం, మరియు పునరుద్ధరణ)

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 2 07-02-2023 13:32:44

సమగ్ర ఆర్థిక చరరాశుల ఆధారంగా జాగ్రత్తగా అధ్యయనం చేయాలి.

- పేదరికం మరియు నిరుద్యోగం:చాలా వనరులు గల ధనిక దేశాల ప్రధాన సమస్యలు – పేదరికం మరియు ఉపాధి లేమి. ఆర్థిక విదుద్ధమైన విషయాలలో ఇది ఒకటి. పేదరికం మరియు నిరుద్యోగం గురించి స్పష్టంగా తెలుసుకోవడం వనరుల కేటాయింపు మరియు దిద్దుబాటు చర్యలను ప్రారంభించడానికి దోహదపడుతుంది.
- ఆర్థిక వృద్ధి: ఆర్థిక వ్యవస్థ యొక్క పెరుగుదల మరియు అభివృద్ధి మరియు స్థూల విశ్లేషణ ద్వారా మాత్రమే వాటిని నిర్ణయించే కారకాలు అర్థం చేసుకోబడతాయి.
- ఆర్థిక విధానాలు: తగిన ఆర్థిక విధానాలను రూపొందించడానికి స్థూల ఆర్థికశాస్త్రం ముఖ్యమైనది. ప్రాథమిక సమస్యలను పరిష్కరించడానికి, అడ్డంకులను అధిగమించడానికి మరియు వృద్ధిని సాధించడానికి ఆర్థిక విధానాలు అవసరం .

1.5 పరిమితులు

స్థూల ఆర్థికశాస్త్రం క్రింది లోటుపాట్లను కలిగిఉన్నది.

1. ఆర్థిక వ్యవస్థను అధికంగా సాధారణీకరించే ప్రమాదం ఉంది.
2. ఇది వ్యక్తిగత యూనిట్లలో సజాతీయను ఊహిస్తుంది.
3. తప్పుడు కూర్పు కనిపిస్తుంది. ఒక వ్యక్తికి ఏది మంచిదో అది దేశానికి మంచిది కాదు మరియు దీనికి విరుద్ధంగా ఉంటుంది. మరొక సమయంలో ఒక దేశానికి మంచిది మరొక దేశానికి మంచిది కాదు.
4. ఆర్థికేతర కారకాలు ఆర్థిక కార్యకలాపాలను నిర్ణయిస్తాయి. కానీ అవి సాధారణ స్థూల ఆర్థిక పుస్తకాలలో చోటుచేసుకోవు.

1.6 ఆర్థిక వ్యవస్థ మరియు దాని రకాలు

'ఎకానమీ' అనే పదాన్ని "ప్రజలు తమ జీవనాన్ని సంపాదించే వ్యవస్థ." అని ఎ. జె. బ్రౌన్ నిర్వచించారు. ఇలా వినియోగదారుల కోరికలను తీర్చగల వస్తువులు మరియు సేవలను తయారు చేయడానికి ఉత్పత్తిదారులు మరియు కార్మికుల సహకారం ఆర్థిక వ్యవస్థ," అని జె. ఆర్. హిక్స్ నిర్వచించారు.

సంక్షిప్తంగా, ఆర్థిక కార్యకలాపాలు జరిగే ఏదైనా వ్యవస్థ లేదా ప్రాంతానికి ఆర్థిక వ్యవస్థను సూచిస్తారు. ప్రతి ఆర్థిక వ్యవస్థ దాని వ్యక్తిగత లక్షణాలు కలిగి ఉంటుంది. దీని ప్రకారం, విధులు లేదా కార్యకలాపాలుకూడా మారుతూ ఉంటాయి. ఆర్థిక వ్యవస్థ యొక్క కార్యకలాపాల ద్వారా దాని పనితీరు ప్రవాహ పటము 1 లో వివరించబడింది.

ప్రవాహ పటము 1
కార్యాకలాపాల ఆధారంగా ఆర్థిక వ్యవస్థ యొక్క పనితీరు



ఆర్థిక వ్యవస్థలోని ప్రాథమిక ఆర్థిక కార్యకలాపాలు ఉత్పత్తి మరియు వినియోగం. ఈ రెండు కార్యకలాపాలకు అనేక ఇతర కార్యకలాపాలు మద్దతు ఇస్తున్నాయి. ఈ కార్యకలాపాల యొక్క అంతిమ లక్ష్యం వృద్ధిని సాధించడమే. 'మార్పిడి కార్యాచరణ' ఉత్పత్తి మరియు వినియోగ

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 3 07-02-2023 13:32:44

కార్యకలాపాలకు మద్దతు ఇస్తుంది. ఈ కార్యకలాపాలు అనేక ఆర్థిక మరియు ఆర్థికేతర కార్యకలాపాల ద్వారా ప్రభావితమవుతాయి. రవాణా, బ్యాంకింగ్, ప్రకటనలు, ప్రణాళిక, ప్రభుత్వ విధానం మరియు ఇతరమైనవి ప్రధాన ఆర్థిక కార్యకలాపాలు ప్రధాన ఆర్థికేతర కార్యకలాపాలు పర్యావరణం, ఆరోగ్యం, విద్య, వినోదం, పాలన, నిబంధనలు మొదలైనది. ఈ సహాయక కార్యకలాపాలతో పాటు, దిగుమతి, ఎగుమతి, అంతర్జాతీయ సంబంధాలు, వలస, ఇమ్మిగ్రేషన్, విదేశీ పెట్టుబడులు, విదేశీ మారక ద్రవ్య ఆదాయలు వంటి ఇతర ఆర్థిక వ్యవస్థల నుండి బాహ్య కార్యకలాపాలు కూడా మొత్తం ఆర్థిక వ్యవస్థ పనితీరును ప్రభావితం చేస్తాయి.

ఆర్థిక వ్యవస్థలను వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు.

1. **అభివృద్ధి స్థితి:** అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందబోతున్న, అభివృద్ధి చెందని మరియు ఆణివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు.
2. **కార్యకలాపాల వ్యవస్థ:** పెట్టుబడిదారీ, సామ్యవాద మరియు మిశ్రమ ఆర్థిక వ్యవస్థలు.
3. **కార్యకలాపాల స్థాయి:** చిన్న మరియు పెద్ద ఆర్థిక వ్యవస్థలు.
4. **పనితీరు యొక్క స్వభావం:** స్థిర మరియు చలనశీల ఆర్థిక వ్యవస్థలు.
5. **కార్యాచరణ యొక్క స్వభావం:** మూసిన మరియు తెరచిన ఆర్థిక వ్యవస్థ.
6. **అభివృద్ధి యొక్క స్వభావం:** సాంప్రదాయ ఆధునిక ఆర్థిక వ్యవస్థలు.
7. **జాతీయ ఆదాయ స్థాయి:** తక్కువ ఆదాయం, మధ్య ఆదాయం మరియు అధిక ఆదాయ ఆర్థిక వ్యవస్థలు

1.7 ఆర్థిక వ్యవస్థలు

VYR0A

ఆర్థిక వ్యవస్థలు అంటే ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలను నిర్వహించడానికి వ్యక్తులు మరియు సంస్థలు కలిసి అనుసంధానించబడిన విధానాన్ని సూచిస్తుంది. సమాజంలోని అవసరాలను తీర్చడానికి ఆర్థిక కార్యకలాపాలు చేసే పద్ధతి ఇది. ఆర్థిక వ్యవస్థలలో మూడు ప్రధాన రకాలు ఉన్నాయి. అవి:

1. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ (కేపిటలిజం),
2. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ (సోషలిజం)
3. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ (మిక్సిడిజం)

ప్రపంచీకరణ

అంతర్జాతీయ వాణిజ్యం ద్వారా దేశాలను కలిపే మరియు ప్రపంచ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకునే ప్రపంచీకరణ యొక్క క్రొత్త మార్కెట్ భావజాలాన్ని సూచించడానికి మన్‌ఫ్రెడ్‌డిస్టీగర్ (2002) ఈ పదాన్ని రూపొందించారు. ఈ భావజాలాన్ని 'విస్తరించిన పెట్టుబడిదారీ విధానం' అని కూడా అంటారు.

పెట్టుబడిదారీ విధానం మరియు సామ్యవాదం రెండు విపరీతమైనవి మరియు విరుద్ధమైన విధానాలు. పెట్టుబడిదారీ విధానంలో, ఉత్పత్తి సాధనాల యొక్క పూర్తి స్వేచ్ఛ మరియు ప్రైవేట్ యాజమాన్యం ఉంది. సామ్యవాదంలో, ప్రైవేటుకు స్వేచ్ఛ లేదు మరియు ఉత్పత్తి సాధనాల యొక్క ప్రజా యాజమాన్యం ఉంది. మిశ్రమవాదం పెట్టుబడిదారీ విధానం మరియు సామ్యవాదం యొక్క సహజీవనాన్ని సూచిస్తుంది. వివిధ ఆర్థిక వ్యవస్థల యొక్క లక్షణాలు, లాభాలు మరియు లోపాలు క్రింద చర్చించబడ్డాయి'.



12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 4 07-02-2023 13:32:44

1.7.1 పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ

అడమ్ స్మిత్ 'పెట్టుబడిదారీ పితామహుడు'గా కీర్తింపబడుతున్నాడు పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను స్వేచ్ఛా ఆర్థిక వ్యవస్థ (లాస్సెజ్ ఫెయిర్, లాటిన్లో స్వేచ్ఛా వాణిజ్యము) లేదా మార్కెట్ ఆర్థిక వ్యవస్థ అని పిలుస్తారు. ఇక్కడ ప్రభుత్వ పాత్ర కనిష్టంగా ఉంటుంది మరియు మార్కెట్ ఆర్థిక కార్యకలాపాలను నిర్ణయిస్తుంది.



పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలు ప్రైవేటు యాజమాన్యంలో ఉంటాయి. తయారీదారులు లాభాల ఉద్దేశ్యంతో వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేస్తారు. ప్రైవేట్ వ్యక్తికి ఏదైనా వృత్తిని చేపట్టడానికి మరియు ఏదైనా నైపుణ్యాన్ని పెంపొందించే స్వేచ్ఛ ఉంది. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలకు యుఎస్ఎ, పశ్చిమ జర్మనీ, ఆస్ట్రేలియా మరియు జపాన్ ఉత్తమ ఉదాహరణలు. ఏదేమైనా, మార్కెట్ శక్తుల నుండి అణగదొక్కబడిన ప్రజలను రక్షించడానికి వారు పెద్ద సాంఘిక సంక్షేమ చర్యలను చేపట్టారు.

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ యొక్క లక్షణాలు

1. **ఆస్తి యొక్క వ్యక్తిగత యాజమాన్యం మరియు వారసత్వ చట్టం:** పెట్టుబడిదారీ విధానం యొక్క ప్రాథమిక లక్షణాలు ఏమిటంటే భూమి, మూలధనం, యంత్రాలు, గనులు మొదలైన అన్ని వనరులు ప్రైవేట్ వ్యక్తుల సొంతం. యజమాని తన ఇష్టానికి అనుగుణంగా ఈ వనరులను కలిగి ఉండటానికి, ఉంచడానికి, అమ్మడానికి లేదా ఉపయోగించుకునే హక్కు ఉంది. ఆస్తిని మరణం తరువాత వారసులకు బదిలీ చేయవచ్చు.

2. **ఎంపిక మరియు సంస్థ యొక్క స్వేచ్ఛ:** ప్రతి వ్యక్తి ఏ ప్రదేశంలోనైనా ఏదైనా వృత్తి లేదా వాణిజ్యాన్ని నిర్వహించడానికి మరియు ఏదైనా వస్తువును ఉత్పత్తి చేయడానికి స్వేచ్ఛ ఉంది. అదేవిధంగా, వినియోగదారులు తమకు నచ్చిన వస్తువును కొనడానికి స్వేచ్ఛ ఉంది.

3. **లాభం ఉద్దేశ్యం :** పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో అన్ని ఆర్థిక– కార్యకలాపాల వెనుక లాభం చోదక శక్తి. ప్రతి వ్యక్తి మరియు సంస్థ అధిక లాభాలను నిర్ధారించే వస్తువులను మాత్రమే ఉత్పత్తి చేస్తాయి. అభివృద్ధి చెందిన సాంకేతికత కార్మిక విభజన, ప్రత్యేక శ్రద్ధ వంటివి అనుసరింపబడును. 'లాభాలను పెంచడం' పెట్టుబడిదారీ విధానంలో నిర్మాతకు ఒక బంగారు నియమం.

4. **స్వేచ్ఛా పోటీ:** ఉత్పత్తి మరియు కారకాల మార్కెట్ రెండింటిలో స్వేచ్ఛా పోటీ ఉంది. ప్రభుత్వం లేదా ఏదైనా అధికార వర్గం సంస్థలను మార్కెట్లో కొనుగోలు మరియు విక్రయములను నిరోధించలేవు. కొనుగోలుదారులు మరియు అమ్మకందారుల మధ్య పోటీ ఉంటుంది.

5. **ధరల విధానం:** ధరల విధానం ఏదైనా పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థకు గుండెలాంటిది. అన్ని ఆర్థిక కార్యకలాపాలు ధర విధానం ద్వారా నియంత్రించబడతాయి. అనగా గిరాకి మరియు సరఫరా మార్కెట్ శక్తులు నియంత్రించును.

6. **ప్రభుత్వ పాత్ర:** ధరల విధానం ఆర్థిక కార్యకలాపాలను నియంత్రిస్తున్నందున, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వానికి పరిమిత పాత్ర మాత్రమే ఉంటుంది. రక్షణ, ప్రజారోగ్యం, విద్య మొదలైన ప్రాథమిక సేవలను ప్రభుత్వం అందిస్తుంది.

7. **ఆదాయ అసమానతలు:** పెట్టుబడిదారీ సమాజం ఆస్తి కలిగి ఉన్నవారు మరియు ఆస్తి లేనివారు అను రెండు తరగతులుగా విభజించబడింది. దీని ఫలితముగా ధనికులు ఇంకనూ ధనవంతులుగా, పేదవారు పేదవారిగానే ఉన్నారు. ఇక్కడ, ఆర్థిక అసమానత పెరుగుతూనే ఉంది.

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 5 07-02-2023 13:32:44

పెట్టుబడిదారీ విధానం యొక్క లాభాలు

1. **స్వయం చాలక పని:** ప్రభుత్వ జోక్యం లేకుండా, ఆర్థిక వ్యవస్థ స్వయం చాలకంగా పని చేస్తుంది.
2. **వనరుల సమర్థవంతమైన ఉపయోగం:** అన్ని వనరులు వాంఛనీయ ఉపయోగంలోకి వస్తాయి.
3. **సమర్థతకు ప్రోత్సాహకాలు:** కష్టపడి పని చేయుటను ప్రోత్సహించబడుతుంది. మరియు వ్యవస్థాపకులు ఎక్కువ సామర్థ్యం కోసం ఎక్కువ లాభం పొందుతారు.
4. **అర్థిక పురోగతి:** పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలలో ఉత్పత్తి మరియు ఉత్పాదకత స్థాయిలు చాలా ఎక్కువ.
5. **వినియోగదారుల సార్వభౌమాధికారం:** అన్ని ఉత్పత్తి కార్యకలాపాల ముఖ్య ఉద్దేశం వినియోగదారులను సంతృప్తి పరచడమే. వినియోగదారుల అవసరాలే ఏమి ఉత్పత్తి చేయాలనే అంశాన్ని నిర్ణయించును. వీరు సార్వభౌమాధికారమును కలిగియున్నారు.
6. **మూలధన నిర్మాణం యొక్క అధిక రేట్లు:** పొదుపు మరియు పెట్టుబడి పెరుగుదల మూలధన నిర్మాణం యొక్క అధిక రేట్లకు దారితీస్తుంది.
7. **క్రొత్త సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి:** లాభం లక్ష్యంగా ఉన్నందున, ఉత్పత్తిదారులు క్రొత్త సాంకేతిక పరిజ్ఞానంపై పెట్టుబడులు పెట్టి నాణ్యమైన వస్తువులను ఉత్పత్తి చేస్తారు.

పెట్టుబడిదారీ విధానం యొక్క లోపాలు:

1. **సంపద మరియు ఆదాయాలపై ఏకాగ్రత:** పెట్టుబడిదారీ విధానం కొందరి చేతుల్లో సంపద మరియు ఆదాయాన్ని కేంద్రీకరించడానికి కారణమవుతుంది. తద్వారా ఆదాయ అసమానతలు పెరుగుతాయి.
2. **వనరుల వృధా:** పోటీ ప్రకటనలు మరియు ఉత్పత్తుల నకిలీ ఉత్పత్తుల వలన పెద్ద మొత్తంలో వనరులు వృధా అవుతాయి.
3. **వర్గ పోరాటం:** సమాజాన్ని పెట్టుబడిదారీగా, కార్మికులుగా విభజిస్తున్నందున పెట్టుబడిదారీ విధానం వర్గ పోరాటానికి దారితీస్తుంది.
4. **వ్యాపార చక్రం:** స్వేచ్ఛా మార్కెట్ వ్యవస్థ తరచుగా హింసాత్మక ఆర్థిక హెచ్చుతగ్గులు మరియు సంక్షోభాలకు దారితీస్తుంది.
5. **అవసరం లేని వస్తువుల ఉత్పత్తి:** లాభం పొందే అవకాశం ఉంటే హానికరమైన వస్తువులు కూడా ఉత్పత్తి అవుతాయి.

1.7.2 సామ్యవాద ఆర్థిక వ్యవస్థ (సోషలిజం)

సామ్యవాదము యొక్క పితామహుడు కార్ల్‌మార్క్స్. సామ్యవాదము, మొత్తం ప్రణాళిక వ్యవస్థ ప్రజా యాజమాన్యం మరియు ఆర్థిక కార్యకలాపాలపై ప్రభుత్వ నియంత్రణను సూచించును. సామ్యవాదం అనేది సమాజాన్ని నిర్వహించడానికి ఒక మార్గంగా నిర్వచించబడింది. దీనిలో ప్రధాన పరిశ్రమలు ప్రభుత్వ యాజమాన్యంలో ఉండి మరియు నియంత్రించబడతాయి. సామాజిక ఆర్థిక వ్యవస్థను ప్రణాళికాబద్ధమైన (ప్లాన్డ్ ఎకానమీ) లేదా ఆదేశ ఆర్థిక వ్యవస్థ (కమాండ్ ఎకానమీ) అని కూడా అంటారు.



కార్ల్ మార్క్స్ – సామ్యవాద పితామహుడు

సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో, అన్ని వనరులు ప్రభుత్వానికి చెందినవి మరియు ప్రభుత్వముచే నిర్వహించబడుతున్నాయి. అన్ని ఆర్థిక కార్యకలాపాల వెనుక ప్రజా సంక్షేమం ప్రధాన ఉద్దేశ్యం. ఇది ఆదాయం మరియు సంపద పంపిణీలో సమానత్వం మరియు అందరికీ సమాన అవకాశాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. రష్యా, చైనా, వియత్నాం, పోలాండ్ మరియు క్యూబా సామ్యవాద ఆర్థిక వ్యవస్థలకు ఉదాహరణలు. కానీ, ఇప్పుడు ఖచ్చితంగా సామ్యవాద ఆర్థిక వ్యవస్థలు లేవు.

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 6 07-02-2023 13:32:45

అధికార ఆర్థిక వ్యవస్థ

ఏమి ఉత్పత్తి చేయాలి	ఎలా ఉత్పత్తి చేయాలి	ఎవరి కొరకు ఉత్పతి చేయాలి



సంపూర్ణముగా ఒక కేంద్రీయ సంస్థచే ఏర్పరచబడి, నియంత్రించబడును.

సామ్యవాదం యొక్క లక్షణాలు

1. **ఉత్పత్తి కారకాల యొక్క ప్రజా యాజమాన్యం:** అన్ని వనరులు ప్రభుత్వానికి చెందినవి. ఉత్పత్తి యొక్క అన్ని అంశాలు జాతీయం చేయబడ్డాయి మరియు ప్రభుత్వ అధికార వర్గంచేత నిర్వహించబడతాయి.

2. **కేంద్ర ప్రణాళిక:** కేంద్ర ప్రణాళిక అనేది సామాజిక ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగం. ఈ వ్యవస్థలో, అన్ని నిర్ణయాలు కేంద్ర ప్రణాళిక అధికారము చేత చేయబడతాయి.

3. **గరిష్ట సామాజిక ప్రయోజనం:** అన్ని ఆర్థిక కార్యకలాపాల వెనుక సాంఘిక సంక్షేమం మార్గదర్శక సూత్రం. సమాజంలో ప్రయోజనాలు అధికముగా పంపిణీ అయ్యే విధంగా పెట్టుబడులు చేస్తారు.

4. **పోటీ లేకపోవడం:** సామాజిక ఆర్థిక వ్యవస్థలో మార్కెట్లో పోటీ లేకపోవడం, వస్తువులు మరియు సేవల ఉత్పత్తి మరియు పంపిణీపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉంటుంది. వినియోగదారులకు పరిమిత ఎంపిక మాత్రమే ఉంటుంది.

5. **ధర యంత్రాంగం లేకపోవడం:** ధరల విధానం కేంద్ర ప్రణాళికా అధికారం యొక్క నియంత్రణలో పనిచేస్తుంది.

6. **ఆదాయ సమానత్వం:** సామాజిక ఆర్థిక వ్యవస్థ యొక్క మరో ముఖ్యమైన లక్షణం ఆర్థిక అసమానతలను తొలగించడం మరియు తగ్గించడం, సామాజిక ఆర్థిక వ్యవస్థలో ప్రైవేట్ ఆస్తి మరియు వారసత్వ చట్టం ఉనికిలో లేవు.

7. **అవకాశాల సమానత్వం:** ఉచిత ఆరోగ్యం, విద్య మరియు వృత్తిపరమైన శిక్షణ ద్వారా సోషలిజం అందరికీ సమాన అవకాశాన్ని అందిస్తుంది.

8. **వర్గ రహిత సమాజము:** సామాజిక ఆర్థిక వ్యవస్థలో, వర్గ రహిత సమాజము ఉంది కాబట్టి వర్గ విభేదాలు లేవు. నిజమైన సమాజంలో, ఆర్థిక స్థితికి సంబంధించినంతవరకు అందరూ సమానం.

సామాజిక ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రయోజనములు

1. **అసమానతలలో తగ్గింపు:** ఇతరులను దోపిడీ చేయడానికి ప్రైవేట్ ఆస్తిని సొంతం చేసుకోవడానికి మరియు ఉపయోగించటానికి ఎవరికీ అనుమతి లేదు.

2. **వనరుల హేతుబద్ధ కేటాయింపు:** కేంద్ర ప్రణాళికా అధికారం వనరులను ప్రణాళికాబద్ధంగా కేటాయిస్తుంది. వ్యర్థాలు తగ్గించబడతాయి మరియు ముందస్తు ప్రణాళిక పద్ధతిలో పెట్టుబడులు పెట్టబడతాయి.

3 **వర్గ విభేదాలు లేకపోవడం:** అసమానతలు కనిష్టంగా ఉన్నందున, ధనిక మరియు పేద వర్గాల మధ్య విభేదాలు లేవు. సమాజం అనుకూలంగా పనిచేస్తుంది.

4. **వాణిజ్య చక్రాల ముగింపు:** వస్తువులు మరియు సేవల ఉత్పత్తి మరియు పంపిణీపై ప్రణాళికా అధికారం నియంత్రణ తీసుకుంటుంది. అందువల్ల ఆర్థిక ఒడిదుడుకులు నివారించబడుతాయి.

5. **సాంఘిక సంక్షేమాన్ని ప్రోత్సహించుట:** దోపిడీ లేకపోవడం, ఆర్థిక అసమానతలను తగ్గించడం, వాణిజ్య చక్రాలను నివారించడం మరియు ఉత్పాదక సామర్థ్యం పెరగడం సామాజిక సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి సహాయపడతాయి.

సామాజిక ఆర్థిక వ్యవస్థ యొక్క లోపాలు:

1. **ఎరుపు రిబ్బన్ మరియు అధికార వర్గం:** ప్రభుత్వ సంస్థలు నిర్ణయం తీసుకుంటున్నందున, చాలా మంది అధికారుల ఆమోదం మరియు పైళ్ళను ఒక మేజా నుండి మరొక మేజాకు తరలించడానికి సమయం పడుతుంది మరియు ఎరుపు రిబ్బన్ స్థితికి దారితీస్తుంది.

2. **ప్రోత్సాహకం లేకపోవడం:** సామ్యవాదం యొక్క ప్రధాన పరిమితి ఏమిటంటే, ఈ వ్యవస్థ సమర్థతకు ఎటువంటి ప్రోత్సాహాన్ని ఇవ్వదు. అందువల్ల, ఉత్పాదకత కూడా దెబ్బతింటుంది.

3. **ఎంపిక యొక్కపరిమిత స్వేచ్ఛ:** వస్తువులు మరియు సేవల వినియోగం కంటే వినియోగదారులు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను పొందరు.

4. **అధికారం యొక్క ఏకాగ్రత:** ప్రభుత్వం అన్ని ప్రధాన నిర్ణయాలు తీసుకుంటుంది. ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ప్రైవేటు సంస్థలు ఎటువంటి చొరవ చూపవు. అందువల్ల, ప్రభుత్వం మరింత శక్తివంతమైనది. మరియు అధికారాన్ని దుర్వినియోగం చేయడం కూడా జరుగుతుంది.

1.7.3 మిశ్రమ ఆర్థిక వ్యవస్థ (మిశ్రమవాదం):



మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాలు కలసి ఉంటాయి మరియు ఆర్థికాభివృద్ధికి కలిసి పనిచేస్తాయి. ఇది పెట్టుబడిదారీ విధానం మరియు సామ్యవాదం యొక్క రెండింటి కలయిక. ఇది పెట్టుబడిదారీ విధానం మరియు సామ్యవాదం రెండింటి యొక్క చెడులను తొలగించడానికి మొగ్గు చూపుతుంది. ఈ ఆర్థిక వ్యవస్థలలో, వనరులు వ్యక్తులకు మరియు ప్రభుత్వానికి చెందినవి. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు భారత్, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ మరియు బ్రెజిల్ ఉదాహరణలు.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థ యొక్క లక్షణాలు.

1. **ఆస్తి మరియు ఉత్పత్తి సాధనాల యాజమాన్యం:** ఉత్పత్తి మరియు ఆస్తులు ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాలకి చెందియుండును. ప్రభుత్వ రంగానికి మరియు ప్రైవేటు రంగానికి తమ వనరులను కొనుగోలు చేయడానికి, ఉపయోగించడానికి లేదా బదిలీ చేయడానికి హక్కు ఉన్నది.

2. **ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల ఉనికి:** మిశ్రమ ఆర్థిక వ్యవస్థలలో, ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాలు కలసి ఉంటాయి. ప్రైవేట్ పరిశ్రమలు ప్రధానంగా లాభం కోసం కార్యక్రమాలను

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 8 07-02-2023 13:32:45

చేపడుతాయి. సాంఘిక సంక్షేమాన్ని పెంచే ఉద్దేశ్యంతో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నాయి.

3. **ఆర్థిక ప్రణాళిక:** కేంద్ర ప్రణాళికా అధికార వర్గం ఆర్థిక ప్రణాళికలను సిద్ధం చేస్తుంది మరియు జాతీయ ప్రణాళికలను ప్రభుత్వం రూపొందిస్తుంది. ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాలు రెండూ కట్టుబడి ఉంటాయి. సాధారణంగా, ఆర్థిక వ్యవస్థ యొక్క అన్ని రంగాలు ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలు, ప్రాధాన్యతలు మరియు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తాయి.

4. **ఆర్థిక సమస్యలకు పరిష్కారం:** దేనిని ఉత్పత్తి చేయాలి, ఎలా ఉత్పత్తి చేయాలి, ఎవరి కొరకు ఉత్పత్తి చేయాలి మరియు ఎలా పంపిణీ చేయాలి అనే ప్రాథమిక సమస్యలు ధర యంత్రాంగం ద్వారా మరియు ప్రభుత్వ జోక్యం ద్వారా పరిష్కరించబడతాయి.

5. **స్వేచ్ఛ మరియు నియంత్రణ:** ప్రైవేటు రంగానికి వనరులను సొంతం చేసుకోవడానికి, వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేయడానికి మరియు పంపిణీ చేయడానికి స్వేచ్ఛ ఉన్నప్పటికీ, ఆర్థిక కార్యకలాపాలపై మొత్తం నియంత్రణ ప్రభుత్వం వద్ద ఉంటుంది.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రయోజనములు

1. **వేగవంతమైన ఆర్థిక వృద్ధి:** మిశ్రమ ఆర్థిక వ్యవస్థ యొక్క ఉత్తమ ప్రయోజనం ఏమిటంటే ఇది వేగంగా ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది. అందువల్ల, ప్రభుత్వ అవసరాలు మరియు ప్రైవేట్ అవసరాలు రెండింటినీ జాగ్రత్తగా చూడగలరు.

2. **సమతుల్య ఆర్థికవృద్ధి:** మిశ్రమవాదం ఆర్థిక వ్యవస్థ యొక్క సమతుల్యవృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఇది వ్యవసాయం మరియు పరిశ్రమలు, వినియోగ వస్తువులు మరియు మూలధన వస్తువులు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలు మొదలైన వాటి మధ్య సమతుల్య వృద్ధిని ప్రోత్సహిస్తుంది.

3. **వనరుల సక్రమ వినియోగం:** మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో, ప్రభుత్వం వనరులను సక్రమంగా వినియోగించుకునేలా చూడగలదు. చాలా ముఖ్యమైన కార్యకలాపాలను ప్రభుత్వం ప్రత్యక్షంగా మరియు ప్రైవేటు రంగాన్ని పరోక్షంగా నియంత్రిస్తుంది.

4. **ఆర్థిక సమానత్వం:** ఆర్థిక సమానత్వం తీసుకురావడానికి, ఆదాయపు పన్ను విధించడానికి, ప్రభుత్వం ప్రగతిశీల పన్నుల రేటును ఉపయోగిస్తుంది.

5. **సమాజానికి ప్రత్యేక ప్రయోజనాలు**: కనీస వేతనాలపై శాసనం చేయడం, మరియు రేషన్ ఇవ్వడం, సరసమైన ధరల దుకాణాలను ఏర్పాటు చేయడం మరియు సాంఘిక సంక్షేమ చర్యలను రూపొందించడం ద్వారా కార్మికులు మరియు బలహీన వర్గాల ప్రయోజనాలను ప్రభుత్వం కాపాడుతుంది.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థ యొక్క లోపాలు

1. **సమన్వయ లోపం:** ప్రభుత్వ రంగం మరియు ప్రైవేటు రంగాల మధ్య సమన్వయ లోపం మిశ్రమవాదం యొక్క గొప్ప లోపం. రెండూ విభిన్న ఉద్దేశ్యాలతో పనిచేస్తాయి, ఇది చాలా సమస్వయ సంబంధిత సమస్యలను సృష్టిస్తుంది.

2. **పోటీ వైఖరి:** సమాజం యొక్క సంక్షేమం పట్ల ప్రభుత్వం మరియు ప్రైవేటు రంగాలు రెండూ పరిపూర్ణ స్ఫూర్తితో పనిచేయాలని భావిస్తున్నారు. కాని వాస్తవానికి అవి పోటీతత్వ కార్యకలాపాలు.

3. **అసమర్థత:** అధికార ఆలస్యం, అలసత్వం, ఎరుపురిబ్బన్ స్థితి మరియు ప్రేరణ లేకపోవడం వల్ల ప్రభుత్వ రంగ సంస్థలు చాలా వరకు అసమర్థంగా ఉన్నాయని కొంతమంది విమర్శిస్తున్నారు. కానీ, ఈ ఆరోపణకు ఆధారాలు లేవు.

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 9 07-02-2023 13:32:45

4. జాతీయం చేయబడునను భయం: మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో, జాతీయం చేయబడునను భయం ప్రైవేట్ వ్యాపారవేత్తలను వారి వ్యాపార కార్యకలాపాలు మరియు వినూత్న కార్యక్రమాలలో నిరుత్సాహపరుస్తుంది.

5. విస్తృత అసమానత: వనరుల యాజమాన్యం, వారసత్వ చట్టాలు మరియు ప్రజల లాభోద్దేశం ధనిక మరియు పేదల మధ్య అంతరాన్ని విస్తరిస్తాయి.

అంతిమంగా పెట్టుబడిదారీ విధానం యొక్క అసమానత మరియు సోషలిజం యొక్క అసమర్థత మిశ్రమ ఆర్థిక వ్యవస్థలలో కనిపిస్తాయి.

వివిధ ఆర్థిక వ్యవస్థల మధ్య పోలిక

వ.సం	లక్షణాలు	పెట్టుబడిదారీ వ్యవస్థ	సామ్యవాద ఆర్థిక వ్యవస్థ	మిశ్రమ వాదం
1	ఉత్పత్తి కారకాల యజమాన్యం	ప్రైవేటు యాజమాన్యం	ప్రభుత్వ యాజమాన్యం	ప్రైవేటు మరియు ప్రభుత్వ యాజమాన్యం
2	ఆర్థిక ఉద్దేశం	లాభం	సాంఘిక సంక్షేమం	సాంఘిక సంక్షేమం మరియు లాభం ఉద్దేశం
3	కేంద్ర సమస్యల పరిహారం	స్వేచ్ఛా మార్కెట్ వ్యవస్థ	కేంద్ర ప్రణాళికా వ్యవస్థ	కేంద్ర ప్రణాళికా వ్యవస్థ మరియు స్వేచ్ఛా మార్కెట్ వ్యవస్థ
4	ప్రభుత్వ పాత్ర	అంతర్గత నియంత్రణ మాత్రం	పూర్తి ప్రమేయము	పరిమిత పాత్ర
5	ఆదాయ పంపిణి	అసమానత	సమానత	తక్కువ అసమానత
6	సంస్థ యొక్క స్వభావం	ప్రైవేటు సంస్థ	ప్రభుత్వ సంస్థ	ప్రైవేటు మరియు ప్రభుత్వ సంస్థలు
7	ఆర్థిక స్వేచ్ఛ	పూర్తి స్వేచ్ఛ	స్వేచ్ఛ లేకపోవడం	పరిమిత స్వేచ్ఛ
8	ప్రధాన సమస్య	అసమానత	అసమర్థత	అసమానత మరియు అసమర్థత

1.8 స్థూల ఆర్థిక శాస్త్రం యొక్క భావనలు

స్థూల ఆర్థికశాస్త్రంలోని ప్రధాన భావనలు క్రింద ఇవ్వబడినవి:

1.8.1 నిల్వ మరియు ప్రవాహ చరరాశులు

ఆర్థిక విశ్లేషణలో ఉపయోగించే చరరాశులను ప్రవాహ చరరాశులుగా వర్గీకరించవచ్చును. నిల్వ మరియు ప్రవాహ చరరాశి రెండూ కాలంతోపాటు పెరుగుతాయి లేదా తగ్గుతాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 10 07-02-2023 13:32:45

- **నిల్వ:** అనేది ఒక నిర్ణీత సమయంలో కొలిచే వస్తువు యొక్క పరిమాణాన్ని సూచిస్తుంది. స్థూల ఆర్థికశాస్త్రంలో ద్రవ్య సరఫరా, నిరుద్యోగ స్థాయి, విదేశీ మారక నిల్వలు, మూలధనం మొదలైనవి నిల్వ చరరాశులకు ఉదాహరణలు.
- **ప్రవాహ చరరాశులు:** ప్రవాహ చరరాశులను కాలవ్యవధిలో కొలుస్తారు. జాతీయ ఆదాయం, దిగుమతులు, ఎగుమతులు, వినియోగం, ఉత్పత్తి, పెట్టుబడి మొదలైనవి ప్రవాహ చరరాశులకు ఉదాహరణలు.
- **ఆర్థిక నమూనాలు:** ఒక నమూనా అనేది నిజమైన ప్రణాళిక యొక్క సరళీకృత ప్రాతినిధ్య పరిస్థితి. అర్థికవేత్తలు ఆర్థిక కార్యకలాపాలు, వారి సంబంధాలు మరియు వారి ప్రవర్తనను వివరించడానికి నమూనాలను ఉపయోగిస్తారు. ఆర్థిక వ్యవస్థ, లేదా ఆర్థిక వ్యవస్థలో కొంత భాగం ఎలా పనిచేస్తుందో వివరించడానికి నమూనాను ఉపయోగిస్తారు. చాలా ఆర్థిక నమూనాలు, గణితం, గ్రాఫ్‌లు మరియు సమీకరణాలతో నిర్మించబడ్డాయి మరియు ఆర్థిక చరరాశుల మధ్య సంబంధాలను వివరించడానికి ప్రయత్నిస్తాయి. సాధారణంగా ఉపయోగించే ఆర్థిక నమూనాలు సరఫరా డిమాండ్ నమూనాలు మరియు వృత్తాకార ప్రవాహ నమూనాలు మరియు స్మిత్ నమూనాలు అగును.

1.9 వృత్తాకార ప్రవాహ ఆదాయం



ఆదాయ వృత్తాకార ప్రవాహం ఆర్థిక వ్యవస్థ యొక్క వివిధ రంగాల మధ్య సంబంధాలను చూపించే ఆర్థిక వ్యవస్థ యొక్క నమూనా. ఇది ఆదాయాలు, వస్తువులు మరియు సేవల ప్రవాహాలు మరియు సంస్థలు, గృహాలు, ప్రభుత్వం మరియు దేశాల వంటి ఆర్థిక ఏజెంట్ల మధ్య ఉత్పత్తి కారకాలను చూపిస్తుంది.వృత్తాకార ప్రవాహ విశ్లేషణ జాతీయ ఖాతాలు మరియు స్థూల ఆర్థిక శాస్త్రానికి ఆధారం.

ప్రధాన ఆర్థిక వ్యవస్థలను సూచించే వృత్తాకార ఆదాయ ప్రవాహానికి మూడు నమూనాలు ఉన్నాయి.

1. **రెండు రంగాల నమూనా:** ఇది గృహాలు మరియు సంస్థలతో కూడిన సాధారణ ఆర్థిక వ్యవస్థ.
2. **మూడు రంగాల నమూనా:** ఇది గృహాలు, సంస్థలు మరియు ప్రభుత్వంతో కూడిన మిశ్రమ మరియు మూసివేసిన ఆర్థిక వ్యవస్థ.
3. **నాలుగు రంగాల నమూనా:** ఇది గృహాలు, సంస్థలు, ప్రభుత్వం మరియు ప్రపంచంలోని మిగిలిన ప్రాంతాలతో (బాహ్య రంగం) బహిరంగ ఆర్థిక వ్యవస్థ.

1.9.1 రెండు రంగాల ఆర్థిక వ్యవస్థలో ఆదాయ వృత్తాకార ప్రవాహం

గృహ రంగం మరియు సంస్థ రంగం అనే రెండు రంగాలు మాత్రమే ఉన్నాయి.

(i) గృహ రంగం: గృహ రంగం వస్తువులను కొనుగోలు చేసే ఏకైక రంగము. భూమి, శ్రమ, మూలధనం మరియు సంస్థ మొదలగు ఉత్పత్తి కారకములను సరఫరా చేసే ఏకైక రంగము. ఇది తన మొత్తం ఆదాయాన్ని వ్యాపార రంగం ఉత్పత్తి చేసే వస్తువులు మరియు సేవల కొనుగోలు కోసం ఖర్చు చేస్తుంది. గృహ రంగం సంస్థ యాజమాన్యంలోని ఉత్పత్తి కారకాలను అందించడం ద్వారా సంస్థ రంగం నుండి ఆదాయాన్ని పొందుతుంది.

(ii) సంస్థలు: గృహ రంగానికి వస్తువులు మరియు సేవలను అమ్మడం ద్వారా సంస్థ రంగం ఆదాయాన్ని పొందుతుంది. ఇది ఉత్పత్తి చేసే కారకాలను, అంటే, గృహ రంగానికి చెందిన భూమి, శ్రమ, మూలధనం మరియు సంస్థను తీసుకుంటుంది. సంస్థ రంగం మొత్తం ఉత్పత్తిని గృహాలకు విక్రయిస్తుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 11 07-02-2023 13:32:45



రెండు రంగాల ఆర్థిక వ్యవస్థలో, ఉత్పత్తి మరియు అమ్మకాలు సమానంగా ఉంటాయి. ఆదాయం మరియు వస్తువుల వృత్తాకార ప్రవాహం ఉంటుంది. బాహ్య వృత్తం నిజమైన ప్రవాహాన్ని (కారకాలు మరియు వస్తువులు) సూచిస్తుంది మరియు లోపలి వృత్తం ద్రవ్య ప్రవాహాన్ని సూచిస్తుంది (కారకం ధరలు మరియు వస్తువుల ధరలు). నిజమైన ప్రవాహము అనేది గృహ రంగం నుండి వ్యాపార రంగానికి ప్రవాహాల కారకాల సేవలను ప్రవహింపజేస్తుంది. వస్తువులు మరియు సేవలు వ్యాపార రంగం నుండి గృహరంగానికి ప్రవహిస్తాయి. రెండు రంగాల ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రాథమిక గుర్తింపులు క్రింది విధంగా ఉన్నాయి.

$$Y = C + I$$

ఇక్కడ

Y ఆదాయం **C** వినియోగం **I** పెట్టుబడి

1.9.2 మూడు రంగాల ఆర్థిక వ్యవస్థలో ఆదాయ వృత్తాకార ప్రవాహం:



గృహ, సంస్థలతో పాటు, ప్రభుత్వ రంగాన్ని చేర్చడం ఈ నమూనాను మూడు రంగాల నమూనాగా చేస్తుంది. ప్రభుత్వం గృహనిర్మాణాలు మరియు సంస్థలపై పన్నులు విధిస్తుంది, సంస్థల నుండి వస్తువులు మరియు

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 12 07-02-2023 13:32:46

సేవలను కొనుగోలు చేస్తుంది మరియు గృహనిర్మాణ రంగం నుండి ఉత్పత్తి కారకాలను అందుకుంటుంది. మరోవైపు, ప్రభుత్వం పెన్షన్, ఉపశమనం, రాయితీలు, గృహాలకు సబ్సిడీ వంటి సామాజిక బదిలీలను కూడా చేస్తుంది. అదేవిధంగా, వస్తువులు మరియు సేవల కొనుగోలు కోసం ప్రభుత్వం సంస్థలకు చెల్లిస్తుంది. పైనసూచించిన ప్రవాహ పటము మూడు రంగాల ఆర్థిక నమూనాను వివరిస్తుంది.

మూడు రంగాల నమూనా కింద, వినియోగ వ్యయం (సి), పెట్టుబడి వ్యయం (ఐ) మరియు ప్రభుత్వ వ్యయం (జి) జోడించడం ద్వారా జాతీయ ఆదాయం (వై) పొందబడుతుంది.

అందువల్ల

$$Y = C + I + G$$

1.9.3 నాలుగు రంగాల ఆర్థిక వ్యవస్థలో వృత్తాకార ఆదాయ ప్రవాహం:



నాలుగు రంగాల ఆర్థిక వ్యవస్థలో, గృహ, సంస్థలు మరియు ప్రభుత్వంతో పాటు, నాల్గవ రంగం, బాహ్య రంగముగా చేర్చబడింది. నిజ జీవితంలో, నాలుగు రంగాల ఆర్థిక వ్యవస్థ మాత్రమే ఉంది. ఈ నమూనా నాలుగు రంగాలతో కూడి ఉంటుంది.

(i) గృహాలు, (ii) సంస్థలు,
(iii) ప్రభుత్వం, (iv) బాహ్య రంగం

బాహ్య రంగం ఎగుమతులు మరియు దిగుమతులను కలిగి ఉంటుంది. ఇది ప్రవాహ పటములో వివరించబడింది.

నాలుగు రంగాల ఆర్థిక వ్యవస్థలో, మొత్తం ఆర్థిక వ్యవస్థకు ఖర్చులో దేశీయ వ్యయం (C+I+G) మరియు నికర ఎగుమతులు (X– M) ఉన్నాయి. అందువలన,

$$Y = C + I + G + (X - M)$$

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 13 07-02-2023 13:32:47

సారాంశము

స్థూల ఆర్థికశాస్త్రం మొత్తం ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రవర్తన మరియు పనితీరును అధ్యయనం చేస్తుంది. ఇది ఆర్థిక వ్యవస్థ యొక్క పనితీరు మరియు వృద్ధిని వివరిస్తుంది. ఇది ఉపాధి, జాతీయ ఆదాయం, ద్రవ్యోల్బణం, వ్యాపార చక్రం, పేదరికం, అసమానత, తారతమ్యాలు, పెట్టుబడి మరియు పొదుపు మూలధన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, బ్యాంకింగ్, పబ్లిక్ ఫైనాన్స్, అంతర్జాతీయ వాణిజ్యం, వాణిజ్య సమతుల్యత మరియు చెల్లింపుల నిలువ, మార్పిడి రేటు మరియు ఆర్థిక వృద్ధి వంటి స్థూల అంశాలను పరిశీలిస్తుంది. ఆర్థిక చరరాశుల అధారంగా ఆర్థిక నమూనాలు ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడతాయి. స్థూల ఆర్థిక వ్యవస్థ యొక్క పనితీరును అర్థం చేసుకోవడానికి వృత్తాకార ప్రవాహ నమూనాలు ఒక ఆధారాన్ని అందిస్తాయి.

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ, సామాజిక ఆర్థిక వ్యవస్థ మరియు మిశ్రమ ఆర్థిక వ్యవస్థ వంటి ఆర్థిక వ్యవస్థల ఆధారంగా ఆర్థిక వ్యవస్థను వర్గీకరించవచ్చు. అయితే, ఈ రోజుల్లో నూరు శాతం (100 %) పెట్టుబడిదారీ వ్యవస్థ, సామాజిక ఆర్థిక వ్యవస్థ లేదా సంపూర్ణ మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కనుగొనడం కష్టం.

పదకోశము

- **స్థూల ఆర్థికశాస్త్రం:** మొత్తం ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రవర్తనను మరియు పనితీరును అధ్యయనం చేసే ఆర్థికశాస్త్ర శాఖ.
- **ఆర్థిక వ్యవస్థ:** ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలను నిర్వహించడానికి వ్యక్తులు మరియు సంస్థలు కలిసి అనుసంధానించబడిన విధానం.
- **పెట్టుబడిదారీ విధానం:** ఉత్పత్తి సాధనాలు వ్యక్తిగత యాజమాన్యంలో ఉన్న వ్యవస్థ మరియు మార్కెట్ ఆర్థిక కార్యకలాపాలను నిర్ణయిస్తుంది.
- **సామ్యవాదం:** ప్రధాన ఆర్థిక కార్యకలాపాలు వ్యక్తులు మరియు సంస్థల కంటే ప్రభుత్వరంగ యాజమాన్యం మరియు నియంత్రణలో ఉన్న సమాజాన్ని నిర్వహించే మార్గం.
- **మిశ్రమవాదం:** ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడిదారీ విధానం (ప్రైవేట్ పాత్ర) మరియు సామ్యవాద ఆర్థిక వ్యవస్థ సూత్రాలను కలిపే భావజాలం.
- **ప్రపంచీకరణ:** ఒకదేశం యొక్క ఆర్థిక కార్యకలాపాలు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి, ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉండే ఆర్థిక వ్యవస్థ.
- **నిలువ:** ఒక సమయంలో స్థిరంగా ఉండే వస్తువు యొక్క పరిమాణం (స్టాటిక్)
- **ప్రవాహం:** చరరాశులు కొంత కాల వ్యవధిలో కొలుస్తారు. (డైనమిక్)
- **ఆర్థిక నమూనా:** ఇది ఆర్థిక వ్యవస్థ లేదా ఆర్థిక వ్యవస్థలో కొంత భాగం ఎలా పనిచేస్తుందో వివరించును.
- **వృత్తాకార ప్రవాహం:** ఇది ఆదాయాలు, వస్తువులు మరియు సేవల ప్రవాహాలు మరియు సంస్థలు, గృహాలు, ప్రభుత్వం మరియు దేశాల వంటి ఆర్థిక ఏజెంట్ల మధ్య ఉత్పత్తి కారకాలను చూపిస్తుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 14 07-02-2023 13:32:47

మాదిరి ప్రశ్నలు

భాగం – అ

బహుళ ఎంపిక ప్రశ్నలు

1. ఆర్థికశాస్త్రం అనే విషయం యొక్క శాఖలు
   అ) సంపద మరియు సంక్షేమం
   ఆ) ఉత్పత్తి మరియు వినియోగం
   ఇ) డిమాండ్ మరియు సరఫరా
   ఈ) సూక్ష్మ మరియు స్థూల

2. 'మాక్రో' అనే పదాన్ని ఎవరు సృష్టించారు?
   అ) ఆడమ్ స్మిత్
   ఆ) J.M. కీన్స్
   ఇ) రాగ్నార్ ప్రిస్స్
   ఈ) కార్ల్ మార్క్స్

3. ఆధునిక స్థూల ఆర్థికశాస్త్ర పితామహుడిగా ఎవరిని భావిస్తారు?
   అ) ఆడమ్ స్మిత్
   ఆ) J.M. కీన్స్
   ఇ) రాగ్నార్ ప్రిన్స్
   ఈ) కార్ల్ మార్క్స్

4. స్థూల ఆర్థికశాస్త్రం యొక్క ఇతర పేరును గుర్తించండి
   అ) ధర సిద్ధాంతం
   ఆ) ఆదాయ సిద్ధాంతం
   ఇ) మార్కెట్ సిద్ధాంతం
   ఈ) సూక్ష్మ సిద్ధాంతం

5. స్థూల ఆర్థికశాస్త్రం _____ యొక్క అధ్యయనం
   అ) వ్యక్తులు
   ఆ) సంస్థలు
   ఇ) ఒక దేశం
   ఈ) మొత్తాలు

6. ఆర్థికశాస్త్రానికి _____ J.M. కీన్స్ యొక్క సహకారాన్ని సూచించండి.
   అ) దేశాల సంపద
   ఆ) సాధారణ సిద్ధాంతం
   ఇ) మూలధనం
   ఈ) ప్రభుత్వ విత్తము

7. సాధారణ ధరల స్థాయిలో స్థిరమైన పెరుగుదలను _____ అంటారు.
   అ) టోకు ధరల సూచిక
   ఆ) వ్యాపార చక్రం
   ఇ) ద్రవ్యోల్బణం
   ఈ) జాతీయ ఆదాయం

8. ఆర్థిక విధానాల ఆవశ్యకతను గుర్తించండి.
   అ) ప్రాథమిక సమస్యలను పరిష్కరించడానికి
   ఆ) అడ్డంకులను అధిగమించడానికి
   ఇ) వృద్ధిని సాధించడానికి
   ఈ) పైవన్నీ

9. ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రాథమిక ఆర్థిక కార్యకలాపాలను సూచించండి.
   అ) ఉత్పత్తి మరియు పంపిణీ
   ఆ) ఉత్పత్తి మరియు మార్పిడి
   ఇ) ఉత్పత్తి మరియు వినియోగం
   ఈ) ఉత్పత్తి మరియు మార్కెటింగ్

10. ఆర్థికవ్యవస్థలో కనిపించునది
    అ) వినియోగ రంగం
    ఆ) ఉత్పత్తి రంగం
    ఇ) ప్రభుత్వ రంగం
    ఈ) పైవన్నీ

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 15 07-02-2023 13:32:47

11. ఉత్పత్తి రంగంలో ప్రైవేట్ యాజమాన్యం మాత్రమే ఉన్న ఆర్థిక వ్యవస్థను గుర్తించండి.

అ) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ
ఆ) సామ్యవాద ఆర్థికవ్యవస్థ
ఇ) ప్రపంచీకరణ ఆర్థికవ్యవస్థ
ఈ) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

12. పంపిణీలో సమానత్వాన్ని సూచించే ఆర్థిక వ్యవస్థ _____.

అ) పెట్టుబడిదారీ విధానం
ఆ) ప్రపంచీకరణ ఆర్థికవ్యవస్థ
ఇ) మిశ్రమ ఆర్థికవ్యవస్థ
ఈ) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ

13. 'పెట్టుబడిదారీ పితామహుడు' అని ఎవరిని పిలుస్తారు?

అ) ఆడమ్ స్మిత్
ఆ) కార్ల్ మార్క్
ఇ) ఠాక్రే
ఈ) **J.M.** కీన్స్

14. పెట్టుబడిదారీ విధానం అనుసరిస్తున్న దేశం _____.

అ) రష్యా
ఆ) అమెరికా
ఇ) భారతదేశం
ఈ) చైనా

15. సామ్యవాదం యొక్క పితామహుడిని గుర్తించండి

అ) J.M. కీన్స్
ఆ) కార్ల్ మార్క్స్
ఇ) ఆడమ్ స్మిత్
ఈ) శామ్యూల్సన్

16. ఒక దేశం యొక్క ఆర్థిక కార్యకలాపాలలో ప్రైవేటు రంగం మరియు ప్రభుత్వం ఇద్దరూ కలిసి పనిచేసే ఆర్థిక వ్యవస్థ

అ) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ
ఆ) సామ్యవాద ఆర్థికవ్యవస్థ
ఇ) ప్రపంచీకరణ ఆర్థికవ్యవస్థ
ఈ) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

17. ఒక సమయంలో సేకరించిన వస్తువు యొక్క పరిమాణాన్ని _____ అంటారు.

అ) ఉత్పత్తి
ఆ) నిల్వ
ఇ) చరరాశి
ఈ) ప్రవాహం

18. ప్రవాహ చరరాశిని గుర్తించండి

అ) డబ్బు సరఫరా
ఆ) ఆస్తులు
ఇ) ఆదాయం
ఈ) విదేశీ మారక నిల్వలు

19. రెండు రంగాల నమూనా యొక్క రంగాలను గుర్తించండి.

అ) గృహాలు మరియు సంస్థలు
ఆ) ప్రైవేట్ మరియు ప్రభుత్వ
ఇ) అంతర్గత మరియు బాహ్య
ఈ) సంస్థలు మరియు ప్రభుత్వం

20. బహిరంగ ఆర్థిక వ్యవస్థను సూచించే వృత్తాకార ప్రవాహ నమూనా

అ) రెండు రంగాల నమూనా
ఆ) మూడు రంగాల నమూనా
ఇ) నాలుగు రంగాల నమూనా
ఈ) పైవన్నీ

సమాధానములు

1	2	3	4	5	6	7	8	9	10
ఈ	ఇ	ఆ	ఆ	ఈ	ఆ	ఇ	ఈ	ఇ	ఈ
11	12	13	14	15	16	17	18	19	20
అ	ఈ	అ	ఆ	ఆ	ఈ	ఆ	ఇ	అ	ఇ

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 16 07-02-2023 13:32:47

భాగం- ఆ

క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానం ఇవ్వండి

21. స్థూల ఆర్థిక శాస్త్రాన్ని నిర్వచించండి.
22. 'ద్రవ్యోల్బణం' అనే పదాన్ని నిర్వచించండి.
23. 'ఆర్థికవ్యవస్థ' అంటే ఏమిటి?
24. అభివృద్ధి స్థితి ఆధారంగా ఆర్థిక వ్యవస్థలను వర్గీకరించండి.
25. పెట్టుబడిదారీ విధానం అంటే ఏమిటి?
26. 'ఆర్థికవ్యవస్థ నమునాను' ను నిర్వచించండి.
27. 'వృత్తాకార ఆదాయ ప్రవాహం' ను –నిర్వచించండి.

భాగం–ఇ

కింది ప్రశ్నలకు ఒక పేరాలో సమాధానం ఇవ్వండి

28. స్థూల ఆర్థికశాస్త్రం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయండి.
29. వివిధ రకాల ఆర్థిక వ్యవస్థలను వివరించండి.
30. పెట్టుబడిదారీ విధానం యొక్క ప్రధాన అర్హతలను వివరించండి.
31. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ యొక్క లోపాలను సూచించండి.
32. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ యొక్క లక్షణాలను వివరించండి.
33. పెట్టుబడిదారీ విధానం మరియు ప్రపంచవాదం మధ్య తేడాను గుర్తించండి.
34. రెండు రంగాల వృత్తాకార ప్రవాహ నమూనాను క్లుప్తంగా వివరించండి

భాగం –ఈ

క్రింది ప్రశ్నలకు ఒక పేజీలో సమాధానం ఇవ్వండి

35. స్థూల ఆర్థికశాస్త్రము యొక్క పరిధిని చర్చించండి.
36. ఆర్థిక వ్యవస్థ యొక్క కార్యకలాపాల ఆధారంగా దాని పనితీరును వివరించండి.
37. పెట్టుబడిదారీ విధానం, లౌకికవాదం మరియు మిశ్రమవాదం మధ్య లక్షణాలను పోల్చండి.

కార్యాచరణ

1. అంతర్జాల ఆధారిత కార్యాచరణ

ప్రతి విద్యార్థికి కేటాయించిన నాలుగు దేశాలను అడగవచ్చు. ప్రతి దేశం గురించి ప్రాథమిక సమాచారాన్ని సేకరించి వాటిని చార్ట్ పేపర్లలో సమర్పించే బాధ్యత విద్యార్థులకు ఇవ్వబడుతుంది. సంకలనం చేయవలసిన భౌగోళిక, రాజకీయ, సామాజిక ఆర్థిక మరియు ఇతర సమాచారం యొక్క జాబితాను కోర్సు ఉపాధ్యాయుడు జాబితా చేయవచ్చు. ఆ దేశాలలో అవలంబించిన ఆర్థిక వ్యవస్థను ఎత్తి చూపమని విద్యార్థులను కోరవచ్చు. ఈ కార్యాచరణ చేయడానికి ఇంటర్నెట్ వనరులను ఉపయోగించవచ్చు.

2. రోల్ ప్లే కార్యాచరణ

విద్యార్థులను నాలుగు గ్రూపులుగా విభజించవచ్చు, ప్రతి ఒక్కటి నాలుగు సెక్టార్ మోడల్ యొక్క రంగాన్ని సూచిస్తుంది. ప్రత్యేకంగా, గృహ రంగం, వ్యాపార రంగం, ప్రభుత్వ రంగం మరియు బాహ్య రంగం. ప్రతి రంగం వారి కార్యకలాపాలపై నిర్ణయం తీసుకోవచ్చు మరియు రంగాల మధ్య ఆదాయం మరియు వస్తువులు మరియు సేవల ప్రవాహం ఎలా జరుగుతుందో అర్థం మనం చేసుకోవచ్చు. తరగతి ఉపాధ్యాయుడు కార్యకలాపాలను ప్రారంభించవచ్చు మరియు మోడరేటర్ పాత్రను చేయవచ్చు.

పరిశీలనా గ్రంథాలు

Dhas A.C (2016): Economics, an Economy, and the Role of Information in Economic Decisions, International Journal of Exclusive Global Research, Vol. 1, Issue 9 September.

Dornbusch, Fischer and Startz (2004): Macro Economics, Tata Mc Graw Hill Education Private Limited, New Delhi.

Edward Shapiro (1998): Macro Economic Analysis, Galgotia Publications (P) Ltd. New Delhi.

Gupta G.S. (2016): Macro Economics: Theory and Applications, Tata McGraw-Hill Publishing Company, New Delhi.

Karl Marx (1920): Capital: A Critical Analysis of Capitalist Production, William Glaisher Limited, London.

Lord Rollof Ipsden(1982): The Mixed Economy, Macmillan Press, London.

Manfred B.Steger (2002) : Globalism: The New Market Ideology, Rowan and Littlefield Publishers, USA.

Maria John Kennedy M(2013): Macro Economic Theory, PHI Learning Private Ltd, New Delhi.

Paul A Samuelson and William D.Nordhuaus (2012): Macro Economics, Tata Mc Graw Hill Education Private Limited, New Delhi.

12th_Economics_Telugu_Medium_Chapter_1.indd 18 07-02-2023 13:32:47

అధ్యాయము
2
జాతీయ ఆదాయము
(National Income)

"పెద్ద సమస్యలైన నిరుద్యోగం, ద్రవ్యోల్బణం మరియు పెరుగుదల మొదలగు వాటిని ఎదుర్కొనుటకై అనివార్యంగా తయారుచేయబడినది జాతీయ ఆదాయము అను భావన"

– శ్యాముల్సన్

అభ్యసన లక్ష్యాలు

1 జాతీయ ఆదాయం యొక్క అర్థము మరియు కొన్ని ప్రాథమిక భావనలను అర్థం చేసుకోవడం.

2 జాతీయ ఆదాయాన్ని కొలిచే పద్ధతులను తెలుసుకోవడం.

2.1 పరిచయము (Introduction)

ఒక దేశము యొక్క ఆర్థిక కార్యకలాపాలను కొలుచు ఒక పూర్తి కొలతను జాతీయ ఆదాయం అందించును. ఇది ఒక దేశం యొక్క కొనుగోలు శక్తిని సూచించును. నిజమైన జాతీయ ఆదాయపు పెరుగుదలను ఒక నిర్ణీత కాలంలో మార్పురేటు అనుసరించి కొలుచుదురు. ఆర్థిక ప్రణాళికల రచనకు ఒక సాధనంగా జాతీయ ఆదాయం పనిచేయును. ఇంకనూ, ఇది ఒక ముఖ్యమైన ఆర్థికశాస్త్ర చరరాశిగా ఉన్నది. అందువలన జాతీయ ఆదాయం అర్థము, అనేక భావనలు, కొలత పద్ధతులు మరియు ఉపయోగములను గురించి స్పష్టముగా అర్థం చేసుకోవడం ఆవశ్యకముగా ఉన్నది.

నోబెల్ బహుమతి గ్రహీత సైమన్ కుజ్నెట్స్ (Simon Kuznets) జాతీయ ఆదాయ భావనను మొట్టమొదట పలిచయం చేసెను.

2.2 జాతీయ ఆదాయం – అర్థము (Meaning of National Income)

సాధారణంగా జాతీయ ఆదాయం అనునది ఒక నిర్ణీత కాలవ్యవధిలో ఒకదేశంలో ఉత్పత్తి చేయబడిన వస్తుసేవల మొత్తము ద్రవ్య విలువ అగును.



12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 19 07-02-2023 13:32:52

2.3 నిర్వచనములు (Definitions)

"ఒక దేశములోని శ్రమ, మూలధనం, సహజవనరుల సహాయముతో ఉత్పత్తి చేసే భౌతిక, అభౌతిక వస్తుసేవలతో కూడుకున్న మొత్తమే, ఆ దేశ వాస్తవిక వార్షిక ఆదాయం."

– ఆల్ఫ్రెడ్ మార్షల్

GDP యొక్క తగ్గింపు అంశాలు



సైమన్ కుజ్నెట్స్,
(GDP సృష్టికర్త) 1932

ఒక దేశపు మొత్తం దేశీయ ఉత్పత్తి (GDP) లో క్రమబద్ధీకరించబడిన స్థితిలో జాతీయ ఆదాయమును కొలుచుట మూలముగా, ఆ దేశం యొక్క సంక్షేమాన్ని, ప్రాథమిక అంశాలను అర్థం చేసుకోవచ్చును. ఎక్కువ పెరుగుదల లక్ష్యాలను ఎందుకు, ఎట్లు అనునది సాధించుటకు వీలగును.

"ఒక దేశ ఉత్పాదకత వ్యవస్థ నుండి వస్తుసేవలు ఒక సంవత్సర కాలంలో వినియోగదారులకు అంతిమంగా చేరును లేదా దేశ మూలధన వస్తువులతో పాటు అదనంగా చేరుతున్నది.

– సైమన్ కుజ్నెట్స్

2.4 జాతీయ ఆదాయం యొక్క ప్రాథమిక భావనలు (Basic concepts of national income)

జాతీయ ఆదాయమును కొలుచుటకు క్రింది భావనలు ఉపయోగపడును.

2.4.1. GDP
2.4.2. GNP
2.4.3. NNP
2.4.4. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి (NNP at factor cost)
2.4.5. వ్యక్తిగత ఆదాయం (Personal Income)
2.4.6. వ్యయార్హ ఆదాయం (Disposable Income)
2.4.7. తలసరి ఆదాయం (Per capita Income)
2.4.8. వాస్తవిక ఆదాయం (Real Income)
2.4.9 GDP డిఫ్లేటర్ (GDP deflator)

2.4.1 స్థూల దేశీయోత్పత్తి (Gross Domestic Product (GDP))

ఒక సంవత్సరములో ఒక దేశంలో ఉత్పత్తి చేయబడిన అంతిమ (తుది) వస్తువుల మరియు సేవల మొత్తం మార్కెట్ విలువయే స్థూల దేశీయ ఉత్పత్తి (GDP) అగును. దీనికి మార్కెట్ ధరలను అన్వయించిన, ఇది మార్కెట్ ధర యందు GDP అని పిలువబడును.

మోర్కెట్ ధర వద్ద వ్యయ పద్ధతిలో
$GDP = C + I + G + (X - M)$

ఇక్కడ,
C – వినియోగ వస్తువులు;
I – పెట్టుబడి వస్తువులు;
G – ప్రభుత్వ కొనుగోళ్లు;
X – ఎగుమతులు; M – దిగుమతులు
(X – M) నికర ఎగుమతి (ధనాత్మకంగా లేక రుణాత్మకంగా ఉండవచ్చు).

అ) నికర దేశీయోత్పత్తి (Net Domestic Product (NDP))

నికర దేశీయోత్పత్తి (NDP) అనునది ఒక సంవత్సరములో ఒక దేశంలో ఉత్పత్తియగు నికర ఉత్పత్తి విలువ ఆగును. ఒక దేశంలో ఉన్న

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 20 07-02-2023 13:32:53

కొన్ని మూలధన సాధనాలు ఉత్పత్తి చేయునపుడు తరుగుదల జరగవచ్చును, ఈ తరుగుదల విలువను GDP నుండి తీసివేసిన లభించునది NDP అగును.

నికర దేశీయోత్పత్తి	= GDP – తరుగుదల

2.4.2 స్థూల జాతీయ ఉత్పత్తి (GNP) (Gross National Product (GNP))

స్థూల జాతీయోత్పత్తి (GNP) అనునది ఒక దేశములో ఒక సంవత్సర కాలంలో ఉత్పత్తి చేసిన తుది వస్తువులు మరియు సేవల యొక్క మొత్తం మార్కెట్ విలువ అగును. దీనిలో నికర విదేశీ ఆదాయము (నికర ఎగుమతి) చేర్చబడును. GNP లో క్రింద తెలిపిన ఐదు రకములైన తుది వస్తువులు మరియు సేవలు ఉన్నవి:

(1) ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసి ముగించిన వస్తువులు మరియు సేవల విలువ. ఇవి ప్రజల నిత్య అవసరాలను పూర్తి చేయడానికి ఉత్పత్తి చేసినవగును. దీనిని వినియోగము (consumption (C) అందురు;

(2) మొత్తం దేశీయ మూలధన వస్తువుల ప్రైవేటు పెట్టుబడుల యందు మూలధన సేకరణ, గృహ నిర్మాణము, ఉత్పత్తి పూర్తియైన మరియు అసంపూర్తమైన వస్తువులు మొదలగునవి చేరును. దీనిని పెట్టుబడి (I) అని గుర్తింతుము;

(3) ప్రభుత్వముచే కొనుగోలు చేయబడిన లేదా ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవలను (G) అని సూచించబడును.

(4) ఎగుమతుల (X) నుండి దిగుమతిని (M) తీసివేయగా లభించునది నికర ఎగుమతి (X-M). ఇది ధనాత్మకముగానో (+) రుణాత్మకముగానో (–) ఉండవచ్చును. నికర ఆదాయ కారకము అనునది విదేశముల నుండి పొందిన ఆదాయము అగును. (కూలీ, వడ్డీ, లాభము). మన దేశంలో నివసించు విదేశీయులకు ఇచ్చినటువంటి ఆదాయ కారకములకు మధ్యగల వ్యత్యాసము (R – P) అగును.

(5) మార్కెట్ ధరయందు GNP అనగా ఒక సంవత్సర కాలంలో ఉత్పత్తి చేయబడిన తుది వస్తుసేవల విలువ + విదేశీ నికర కారక ఆదాయము. (C + I + G + (X – M) + (R – P)).

మార్కెట్ ధర యందు GNP = మార్కెట్ ధర యందు GDP + విదేశముల నుండి లభించు నికర ఆదాయము.

2.4.3 నికర జాతీయ ఉత్పత్తి (NNP) (మార్కెట్ ధర వద్ద) (Net National Product (NNP) (at Market price))

నికర జాతీయ ఉత్పత్తి అనునది ఒక సంవత్సర కాలంలో ఆర్థిక వ్యవస్థ యొక్క నికర ఉత్పత్తి విలువను సూచిస్తుంది. తరుగుదల విలువను లేదా మూలధన ఆస్తుల భత్యాన్ని GNP నుండి తీసివేయడం ద్వారా NNP లభిస్తుంది.

NNP = GNP – తరుగుదల భత్యం

(తరుగుదలను మూలధన వినియోగ భత్యం అని కూడా పిలుస్తారు.)

2.4.4 కారకవ్యయంలో నికర జాతీయోత్పత్తి (NNP at Factor cost)

నికర జాతీయోత్పత్తి ఉత్పత్తి యొక్క మార్కెట్ విలువను సూచిస్తుంది. అయితే కారక వ్యయంతో NNP అంటే ఉత్పత్తి కారకాలకు వెచ్చించిన మొత్తం ఆదాయ చెల్లింపు. అందువలన మార్కెట్ ధరల వద్ద NNP ద్రవ్య విలువ నుండి పరోక్ష పన్నుల మొత్తాన్ని తీసివేసి, కారకాల వ్యయంతో నికర జాతీయ ఆదాయము రావడానికి రాయితీలను కలుపవలెను.

కారక వ్యయంతో NNP = మార్కెట్ ధర వద్ద NNP – పరోక్ష పన్నులు + రాయితీలు

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 21 07-02-2023 13:32:53

2.4.5 వ్యక్తిగత ఆదాయము (Personal Income)

వ్యక్తిగత ఆదాయం అనునది ఒక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నులు చెల్లించే ముందు ఒక దేశం యొక్క వ్యక్తులు అన్ని వనరుల నుండి పొందిన మొత్తం ఆదాయము. వ్యక్తిగత ఆదాయం జాతీయ ఆదాయానికి సమానము కాదు. ఎందుకంటే మునుపటిది బదిలీ చెల్లింపులను కలిగి ఉంటుంది. అయితే, అవి జాతీయ ఆదాయంలో చేర్చబడదు. పంపిణీ చేయని కార్పొరేటు లాభాలను తగ్గించడం మరియు సామాజిక భద్రతా పథకాలకు ఉద్యోగుల సహకారం మరియు బదిలీ చెల్లింపును జోడించడం ద్వారా వ్యక్తిగత ఆదాయం జాతీయ ఆదాయం నుండి లెక్కించబడును.

వ్యక్తిగత ఆదాయము = జాతీయ ఆదాయం – (సామాజిక భద్రత సహకారం మరియు పంచబడని ప్రైవేటు లాభాలు) + బదలీ చెల్లింపులు

2.4.6 వ్యయార్హ ఆదాయం (Disposable Income)

వ్యయార్హ ఆదాయాన్ని పునర్వినియోగపరచలేని వ్యక్తిగత ఆదాయం అని కూడా అంటారు. వ్యక్తిగత ఆదాయం నుండి ప్రత్యక్ష పన్ను (ఆదాయ పన్ను) తీసివేసినచో లభించునదే వ్యయార్హ ఆదాయం. ఇది గృహ అవసరాల కోసం వినియోగించబడును.

వ్యయార్హ ఆదాయం = వ్యక్తిగత ఆదాయం – ప్రత్యక్ష పన్నులు
మొత్తం వ్యయార్హ ఆదాయం ఖర్చు చేయబడుట లేదు.
వ్యయార్హ ఆదాయం= వినియోగం + పొదుపు

2.4.7 తలసరి ఆదాయం (Per Capita Income)

ఒక నిర్దిష్ట సంవత్సరములో ఒక దేశంలో నివసించు వ్యక్తి యొక్క సగటు ఆదాయాన్ని 'తలసరి ఆదాయం' అంటారు. జాతీయ ఆదాయాన్ని ఆ దేశ మొత్తం జనాభాతో భాగించినచో తలసరి ఆదాయం పొందవచ్చును.



2.4.8 వాస్తవిక ఆదాయం (Real Income)

నామమాత్రపు ఆదాయం అనేది ఒక నిర్దిష్ట సంవత్సరం యొక్క సాధారణ ధరస్థాయి పరంగా వ్యక్తీకరించబడిన జాతీయ ఆదాయం. వాస్తవిక ఆదాయం అనునది నామమాత్ర ఆదాయపు కొనుగోలు శక్తి. ప్రస్తుత ధరల వద్ద ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవల యొక్క తుది విలువ జాతీయ ఆదాయం. కానీ, ఇది ఆర్థిక వ్యవస్థ యొక్క వాస్తవ స్థితిని సూచించదు. వాస్తవిక ఆదాయం ఈ క్రింది విధంగా సూచించబడును.

$$\text{స్థిరమైన ధరల వద్ద వాస్తవిక ఆదాయము} = \frac{\text{ప్రస్తుత ధరల వద్ద జాతీయ ఆదాయం}}{P_1 / P_0}$$

P_1 – ప్రస్తుత సంవత్సర ధరల సూచిక;
P_0 – ఆధార సంవత్సర ధరల సూచిక

2.4.9 GDP డిఫ్లేటర్ (GDP deflator)

జిడిపి డిఫ్లేటర్ అనేది జిడిపిలో చేర్చబడిన వస్తువులు మరియు సేవల ధర మార్పుల సూచిక. ఇది ఒక ధర సూచిక. ఇది ఇచ్చిన సంవత్సరంలో నామమాత్రపు GDP ని అదే సంవత్సరానికి వాస్తవిక GDP ద్వారా భాగించి, 100 చే గుణించడం ద్వారా లెక్కించబడుతుంది.

$$\text{GDP డిఫ్లేటర్} = \frac{\text{నామమాత్ర } GDP}{\text{వాస్తవిక } GDP} \times 100$$

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 22 07-02-2023 13:32:55

2.5 జాతీయ ఆదాయమును కొలిచే పద్ధతులు (Methods of Measuring National Income)



దేశంలో ఉత్పత్తి అయ్యే అన్ని వస్తువులు మరియు సేవలను నిర్ణీత సంవత్సరంలో ధరలను అనుసరించి లెక్కించాలి. ఉత్పత్తి చేయబడిన వస్తు సేవలు వినియోగం కోసం లేదా పొదుపు కోసం ఉపయోగించబడుతుంది. అందువల్ల, జాతీయ ఉత్పత్తిని ఉత్పత్తి, ఆదాయం మరియు వ్యయం అనే మూడు స్థాయిలలో లెక్కించవచ్చు. దీని ప్రకారం, జాతీయ ఆదాయాన్ని కొలవడానికి మూడు పద్ధతులు ఉపయోగించబడతాయి.

1. ఉత్పత్తి లేదా విలువ ఆధార పద్ధతి
2. ఆదాయ పద్ధతి లేదా కారక సంపాదన పద్ధతి
3. వ్యయ పద్ధతి

పై పద్ధతులను సరిగ్గా అనుసరించినట్లైన క్రింది సూత్రం వచ్చును.

ఉత్పత్తి = ఆదాయము = వ్యయము

ఎందుకంటే ఈ మూడు పద్ధతులు ప్రకృతిలో చక్రీయముగా ఉంటాయి. వినియోగము కొరకు ఉత్పత్తి చేయబడును. ఉత్పత్తి కారకాలను వినియోగించడం ద్వారా ఉత్పత్తి ముగిసిన తర్వాత ఆదాయం పెరుగును. ఉత్పత్తి కారకాలకు జీతభత్యాలను అందించి, తద్వారా వ్యయాలు ఖర్చు చేయబడును.

2.5.1 ఉత్పత్తి పద్ధతి (Product Method)

ఉత్పత్తి పద్ధతి అనునది ఒక దేశం యొక్క ఉత్పత్తిని కొలిచే పద్ధతి. దీనిని తయారీ పద్ధతి (Inventory Method) అని కూడా అంటారు. ఈ పద్ధతి ప్రకారం వ్యవసాయం, పరిశ్రమ, వాణిజ్యం మరియు వ్యాపారం వంటి వివిధ రంగాల నుండి జరుగు ఉత్పత్తి యొక్క స్టూల విలువ మాత్రమే జాతీయ ఉత్పత్తి అగును. ఒక రంగం యొక్క ఉత్పత్తి మరొక రంగానికి ఉత్ప్రేరకం అగుట వలన, జాతీయ ఉత్పత్తిలో పొందిన విలువ వాస్తవ మార్కెట్ ధరల రెండు లేక అంత కంటే ఎక్కువ సార్లు GNP లెక్కింపును నివారించడానికి జాగ్రత్త తీసుకోవాలి. రెండుసార్లు లెక్కింపును నివారించడానికి, తుది ఉత్పత్తి యొక్క విలువను GNP యొక్క అంచనాలోకి తీసుకోవాలి లేదా వచ్చిన విలువల మొత్తాన్ని తీసుకోవాలి.

GDP - మొత్తం వ్యయాలు, కారక ఆదాయం లేక ఉత్పత్తి

GDP (వ్యయ పద్ధతి)	GDP (కారక పద్ధతి)	GDP (ఉత్పత్తి విలువ)

• వినియోగం
• ప్రభుత్వ వ్యయం
• పెట్టుబడి వ్యయాలు
• చేయబడిన
• నిల్వ మదింపులో మార్పు
• ఎగుమతులు
• –దిగుమతులు
• = GDP (సమిష్టి డిమాండ్)
	• ఉద్యోగం మరియు స్వయం ఉపాధి నుండి ప్రజలకు వచ్చే ఆదాయం. (ఉదా: కూలీ, జీతములు)
	• ప్రైవేటు వ్యాపార రంగ లాభములు
	• భూ యజమానులు పొందు కౌలు ఆదాయము
		• ముఖ్య ఆర్థిక ఆదాయ జోడింపు రంగాలు
		• అవి:
		  • ప్రాథమిక రంగం
		  • ద్వితీయ రంగం
		  • తృతీయ (తయారీ) రంగం

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 23 07-02-2023 13:32:55

ఉత్పత్తి ప్రక్రియలోని విలువలన్నింటి మొత్తమును లెక్కించుట ద్వారా అంతిమ వస్తువల విలువ లభించును. రెండుసార్లు లెక్కించుటను నివారించుటకై తుది ఉత్పత్తుల విలువను GNP లో చేర్చాలి లేదా విలువల మొత్తమును లెక్కించాలి.

ఖారతదేశంలో, వ్యవసాయ ఉత్పత్తి యొక్క స్థూల విలువ ఈ క్రింది విధంగా లెక్కించ బడుతుంది:

(i) మొత్తం 64 వ్యవసాయ వస్తువుల ఉత్పత్తి అంచనా. హెక్టారుకు ఒక్కో పంట యొక్క సగటు దిగుబడిని లెక్కించి, పైరు చేయబడిన మొత్తం విస్తీర్ణంతో గుణించడం ద్వారా మొత్తం పంట ఉత్పత్తిని లెక్కిస్తారు.

(ii) ప్రతి వస్తువు యొక్క మొత్తం ఉత్పత్తికి మార్కెట్టు ధర విలువ లెక్కింపబడును.

(iii) వ్యవసాయ ఉత్పత్తి యొక్క స్థూల విలువను కొలవడానికి ఈ 64 వస్తువుల యొక్క మొత్తం ఉత్పత్తి విలువ తీసుకోబడుతుంది.

(iv) స్థూల వ్యవసాయ ఉత్పత్తి విలువ నుండి విత్తనాలు, ఎరువులు మరియు ఎరువుల ధర, మార్కెట్టు చార్జీలు, మరమ్మత్తులు తరుగుదల వంటి వాటిని తీసివేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తి యొక్క నికర విలువను కొలుస్తారు.

అదే విధంగా, పశుసంవర్ధక, అటవీ, మత్స్య, గనుల త్రవ్వకం మరియు కర్మాగారాల మొత్తం ఉత్పత్తి విలువ లెక్కించబడి, వాటిని మార్కెట్టు విలువతో గుణించడం ద్వారా ఉత్పత్తి యొక్క మొత్తం విలువ లెక్కించబడును. వ్యవసాయం వంటి ఇతర రంగాల మొత్తం విలువ నుండి ఉత్పాదకాల వ్యయం, తరుగుదలను తీసివేయగా నికర ఉత్పత్తి విలువ లభించును.

ఈ విధంగా ప్రతి రంగం యొక్క నికర విలువ జాతీయ ఆదాయానికి ఆయా రంగాల నికర సహకారాన్ని సూచిస్తుంది.

ముందు జాగ్రత్తలు (Precautions)

అభివృద్ధి చెందని మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉత్పత్తి పద్ధతి అనుసరించబడుతుంది, అయితే ఈ పద్ధతిలో లోపాలు అధికముగా ఉన్నవి. భారతదేశంలో ఈ పద్ధతి వ్యవసాయం, గనులు, హస్తకళలు మరియు తయారీ రంగానికి వర్తించబడుతుంది.

1. ఉత్పత్తి పద్ధతిలో ఒకే వస్తువు పలు దశలలో విలువ లెక్కింపును నివారించాలి. ముడిసరుకు లేదా తుది ఉత్పత్తికి మధ్య ఏ వస్తువును చేర్చకూడదు. ఉదాహరణకు, పత్తి విలువను నూలు ఖరీదులో, నూలు విలువను దుస్తులలో, వస్త్రం యొక్క విలువ వస్త్రోత్పత్తి పరిశ్రమలో లెక్కింపబడును. జోడించిన ప్రతిదశలో విలువను మాత్రమే లెక్కించాలి.

2. జాతీయ ఆదాయాన్ని కొలిచేటప్పుడు స్వీయ వినియోగం కోసం ఉపయోగించే ఉత్పత్తి విలువను లెక్కించాలి.

3. దీర్ఘ కాలిక మన్నిక కలిగిన వస్తువుల విషయంలో, ఉపయోగించిన వస్తువుల అమ్మకం మరియు కొనుగోలు (ఉదాహరణకు ఉపయోగించిన కార్లు) చేర్చకూడదు.

2.5.2 ఆదాయ పద్ధతి (Income Method Factor Earning Method)

ఆదాయ మదింపు పద్ధతి అనునది పంపిణీవైపు నుండి జాతీయ ఆదాయాన్ని లెక్కించుట. ఈ పద్ధతి ప్రకారం, ఉత్పత్తి చేసేటప్పుడు వచ్చే ఆదాయాలన్నింటిని జోడించడం ద్వారా జాతీయాదాయం లెక్కించబడుతుంది. ఆదాయ పద్ధతిని కారకాల సంపాదనా పద్ధతి అని కూడా అంటారు.

లెక్కించు దశలు (Steps involved)

1. సంస్థలన్నియూ వివిధ పారిశ్రామిక సమూహాలుగా వర్గీకరించబడ్డాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 24 07-02-2023 13:32:55

2. కారకాల ఆదాయము కార్మిక ఆదాయము, మూలధన ఆదాయం మరియు మిశ్రమ ఆదాయం అనెడి మూడు రకాల ఆదాయాలుగా వర్గీకరించబడతాయి.

   i) కార్మిక ఆదాయం – కూలీ మరియు జీతాలు, ప్రోత్సాహకాలు, సామాజిక భద్రతకు యజమాని యొక్క సహకారం.

   ii) మూలధన ఆదాయం – లాభము, వడ్డీ, డివిడెండ్ మరియు శాశ్వత చెల్లింపు.

   iii) మిశ్రమ ఆదాయం – వ్యవసాయం, కుటీర పరిశ్రమలు మరియు ఇతర వృత్తుల నుండి లభించు ఆదాయం.

3. దేశీయ కారకాల ఆధాయంతో ఎగుమతులు మరియు దిగుమతుల ద్వారా లభించెడి ఆదాయాన్ని చేర్చుట ద్వారా జాతీయ ఆదాయం లెక్కింపబడును.

$$Y = w + r + i + \pi + (R - P)$$

ఇందులో w = కూలీ, r =అద్దె, i = వడ్డీ,
π = లాభము R = ఎగుమతి P = దిగుమతి

మొత్తం జాతీయ ఆదాయం లెక్కించునపుడు ఇతర రంగములైన చిన్న పరిశ్రమలు, బ్యాంకులు మరియు భీమా, వర్తకము మరియు రవాణా, ప్రభుత్వ సంస్థలు, వృత్తులు, ఇంటిలో పనిచేయువారు, ఇంటి ఆస్తి, విదేశీ ఆర్థిక లావాదేవీల విలువలను లెక్కించెదరు.

విదేశీ నిల్వ చెల్లింపుల నుండి (Balance of Payments) విదేశముల నుండి వచ్చిన లేదా విదేశాలకు వెళ్ళిన మొత్తమునకు సంబంధించిన దత్తాంశమును పొందవచ్చును.

ముందు జాగ్రత్తలు (Precautions)

ఆదాయ పద్ధతి ద్వారా జాతీయ ఆదాయాన్ని అంచనా వేయునపుడు క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి.

చేర్చకూడని అంశములు

1. వర్తమాన సంవత్సరములో పించన్లు, సామాజిక భీమా మొదలైన సేవలకు ఈ చెల్లింపులు స్వీకరించబడనందున బదలీ చెల్లింపులు జాతీయ ఆదాయ లెక్కింపు నందు చేర్చబడవు.
2. ప్రస్తుత సంవత్సరములో వస్తుసేవల ప్రవాహాన్ని సృష్టించనందున ఇంతకు ముందు వినియోగించిన వస్తువుల అమ్మకం నుండి వచ్చే ఆదాయాన్ని జాతీయ ఆదాయంలో భాగంగా పరిగణించకూడదు.
3. లాటరీలు వంటి విండ్ఫాల్ (ఉహించని) లాభాలు ప్రస్తుత ఉత్పాదక కార్యకలాపాల నుండి రసీదులను సూచించనందున వాటిని జాతీయ ఆదాయంలో చేర్చకూడదు.
4. కార్పొరేట్ల లాభాల పన్నులు కంపెనీ లాభంలో భాగంగా ఇప్పటికే చేర్చినందున విడిగా చేర్చకూడదు.

చేర్చవలసిన అంశములు

1. స్వయం ఆక్రమిత ఇల్లు లేదా కార్యాలయాల అద్దె విలువను చేర్చాలి.
2. ఉత్పత్తి యూనిట్ల యజమానులు అందించే సేవల (కుటుంబ కార్మికులు) విలువను చేర్చాలి.

2.5.3 వ్యయ పద్ధతి (Outlay method)

ఈ పద్ధతియందు ఒక సంవత్సరములో సమాజం చేసిన మొత్తం వ్యయం కలసి ఉంటుంది. ఒక సమాజం యొక్క వ్యయాన్ని లెక్కించడానికి, ఇందులో వ్యక్తిగత వినియోగ వ్యయం, నికర దేశీయ పెట్టుబడి, వినియోగం పై ప్రభుత్వ వ్యయం, మూలధన వస్తువులు మరియు నికర ఎగుమతులు ఉన్నాయి. మొత్తం వ్యయాన్ని క్రింది సూత్రముగా లెక్కించవచ్చును.

$$GNP = C + I + G + (X - M)$$

C - ప్రైవేటు వినియోగ వ్యయం
I - ప్రైవేటు పెట్టుబడి వ్యయం

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 25 07-02-2023 13:32:55

G - ప్రభుత్వ వ్యయం

X-M = నికర ఎగమతులు

ముందు జాగ్రత్తలు

1. **ఉపయోగించిన పాత వస్తువులను మరలా కొనడం:** ఇంతకు మునుపే కొనుగోలు చేసిన వస్తువులపై ఖర్చును చేర్చకూడదు.
2. **షేర్లు మరియు పత్రముల కొనుగోలు:** ద్వితీయ మార్కెట్ నందు పాత వాటాలు (షేర్లు) మరియు పత్రములు కొనుగోలుపై ఖర్చును చేర్చకూడదు.
3. **బదిలీ చెల్లింపులు:** ప్రభుత్వము చేయు బదిలీ చెల్లింపులైన వృద్ధుల పెన్షన్లు వంటి వాటికి చేయు ఖర్చులను చేర్చకూడదు.
4. **మధ్యంతర వస్తువులపై ఖర్చు:** వ్యవసాయదారులు విత్తనములు మరియు ఎరువుల కొనుగోలుపై చేయు ఖర్చులు, వస్త్ర పరిశ్రమయందు ప్రత్తి మరియు నూలుకు చేయు ఖర్చులు మొదలగునవి ద్వంద్వ లెక్కింపును నివారించు నిమిత్తము జాతీయ ఆదాయ లెక్కింపులో చేర్చకూడదు. తయారు చేసి ముగించిన వస్తువుల వ్యయం మాత్రమే చేర్చవలయును.

కారకాల వ్యయం (FC)

వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేయుటలో వివిధ రకములైన కారకములను ఉపయోగించెదరు. వీటిని ఉత్పత్తి కారకాలు అని పిలిచెదరు. అవి: భూమి, శ్రమ, మూలధనం మరియు వ్యవస్థాపకత.

వస్తువుల మరియు సేవల ఉత్పత్తిదారులు ఈ ఉత్పత్తి కారకాలను ఉపయోగించడానికి ఖర్చు చేస్తారు. ఈ వ్యయాన్ని వస్తువుల ధరలో చేర్చుదురు.

కారక వ్యయం వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేయునపుడు సంస్థ చేసే ఉత్పత్తి వ్యయాన్ని సూచిస్తుంది.

యంత్రాలను అద్దెకు తీసుకొనుట, భూమి మరియు యంత్రముల కొనుగోలు, కూలి మరియు జీతములు ఇచ్చుట, మూలధనమునకు అగు ఖర్చు (వడ్డీ) మరియు వ్యవస్థాపకునికి లభించు లాభము మొదలగునవి ఉత్పత్తి వ్యయానికి ఉదాహరణములు.

ప్రభుత్వానికి చెల్లించు పన్నులు ఉత్పత్తి వ్యయంలో చేర్చబడుటలేదు. ఎందుకంటే పన్నులు ప్రత్యక్షముగా ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొనుటలేదు.

ఉత్పత్తి యందు రాయితీలు ప్రత్యక్షముగా ప్రభావాన్ని చూపుట వలన ఈ మొత్తాలను కారక వ్యయంలో చూపబడును.

మార్కెట్టు ధర (MP)

ఒకసారి ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవలు మార్కెట్‌లో నిర్ణయించిన ధరకు విక్రయించడం జరుగును.

మార్కెట్ ధర అనునది వినియోగదారులు అమ్మకపుదారునికి వస్తువు ధర చెల్లించి కొనుగోలు చేయడం అగును.

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 26 07-02-2023 13:32:55

మార్కెట్టు ధర నిర్ణయించునపుడు కారక ధరలో ప్రభుత్వము విధించు పన్ను చేర్చబడును. అదే విధంగా ప్రభుత్వము అందించు రాయితీలు కారక ధర యందు తగ్గించబడును.

ప్రభుత్వము విధించు పన్నులు ఉత్పత్తిదారులకు వ్యయముగా ఉండుట వలన, అవి ధరయందు చేర్చబడును. అందువలన ప్రభుత్వము అందించిన రాయితీలు ఇంతకు ముందే కారక వ్యయం యందు చేర్చబడినందున, ఈ మొత్తములు ధరయందు చేర్చబడుటలేదు.

మార్కెట్ ధర **(MP)** = కారక ధర (FC) + పరోక్ష పన్నులు – రాయితీలు ..... సమీకరణం (1) లేదా

కారక ధర **(FC)** = MP - మార్కెట్ ధర (MP) – పరోక్ష పన్నులు + రాయితీలు ..... సమీకరణం (2)

జాతీయ ఆదాయం (NNP_{FC}) = ఒక దేశంలో ఉన్న అన్ని ఉత్పత్తి రంగాలు ఉత్పత్తి చేసిన మొత్తం విలువ – తరుగుదల – నికర పరోక్ష పన్నులు + నికర విదేశీ కారక ఆదాయం.

[నికర పరోక్ష పన్నులు= పరోక్ష పన్నులు – రాయితీలు]

[స్థూల విలువ జోడింపు = ఉత్పత్తి విలువ – మధ్యంతర వినియోగం]

ఉత్పతి విలువ = అమ్మకము + నిల్వలో మార్పు

ఇక్కడ, నిల్వలో మార్పు = ముగింపు నిల్వ – ప్రారంభ నిల్వ

సూచన: ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేయబడిన మొత్తం వస్తువులు అమ్మినట్లయిన, మొత్తం ఉత్పత్తి అమ్మకమునకు సమానముగా ఉండును.

లేదా

ఉత్పత్తి విలువ = ధర × పరిమాణం

GDP_{MP} = ప్రైవేటు అంతిమ వినియోగ వ్యయం + ప్రభుత్వ అంతిమ వినియోగ వ్యయం + స్థూల దేశీయ మూలధన సేకరణ + నికర ఎగుమతులు (ఎగుమతులు– దిగుమతులు)

2.6 జాతీయ ఆదాయ విశ్లేషణ యొక్క ప్రాముఖ్యత (Importance of National Income Analysis)

ఒక దేశ ఆర్థిక అభివృద్ధిలో జాతీయ ఆదాయం ప్రముఖ పాత్ర వహించును. జాతీయాదాయం ఆర్థిక రంగము యొక్క ఖాతా లేక సామాజిక ఖాతాగా (social accounting) చెప్పబడును. జాతీయ ఆదాయ విశ్లేషణ యొక్క ప్రాముఖ్యత ఈ క్రింది విధముగా ఉన్నది.

1. జాతీయ ఆదాయ గణన మూలముగా ఆర్థిక వ్యవస్థలోని అనేక రంగముల ముఖ్యత్వం గురించి, జాతీయ ఆదాయములో ఆ రంగముల భాగస్వామ్యం గురించి తెలుసుకోవచ్చును. ఇంకనూ వస్తువులు మరియు సేవలు ఎట్లు ఉత్పత్తి చేయబడుతుంది, పంపిణీ చేయబడుతుంది, ఉపయోగించబడుతున్నది, పొదుపు చేయబడుచున్నవి మరియు ఏ విధంగా పన్ను విధించబడుతుంది మొదలగునవి తెలుసుకొనుటకు వీలగును.
2. దేశములోని ఆర్థిక విధానం, ద్రవ్య విధానములు, ఆర్థిక ప్రణాళిక రచనకు, దేశం యొక్క వ్యవస్థను సరియైన మార్గంలో నడుపుటకు జాతీయ ఆదాయ గణన తోడ్పడును.

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 27 07-02-2023 13:32:56

3. ప్రణాళిక రచనకు, ప్రణాళికల ఫలితములకు విశ్లేషించుటకు దేశం యొక్క మొత్తం ఆదాయము, ఉత్పత్తి, పొదుపు మరియు వినియోగం యొక్క కొలత మొదలగు గణాంక వివరములను జాతీయ ఆదాయ గణన అందించును.

4. స్వల్పకాల మరియు దీర్ఘకాల ఆర్థిక నమూనాలను తయారు చేయుటకు జాతీయ ఆదాయ గణన ఉపయోగపడును.

5. అంతర్జాతీయంగా పోల్చడానికి, ప్రాంతీయంగా పోల్చడానికి, వివిధ కాలాలలో ఆర్థిక వృద్ధి యొక్క తాత్కాలిక పోలికకు ఉపయోగపడును.

6. జాతీయ ఆదాయం ఆధారముగా తలసరి ఆదాయం లెక్కించబడును. తలసరి ఆదాయం ఒక దేశం యొక్క ఆర్థిక స్థితిగతులను తెలుసుకొనుటకు ఉపయోగపడును.

7. ఒక దేశములో ఉన్నటువంటి అనేక విధములైన ఉత్పత్తి కారకాల ఆదాయ పంపిణీ గురించి తెలుసుకొనుటకు జాతీయాదాయం ఉపయోగపడును.

8. స్థూల ఆర్థిక కారకాలైన పన్నులు – GDP నిష్పత్తి, ప్రస్తుత ఖాతా లోటు – GDP నిష్పత్తి, ఆర్థికలోటు – GDP నిష్పత్తి, అప్పులు – GDP నిష్పత్తి మొదలగునవి కనుగొనుటకు ఉపయోగపడును.

2.7 జాతీయ ఆదాయమును లెక్కించుటలోని సమస్యలు (Difficulties in Measuring National Income)



జాతీయ ఆదాయం లెక్కించునప్పుడు భారతదేశం యొక్క ప్రత్యేకతను దృష్టియందు ఉంచుకోవలెను. భారతదేశము ఒక క్రమబద్ధీకరించబడని వస్తుమార్పిడి పద్ధతిని కలిగి ఉన్నది. అందువలన ఖచ్చితమైన జాతీయ ఆదాయం లెక్కించడానికి కొన్ని సమస్యలు ఎదురగుచున్నవి. అవి:

2.7.1 బదిలీ చెల్లింపులు (Transfer payments)

పింఛన్లు, నిరుద్యోగ భత్యం, రాయితీలు మొదలగునవి ప్రభుత్వం యొక్క వ్యయం ఆగును. కావున ఇవి జాతీయ ఆదాయంలో చేర్చబడదు. ఇవి ఉత్పత్తి ప్రక్రియ యందు పాల్గొనవు.

ఒక సంవత్సరంలో, జాతీయ రుణంపై వడ్డీని కూడా బదిలీ చెల్లింపులుగా పరిగణిస్తారు. ఎందుకంటే ఇది వ్యక్తులు మరియు సంస్థలకు వారి గత పొదుపుపై ఎటువంటి ఉత్పాదక పని లేకుండినను ప్రభుత్వం చెల్లిస్తుంది.

2.7.2 తరుగుదల లెక్కింపు సమస్యలు (Difficulties in assessing depreciation allowance)

జాతీయ ఆదాయం నుండి తరుగుదల భత్యాలు, ప్రమాదవశాత్తు నష్టాలు, మరమ్మత్తు మరియు పునఃస్థాపన వ్యయాల మదింపు అంత

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 28 07-02-2023 13:32:56

తేలికైన పనికాదు. తరుగుదల భత్యం మరియు ఇతర వ్యయాలను లెక్కించడానికి అధిక స్థాయి శ్రద్ధ అవసరం.

2.7.3 డబ్బు చెల్లించని సేవలు (Unpaid services)

ఒక గృహిణి భోజనం తయారు చేయడం, వడ్డించడం, దర్జీ పని, మరమ్మత్తులు, ఉతుకుట, శుభ్ర పరచడం, పిల్లలను పెంచడం వంటి అనేక ఉపయోగకరమైన సేవలను ఏ విధమైన ఆదాయమూ లేకుండా స్నేహం, బంధము. దయ, ప్రేమ, మర్యాద మొదలగు డబ్బుతో విలువ కట్టలేని సేవలు చేయును. కానీ, వారి యొక్క త్యాగము జాతీయ ఉత్పత్తి యందు చేర్చబడలేదు.

2.7.4 చట్ట విరుద్ధ కార్యకలాపముల నుండి లభించు ఆదాయము (Income from illegal activities)

జూదము, దొంగతనము మరియు నకిలీ మధుపానము తయారుచేయుట మొదలగు చట్ట విరుద్ధ కార్యకలాపాల నుండి లభించు ఆదాయమును జాతీయాదాయంలో చేర్చబడుటలేదు. ఈ కార్యకలాపాలు ప్రజల కోరికలను సంతృప్తిపరిచినను, సామాజీకరీతిగా ఉత్పత్తికి సంబంధించినది కాదు.

2.7.5 స్వయం వినియోగానికి చేయు ఉత్పత్తి మరియు ధర మార్పు (Production for self-consumption and changing price)

వ్యవసాయదారులు వారి సొంత వినియోగమునకు ఉత్పత్తియందు ఒక భాగమును నిల్వ ఉంచుకొందురు. మార్కెట్టునందు అమ్మకుండా నిలువ ఉంచిన ఉత్పత్తి జాతీయ ఆదాయంలో చేర్చబడినదా అని కనుగొనుట కష్టతరము.

ఉత్పత్తి పద్ధతి ద్వారా జాతీయ ఆదాయాన్ని ప్రస్తుత మార్కెట్టు ధరల వద్ద తుది వస్తువులు మరియు సేవల విలువతో లెక్కిస్తారు. కానీ ధరలు స్థిరంగా ఉండవు. అవి పెరుగుతాయి లేదా తగ్గుతాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఆర్థికవేత్తలు నిజమైన జాతీయ ఆదాయాన్ని వినియోగదారుల ధరల సూచిక ద్వారా స్థిరమైన ధర స్థాయిలో లెక్కిస్తారు.

2.7.6 మూలధన లాభాలు (Capital Gains)

మూలధన ఆస్తులు అయిన ఇల్లు మరియు ఇతర ఆస్తులు, షేర్లు మొదలగు వాటిని ఎక్కువ ధరకు అమ్ముట వలన మూలధన లాభము లభించును. జాతీయ ఆదాయ గణనయందు మూలధన లాభములను చేర్చుట లేదు.

2.7.7 గణాంక సేకరణ సమస్యలు (Statistical problems)

గణాంక సేకరణయందు అనేక సమస్యలు ఉన్నవి. ఒకే వివరాలను అనేక సార్లు చేర్పుట, గణాంక వివరములు లభించుకుండుట, గణాంక సేకరణ చేయువారి నైపుణ్యం తక్కువగా ఉండుట, నిబద్ధత లేకపోవడం మొదలగు వాటివలన జాతీయ ఆదాయ గణనయందు సమస్యలు రావచ్చును.

1. వ్యవసాయ రంగమందు ఉత్పత్తి కొలతను లెక్కించుట కఠినతరం. ఇంకనూ పశుసంవర్ధక రంగమునందు ఉత్పత్తి గురించి గణాంకములు పూర్తిగా దొరకవు.
2. వివిధ భాషలు మరియు సంస్కృతి కారణముగా గణాంకములు లెక్కించుటయందు సమస్యలు ఏర్పడుతున్నాయి.
3. ప్రభుత్వ అధికారులు – ప్రజల మధ్య సంబంధము మన దేశములో సక్రమముగా లేకుండుట వలన గణాంక సేకరణయందు సమస్యలు ఉద్భవించుచున్నవి. ప్రజలు నిజమైన వివరాలను ఇచ్చుటలేదు.

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 29 07-02-2023 13:32:56

4. గణాంక సిబ్బందిలో ఎక్కువ మంది శిక్షణ లేనివారు మరియు అసమర్థులు.

అందువలన జాతీయ ఆదాయ మదింపులో స్పష్టమైన మరియు కావలసినంత గణాంకములు లేవు. 10 శాతము ఎక్కువగానో లేదా తక్కువగానో లెక్కింపబడుచున్నది. ఈ విధమైన కారణముల వలన భారతదేశం యొక్క GDP విలువయందు ఇంచుమించుగా 2 ట్రిలియన్లు నుండి 5 ట్రిలియన్ల అమెరికన్ డాలర్ల వరకూ వ్యత్యాసం ఉన్నది.

2.8 జాతీయ ఆదాయము మరియు సామాజిక తనిఖీ (National Income and Social Accounting)

సామాజిక తనిఖీ మూలముగా జాతీయ ఆదాయం లెక్కించెదరు. సామాజిక తనిఖీ పద్ధతిలో సంస్థలు, కుటుంబములు, ప్రభుత్వము మొదలగు సంస్థల వ్యవహారములను నమోదుచేసి వాటి మధ్యగల సంబంధమును కనుగొందురు. సామాజిక తనిఖీ చేపట్టడం వలన, ఆర్థికశాస్త్రవేత్తలకు ఆర్థిక విధానాలను రూపొందించడానికి ఉపయోగముగా ఉండును. ఎందుకంటే ఇది ఆర్థిక రంగాల గణాంకాలు మరియు ఆర్థిక కారకాలకు మధ్య గల సంబంధమును వివరించును. ఇంకనూ రాబోవు కాలంలో దేశ ఆర్థిక స్థితిగతులను ఖచ్చితముగా లెక్కించడానికి ఉపయోగపడును.

2.8.1 సామాజిక తనిఖీ మరియు రంగములు (Social Accounting and Sector)

ఈ పద్ధతిలో ఒక దేశము యొక్క ఆర్థిక వ్యవస్థ అనేక రంగములుగా విభజింపబడి ఉండును. వ్యక్తుల సమూహము లేదా సంస్థల సమూహము మధ్య జరుగు ఆర్థిక వ్యవహారములను రంగము అందుము. ఒక దేశం యొక్క ఆర్థిక వ్యవస్థను క్రింది రంగములుగా విభజింపబడింది.

(i) సంస్థలు,

(ii) కుటుంబములు,

(iii) ప్రభుత్వము,

(iv) విదేశీ వ్యాపారం

(v) మూలధన రంగము

- **"సంస్థలు"** ఉత్పత్తి కారకాలను ఉపయోగించి వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేయును.
- **"కుటుంబములు"** తమ కష్టార్జితం ద్వారా నిర్ణీత సంస్థల నుండి కూలీలను, వేతనాలను పొంది, తద్వారా వస్తువులు, సేవలను కొనుగోలు చేయుదురు. సంస్థలు, కుటుంబముల సేవలను పొంది కూలీని ఇచ్చును. కుటుంబములు కూలీని పొంది సంస్థలు ఉత్పత్తి చేసిన వస్తువులు మరియు సేవలను కొనుగోలు చేయుదురు.
- **"ప్రభుత్వము"** ప్రభుత్వ రంగమున గ్రామము, తాలూకా, జిల్లా, రాష్ట్రము. కేంద్ర ప్రభుత్వం అని అనేక దశలు ఉన్నవి. ఎడే మరియు పీకాక్ ప్రకారము ప్రభుత్వము అనునది "ఒకటిగా చేర్చబడిన వ్యక్తులు" అని చెప్పిరి. పన్నులు, అపరాధము, రుసుము మరియు రుణాల మూలముగా ప్రభుత్వ నిధిని ఏర్పరచి వస్తువులను మరియు సేవలను కొనుగోలు చేయుదురు. భద్రత, వైద్యము, విద్య మొదలగునవి ప్రజలకు అందించడం ప్రభుత్వం యొక్క ముఖ్య బాధ్యత. ప్రభుత్వ సంస్థలైన తపాలా కార్యాలయములు మరియు రైల్వే రంగములు ప్రభుత్వ రంగములుగా చేర్చకుండా సంస్థలుగా పిలువబడుతున్నవి.
- **"విదేశీ వ్యాపారము"** ఎగుమతులు మరియు దిగుమతుల మూలముగా లభించు ఆదాయము, విదేశీ రుణాలు, విదేశీ మూలధన ఆదాయము మరియు చెల్లింపులు మొదలగునవి విదేశీ రంగములుగా పిలువబడును.

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 30 07-02-2023 13:32:56

- **"మూలధన రంగము"** మూలధన రంగము పొదుపు మరియు పెట్టుబడిని కలిగి ఉన్నది. భీమా సంస్థలు, బ్యాంకులు, ద్రవ్య (విత్త) సంస్థలు మొదలగు వాటి ద్రవ్య సరఫరా దీనిలో ఉండును. మూలధన రంగమును సంస్థలుగా పిలువరు.ఇది పారిశ్రామిక సంస్థలకు నిధి సహాయము చేయును.

GDP లో పలు రంగాల భాగస్వామ్యమును లెక్కించుటకు, ఒక దేశం యొక్క ఆర్థిక రంగాన్ని ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ రంగాలుగా విభజించినారు.

2.8.2 జాతీయ ఆదాయం మరియు ఆర్థిక సంక్షేమము (National Income and Welfare)

ఒక దేశ అభివృద్ధి మరియు ఆర్థిక హోదా ఆ దేశం యొక్క జాతీయ ఆదాయమును అనుసరించి ఉండును. GDP నందు తలసరి ఆదాయం మరియు దాని యొక్క వార్షిక పెరుగుదల శాతం ఆధారంగా దేశాల యొక్క ఆర్థిక అభివృద్ధి లెక్కించబడును. అధిక తలసరి ఆదాయం గల దేశము అధిక జీవన ప్రమాణ స్థాయితో ఎక్కువ ఆర్థిక సంక్షేమమును కలిగినదిగా ఉండును. అయితే, జిడిపీ (GDP) లేదా తలసరి ఆదాయం అధికరించినా ఆర్థిక సంక్షేమము అధికరించవలననే నిబందనలేదు. ఆర్థిక సంక్షేమ సూచికగా తలసరి ఆదాయం ఎక్కువగా ఉపయోగింపబడిననూ, కొన్ని పరిమితులకు లోబడియుండును.

1. ఆర్థిక సంక్షేమమనునది వస్తువులు మరియు సేవల వినియోగంపై ఆధారపడి ఉన్నది. వినియోగ వస్తువుల కంటే మూలధన వస్తువులు అధికముగా ఉండిన ఆర్థిక సంక్షేమ అభివృద్ధి తక్కువగా ఉండును. అదే విధముగా ఆడంబర వస్తువుల ఉత్పత్తి ధనికులకు మాత్రమే ఉండును.
2. సహజ వనరులైన గాలి, నీరు మరియు నేలలను కాలుష్యము చేసి అధికమైన జ.డి.పి (GDP) పొందిననూ ఆర్థిక సంక్షేమము తగ్గును.
3. యుద్ధ సామాగ్రి ఉత్పత్తి ఎక్కువ అగుట వలన, దేశీయ ఉత్పత్తి పెరిగినను ఆర్థిక సంక్షేమము తగ్గును.
4. మహిళలకు మరియు పిల్లలకు ఉపాధిని కల్పించుట మరియు సిబ్బందిని ఎక్కువ సమయం పని చేయుటకు నిర్బంధించి నందు వలన వారి యొక్క తలసరి ఆదాయం పెరుగును. కానీ, ఆర్థిక సంక్షేమమునందు అభివృద్ధి ఉండదు.

అందువలన భౌతిక జీవన ప్రమాణ సూచిక (Physical Quality of Life Index) అనునది ఆర్థిక సంక్షేమమును లెక్కించు సాధనముగా ఉన్నది. ప్రజల జీవన ప్రమాణ స్థాయి, ఆయుర్దాయం మరియు అక్షరాస్యత (PQLI) లో ఉన్నవి.

2.8.3 జాతీయ ఆదాయం మరియు జాతీయ సంపద యొక్క క్షీణత (National Income & Erosion of national Wealth)

ఎక్కువ GDP ని పొందుట కొరకు దేశం యొక్క సహజ వనరులను అధికముగా కోతకు గురిచేయుదురు లేదా నాశనము చేయుదురు. దీని వలన భవిష్యత్తుయందు అభివృద్ధి తగ్గును. అందువలన జాతీయ ఆదాయం లెక్కించేటప్పుడు సహజ వనరుల నష్టమును జాతీయ ఆదాయం నుండి తీసివేయవలెను.

2.8.4 అమెరికన్ డాలర్లు ఆధారముగా జాతీయ ఆదాయం (National income in terms of US$)

భారత జాతీయ ఆదాయాన్ని అమెరికన్ డాలర్లలో (US$) లెక్కించినపుడు జాతీయాదాయం చాలా తక్కువగా కనిపిస్తుంది. కొనుగోలు శక్తి సమాన (PPP) పద్ధతిని అవలంబిస్తే భారతదేశం యొక్క జాతీయ ఆదాయం కొంచెం అధికంగా కన్పించును.

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 31 07-02-2023 13:32:56

2.8.5 సామాజిక మరియు పర్యావరణ వ్యయం (Social and Environmental Cost)

ఆర్థిక వినియోగ వస్తువులను ఉత్పత్తి చేస్తున్నప్పుడు, అనేక పర్యావరణ మరియు సామాజిక సమస్యలు కూడా ఉత్పత్తి అవుతాయి. అందువల్ల, జాతీయ ఆదాయాన్ని లెక్కించేటప్పుడు అవి కూడా పరిగణించబడాలి.

సారాంశము

ఒక దేశం యొక్క జాతీయ ఆదాయం ఒక దేశం యొక్క ఆర్థిక పనితీరు లేదా ఉత్పత్తి పనితీరును వివరిస్తుంది. ఆర్థికవేత్తలు, విధాన రూపకర్తలు, ప్రభుత్వం, వ్యాపారవేత్తలు మరియు అంతర్జాతీయ ఏజెన్సీలు (IMF, World Bank, etc.,) జాతీయ ఆదాయ వివరాలను ఉపయోగిస్తాయి మరియు వాటిని వివిధ ప్రయోజనాల కోసం విశ్లేషిస్తాయి. జాతీయ ఆదాయ వివరాలు జీవన ప్రమాణ స్థాయి మార్పులను కొలవడంలో సహాయపడుతుంది. మరియు వివిధ దేశాల జీవన ప్రమాణ స్థాయిలను పోల్చడానికి కూడా మనకు సహాయపడుతుంది. జాతీయ ఆదాయ గణాంకాలను ఉపయోగించడం ద్వారా దేశాల అభివృద్ధి స్థాయిని కొలుస్తారు.

పదకోశము

- **స్థూల జాతీయ ఉత్పత్తి (GNP):** ఒక సంవత్సరంలో ఒక దేశంలో ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవల ద్రవ్యవిలువ. దీనిలో తరుగుదల మరియు ఎగుమతులు ఇమిడియున్నవి.
- **నికర జాతీయోత్పత్తి (GNP):** ఒక సంవత్సరంలో ఒక దేశంలో ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవల ద్రవ్య విలువ. దీనిలో తరుగుదలను తీసివేసి నికర ఎగుమతిని చేర్చవలయును.
- **కారక ధరయందు NNP:** అన్నీ కారకాలకు లభించిన మొత్తము ఆదాయము.
- **వ్యక్తిగత ఆదాయము (Personal Income):** ప్రత్యక్ష పన్ను చెల్లించడానికి ముందు ఒక దేశం యొక్క వ్యక్తులు పొందిన మొత్త ఆదాయం.
- **వ్యయార్హ ఆదాయము (Disposable income):** ఇది ఆదాయపు పన్ను చెల్లింపు పోగా, మిగిలిన మొత్తము, ఇది గృహ వినియోగం మరియు పొదుపుల మొత్తం.
- **తలసరి ఆదాయం (Per capita income):** ఒక వ్యక్తి యొక్క వార్షిక సగటు ఆదాయం.
- **సామాజిక తనిఖీ (Social Accounts):** ఆర్థిక కార్యకలాపాలు చేపట్టుట వలన సామాజిక వ్యయాల ఆధారంగా జాతీయ ఆదాయాన్ని లెక్కించడం.
- **డబ్బు చెల్లించని సేవలు (Unpaid services):** భోజనం వండుట, అంట్లు తోముట, పిల్లలను పెంచడం, కుటుంబ స్నేహితులు మరియు బంధువులకు ఏ విదమైన జీతము లేకుండా సేవలను అందించడం.
- **మూలధన రంగము (Capital sector):** ఇది పొదుపు మరియు పెట్టుబడి కార్యకలాపాలను కలిగి ఉన్నది.
- **బదిలీ చెల్లింపులు (Transfer payments):** ప్రభుత్వము చెల్లించు నిరుద్యోగభృతి, పెన్షన్లు మరియు రాయితీలు మొదలగునవి.

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 32 07-02-2023 13:32:56

మాదిరి ప్రశ్నలు

భాగము - అ

సరియైన సమాధానమును ఎన్నుకొని వ్రాయుము.

1. కారక వ్యయంతో నికర జాతీయ ఉత్పత్తిని _____ అని కూడా అంటారు.

   అ) జాతీయ ఆదాయం

   ఆ) దేశీయ ఆదాయం

   ఇ) తలసరి ఆదాయం

   ఈ) జీతం

2. ప్రాథమిక రంగం _____

   అ) పరిశ్రమ ఆ) వాణిజ్యం

   ఇ) వ్యవసాయం ఈ) నిర్మాణం

3. జాతీయ ఆదాయాన్ని ఎన్ని పద్ధతుల ద్వారా కొలుస్తారు?

   అ) రెండు ఆ) మూడు

   ఇ) ఐదు ఈ) నాలుగు

4. అన్ని రకాల _____ కలపడం వలన ఆదాయ పద్ధతియందు జాతీయ ఆదాయము గణించబడుతుంది.

   అ) ఉత్పత్తి ఆ) పన్నులు

   ఇ) ఖర్చు ఈ) ఆదాయం

5. క్రిందివానిలో అతి పెద్ద విలువను కలిగి ఉండునదేది?

   అ) వ్యయార్హ ఆదాయం

   ఆ) వ్యక్తిగత ఆదాయం

   ఇ) NNP

   ఈ) GNP



6. _____ నందు వ్యయ పద్ధతిలో జాతీయ ఆదాయాన్ని గణిస్తారు.

   అ) నిర్మాణ రంగం

   ఆ) వ్యవసాయ రంగం

   ఇ) సేవా రంగం

   ఈ) బ్యాంకింగ్ రంగం

7. తృతీయ రంగాన్ని _____ రంగం అని కూడా అంటారు.

   అ) సేవ ఆ) ఆదాయ

   ఇ) పారిశ్రామిక ఈ) ఉత్పత్తి

8. జాతీయ ఆదాయం ఆర్థిక వ్యవస్థ యొక్క _____ పనితీరు కొలతను సూచించును.

   అ) పారిశ్రామిక ఆ) వ్యవసాయ

   ఇ) ఆర్థిక ఈ) వినియోగ

9. జాతీయ ఆదాయమును _____ తో భాగించుట ద్వారా తలసరి ఆదాయము లభించును.

   అ) ఉత్పత్తి ఆ) దేశం జనాభా

   ఇ) వ్యయం ఈ) GNP

10. GNP = _____ + విదేశీ కారకాల నికర ఆదాయం.

    అ) NNP ఆ) NDP

    ఇ) GDP ఈ) వ్యక్తిగత ఆదాయం

11. NNP అంటే _____

    అ) (Net National Product) నికర జాతీయ ఉత్పత్తి

    ఆ) (National Net product) జాతీయ నికర ఉత్పత్తి

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 33 07-02-2023 13:32:56

ఇ) (National Net Provident) జాతీయ నికర ప్రావిడెంట్

ఈ) (Net National Provident) నికర జాతీయ ప్రావిడెంట్

12. నికర విలువను పొందడానికి _____ స్థూల విలువ నుండి తీసివేయబడుతుంది.

అ) ఆదాయం ఆ) తరుగుదల

ఇ) వ్యయం ఈ) తుది వస్తువుల విలువ

13. భారతదేశంలో ఆర్థిక సంవత్సరంగా లెక్కించు కాలం _____

అ) ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు

ఆ) మార్చి 1 నుండి ఏప్రిల్ 30 వరకు

ఇ) మార్చి 1 నుండి మార్చి 16 వరకు

ఈ) జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు

14. విదేశీ కారకాల నికర ఆదాయాన్ని NNP నుండి తీసివేసినప్పుడు లభించెడి నికర విలువ _____

అ) స్థూల జాతీయ ఉత్పత్తి

ఆ) వ్యయార్హ ఆదాయం

ఇ) నికర దేశీయ ఉత్పత్తి

ఈ) వ్యక్తిగత ఆదాయం

15. ఉత్పత్తి సమయంలో NNP విలువను _____ అంటారు.

అ) కారక వ్యయంతో NNP

ఆ) మార్కెట్ వ్యయంతో NNP

ఇ) కారక వ్యయంతో GNP

ఈ) తలసరి ఆదాయం

16. దేశం యొక్క సగటు ఆదాయం _____

అ) వ్యక్తిగత ఆదాయం

ఆ) తలసరి ఆదాయం

ఇ) ద్రవ్యోల్బణ రేటు

ఈ) వ్యయార్హ ఆదాయం

17. ద్రవ్యోల్బణం కోసం సర్దుబాటు చేసిన జాతీయ ఆదాయ విలువను _____ అంటారు.

అ) ద్రవ్యోల్బణ రేటు

ఆ) వ్యయార్హ ఆదాయం

ఇ) GNP

ఈ) నిజమైన జాతీయ ఆదాయం

18. ప్రవాహ భావన ఏది?

అ) చొక్కాల సంఖ్య

ఆ) మొత్తం సంపద

ఇ) నెలవారీ ఆదాయం

ఈ) ద్రవ్య సరఫరా

19. PQLI అనునది _____ యొక్క సూచిక.

అ) ఆర్థిక వృద్ధి

ఆ) ఆర్థిక సంక్షేమం

ఇ) ఆర్థిక పురోగతి

ఈ) ఆర్థికాభివృద్ధి

20. జాతీయ ఆదాయంలో అత్యధిక నిష్పత్తి _____ నుండి లభించును.

అ) ప్రైవేట్ రంగం

ఆ) స్థానిక రంగం

ఇ) ప్రభుత్వ రంగం

ఈ) పైవి ఏవీ కావు

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 34 07-02-2023 13:32:56

సమాధానములు

1	2	3	4	5	6	7	8	9	10
అ	ఇ	ఆ	ఈ	ఈ	అ	అ	ఇ	ఆ	ఇ
11	12	13	14	15	16	17	18	19	20
అ	ఆ	అ	ఇ	అ	ఆ	ఈ	ఇ	ఆ	అ

భాగము – ఆ

క్రింది ప్రశ్నలకు ఒకటి లేక రెండు వాక్యములలో సమాధానములిమ్ము

21. జాతీయ ఆదాయమును నిర్వచించుము.
22. GNP ను లెక్కించుటకు సూత్రమును వ్రాయుము.
23. NNP మరియు NDP కు మధ్య గల వ్యత్యాసమేమి?
24. GNP మరియు NNP మధ్య గల సంబంధమేమి?
25. 'వ్యక్తిగత ఆదాయం' అను పదమునకు అర్థమేమి?
26. GDP డిఫ్లేటర్‌ను నిర్వచించుము.
27. జాతీయ ఆదాయం లెక్కించుటలో 'స్వయం వినియోగం' ఏవిధముగా సమస్య సృష్టించును?

భాగము– ఇ

క్రింది ప్రశ్నలకు ఒక పేరాలో సమాధానములిమ్ము.

28. తలసరి ఆదాయంపై ఒక జ్ఞాపిక వ్రాయుము.
29. వ్యక్తిగత మరియు వ్యయార్హ ఆదాయమునకు మధ్య గల భేదమేమి?
30. కారక వ్యయం వద్ద NNP ను వివరించుము.
31. వ్యయ పద్ధతిపై ఒక జ్ఞాపిక వ్రాయుము.
32. జాతీయ ఆదాయం లెక్కించుటలో రెండుసార్లు లెక్కింపు సమస్యకు పరిష్కారమేమి?
33. జూతీయ ఆదాయం మరియు సంక్షేమము గురించి వ్రాయుము.
34. జాతీయ ఆదాయము యొక్క ఉపయోగములను జాబితా చేయుము.

భాగము – ఈ

క్రింది ప్రశ్నలకు ఒక పేజిలో సమాధానములిమ్ము.

35. జాతీయ ఆదాయము యొక్క ప్రాముఖ్యమును వివరించుము.
36. జాతీయ ఆదాయమును లెక్కించు పద్ధతులను వివరించుము.
37. జాతీయ ఆదాయమును లెక్కించుట యందు గల సమస్యలేవి?
38. ఆర్థిక విశ్లేషణలో సామాజిక తనిఖీ యొక్క ప్రాముఖ్యతను వివరించుము.

కృత్యము

2001 నుండి వివిధ దేశముల GDP ను పోల్చుము.

పరిశీలనా గ్రంథాలు

1. Jhingan M.L. Macro Economic Theory, Vrinda Publication LTD.
2. Keshava.S.R. Economics, New Age Internatonal Publishers, 2010
3. Mitani D.M. Macroeconomics, Himalaya Publishing House,
4. www.articlelibrary.com

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 36 07-02-2023 13:32:56

అంతర్జాల కృత్యము

జాతీయ ఆదాయము

విద్యార్థులు జాతీయాదాయమును లెక్కించుటకు ఈ కృత్యము తోడ్పడును.



సోపానము 1

- ఇవ్వబడిన URL లేదా QR సంకేతము ద్వారా అంతర్జాల పేజీకి వెళ్ళుము. “Factor Cost and Market price” అను కృత్య పత్రము కనబడును.

సోపానము 2

- ఎడమవైపు గల బాక్స్‌లను క్లిక్ చేయడం ద్వారా విలువను మార్చవచ్చును. కుడివైపు విలువలు లెక్కింపబడి, ప్రదర్శింపబడును. ఫలితాలను నిర్ధారించుకోవచ్చును. ఇంకా వివరాలు కావాలంటే scroll చేసి తర్వాతి పేజీకి వెళ్ళుము.



సోపానము 1



సోపానము 2

చిత్రాలు సూచనకు మాత్రమే.*

ఫినిష్:

https://ggbm.at/dx7bamzw

(or) scan the QR Code

12th_Economics_Telugu_Medium_Chapter_2.indd 37 07-02-2023 13:32:57

అధ్యాయము

3

ఆదాయము మరియు ఉద్యోగిత సిద్ధాంతాలు
(Theories of Employment and Income)

"నిరుద్యోగులు పనిలేకుండా ఉండటం వల్ల నిరాశ, నిస్పృహలతో మరియు ఆత్మ గౌరవం కోల్పోతారు.".

–వోన్నా కాట్. ఏ మరియు వోన్నాకాట్, ఆర్

అభ్యసన లక్ష్యాలు

1. సంపూర్ణ ఉద్యోగం మరియు నిరుద్యోగం యొక్క రకాలను అర్థం చేసుకోవడం.
2. సాంప్రదాయిక ఉద్యోగిత సిద్ధాంతాన్ని నేర్చుకోవడం.
3. కీన్స్ యొక్క ఆదాయము మరియు ఉద్యోగిత సిద్ధాంతం ప్రాముఖ్యతను తెలుసుకొనుట.

3.1 పరిచయము (Introduction)

అనేక దేశాలు ఎదుర్కొన్న ఆర్థిక సమస్యలను ఆర్థిక చరిత్ర సూచిస్తుంది. ఈ సమస్యలో నిరుద్యోగం అత్యంత ముఖ్యమైనదిగా గుర్తించబడినది. సాంప్రదాయ ఆర్థికవేత్తలు మరియు కీన్స్ ఇరువురు ఆదాయము మరియు ఉద్యోగానికి మధ్య సంబంధాన్ని వివరించారు. ఫ్రెంచి ఆర్థికవేత్త 'జె.బి సే' చే చెప్పబడే మార్కెట్ సూత్రముపై సాంప్రదాయ ఆర్థికవేత్తలకు గొప్ప విశ్వాసం ఉండేది. J. M. కీన్స్ 20వ శతాబ్దం మధ్యకాలానికి చెందిన గొప్ప మరియు అత్యంత ప్రభావవంతమైన ఆర్థికవేత్తలలో ఒకరు.

3.2 సంపూర్ణ ఉద్యోగం - అర్థం (Meaning of Full Employment)

పూర్తి ఉపాధి (సంపూర్ణ ఉద్యోగం) అనేది ప్రస్తుత వేతన రేటుతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్న ప్రతి శారీరక వ్యక్తి ఉద్యోగం చేసే పరిస్థితిని సూచిస్తుంది. మరోవిధంగా చెప్పాలంటే, సంపూర్ణ ఉద్యోగం అంటే పని చేయడానికి ఇష్టపడే మరియు పని చేయగలఅర్హత కలిగియుండి ఉద్యోగము పొందుట. కీన్స్ ప్రకారం సంపూర్ణ ఉద్యోగం అనునది నిరుద్యోగం లేకపోవడం.

లెర్నర్ ప్రకారం సంపూర్ణ ఉద్యోగం అనునది "వేతనం మరియు ధర ఏ ఉపాధి స్థాయిలో మారి మారి అధికరించునో అక్కడ సంపూర్ణ ఉద్యోగం ఉంటుంది."

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 38 10-03-2023 11:21:17

ప్రపంచంలోని ప్రతి ఆర్థికవ్యవస్థ కూడా సంపూర్ణ ఉద్యోగం సమతాస్థితిని సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇక్కడ లభ్యం అవుతున్న అన్ని వనరులు కూడా గరిష్ట స్థాయి ఉత్పత్తిని సాధించడం కొరకు పూర్తిగా మరియు సమర్థవంతంగా ఉపయోగించబడతాయి. కానీ వాస్తవానికి, సంపూర్ణ ఉద్యోగం అనే భావన సాధారణంగా ఒక దేశం యొక్క శ్రామికశక్తిని సూచిస్తుంది.

3.3 నిరుద్యోగం మరియు దాని రకాలు (Unemployment and its types)

పని చేయడానికి సిద్ధంగా ఉన్నవారు, పని చేయగలిగిన వారు సరియైన ఉద్యోగాలు పొందలేనప్పుడు నిరుద్యోగ సమస్య ఎదురవుతుంది.

ఉదాహరణకు భారతదేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి విధానాలను రూపొందించేటప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ స్వభావం మరియు భారతదేశంలోని పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగ స్వభావానికి గల తేడాను తెలుసుకోవాలి. భారతదేశ గ్రామీణ ఆర్థికవ్యవస్థ నిరుద్యోగం మరియు తక్కువ ఉపాధి రెండింటిని కలిగి ఉంది. గ్రామీణ నిరుద్యోగిత యొక్క ప్రధాన లక్షణం మారువేషంలో ఉన్న నిరుద్యోగం మరియు ఋతు సంబంధ నిరుద్యోగం రూపంలో నిరుద్యోగం ఉండటం.



భారతదేశంలో పట్టణ ప్రాంతాల్లో సంఘర్షణ, నిర్మాణాత్మక మరియు బహిర్గత నిరుద్యోగం ఉంది. పట్టణీకరణ కారణంగా గ్రామీణ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పట్టణ ప్రాంతాలకు తరలివెళ్ళవలసి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు ఈ వలసలు వెళ్ళుట వలన పట్టణ ప్రాంతాల్లో శ్రామిక శక్తి పరిమాణాన్ని పెంచి, ఇప్పటికే ఉన్న నిరుద్యోగ శ్రామిక శక్తికి మరింత బలాన్ని చేకూరుస్తుంది.

నిరుద్యోగ రకాలు:

భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో నిరుద్యోగ స్వభావం అభివృద్ధి చెందిన దేశాల కంటే భిన్నంగా ఉంటుంది. అభివృద్ధి చెందిన దేశాలలో, నిరుద్యోగం పూర్తిగా తాత్కాలికమైనది లేదా చక్రీయమైనది లేదా ఘర్షణాత్మకమైనది. కానీ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మూలధన కల్పన తక్కువగా ఉండుట వలన ఎక్కువగా నిర్మాణాత్మక నిరుద్యోగం కనబడుతుంది.

దిగువ పేర్కొన్న విధంగా నిరుద్యోగ రకాలు ఉన్నాయి.



1. చక్రీయ నిరుద్యోగం (Cyclical Unemployment)

ఆర్థిక వ్యవస్థలో వాణిజ్యచక్రం తిరోగమన దశలో ఉన్నప్పుడు ఈ నిరుద్యోగం ఉంటుంది. తిరోగమనం మరియు మాంద్యం కాలంలో వ్యాపార చక్రంలో, ఆదాయం మరియు ఉత్పత్తి పడిపోవడం అనేది అధిక నిరుద్యోగానికి దారితీస్తుంది. ఇది సార్థక డిమాండ్ యొక్క లోపం వల్ల ఏర్పడుతుంది. ప్రభుత్వ పెట్టుబడి లేదా విస్తరణ ద్రవ్య విధానం ద్వారా చక్రీయ నిరుద్యోగాన్ని సరి చేయవచ్చు.

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 39 10-03-2023 11:21:17

2. కాలానుగుణ నిరుద్యోగం (Seasonal Unemployment)

ఈ రకమైన నిరుద్యోగం సంవత్సరంలోని కొన్ని ఋతువులలో సంభవిస్తుంది. వ్యవసాయం మరియు వ్యవసాయాధారిత పరిశ్రమలైన చక్కెర ఉత్పత్తి మొదలగు కార్యకలాపాలు నిర్ధిష్ట ఋతువులందు మాత్రమే జరుగుతున్నాయి. ఈ పరిశ్రమలు ఏడాదిలో కొంత కాలం మాత్రమే ఉపాధిని అందిస్తాయి. అందువల్ల ఋతుసంబంధంలేని కాలంలో ప్రజలు నిరుద్యోగులుగా ఉండవచ్చు. కాలానుగుణ నిరుద్యోగం గిరాకీ సంబంధించి కూడా ఏర్పడుతుంది. ఉదాహరణకు ఐస్‌క్రీమ్ పరిశ్రమ, హాలిడే రిసార్ట్స్ మొదలైనవి.

3. ఘర్షణాత్మక (సంఘృష్ట) నిరుద్యోగం (Temporary Unemployment)

కార్మికుల సరఫరా, కార్మికుల డిమాండ్ మధ్య అసమతుల్యత కారణంగా ఘర్షణాత్మక నిరుద్యోగం ఏర్పడుతుంది. శ్రామికులు ఒక చోటునుండి మరొక చోటికి కదలలేక పోవడం, అవసరమైన నైపుణ్యాలు లేకపోవడం, యంత్రాల కొరత, ముడిపదార్థాల కొరత మొదలైనవి ఇందుకు కారణం. ఉద్యోగాలు కోల్పోయే వారు, ఉద్యోగాల అన్వేషణలో ఉన్నవారు కూడా ఘర్షణాత్మక నిరుద్యోగం క్రింద చేర్చబడుతారు.

4. విద్యావంతుల నిరుద్యోగం (Educated Unemployment)

కొన్నిసార్లు విద్యార్హతలు ఉద్యోగానికి సరిపోనప్పుడు విద్యావంతులు తక్కువ స్థాయి ఉద్యోగస్తులుగా లేదా నిరుద్యోగులుగా ఉంటారు. విద్యావ్యవస్థ లోపభూయిష్టంగా ఉండటం, ఉపాధి నైపుణ్యాలు లేకపోవడం, అధిక విద్యార్థుల సంఖ్య, ఉన్నత ఉద్యోగాలకు ప్రాధాన్యం మొదలగునవి భారతదేశంలో విద్యావంతుల నిరుద్యోగితకు కారణం అవుతుంది.

5. సాంకేతిక నిరుద్యోగం (Technical Unemployment)

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మూలధనంతో కూడుకున్నది. తక్కువ కార్మికులు అవసరం, సాంకేతిక నిరుద్యోగానికి దోహదం చేస్తుంది. ఈ రోజుల్లో, ఆవిష్కరణలు మరియు నవ కల్పనలు అక్కడ ఉన్న కార్మికులచే క్రొత్త పద్ధతులను అవలంబించడానికి దారితీస్తాయి. సాంకేతిక నిరుద్యోగానికి కార్మికులను తక్కువ సంఖ్యలో ఉపయోగించుకోవడం కారణమవుతుంది.

6. వ్యవస్థాపకపరమైన నిరుద్యోగం (Structural Unemployment)

వ్యవస్థాపకపరమైన నిరుద్యోగం అనేది సమాజ నిర్మాణంలో తీవ్రమైన మార్పుకు కారణం. ఉత్పత్తికి గిరాకీ లేకపోవడం లేదా ఇతర ఉత్పత్తులకు డిమాండ్ మారడం ఈ రకమైన నిరుద్యోగానికి కారణం అవుతుంది. ఉదాహరణకు మొబైల్ ఫోన్లకు డిమాండ్ పెరగడం వల్ల కెమెరాలు, టేప్ రికార్డర్లు మొదలైన వాటి డిమాండ్ పై తీవ్ర ప్రభావం పడింది. అందువల్ల ఈ రకమైన నిరుద్యోగిత వలన ఆర్థిక నిర్మాణంలో భారీ మరియు లోతైన మార్పులకు దారితీస్తుంది.

7. ప్రచ్ఛన్న నిరుద్యోగం (Disguised Unemployment)



వాస్తవానికి అవసరమైన దానికంటే ఎక్కువ మంది వ్యక్తులు ఉన్నప్పుడు ప్రచ్ఛన్న (పరోక్ష) నిరుద్యోగం ఏర్పడుతుంది. కొంతమంది కార్మికులు వెనక్కి పోయినా ఉత్పత్తిలో మార్పుండదు. ఈ రకమైన నిరుద్యోగంవ్యవసాయ రంగంలో కనిపిస్తుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సాధారణ గంటలు పనిచేయడం ద్వారా ఉత్పత్తి చేసే దానికంటే తక్కువగా ఉన్నట్లయితే, పరోక్ష నిరుద్యోగంగా చెప్పబడుతుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 40 10-03-2023 11:21:17

ఈ పరిస్థితిలో, శ్రమ యొక్క ఉపాంత ఉత్పాదకత సున్నా లేదా తక్కువ లేదా ఋణాత్మకం.

3.4 శాస్త్రీయ సిద్ధాంతం (సంప్రదాయ ఉద్యోగితా సిద్ధాంతం) (Classical Theory of Employment)

ఉద్యోగానికి (ఉపాధి) సంబంధించిన సంప్రదాయిక సిద్ధాంతంగా ముద్ర వేయగల ఒకే ఒక్క సిద్ధాంతం లేదు. ఉపాధికి సంబంధించిన సంప్రదాయిక సిద్ధాంతం ఆర్థిక వ్యవస్థలో ఆదాయం, ఉద్యోగం అనే అంశంపై సాంప్రదాయిక అర్థశాస్త్రవేత్తల భిన్న అభిప్రాయాలతో ఇమిడి ఉంది. ఆడమ్ స్మిత్ 1776లో "దేశ సంపదకు గల కారణములు మరియు వాటి స్థితి" (An Enquiry into the Nature and Causes of the wealth of Nations) అనే పుస్తకాన్ని రచించాడు. ఈ పుస్తకం వెలువడినప్పటి నుంచి సాంప్రదాయ సిద్ధాంతమును డేవిడ్ రికార్డో, జె.ఎస్.మిల్, జె.బి. సే మరియు ఎ.సి పిగోలు అభివృద్ధి చేశారు.

ఆర్థిక వ్యవస్థలో దీర్ఘకాలంలో ద్రవ్యోల్బణం లేకుండా సంపూర్ణ ఉద్యోగం ఉంటుందని సాంప్రదాయిక ఆర్థికవేత్తలు భావించారు. వేతనాలు మరియు వస్తువుల ధరలు సరళతరంగా ఉన్నాయని మరియు ఆర్థిక వ్యవస్థలో పోటీ మార్కెట్ (లాస్సెజ్-ఫెయిర్ ఎకానమీ) ఉందని కూడా వారు భావించారు.

3.4.1 సే మార్కెట్ నియమం (Say's Law of Market)


జె.బి.సే

జె.బి.సే యొక్క మార్కెట్ నియమం సంప్రదాయ ఉద్యోగ సిద్ధాంతం యొక్క ప్రధాన సూత్రం. జె.బి.సే (1776 - 1832) ఫ్రెంచి ఆర్థికవేత్త మరియు పారిశ్రామికవేత్త. ఇతడు ఆడమ్ స్మిత్ మరియు డేవిడ్ రికార్డోల రచనలచే ప్రభావితుడైనాడు. ఇతడు 'సరఫరా తన సొంత డిమాండ్‌ను సృష్టిస్తుంది' అనే ప్రతిపాదనను పేర్కొన్నారు. అందువల్ల సాధారణంగా, ఆర్థిక వ్యవస్థలో అధిక ఉత్పత్తి మరియు నిరుద్యోగ సమస్య ఉండదు.

జె.బి.సే ప్రకారం, "ఆర్థిక వ్యవస్థలోని సంస్థల ద్వారా వస్తువులు ఉత్పత్తి చేయబడినప్పుడు, అవి ఉత్పత్తి కారకాలకు ప్రతిఫలం చెల్లిస్తుంది. ఉత్పత్తి కారకాలను బట్టి ప్రతిఫలం పొందిన కుటుంబాలు, ఉత్పత్తి చేసిన వస్తువులు, సేవల కొనుగోలు పై ఖర్చు చేస్తారు. అందువల్ల, ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి అయిన ప్రతి ఉత్పత్తి మార్కెట్లో దాని విలువకు సమానమైన డిమాండ్‌ను సృష్టిస్తుంది.



క్లుప్తంగా చెప్పాలంటే, ఈ సాంప్రదాయిక సిద్ధాంతం ఇలా వివరిస్తుంది, "ఒక వ్యక్తి ఉత్పత్తి నుండి తన ఆదాయాన్ని పొందుతాడు. ఒక వ్యక్తి ఉత్పత్తి నుండి పొందిన ఆదాయాన్ని ఇతరులు ఉత్పత్తి చేసే వస్తువులు మరియు సేవల కొనుగోలు కొరకు

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 41 10-03-2023 11:21:17

ఖర్చు చేయబడుతుంది. కాబట్టి ఆర్థిక వ్యవస్థలోని మొత్తం ఉత్పత్తి మొత్తం ఆదాయానికి సమానం.

సే సిద్ధాంతానికి ముందు మరియు తరువాతి భావనలు

సరఫరా సొంత డిమాండును సృష్టిస్తుంది లేదా మొత్తం పెట్టుబడి మొత్తం పొదుపుతో సమానం అనే ప్రకటన సిద్ధాంతానికి ముందు కోణంలో ఎల్లప్పుడూ మంచిది, ఎందుకంటే ఇది కేవలం ఖాతా గుర్తింపు. అయితే, మార్కెట్ యొక్క సిద్ధాంతం ప్రకారం, ఈ రెండూ పూర్వపు అర్థంలో సమానమని, అనగా, ప్రజలు ఉత్పత్తి చేసే మొత్తం పరిమాణం, అంటే, సమిష్టి సరఫరా వారు కొనడానికి సిద్ధముగా ఉన్న మొత్తం పరిమాణానికి సమానంగా ఉండాలి, అనగా సమిష్టి డిమాండ్.

సే మార్కెట్ సూత్రం యొక్క అంచనాలు (ప్రమేయాలు) (Assumptions of the Say's law of market)

సే మార్కెట్ నియమం ఈ దిగువ అంచనాలుపై ఆధారపడి ఉంటుంది:

1. ఏ ఒక్క కొనుగోలుదారుడో లేదా అమ్మకందారుడో లేదా ఉత్పాదకాలు ధరపై ప్రభావం చూపదు.
2. సంపూర్ణ ఉద్యోగ అవకాశములుండును.
3. వ్యక్తులు స్వశక్తి ద్వారా ప్రేరేపించబడతారు. స్వశక్తి ఆర్థిక నిర్ణయాలను నిర్ణయిస్తాయి.
4. పూర్తి ఉపాధి సమతుల్యత యొక్క స్వయంచాలక మరియు స్వీయ సర్దుబాటు ప్రక్రియకు లైసెజ్ ఫెయిర్ విధానం అవసరం. మార్కెట్ శక్తులు ప్రతిదానిని సరిగ్గా నిర్ణయిస్తాయి.
5. శ్రమ మరియు ఉత్పత్తి మార్కెట్లలో సంపూర్ణ పోటీ ఉంటుంది.
6. వేతన ధర వెసులుబాటు ఉండును.
7. ద్రవ్య మార్పిడి సాధనంగా మాత్రమే పనిచేస్తుంది.
8. దీర్ఘకాల విశ్లేషణ.
9. అధిక ఉత్పత్తి, నిరుద్యోగానికి అవకాశం లేదు.
10. ఉపయోగించని వనరులను సంపూర్ణ ఉపాధి చేరే వరకు ఉపయోగించవలెను.
11. ప్రభుత్వ జోక్యం ఉండదు. ధరల యంత్రాంగం స్వేచ్ఛగా పనిచేస్తుంది.
12. వడ్డీ రేటు మార్పు వలన పొదుపు చేయడం–పెట్టుబడి సమానత్వం పొందుట వీలు కలుగును.

సే నియమం యొక్క ప్రభావములు (Implications of Say's Law)

1. అధిక ఉత్పత్తికి లేదా నిరుద్యోగమునకు అవకాశం లేదు
2. ఆర్థిక వ్యవస్థలో వినియోగించని వనరులు ఉంటే వాటిని పూర్తి ఉపాధి వరకు వినియోగించుకోవడం లాభదాయకం. కారకాలు తమ ఉత్పాదకతకు సమానంగా ప్రతిఫలాలను అంగీకరించడానికి సిద్ధంగా ఉన్న పరిస్థితుల్లో ఇది వాస్తవమగును.
3. ఆర్థిక వ్యవస్థలో స్వయంచాలికమైన ధరల యంత్రాంగం పనిచేస్తుంది. కనుక, ప్రభుత్వ జోక్యం అవసరంలేదు.(అయితే, జె.ఎం కీన్స్ ప్రభుత్వ పాత్రను నొక్కి వక్కాణించాడు)
4. వడ్డీ సరళత్వము వలన పొదుపు మరియు పెట్టుబడి మధ్య సమానత్వము ఏర్పడును.
5. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యం మార్పిడి సాధనంగా మాత్రమే ఉండును. కనుక, నిష్క్రియ ద్రవ్యమును ప్రజలు చేతియందు ఉంచుకొనరు.

సే సిద్ధాంతముపై విమర్శలు (Criticisms of Say's Law)

సే యొక్క సిద్ధాంతంపై క్రింది విమర్శలు ఉన్నాయి:

1. కీన్స్ ప్రకారం, సరఫరా దానికి కావలసిన డిమాండును సృష్టించదు. ఉత్పత్తి పెరుగుదలకు అనుగుణంగా డిమాండ్ పెరగనిచో ఈ సిద్ధాంతము వర్తించదు.
2. స్వయంచాలక సర్దుబాటు ప్రక్రియ నిరుద్యోగాన్ని తొలగించదు. పెట్టుబడుల రేటు పెరగడం ద్వారా నిరుద్యోగాన్ని నిర్మూలించవచ్చును.

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 42 10-03-2023 11:21:17

3 ద్రవ్యం తటస్థంగా ఉండదు. వ్యక్తులు ఊహించని ఆకస్మిక పరిస్థితుల కోసం డబ్బును కలిగి ఉంటారు. వ్యాపారవేత్తలు భవిష్యత్ కార్యకలాపాల కోసం నగదు నిల్వను ఉంచుతారు.

4. సరఫరా తన సొంత డిమాండును సృష్టిస్తుంది మరియు అధిక ఉత్పత్తి లేదు అనే ప్రతిపాదనపై సే నియమం ఆధారపడి ఉంటుంది. అధిక ఉత్పత్తి సాధ్యమేనని కీన్స్ తెలిపారు.

5. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలలో ఉపాధి తక్కువగా ఉన్నందున కీన్స్ పూర్తి ఉపాధిని ప్రత్యేక సందర్భంగా భావిస్తారు.

6. ఉత్పత్తి, సామూహిక నిరుద్యోగం విషయంలో ప్రభుత్వ జోక్యం అవసరం.

3.5 కీన్స్ ఆదాయ మరియు ఉద్యోగితా సిద్ధాంతం (Keynes' Theory of Employment and Income)

SJTI4



జాన్ మైనర్డ్ కీన్స్

కీన్స్ 1936లో ప్రచురించిన గ్రంథం "ది జనరల్ థీయరీ ఆఫ్ ఎంప్లాయ్మెంట్, ఇంటరెస్ట్ అండ్ మనీ". ఇది ఆధునిక ఆర్థిక సిద్ధాంతాల యొక్క అభివృద్ధిలో ఒక మలుపుగా ఉన్న ఒక ముఖ్యమైన రచన.

కీన్స్ సిద్ధాంతం సాంప్రదాయిక అర్థశాస్త్రవేత్తల సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఉంది. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలోని మార్కెట్ శక్తులు సమతాస్థితిని సాధించడానికి వాటిని అవి సర్దుబాటు చేసుకోగలుగుతాయి. కీన్స్ సాంప్రదాయిక ఆర్థికవేత్తలను విమర్శించడమే కాకుండా, తన సొంత ఉద్యోగ సిద్ధాంతాన్ని కూడా సమర్థించాడు.

కీన్స్ సిద్ధాంతం అనేది అన్ని రకాల పరిస్థితులను వివరించడానికి ప్రయత్నించినప్పుడు ఒక సాధారణ సిద్ధాంతం, అంటే ఉపాధి యొక్క సమతాస్థాయి మాత్రమే కాకుండా, పూర్తి ఉపాధి భావన మరియు ఉపాధి తక్కువగా ఉండే అవకాశం కూడా ఉంది.

కీన్స్ ఉద్యోగ సిద్ధాంతం స్వల్పకాలిక దృక్కోణం ఆధారంగా జరిగింది. ఆయన అభిప్రాయం ప్రకారం, పెట్టుబడి వస్తువులు, శ్రమ సరఫరా, సాంకేతిక పరిజ్ఞానం మరియు శ్రామిక సామర్థ్యం వంటి ఉత్పత్తి కారకాలు ఉపాధి స్థాయిని నిర్ణయించేటప్పుడు మారకుండా ఉంటాయి.

20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన ఆర్థికవేత్తలలో **జాన్ మైనర్డ్ కీన్స్** ఒకరు. 1883లో కేంబ్రిడ్జిలో జన్మించాడు. ఆర్థికవేత్తగా ఆయన చేసిన కృషికి తోడు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు డైరెక్టర్‌గా, బ్రిటన్ వుడ్స్ సమావేశంలో బ్రిటిష్ ప్రతినిధి బృందానికి నాయకుడిగా పనిచేశాడు. ఆయన ఆలోచన ఆధారంగా ఆర్థిక సిద్ధాంతం కీన్స్ యొక్క అర్థశాస్త్రంగా పిలువబడింది. మరియు నేడు, ముఖ్యంగా స్థూల అర్థశాస్త్రంలో ఇతని సిద్ధాంతం ప్రభావం చూపుతున్నది.

3.6 సార్థక డిమాండ్ (Effective Demand)

కీన్స్ యొక్క ఆదాయ మరియు ఉద్యోగితా సిద్ధాంతపు ప్రారంభ స్థానం సార్థక డిమాండు. సార్థక డిమాండు అంటే, పరిశ్రమ యొక్క ఉత్పత్తుల కొరకు ప్రజలు వాస్తవంగా ఖర్చు చేసే ద్రవ్యమును తెలియజేస్తుంది. వ్యవస్థాపకులు అందుకొనే డబ్బును అద్దె, వేతనాలు, వడ్డీ మరియు లాభం రూపంలో చెల్లిస్తారు. అందువల్ల సార్థక డిమాండు జాతీయాదాయానికి సమానం.

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 43 10-03-2023 11:21:17



సార్థక డిమాండ్ పెరగడం వల్ల ఉద్యోగితా స్థాయి పెరుగుతుంది. మొత్తం సార్థక డిమాండ్ తగ్గడం వల్ల నిరుద్యోగం వస్తుంది. అందువల్ల ఒక దేశం యొక్క సమిష్టి డిమాండు సాయంతో ఒక దేశం యొక్క మొత్తం ఉపాధిని తెలుసుకోవచ్చు.

కీన్స్ సిద్ధాంతం ప్రకారం, "సార్థక డిమాండు వస్తు మరియు సేవల వినియోగం మరియు పెట్టుబడిపై ఖర్చు పెట్టిన ద్రవ్యంను సూచిస్తుంది. మొత్తం వ్యయం జాతీయ ఆదాయానికి సమానం, ఇది జాతీయ ఉత్పత్తితో సమానం. ఒక ఆర్థిక వ్యవస్థ యొక్క ఉపాధి మరియు దిగుబడి మధ్య సంబంధం, మొత్తం సరఫరా మరియు సమిష్టి డిమాండ్ యొక్క శక్తుల ద్వారా నిర్ణయించబడే సార్థక డిమాండ్ స్థాయిపై ఆధారపడి ఉంటుంది.

సార్థక డిమాండ్ = Y = C + I = ఉత్పత్తి = ఉద్యోగం

సార్థక డిమాండ్ ఆనేది ఆర్థిక వ్యవస్థలో ఉపాధి స్థాయిని నిర్ణయిస్తుంది. డిమాండ్ పెరిగినప్పుడు ఉపాధి పెరుగుతుంది. సార్థక డిమాండ్ తగ్గినప్పుడు, ఉపాధి స్థాయి తగ్గుతుంది. సార్థక డిమాండ్ అనేది వినియోగ మరియు పెట్టుబడి వ్యయాలను నిర్ణయించే రెండు నిర్ణయాలు. వినియోగ విధి ప్రజల ఆదాయం, వినియోగం పై ఆధారపడి ఉంటుంది. కీన్స్ ప్రకారం, ఆదాయం పెరిగితే, వినియోగం కూడా పెరుగుతుంది కానీ ఆదాయంలో పెరుగుదల కంటే వినియోగం పెరుగుదల తక్కువ.

వడ్డీ రేటు మరియు పెట్టుబడి యొక్క ఉపాంత సామర్థ్యం పెట్టుబడి స్థాయిలను నిర్ణయిస్తాయి. వడ్డీ రేటు ద్రవ్య సరఫరా ఉద్దేశ్యం, వ్యాపార ఉద్దేశ్యం, ముందు జాగ్రత్త ఉద్దేశ్యం అనే మూడు ఉద్దేశ్యాల ఆధారంగా ఆధారంగా ఉంటుంది. మూలధన ఆస్తి నుండి లభించు ఆదాయము మరియు మూలధన సరఫరా ధర అనే రెండు కారకాలపై MEC ఆధారపడుతుంది.

(మరిన్ని వివరాలకు 4వ అధ్యాయాన్ని చూడుము)

3.6.1 సమిష్టి డిమాండ్ పటము (Aggregate Demand Function (ADF))

కీన్స్ నమూనాలో ఉత్పత్తి ప్రధానంగా సమిష్టి డిమాండ్ ద్వారా నిర్ణయించబడుతుంది. సమిష్టి డిమాండు అంటే, కార్మికుల సంఖ్య ద్వారా ఉత్పత్తి అయ్యే ఉత్పత్తిని అమ్మడం ద్వారా వ్యవస్థాపకులు పొందిన ద్రవ్యము. అందువల్ల, వివిధ స్థాయిలలో ఉపాధిని ఉపయోగించి ఉత్పత్తి చేయడం ద్వారా ఆశించిన ఆదాయం లేదా రాబడి అంటారు.

సమిష్టి డిమాండ్ దిగువ పేర్కొన్న నాలుగు భాగాలను కలిగి ఉంటుంది.

1. వినియోగ డిమాండ్
2. పెట్టుబడుల డిమాండ్
3. ప్రభుత్వ వ్యయం
4. నికర ఎగుమతి (ఎగుమతి – దిగుమతి)

కోరుకున్న లేదా ప్రణాళికాబద్ధమైన డిమాండ్ (ఖర్చు) అనేది గృహ, సంస్థలు, ప్రభుత్వాలు మరియు విదేశీ కొనుగోలుదారులు మొదలగువారు దేశీయఉత్పత్తిపై ఖర్చు పెట్టడానికి ఇష్టపడే మొత్తం. మరో విధంగా చెప్పాలంటే ఆర్థిక వ్యవస్థలో వాంఛిత డిమాండ్ అనేది వాంఛిత ప్రైవేట్ వినియోగ వ్యయం, ఆశించిన పెట్టుబడి వ్యయం, ఆశించిన ప్రభుత్వ వ్యయం మరియు ఆశించిన నికర ఎగుమతుల మొత్తం (ఎగుమతులు మరియు దిగుమతుల మధ్య వ్యత్యాసం), అందువల్ల, కోరుకున్న ఖర్చును సమిష్టి వ్యయం (డిమాండ్) అని అంటారు, మరియు దీనిని ఇలా వ్యక్తీకరించవచ్చు:

AD = C + I + G + (X – M)

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 44 10-03-2023 11:21:18



పటము 3.1

పటము 3.1 ఉపాధి పరిమాణంలో పెరుగుదల లేదా తగ్గుదలతో సమిష్టి డిమాండ్ రేటు పెరుగుతుంది లేదా తగ్గుతుందని వివరిస్తుంది. సమిష్టి డిమాండ్ వక్రత ప్రారంభంలో పెరుగుతున్న రేటుతో పెరుగుతుంది మరియు తరువాత తగ్గుతున్న రేటులో పెరుగుతుందని ఇది సూచిస్తుంది.

3.6.2 సమిష్టి సరఫరా ఫలం (Aggregate Supply Function (ASF))

సమిష్టి సరఫరా ఫలం ఉపాధి స్థాయి పెరుగుతున్న ఫలం. సమిష్టి సరఫరా ఒక సంవత్సరములో ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవల మొత్తము ఉత్పత్తి విలువను మారుస్తుంది. మరోమాటలో చెప్పాలంటే సమిష్టి సరఫరా జాతీయ ఉత్పత్తి విలువకు సమానం.

మరోమాటలో చెప్పాలంటే మొత్తం సరఫరా అవసరమైన ఉత్పత్తి చేయడానికి అవసరమైన కార్మికులు మరియు సామగ్రిని సూచిస్తుంది. యజమానులు కార్మికులను నియమించుకొంటారు. వస్తువులను ఉత్పత్తి చేయడానికి వివిధ ఉత్పాదకాలు మరియు ముడిపదార్థాలను కొనుగోలు చేస్తారు. అందువలన ఉత్పత్తిలో ఖర్చు ఉంటుంది. ఉత్పత్తి చేసిన ఉత్పత్తి అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం ఒక నిర్ధిష్ట స్థాయిలో ఉత్పత్తి వ్యయాన్ని మించి ఉంటే, వ్యవస్థాపకుడు ఎక్కువ శ్రమ మరియు ఇతర ఉత్పాదకాలు ఎక్కువ ఉత్పత్తి చేయడానికి ప్రోత్సహించబడతారు.

సమిష్టి సరఫరా ధర అనేది ఆర్థిక వ్యవస్థలోని వ్యవస్థాపకులందరూ ఇచ్చిన కార్మికుల సంఖ్య ద్వారా ఉత్పత్తి చేయబడిన ఉత్పత్తి అమ్మకం నుండి పొందాలని ఆశించే మొత్తం ద్రవ్యము. 'ధర' అనే పదం ఉత్పత్తి అమ్మకం (అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం) నుండి వచ్చిన ద్రవ్యమును సూచిస్తుంది. అందువల్ల, వివిధ స్థాయిల ఉపాధికి వేర్వేరు మొత్తం ధరలు ఉన్నాయి.

సమిష్టి సరఫరా యొక్క బాగాలు:

1. సమిష్టి (కావలసిన) వినియోగ వ్యయం (C)
2. సమిష్టి (వాంఛిత) ప్రైవేట్ పొదుపు (S)
3. నికర పన్ను చెల్లింపులు (T) ప్రభుత్వం ద్వారా అందుకోవలసిన మొత్తం పన్ను చెల్లింపు, బదిలీ చెల్లింపులు, సబ్సిడీ మరియు వడ్డీ చెల్లింపులు)
4. విదేశీయులకు వ్యక్తిగత (వాంఛిత) బదిలీ చెల్లింపులు (Rf)/(ఉదా. అంతర్జాతీయ సహాయ చర్యలకు విరాళాలు)

మొత్తం సరఫరా = C + S + T + Rf = ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి అయ్యే మొత్తం ఆదాయం

దిగువ పటం 3.2, స్థిరమైన ద్రవ్య వేతనాలు. చర ద్రవ్య వేతనాలను ఊహించడం కొరకు రెండు సమాంతర రేఖల ఆకారాం ద్వారా చూపబడింది.

సమిష్టి సరఫరా రేఖ



పటము 3.2

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 45 10-03-2023 11:21:18

ద్రవ్య వేతనాలు స్థిరంగా ఉంటే, Z వక్రరేఖ స్థిరంగా ఉంటుంది. Z_1 వక్ర రేఖ నాన్ – లీనియర్ ఎందుకంటే ఉపాధితో వేతన రేటు పెరుగుతుంది. Nf యొక్క పూర్తి ఉపాధి స్థాయి చేరుకున్నప్పుడు, ఎక్కువ మంది వ్యక్తులను నియమించడం ద్వారా దిగుబడి పెంచడం అసాధ్యం. అందువల్ల సమిష్టి సరఫరా రేఖ అవ్యాకోచముగా మారుతుంది! (నిలువు సరళరేఖ)

సమిష్టి సరఫరా రేఖ యొక్క వాలు ఉపాధి మరియు ఉత్పాదకత మధ్య సంబంధంపై ఆధారపడి ఉంటుంది. మూలధన నిల్వ స్థిరంగా ఉంటుంది. అందువల్ల ఎక్కువ మంది కార్మికులు పని చేస్తున్నందున ఉపాంత రాబడిని తగ్గించే విధి జరుగుతుంది, ఈ సంబంధం ఆధారంగా, సమిష్టి సరఫరా రేఖ పైకి వాలుగా ఉంటుందని ఆశించవచ్చు. వాస్తవానికి సమిష్టి సరఫరా రేఖా పటం 3.2 లో Z1 లాగా ఉంటుంది. అందువల్ల మొత్తం సరఫరా ధర మరియు వేతనాల మధ్య సంబంధంపై ఆధారపడి ఉంటుంది. ధరలు ఎక్కువగా ఉండి, వేతనాలు తక్కువగా ఉంటే, వ్యవస్థాపకులు కార్మికులను నియమించడానికి ప్రయత్నిస్తారు. ధరలు తక్కువగా ఉంటే మరియు వేతనాలు ఎక్కువగా ఉంటే, పెట్టుబడి తగ్గించబడుతుంది, ఉత్పత్తి తగ్గుతుంది మరియు ఉత్పాదక సామర్థ్యంలో తగ్గుదల ఉంటుంది. అందువల్ల ఆర్థిక కార్యకలాపాల స్థాయిని నిర్ణయించడంలో సమిష్టి సరఫరా ఒక ప్రముఖ పాత్ర వహిస్తుంది.

3.6.3 ADF మరియు ASF మధ్య సమతాస్థితి (Equilibrium between ADF and ASF)

కీన్స్ ఉద్యోగతా సిద్ధాంతం ప్రకారం, ADF మరియు ASF మధ్య సమతుల్యతను అర్థం చేసుకోవడానికి గృహ రంగం మరియు వ్యాపార రంగాన్ని కలిగి ఉన్న సరళమైన రెండు రంగాల ఆర్థిక వ్యవస్థ తీసుకోబడుతుంది. వినియోగ వ్యయానికి సంబంధించిన అన్ని నిర్ణయాలు వ్యక్తిగత గృహాలు తీసుకుంటాయి. వ్యాపార సంస్థలు పెట్టుబడికి సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటాయి. వినియోగ పనితీరు సరళమైనది మరియు ప్రణాళికాబద్ధమైన పెట్టుబడి స్వయం ప్రతిపత్తి అని కూడా భావించబడుతుంది.



పటము 3.3

కీన్స్ సిద్ధాంతంలో ఆదాయ సమతౌల్య స్థాయిని నిర్ణయించడానికి రెండు విధానాలుఉన్నాయి. అవి

1. సమిష్టి డిమాండ్ – సమిష్టి సప్లై విధానం
2. పొదుపు – పెట్టుబడి విధానం

ఈ అధ్యాయములో సమిష్టి డిమాండ్ మరియు సమిష్టి సప్లై విధానం మాత్రమే ఆదాయం మరియు ఉపాధి యొక్క సమతాస్థాయిని అర్థం చేసుకోవడానికి వివరించబడింది.

సార్థక డిమాండ్ భావన పటము 3.3లో మరింత స్పష్టంగా చూపించబడింది.

పటములో, సమిష్టి డిమాండ్ మరియు సమిష్టి సప్లై N_0 బిందువు వద్ద సమతాస్థితికి చేరుకుంటుంది. ఆ సమయంలో ఉద్యోగితా స్థాయి

ON_1 ఉద్యోగితా స్థాయి సమిష్టి సరఫరా $N_1 R_1$ కానీ అవి $M_1 N_1$ ను ఉత్పత్తి చేయగలవు. ఆశించిన స్థాయి లాభం $M_1 R_1$ ఈ స్థాయి లాభం సాధించడం కొరకు, వ్యవస్థాపకులు మరింత మంది కార్మికులను ఉపయోగించి పొందుతారు, వారు బిందువు E ని చేరుకున్న తరువాత మరింత శ్రమను ఉపయోగించాలనే ధోరణి ఆగిపోతుంది. ON_0 అన్ని స్థాయిలలో, ఉత్పత్తిదారులకు నష్టాన్ని సూచిస్తుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 46 10-03-2023 11:21:18

సమిష్టి డిమాండ్ రేఖ సమిష్టి సరఫరా రేఖ కంటే దిగువన ఉంది. అందువల్ల ON_0 కంటే తక్కువ శ్రమ. ఈ విధంగా సార్ధక డిమాండ్ భావన పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి యొక్క సమతా స్థాయిని లేదా కీన్స్ యొక్క వ్యవస్థలో స్వేచ్ఛా విఫణి ఆర్థిక వ్యవస్థను నిర్ణయించడంలో ఒక కీలకమైన అంశం అవుతుంది.

ఉపాధి యొక్క సమతాస్థితి అనేది పటము 3.3 నుంచి పూర్తి ఉపాధి స్థాయి (N_1) కానవసరం లేదని గమనించాలి, ఇది $N_0 - N_f$ మధ్య తేడా నిరుద్యోగ స్థాయి అని అర్థం చేసుకోవడం ముఖ్యం. అందువల్ల సార్థక డిమాండ్ భావన, దిగువ ఉపాధి సమతుల్యతను వివరించడంలో గణనీయంగా ఉంటుంది.

3.7

సాంప్రదాయకత సిద్ధాంతానికి కీన్స్ సిద్ధాంతానికి మధ్య పోలికలు (Comparison of Classicism and Keynesianism)

క్ర.సంఖ్య	కీన్స్ సిద్ధాంతము	సాంప్రదాయక సిద్ధాంతము
1.	స్వల్పకాలిక సమతుల్యత	దీర్ఘకాలిక సమతుల్యత
2.	పొదుపు చెడ్డది	పొదుపు మంచిది
3.	ద్రవ్యం యొక్క పని ఒక వైపు మార్పిడి మాధ్యమం మరియు మరొక వైపు విలువ యొక్క నిల్వ	డబ్బు యొక్క పని మార్పిడి మాధ్యమంగా పనిచేయడం
4.	జాతీయ సమస్యలకు స్థూల విధానం	స్థూల సమస్యలకు సూక్ష్మముగా పరిస్కారములు
5.	ప్రభుత్వ జోక్యం సమర్థించబడింది.	లైసెజ్–ఫెయిర్ పాలసీ పరిశీలించుట
6.	అన్ని పరిస్థితులకు వర్తిస్తుంది. పూర్తి ఉపాధి మరియు పూర్తి ఉపాధి కంటే తక్కువ	పూర్తి ఉపాది పరిస్థితికి మాత్రమే వర్తిస్తుంది
7.	పెట్టుబడిదారీ విధానానికి స్వాభావిక వైరుధ్యాలు ఉన్నాయి	పెట్టుబడిదారీ విధానం మంచిది.
8.	బడ్జెట్‌ను ఆర్థిక వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా మార్చాలి	సమతుల్య బడ్జెట్
9.	ఆదాయంలో మార్పుల ద్వారా పొదుపు మరియు పెట్టుబడి మధ్య సమానత్వం అభివృద్ధి చెందుతుంది	వడ్డీ రేటు మార్పుల ద్వారా పొదుపు మరియు పెట్టుబడి మధ్య సమానత్వం సాధించబడుతుంది
10.	వడ్డీ రేటు డబ్బు డిమాండ్ మరియు సరఫరా ద్వారా నిర్ణయించబడుతుంది	వడ్డీ రేటు పొదుపు మరియు పెట్టుబడి ద్వారా నిర్ణయించబడుతుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 47 10-03-2023 11:21:18

11.	వడ్డీ రేటు ఒక ప్రవాహం	వడ్డీ రేటు ఒక నిల్వ
12.	డిమాండ్ దాని సొంత సరఫరాను సృష్టిస్తుంది	సరఫరా దాని సొంత డిమాండును సృష్టిస్తుంది.
13.	వడ్డీ రేటు ద్రవ్య నిల్వను విడిచిపెట్టుటకు బహుమతి	వడ్డీ రేటు పొదుపుకు ప్రతిఫలం.

ఉపాధి మరియు ఆదాయ సిద్ధాంతాల గురించి చాలా నేర్చుకున్న తరువాత, ఉపాధి గుణకం అంటే ఏమిటో చూడటం అవసరం.

సారాంశము

మార్కెట్లలో ప్రభుత్వ జోక్యం యొక్క అవసరానికి సంబంధించి సాంప్రదాయ ఆర్థిక సిద్ధాంతాన్ని కీన్స్ సవాలు చేశారు మరియు రెండవ ప్రపంచ యుద్ధం తరువాత కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక-సిద్ధాంతం మరియు ప్రభుత్వ విధానాలు రెండునూ విస్తృతంగా మారడానికి దారితీసింది.

పదకోశము

- **సంపూర్ణ ఉపాధి:** పని చేయడానికి ఇష్టపడే వ్యక్తులకు మరియు పని చేయగల నైపుణ్యం గల వ్యక్తులకందరికీ ఉద్యోగం దొరకు స్థితిని సంపూర్ణ ఉద్యోగం అంటారు.
- **నిరుద్యోగం:** పని చేయడానికి ఇష్టపడే వ్యక్తులకు మరియు పని చేయగల నైపుణ్యం గల వ్యక్తులకు ఉద్యోగం దొరకని స్థితి.
- **ప్రచ్ఛన్న నిరుద్యోగం:** వాస్తవానికి అవసరమైన దానికంటే ఎక్కువ మంది పని చేస్తున్నప్పుడు ఈ విధమైన నిరుద్యోగం ఉంటుంది.
- **ఉపాధి తగ్గింపు:** వనరులు (ఉదా. శ్రమ) ఉత్పత్తిలో పూర్తిగా ఉపయోగించబడవు
- **సార్థక డిమాండ్:** ఉత్పత్తి ద్వారా వ్యవస్థాపకులు ఆశించే డబ్బు.
- **సమిష్టి డిమాండ్:** గృహాలు, సంస్థలు, ప్రభుత్వాలు మరియు విదేశీ కొనుగోలుదారులు దేశీయ ఉత్పత్తికి చేయు మొత్తం ఖర్చు.
- **సమిష్టి సరఫరా:** ఒక సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవల మొత్తం ఉత్పత్తి విలువ.
- **ఉపాంత వినియోగ ప్రవృత్తి:** అదనపు యూనిట్ ఆదాయం కారణంగా జరుగు అదనపు వినియోగం.
- **మూలధన ఉపాంత వినియోగం:** క్రొత్త మూలధన వ్యయాల కంటే ఆశించిన రాబడి రేటు.
- **డబ్బు సరఫరా:** ఆర్థిక వ్యవస్థలో చలామణిలో మొత్తం డబ్బు (ద్రవ్యము)

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 48 10-03-2023 11:21:18

నమూనా ప్రశ్నలు

భాగము - అ

సరియైన సమాధానమును ఎన్నుకొనుము

1. ప్రస్తుత వేతన రేటులో పనిచేయడానికి ఇష్టపడే ప్రతి వ్యక్తి యొక్క ఉపాధిని _____ అని అంటారు.

అ) సంపూర్ణ ఉద్యోగం
ఆ) తక్కువ ఉద్యోగం
ఇ) నిరుద్యోగం
ఈ) ఉద్యోగం అవకాశం



2. నిర్మాణాత్మక నిరుద్యోగిత లక్షణం _____

అ) స్థిరమైన సమాజం
ఆ) సమ సమాజం
ఇ) చైతన్యవంతమైన సమాజం
ఈ) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

3. ప్రచ్ఛన్న నిరుద్యోగితలో శ్రామికుని యొక్క ఉపాంత ఉత్పాదకత _____

అ) శూన్యం
ఆ) ఒకటి
ఆ) రెండు
ఈ) అనుకూలమైనది

4. సాంప్రదాయక (శాస్త్రీయ) ఆర్థిక సిద్ధాంతం యొక్క ప్రధాన స్వభావము _____

అ) లోటు ఉద్యోగం
ఆ) ఆర్థిక వ్యవస్థ ఎప్పుడూ సమతాస్థితిలో ఉంటుంది.
ఇ) డిమాండ్ తన సప్లైని సృష్టిస్తుంది.
ఈ) అసంపూర్ణ పోటీ

5. జె.బి.సే ఒక _____

అ) నవీన సాంప్రదాయిక ఆర్థికవేత్త
ఆ) సాంప్రదాయ ఆర్థికవేత్త
ఇ) ఆధునిక ఆర్థికవేత్త
ఈ) నూతన ఆర్థికవేత్త

6. కీన్స్ ప్రకారం పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగం ఏ రకమైనది?

అ) సంపూర్ణ ఉద్యోగం
ఆ) స్వచ్ఛంద నిరుద్యోగం
ఇ) అసంకల్పిత నిరుద్యోగం
ఈ) లోటు నిరుద్యోగం

7. ఉద్యోగానికి సంబంధించిన సాంప్రదాయిక సిద్ధాంతం యొక్క ప్రధాన భాగం _____.

అ) క్షీణోపాత ప్రయోజన సూత్రం
ఆ) డిమాండ్ సూత్రం
ఇ) మార్కెట్ల సూత్రం
ఈ) వినియోగ సూత్రం

8. కీన్స్ ప్రకారము నిరుద్యోగము అనునది _____

అ) సార్థక సప్లై లేకపోవడం
ఆ) సార్థక డిమాండ్ లేకపోవడం
ఇ) పై రెండూ లేకపోవడం
ఈ) పైన పేర్కొన్నవేవీ కావు.

9. _____ సరళత్వం మరియు పెట్టుబడికి మధ్య సమానత్వం తీసుకొస్తుంది.

అ) డిమాండ్
ఆ) సరఫరా
ఇ) మూలధనం
ఈ) వడ్డీరేటు

10. ఆధునిక ఆర్థిక సిద్ధాంతం అభివృద్ధి చెందడానికి _____ సిద్ధాంతము మూలమైనది

అ) కీన్స్
ఆ) సే

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 49 10-03-2023 11:21:18

ఇ) క్లాసికల్ (సాంప్రదాయ)

ఈ) ఉపాధి

11. కీన్స్ యొక్క ఆదాయం మరియు ఉద్యోగం అను సిద్ధాంతము ప్రాథమికంగా _____ భావనపై ఆధారపడి ఉంది.

అ) సమిష్టి డిమాండ్

ఆ) సమిష్టి సప్లై

ఇ) సార్థక డిమాండ్

ఈ) ఉపాంత ప్రవృత్తి వినియోగం

12. సమిష్టి డిమాండ్ యొక్క భాగాలు _____

అ) వ్యక్తిగత డిమాండ్

ఆ) ప్రభుత్వ వ్యయం

ఇ) ఎగుమతి మాత్రము

ఈ) దిగుమతి మాత్రము

13. సమిష్టి సరఫరా _____

అ) C + I + G

ఆ) C + S + G + (x-m)

ఇ) C + S + T + (x-m)

ఈ) C + S + T + Rf

14. కీన్స్ సిద్ధాంతం స్వేచ్ఛా వ్యాపార విధానం _____ ద్వారా భర్తీ చేయడానికి ప్రయత్నిస్తుంది.

అ) ప్రభుత్వ ప్రమేయం లేకపోవుట

ఆ) ఎక్కువ ప్రమేయం

ఇ) నిర్దిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వ ప్రమేయం

ఈ) ప్రైవేట్ రంగ ప్రమేయం

15. కీన్స్ యొక్క ఆదాయం మరియు ఉద్యోగ సిద్ధాంతంలో _____ ఆర్థిక మాంద్యంకు మూల కారణంగా ఉన్నది.

అ) తక్కువ ఉత్పత్తి

ఆ) ఎక్కువ డిమాండ్

ఇ) అవ్యాకోచ సప్లై

ఈ) ఉత్పత్తిలో పోల్చిన ఎక్కువ సమిష్టి డిమాండ్

16. సంప్రదాయిక సిద్ధాంతము _____ ను ఆదరించును.

అ) సమతుల్య బడ్జెట్

ఆ) అసమతుల్య బడ్జెట్

ఇ) మిగులు బడ్జెట్

ఈ) లోటు బడ్జెట్

17. కీన్స్ సిద్ధాంతం _____ సమతుల్యమును సూచించును.

అ) అతి స్వల్పకాలం

ఆ) స్వల్ప కాలం

ఇ) అతి దీర్ఘకాలం

ఈ) దీర్ఘకాలం

18. సాంప్రదాయిక సిద్ధాంతం ప్రకారం వడ్డీ రేటు అనేది ఒక _____ ప్రతిఫలం.

అ) పెట్టుబడి

ఆ) డిమాండ్

ఇ) మూలధనం

ఈ) పొదుపు

19. కీన్స్ సిద్ధాంతంలో డిమాండు మరియు ద్రవ్య సరఫరాను _____ నిర్ణయిస్తుంది.

అ) వడ్డీరేటు

ఆ) సార్థక డిమాండ్

ఇ) సమిష్టి డిమాండ్

ఈ) సమిష్టి సప్లై

20. సే నియమం ఆర్థిక వ్యవస్థలో _____ ఆచరణకు ప్రోత్సహించును.

అ) ప్రేరిత ధర యంత్రాంగం

ఆ) స్వయంచాలక ధర యంత్రాంగం

ఇ) ప్రేరిత డిమాండ్

ఈ) ప్రేరిత పెట్టుబడి

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 50 10-03-2023 11:21:18

సమాధానాలు

1	2	3	4	5	6	7	8	9	10
అ	ఇ	అ	ఆ	ఆ	ఈ	ఇ	ఆ	ఈ	అ
11	12	13	14	15	16	17	18	19	20
ఇ	ఆ	ఈ	ఇ	ఈ	అ	ఆ	ఈ	అ	ఆ

భాగము - ఆ

దిగువ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానం ఇవ్వండి.

21. సంపూర్ణ ఉద్యోగమును నిర్వచింపుము.

22. గ్రామీణ నిరుద్యోగిత ప్రధాన లక్షణం ఏమిటి?

23. ఘర్షణాత్మక (సంఘృష్ట) నిరుద్యోగము గురించి క్లుప్తంగా చెప్పండి.

24. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక ఉపసంహరణకు కారణాలను ఇవ్వండి.

25. సే నియమం యొక్క (ప్రమేయాలు) అంచనాలను వ్రాయండి.

26. సార్థక డిమాండ్ అనగానేమి?

27. సమిష్టి సరఫరా నందు గల భాగాలు ఏవి?

భాగము - ఇ

దిగువ ప్రశ్నలకు ఒక పేరాలో సమాధానం ఇవ్వండి.

28. క్రింది వాటిని క్లుప్తంగా రాయండి,

(i) కాలానుగుణ నిరుద్యోగం

(ii) ఘర్షణాత్మక నిరుద్యోగం

(iii) విద్యావంతుల నిరుద్యోగం

29. సే నియమం యొక్క ప్రభావాల గురించి క్లుప్తంగా వ్రాయండి.

30. కీన్స్ సిద్ధాంతాన్ని వివరించండి.

31. సమిష్టి డిమాండ్ అంటే ఏమిటి? దానిలోని భాగాలను పేర్కొనండి.

32. పటం సహాయంతో సమిష్టి సప్లై గురించి వివరించండి.

33. సాంప్రదాయ సిద్ధాంతం మరియు కీన్స్ సిద్ధాంతం మధ్య గల ఐదు భేదాలను రాయండి.

భాగము – ఈ

దిగువ ప్రశ్నలకు ఒక పేజీలో సమాధానం ఇవ్వండి

35. నిరుద్యోగిత రకాలను వివరించండి.

36. సే యొక్క మార్కెట్ నియమాన్ని విమర్శనాత్మకంగా వివరించండి.

37. ADF మరియు ASF మధ్య సమతాస్థితిని రేఖాపటం సహాయముతో వివరించండి.

38. సాంప్రదాయ సిద్ధాంతం మరియు కీన్స్ సిద్ధాంతం మధ్య భేదాలను వివరించండి

కృత్యము

మీ గ్రామమునందు గల పూర్తి నిరుద్యోగిత, పాక్షిక నిరుద్యోగిత మరియు తక్కువ నిరుద్యోగిత ఉన్న వ్యక్తుల జాబితాను తయారు చేయండి.

పరిశీలనా గ్రంథాలు

1. Jhingan. M. L. ‘ Macroeconomic Theory’, Vrinda Publication LTD.
2. Keshava. S.R. ‘Economics’ , New Age International Publishers, 2010.
3. Maria John Kennedy. M. ‘Macroeconomic Theory’ PHI Learning Private Limited, New Delhi, 2011.
4. Mithani.D. M, ‘Macroeconomics’ Himalaya Publishing House.
5. Seth. M. L, ‘Macroeconomics’ , Lakshmi Narai Agarwal, Agra, 2012.
6. www.articlelibrary.com
7. www.economicdiscussion.com

12th_Economics_Telugu_Medium_Chapter_3.indd 52 10-03-2023 11:21:19

అధ్యాయము

4

వినియోగ మరియు పెట్టుబడి విధులు
(Consumption And Investment Functions)

గుణక సిద్ధాంతం మరియు త్వరణ సిద్ధాంతం అనునవి డోలాయమాన సిద్ధాంతం యొక్క రెండు భుజాలు. అదేవిధంగా, గిరాకీ సిద్ధాంతం మరియు సరఫరా సిద్ధాంతం అనునవి ధర (విలువ) సిద్ధాంతానికి రెండు భుజాలుగా ఉన్నాయి. రెండు భుజాలు పనిచేయుటను వివరించునదే సంపూర్ణ సిద్ధాంతమగును.

– జె.ఆర్.హిక్స్

అభ్యసన లక్ష్యాలు

1 వినియోగం మరియు పెట్టుబడి విధుల్లో ప్రాథమిక అంశాలను అధ్యయనం చేయడం.

2 మల్టిప్లైయర్ (గుణకము), యాక్సిలరేటర్ (వేగమును పెంచునది) మరియు సూపర్ గుణకము యొక్క కార్యాచరణను తెలుసుకొనుట.

4.1 పరిచయము (Introduction)

రెండవ అధ్యాయంలో జాతీయ ఆదాయం, దాని కొలత, ప్రాముఖ్యత మరియు ఇబ్బందుల భావనను చూశాము. ప్రస్తుత అధ్యాయం వినియోగ పనితీరు మరియు పెట్టుబడి పనితీరుతో జాతీయ ఆదాయాన్ని ప్రభావితం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నది.

జాతీయ స్థూల ఆర్థిక లక్ష్యం జాతీయ ఆదాయ వృద్ధిని వేగవంతం చేయుట. జాతీయ ఆదాయంలో వినియోగ వస్తువులు (C) మరియు పెట్టుబడి వస్తువులు (I) ఉంటాయి. పెట్టుబడికి, జాతీయ ఆదాయానికి దగ్గరి సంబంధం ఉంది. పెట్టుబడిలో మార్పు ఫలితంగా జాతీయ ఆదాయంలో మార్పును గుణకము సూచిస్తుంది. గుణకం యొక్క విలువ వినియోగ ప్రవృత్తి లేదా వినియోగించే ఉపాంత ప్రవృత్తిపై ఆధారపడి ఉంటుంది. వినియోగ ప్రవృత్తి అంటే వినియోగ వ్యయం మరియు జాతీయ ఆదాయాల మధ్య గల సంబంధం. జాతీయ ఆదాయంలో ఖర్చు చేయని భాగాన్ని పొదుపు అంటారు. ఇది పెట్టుబడిగా మారుతుంది. తద్వారా అది మూలధనం అవుతుంది. వినియోగ వ్యయం మరియు మూలధన వ్యయం మధ్య సంబంధం త్వరణ సూత్రం ద్వారా వివరించబడింది. ఈ చరరాశులు అన్నీ ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉన్నాయి.

ఈ అధ్యాయంలో వినియోగ ప్రవృత్తి, వినియోగం యొక్క మానసిక సిద్ధాంతం, పెట్టుబడి

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 53 07-02-2023 13:33:18

ప్రవృత్తి గుణకం, యాక్సిలరేటర్ మరియు మిక్కిలి గుణకాలను నేర్చుకోవచ్చు.

4.2 వినియోగ ప్రవృత్తి (విధి) (Consumption Function)

4.2.1 వినియోగ ప్రవృత్తి యొక్క అర్థం (Meaning of Consumption Function)



వినియోగ ఫలం

వినియోగ ప్రవృత్తి లేదా వినియోగ ఫలం ఆదాయ వినియోగ సంబంధాన్ని సూచిస్తుంది. ఇది "మొత్తం వినియోగం మరియు స్థూల జాతీయ ఆదాయం మధ్య క్రియాత్మక సంబంధం అగును." ఈ సంబంధం క్రింది విధంగా సూచించబడుతుంది.

$$C = f(Y)$$

ఇక్కడ,

C = వినియోగము

Y = ఆదాయము

f = విధి (ఫంక్షన్)

అందువల్ల వినియోగ ఫలం C అనునది f మరియు Y ల మధ్య గల క్రియాత్మక సంబంధాన్ని సూచిస్తుంది, ఇక్కడ C ఆధారిత చరరాశి మరియు Y స్వతంత్ర చరరాశి, అనగా Y ద్వారా C నిర్ణయించబడుతుంది. ఈ సంబంధం సెటరిస్ పారిబస్ (ఇతర విషయాలు ఒకే విధంగా ఉంటాయి) ఆధారంగా, వాటన్నిటిలోనూ మార్పు లేదని ఊహించడం ద్వారా ఈ ప్రవృత్తి వివరించబడింది.

వాస్తవానికి, వినియోగ ప్రవృత్తి అనేది వివిధ స్థాయిల ఆదాయానికి అనుగుణంగా వివిధ రకాల వినియోగ వ్యయాలను జాబితా చేయును. ఊహాత్మక వినియోగ పరివర్తన వివరాల జాబితా పట్టిక 1లో ఇవ్వబడింది.

పట్టిక: 1 ఆదాయం - వినియోగ పట్టిక (వివరాల జాబితా) (₹ కోట్లు)

ఆదాయం Y	వినియోగం C	పొదుపు S
0	20	-20
60	70	-10
120	120	0
180	170	10
240	220	20
300	270	30
360	320	40

మనము C = 100 + 0.8y గా తీసుకుంటే, ఇక్కడ MPC = 0.8

Y = 0 అయితే, C = 100; Y = 100 అయితే, C = 180;

Y = 200 అయితే, C = 260;

Y = 300 అయితే, C = 340

ఇక్కడ $\Delta c = 340 - 260 = 80$

$\Delta y = 300 - 200 = 100$

$$MPC = \frac{\Delta c}{\Delta y} = \frac{8}{100} = 0.8$$

గణిత సమీకరణ రూపంలో

$C = a + b\,Y$ లేదా $C = 20 + 0.8Y$

ఇక్కడ $a>0$ మరియు $b<1$

C = వినియోగం

a = స్థిరాంకం లేదా అంతరాయం = 20

Y = ఆదాయం

$b = MPC$ (ఉపాంత వినియోగ ఫలం) $= 0.8 = \frac{\Delta c}{\Delta y}$

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 54 07-02-2023 13:33:18

ఇచ్చిన పట్టికలో వినియోగ వ్యయము యొక్క పెరుగుదల అనునది పెరుగుతున్న ఆదాయమును అనుసరించియుండును. ఆదాయం సున్న అయినప్పుడు, ప్రజలు తమ గత పొదుపును వినియోగం కోసం ఖర్చు చేస్తున్నారని ఇక్కడ చూపబడింది. ఎందుకంటే వారు జీవించడానికి తప్పక తినాలి (స్వతంత్ర వినియోగం).



పటము.4.1

ఇక్కడ, y = 120, C = 120 (బిందువు B సమతుల్య బిందువు)

y = 180 అయితే, C = 170, S = 10 (బిందువు S ఖండన బిందువు)

Y 360 కి పెరిగితే, C = 320, S = 40

రేఖాచిత్రంలో, ఆదాయాన్ని x అక్షముపై సమాంతరంగా, వినియోగమును y అక్షముపై నిలువుగా కొలుస్తారు. అన్ని స్థాయిలలో 45° రేఖ వద్ద ఆదాయం మరియు వినియోగం సమానంగా ఉంటాయి. ఇది ఆదాయం వలె అదే మొత్తంలో వినియోగం మారుతుందనే ఊహ ఆధారంగా ఉన్న ఒక సరళ వినియోగ ఫలం.

అందువల్ల వినియోగ ఫలం వినియోగం కోసం ఖర్చు చేసిన మొత్తాన్ని మాత్రమే కాకుండా, పొదుపు చేసిన మొత్తాన్ని కూడా కొలుస్తుంది. ఎందుకంటే పొదుపు ఫలం కేవలం వినియోగించకూడదనే ప్రవృత్తి. అందువల్ల 45° రేఖను సున్న-పొదుపు రేఖగా పరిగణించవచ్చు మరియు C వక్రరేఖ యొక్క ఆకారం మరియు స్థానం వినియోగం మరియు పొదుపు మధ్య ఆదాయ విభజనను సూచిస్తుంది.

4.2.2 వినియోగ ఫలం యొక్క సాంకేతిక లక్షణాలు (Technical Attributes of the Consumption Function)



(i) సగటు వినియోగ ప్రవృత్తి = $\frac{c}{y}$

(ii) ఉపాంత వినియోగ ప్రవృత్తి = $\frac{\Delta c}{\Delta y}$

(iii) సగటు పొదుపు ప్రవృత్తి = $\frac{s}{y}$

(iv) ఉపాంత పొదుపు ప్రవృత్తి = $\frac{\Delta s}{\Delta y}$

(1) సగటు వినియోగ ప్రవృత్తి (The Average Propensity to Consume)

సగటు వినియోగ ప్రవృత్తి అనునది ఏదైనా నిర్దిష్ట స్థాయి ఆదాయానికి వినియోగ వ్యయం యొక్క నిష్పత్తి అగును. ఇది బీజగణితంలో క్రింది విధంగా వ్యక్తీకరించబడుతుంది:

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 55 07-02-2023 13:33:19

$$APC = \frac{C}{Y}$$

ఇక్కడ,

C= వినియోగం

Y = ఆదాయం

(2) ఉపాంత వినియోగ ప్రవృత్తి (The Marginal Propensity to Consume)

ఉపాంత వినియోగ ప్రవృత్తిని ఆదాయంలో మార్పు మరియు వినియోగంలో మార్పుకు మధ్య గల నిష్పత్తిగా నిర్వచింపవచ్చును. జీజగణితంలో క్రింది విధంగా వ్యక్తీకరించబడుతుంది.

$$MPC = \frac{\Delta C}{\Delta Y}$$

ఇక్కడ,

ΔC= వినియోగంలో మార్పు

ΔY = ఆదాయంలో మార్పు

MPC ధనాత్మక సంఖ్యగా ఉండును. అయితే విలువ ఒకటి కంటే తక్కువ.

$$0 < \frac{\Delta C}{\Delta Y} < 1$$

(3) సగటు పొదుపు ప్రవృత్తి (The Average Propensity to Save (APS))

సరాసరి పొదుపు ప్రవృత్తి అనునది ఆదాయానికి పొదుపునకు మధ్య గల నిష్పత్తి. మొత్తం పొదుపును మొత్తం ఆదాయంతో భాగించడం ద్వారా సగటు పొదుపు ప్రవృత్తి లభించును. మరో మాటలో చెప్పాలంటే, ఇది మొత్తం పొదుపు మరియు మొత్తం ఆదాయానికి మధ్య గల నిష్పత్తి. ఇది బీజగణిత సమీకరణం రూపంలో క్రింది విధంగా వ్యక్తీకరించబడుతుంది.

$$APS = \frac{S}{Y}$$

ఇక్కడ,

S= పొదుపు

Y=ఆదాయం

(4) ఉపాంత పొదుపు ప్రవృత్తి (The Marginal Propensity to Save (MPS))

ఆదాయములోని మార్పునకు పొదుపులోని మార్పునకు మధ్య గల నిష్పత్తియే ఉపాంత పొదుపు ప్రవృత్తి. ఆదాయంలో మార్పును పొదుపులో మార్పుతో భాగించడం ద్వారా MPS పొందబడుతుంది. ఇది బీజగణితంలో క్రింది విధంగా వ్యక్తీకరించబడుతుంది.

$$MPS = \frac{\Delta S}{\Delta Y}$$

ΔS = పొదుపులో మార్పు

ΔY= ఆదాయంలో మార్పు

MPC+MPS=1

MPS=1-MPC మరియు MPC = 1 - MPS

సాధారణంగా సగటు వినియోగ ప్రవృత్తి శాతంలోను, ఉపాంత వినియోగ ప్రవృత్తి భిన్నంగాను వ్యక్తీకరించబడుతుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 56 07-02-2023 13:33:19

పట్టిక 2: APC, MPC, APS మరియు MPS ను లెక్కించుట.

ఆదాయం Y	వినియోగం C	APC % C/Y	APS % S/Y	MPC ΔC/ΔY	MPS ΔS/ΔY
120	120	(120/120)100 = 100	(0/120)0	-	-
180	170	(170/180)100 = 94	(10/180)100	50/60 = 0.83	0.17

4.2.3 కీన్స్ యొక్క మానసిక వినియోగ సిద్ధాంతం (Keynes's Psychological Law of Consumption)

కీన్స్ ప్రాథమిక మానసిక వినియోగ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఇది వినియోగ పనితీరుకు ఆధారం. అతను ఇలా నిర్వచించాడు, "మానసిక సిద్ధాంతం ఆధారముగా మానవుడు తన పూర్వ అనుభవము మరియు వాస్తవాలపై నమ్మకంతో ఆదాయ సృష్టి జరుగునపుడు ఎక్కువ వినియోగము చేయును. కానీ, ఆదాయము పెరిగిన స్థాయికి వినియోగము పెరుగదు." ఆదాయం యొక్క పూర్తి పెంపు కంటే తక్కువ వినియోగం కోసం ప్రజలు ఖర్చు చేసే ధోరణి ఉందని ఈ సిద్ధాంతం సూచిస్తుంది.



ప్రమేయాలు:

కీన్స్ సిద్ధాంతం క్రింది ప్రమేయాలపై ఆధారపడి ఉంటుంది.

1. సెటెరిస్ పారిబస్ (చరరాశులు మారనప్పుడు) (Ceteris paribus (constant extraneous variables))

ఆదాయ పంపిణీ, అభిరుచులు, అలవాట్లు, సామాజిక ఆచారాలు, ధరల మార్పు, జనాభా పెరుగుదల మొదలైన చరరాశులు మారవు. వినియోగము ఆదాయంపై మాత్రమే ఆధారపడి ఉంటుంది.

2. సాధారణ పరిస్థితులను కలిగి ఉండుట: (Existence of Normal Conditions)

సాధారణ పరిస్థితులలో ఈ సిద్ధాంతం మంచిది. అయితే, యుద్ధం, విప్లవం లేదా అధిక ద్రవ్యోల్బణం వంటి అసాధారణ పరిస్థితులను ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటుంటే, ఈ సిద్ధాంతం పనిచేయదు. పెరిగిన ఆదాయాన్ని ప్రజలు వినియోగం కోసం ఖర్చు చేయవచ్చు.

3. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో స్వేచ్ఛా వాణిజ్య విధానం: (Existence of a Laissez-faire Capitalist Economy)

ప్రభుత్వ జోక్యం లేని గొప్ప పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ఈ సిద్ధాంతం పనిచేస్తుంది. పెరిగిన ఆదాయాన్ని ఖర్చు చేయడానికి ప్రజలు స్వేచ్ఛ కలిగి ఉండాలి. ఒకవేళ ప్రభుత్వము ప్రైవేటు సంస్థలపై మరియు వినియోగంపై నియంత్రణ విధించినచో ఈ సిద్ధాంతము విచ్ఛిన్న మగును.

సిద్ధాంతం యొక్క ప్రతిపాదనలు: (Propositions of the Law)

ఈ సిద్ధాంతమునకు మూడు ప్రతిపాదనలు ఉన్నాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 57 07-02-2023 13:33:20

(1) ఆదాయం పెరిగినప్పుడు, వినియోగ వ్యయం కూడా పెరుగుతుంది కానీ, తక్కువ మొత్తంలో పెరుగుతుంది. కారణం, ఆదాయం పెరిగే కొద్దీ, మన కోరికలు వెంటవెంటనే సంతృప్తి చెందుతాయి. తద్వారా వినియోగ వస్తువుల కోసం ఎక్కువ ఖర్చు చేయవలసిన అవసరం తగ్గిపోతుంది.

(2) పెరిగిన ఆదాయం వినియోగ వ్యయం మరియు పొదుపు మధ్య కొంత నిష్పత్తిలో విభజించబడుతుంది. ఇది మొదటి ప్రతిపాదనను అనుసరిస్తుంది. ఎందుకంటే పెరిగిన ఆదాయం మొత్తం వినియోగానికి ఖర్చు చేయనప్పుడు, మిగిలినది పొదుపు అవుతుంది. ఈ విధంగా వినియోగం మరియు పొదుపు కలిసి కదులుతాయి.

(3) ఆదాయంలో పెరుగుదల ఎల్లప్పుడూ వినియోగం మరియు పొదుపు రెండింటిలోనూ పెరుగుదలకు దారితీస్తుంది. దీని అర్థం పెరిగిన ఆదాయం వలన వినియోగం లేదా పొదుపు తగ్గే అవకాశం లేదు. తద్వారా పెరిగిన ఆదాయంతో పాటు వినియోగం మరియు పొదుపు రెండునూ పెరుగును.

పట్టిక 3. సిద్ధాంతం యొక్క మూడు ప్రతిపాదనలు

ఆదాయము Y	వినియోగము C	ఆదా (పొదుపు) S = Y - C
120	120	0
180	170	10
240	220	20

ప్రతిపాదన (1)

ఆదాయం ₹ 60 కోట్లుకు పెరిగినపుడు, వినియోగం ₹ 50 కోట్లుగా పెరుగును.

ప్రతిపాదన (2)

పెరిగిన ₹ 60 కోట్ల ఆదాయం వరుసగా వినియోగం మరియు పొదుపు మధ్య కొంత నిష్పత్తిలో విభజించబడింది. (అనగా, వినియోగం 50 కోట్లు మరియు పొదుపు 10 కోట్లు).

ప్రతిపాదన (3)

పెరిగిన ఆదాయం వినియోగాన్ని పెంచడంతో పాటు పొదుపు కూడా పెరుగుతుంది. వినియోగం కాని, పొదుపుకాని తగ్గలేదు. రేఖా చిత్రం ద్వారా, మూడు ప్రతిపాదనలు పటము 4.2లో వివరించబడ్డాయి. ఇక్కడ, ఆదాయాన్ని అడ్డు వరుసలలో కొలుస్తారు. వినియోగం మరియు పొదుపు నిలువు అక్షం మీద కొలుస్తారు. C అనేది వినియోగ ప్రవృత్తి రేఖ మరియు 45° రేఖ ఆదాయ వినియోగ సమానత్వాన్ని సూచిస్తుంది.



పటము.4.2

ప్రతిపాదన (1)

ఆదాయం 120 నుండి 180 వరకు పెరిగినప్పుడు వినియోగం కూడా 120 నుండి 170 కి పెరుగుతుంది. వినియోగం పెరుగుదల ఆదాయంలో పెరుగుదల కంటే తక్కువగా ఉన్నప్పుడు, 10 ఆదా అవుతుంది.

ప్రతిపాదన (2)

ఆదాయం 180 నుండి 240కి పెరిగినప్పుడు, వినియోగం 170 నుండి 220గాను, పొదుపు 10 నుండి 20 వరకు క్రమముగా విభజించబడింది.

ప్రతిపాదన (3)

ఆదాయం 180 నుండి 240 కి పెరగడం వల్ల వినియోగం 170 నుండి 220కి పెరిగింది

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 58 07-02-2023 13:33:20

మరియు పొదుపు 10 నుండి 20 కి పెరిగింది. 45° రేఖ మరియు C వక్రరేఖ మధ్య గల అంతరం నుండి పొదుపు స్పష్టంగా కనిపిస్తుంది.

4.2.4 వినియోగ ఫలాన్ని నిర్ణయించు అంశములు: ఆత్మాశ్రయ మరియు పరాశ్రయ కారకాలు (Determinants of Consumption function: Subjective and Objective Factors)

J.M కీన్స్ వినియోగ పనితీరును ప్రభావితం చేసే కారకాలను రెండుగా విభజించారు: అవి ఆత్మాశ్రయ కారకం మరియు పరాశ్రయ కారకం.

అ) ఆత్మాశ్రయ కారకాలు (Subjective Factors)

ఆత్మాశ్రయ కారకాలు మానసిక భావాలకు సంబంధించిన అంతర్గత కారకాలు. వినియోగ పనితీరును ప్రభావితం చేసే ప్రధాన ఆత్మాశ్రయ కారకాలు క్రింద ఇవ్వబడ్డాయి.

కీన్స్ ఎనిమిది ఉద్దేశాలను జాబితా చేశారు. ఇది వ్యక్తులు ఖర్చు చేయకుండా ఉండటానికి దారితీస్తుంది. అవి:

1. **ముందు జాగ్రత్త ఉద్దేశం : (The motive of precaution)** (ఊహించని ఆకస్మిక పరిస్థితులను ఎదుర్కొనేందుకు నిల్వ ఉంచుట. ఉదా॥ ప్రమాదాలు, అనారోగ్యం.)
2. **దూరదృష్టి ఉద్దేశం: (The motive of foresight)** (ఊహించిన భవిష్యత్తు అవసరాలను తీర్చాలనే కోరిక. ఉదా॥ వృద్ధాప్యం)
3. **లెక్కింపు ఉద్దేశం: (The motive of calculation)** (ఆసక్తి మరియు ప్రశంసలను ఆస్వాదించాలనే కోరిక.)
4. **మెరుగుదల ఉద్దేశం: (The motive of improvement)** (జీవన ప్రమాణ స్థాయిని మెరుగుపరచుకొని ఆనందించాలనే కోరిక.)
5. **ఆర్థిక స్వాతంత్ర్య ఉద్దేశం : (The motive of financial independence)**
6. **వాణిజ్య ఉద్దేశం: (The motive of enterprise)** (వ్యాపారమును అభివృద్ధి చేయాలనే కోరిక)
7. **గర్వకారణ ఉద్దేశం : (The motive of pride)** (సంపదను అందించి వెళ్ళాలనెడి కోరిక)
8. **దురాశ ఉద్దేశం: (The motive of avarice)** (పూర్తిగా లోభి స్వభావం)

కీన్స్ సిద్ధాంతం ముందు జాగ్రత్త, దూరదృష్టి, గణన, మెరుగుదల, స్వాతంత్ర్యం, వాణిజ్య, గౌరవం,దురాశ వంటి ఉద్దేశాలను సంక్షిప్తీకరిస్తుంది.

ప్రభుత్వం, విద్యా సంస్థలు మరియు వ్యాపార సంస్థలు మరియు ఆర్థిక సంస్థలు కూడా క్రింది నాలుగు ఉద్దేశాలను ప్రధానంగా అనుసరిస్తాయి.

1. **సంస్థాగత ఉద్దేశం: (The motive of enterprise)** అప్పులు చేయకుండా మరింత మూలధన పెట్టుబడులు పెట్టడానికి వనరులను పొందాలనే కోరిక.
2. **ద్రవ్యత్వం ఉద్దేశం: (The motive of liquidity)** అత్యవసర పరిస్థితులను మరియు ఇబ్బందులు తీర్చడానికి ద్రవ్య వనరులను పొందాలనే కోరిక.
3. **అభివృద్ధి ఉద్దేశం: (The motive of improvement)** పెరుగుతున్న ఆదాయాన్ని పొందాలనే కోరిక మరియు విజయవంతమైన నిర్వహణను ప్రదర్శించడం.
4. **ఆర్థిక వివేకం యొక్క ఉద్దేశం: (The motive of financial prudence)** రుణములను తీర్చడానికి, ప్రాచీన సాంకేతిక పద్ధతులు మార్చడానికి మరియు తరుగుదలకు తగినంత ఆర్థిక సదుపాయాన్ని పొందడానికి అవసరమైన ఆర్థిక వనరులను పొందు కోరిక.

కీన్స్ ప్రకారం, స్వల్పకాలంలో అంతఃకారకాలు మారవు అందువల్ల వినియోగం స్వల్ప కాలంలో స్థిరంగా ఉంటుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 59 07-02-2023 13:33:20

అ) పరాశ్రయ కారకాలు (Objective Factors)

పరాశ్రయ కారకాలు నిజమైన మరియు కొలవగల కారకాలు. ఈ కారకాలను దీర్ఘకాలంలో సులభంగా మార్చవచ్చు. వినియోగ ప్రవృత్తిని ప్రభావితంచేయు పరాశ్రయ కారకాలు:

1) ఆదాయ పంపిణీ (Income Distribution)

ధనిక, పేద అసమానతల వలన వినియోగం తక్కువగా ఉంటుంది. ఎందుకంటే ధనికులు తక్కువ వివియోగ ప్రవృత్తిని మరియు అధిక పొదుపు ప్రవృత్తిని కలిగి ఉంటారు. సమాన ఆదాయ పంపిణీ ఉన్న సమాజంలో ఎక్కువ ప్రజలు వినియోగ ప్రవృత్తిని కలిగి ఉంటారు. ఈ అభిప్రాయాన్ని వి.కె.ఆర్.వి. రావు ధ్రువపరచినారు.

2) ధరల స్థాయి (Price level)

వినియోగ ప్రవృత్తిని నిర్ణయించడంలో ధరల స్థాయి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ధరలు పడిపోయినప్పుడు, నిజమైన ఆదాయం పెరుగుతుంది. ప్రజలు ఎక్కువగా వినియోగిస్తారు మరియు సమాజము యొక్క పొదుపు ప్రవృత్తి పెరుగుతుంది.

3) వేతన స్థాయి (Wage level)

వినియోగ పనితీరును నిర్ణయించడంలో వేతన స్థాయి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వేతనం మరియు వినియోగం మధ్య సానుకూల సంబంధం ఉంటుంది. వేతనాల పెరుగుదలతో వినియోగ వ్యయం పెరుగుతుంది. ఊహించని లాభాలకు (windfall) సంబంధించి కూడా ఇదే ప్రభావం ఉంటుంది.

4) వడ్డీ రేటు (Interest rate)

వినియోగ పనితీరును నిర్ణయించడంలో వడ్డీ రేటు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అధిక వడ్డీ రేటు ప్రజలను ఎక్కువ పొదుపు చేయడానికి ప్రోత్సహిస్తుంది మరియు వినియోగాన్ని తగ్గిస్తుంది.

5) కోశ విధానం (Fiscal Policy)

ప్రభుత్వం పన్నును తగ్గించినప్పుడు వ్యయార్హ ఆదాయం పెరుగుతుంది. అందువలన సమాజ వినియోగ ప్రవృత్తి పెరుగుతుంది. ప్రగతిశీల పన్ను విధానం పేదలకు అనుకూలంగా ఆదాయ పంపిణీని మార్చడం ద్వారా, ప్రజల వినియోగ ప్రవృత్తిని పెంచుతుంది.

6) వినియోగదారుల రుణం (రుణ పరపతి) (Consumer credit)

సులభ వాయిదాలలో వినియోగ రుణ లభ్యత వాహనాలు, ఫ్రిజ్, కంప్యూటర్ వంటి మన్నిక కలిగిన సరకులను కొనడానికి వినియోగదారులను ప్రోత్సహిస్తుంది. ఇది వినియోగాన్ని పెంచుతుంది.

7) జనాభా కారణాలు (Demographic factors)

సెటెరిస్ పారిబస్ (ఇతర అంశాలు మారకుండా ఉన్నప్పుడు) పరిమాణం పెద్దదిగా ఉన్న కుటుంబం యొక్క వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది. కుటుంబ పరిమాణం, కుటుంబ జీవిత చక్ర స్థాయి, నివాస స్థలం మరియు వృత్తి వినియోగం పనితీరును ప్రభావితం చేస్తాయి. కళాశాలకు వెళ్ళే పిల్లలకు కుటుంబాలు ప్రాథమిక విద్య కంటే ఎక్కువ ఖర్చు చేస్తాయి. పట్టణ కుటుంబాలు గ్రామీణ కుటుంబాల కంటే ఎక్కువ ఖర్చు చేస్తాయి.

8) డ్యూసెన్‌బెర్రీ పరికల్పన (Duesenberry hypothesis)

డ్యూసెన్‌బ్‌ర్రీ వినియోగాన్ని ప్రభావితం చేసే అంశాలకు సంబంధించి రెండు పరిశీలనలను వెలిబుచ్చెను.



డ్యూసెన్‌బెర్రీ

అ) వినియోగ వ్యయం అనునది వర్తమాన ఆదాయము మాత్రమే కాకుండా గత ఆదాయము మరియు జీవన ప్రమాణ స్థాయిపై ఆధారపడి ఉంటుంది. వ్యక్తులు ఒక నిర్దిష్ట జీవన ప్రమాణానికి అలవాటు పడినందున, వర్తమాన ఆదాయం తగ్గినప్పటికీ, అదే మొత్తాన్ని ఖర్చు చేస్తూ ఉంటారు.

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 60 07-02-2023 13:33:20

ఆ) ప్రదర్శన ఫలితం వలన వినియోగం ప్రభావితమవుతుంది. తక్కువ ఆదాయ సమూహాల వినియోగ ప్రమాణాలు, అధిక ఆదాయ సమూహాల వినియోగ ప్రమాణాల వలన ప్రభావితమవుతాయి. మరో మాటలో చెప్పాలంటే, పేద ప్రజలు ధనవంతుల వినియోగ విధానాన్ని అనుకరించాలని కోరుకుంటారు. దీనివల్ల వారి ఆదాయ స్థాయికి మించి ఖర్చు పెరుగుతుంది.

9) ఊహించని లాభాలు లేదా నష్టాలు (Windfall Gains or losses)

లాభాలు లేదా నష్టాలకు దారితీసే స్టాక్ మార్కెట్లో ఊహించని మార్పులు వినియోగ పనితీరును పైకి లేదా క్రిందికి మారుస్తాయి.

4.3 పెట్టుబడి ఫలం (Investment Function)

పెట్టుబడి ఫలం అనునది పెట్టుబడి మరియు వడ్డీ మధ్య గల నిష్పత్తి సంబంధమును తెలియజేయును. పెట్టుబడి మరియు వడ్డీ నిష్పత్తి విలోమాను పాతములో ఉండును.

$I = f(r)$

I= పెట్టుబడి (స్థిర రాశి),

r = వడ్డీరేటు (చర రాశి)

4.3.1 పెట్టుబడి – అర్థం (Meaning of investment)

పెట్టుబడి అనే పదం, నిల్వలు మరియు వాటాలు, పత్రములు, ప్రభుత్వ బాండ్లు మరియు ఈక్విటీల కొనుగోలు అగును. కీన్స్ ప్రకారం, ఇది ఆర్థిక పెట్టుబడి మాత్రమే కానీ, నిజమైన పెట్టుబడి కాదు. ఈ రకమైన పెట్టుబడి దేశం యొక్క నిజమైన మూలధన నిల్వలకు అదనంగా ఉంటుంది.

కీన్స్ అభిప్రాయాలలో, పెట్టుబడి మూలధన పెట్టుబడిపై ఖర్చును కలిగి ఉంటుంది.

4.3.2 పెట్టుబడి రకాలు (Types of investment)

స్వతంత్ర మరియు ప్రేరేపిత పెట్టుబడులు

స్వతంత్ర పెట్టుబడి

- పెట్టుబడి అనునది జాతీయ ఆదాయముపై ఆధారపడకుండా ఉండును.
- ప్రజా సంక్షేమ ఉద్దేశము కలిగి ఉండును కానీ, లాభాలను ఆశించి ఉండదు.
- ఉదాహరణలు : రోడ్లు, వంతెనలు, పాఠశాలలు మరియు ధార్మిక సంస్థల నిర్మాణం.
- ముడిసరకుల ధరలు లేదా వేతనాలను బాధించదు.
- దేశ అభివృద్ధికి ఆర్థిక మాంద్యం నుండి విడుపడుటకు ఇది అవసరమగును.

i) స్వతంత్ర / స్వయం ప్రతిపత్తి పెట్టుబడి (Autonomous investment): స్వయం ప్రతిపత్తి పెట్టుబడి అంటే మూలధన సేకరణకు అయ్యే ఖర్చు. ఇది ఆదాయ మార్పు, వడ్డీ రేటు, లాభాల రేటుపై ఆధారపడి ఉండదు.

ఈ పెట్టుబడి ఆర్థిక కార్యకలాపాలలో స్వతంత్రంగా ఉంటుంది. స్వయం ప్రతిపత్తి పెట్టుబడి ఆదాయం స్థిరమైనది. దీని యొక్క పరిమాణం అన్ని స్థాయిలలో ఒకే విధంగా ఉంటుంది.

స్వయం ప్రతిపత్తి పెట్టుబడి వక్రరేఖ X అక్షానికి సమాంతరంగా ఉంటుంది.



పటము.4.3

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 61 07-02-2023 13:33:21

ఆర్థిక మాంద్య కాలములో స్వయం ప్రతిపత్తి పెట్టుబడులను ప్రభుత్వం ప్రోత్సహించును. ఆ విధముగా సంక్షేమ ఆర్థికశాస్త్రమునందు స్వయం ప్రతిపత్తి పెట్టుబడి ఒక ప్రముఖ పాత్రను పోషించును.

సాధారణంగా, ప్రభుత్వం సామాజిక సంక్షేమం కారణంగా స్వయంప్రతిపత్తి పెట్టుబడులు పెడుతుంది.

ii) ప్రేరేపిత పెట్టుబడి (Induced investment)

ఆర్థిక వ్యవస్థలో ఆదాయం మరియు డిమాండ్ స్థాయి పెరిగినప్పుడు అవసరమయ్యే స్థిర ఆస్తులు మరియు నిల్వలపై ఖర్చు చేయడం ప్రేరేపిత పెట్టుబడి అగును.

ప్రేరేపిత పెట్టుబడి అనునది లాభ ఉద్దేశం కలిగినది. ఇది జాతీయ ఆదాయ మార్పులకు సంబంధించినది. జాతీయ ఆదాయం మరియు ప్రేరేపిత పెట్టుబడి మధ్య సంబంధం సానుకూలంగా ఉంటుంది; జాతీయ ఆదాయంలో తగ్గుదల ప్రేరేపిత పెట్టుబడుల తగ్గుదలకు, జాతీయాదాయ పెరుగుదల ప్రేరేపిత పెట్టుబడుల పెరుగుదలకు దారితీయును. ప్రేరేపిత పెట్టుబడి అస్థిర ఆదాయమగును. ఇక్కడ చూపిన విధంగా ఇది ధనాత్మక వాలుగా ఉంటుంది.



పటము 4.4

క్రమ సంఖ్య	స్వయం ప్రతిపత్తి పెట్టుబడి	ప్రేరేపిత పెట్టుబడి
1	స్వతంత్రమైనది	ప్రణాళికాబద్ధమైనది
2	స్థిర ఆదాయము	అస్థిర ఆదాయము
3	సంక్షేమ ఉద్దేశం	లాభ ఉద్దేశం

4.3.3 పెట్టుబడి ఫలమును నిర్ణయించు కారకాలు (Determinants of Investment Function)

సాంప్రదాయక ఆర్థికవేత్తలు పెట్టుబడి వడ్డీ రేటుపై మాత్రమే ఆధారపడి ఉంటుందని నమ్మారు. వాస్తవానికి పెట్టుబడి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. అవి క్రింది విధంగా ఉన్నాయి.

1. వడ్డీ రేటు
2. అనిశ్చితి స్థాయి
3. రాజకీయ వాతావరణం
4. జనాభా పెరుగుదల రేటు
5. మూలధన వస్తువుల నిల్వ
6. క్రొత్త ఉత్పత్తుల అవసరం
7. పెట్టుబడిదారుల ఆదాయ స్థాయి
8. ఆవిష్కరణలు (Inventions) మరియు నవ కల్పనలు (innovations)
9. వినియోగదారుల డిమాండ్
10. ప్రభుత్వ విధానం
11. మూలధనం లభ్యత
12. పెట్టుబడిదారుల నగదు రూప ఆస్తులు

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 62 07-02-2023 13:33:21

ఏదేమైనా, పెట్టుబడిని నిర్ణయించడంలో వ్యాపార ఆకాంక్షలు మరియు లాభాలు చాలా ముఖ్యమైనవని కీన్స్ వాదించారు. మూలధన ఉపాంత సామర్థ్యం (MEC – మార్జినల్ ఎఫిషియెన్సీ ఆఫ్ క్యాపిటల్) మరియు వడ్డీ రేటుపై పెట్టుబడి ఆధారపడి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

i. ప్రైవేటు పెట్టుబడి అంటే మూలధన నిల్వల పెరుగుదల. అనగా పరిశ్రమ లేదా యంత్రాలను కొనడం వంటివి.

ii. మూలధన ఉపాంత సామర్థ్యం (MEC) అనునది పెట్టుబడి ద్వారా పొందు రాబడి రేటు అగును. ప్రత్యేకంగా, ఇది మూలధనం యొక్క వార్షిక ఉత్పత్తిలో చివరి అదనపు చేరిక వలన ఏర్పడు వార్షిక దిగుబడి శాతమును (ఉత్పత్తి) సూచిస్తుంది.

iii. మూలధనం యొక్క ఉపాంత సామర్థ్యం 5% మరియు వడ్డీ రేట్లు 4% అయితే, 5% ఉత్పత్తిలో ఉహించిన పెరుగుదల పొందడానికి 4% వద్ద రుణం తీసుకోవచ్చును.

4.3.4 వడ్డీ రేటు మరియు పెట్టుబడి మధ్య గల సంబంధం (Relationship between rate of interest and Investment)

వడ్డీ రేటు ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి స్థాయిని ఎలా ప్రభావితం చేస్తుందో వివరింపబడియున్నది. సాధారణంగా, రుణాల మీద అధిక వడ్డీ రేట్లు విధించిన అవి పెట్టుబడిని తగ్గిస్తాయి. ఎందుకంటే అధిక వడ్డీ రేట్లు రుణాలు తీసుకునే వ్యయాన్ని పెంచుతాయి. దీనివలన అధిక లాభమునిచ్చు రంగములలో మాత్రమే పెట్టుబడులు పెడతారు.

SVAP0

వడ్డీ రేట్లు మరియు పెట్టుబడి (Interest rates and investment)



పటము 4.5

రుణాలు తీసుకోవటానికి అయ్యే వాస్తవిక ఖర్చు పెరిగేకొద్దీ, తక్కువ పెట్టుబడి ప్రాజెక్టులు లాభదాయకంగాఉంటాయి.

వడ్డీ రేట్లు 5% నుండి 8% కి పెరిగితే, మనకు ₹ 100 కోట్ల నుండి ₹ 80 కోట్ల వరకు పెట్టుబడి మొత్తం తగ్గుతుంది.

వడ్డీ రేట్లు పెరిగితే అది పెట్టుబడిదారులను నిరుత్సాహపరుస్తుంది. ఎందుకంటే పెట్టుబడికి చాలా వరకు అవకాశ వ్యయం ఉంటుంది.

1. అధిక రేట్లతో, బ్యాంకు నుండి డబ్బు తీసుకోవడం అధిక ఖర్చులకు దారి తీస్తుంది.

2. బ్యాంకులో డబ్బు పొదుపు చేయడం వల్ల ఎక్కువ రాబడి అభిస్తుంది. అందువల్ల, పొదుపులను పెట్టుబడికి ఉపయోగించుట వలన తక్కువ వడ్డీ చెల్లించుటకు అవకాశము ఉండును.

వడ్డీరేట్లు పెరిగినచో, ఆర్థిక సంస్థలు పొదుపును ఉపయోగించి రుణాలను అందజేయుట వలన, చెల్లింపుల రేట్లలో లాభపడతాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 63 07-02-2023 13:33:21

4.3.5 మూలధనం యొక్క ఉపాంత సామర్థ్యం (Marginal Efficiency of Capital)

1936లో J.M కీన్స్ స్వయం ప్రతిపత్తి పెట్టుబడి యొక్క ముఖ్యమైన నిర్ణయాంశం MEC ను మొదట ప్రవేశపెట్టారు. MEC అనేది అదనపు మూలధన ఆస్తి యొక్క ఊహించిన లాభదాయకత అగును.

మూలధన ఉపాంత సామర్థ్యం– అర్థం : ఆశించిన రాబడికి, మూలధన ఖర్చుకు మధ్య గల నిష్పత్తియే మూలధన ఉపాంత సామర్థ్యముగా నిర్వచించవచ్చును.

MEC రెండు అంశాలపై ఆధారపడి ఉంటుంది:

1. మూలధన ఆస్తి నుండి వచ్చే భవిష్యత్తు లాభం
2. మూలధన ఆస్తి సరఫరా ధర.

MEC ను ప్రభావితం చేసే అంశాలు (Factors Affecting MEC)

ఏ పెట్టుబడి నిర్ణయానికైనా మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవలయును.

- మూలధన ఆస్తి యొక్క ఖర్చు
- దాని జీవిత కాలంలో ఊహించిన రాబడి రేటు
- మార్కెట్టు వడ్డీ రేటు

→ MEC

మూలధనం యొక్క ఉపాంత సామర్థ్యం స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక కారణాలచే ప్రభావితమవుతుంది. ఈ అంశాలు క్లుప్తంగా చర్చించబడ్డాయి.

అ) స్వల్ప కాలిక కారకాలు (Short - Run Factors)

(i) ఉత్పత్తికి గిరాకీ (Demand for the product) ఒక నిర్దిష్ట వస్తువు యొక్క మార్కెట్టు ధర పెరుగుతుందని భావిస్తే, దాని ఖర్చులు తగ్గే అవకాశం ఉంటుంది. పెట్టుబడి రాబడి రేటు ఎక్కువగా ఉంటుంది. వస్తువుల గిరాకి తగ్గుతుందని, ఖర్చు పెరుగుతుందని వ్యవస్థాపకులు భావిస్తే, పెట్టుబడి తగ్గుతుంది.

(ii) ద్రవ్యత్వ ఆస్తులు (Liquid assets) వ్యవస్థాపకులు పెద్ద మొత్తములో మూలధనాన్ని కలిగి ఉంటే, దాని ద్వారా వచ్చే పెట్టుబడి అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చు. అది MEC ను ఎక్కువ చేయును.

(iii) ఆదాయంలోని ఆకస్మిక మార్పులు: (Sudden changes in income) వ్యవస్థాపకుల ఆదాయంలో ఆకస్మిక మార్పుల వల్ల MEC కూడా ప్రభావితమవుతుంది. వ్యాపార వర్గానికి ఊహించని లాభాలు, లేదా పన్ను రాయితీ లభించడం వలన MEC ఎక్కువగును. అందువల్ల దేశంలో పెట్టుబడులు పెరుగుతాయి. మరోవైపు, ఆదాయం తగ్గడంతో MEC కూడా తగ్గును.

(iv) వర్తమాన పెట్టుబడి రేటు: (Current rate of investment) ఒక నిర్దిష్ట పరిశ్రమలో MEC ని ప్రభావితం చేసే మరో అంశం వర్తమాన పెట్టుబడి రేటు. ఒక నిర్దిష్ట పరిశ్రమలో, ఇప్పటికే చాలా పెట్టుబడులు పెట్టడం జరిగాయి. ప్రస్తుతం ఆ పరిశ్రమలో జరుగుతున్న పెట్టుబడి రేటు కూడా చాలా ఎక్కువ. అయితే, మూలధనం యొక్క ఉపాంత సామర్థ్యం తక్కువగా ఉంటుంది

(v) ఆశావాదం మరియు నిరాశావాదం పవనాలు (Waves of optimism and pessimism) వ్యాపార చక్రంలో ఆశావాదం మరియు నిరాశావాద భావనలు మూలధనం యొక్క ఉపాంత సామర్థ్యమును ప్రభావితము చేయును. వ్యాపారవేత్తలు భవిష్యత్తు గురించి ఆశావాదిగా ఉంటే, MEC ఎక్కువగా ఉంటుంది. నిరాశావాదిగా ఉంటే MEC తక్కువగా ఉంటుంది.

ఆ) ధీర్ఘకాలిక కారకాలు (Long - Run Factors)

మూలధనం యొక్క ఉపాంత సామర్థ్యాన్ని ప్రభావితం చేసే దీర్ఘకాలిక కారకాలు క్రింది విధంగా ఉన్నాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 64 07-02-2023 13:33:21

(i) జనాభా పెరుగుదల రేటు (Rate of growth of population) జనాభా పెరుగుదల రేటు మూలధనం యొక్క ఉపాంత సామర్థ్యమును బాధించును. సాధారణంగా జనాభా పెరుగుదల వేగంగా పెరుగుతుంటే, వివిధ రకాల వస్తువుల గిరాకీ పెరుగుతుందని ఊహించవచ్చును. కాబట్టి, అతివేగ జనాభా పెరుగుదల మూలధన ఉపాంత సామర్థ్యాన్ని పెంచుతుంది. జనాభా వృద్ధిరేటు మందగించడం పెట్టుబడిని నిరుత్సాహపరుస్తుంది. తద్వారా మూలధనం యొక్క ఉపాంత సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.

(ii) సాంకేతిక పురోగతి (Technological progress) పరిశ్రమలో పెట్టుబడులు మరియు సాంకేతిక అభివృద్ధి పెరిగినచో, నికర ఉత్పత్తి పెరిగే అవకాశాలు ఉంటాయి. ఉదాహరణకు, 20 వ శతాబంతో ఆటోమొబైల్స్ అభివృద్ధి, రబ్బరు పరిశ్రమ, ఉక్కు మరియు చమురు పరిశ్రమ మొదలైన వాటిని బాగా ప్రేరేపించింది. కాబట్టి, ఆవిష్కరణలు మరియు సాంకేతికత మెరుగుదల వివిధ ప్రాజెక్టులలో పెట్టుబడులను ప్రోత్సహించాయి మరియు మూలధనం యొక్క ఉపాంత సామర్థ్యాన్ని పెంచాయి.

(iii) ద్రవ్య మరియు కోశ విధానాలు (Monetary and Fiscal policies) చౌక ద్రవ్య విధానం మరియు ఉదార పన్ను విధానం ఎక్కువ లాభాలు పొందడానికి మార్గాన్ని సుగమం చేసినందువల్ల, MEC ని అధికము చేయును.

(iv) రాజకీయ వాతావరణం (Political environment) రాజకీయ స్థిరత్వం, సున్నితమైన పరిపాలన, శాంతిభద్రతల నిర్వహణ MEC పెరుగుదలకు సహాయపడుతుంది.

(v) వనరుల లభ్యత: (Resource availability) చౌక మరియు సమృద్ధిగా లభించు సహజ వనరుల సరఫరా, సమర్థవంతమైన శ్రమ మరియు మూలధన నిల్వ MEC ని అధికపరచును.

4.3.6. పెట్టుబడి యొక్క ఉపాంత సామర్థ్యం (Marginal Efficiency of Investment)

నిర్దిష్ట సమయము మరియు పరిస్థితులలో పెట్టిన పెట్టుబడి నుండి ఆశించిన అదనపు రాబడి రేటు ద్వారా పొందు ఫలితమునే MEI అంటారు. రుణాలు తీసుకునేటప్పుడు వ్యయం ఎక్కువగుట వలన, వివిధ ప్రాజెక్టులపై పెట్టుబడులు పెట్టడానికి తక్కువ ఆసక్తి కలిగివుంటారు. ఎందుకంటే రుణాలు తీసుకొనుటవలన అగు అధిక వ్యయం వ్యాపార సంస్థల లాభాలను తగ్గిస్తుంది.

మూలధనం యొక్క ఉపాంత సామర్థ్యం (MEC)	పెట్టుబడి యొక్క ఉపాంత సామర్థ్యం (MEC)
1) ఇది మూలధన సరఫరా ధరపై ఆధారపడి ఉంటుంది.	1) ఇది మూలధన డిమాండ్‌లో మార్పుల కారణంగా ధరను ప్రేరేపించు మార్పుపై ఆధారపడి ఉంటుంది.
2) ఇది ఇప్పటికే ఉన్న మూలధనాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఒక్కొక్క మూలధన యూనిట్ల నుండి పొందు రాబడి రేటును సూచిస్తుంది.	2) ఇది ప్రస్తుతమున్న మూలధనం ద్వారా లభించిన మూలధన రాబడి రేటును చూపిస్తుంది.
3) రేఖా చిత్రంలో మూలధన నిల్వను X అక్షం మీద తీసుకోబడుతుంది.	3) పెట్టుబడి మొత్తంను రేఖాచిత్రం యొక్క X అక్షం పై తీసుకోబడుతుంది.
4) ఇది స్థిర (నిల్వ) భావన.	4) ఇది "అస్థిర" (flow) భావన.
5) ఇది వడ్డీ రేటు స్థాయిల్లో వాంఛనీయ మూలధన నిల్వను నిర్ణయిస్తుంది.	5) ఇది మూలధన నిల్వలో ప్రతి పడ్డీ రేటు స్థాయిలో నికర పెట్టుబడిని నిర్ణయిస్తుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 65 07-02-2023 13:33:21

4.4 గుణకం (Multiplier)

గుణకం యొక్క భావనను మొదట R.F. ఖాన్, ఉపాధి ఆధారంగా అభివృద్ధిపరిచెను. తర్వాత J.M. కీన్స్ దీనిని పెట్టుబడి గుణకంగా పునర్నిర్వచించారు.

జాతీయ ఆదాయంలో మార్పుకు పెట్టుబడిలో ఏర్పడు మార్పునకు మధ్య గల నిష్పత్తిని గుణకంగా నిర్వచించవచ్చును. ΔI అంటే పెట్టుబడీ పెరుగుదల మరియు ΔY అంటే ఆదాయంలో పెరుగుదల, గుణకం $K = \Delta Y/\Delta I$ వలన ΔY ఫలితాలు ఉన్నందున, ఈ గుణకాన్ని పెట్టుబడి గుణకం అంటారు.

4.4.1 గుణకం యొక్క ప్రమేయాలు (Assumptions of Multiplier)

J.M. కీన్స్ గుణక సిద్ధాంతం కొన్ని ప్రమేయాల ఆధారంగా పనిచేస్తుంది. అవి:

1. స్వయంప్రతిపత్తి పెట్టుబడిలో మార్పు ఉంటుంది.
2. ప్రేరిత పెట్టుబడి లేదు.
3. వినియోగ ఉపాంత ప్రవృత్తి స్థిరంగా ఉంటుంది.
4. వినియోగం వర్తమాన ఆదాయమును అనుసరించి ఉండును.
5. గుణక ప్రక్రియలో సమయం మందగించడం లేదు.
6. సమర్థవంతమైన డిమాండుకు ప్రతిస్పందనగా వినియోగ వస్తువులు అందుబాటులో ఉంటాయి.
7. విదేశీ ప్రభావంలేని సంవృత ఆర్థిక వ్యవస్థను (closed economy) కలిగి ఉండును.
8. ధరలలో మార్పులు ఉండవు.
9. ఆర్థిక వ్యవస్థలో పూర్తి ఉపాధి స్థాయి కంటే తక్కువగా ఉండును .

4.4.2 ఉపాంత వినియోగ ప్రవృత్తి మరియు గుణకము (Marginal propensity to consume and multiplier)



వినియోగ ప్రవృత్తి అనునది. ఆదాయంలో కొంత భాగాన్ని వినియోగం కోసం చేయు వ్యయమును సూచిస్తుంది. ఇది వినియోగంలో మార్పు (C) మరియు ఆదాయంలో మార్పు (Y)ల మధ్య గల సంబంధాన్ని సూచిస్తుంది.

$$MPC = \Delta C/\Delta Y$$

గుణకం యొక్క విలువ MPC పై ఆధారపడి ఉంటుంది.

గుణకం $(K) = 1/1\text{-}MPC$

గుణకం అనేది 1 - MPC. యొక్క విలోమము. కాబట్టి 1 - MPC. (MPC+MPS =1) గుణకం 1 / MPS అందువల్ల గుణకం MPS యొక్క విలోమము అని నిర్వచించబడింది. గుణకం MPS కి విలోమ సంబంధమును, MPC తో అనులోమ సంబంధమును కలిగి ఉంటుంది.

సంఖ్యాపరంగా MPC = 0.75 అయితే, MPS అనునది 0.25 మరియు k అనునది 4.

సూత్రము ప్రకారము $k = 1/1 - MPC$

$1/1-0.75 = 1/0.25 = 4$



పటము 4.6

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 66 07-02-2023 13:33:21

పట్టిక 4.

క్రింది విలువలను ఉపయోగించి, గుణకం యొక్క పనితీరును మనం వివరించవచ్చు.

MPC	MPS	K
0.00	1.00	1
0.10	0.90	1.11
0.50	0.50	2.00
0.75	0.25	4.00
0.90	0.10	10.00
1.00	0.00	α

$C = 100 + 0.8\ y; \qquad I = 100$

$I = 10$

$$Y = C + I$$

$= 100 + 0.8y + 100$

$0.2y = 200$

$Y = 1000$

ఇక్కడ, $C = 100 + 0.8y = 100 + (1000) = 900;$

$S = 100 = I$

పెట్టుబడి I అనునది 10 పెరిగితే, ఇప్పుడు $I = 110$

$Y = 100 + 0.8y + 110$

$0.2y = 210$

$$Y = \frac{210}{0.2} = 1050$$

ఇక్కడ $C = 100=0.8(1050) = 940; S = 110 = I$

రేఖాచిత్ర వివరణ

45° రేఖ వద్ద $y = C+ S$

ఇది x అక్షము మరియు y అక్షములందలి చరరాశులు సమానంగా ఉండుటను సూచించును.

0.8 వద్ద ఉజ్జాయింపు MPC $(C = 100 + 0.8y)$

సార్థక డిమాండ్ (C+I) అను వక్రరేఖ 45° రేఖను E బిందువు వద్ద ఖండించును.

అసలు జాతీయ ఆదాయం 500.

$(C = 100 + 0.8y = 100 + 0.8(500) = 500)$

I అనునది 100 గా ఉన్నప్పుడు,

$y= 1000, C = 900; \ S = 100 = I$

నూతన సార్థక డిమాండ్ వక్రరేఖ

$C+I' = 100 + 0.8y + 100 +10$

$$Y = \frac{210}{0.2} = 1050$$

$C = 940; S = 110 = I$

4.4.3 గుణకం యొక్క పని (Working of Multiplier)

కొన్ని ప్రజా పనులపై, వేతనాలు, వస్తువుల ధర మొదలైన వాటి కోసం ప్రభుత్వం 100 కోట్లకు సమానమైన పెట్టుబడి వ్యయాన్ని చేస్తుందని అనుకుందాం. అందువల్ల కార్మికుల మరియు వస్తు సరఫరాదారుల ఆదాయం ₹ 100 కోట్లు పెరుగుతుంది. ₹ 0.8 అంటే 80% అని అనుకుందాం. ₹ 80 కోట్ల మొత్తాన్ని వినియోగం కోసం ఖర్చు చేస్తారు (మొత్తం ₹ 20 కోట్లు పొదుపు అవుతాయి). ఫలితంగా, వస్తు సరఫరాదారులకు ₹ 80 కోట్ల ఆదాయం లభిస్తుంది. వారు ₹ 64 కోట్లు (₹ 80 కోట్లలో 80%) ఖర్చు చేస్తారు. ఈ పద్ధతిలో వినియోగ వ్యయం మరియు ఆదాయ పెరుగుదల క్రమ పద్ధతిలో పనిచేస్తాయి.

ధనాత్మక గుణకం మరియు ఋణాత్మక గుణకం యొక్క ఫలితాలు

ధనాత్మక గుణకం

ప్రారంభదశలో మూలధన ఉద్దీపన పెరుగుదల (ఆర్థిక తరుగుదల క్షీణత) వలన వాస్తవిక GDP ఎక్కువగా పెరుగును.

ఋణాత్మక గుణకం

ప్రారంభదశలో మూలధన ఉద్దీపన పెరుగుదల (ఆర్థిక పెరుగుదల క్షీణత) వలన వాస్తవిక GDP ఎక్కువగా తగ్గును.

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 67 07-02-2023 13:33:21

అంతిమ ఫలితం $\Delta Y = 100+100\times4/5+100\times[4/5]^2+100\times[4/5]^3$ లేదా,

$\Delta Y = 100 + 100 \times 0.8 + 100 \times (0.8)^2 + 100 \times (0.8)^3$

$= 100 + 80 + 64 + 51.2...$

$= 500$

అనగా $100\times1/1-4/5$

$100\times1/1/5$

$100\times5 = ₹500$ కోట్లు

ఉదాహరణకు $C = 100 + 0.8Y$, $I = 100$,

అప్పుడు, $Y = 100 + 0.8Y + 100$

$0.2Y = 200$

$Y = 200/0.2$ = బిందువు B

I ను 110 పెంచినట్లయితే

$0.2Y = 210$

$Y = 210/0.2$ = బిందువు D

1లో ₹10 పెరుగుదల చెందినచో Y పెరుగుదల ₹50.

గుణక ప్రభావం దీనికి కారణం.

బిందువు A వద్ద $Y = C = 500$

ఉదా: స్వచ్ఛంద వినియోగం 100 + MPC 400

$C = 100 + 0.8 (500) = 500; S=0$

బిందువు B వద్ద $Y = 1000$

$C = 100 + 0.8 (1000) = 900; S = 100 = I$

బిందువు D వద్ద $Y = 1050$

$C = 100 + 0.8 (1050) = 940; S = 110 = I$

10 వరకు I పెరిగినచో, 50 వరకు Y పెరుగుతుంది.

కావున, గుణక ప్రభావం (K = 5)

$K = \frac{1}{0.2} = 5$

4.4.4 గుణకం యొక్క వర్గీకరణ (Classification of Multiplier)

1. స్థిర గుణకం (Static multiplier) మరియు అస్థిర గుణకం (Dynamic multiplier)

i. స్థిర గుణకాన్ని ఏకకాలిక గుణకం, కాలాతీత గుణకం మరియు తార్కిక గుణకం అంటారు. స్టాటిక్ గుణకంతో (Static multiplier) క్రింద పెట్టుబడిలో మార్పు మరియు దాని ఫలితంగా వచ్చే ఆదాయంలో మార్పు ఏకకాలంలో రూపొందును. దీనికి కాలవ్యవధి లేదు. ఆర్థిక వ్యవస్థ ఒక సమతౌల్య స్థితి నుండి మరొక స్థితికి వెళుతున్నందున MPC లో కూడా మార్పు లేదు.

ii. డైనమిక్ గుణకాన్ని సీక్వెన్స్ మల్టీప్లైయర్ (వరుస క్రమ గుణకం) అని కూడా అంటారు. నిజ జీవితంలో, పెట్టుబడితోపాటు ఆదాయ స్థాయి తక్షణమే పెరగదు. వాస్తవానికి, ఆదాయంలో పెరుగుదల మరియు వినియోగ వ్యయాల మధ్య కాలవ్యవధి ఉంటుంది.

4.4.5 గుణక పరిమితులు/ఛిద్రములు (Leakages of multiplier)

గుణకం అనునది పెరిగిన ఆదాయంలో కొంత భాగాన్ని వినియోగానికి ఖర్చు చేయడం. కానీ ఆచరణలో, ప్రజలు తమ అదనపు ఆదాయాన్ని ఇతర వస్తువులపై ఖర్చు చేస్తారు. ఇటువంటి ఖర్చులను 'గుణక ఛిద్రాలు' అంటారు.

పాత ఋణాలు తిరిగి చెల్లించుట (Payment towards past debts)

పాత రుణాన్ని తిరిగి చెల్లించడానికి అదనపు ఆదాయంలో కొంత భాగాన్ని ఉపయోగిస్తే, MPC తగ్గుతుంది. దాని ఫలితంగా గుణకం యొక్క విలువ తగ్గుతుంది.

సంపద కొనుగోలు: (Purchase of existing wealth)

భూమి, భవనం మరియు వాటాల వంటి సంపద కొనుగోలులో వర్తమాన ఆదాయాన్ని ఉపయోగించినట్లయితే, ప్రజలలో డబ్బు చలామణి పెరుగుతుంది మరియు వినియోగ ప్రవాహంలోకి ఎప్పటికీ ప్రవేశించదు. ఫలితంగా గుణకం యొక్క విలువ ప్రభావితమవుతుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 68 07-02-2023 13:33:21

వస్తువులు మరియు సేవల దిగుమతి (Import of goods and services)

వస్తువులు లేదా సేవల దిగుమతుల కోసం ఖర్చు చేసిన ఆదాయం దేశం నుండి ప్రవహిస్తుంది మరియు దేశంలో ఆదాయ ప్రవాహానికి తిరిగి రావడానికి తక్కువ అవకాశం ఉంది. అందువలన దిగుమతులు గుణకం విలువను తగ్గిస్తాయి.

వినియోగ వస్తువుల అలభ్యత (Non availability of consumer goods)

గుణక సిద్ధాంతం డిమాండ్‌కు తరువాత వినియోగదారు వస్తువుల తక్షణ సరఫరాను ఊహిస్తుంది. కానీ, కొన్ని సమయాలలో ఇది ఆలస్యం అవుతుంది. ఈ కాల వ్యవధిలో (D>S) ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంది. ఇది వినియోగ వ్యయాన్ని తద్వారా గుణక విలువను తగ్గిస్తుంది.

సంపూర్ణ ఉపాధి పరిస్థితి (Full employment situation)

పూర్తి ఉపాధి పరిస్థితులలో, వనరులు దాదాపు పూర్తిగా ఉపయోగించబడుతాయి. కాబట్టి, అదనపు పెట్టుబడి అదనపు వాస్తవ ఆదాయాన్ని ఏర్పరచకుండా, ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది.

4.4.6 గుణకం యొక్క ఉపయోగాలు (Uses of multiplier)

1. గుణకము ఆదాయం మరియు ఉపాధి సిద్ధాంతములో పెట్టుబడి యొక్క ప్రాముఖ్యతను తెలుపుతుంది.
2. ఇది వాణిజ్య చక్రం యొక్క వివిధ దశలు, కారణాలను వివరించును.
3. ఇది 5 మరియు 1 ల మధ్య సమానత్వాన్ని తీసుకురావడంలో సహాయపడుతుంది.
4. ఇది ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో సహాయపడుతుంది.
5. ఇది నిరుద్యోగాన్ని తగ్గించడానికి మరియు పూర్తి ఉపాధిని సాధించడానికి సహాయపడుతుంది.

గుణకం యొక్క రకాలు

1. పన్ను గుణకం
2. ఉపాధి గుణకం
3. విదేశీ వాణిజ్య గుణకం
4. పెట్టుబడి గుణకం

4.5 వేగ త్వరణ సూత్రం (The Accelerator Principle)

వేగ త్వరణ సూత్రం యొక్క మూలాన్ని అప్టాలియన్ (1909), హాట్రీ (1913) మరియు బికర్‌డైక్ (1914) రచనలలో గుర్తించవచ్చు. ఏది ఏమయినప్పటికీ, సాధారణ వేగ త్వరణ సూత్రం యొక్క క్రమబద్ధమైన నమూనా అభివృద్ధిని 1917 లో J.M. క్లార్క్ చేత చేయబడింది. ఇది వ్యాపార చక్రాలకు సంబంధించి హిక్స్, శామ్యూల్సన్ మరియు హారోడ్ చేత అభివృద్ధి చేయబడినది.

4.5.1 అర్థం (Meaning)

సాధారణంగా ఆర్థిక వ్యవస్థలో వినియోగ వస్తువుల డిమాండ్ పెరిగినపుడు, యంత్రాలకు (పెట్టుబడి వస్తువులు) ఎక్కువ డిమాండ్ పెరుగుతుంది. యాక్సిలరేటర్ అంటే వినియోగం పెరుగుదల మరియు పెట్టుబడి పెరుగుదల ఫలితాల మధ్య గల సంబంధం యొక్క సంఖ్యా విలువ అగును.

యాక్సిలరేటర్ ఫలితాలు



$$\text{ఆక్సిలరేటర్ } (\beta) = \frac{\Delta I}{\Delta C}$$

ΔI = పెట్టుబడి వ్యయాలలో మార్పు (100 అనుకొనుము)

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 69 07-02-2023 13:33:21

ΔC = వినియోగ డిమాండ్‌లో మార్పు (50 అనుకొనుము)

యాక్సిలరేటర్ వినియోగంలో మార్పుకు పెట్టుబడిలో నికర మార్పు యొక్క నిష్పత్తిని వ్యక్తపరుస్తుంది.

4.5.2 నిర్వచనం (Definition)

"యాక్సిలరేటర్ గుణకం అనునది ప్రేరిత పెట్టుబడి మరియు వినియోగ ప్రారంభ మార్పుల మధ్య గల నిష్పత్తి"

అనుమానాస్పదముగా వినియోగ వస్తువులపై ₹50 కోట్లు, పరిశ్రమల పెట్టుబడి వస్తువుల పరిశ్రమలలో ₹100 కోట్లు పెట్టుబడికి దారితీస్తే, యాక్సిలరేటర్ 2 అని చెప్పవచ్చును.

$$\text{యాక్సిలరేటర్} = \frac{100}{50} = 2$$

4.5.3 ప్రమేయాలు (Assumptions)

1. వినియోగ వస్తు పరిశ్రమలలో అదనపు సామర్థ్యం లేకపోవడం.
2. స్థిరమైన మూలధనం – ఉత్పత్తి నిష్పత్తి.
3. డిమాండ్ పెరుగుదల శాశ్వతంగా భావించబడుతుంది.
4. నిధులు మరియు ఇతర ఉత్పత్తి కారకాల సరఫరా వ్యాకోచము చెందును.
5. మూలధన వస్తువులు అవసరమగు పరిమాణములో విభజింపబడును.

4.5.4 ఆక్సిలరేటర్ సూత్రము పని చేయు విధానము (Operation of the Acceleration Principle)

ఒక సాధారణ ఉదాహరణ ద్వారా ఆక్సిలరేటర్ సూత్రము పనిచేయు తీరును ఉదహరించ వచ్చును. 1000 వినియోగ వస్తువులను ఉత్పత్తి చేయడానికి, 100 యంత్రాలు అవసరమని అనుకుందాం. యంత్రం పనిచేయు జీవిత కాలం 10 సంవత్సరాలు అని కూడా అనుకుందాం. ఈ విధముగా 1000 వినియోగ వస్తువులను తయారుచేయుటకు ప్రతి ఏడాది 10 యంత్రాలు మార్చబడును. దీనిని 'పునఃస్థాపన గిరాకీ' అని పిలుస్తారు.

ఒకవేళ వినియోగ వస్తువుల డిమాండ్ 10 శాతం పెరుగుతుందని అనుకుందాం (అనగా 1000 నుండి 1100 వరకు) దీనివల్ల మరో 10 యంత్రాలకు డిమాండ్ పెరుగుతుంది. కాబట్టి, యంత్రాలకు మొత్తం డిమాండ్ 20. (భర్తీకి 10 మరియు పెరిగిన డిమాండును తీర్చడానికి 10). వినియోగదారు వస్తువుల డిమాండ్‌లో 10 శాతం పెరుగుదల వలన, యంత్రాలకు 100 శాతం డిమాండ్ పెరుగుతుంది (10 నుండి 20 వరకు) కాబట్టి వినియోగ వస్తువుల డిమాండ్‌లో స్వల్ప మార్పు కూడా పెట్టుబడిలో విస్తృత మార్పుకు దారి తీస్తుందని మనం నిర్ధారించగలము.

రేఖాచిత్ర ఉదాహరణ:

వేగ త్వరణం యొక్క కార్యాచరణ



పటము.4.7

SS అనేది పొదుపు రేఖ. II పెట్టుబడి రేఖ. E_1 బిందువు వద్ద, ఆర్థిక వ్యవస్థ OY_1 ఆదాయంతో సమతుల్యతలో ఉంది. OI_2 వద్ద పొదుపు మరియు

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 70 07-02-2023 13:33:21

పెట్టుబడి సమానం. ఇప్పుడు, పెట్టుబడి OI_2 నుండి OI_4 కు పెరిగింది. ఇది OY_1 నుండి OY_3 కు ఆదాయాన్ని పెంచుతుంది, సమతౌల్య స్థానం E_3. I_2 I_4 ద్వారా పెట్టుబడి పెరుగుదల పూర్తిగా భిన్నంగా ఉంటే, అప్పుడు పెరుగుదల Y_1 Y_3 ద్వారా వచ్చే ఆదాయం గుణక ప్రభావం వల్ల వచ్చేది. కానీ ఈ రేఖాచిత్రంలో ఎక్సోజనస్ (బహిరంగ) పెట్టుబడి I_2 I_3 ద్వారా మాత్రమే మరియు ప్రేరిత పెట్టుబడి I_3 I_4 ద్వారా ఉంటుందని భావించబడుతుంది. అందువల్ల, Y_1 Y_2 ద్వారా ఆదాయంలో పెరుగుదల గుణక ప్రభావం మరియు Y_2 Y_3 ద్వారా ఆదాయం పెరగడం యాక్సిలరేటర్ ప్రభావం వల్ల జరుగుతుంది.

4.5.5 పరిమితులు (Limitations)

1. స్థిరమైన మూలధన – అవుట్పుట్ (ఉత్పత్తి) నిష్పత్తి యొక్క భావన అవాస్తవికం.
2. పూర్తి ఉపాధి ముందు వరకు మాత్రమే వనరులు లభిస్తాయి.
3. మూలధన వస్తు పరిశ్రమలలో అదనపు సామర్థ్యం ఊహించబడుతుంది.
4. పెరిగిన డిమాండ్ శాశ్వతంగా ఉంటేనే వేగ త్వరణం పనిచేస్తుంది.
5. రుణం సులభంగా అందుబాటులో ఉన్నప్పుడు మాత్రమే వేగ త్వరణం పని చేస్తుంది.
6. వినియోగ వస్తువుల పరిశ్రమలో ఉపయోగించని లేదా అధిక సామర్థ్యం ఉంటే, వేగ త్వరణం సూత్రం పనిచేయదు.

4.6 శ్రేష్ఠ గుణకం (Super Multiplier: (k and β interaction))

శ్రేష్ఠ గుణకం సాధారణ గుణకం కంటే ఉన్నతమైనది. ఎందుకనగా సాధారణ గుణకం స్వతంత్ర పెట్టుబడిని మాత్రమే కలిగియుండును. అయితే శ్రేష్ఠ గుణకం స్వతంత్ర పెట్టుబడి మరియు ప్రేరేపిత పెట్టుబడి రెండింటినీ కలిగియుండును.

ఆదాయంపై ప్రారంభ పెట్టుబడి యొక్క మొత్తం ప్రభావాన్ని కొలవడానికి, హిక్స్ k మరియు β ను గణిత సూత్రీకరణ గావించడం ద్వారా, సూపర్ మల్టిప్లైయర్ పేరును ఇచ్చారు. ప్రేరిత వినియోగం మరియు ప్రేరిత పెట్టుబడి రెండింటినీ కలపడం ద్వారా సూపర్ గుణకం పని చేస్తుంది.

4.6.1 పరపతి ప్రభావం (Leverage Effect)

గుణకం మరియు వేగ త్వరణం యొక్క మిశ్రమ ప్రభావాన్ని పరపతి ప్రభావం అని కూడా పిలుస్తారు. ఇది ఆర్థిక వ్యవస్థ చాలా ఎక్కువ లేదా తక్కువ స్థాయి ఆదాయ వృద్ధికి దారి చూపును.

సాంకేతిక రూపంలో

$$Y = C + I_A + I_P$$

Y = మొత్తం ఆదాయం .

C = వినియోగ వ్యయం

I_A = స్వయంప్రతిపత్తి పెట్టుబడి

I_P = ప్రేరిత ప్రైవేటు పెట్టుబడి

సారాంశము

ఈ అధ్యాయమునందు వినియోగ విధి మరియు పెట్టుబడి విధిని మూడు శీర్షికల క్రింద సంగ్రహించవచ్చు. వినియోగ విధి. జాతీయ ఆదాయం మరియు వినియోగ వ్యయం (Viz APC, MPC మరియు APS, MPS.) మధ్య గల సంబంధాన్ని సూచిస్తుంది. ఆత్మాశ్రయ మరియు పరాశ్రయ కారణాలు వినియోగ పనితీరును నిర్ణయిస్తాయి.

పెట్టుబడి విధియందు స్వయంప్రతిపత్తి పెట్టుబడి మరియు ప్రేరేపిత పెట్టుబడి, వడ్డీ రేటు మరియు పెట్టుబడి మధ్య క్రియాత్మక సంబంధం, MEC పాత్ర మరియు పెట్టుబడిని నిర్ణయించడంలో వడ్డీ రేటు వంటి అంశాలు ఉన్నాయి.

గుణకం MPC తో అనులోమాను సంబంధాన్ని, MPS తో విలోమ సంబంధాన్ని కలిగి ఉంటుంది. వేగ

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 71 07-02-2023 13:33:22

త్వరణ సూత్రం పెట్టుబడి పరిమాణంపై వినియోగ వ్యయ మార్పు యొక్క ప్రభావాన్ని వివరిస్తుంది. గుణకం మరియు వేగ త్వరణం యొక్క పరస్పర చర్యను శ్రేష్ట గుణకం అంటారు.

పదకోశం:

- **వినియోగ విధి:** వినియోగం మరియు ఆదాయాల మధ్య సంబంధం.
- **స్వయంప్రతిపత్తి వినియోగం:** స్వయంప్రతిపత్తి వినియోగం అనేది వినియోగదారునికి ప్రాథమిక అవసరాల కోసం ఖర్చు చేయడం, వ్యయార్హ ఆదాయం లేకపోయినా ఖర్చు చేసెడి కనీస స్థాయి వినియోగం లేదా ఖర్చు.
- **స్వయంప్రతిపత్తి పెట్టుబడి:** ఆదాయానికి స్వతంత్రంగా ఉండే అదనపు పెట్టుబడి.
- **సగటు వినియోగ ప్రవృత్తి (APC):** ఆదాయానికి వినియోగ వ్యయం యొక్క నిష్పత్తి. C/Y
- **ఉపాంత వినియోగ ప్రవృత్తి (MPC):** ఆదాయంలో మార్పుకు వినియోగంలో మార్పు యొక్క నిష్పత్తి, $\Delta C/\Delta Y$
- **సగటు పొదుపు ప్రవృత్తి (APS):** ఆదాయానికి పొదుపు నిష్పత్తి. S/Y
- **ఉపాంత పొదుపు ప్రవృత్తి (MPS):** ఆదాయంలో మార్పుకు పొదుపులో మార్పు యొక్క నిష్పత్తి. $\Delta S/\Delta Y$
- **ఆత్మాశ్రయ కారకాలు:** మానసిక భావనకు సంబంధించిన అంతర్గత కారకాలు.
- **పరాశ్రయ కారకాలు:** వాస్తవమైన మరియు కొలవగల బాహ్య కారకాలు.
- **ప్రదర్శన ప్రభావం:** ఉన్నతమైన వినియోగ నమూనాను అనుకరించే ధోరణి.
- **ప్రేరేపిత పెట్టుబడి:** దేశీయ ఉత్పత్తి (GDP) పెరుగుదల ఫలితంగా వచ్చే అదనపు పెట్టుబడి డిమాండ్.
- **గుణకం:** పెట్టుబడిలో మార్పుకు ఆదాయంలో మార్పు నిష్పత్తి. $\Delta Y/\Delta I$
- **యాక్సిలరేటర్:** వినియోగంలో మార్పుకు ప్రేరేపిత పెట్టుబడిలో మార్పు యొక్క నిష్పత్తి, (లేదా) మూలధన నిల్వలు మార్పు మరియు ఉత్పత్తి స్థాయిలో మార్పు మధ్య సాంకేతిక సంబంధం.
- **శ్రేష్ట గుణకం:** గుణకం మరియు యాక్సిలరేటర్ యొక్క పరస్పర చర్య యొక్క మిశ్రమ ప్రభావం.

మాదిరి ప్రశ్నలు

భాగము - అ

బహుళ ఎంపిక ప్రశ్నలు

1. వినియోగ సగటు ప్రవృత్తిని లెక్కించు సూత్రము _____

   అ) C/Y ఆ) CxY

   ఇ) Y/C ఈ) C+Y

2. ఉపాంత వినియోగ ప్రవృత్తి పెరుగుదల అనునది

   అ) వినియోగ పనితీరు నిలువుగా మారడానికి దారితీస్తుంది.

   ఆ) వినియోగ పనితీరును అధికరించును.

   ఇ) వినియోగ పనితీరును తగ్గించును.

   ఈ) పొదుపును అధికరింపజేయును.

3. కీన్స్ వినియోగ విధి C=10+0.8 Y వ్యయార్హ ఆదాయం రూ. 1000. అయితే, మొత్తం వినియోగం ఎంత?

   అ) ₹ 0.8 ఆ) ₹ 800

   ఇ) ₹ 810 ఈ) ₹ 0.81

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 72 07-02-2023 13:33:22

4. కీన్స్ వినియోగ విధి C=10+0.8Y వ్యయార్హ ఆదాయం రూ ₹ 100 అయినప్పుడు, వినియోగించే ఉపాంత ప్రవృత్తి ఏమిటి?

అ) ₹ 0.8 ఆ) ₹ 800

ఇ) ₹ 810 ఈ) ₹ 0.81

5. కీన్స్ వినియోగ విధి యందు C=10+0.8 Y మరియు పునర్వినియోగపరచలని ఆదాయం ₹ 100. అయితే, వినియోగించే సగటు ప్రవృత్తి ఎంత?

అ) ₹ 0.8 ఆ) ₹ 800

ఇ) ₹ 810 ఈ) ₹ 0.81

6. జాతీయ ఆదాయం పెరిగే కొద్దీ

అ) APC విలువ తగ్గి MPC కి దగ్గరగా ఉంటుంది.

ఆ) APC విలువ పెరుగును. MPC విలువకు విభిన్నంగా ఉండును.

ఇ) APC స్థిరంగా ఉంటుంది.

ఈ) APC ఎల్లప్పుడూ అనంతానికి చేరుకుంటుంది.

7. ఆదాయంలో ఏ స్థాయిలోనైనా వినియోగం పెరగడానికి దారి తీయునది _____

అ) అధిక మొత్తం డిమాండ్

ఆ) ఎగుమతుల పెరుగుదల

ఇ) పన్నుల ఆదాయంలో పతనం

ఈ) దిగుమతి వ్యయంలో తగ్గుదల

8. తక్కువ వడ్డీ రేట్లు వలన _____ కు అవకాశం కలదు.

అ) వినియోగంలో తగ్గుదల.

ఆ) రుణ వ్యయాలను పెంచుతుంది.

ఇ) పొదుపును ప్రోత్సహించును.

ఈ) రుణాలు మరియు ఖర్చులను పెంచును.

9. MPC అనునది _____ కు సమానము.

అ) మొత్తం ఖర్చు / మొత్తం వినియోగం

ఆ) మొత్తం వినియోగం/ మొత్తం ఆదాయం

ఇ) వినియోగంలో మార్పు/ ఆదాయంలో మార్పు

ఈ) పైవి ఏవీ కావు

10. మొత్తం వినియోగఖర్చు మరియు మొత్తం ఆదాయానికి మధ్య గల సంబంధం _____

అ) వినియోగ ప్రవృత్తి

ఆ) పొదుపు ప్రవృత్తి

ఇ) పెట్టుబడి ప్రవత్తి

ఈ) మొత్తం డిమాండ్ ప్రవృత్తి

11. MPC మరియు MPS ల మొత్తం _____

అ) 1 ఆ) 2

ఇ) 0.1 ఈ) 1.1

12. ఆదాయం పెరిగే కొద్దీ వినియోగం _____

అ) పతనమగును.

ఆ) మారదు

ఇ) హెచ్చుతగ్గులకు గురియగును.

ఈ) పెరుగుదల చెందును.

13) పెట్టుబడి స్వయంప్రతిపత్తిగా భావించినప్పుడు AD షెడ్యూల్ యొక్క వాలు _____ ద్వారా నిర్ణయించబడుతుంది.

అ) ఉపాంత పెట్టుబడి ప్రవృత్తి

ఆ) వ్యయార్హ ఆదాయం

ఇ) ఉపాంత వినియోగ ప్రవృత్తి

ఈ) సగటు వినియోగ ప్రవృత్తి

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 73 07-02-2023 13:33:22

14. _____ మారిన తరువాత _____ లో మార్పును గుణకం తెలుపును.

అ) వినియోగం, ఆదాయం

ఆ) పెట్టుబడి, అవుట్‌పుట్

ఇ) పొదుపు, పెట్టుబడి

ఈ) అవుట్‌పుట్, మొత్తం డిమాండ్

15. గుణకం లెక్కించబడు సూత్రము _____

అ) 1/(1-MPC)

ఆ) 1/MPS

ఇ) 1/MPC

ఈ) అ మరియు ఆ

16. MPC 0.5 అయినచో, గుణకం _____

అ) 2 ఆ) 1/2

ఇ) 0.2 ఈ) 20

17. బహిరంగ వాణిజ్యం దిగుమతి గుణకం యొక్క విలువను _____

అ) తగ్గిస్తుంది ఆ) పెంచుతుంది

ఇ) మారదు ఈ) మార్చును

18. కీన్స్ ప్రకారం, పెట్టుబడి అనేది MEC మరియు _____ యొక్క పని.

అ) డిమాండ్ ఆ) సరఫరా

ఇ) ఆదాయం ఈ) వడ్డీ రేటు

19. శ్రేష్ఠ గుణకం అనే పదాన్ని మొదట ఉపయోగించినవారు.

అ) J.R. హిక్స్ ఆ) R.G.D. అలెన్

ఇ) కాహ్న్ ఈ) కీన్స్

20. MEC అనే పదాన్ని పరిచయం చేసినవారు

అ) ఆడమ్ స్మిత్ ఆ) J.M. కీన్స్

ఇ) రికార్డో ఈ) మాల్తస్

సమాధానాలు

1	2	3	4	5	6	7	8	9	10
అ	అ	ఇ	అ	ఈ	అ	అ	ఈ	ఇ	అ
11	12	13	14	15	16	17	18	19	20
అ	ఈ	ఇ	ఈ	ఈ	అ	అ	ఈ	అ	ఆ

భాగము - ఆ

క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానం ఇవ్వండి.

21. వినియోగ ఫలం అంటే ఏమిటి?

22. వినియోగ ప్రవృత్తి అంటే ఏమిటి?

23. సగటు వినియోగ ప్రవృత్తిని (APC) నిర్వచించండి.

24. ఉపాంత వినియోగ ప్రవృత్తిని (MPC) నిర్వచించండి.

25. పొదుపు ప్రవృత్తి అంటే ఏమిటి?

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 74 07-02-2023 13:33:22

26. సగటు పొదుపు ప్రవృత్తిని (APS) నిర్వచించండి.

27. ఉపాంత పొదుపు ప్రవృత్తిని (MPS) నిర్వచించండి.

28. గుణకాన్ని నిర్వచించండి.

29. యాక్సిలరేటర్‌ను నిర్వచించండి.

భాగము - ఇ

క్రింది ప్రశ్నలకు ఒక పేరాలో సమాధానం ఇవ్వండి.

30. కీన్స్ మానసిక వినియోగ ఫలం యొక్క ప్రతిపాదనలను పేర్కొనండి.

31. స్వయంప్రతిపత్తి మరియు ప్రేరేపిత పెట్టుబడికి మధ్య గల భేదాలను తెల్పుము.

32. వినియోగ ప్రవృత్తిని ప్రభావితం చేసే ఏవైనా మూడు ఆత్మాశ్రయ మరియు పరాశ్రయ కారకాలను వివరించండి.

33. యాక్సిలరేటర్ మరియు గుణకంల ప్రభావం మధ్య గల తేడాలను పేర్కొనండి.

34. సూపర్ గుణకం యొక్క భావనను పేర్కొనండి.

35. గుణకం యొక్క పరిమితులను పేర్కొనండి.

భాగము - ఈ

క్రింది ప్రశ్నలకు ఒక పేజీలో సమాధానం ఇవ్వండి.

36. రేఖాచిత్రంతో వినియోగ ప్రవృత్తి యొక్క కీన్స్ మానసిక సిద్ధాంతాన్ని వివరించండి.

37. వినియోగ ప్రవృత్తి యొక్క ఆత్మాశ్రయ మరియు పరాశ్రయ కారకాలను క్లుప్తంగా వివరించండి.

38 గుణకం యొక్క పనితీరు గురించి వివరించండి.

39. యాక్సిలరేటర్ యొక్క పనితీరు గురించి వివరించండి.

40. MEC మరియు MEI మధ్య తేడాలు ఏమిటి?

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 75 07-02-2023 13:33:22

కార్యాచరణ

వినియోగ విధి నుండి MPC ని ఎట్లు లెక్కించుదువు?

పరిశీలనా గ్రంథాలు

Asis Banerjee &DebashisMazumdar - Principles of Economics – ABS publishing House.

Edward Shapiro – Macro Economic Analysis – Galgotia publication Pvt. Ltd.

Maria John Kennedy.M. - Macro Economic Theory (2013) - PHI learning Pvt. Ltd.

Siddiqui.S.A. &Siddiqui.A.S. – Introductory Macroeconomics – Laxmipublication Pvt. Ltd.

12th_Economics_Telugu_Medium_Chapter_4.indd 76 07-02-2023 13:33:22

అధ్యాయము

5

ద్రవ్య ఆర్థికశాస్త్రం
(Monetary Economics)

చట్టపూర్వకం కాని (అనధికారిక) పన్ను విధింపే 'ద్రవ్యోల్బణం'

– మిల్టన్ ఫ్రైడ్ మాన్

అభ్యసన లక్ష్యాలు

1. ద్రవ్య పరిణామ అభివృద్ధి రకాలు, విధులు, ద్రవ్యోల్బణం యొక్క అర్థం, రకాలు, కారణాలు, ప్రభావాలు మరియు నియంత్రణ చర్యలను అర్థం చేసుకోవడం.
2. వాణిజ్య చక్రం యొక్క వివిధ దశలను తెలుసుకోవడం.

5.1 పరిచయము (Introduction)

ద్రవ్య ఆర్థికశాస్త్రం అనునది ఆర్థికశాస్త్రం యొక్క ఒక విభాగము. ఇది డబ్బు మరియు దాని విధులగు మార్పిడి మాధ్యమము, నిల్వ విలువ, విలువ నిర్ణయము మొదలగు వాటిని విశ్లేషించడానికి ఒక ముసాయిదాను (framework) అందిస్తుంది. ఇది ద్రవ్య నియంత్రణ మరియు అనుబంధ ఆర్థిక సంస్థల యొక్క ఆర్థిక విధాన ప్రభావాలను పరిశీలిస్తుంది.

5.2 ద్రవ్యం (Money)

5.2.1 అర్థం (Meaning)

సాధారణంగా ఏవైనా వస్తువులు మరియు సేవలకు చెల్లింపుగా అంగీకరించబడునది మరియు అప్పులు తిరిగి చెల్లించడం కొరకు ఏర్పరచుకొన్న సాధనమే ద్రవ్యం. మారక మాధ్యమం ఏదైనా చెల్లింపుల సాధనంగా విస్తృతంగా అంగీకరించబడింది. ఇటీవలి కాలంలో, రుణము యొక్క ప్రాముఖ్యత ప్రపంచంలోని అన్ని దేశాలలోను పెరిగింది. రుణ సాధనాలు ఒక విస్తృతమైన స్థాయిలో ఉపయోగించబడుతుంది. చెక్కుల వాడకం, బిల్లులు మార్పిడి మొదలైనవి పెరిగాయి. అయితే, రుణమునకు ఆధారం ద్రవ్యం అని గుర్తుంచుకోవలయును.



12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 77 07-02-2023 13:33:27

5.2.2 నిర్వచనములు (Definitions)

చాలా మంది ఆర్థికవేత్తలు ద్రవ్యం యొక్క నిర్వచనాన్ని వ్యక్తీకరించారు. వీటిలో, వాకర్ మరియు క్రౌథర్ యొక్క నిర్వచనాలు క్రింద ఇవ్వబడ్డాయి.

"ద్రవ్యం యొక్క ధర్మాలను ఏది నిర్వర్తించునో అదియే ద్రవ్యం"

– వాకర్ (Walker)

"సాధారణంగా ద్రవ్యం మార్పిడి సాధనంగా ఆమోదయోగ్యమైనది, అదే సమయంలో కొలమానం మరియు విలువ యొక్క నిల్వగా పనిచేస్తుంది."

– క్రౌథర్ (Crowther)

5.2.3 ద్రవ్య పరిణామ అభివృద్ధి (Evolution of Money)

వస్తుమార్పిడి పద్ధతి (Barter System)

మార్పిడి మాధ్యమంగా ద్రవ్యమును ప్రవేశపెట్టడం మానవజాతి యొక్క గొప్ప ఆవిష్కరణలలో ఒకటి. ద్రవ్యము కనుగొనబడటానికి ముందు వస్తువులు మరియు సేవలు ఇతర వస్తువులు మరియు సేవలకు బదులుగా మార్పిడి చేయబడ్డాయి. వస్తుమార్పిడి విధానంలో కొనుగోలుదారులు మరియు అమ్మకపుదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. మిగులు వస్తువులు ద్రవ్యం కోసం మార్పిడి చేయబడ్డాయి. ఇవి అవసరమైన ఇతర వస్తువుల కోసం మార్పిడి చేయబడ్డాయి. వస్తువుల కోసం ఉన్ని, చర్మాలు, ఉప్పు, బియ్యం, గోధుమలు, పాత్రలు, ఆయుధాలు మొదలైన వస్తువులను సాధారణ ద్రవ్యంగా ఉపయోగించారు. ఇటువంటి వస్తువుల మార్పిడిని "వస్తుమార్పిడి పద్ధతి" లేదా "వస్తుమార్పిడి విధానము" అని పిలుస్తారు.



వస్తుమార్పిడి పద్ధతి

వస్తు మార్పిడి వ్యవస్థ యొక్క చరిత్ర క్రీ.పూ. 6000లో ప్రారంభమయ్యింది.

- మెసొపొటేమియా గిరిజనులచే వస్తుమార్పిడి పద్ధతి ప్రవేశపెట్టబడినది.
- ఫోనిషియన్లు మహాసముద్రాల మీదుగా అనేక నగరాలలో ఈ పద్ధతిని ఉపయోగించారు.
- బాబిలోనియన్స్ వస్తువుల కొరకు వస్తువులను మరియు వస్తుమార్పిడి పద్ధతిని ఉపయోగించిరి.

లోహ ప్రమాణం (Metallic Standard)



వస్తుమార్పిడి పద్ధతి మరియు వస్తువుల పద్ధతికి తరువాత ఆధునిక ద్రవ్య పద్ధతులు ఉద్భవించినవి. వీటిలో లోహ ప్రమాణం ప్రధానమైనది. లోహ ప్రమాణం ప్రకారం ద్రవ్యం మరియు కరెన్సీ యొక్క ప్రామాణిక విలువను నిర్ణయించడానికి బంగారం లేదా వెండి వంటి లోహాన్ని ఉపయోగించిరి. లోహంతో తయారు చేసిన ప్రామాణిక నాణెములు లోహ ప్రమాణం కింద ఉపయోగించే ప్రధాన నాణెములు. ఈ ప్రామాణిక నాణెములు పూర్తి ప్రామాణిక లేదా పూర్తి బరువు గల చట్టపరమైన ద్రవ్యముగా ఉండెను. వాటి ముఖ విలువ వాటి అంతర్గత లోహ విలువకు సమానం.

బంగారం ప్రమాణము (Gold Standard)



12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 78 07-02-2023 13:33:28

బంగారం ప్రమాణ వ్యవస్థలో ద్రవ్య యూనిట్ విలువ లేదా ప్రామాణిక ద్రవ్యం నేరుగా బంగారపు బరువుతో అనుసంధానించబడి ఉంటుంది. బంగారం యొక్క నిర్దిష్ట బరువు యొక్క నిబంధనలు ద్రవ్య యూనిట్లో నిర్వచించబడింది. యూనిట్ ద్రవ్యం యొక్క కొనుగోలు శక్తి బంగారం బరువు యొక్క స్థిర విలువకు సమానంగా నిర్వహించబడుతుంది.

వెండి ప్రమాణము (Silver Standard)



వెండి ప్రమాణం అనునది ఒక ద్రవ్య ప్రామాణిక ఆర్థిక వ్యవస్థ. దీనిలో ద్రవ్య యూనిట్ యొక్క విలువ వెండి బరువునకు సమానముగా ఉండును. వెండి ప్రమాణ పద్ధతిలో ఒక దేశ ప్రభుత్వం స్థిర మొత్తములో ద్రవ్యాన్ని ఎప్పుడు కావలెనన్నను వెండిగా మార్చడానికి అనుమతిస్తుంది.

కాగిత కరెన్సీ ప్రమాణం (Paper Currency Standard)



కాగిత కరెన్సీ ప్రమాణం కాగితంలో ఉన్న ద్రవ్య వ్యవస్థను సూచిస్తుంది. ఖజానా (ట్రెజరీ) లేదా కేంద్ర బ్యాంక్ లేదా రెండూ జారీ చేసిన కాగితపు కరెన్సీ నోట్లు చట్టపరమైన చలామణి అవుతుంది. కాగితపు కరెన్సీని ఏ లోహంలోకి మార్చలేము. దాని విలువ బంగారం లేదా ఏదైనా ఇతర లోహముల విలువపై ఆధారపడి ఉండదు. ద్రవ్య ప్రమాణాన్ని నిర్వహించే కాగితమును కరెన్సీ అని కూడా అంటారు. ధర స్థిరత్వాన్ని కొనసాగించే ఉద్దేశముతో చలామణిలో ఉన్న కరెన్సీ కేంద్ర బ్యాంకుచే నియంత్రించబడుతుంది.

ప్లాస్టిక్ ద్రవ్యం (Plastic Money)



ప్లాస్టిక్ ద్రవ్యం అనునది ఒక నవీన రకపు ద్రవ్యము. ఆర్థిక ఉత్పత్తుల యొక్క అత్యంత అభివృద్ధి చెందిన రూపాలలో ప్లాస్టిక్ ద్రవ్యము ఒకటి. ప్లాస్టిక్ ద్రవ్యము నగదుకు లేదా ప్రామాణిక ద్రవ్యమునకు ప్రత్యామ్నాయం". ప్లాస్టిక్ ద్రవ్యం అనేది ప్రధానంగా వాస్తవ బ్యాంకు నోట్లకు బదులుగా ఉపయోగించబడే దృఢ ప్లాస్టిక్ కార్డులు. ప్లాస్టిక్ ద్రవ్యం నగదు కార్డులు, క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, ప్రీ-పెయిడ్ క్యాష్ కార్డులు, స్కోర్ కార్డులు, విదేశీ కార్డులు మరియు స్మార్ట్ కార్డులు మొదలగు రకాలుగా చలామణిలో కలవు. వాటి లక్ష్యం ఆర్థిక లావాదేవీలు చేయడానికి నగదు తీసుకెళ్ళే అవసరాన్ని తొలగించడం.

క్రిప్టో కరెన్సీ (Crypto Currency)



డిజిటల్ బ్యాంకు ద్రవ్యము. దీనిలో కరెన్సీ యూనిట్ల ఉత్పత్తిని నియంత్రించడానికి మరియు నిధుల బదిలీని ధృకీకరించడానికి గుర్తీకరణ

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 79 07-02-2023 13:33:29

పద్ధతులు ఉపయోగపడతాయి. ఇది కేంద్ర బ్యాంకు నుండి స్వతంత్రముగా పనిచేయును.

బిట్‌కాయిన్ వంటి వికేంద్రీకృత క్రిప్టో కరెన్సీలు ఇప్పుడు ఒక పరిమితికి మించిన వ్యక్తిగత సంపద మరియు జప్తు అవుట్‌లెట్‌ను అందిస్తాయి.

5.2.4 ద్రవ్యం యొక్క విధులు (Functions of Money)



ద్రవ్యం యొక్క ప్రధాన విధులను నాలుగు విధములుగా వర్గీకరించవచ్చును.



1. ప్రాథమిక విధులు: (Primary Functions)



వినిమయ మాధ్యమం	విలువ నిల్వ
విలువ కొలమానం	వాయిదా చెల్లింపుల ప్రమాణం

i) **వినిమయ మాధ్యమం: (Money as a medium of exchange)** ఇది ద్రవ్యము యొక్క ప్రాథమిక విధిగా పరిగణించబడుతుంది. డబ్బు సాధారణ ఆమోదయోగ్యత యొక్క నాణ్యతను కలిగి ఉంటుంది. అన్ని మార్పిడిలు డబ్బు పరంగా జరుగుతాయి. ద్రవ్యం వినియోగం కారణంగా లావాదేవీలు ఇప్పుడు రెండు భాగాలుగా విభజించబడింది. మొదట, వస్తువులు లేదా సేవలు ఇతరులకు అమ్మడం ద్వారా డబ్బు పొందబడును. దీనిని అమ్మకం అంటారు. తరువాత, వస్తువులు మరియు సేవలను కొనడానికి డబ్బు ఖర్చు చేయబడుతుంది. దీనిని కొనుగోలు అంటారు. కావున, ఆదునిక మార్పిడి వ్యవస్థలో ద్రవ్యం అమ్మకాలు మరియు కొనుగోళ్లలో మధ్యవర్తిగా పనిచేస్తుంది.

ii) **ద్రవ్యము విలువ కొలమానము: (Money as a measure of value)** ద్రవ్యం యొక్క రెండవ ముఖ్యమైన పని ఏమిటంటే వస్తువులు మరియు సేవల విలువను కొలుచుట. మరో మాటలో చెప్పాలంటే, అన్ని వస్తువులు మరియు సేవల ధరలు ద్రవ్య పరంగా వ్యక్తీకరించబడతాయి. అందువలన ద్రవ్యము సమిష్టి విలువగా పరిగణించబడుతుంది. అన్ని విలువలు ద్రవ్య పరంగా వ్యక్తీకరించబడినందున, సమాజంలోని వివిధ రకాల వస్తువుల మధ్య మార్పిడి రేటును నిర్ణయించడం సులభం అవుతుంది.

2. ద్వితీయ విధులు: (Secondary Functions)

i) **విలువ నిల్వగా ద్రవ్యం: (Money as a Store of value)** వస్తువులుగా చేసిన పొదుపు శాశ్వతం కావు. కానీ, ద్రవ్య ఆవిష్కరణతో ఈ కష్టం ఇప్పుడు కనుమరుగై ద్రవ్య రూపములో పొదుపులు జరుగుతున్నాయి. ద్రవ్యం, సంపద యొక్క అద్భుతమైన నిల్వగా కూడా పనిచేస్తుంది. ఎందుకంటే దీనిని భూమి, యంత్రాలు, సంస్థలు మొదలైన ఇతర మార్కెట్ ఆస్తులుగా సులభంగా మార్చవచ్చు.

ii) **వాయిదా చెల్లింపుల ప్రమాణంగా డబ్బు: (Money as a Standard of Deferred Payments)** వస్తు మార్పిడి పద్ధతిలో ఋణాలు తీసుకోవడం మరియు ఋణాలు ఇవ్వడం చాలా కష్టం. ద్రవ్యం కనుగొనుటకు

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 80 07-02-2023 13:33:30

ముందు తీసుకున్న రుణ మొత్తాన్ని వస్తువులు మరియు సేవల రూపముగా మాత్రమే తిరిగి చెల్లించవలసియుండెను. కానీ ఆధునిక ద్రవ్య ఆర్థిక వ్యవస్థ యందు రుణాలు తీసుకోవటానికి, రుణ ప్రక్రియలకు ద్రవ్యము దోహదపడింది. ఒక రకముగా చెప్పాలంటే, ఇప్పుడు వాయిదా చెల్లింపుల ప్రమాణంగా ద్రవ్యం పనిచేస్తుంది.

iii) **కొనుగోలు శక్తి బదిలీగా డబ్బు: (Money as a Means of Transferring Purchasing Power)** ఆర్థిక అభివృద్ధిని అనుసరించి మార్పిడి రంగం కూడా విస్తరించింది. వస్తువుల మార్పిడి ఇప్పుడు సుదూర దేశాలకు విస్తరించబడింది. అందువలన కొనుగోలు శక్తిని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి బదిలీ చేయడం అవసరం.

3. సహాయక విధులు (Contingent Functions)

i) **ఋణ వ్యవస్థకు ఆధారము:** ద్రవ్యం ఋణ వ్యవస్థకు ఆధారం. వ్యాపార లావాదేవీలు నగదు లేదా అప్పుల రూపంలో జరుగుచున్నవి. ఉదాహరణకు, ఒక డిపాజిటుదారుడు అతని ఖాతాలో తగినంత నిధులు ఉన్నప్పుడు మాత్రమే చెక్కులను ఉపయోగించగలడు. వాణిజ్య బ్యాంకులు ఖాతాదారుల ఖాతాలో నగదు నిల్వల ఆధారముగా ఋణమును సృష్టిస్తాయి. కానీ, నగదు నిల్వయే అన్ని రుణాలకు ఆధారముగా ఉంది.

ii) **జాతీయ ఆదాయ పంపిణీలో ద్రవ్యం యొక్క సహాయము:** వస్తు మార్పిడి పద్ధతిలో జాతీయ ఆదాయ పంపిణీ చేయుట చాలా క్లిష్టమైనది. కానీ, ద్రవ్య ఆవిష్కరణ తరువాత అద్దె, వేతనం, వడ్డీ మరియు లాభం వంటి కారకాలకు జాతీయ ఆదాయాన్ని పంచుట సులభతరం చేసింది.

iii) **ఉపాంత ప్రయోజనమును, మరియు ఉపాంత ఉత్పాదకతను సమం చేయడానికి ద్రవ్యం సహాయపడుతుంది:** వినియోగదారుడు వివిధ వస్తువులపై ఖర్చు చేస్తే, వాటి నుండి వచ్చే ఉపాంత వినియోగాలను సమం చేసే విధముగా గరిష్ట ప్రయోజనాన్ని పొందగలడు. ఈ ఉపాంత వినియోగాలను సమం చేయడంలో, ద్రవ్యం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఎందుకంటే అన్ని వస్తువుల ధరలు డబ్బుతో వ్యక్తమవుతాయి. ఉత్పత్తి యొక్క వివిధ కారకాల ఉపాంత ఉత్పాదకతను సమం చేయడానికి ద్రవ్యం సహాయపడుతుంది.

iv) **మూలధన ఉత్పాదకతను ద్రవ్యము పెంచును:** మూలధనం అనేక రూపాలలో ఉండును. ఇంకా చెప్పాలంటే, ద్రవ్యరూపంలో ఉన్న మూలధనాన్ని ఏ విధముగానైన ఉపయోగించుకొనవచ్చును. ద్రవ్యం యొక్క ఈ ద్రవ్యత్వ కారణంగా తక్కువ ఉత్పాదకత నుండి ఎక్కువ ఉత్పాదక ఉపయోగాలకు మూలధనాన్ని బదిలీ చేయవచ్చు.

4. ఇతర విధులు (Other Functions)

i) **తిరిగి చెల్లించు సామర్థ్యమును నిలుపుకొనుటకు ద్రవ్యం సహాయపడుతుంది:** ద్రవ్యం సాధారణ ఆమోదయోగ్యత యొక్క నాణ్యతను కలిగి ఉంటుంది. తిరిగి చెల్లించే సామర్థ్యమును కొనసాగించడానికి, ప్రతి సంస్థ తన ఆస్తులను నగదు రూపంలో ఉంచాలి. సంస్థ ద్రవ్య రూపములో తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని నిరాకరించును. అదేవిధముగా బ్యాంకులు, భీమా సంస్థలు మరియు ప్రభుత్వాలు కూడా వారి తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని కొనసాగించడానికి నగదు నిల్వను ఉంచుకోవాలి.

ii) **ద్రవ్య సాధారణీకరణ కొనుగోలు శక్తిని సూచిస్తుంది:** ద్రవ్య పరంగా కొనుగోలు శక్తిని ఏదైనా ఉపయోగం కొరకు ఉంచవచ్చు. ఏ ఉద్దేశముతో ద్రవ్యము నిలువ చేయబడినదో దానిని మాత్రమే కొనుగోలు చేయవలెననెడి అవసరం లేదు.

iii) **ద్రవ్యం మూలధనానికి ద్రవ్యతను ఇస్తుంది:** మూలధనం యొక్క అత్యంత ద్రవ్యత రూపం ద్రవ్యం. దీన్ని ఏదైనా ప్రయోజనం కోసం ఉపయోగించవచ్చు.

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 81 07-02-2023 13:33:30

5.3 ద్రవ్య సరఫరా (Supply of Money)

ద్రవ్య సరఫరా అంటే ఆర్థిక వ్యవస్థలో ఉన్న మొత్త ద్రవ్యము. ఇది ఏ సమయములోనైన ఆర్థిక వ్యవస్థలో చెలామణిలో ఉన్న ద్రవ్య మొత్తాన్ని సూచిస్తుంది. ధర స్థాయి మరియు వడ్డీ రేట్లు నిర్ణయించడంలో ద్రవ్య సరఫరా కీలక పాత్ర పోషిస్తుంది. ద్రవ్య సరపరా ఒక సమయములో నిలకడగాను మరొక సమయములో ప్రవాహముగాను ఉండును.

ద్రవ్య సరఫరా యొక్క అర్థం (Meaning of Money Supply):



భారతదేశంలో, కరెన్సీ నోట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) జారీ చేస్తుంది. మరియు నాణేలను భారత ప్రభుత్వ (GOI) ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేస్తుంది. వీటితో పాటు వాణిజ్య బ్యాంకుల్లో ప్రజలు నిర్వహించే పొదుపు లేదా ప్రస్తుత ఖాతా డిపాజిట్ల నిల్వలు కూడా ద్రవ్యముగా పరిగణించబడుతాయి. కరెన్సీ నోట్లను ఫియట్ మనీ (కాగితపు ద్రవ్యము) మరియు లీగల్ టెండర్లు (చట్టబద్ధమైన ప్రతిపాదన) అని కూడా అంటారు.

ద్రవ్య సరఫరా విలువ మారుచుండును. (Money supply) ద్రవ్య సరఫరాను M_1,M_2,M_3 మరియు M_4 అను నాలుగు విధములుగా కొలుచును.

M_1 = కరెన్సీ, నాణేలు మరియు డిమాండ్ డిపాజిట్లు.

M_2 = M_1 + పోస్ట్ ఆఫీసు, పొదుపు బ్యాంకులలోని డిపాజిట్లు

M_3 = M_2 + అన్ని వాణిజ్య మరియు సహకార బ్యాంకుల్లోని కాలపరిమితి డిపాజిట్లు

M_4 = M_3 + పోస్టాఫీసులలోని మొత్తము డిపాజిట్లు.

M_1 మరియు M_2 ను చిన్న మొత్తములు అందురు. M_3 మరియు M_4 ను అధిక మొత్తాలు అందురు. ద్రవ్యత్వ స్థాయిలు క్రమముగా తగ్గుతున్నాయి.

కరెన్సీ చిహ్నం ₹

భారతదేశం యొక్క క్రొత్త రూపాయి చిహ్నమును డి. ఉదయ కుమార్, ఐఐటి బొంబాయి. పోస్ట్ గ్రాడ్యుయేటుచే రూపొందించబడి, జూలై 15, 2010న కేంద్ర కాబినేట్‌చే ఆమోదింపబడినది. క్రొత్త చిహ్నం దేవనాగరి లిపిలోని "Ra' మరియు కాండము లేని రోమన్ "R" ల సమ్మేళనం. భారతదేశ రూపాయి చిహ్నం జూలై 15, 2010న వాడుకలోకి వచ్చింది. అమెరికా, బ్రిటన్, జపాన్, యూరప్ యూనియన్ తరువాత ప్రత్యేక కరెన్సీ చిహ్నమును కలిగి ఉన్న 5వ దేశము భారతదేశము.

ద్రవ్య సరఫరాను నిర్ణయించు అంశములు. (Determinants of Money Supply)

1. కరెన్సీ డిపాజిట్ నిష్పత్తి (Currency Deposit Ratio (CDR)) బ్యాంకు డిపాజిట్లు కలిగియున్న ప్రజలు తమ వద్ద ఉంచుకొన్న డబ్బు యొక్క నిష్పత్తి.
2. రిజర్వ్ డిపాజిట్ నిష్పత్తి (Reserve deposit Ratio (RDR)): నిలువ ద్రవ్యములో రెండు విషయాలు ఉంటాయి. (అ) బ్యాంకుల్లోని ఖజానా నగదు మరియు (ఆ) RBI లో ఉన్నటువంటి వాణిజ్య బ్యాంకులు డిపాజిట్లు.
3. నగదు నిలువ నిష్పత్తి (Cash Reserve Ratio (CRR)) : ఇది బ్యాంకులు తప్పనిసరిగా ఆర్‌బిఐ వద్ద ఉంచవలసిన కనీస డిపాజిట్లు
4. చట్ట పరమైన లిక్విడిటీ (ద్రవ్యత్వ) నిష్పత్తి (Statutory Liquidity Ratio (SLR)): వాణిజ్య బ్యాంకులందు నిర్దిష్ట ద్రవ్యత్వ ఆస్తుల రూపంలో ఉన్న డిమాండ్ మరియు టైం డిపాజిట్ల మొత్తము.

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 82 07-02-2023 13:33:30

5.4 ద్రవ్య పరిమాణ సిద్ధాంతాలు (Quantity Theories of Money)

ద్రవ్యము యొక్క పరిమాణం మరియు ద్రవ్య విలువ మధ్య సంబంధమును ద్రవ్య పరిమాణ సిద్ధాంతము వివరించును. ఇక్కడ, మనకు ద్రవ్య పరిమాణ సిద్ధాంతం కొరకు ఫిషర్ యొక్క లావాదేవి విధానము మరియు కేంబ్రిడ్జ్ నగదు నిల్వ విధానం అని రెండు విధానాలు ఇవ్వబడ్డాయి.


ఇర్వింగ్ ఫిషర్

(అ) **ఫిషర్ ద్రవ్య పరిమాణ సిద్ధాంతం:** ద్రవ్య పరిమాణ సిద్ధాంతం చాలా ప్రాచీనమైన సిద్ధాంతం. దీనిని మొట్టమొదట 1588 లో ఇటాలియన్ ఆర్థికవేత్త దావాన్‌జట్టి ప్రతిపాదించారు. కానీ, ఇటీవలి కాలంలో ఈ సిద్ధాంతం ప్రఖ్యాత అమెరికన్ ఆర్థికవేత్త ఇర్వింగ్ ఫిషర్ వలన బాగా ప్రాచుర్యం పొందింది. ఇతడు ద్రవ్యము యొక్క కొనుగోలు శక్తి అనే గ్రంథాన్ని (The Purchasing Power of Money) ను 1911లో ప్రచురించాడు. అతను తన ప్రసిద్ధ సిద్ధాంతానికి మార్పిడి యొక్క సమీకరణముగా ఒక పరిమాణాత్మక రూపాన్ని ఇచ్చాడు."

ఫిషర్ రూపొందించిన సమీకరణము

$$MV = PT$$

M = ద్రవ్య సరఫరా / ద్రవ్య పరిమాణం

V = ద్రవ్య వేగము

P = ధరల స్థాయి

T = లావాదేవీల పరిమాణం

ఒక దేశంలో నిర్దిష్ట కాల వ్యవధిలో, మొత్తం ద్రవ్యం విలువ (MV) కొనుగోలు చేసిన మరియు అమ్మిన (PT) మొత్తం వస్తువులు మరియు సేవల మొత్తం విలువకు సమానంగా ఉంటుందని ఫిషర్ అభిప్రాయపడ్డాడు.

$$MV = PT$$

ద్రవ్య సరఫరా = ద్రవ్యం కోసం డిమాండ్

ఈ సమీకరణాన్ని "నగదు లావాదేవీ సమీకరణం"గా సూచిస్తారు.

ఇది $P = MV / T$ గా వ్యక్తీకరించబడింది, ఇది ద్రవ్య పరిమాణం ధర స్థాయిని నిర్ణయిస్తుందని సూచిస్తుంది మరియు దాని సందర్భాన్ని బట్టి ధర స్థాయి నేరుగా ద్రవ్య పరిమాణంతోపాటు మారుతుంది, 'V' మరియు 'T' స్థిరంగా ఉంటాయి.

పై సమీకరణం కాగితపు ద్రవ్యమును మాత్రమే పరిగణిస్తుంది. కానీ, ఆధునిక ఆర్థిక వ్యవస్థలో, బ్యాంకు డిమాండ్ డిపాజిట్లు లేదా రుణ ద్రవ్యము మరియు దాని వేగం వ్యాపారంలో కీలక పాత్ర పోషిస్తాయి. అందువల్ల, ఫిషర్ తన అసలు మార్పిడి సమీకరణానికి బ్యాంక్ డిపాజిట్లు M^1 మరియు దాని వేగం V^1 ను చేర్చాడు. సవరించిన సమీకరణం

$$PT = MV + M^1V^1$$

$$P = \frac{MV + M^1V^1}{T}$$

సవరించిన సమీకరణం నుండి, దర స్థాయి నిర్ణయించబడుతుంది.

(అ) చెలామణిలో ఉన్న ద్రవ్య పరిమాణం 'M'

(ఆ) ద్రవ్య ప్రసరణ వేగం 'V'

(ఇ) బ్యాంకు రుణ ద్రవ్యం M^1 యొక్క పరిమాణం

(ఈ) రుణ ప్రసరణ వేగం ద్రవ్యం V^1 మరియు వాణిజ్య పరిమాణం (T)

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 83 07-02-2023 13:33:30

రేఖాచిత్ర వివరణ



పటము 5.1

పటము (అ) ధర స్థాయిలో ద్రవ్య పరిమాణంలో మార్పుల ప్రభావాన్ని చూపుతుంది. ద్రవ్య పరిమాణం OM అయినప్పుడు, ధర స్థాయి OP ద్రవ్య పరిమాణం OM_2 కు రెట్టింపు అయినప్పుడు, ధర స్థాయి కూడా OP_2 కి రెట్టింపు అవుతుంది. ఇంకా, ద్రవ్య పరిమాణాన్ని OM_4 కు నాలుగు రెట్లు పెంచినప్పుడు, ధర స్థాయి కూడా OP_4 కి నాలుగు రెట్లు పెరుగుతుంది, ఈ సంబంధం 45^0 వద్ద మూలం నుండి OP = f (M) వక్రత ద్వారా వ్యక్తీకరించబడుతుంది.

పటము (ఆ). ద్రవ్య పరిమాణం మరియు ద్రవ్య విలువ మధ్య విలోమ సంబంధాన్ని చూపిస్తుంది. ఇక్కడ ద్రవ్య విలువ నిలువు అక్షం మీద తీసుకోబడుతుంది. ద్రవ్య పరిమాణం OM అయినప్పుడు, ద్రవ్యము విలువ OI / P . కానీ OM_2 కు ద్రవ్య పరిమాణం రెట్టింపు కావడంతో, ద్రవ్య విలువ అంతకుముందు ఉన్న దానిలో సగం అవుతుంది, (OI / P_2). కానీ, ద్రవ్య పరిమాణం OM_4 కు నాలుగు రెట్లు పెరగడంతో, ద్రవ్య విలువ OI / P_4 ద్వారా తగ్గుతుంది. ద్రవ్య పరిమాణం మరియు ద్రవ్య విలువ మధ్య ఈ విలోమ సంబంధం క్రిందికి వాలుగా ఉన్న వక్రరేఖ IO / P = f(M) ద్వారా చూపబడుతుంది.

ఆ) కేంబ్రిడ్జ్ సిద్ధాంతము (నగదు నిల్వ సిద్ధాంతము) (Cambridge Approach (Cash Balances Approach))

i) మార్షల్ యొక్క సమీకరణం (Marshall's Equation)

మార్షల్ సమీకరణం ఇలా వ్యక్తీకరించబడింది:

M = KPY

ఇక్కడ

M అంటే ద్రవ్య పరిమాణం

Y సమాజము యొక్క మొత్తం వాస్తవిక ఆదాయం.

P అనేది ద్రవ్యము యొక్క కొనుగోలు శక్తి.

K ప్రజలు తమ చేతిలో ఉంచుకొనిన నగదు యొక్క వాస్తవిక ఆదాయములో కొంత భాగము.

ఈ విధంగా, ధర స్థాయి P = M/KY లేదా ద్రవ్య విలువ (పరస్పర ధర స్థాయి) 1/P = KY/M అగును.

ఈ సమీకరణం ప్రకారం ప్రజలు కోరుకొన్న నిజమైన ఆదాయ మొత్తమును డబ్బు సరఫరాతో భాగించగా మొత్తం ద్రవ్య విలువను కనుగొనవచ్చును.

మార్షల్ యొక్క సమీకరణం ప్రకారం, ద్రవ్య విలువ M లో మార్పుల వలన మాత్రమే కాక, K లో మార్పుల ద్వారా కూడా ప్రభావితమవుతుంది.

ii) కీన్స్ సమీకరణం (Keynes' Equation)

కీన్స్ సమీకరణం ఇలా వ్యక్తీకరించబడింది.

n = pk (or) p = n / k

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 84 07-02-2023 13:33:30

ఇక్కడ

n మొత్తం ద్రవ్య సరఫరా,

p వినియోగ వస్తువుల యొక్క సాధారణ ధరల స్థాయి,

k అనేది నగదు రూపంలో ఉంచాలని ప్రజలు నిర్ణయించే మొత్తం వినియోగ యూనిట్ల పరిమాణం.

K అనేది నిజమైన సమతుల్యత అని కీన్స్ సూచిస్తారు. ఎందుకంటే దీనిని వినియోగ వస్తువుల పరంగా కొలుస్తారు.

క్రీన్స్ ప్రకారం, ప్రజల నగదు కోరికను ద్రవ్య నియంత్రణ సంస్థలు మార్చుటకు సాధ్యము కాదు. కాబట్టి, ద్రవ్య నియంత్రణ సంస్థలు ద్రవ్య స్థాయి (n) ను క్రమబద్ధీకరించడం ద్వారా ధరల స్థాయి మరియు ద్రవ్య విలువను స్థిరీకరించవచ్చు.

తరువాత, కీన్స్ తన సమీకరణాన్ని ఈ క్రింది రూపంలో విస్తరించాడు:

$$n = p\,(k + rk') \text{ or } p = n/(k + rk')$$

ఇక్కడ,

n = మొత్తం ద్రవ్య సరఫరా

p = వినియోగ వస్తువుల ధరల స్థాయి

k = ప్రజల చేతిలో (వినియోగ వస్తువుల పరంగా) వారి మొత్తం ఆదాయంలో ద్రవ్యమును కలిగి ఉండాలనే కోరిక

r = నగదు నిల్వ నిష్పత్తి

k' = బ్యాంకులో డిపాజిట్లుగా సమాజము ఉంచిన మొత్తము ద్రవ్యము – వినియోగ వస్తువుల పరిమాణము

ఈ విస్తరించిన సమీకరణంలో, కీన్స్, ఊహ ప్రకారము **k, k'** మరియు **r** అనునవి స్థిరంగా ఉండును. ఈ పరిస్థితిలో, ధర స్థాయి (పి) వేరుగా మార్చబడుతుంది మరియు ద్రవ్య పరిమాణం (n) సమ నిష్పత్తిలో మారుతుంది.

5.5 ద్రవ్యోల్బణం (Inflation)

ద్రవ్యోల్బణం మరియు ప్రతి ద్రవ్యోల్బణం రెండూ ఆర్థిక వ్యవస్థకు హానికరము, కాబట్టి, వీటిపై అవగాహన అవసరం.

5.5.1 ద్రవ్యోల్బణం యొక్క అర్థం (Meaning of Inflation)

ద్రవ్యోల్బణం అనేది సాధారణ ధరల స్థాయిలో స్థిరమైన మరియు గుర్తించదగిన పెరుగుదల. మరో మాటలో చెప్పాలంటే, ద్రవ్యోల్బణం అంటే వస్తువులు మరియు సేవల ధరలు సాధారణ స్థాయిని మించి పెరిగే రేటు. తత్ఫలితంగా కరెన్సీ కొనుగోలు శక్తి పడిపోతోంది.



నిర్వచనాలు

"చాలా తక్కువ వస్తువులను చాలా ఎక్కువ డబ్బు వెంటాడుతున్నది."

– కోల్‌బర్న్

" కొనుగోలు శక్తి పరిమాణంలో అసాధారణంగా తగ్గే స్థితి"

– గ్రెగొరీ

5.5.2 ద్రవ్యోల్బణ రకాలు (Types of Inflation)

వేగం ఆధారంగా ద్రవ్యోల్బణం

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 85 07-02-2023 13:33:30



పటము 5.2

(i) ప్రాకెడి ద్రవ్యోల్బణం (ii) నడక ద్రవ్యోల్బణం (iii) పరుగిడు ద్రవ్యోల్బణం మరియు (iv) తీవ్ర ద్రవ్యోల్బణం లేదా హైపర్ ద్రవ్యోల్బణం

నాలుగు రకాల ద్రవ్యోల్బణం పటము 5.2 లో సూచించబడింది.

i) ప్రాకెడి ద్రవ్యోల్బణం (Creeping Inflation): ప్రాకెడి ద్రవ్యోల్బణం నెమ్మదిగా కదిలేది మరియు చాలా తేలికపాటిది. ధరల పెరుగుదల కంటికి కనిపించదు. కానీ చాలా కాలం పాటు ఉంటుంది. ఈ రకమైన ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థకు ఏ విధంగానూ ప్రమాదకరం కాదు. దీనిని తేలికపాటి ద్రవ్యోల్బణం లేదా మితమైన ద్రవ్యోల్బణం అని కూడా అంటారు.

ii) నడక ద్రవ్యోల్బణం (Walking Inflation): ధరలు మధ్యస్తంగా పెరిగినప్పుడు మరియు వార్షిక ద్రవ్యోల్బణ రేటు ఒకే అంకె (3% – 9%) అయినప్పుడు, దీనిని నడక లేదా కదులు ద్రవ్యోల్బణం అందురు.

iii) పరుగిడు ద్రవ్యోల్బణం (Running Inflation): సంవత్సరానికి 10% – 20% వేగంతో గుర్రం పరుగు వలె ధరలు వేగంగా పెరిగినప్పుడు, దానిని పరుగిడు ద్రవ్యోల్బణం అంటారు.

iv) తీవ్ర ద్రవ్యోల్బణం (Galloping inflation): తీవ్ర ద్రవ్యోల్బణం లేదా అధిక ద్రవ్యోల్బణం రెండు లేదా మూడు అంకెలుగా ఉండే, నియంత్రించుటకు వీలుకాని ద్రవ్యోల్బణ రేటును సూచిస్తుంది. అధిక ద్రవ్యోల్బణ శాతం దాదాపు 20% నుండి 100% వరకు ఉండును.

21వ శతాబ్దం జింబాబ్వే యొక్క వార్షిక ద్రవ్యోల్బణ రేటు ఏప్రిల్ 2007 చివరిలో అనూహ్యంగా 3714 శాతానికి పెరిగింది.

డిమాండ్-ఫుల్ Vs కాస్ట్ -పుష్ ద్రవ్యోల్బణం (Demand-Pull Vs Cost-Push inflation)

i) డిమాండ్-ఫుల్ ద్రవ్యోల్బణం: సమాజంలో ద్రవ్యోల్బణ స్థాయిలను అన్ని సమయాల్లో నిర్ణయించడంలో డిమాండ్ మరియు సరఫరా కీలక పాత్ర పోషిస్తాయి. ఉదాహరణకు, ఒక ఉత్పత్తికి డిమాండ్ ఎక్కువగా ఉండి, సరఫరా తక్కువగా ఉంటే, ఉత్పత్తుల ధర పెరుగుతుంది.

డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

ఎక్కువ ద్రవ్యం తక్కువ వస్తువులను వెంటాడుట



ii) కాస్ట్ -పుష్ ద్రవ్యోల్బణం: ముడి పదార్థాలు మరియు ఇతర ఉత్పత్తికారకాలు ధర ద్రవ్యోల్బణ ఫలితాలను పెంచినప్పుడు, శ్రమకు చెల్లించే వేతనాల పెరుగుదల కూడా ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది.

వేతన-ధర చక్రం (Wage-Price Spiral)

పెరుగుతున్న వేతనాలు, ధరలు లేదా ద్రవ్యోల్బణం మధ్య గల కారణాలు మరియు ప్రభావ సంబంధాన్ని వివరించడానికి వేతన-ధర చక్రం ఉపయోగించబడుతుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 86 07-02-2023 13:33:31

ఇతర రకాల ద్రవ్యోల్బణం (ప్రేరణ ఆధారంగా) (Other types of inflation (on the basis of inducement))

i) **కాగిత ద్రవ్య ద్రవ్యోల్బణం:** చెలామణిలో అధికంగా ద్రవ్య సరఫరా చేయడం వలన ధర స్థాయి పెరుగుతుంది.

ii) **రుణ ద్రవ్యోల్బణం:** రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు ఉదారంగా ఉన్నప్పుడు, ద్రవ్య సరఫరా పెరుగుతుంది. తద్వారా ధరలు పెరుగుతాయి.

iii) **లోటు ప్రేరేపిత ద్రవ్యోల్బణం:** లోటు బడ్జెట్ సాధారణంగా కేంద్ర బ్యాంక్ కరెన్సీ ముద్రణ ద్వారా నిధులు సమకూరుతుంది. ఫలితంగా, ధరలు పెరుగుతాయి.

iv) **లాభం ప్రేరేపిత ద్రవ్యోల్బణం:** సంస్థలు అధిక లాభాలను లక్ష్యంగా చేసుకున్నప్పుడు, వారు అధిక లాభాలతో కూడిన ధరను నిర్ణయిస్తారు. కాబట్టి ధరలు పెరుగుతాయి.

v) **కొరత ప్రేరేపిత ద్రవ్యోల్బణం:** ఉత్పత్తిలో పతనం (ఉదా॥ వ్యవసాయ వస్తువులు) లేదా హోర్డింగ్ మరియు నల్ల బజారు కారణంగా వస్తువుల కొరత ఏర్పడుతుంది. ఇది ధరను కూడా పెంచుతుంది. (ఇది 2018 సంవత్సరంలో వెనిజులాలో జరిగింది.)

vi) **పన్ను ప్రేరేపిత ద్రవ్యోల్బణం:** ఎక్సైజ్ సుంకం, కస్టమ్ డ్యూటీ మరియు అమ్మకపు పన్ను వంటి పరోక్ష పన్నుల పెరుగుదల ధర పెరుగుదలకు దారితీయవచ్చు. (ఉదా॥ పెట్రోల్ మరియు డీజిల్). దీనిని పన్ను ద్రవ్యోల్బణం అని కూడా అంటారు.

5.5.3 ద్రవ్యోల్బణానికి కారణాలు (Causes of Inflation)

భారతదేశంలో ద్రవ్యోల్బణానికి ప్రధాన కారణాలు క్రింది విధంగా ఉన్నాయి:

i) **ద్రవ్య సరఫరాలో పెరుగుదల:** ద్రవ్యోల్బణం ద్రవ్య సరఫరాలో పెరుగుదల వల్ల సంభవిస్తుంది, ఇది మొత్తం డిమాండ్ పెరుగుదలకు దారితీస్తుంది. నామమాత్రపు ద్రవ్య సరఫరా యొక్క వృద్ధి రేటు, ఎక్కువ ద్రవ్యోల్బణమునకు దారితీయును.

ii) **వ్యయార్హ ఆదాయంలో పెరుగుదల:** ప్రజల వ్యయార్హ ఆదాయం పెరిగినప్పుడు, అది వస్తువులు మరియు సేవలకు డిమాండును పెంచుతుంది. జాతీయ ఆదాయంలో పెరుగుదల లేదా పన్నులు తగ్గించడం లేదా ప్రజల పొదుపు తగ్గింపుతో వ్యయార్హ ఆదాయం పెరుగుతుంది.

iii) **ప్రజా వ్యయంలో పెరుగుదల:** అభివృద్ధి కార్యకలాపాలు మరియు సాంఘిక సంక్షేమ కార్యక్రమాల కారణంగా ప్రభుత్వ కార్యకలాపాలు విస్తరిస్తున్నాయి. ధరల పెరుగుదలకు ఇది కూడా ఒక కారణం.

iv) **వినియోగదారుల వ్యయంలో పెరుగుదల:** కిరాయి కొనుగోలు మరియు వాయిదాల ప్రాతిపదికన వస్తువులను కొనడానికి ప్రజలకు రుణం ఇచ్చినప్పుడు వస్తువులు మరియు సేవలకు డిమాండ్ పెరుగుతుంది.

v) **చౌక ద్రవ్య విధానం:** చౌక ద్రవ్య విధానం లేదా రుణ విస్తరణ విధానం కూడా ద్రవ్య సరఫరా పెరుగుదలకు దారితీస్తుంది. ఇది ఆర్థిక వ్యవస్థలో వస్తువులు మరియు సేవల డిమాండ్‌ను పెంచుతుంది.

vi) **లోటు ఫైనాన్సింగ్:** పెరుగుతున్న ఖర్చులను తీర్చడానికి, ప్రభుత్వం ప్రజల నుండి రుణాలు తీసుకోవడం మరియు ఎక్కువ నోట్లను ముద్రించడం వంటి కారకాలు లోటు ఫైనాన్సింగ్‌కు దారితీయును. ఇది మొత్తం సరఫరాకు సంబంధించి మొత్తం డిమాండును పెంచుతుంది. తద్వారా ధరల ద్రవ్యోల్బణ పెరుగుదలకు దారితీస్తుంది.

vii) **లెక్కలో చూపని ఆస్తులు, కార్యకలాపాలు మరియు నల్లధనము:** అవినీతి, పన్ను ఎగవేత మొదలైన వాటి వల్ల నల్లధనం మరియు నల్ల ఆస్తుల ఉనికి మొత్తం డిమాండును పెంచుతుంది. ప్రజలు అలాంటి డబ్బును విలాసవంతంగా ఖర్చు చేస్తారు. నల్ల బజారు మరియు సొంత అవసరాలు వస్తువుల

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 87 07-02-2023 13:33:31

సరఫరాను తగ్గిస్తుంది. ఈ పోకడలు ధర స్థాయిని మరింత పెంచుతాయి.

viii) ప్రభుత్వ రుణాన్ని తిరిగి చెల్లించడం: ప్రభుత్వం తన గత అంతర్గత రుణాన్ని ప్రజలకు తిరిగి చెల్లించినప్పుడల్లా, అది ప్రజలలో ద్రవ్య సరఫరాలో పెరుగుదలకు దారితీస్తుంది. ఇది వస్తువులు మరియు సేవలకు మొత్తం డిమాండును పెంచుతుంది.

ix) ఎగుమతుల పెరుగుదల: ఎగుమతులను ప్రోత్సహించినప్పుడు, దేశీయ వస్తువుల సరఫరా తగ్గుతుంది. కాబట్టి ధరలు పెరుగుతాయి.

5.5.4 ద్రవ్యోల్బణం యొక్క ప్రభావాలు (Effects of Inflation)

ద్రవ్యోల్బణం యొక్క ప్రభావాలను రెండు రకములుగా వర్గీకరించవచ్చు.

(1) ఉత్పత్తిపై ప్రభావాలు

(2) పంపిణీపై ప్రభావాలు

1. ఉత్పత్తిపై ప్రభావాలు (Effects on Production)

ద్రవ్యోల్బణం చాలా మితంగా ఉన్నప్పుడు, ఇది వ్యాపారులు మరియు ఉత్పత్తిదారులకు ప్రోత్సాహకంగా పనిచేస్తుంది. వనరులు పూర్తిగా ఉపయోగించబడనప్పుడు ఇది పూర్తి ఉపాధికి ముఖ్యత్వమునిచ్చును. పెరుగుతున్న ధరల వల్ల వచ్చే లాభం వ్యాపార వర్గాన్ని ఉత్పత్తిలో పెట్టుబడులు పెట్టడానికి ప్రోత్సహిస్తుంది మరియు ప్రేరేపిస్తుంది. ఇది ఉపాధి మరియు ఆదాయ ఉత్పత్తికి దారితీస్తుంది.

i) అయితే, అధిక ద్రవ్యోల్బణం ద్రవ్య విలువను తీవ్రంగా తగిస్తుంది. ఇది ప్రజల పొదుపును నిరుత్సాహపరుస్తుంది.

ii) ద్రవ్య విలువ గణనీయమైన తరుగుదలకు గురైనప్పుడు, ఇది దేశంలో ఇప్పటికే పెట్టుబడి పెట్టిన విదేశీ మూలధనాన్ని కూడా హరించవచ్చు.

iii) తగ్గిన మూలధన సేకరణతో పెట్టుబడి దేశంలోని ఉత్పత్తి పరిమాణంపై ప్రతికూల ప్రభావాన్ని చూపే తీవ్రమైన ఎదురుదెబ్బలను ఎదుర్కొంటుంది. ఇది వ్యవస్థాపకులను మరియు వ్యాపారవేత్తలను వ్యాపార ప్రమాదం (business risk) అంగీకరించకుండా నిరుత్సాహపరుస్తుంది.

iv) వ్యాపారులు మరియు వినియోగదారులు ఇరువురు కూడా అవసరమైన వస్తువులను నిల్వ చేయడానికి ద్రవ్యోల్బణం దారితీస్తుంది. తద్వారా ఇది ఇంకా అధిక ద్రవ్యోల్బణ రేటుకు దారితీస్తుంది.

v) ద్రవ్యోల్బణం ఉత్పాదక ప్రయోజనాల కంటే ఊహాజనిత కార్యకలాపాలలో పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది.

2. పంపిణీపై ప్రభావాలు (Effects on Distribution)

i) రుణగ్రహీతలు మరియు రుణదాతలు: ద్రవ్యోల్బణం సమయంలో, రుణగ్రహీతలు లాభం పొందగా, రుణదాతలు నష్టపోతారు. కారణం ఏమిటంటే, ద్రవ్య కొనుగోలు శక్తి ఎక్కువగా ఉన్నప్పుడు రుణగ్రహీతలు రుణాలు తీసుకొంటారు. మరియు పెరుగుతున్న ధరల కారణంగా ద్రవ్య కొనుగోలు శక్తి తక్కువగా ఉన్నప్పుడు రుణాలను తిరిగి చెల్లించాలి.

ii) స్థిర-ఆదాయ సమూహాలు: ద్రవ్యోల్బణం సమయంలో స్థిర ఆదాయ సమూహాలు ఎక్కువగా దెబ్బతింటాయి. ఎందుకంటే వారి ఆదాయాలు స్థిరంగా ఉండటం వలన పెరుగుతున్న జీవన వ్యయంతో ఎటువంటి సంబంధం ఉండదు. వేతనం, జీతం, పెన్షన్, వడ్డీ, అద్దె మొదలైనవి దీనికి ఉదాహరణలు.

iii) వ్యవస్థాపకులు : ఉత్పత్తిదారులు, వ్యాపారస్థులు లేదా పారిశ్రామికవేత్తల వంటివారు ఏరకమైనవారిగా ఉండినను వారికి ద్రవ్యోల్బణం ఒక వరం లాంటిది.

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 88 07-02-2023 13:33:31

ద్రవ్యోల్బణం వారికి ప్రేరేపించే శక్తి కాబట్టి, వారు నిల్వలోని వస్తువుల ధరపై ఊహించని రాబడిని పొందుతారు.

iv) పెట్టుబడిదారులు: స్థిర వడ్డీ దిగుబడినిచ్చే బాండ్లు మరియు సెక్యూరిటీలలో సాధారణంగా సెట్టుణడి పెట్టే పెట్టుబడిదారులు ద్రవ్యోల్బణం సమయంలో చాలా నష్టపోతారు. దీనికి విరుద్ధంగా, షేర్లలో పెట్టుబడులు పెట్టేవారు మంచి డివిడెండ్ మరియు షేర్ల విలువలో పెరుగుదల ద్వారా లాభం పొందుతారు.

5.5.5 ద్రవ్యోల్బణాన్ని నియంత్రించే చర్యలు (Measures to Control Inflation)

కీన్స్ మరియు మిల్టన్ ఫ్రైడ్మాన్ కలిసి ద్రవ్యోల్బణాన్ని నివారించడానికి మరియు నియంత్రించడానికి మూడు చర్యలను సూచించారు.

(1) ద్రవ్య చర్యలు,
(2) ఆర్థిక చర్యలు (J.M. కీన్స్)
(3) ఇతర చర్యలు.

1. **ద్రవ్య చర్యలు:** ఈ చర్యలను దేశంలోని కేంద్ర బ్యాంక్ అనుసరిస్తుంది. అవి (i) బ్యాంకు రేటులో పెరుగుదల (ii) బహిరంగ మార్కెట్లో ప్రభుత్వ సెక్యూరిటీల అమ్మకం (iii) ఎక్కువ నగదు నిల్వ నిష్పత్తి (CRR) మరియు చట్టపరమైన ద్రవ్యలా నిష్పత్తి (SLR) (iv) వినియోగదారుల రుణ నియంత్రణ (v) రుణ అవసరాలు అధికరించుట (vi) అధిక రెపో రేటు మరియు వ్యతిరేఖ రెపో రేటు.

2. **ఆర్థిక చర్యలు:** ద్రవ్యోల్బణ పరిస్థితిని పరిష్కరించడానికి ఆర్థిక విధానం ఇప్పుడు ఒక ముఖ్యమైన సాధనంగా గుర్తించబడింది. ప్రధాన ద్రవ్యోల్బణ వ్యతిరేక చర్యలు: ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం, ప్రభుత్వ రుణాలు తీసుకోవడం మరియు పన్నును పెంచడం.

3. **ఇతర చర్యలు:** ఈ చర్యలను స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక చర్యలు అని రెండు విధములుగా విభజించవచ్చు.

i) **స్వల్ప కాలిక చర్యలు:** ప్రజా పంపిణి దుకాణాల (రేషన్) ద్వారా నిత్యావసర వస్తువుల బహిరంగ పంపిణీకి సంబంధించి స్వల్పకాలిక చర్యలు ఉంటాయి. భారతదేశంతో ప్రాథమిక వస్తువుల కొరత వచ్చినప్పుడల్లా, ద్రవ్యోల్బణం ప్రేరేపించకుండా ఉండటానికి ప్రభుత్వం దిగుమతిని ఆశ్రయించి ధర పెరుగుదలను అరికట్టవచ్చును.

ii) **దీర్ఘకాలిక చర్యలు:** దీర్ఘకాలిక ప్రయోజనాలకు తోడ్పడు ఆర్థిక చర్యలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా సాధారణ ధరలు మరియు జీవన వ్యయంపై ప్రత్యక్ష ప్రభావం చూపే వస్తువులు. ప్రస్తుత వినియోగంపై కొన్ని పరిమితులు విధించడం వలన అవి పొదుపు మరియు పెట్టుబడులను మెరుగుపరచడంలో సహాయపడతాయి, ఇవి దీర్ఘకాలంలో ఆర్థిక వృద్ధి రేటును వేగవంతం చేయడానికి అవసరం కావచ్చు.

5.6 ప్రతి ద్రవ్యోల్బణం, ద్రవ్యోల్బణ రాహిత్యం మరియు స్తబ్దత యొక్క అర్థం (Meaning of Deflation, Disinflation and Stagflation)

ప్రతి ద్రవ్యోల్బణం (Deflation): ప్రతి ద్రవ్యోల్బణం యొక్క ముఖ్యమైన లక్షణం ధరలు తగ్గడం, ద్రవ్య సరఫరా మరియు నిరుద్యోగం తగ్గడం. ద్రవ్యోల్బణం సమయంలో పడిపోతున్న ధరలు కావాల్సినవి అయినప్పటికీ, అటువంటి పతనం ఉత్పత్తి మరియు నిరుద్యోగం స్థాయికి దారితీయకూడదు. పూర్తి ఉపాధి స్థాయి నుండి ధరలు పతనమైతే ఆదాయం మరియు నిరుద్యోగం రెండూ ప్రతికూలంగా ప్రభావితమవుతాయి.

ద్రవ్యోల్బణ రాహిత్యం (Disinflation): ఎక్కువ నిరుద్యోగం కలిగించకుండా వినియోగదారులకు లభించే రుణ మొత్తాన్ని (బ్యాంక్ రుణం, కిరాయి కొనుగోలు) నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణ రేటును తగ్గించడం ద్రవ్యోల్బణ రాహిత్యం. ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగిత, ఉత్పత్తిని తగ్గించకుండా ద్రవ్యోల్బణాన్ని తిప్పికొట్టే ప్రక్రియను ద్రవ్యోల్బణ రాహిత్యంగా నిర్వచించవచ్చు.

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 89 07-02-2023 13:33:31

స్తబ్దత (**Stagflation**): స్తబ్దత అనేది స్థిరమైన ఆర్థిక వృద్ధిలో, అధిక నిరుద్యోగం మరియు ఆధిక ద్రవ్యోల్బణం యొక్క కలయిక.

5.7 వ్యాపార చక్రము (Trade Cycle)

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక కార్యకలాపాలు దాని ఆవర్తన హెచ్చు తగ్గులను కలిగి ఉంటాయి. ఈ హెచ్చు తగ్గుల అధ్యయనాన్ని వాణిజ్య చక్రము లేదా వ్యాపార చక్రము లేదా పారిశ్రామిక హెచ్చుతగ్గుల అధ్యయనం అంటారు.

5.7.1 వాణిజ్య చక్రం యొక్క అర్థం (Meaning of Trade Cycle)

వాణిజ్య చక్రం అంటే మొత్తం ఆర్థిక కార్యకలాపాల్లో ముఖ్యంగా ఉపాధి, ఉత్పత్తి, ఆదాయం మొదలైన వాటిలో డోలనాలను సూచిస్తుంది. ఇది దేశ ఆర్థిక కార్యకలాపాలకు శక్తినిచ్చే మూలకాల యొక్క స్వాభావిక సంకోచం మరియు విస్తరణ కారణంగా ఉంటుంది, హెచ్చుతగ్గులు క్రమానుగతంగా ఉంటాయి. తీవ్రతకు భిన్నంగా ఉంటాయి మరియు దాని పరిమితి మారుతూ ఉంటాయి.

నిర్వచనం (Definition)

"పెరుగుతున్న ధరలు మరియు తక్కువ నిరుద్యోగ శాతాలు కలిగిన మంచి వాణిజ్య కాలాలను, మారుతున్న ధరలు మరియు అధిక నిరుద్యోగ శాతాలు కలిగిన చెడు వాణిజ్య కాలాలతో కూడిన ఆర్థిక వ్యవస్థను "వాణిజ్య చక్రం" అంటారు".

- J.M. కీన్స్.

5.7.2 వాణిజ్య చక్రం యొక్క దశలు (Phases of Trade Cycle)

వాణిజ్య చక్రం యొక్క నాలుగు వేర్వేరు దశలను (i) విస్ఫోటనం (ii) తిరోగమనం (iii) మాంద్యం మరియు (iv) పునరుద్ధరణ అని సూచిస్తారు. ఇవి పటము 5.3 లో వివరించబడ్డాయి.

వాణిజ్య చక్రం యొక్క దశలు (Phases of Trade Cycle)



పటము 5.3

i) విస్ఫోటనం (Boom or Prosperity Phase) లేదా శ్రేయస్సు దశ: పూర్తి ఉపాధి మరియు పూర్తి ఉపాధికి మించిన ఆర్థిక వ్యవస్థ యొక్క కదలిక విస్ఫోటన కాలము. ఈ కాలంలో, ఆర్థిక వ్యవస్థలో తీవ్రమైన కార్యాచరణ ఉండును. ద్రవ్య వేతనాలు పెరుగుతాయి. లాభాలు పెరుగుతాయి మరియు వడ్డీ రేట్లు పెరుగుతాయి. బ్యాంక్ రుణమునకు డిమాండ్ పెరుగుతుంది మరియు అన్ని రంగాలలో అభివృద్ధి ఉంటుంది.

ii) తిరోగమనం (Recession): విస్ఫోటన దశ నుండి మలుపును తిరోగమనం అంటారు. ఇది మునుపటి కంటే ఎక్కువ రేటుతో జరుగుతుంది. సాధారణంగా, ఒక సంస్థ లేదా బ్యాంకు వైఫల్యం తిరోగమనాన్ని పెంపొందించి, మాంద్యం యొక్క దశను తెలుపును. పెట్టుబడులు బాగా తగ్గుతాయి. ఉత్పత్తి తగ్గుతుంది. ఆదాయం మరియు లాభాలు తగ్గుతాయి. స్టాక్ మార్కెట్లో భయం ఉంటుంది. మరియు వ్యాపార కార్యకలాపాలు మందకొడిగా, సంకేతాలను చూపుతాయి. ప్రజల ద్రవ్య ప్రాధాన్యత పెరుగుతుంది మరియు ద్రవ్య మార్కెట్ నందు చలామణి తగ్గుతుంది.

iii) మాంద్యం (Depression): మాంద్యం సమయంలో ఆర్థిక కార్యకలాపాల స్థాయి చాలా తక్కువగా ఉంటుంది. సంస్థలు నష్టాలను కలిగిస్తాయి మరియు వ్యాపార సంస్థలను

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 90 07-02-2023 13:33:31

మూసివేయడం ఒక సాధారణ లక్షణంగా మారుతుంది. దీని అంతిమ ఫలితం నిరుద్యోగం. వడ్డీ ధరలు, లాభాలు, వేతనాలు తక్కువగును. వ్యవసాయ తరగతి మరియు వేతన జీవులు తీవ్రంగా నష్టపోతారు. వ్యాపారవేత్తలకు రుణాలు ముందస్తుగా ఇవ్వడానికి బ్యాంకింగ్ సంస్థలు ఇష్టపడవు. వ్యాపార చక్రం యొక్క హీన దశ 'మాంద్యం'. మాంద్యం యొక్క గరిష్ట బిందువును "పతనము" అని పిలుస్తారు, ఎందుకంటే ఇది వ్యాపార చక్రంలో లోతైన స్థానం. లోతులో పడిపోయిన ఏ వ్యక్తి అయినా ఇతరుల సహాయం లేకుండా దాని నుండి బయటకు రాలేడు. అదేవిధంగా, పతన దశలోని ఒక ఆర్థిక వ్యవస్థ బాహ్య సహాయం లేకుండా దీని నుండి బయటకు రాదు. ప్రభుత్వం యొక్క స్వయంప్రతిపత్తి పెట్టుబడి మాత్రమే ఆర్థిక వ్యవస్థ మాంద్యం నుండి బయటపడటానికి సహాయపడుతుందని కీన్స్ వాదించారు.

iv. **పునరుద్ధరణ (Recovery):** కొంతకాలం మాంద్యం తరువాత, పునరుద్ధరణ ప్రారంభమవుతుంది. ఇది మాంద్యం నుండి పునరుద్ధరణ వైపు మలుపు తిరుగుతుంది. మూలధన వస్తువుల డిమాండ్ పునరుద్ధరణతో ఇది ప్రారంభమవుతుంది. స్వయంప్రతిపత్తి పెట్టుబడులు కార్యాచరణను పెంచుతాయి. డిమాండ్ నెమ్మదిగా పెరుగుతుంది మరియు నిర్ణీత సమయంలో ఎక్కువ ఉత్పత్తి, లాభం, ఆదాయం, వేతనాలు మరియు ఉపాధి కార్యాచరణ పెరుగుతుంది. పునరుద్ధరణ ఆవిష్కరణ లేదా పెట్టుబడి ద్వారా లేదా ప్రభుత్వ వ్యయం (స్వయంప్రతిపత్తి పెట్టుబడి) ద్వారా ప్రారంభించబడుతుంది.

సారాంశము

కరెన్సీని RBI, కేంద్ర ప్రభుత్వం సృష్టించాయి. వాణిజ్య డిపాజిట్లను వాణిజ్య బ్యాంకులు మరియు సహకార బ్యాంకులు సృష్టిస్తాయి. డబ్బు, డిమాండ్, ఆదాయం, ధర స్థాయి, వడ్డీ రేటు వంటి అనేక అంశాల ద్వారా నిర్ణయించబడుతుంది.

పదకోశము

- **వస్తుమార్పిడి పద్ధతి (Barter):** ద్రవ్యమును ఉపయోగించకుండా వస్తువును మరొక వస్తువుకు మార్పిడి చేయుట.
- **ద్రవ్యం (Money):** మార్పిడి మాధ్యమంగా సాధారణంగా ఆమోదయోగ్యమైన ఆస్తి.
- **డబ్బు సరఫరా (Supply of Money):** ఇది ఆర్థిక వ్యవస్థలో ఏ సమయంలోనైనా చెలామణిలో ఉన్న ద్రవ్యమును సూచిస్తుంది.
- **ద్రవ్యోల్బణం (Inflation):** ధరల సగటు స్థాయి పెరుగుదల.
- **ప్రతి ద్రవ్యోల్బణం (Deflation):** సగటు ధరల తగ్గుదల, ద్రవ్యోల్బణానికి వ్యతిరేకం.
- **నియంత్రిత ద్రవ్యోల్బణం (Disinflation):** ప్రతికూల ప్రభావాలను సృష్టించకుండా ద్రవ్యోల్బణాన్ని తిప్పికొట్టే ప్రక్రియత.
- **స్తబ్దత (Stagflation):** అధిక నిరుద్యోగం మరియు ద్రవ్యోల్బణం యొక్క సహజీవనం. (స్టాగ్ (దేశం) మరియు (ఇన్) ఫ్లేషన్ నుండి తీసుకోబడింది).
- **వాణిజ్య చక్రం (Trade Cycle):** సంవత్సరాల వ్యవధిలో ఆర్థిక కార్యకలాపాల యొక్క హెచ్చుతగ్గుల కదలిక.
- **పునరుద్ధరణ (Recovery):** అత్యల్ప స్థానం తర్వాత వ్యాపార కార్యకలాపాల పెరుగుదల (తిరోగమనం నుండి.)
- **సంకుచిత ద్రవ్యం (Narrow money):** M_1 మరియు M_2 సంకుచిత ద్రవ్యం, ఎందుకంటే అవి బ్యాంకులు మరియు ఇతర డిపాజిట్ల రూపంలో ప్రజల డిపాజిట్లు మరియు డిమాండ్ డిపాజిట్లు ఉంటాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 91 07-02-2023 13:33:31

మాదిరి ప్రశ్నలు

FL4I6

భాగము-అ

సరియైన సమాధానమును ఎన్నుకొని వ్రాయుము.

1. RBI ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉన్నది?

అ) ఢిల్లీ
ఆ) చెన్నై
ఇ) ముంబై
ఈ) బెంగళూరు

2. ద్రవ్యము అనునది

అ) అంతర్గత విలువ ఉన్నప్పుడు మాత్రమే ఆమోదయోగ్యమైనది.
ఆ) కొనుగోలు శక్తిలో స్థిరంగా ఉంటుంది.
ఇ) ఉన్న అన్ని ఆస్తులలో ఎక్కువ ద్రవ్యత్వం కల్గినది.
ఈ) వనరుల కేటాయింపునకు అవసరం

3. కాగిత కరెన్సీని నిర్వహించునది _____

అ) కేంద్ర ద్రవ్య అధికార సంస్థ
ఆ) రాష్ట్ర ప్రభుత్వం
ఇ) కేంద్ర ప్రభుత్వం
ఈ) బ్యాంకులు

4. M_1 మరియు M_2 ల మధ్య గల ప్రాథమిక వ్యత్యాసం

అ) పోస్టాఫీసులోని మొత్తం డిపాజిట్లు
ఆ) పోస్టాఫీసు బ్యాంకులోని పొదుపు డిపాజిట్లు
ఇ) కాలపరిమితి బ్యాంకు డిపాజిట్లు
ఈ) కరెన్సీ

5. ఇర్వింగ్ ఫిషర్ యొక్క ద్రవ్య పరిమాణ సిద్ధాంతం ప్రాచుర్యం పొందిన సంవత్సరం

అ) 1908
ఆ) 1910
ఇ) 1911
ఈ) 1914

6. MV అనుసది

అ) ద్రవ్య డిమాండ్
ఆ) చట్టపరమైన ప్రతిపాదనలో ద్రవ్య సరఫరా
ఇ) బ్యాంకు ద్రవ్య సరఫరా
ఈ) మొత్తం ద్రవ్య సరఫరా

7. ద్రవ్యోల్బణం అనగా

అ) ధరలు పెరుగుట
ఆ) ధరలు తరుగుట
ఇ) ద్రవ్య విలువ పెరుగుట
ఈ) ధరలు అలాగే ఉండుట

8. _____ ద్రవ్యోల్బణం పలితముగా ద్రవ్య విలువలో తీవ్ర తరుగుదల ఏర్పడును.

అ) ప్రాకెడి
ఆ) నడక
ఇ) పరుగిడు
ఈ) తీవ్ర/అధిక

9. _____ ద్రవ్యోల్బణము నందు కూలీ మరియు ముడి పదార్థాల వ్యయము ఎక్కువగుట కారణముగా ఉత్పత్తి ఖర్చులు అధికమై, వస్తువుల సాధారణ ధరల స్థాయి పెరుగును.

అ) కాస్ట్-పుష్
ఆ) డిమాండ్ ఫుల్
ఇ) పరుగిడు
ఈ) తీవ్ర

10. ద్రవ్యోల్బణం సమయంలో ఎవరు లాభపడతారు?

అ) రుణగ్రహీతలు
ఆ) రుణదాతలు
ఇ) వేతన జీవులు
ఈ) ప్రభుత్వం

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 92 07-02-2023 13:33:31

11. ద్రవ్యోల్బణ రేటులో తగ్గుదల _____

అ) ప్రతి ద్రవ్యోల్బణం
ఆ) ద్రవ్యోల్బణ రాహిత్యం
ఇ) స్తబ్దత
ఈ) మాంద్యము

12. స్తబ్దత ద్రవ్యోల్బణ రేటును _____ తో మిళితం చేస్తుంది.

అ) స్తబ్దత
ఆ) ఉపాధి
ఇ) ఉత్పత్తి
ఈ) ధర

13. వ్యాపార కార్యకలాపాలలో ప్రత్యామ్నాయ హెచ్చుతగ్గుల అధ్యయనాన్ని ఆర్థికశాస్త్రంలో _____ అని సూచిస్తారు.

అ) విస్ఫోటనము
ఆ) తిరోగమనము
ఇ) పునరుద్ధరణ
ఈ) వాణిజ్య చక్రం

14. మాంద్య సమయంలో ఆర్థిక కార్యకలాపాల స్థాయి _____ గా ఉంటుంది.

అ) అధికం
ఆ) అధమం
ఇ) తక్కువ
ఈ) అనుకూలం

15. "లావాదేవీలలో సాధారణముగా ఆమోదయోగ్యమైన సాధనముగా కొలత, విలువ మదింపు మరియు విలువ నిల్వ మొదలగు వాటిని నిర్వహించెడి వస్తువు ద్రవ్యము" అని నిర్వచించినతను _____.

అ) క్రౌథర్
ఆ) ఎ.సి.పి గౌ
ఇ) F.A. వాకర్
ఈ) ఫ్రాన్సిస్ బేకన్

16. డెబిట్ కార్డు _____ కు ఉదాహరణ.

అ) కరెన్సీ
ఆ) కాగితపు ద్రవ్యము
ఇ) ప్లాస్టిక్ ద్రవ్యము
ఈ) ద్రవ్యము

17. ఫిషర్ యొక్క పరిమాణ సిద్ధాంతం ద్రవ్యము యొక్క _____ అనెడి ముఖ్యమైన పనితీరుపై ఆధారపడి ఉంటుంది.

అ) విలువ యొక్క కొలత
ఆ) విలువ నిల్వ
ఇ) మార్పిడి మాధ్యమం
ఈ) వాయిదా వేసిన చెల్లింపు ప్రమాణం

18. MV = PT సమీకరణంలో V అనగా

అ) వాణిజ్య పరిమాణం
ఆ) ద్రవ్య ప్రసరణ వేగం
ఇ) లావాదేవీల పరిమాణం
ఈ) బ్యాంక్ మరియు రుణ ద్రవ్యం యొక్క పరిమాణం

19. ధరలు నెమ్మదిగా పెరిగినప్పుడు, మనం దానిని _____ అని పిలుస్తాము.

అ) తీవ్ర ద్రవ్యోల్బణం
ఆ) తేలికపాటి ద్రవ్యోల్బణం
ఇ) హైపర్ ద్రవ్యోల్బణం
ఈ) ప్రతి ద్రవ్యోల్బణం

20. _____ ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థకు ప్రమాదకరం కాదు.

అ) నడక
ఆ) పరుగిడు
ఇ) ప్రాకుడు
ఈ) తీవ్ర

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 93 07-02-2023 13:33:32

సమాధానాలు

1	2	3	4	5	6	7	8	9	10
ఇ	ఇ	అ	ఆ	ఇ	ఆ	అ	ఈ	అ	అ
11	12	13	14	15	16	17	18	19	20
అ	అ	ఈ	ఇ	అ	ఇ	ఇ	ఆ	ఆ	ఇ

భాగము – ఆ

క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానం ఇవ్వండి.

21. ద్రవ్యమును నిర్వచించండి.

22. వస్తు మార్పిడి పద్ధతి అంటే ఏమిటి?

23. వస్తు ద్రవ్యము అంటే ఏమిటి?

24. బంగారు ప్రామాణికం (Gold standard) అంటే ఏమిటి?

25. ప్లాస్టిక్ ద్రవ్యము అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

26. ద్రవ్యోల్బణాన్ని నిర్వచించండి.

27. స్తబ్దత (Stagflation) అంటే ఏమిటి?

భాగము – ఇ

క్రింది ప్రశ్నలకు ఒక పేరాలో సమాధానం ఇవ్వండి.

28. లోహ ద్రవ్యముపై ఒక గమనిక రాయండి.

29. ద్రవ్య సరఫరా అంటే ఏమిటి?

30. ద్రవ్య సరఫరాను నిర్ణయించు అంశములేవి?

31. ద్రవ్యోల్బణ రకాలను రాయండి.

32. డిమాండ్–ఫుల్ మరియు కాస్ట్ పుష్ ద్రవ్యోల్బణాన్ని వివరించండి.

33. ద్రవ్య విలువ యొక్క కేంబ్రిడ్జ్ సమీకరణాలు వ్రాయుము.

34. ద్రవ్యోల్బణ రాహిత్యమును (Disinflation) వివరించుము.

భాగము– ఈ

కింది ప్రశ్నలకు ఒక పేజీలో సమాధానం ఇవ్వండి.

35. ఫిషర్ యొక్క ద్రవ్య పరిమాణ సిద్ధాంతాన్ని వివరించండి.

36. ద్రవ్యము యొక్క విధులను వివరించండి.

37. ద్రవ్యోల్బణం యొక్క కారణాలు, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావాలను వ్రాయండి?

38. వాణిజ్య చక్రం యొక్క దశలను వివరించండి.

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 94 07-02-2023 13:33:32

కార్యాచరణ

1. కరెంట్ అకౌంట్ డిపాజిట్లు, పొదుపు డిపాజిట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, వడ్డీ రేటు మరియు సౌకర్యాలు వంటి పొదుపు రకాలను తెలుసుకోవడానికి ప్రభుత్వ రంగ లేదా ప్రైవేటు రంగ మరియు జాతీయం చేసిన బ్యాంకులను సందర్శించమని విద్యార్థులను ప్రోత్సహించండి.
2. పురాతన కాల నాణేలు, కరెన్సీ నోట్లు మరియు భారతీయ మరియు విదేశీ నాణేలు మరియు కరెన్సీ నోట్లను సేకరించడానికి విద్యార్థులను సమాయత్తం చేయండి.

పరిశీలనా గ్రంథాలు

1. Ahuja, H L, (2010),"Modern Economics", 15th Revised Edition, S. Chand & Company Ltd., New Delhi.
2. Gaurav Datt & Ashwani Mahajan (2018), "Indian Economy", S.Chand and Company Limited, New Delhi – 110055
3. Gupta R.D. (1984), "Keynes Post – Keynesian Economics", Kalyani Publishers, Ludhiana – 8.
4. Jhingan M.L. (2008), "Monetary Economics", Vrinda Publication (P) Ltd., Delhi-32.
5. Sankaran S. (2018), "Macro Economics", Margham Publications, Chennai – 17.
6. Seth M.L. (2012), "Monetary Economics", Lakshmi Narayani Agarwal Publication, Agra.
7. Sudesh kumar 92009), Dictionary of Economics, Sahni Publications, New Delhi – 7.
8. Sundaram K.P.M. (2011), "Money, Banking,Trade and Finance". Sultan Chand & Sons Publishers, New Delhi – 2.N

12th_Economics_Telugu_Medium_Chapter_5.indd 95 07-02-2023 13:33:32

అధ్యాయము

6

బ్యాంకింగ్ (Banking)

"వాణిజ్య బ్యాంకులు వాణిజ్యమునకు స్వల్పకాలిక రుణాలు ఇచ్చు మరియు రుణ సృష్టి చేయు సంస్థలగును"

- కల్బర్ట్సన్

అభ్యసన లక్ష్యాలు

1 కేంద్ర బ్యాంకు మరియు వాణిజ్య బ్యాంకుల యొక్క విధుల గురించి తెలుసుకోవడం.

2 బ్యాంకేతర ఆర్థిక సంస్థలు మరియు వాటి యొక్క విధులను అర్థం చేసుకోవడం.

6.1 పరిచయము (Introduction)

ద్రవ్యము (విత్తము – Finance) అనునది వర్తకం, వాణిజ్యం, వ్యవసాయం మరియు పరిశ్రమలు వంటి అన్ని ఆర్థిక కార్యకలాపాల యొక్క జీవనాధారం. డిపాజిట్లను ఆమోదించడం మరియు రుణాలు ఇవ్వడం వంటి ప్రాథమిక ఆర్థిక సేవలను అందించే సంస్థగా బ్యాంకు అర్థం చేసుకోబడుతుంది. బ్యాంకింగ్ రంగం ఆధునిక వ్యాపార ప్రపంచానికి వెన్నెముకగా పనిచేస్తుంది. బ్యాంకింగ్ వ్యవస్థ ఏ దేశ అభివృద్ధికైనా గణనీయంగా దోహదం చేస్తుంది. ఒక దేశం యొక్క ఆర్థిక స్థిరత్వంలో బ్యాంకులు ప్రాముఖ్యత వహించెడి కారణంగా బ్యాంకులు చాలా దేశాలలో పకడ్బందీగా క్రమబద్ధీకరించబడినాయి.

6.2 చారిత్రాత్మక అభివృద్ధి (Historical Development)

1157లో స్థాపించబడిన "ది బ్యాంక్ ఆఫ్ వెనీస్" మొట్టమొదటగా ద్రవ్యమును ప్రవేశపెట్టిన బ్యాంకు. 1656లో స్థాపించబడిన ఒక ప్రైవేటు బ్యాంకు నుండి మొదటి ప్రపంచ కేంద్ర బ్యాంకు అయిన స్వీడన్‌కు చెందిన రిక్స్ బ్యాంకు స్థాపించబడినది. ఇది ప్రపంచములో అతిపురాతన కేంద్ర బ్యాంకుగా ఉంది. 1897లో ఇది కరెన్సీని జారీచేయుటకు పూర్తి హక్కును పొందింది. కాని బ్యాంకింగ్ కళ యొక్క మౌళికాంశాలు ఆధారముగా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు 1864లో ద్రవ్యమును జారీ చేసిన మొదటి బ్యాంకుగా వ్యవహరించబడినది.

1920లో బ్రస్సెల్స్‌లో జరిగిన అంతర్జాయ ఆర్థిక సదస్సు ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా 1921 – 1954 మధ్య కాలంలో పెద్ద సంఖ్యలో

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 96 10-03-2023 11:21:28

కేంద్ర బ్యాంకులు ఏర్పాటు చేయబడ్డాయి. దక్షిణాఫ్రికా రిజర్వు బ్యాంకు (1921), సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ చైనా (1928), రిజర్వ్ బ్యాంగ్ ఆఫ్ న్యూజిలాండ్ (1934), రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (1935), సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ సిలోన్ (1950) మరియు బ్యాంక్ ఆఫ్ ఇజ్రాయిల్ (1994) స్థాపించబడ్డాయి.

భారతీయ బ్యాంకులు చరిత్ర

- భారతదేశపు మొదటి బ్యాంకు బ్యాంక్ ఆఫ్ హిందూస్థాన్ (1770) (బ్రిటిష్ పాలనలో)
- భారతదేశంలో బ్యాంకింగ్ వ్యవస్థ ప్రెసిడెన్సీ బ్యాంకుల నియంత్రణ మరియు ఆధిపత్యంలో ఉండినవి.

మూడు ప్రెసిడెన్సి బ్యాంకులు ఉండినవి:

1. బ్యాంక్ ఆఫ్ బెంగాల్ (1809)
2. బ్యాంక్ ఆఫ్ బాంబే (1840)
3. బ్యాంక్ ఆఫ్ మద్రాస్ (1843)

} వీటిని ప్రసిడెన్సి బ్యాంకులు అని పిలిచిరి.

అన్ని విలీనము (1921) → ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా → **మార్పు (1955)** → **SBI**

6.3 వాణిజ్య బ్యాంకులు (Commercial Banks)

వాణిజ్య బ్యాంకు అనేది ఒక బ్యాంకు లేదా ప్రధాన బ్యాంకు యొక్క విభాగాన్ని సూచిస్తుంది. ఇది ప్రజల నుండి డిపాజిట్‌లను పొందడం మరియు కార్పొరేషన్లకు లేదా పెద్ద / మధ్య తరహా వ్యాపారాలకు అందించే రుణ సేవలతో మరింత ప్రత్యేకంగా వ్యవహరిస్తుంది. అస్తుల ద్రవ్యతను కొనసాగించాల్సిన అవసరం ఉన్నందున అవి దీర్ఘకాలిక రుణాలను అందించవు. ఇది ప్రధాన బ్యాంకు యొక్క ఉపభాగాలు (శాఖలు) అగును.

6.3.1 వాణిజ్య బ్యాంకుల విధులు (Functions of Commercial Banks)

వాణిజ్య బ్యాంకులు అనేవి వివిధ పెట్టుబడి ప్రయోజనాల కొరకు పబ్లిక్ డిపాజిట్లు సేకరించడం మరియు రుణాలను అందించడం ద్వారా లాభాల ఉద్దేశ్యంతో వ్యాపారాన్ని నిర్వహించే సంస్థలు. వాణిజ్య బ్యాంకుల విధులు ప్రాథమిక విధులు మరియు ద్వితీయ విధులుగా వర్గీకరించబడ్డాయి. ఇవి క్రింది చిత్రంలో చూపించబడ్డాయి.



12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 97 10-03-2023 11:21:33



వాణిజ్య బ్యాంకుల విధులు

(అ) ప్రాథమిక విధులు (Primary Functions):

1. డిపాజిట్లను ఆమోదించడం (Accepting Deposits)

వాణిజ్య బ్యాంకులు ప్రధానంగా ప్రజల డిపాజిట్లపై ఆధారపడాల్సి ఉంటుంది. వీటిలో రెండు రకాల డిపాజిట్లున్నాయి. అవి:

(i) డిమాండ్ డిపాజిట్లు (Demand Deposits)

బ్యాంకుకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఖాతాదారులు డబ్బులు పొందవచ్చు. మరో విధంగా చెప్పాలంటే, ఈ డిపాజిట్ల యొక్క ఖాతాదారులు బ్యాంకు కౌంటర్ వద్ద లేదా డెబిట్ కార్డు ఉపయోగించి ఎటిఎమ్ కేంద్రాల నుండియు విత్ డ్రా స్లిప్ లేదా చెక్కును వ్రాయడం ద్వారా ఎప్పుడైనా డబ్బును తీసుకోవడానికి అనుమతించబడుతుంది.

(ii) కాల పరిమితి డిపాజిట్లు (Time Deposits)

ఇది నిర్దిష్ట కాల పరిమితి కొరకు చేయబడ్డ డిపాజిట్లను తెలియజేస్తుంది. బ్యాంకులు కాల పరిమితి డిపాజిట్లపై ఎక్కువ వడ్డీని చెల్లించును. నిర్దిష్ట కాలవ్యవధి తరువాత బ్యాంకుకు ముందస్తుగా వ్రాతపూర్వక సమాచారం ఇవ్వడం ద్వారా మాత్రమే ఈ డిపాజిట్లను తిరిగి పొందడానికి వీలగును.

2. రుణాలు ఇవ్వడం (Advancing Loans)

వ్యక్తులు మరియు వ్యాపారాలకు రుణాలను మంజూరు చేయడం గురించి ఇది తెలియజేస్తుంది. వాణిజ్య బ్యాంకులు ఓవర్ డ్రాఫ్ట్, క్యాష్ క్రెడిట్, మరియు డిస్కౌంటింగ్ బిల్లుల రూపంలో రుణాలను మంజూరు చేస్తుంది.

(ఆ) ద్వితీయ విధులు (Secondary Functions)

ద్వితీయ విధులను మూడు శీర్షికలలో వర్గీకరించవచ్చు. అవి ఏజెన్సీ విధులు, సాధారణ విధులు మరియు ఇతర విధులు.

1. ఏజెన్సీ విధులు (Agency Functions): వాణిజ్య బ్యాంకులు వివిధ విధులను నిర్వహించడం ద్వారా ఖాతాదారులకు ఏజెంట్లుగా వ్యవహరిస్తాయనే విషయాన్ని ఇది సూచిస్తుంది.

(i) చెక్కుల సేకరణ (Collecting Cheques)

కేంద్ర బ్యాంక్ అందించే క్లియరింగ్ హౌస్ సౌకర్యాల ద్వారా బ్యాంకులు తమ వినియోగదారుల తరపున చెక్కులు మరియు మార్పిడి బిల్లులను స్వీకరిస్తాయి.

(ii) ఆదాయాన్ని సేకరించడం (Collecting Income)

వినియోగదారులకు వాణిజ్య బ్యాంకులు డివిడెండ్లు, పెన్షన్, వేతనాలు, అద్దెలు మరియు

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 98 10-03-2023 11:21:33

పెట్టుబడులపై వడ్డీ అందిస్తాయి. ఏదేని ఆదాయం స్వీకరించబడినపుడు, బ్యాంకులు క్రెడిట్ ఓచర్ ద్వారా నిర్ధిష్ట ఖాతాదారుకు సమాచారం చేరవేస్తాయి.

(iii) ఖర్చులు చెల్లించడం (Paying Expenses)

వాణిజ్య బ్యాంకులు టెలిఫోన్ బిల్లులు, భీమా ప్రీమియం, పాఠశాల ఫీజులు మరియు అద్దెలు వంటి వినియోగదారుల యొక్క వివిధ చెల్లింపులను చెల్లిస్తాయి. క్రెడిట్ వోచర్ మాదిరిగానే, బ్యాంకులు వినియోగదారులకు ఖర్చులు చెల్లించినప్పుడు సమాచారం కోసం డెబిట్ వోచర్ పంపబడును.

(2) సాధారణ వినియోగ విధులు (General Utility Functions): వాణిజ్య బ్యాంకులు వివిధ విధులను నిర్వహించడం ద్వారా వినియోగదారులకు కొన్ని ఉపయోగకరమైన సేవలను అందిస్తాయి. అవి:

(i) లాకర్ సౌకర్యాలు కల్పించడం (Providing Locker Facilities)

వాణిజ్య బ్యాంకులు తమ ఖాతాదారులకు ఆభరణాలు, వాటాలు (shares), డిబెంచర్లు మరియు ఇతర విలువైన వస్తువులును సురక్షితముగా దాచుకోవడానికి లాకర్ సదుపాయాన్ని కల్పిస్తాయి. తద్వారా ఇళ్ళలో దొంగతనం వలన నష్టపోయే ప్రమాదాన్ని నివారిస్తుంది. లాకర్లలో ఉన్న వస్తువులకు బ్యాంకులు బాధ్యత వహించవు.

(ii) ట్రావెలర్ చెక్కుల జారీ (Issuing Traveler's Cheques)

విదేశాలకు ప్రయాణించెడి వ్యక్తులకు బ్యాంకులు ట్రావెలర్ చెక్కులను జారీ చేస్తుంది. ప్రయాణ సమయంలో డబ్బును సంరక్షించడం కొరకు ట్రావెలర్ చెక్కులు సురక్షితమైన మరియు సులభమైన మార్గం అగును.

(iii) విదేశీ మారక ద్రవ్య లావాదేవీలు (Dealing in Foreign Exchange)

ఎగుమతులు మరియు దిగుమతుల లావాదేవీలందు వ్యాపారవేత్తలకు విదేశీ మారక ద్రవ్యాలను అందించడంలో వాణిజ్య బ్యాంకులు సహాయపడతాయి. అయితే, విదేశీ బ్యాంకుల లావాదేవీలకు వాణిజ్య బ్యాంకులు కేంద్ర బ్యాంక్ అనుమతి తీసుకోవాలి.

3. నిధులను బదిలీ చేయడం (Transferring Funds)

ఒక బ్యాంకు నుంచి మరో బ్యాంకుకు నిధులను బదిలీ చేయడం గురించి ఇది తెలియజేస్తుంది. డ్రాఫ్ట్, టెలిఫోనిక్ బదిలీ మరియు ఎలక్ట్రానిక్ బదిలీ ద్వారా నిధులు బదిలీ చేయబడుతాయి.

4. లెటర్ ఆఫ్ క్రెడిట్ (Letter of Credit)

వాణిజ్య బ్యాంకులు తమ ఖాతాదారులకు తమ క్రెడిట్ విలువ ధ్రువీకరణ కొరకు లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను జారీ చేస్తుంది.

(i) పూచీకత్తు సెక్యూరిటీలు (Underwriting Securities)

వాణిజ్య బ్యాంకులు కూడా సెక్యూరిటీలను పూచీకత్తుగా తీసుకొనే బాధ్యతను చేపడుతుంది. బ్యాంకుల పరపతిపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉంది కాబట్టి, బ్యాంకులు పూచీకత్తు కల్పించెడి సెక్యూరిటీలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఏమాత్రం వెనుకాడరు.

(ii) ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ (Electronic Banking)

డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి సేవలు ఇందులో ఉన్నాయి.

(ఇ) ఇతర విధులు (Other Functions):

(i) ద్రవ్య సరఫరా (Money Supply)

ఇది ద్రవ్య సరఫరాను పెంచడానికి సహాయపడే వాణిజ్య బ్యాంకుల ముఖ్యమైన విధుల్లో ఒకటి. ఉదాహరణకు ఒక బ్యాంకు ఒక వ్యక్తికి ₹5 లక్షల అప్పును అందిస్తుంది మరియు ఆ వ్యక్తి పేరిట డిమాండ్ డిపాజిట్ ఖాతాను తెరుస్తుంది. ఆ ఖాతాలో ₹5 లక్షల రూపాయల క్రెడిట్ ఎంట్రీని బ్యాంకు చేస్తుంది. ఆ ఖాతాలో డిమాండ్ డిపాజిట్లు సృష్టించబడును. చెప్పవలసిన విషయం ఏమిటంటే ఇక్కడ నగదు రూపంలో చెల్లింపు లేదు. కాని అదనపు ద్రవ్యము ముద్రించకుండా ద్రవ్య సరఫరా పెరుగుతుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 99 10-03-2023 11:21:34

(ii) పరపతి సృష్టి (ఋణ సృష్టి) (Credit Creation)

పరపతి సృష్టి అంటే ఋణాలు మరియు అడ్వాన్సుల యొక్క రెట్టింపు వృద్ధి అని అర్థం. వాణిజ్య బ్యాంకులు ప్రజల నుంచి స్వీకరించిన డిపాజిట్లను ఉపయోగించుకొని ఋణాలు ఇస్తాయి. అయితే, బ్యాంకులు అందుకునే డిపాజిట్ల కంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఋణాలు అందిస్తున్నాయి. బ్యాంకుల ఈ విధిని 'రుణ సృష్టి' అంటారు.

(iii) గణాంకాల సేకరణ (Collection of Statistics)

బ్యాంకులు వాణిజ్యం మరియు పరిశ్రమకు సంబంధించిన గణాంకాలను సేకరించి ప్రచురిస్తాయి. అందువల్ల అవి ఖాతాదారులకు మరియు ప్రభుత్వ అధికారులకు ఆర్థికపరమైన విషయాల్లో సలహాలు అందిస్తాయి.

6.3.2 వాణిజ్య బ్యాంకుల ద్వారా రుణ సృష్టికి సంబంధించిన టెక్నిక్ / యంత్రాంగం (Mechanism / Technique of Credit Creation by Commercial Banks)

బ్యాంకు క్రెడిట్ అంటే బ్యాంకు రుణాలు మరియు అడ్వాన్సులు. బ్యాంకులు, తమ రుణ కార్యకలాపాలను ఆర్థిక వ్యవస్థలో మొత్తం డబ్బు సరఫరాకు అదనంగా చేసినప్పుడు డబ్బు సృష్టించబడుతుంది. అదేవిధంగా, రుణగ్రహీతలు బ్యాంకులకు రుణాలు తిరిగి చెల్లించినప్పుడు డబ్బు నాశనం అవుతుందని, తత్ఫలితంగా బ్యాంకులు సృష్టించిన క్రెడిట్ ఈ ప్రక్రియలో తుడిచిపెట్టుకుపోతుందని చెబుతారు.

డిమాండ్ డిపాజిట్లను విస్తరించడం లేదా తగ్గించడం చేసే అధికారం బ్యాంకులకు ఉంటుంది మరియు వారు అధిక లేదా తక్కువ రుణాలు మరియు అడ్వాన్సులను మంజూరు చేయడం ద్వారా మరియు ఇతర ఆస్తులను పొందడం ద్వారా ఈ అధికారాన్ని అమలుచేస్తారు. తమ రుణాలు మరియు అడ్వాన్సులను విస్తరించడం ద్వారా డిపాజిట్లను సృష్టించెడి వాణిజ్య బ్యాంకు యొక్క ఈ అధికారాన్ని 'రుణ సృష్టి' (క్రెడిట్ క్రియేషన్) అని అంటారు.

ప్రాథమిక / నిష్క్రియాత్మక ధరావతు మరియు ఉత్పన్న / క్రియాశీల ధరావతు (Primary / Passive Deposit and Derived / Active Deposit)

ఆధునిక బ్యాంకులు రెండు విధాలుగా డిపాజిట్లను సృష్టిస్తాయి. అవి ప్రాథమిక డిపాజిట్ మరియు ఉత్పన్న డిపాజిట్. ఒక వినియోగదారుడు బ్యాంకుకు నగదు ఇచ్చినప్పుడు మరియు బ్యాంక్ తన పేరు మీద డిపాజిట్ అని పిలువబడే వుస్తక రుణాన్ని సృష్టించినప్పుడు, దానిని "ప్రాథమిక డిపాజిట్" అంటారు. అటువంటి డిపాజిట్ సృష్టించబడినప్పుడు, బ్యాంకుకు సమానమైన నగదును ముందస్తుగా చెల్లించకుండిన, దానిని "ఉత్పన్న డిపాజిట్' అంటారు.

ప్రాథమిక డిపాజిట్లు

- ఈ ప్రాథమిక డిపాజిట్ల నుండి బ్యాంక్ తన వినియోగదారులకు రుణాలు మరియు అడ్వాన్సులు ఇస్తుంది.
- దీని కొరకు వినియోగదారులే చొరవ తీసుకుంటారు. ఈ సందర్భంలో, బ్యాంకు పౌత్ర నిష్క్రియాత్మకమైనది.
- కాబట్టి ఈ డిపాజిట్లను "నిష్క్రియాత్మక డిపాజిట్లు" అని కూడా పిలుస్తారు.

రుణ సృష్టి అంటే రుణాలు మరియు అడ్వాన్సుల యొక్క రెట్టింపు వృద్ధి అని అర్థం. ప్రతి రుణం కూడా తన స్వంత డిపాజిట్లను సృష్టిస్తుంది. కేంద్ర బ్యాంక్ వారు సృష్టించే మొత్తం డిపాజిట్లు మరియు వారి వద్ద ఉన్న నగదు మధ్య నిష్పత్తిని పాటించాలని బ్యాంకులను ఒత్తిడి చేస్తుంది.

ఉదాహరణకు, అన్ని బ్యాంకులు నగదు మరియు దాని డిపాజిట్ల మధ్య నిష్పత్తి కనీసం 20 శాతం వద్ద ఉంచాల్సిన బాధ్యత ఉందని భావించబడుతుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 100 10-03-2023 11:21:34

1. బ్యాంకులు అదనపు నిల్వలను ఉంచవు. మరో విధంగా చెప్పాలంటే, కనీస నగదు నిల్వలను సాధించిన తరువాత గరిష్ట స్థాయి వరకు రుణాలు ఇవ్వడం వంటి ఆదాయ కార్యకలాపాలను ఇది పూర్తిగా విస్మరించే అవకాశం ఉంది.

2. ప్రజలందరూ ఒకేసారి డబ్బును తిరిగి తీసుకోరు. అందువలన కనీస నగదు నిల్వ పూర్తిగా ఖాళీకాదు.

పై అంచనా ప్రకారం, ఒక వినియోగదారుడు బ్యాంకులో ₹ 1000 మొత్తాన్ని జమ చేసినప్పుడు, బ్యాంక్ తనకు అనుకూలంగా ₹ 1000 డిపాజిట్ సృష్టిస్తుంది. బ్యాంక్ డిపాజిట్లు (బ్యాంక్ మనీ) ₹ 1000 పెరిగాయి. కానీ, ఈ దశలో, ప్రజలతో మొత్తం డబ్బు సరఫరాలో పెరుగుదల లేదు. ఎందుకంటే పైన పేర్కొన్న అదనపు బ్యాంక్ డబ్బు ₹ 1000 బ్యాంకులో జమ చేసిన ₹ 1000 వినియోగదారుడి బ్యాంకు నగదుగా ఉన్నది.

బ్యాంక్ ఇప్పుడు తన అదుపులో ₹ 1000 అదనపు నగదును కలిగి ఉంది. 20 శాతం నగదు నిల్వను మాత్రమే ఉంచాల్సిన అవసరం ఉన్నందున, దీని ప్రకారం 800 అదనపు నగదు నిల్వ. పై అంచనా ప్రకారం, బ్యాంక్ ఈ ₹ 800 ను ప్రజలకు అప్పుగా ఇవ్వాలి. అలా చేస్తుందని అనుకుందాం. మరియు రుణగ్రహీత తన సొంత ఖాతాలో మరొక బ్యాంకు B లో జమ చేస్తాడు. బ్యాంక్ ₹ 800 డిపాజిట్ సృష్టిస్తోంది. బ్యాంక్ B కి అప్పుడు ₹ 640 (800–160) అదనపు నగదు నిల్వ కూడా ఉంది. ఇది, ₹ 640 ను అప్పుగా ఇవ్వగలదు. ఈ ₹ 640. దాని మరో మార్గాన్ని కనుగొంటుంది. అసగా బ్యాంక్ B కి ఇది ₹ 640 యొక్క డిపాజిట్టును సృష్టిస్తుంది.

మొత్తం డిపాజిట్లు ఇప్పుడు ₹1000+800+640+ ..... చివరకు అదనపు నగదు నిల్వలుగా పెరుగుతాయి. ఆ దశ చేరుకున్నప్పుడు పైన పేర్కొన్న మొత్తం రూ. ₹5000గా ఉంటుందని చూపించవచ్చు.

$$\text{ద్రవ్య గుణిజము} = 1/20\% = 1/20/100$$
$$= 1/20 \times 100 = 5$$

$$\text{రుణ సృష్టి } 1000 \times 5 = ₹\ 5000.$$

6.3.3 ఒక దేశ ఆర్థికాభివృద్ధిలో వాణిజ్య బ్యాంకుల పాత్ర (Role of Commercial Banks in Economic Development of a Country)

1. మూలధనం ఏర్పాటు (Capital Formation)

ఒక దేశ ఆర్థికాభివృద్ధికి అవసరమైన మూలధనం ఏర్పాటులో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తమ శాఖల ద్వారా విస్తరించి ఉన్న ప్రజల పొదుపు మొత్తాలను సమీకరించి, వాటిని ఉత్పాదక అవసరాలకు అందుబాటులోకి తేవడానికి వీలు కల్పించాయి.



ఇప్పుడు బ్యాంకులు చాలా ఆకర్షణీయమైన పథకాలను అందిస్తున్నాయి. ప్రజలు తమ డబ్బును తమవద్ద పొదుపు చేయడానికి మరియు సంఘటిత మనీ మార్కెట్టుకు తీసుకువస్తారు. ఒకవేళ బ్యాంకులు ఈ విధిని నిర్వహించనట్లయితే, పొదుపులు వృధాగా ఉంటాయి లేదా ఇతర ఆస్తులను సృష్టించడంలో ఉపయోగించబడతాయి, (ఉదా॥ బంగారం.) ఇవి ప్రణాళిక ప్రాధాన్యతలలో తక్కువగా ఉంటాయి.

2. పరపతి (ఋణ)సృష్టి (Creation of Credit)

అభివృద్ధి పథకాలకు మరిన్ని నిధులు సమకూర్చే ఉద్దేశంతో బ్యాంకులు పరపతిని సృష్టిస్తుంది. పరపతి సృష్టి వల్ల ఉత్పత్తి, ఉపాధి, అమ్మకాలు, ధరలు పెరుగుతాయి. తద్వారా అవి వేగవంతమైన ఆర్థికాభివృద్ధిని తీసుకువస్తాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 101 10-03-2023 11:21:34

3. ఉత్పాదక పెట్టుబడి దిశగా నిధులను మళ్లించడం. (Channelizing the Funds towards Productive Investment)

బ్యాంకులు పొదుపు మొత్తాలను ఉత్పాదక ప్రయోజనాల కోసం పెట్టుబడిగా పెడతాయి. మూలధన ఏర్పాటు అనేది వాణిజ్య బ్యాంకుల యొక్క ఏకైక విధి కాదు. ఉత్పాదకతను పెంచే ఉద్దేశంతో ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు ద్రవ్య పొదుపును కేటాయించాలి. అప్పుడే ఆర్థికాభివృద్ధిలో అది ఒక ముఖ్యమైన పాత్రను నిర్వర్తించునని చెప్పవచ్చు.

4. ఉత్తమ తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం (Encouraging Right Type of Industries)

ఉత్తమ తరహా పరిశ్రమల అభివృద్ధికి అనేక బ్యాంకులు సాయం చేస్తాయి. ఈ విధంగా దేశ పారిశ్రామికీకరణకే కాకుండా దేశ ఆర్థికాభివృద్ధికి కూడా ఇవి తోడ్పడతాయి. ఉత్పత్తిదారులకు గొప్ప డిమాండ్ ఉన్న వస్తువుల తయారికి బ్యాంకు వారు రుణాలు మరియు అడ్వాన్సులను మంజూరు చేస్తారు. ఉత్పత్తిలో క్రొత్త పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను పెంచుకుంటారు మరియు దేశ జాతీయాదాయాన్ని పెంచడానికి సహాయం చేస్తారు. కొన్నిసార్లు ప్రాముఖ్యతలేని వస్తువులను తయారుచేయుదురు. ఇందువల్ల 2007–08 లో అమెరికాలో ఏర్పడ్డ ఆర్థిక సంక్షోభం లాంటిది ఏర్పడుతుంది.

5. బ్యాంకులు ఋణాన్ని డబ్బుగా మార్చడం (Banks Monetize Debt)

వాణిజ్య బ్యాంకులు రుణాన్ని ఒక నిర్దిష్ట కాలం తరువాత తిరిగి చెల్లించడానికి నగదుగా మారుస్తాయి, దీనిని వ్యాపార కార్యకలాపాల కొరకు వెంటనే ఉపయోగించవచ్చు. ఉత్పత్తిదారులు, టోకు వ్యాపారులు క్రెడిట్ ప్రాతిపదికన వస్తువులను అమ్మకుండా తమ అమ్మకాలను పెంచుకోలేరు. కానీ, పరపతి అమ్మకాలు మూలధనాన్ని నిలుపుదల చేయడానికి దారితీయవచ్చు. ఫలితంగా ఉత్పత్తి కూడా తగ్గవచ్చు. బ్యాంకులు మార్పిడి బిల్లులను డిస్కౌంట్ చేయడం ద్వారా నగదును అప్పుగా ఇవ్వడం వల్ల వ్యాపార సంస్థలు ఆర్థిక కార్యకలాపాలను అంతరాయం లేకుండా చేయగలుగుతాయి.

6. ప్రభుత్వానికి ఆర్థిక ఆదాయం (Finance to Government)

అభివృద్ధి చెందని దేశాల్లో పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహకుడిగా వ్యవహరిస్తుంది. ట్రెజరీ బిల్లులను కొనుగోలు చేయడం ద్వారా, ప్రభుత్వ సెక్యూరిటీల్లో మరియు స్వల్పకాలిక ఫైనాన్స్‌లో పెట్టుబడి రూపంలో పెట్టడం ద్వారా బ్యాంకులు ప్రభుత్వానికి దీర్ఘకాలిక రుణాలను అందిస్తాయి. RBI భారత ప్రభుత్వమునకు ₹ 68 వేల కోట్లును 2018–19లో ఇచ్చింది. ఇది ఆర్‌బిఐ మిగులులో 99%.

7. ఉపాధి కల్పన (Employment Generation)

పెద్ద బ్యాంకుల జాతీయీకరణ తరువాత బ్యాంకింగ్ పరిశ్రమ చాలా వరకు అభివృద్ధి చెందింది. ఎక్కువగా బ్యాంకు శాఖలు ప్రారంభించబడ్డాయి. ఇది క్రొత్త ఉపాధి అవకాశాల సృష్టికి దారితీస్తుంది.

8. బ్యాంకులు వ్యవస్థాపకతను ప్రోత్సహించడం (Banks Promote Entrepreneurship)

ఇటీవల కాలంలో బ్యాంకులు భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వ్యవస్థాపకత్వాన్ని అభివృద్ధి చేయడంలో ముఖ్యపాత్రను పోషించాయి. తద్వారా క్రొత్త వ్యవస్థాపకులు బాగా రూపొందిన ప్రాజెక్ట్‌లను చేపట్టుట, సాంకేతిక మరియు నిర్వాహక మార్గదర్శకత్వం వంటి కౌన్సిలింగ్ సేవలను అందించడం ద్వారా వ్యవస్థాపకులను ప్రోత్సహించును.

బ్యాంకులు విలువైన ప్రాజెక్టులకు 100% ఋణమును అందిస్తాయి. ఇది సాంకేతికంగా సాధ్యం మరియు ఆర్థికంగా కూడా లాభదాయకం. తద్వారా దేశంలో వ్యవస్థాపకత్వ అభివృద్ధికి వాణిజ్య బ్యాంకులు దోహదపడతాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 102 10-03-2023 11:21:34

6.4 బ్యాంకేతర ఆర్థిక సంస్థ (Non-Banking Financial Institution (NBFI))

నాన్ బ్యాంకింగ్ ఫైనాన్సియల్ ఇనిస్టిట్యూషన్ ((NBFI) లేదా నాన్-బ్యాంక్ ఫైనాన్షియల్ కంపెనీ (NBFC) అనేది పూర్తి బ్యాంకింగ్ లైసెన్స్ లేని లేదా కేంద్ర బ్యాంకు ద్వారా పర్యవేక్షించబడని ఒక ఆర్థిక సంస్థ.

NBFIలు స్వచ్ఛమైన బ్యాంకింగ్ వ్యాపారాన్ని నిర్వహించవు. అయితే ఇవి ఇతర ఆర్థిక లావాదేవీలను కొనసాగిస్తాయి. డిపాజిట్లు స్వీకరించి రుణాలు ఇస్తాయి. ప్రజల పొదుపును సమీకరించి, పెట్టుబడి కార్యకలాపాలకు అయ్యే ఖర్చును ఆర్థిక సహాయము చేయటానికి నిధులను ఉపయోగిస్తాయి. క్లుప్తంగా చెప్పాలంటే, అవి రుణాలు తీసుకొని మరియు రుణాలు ఇచ్చే సంస్థలు. ఇది ద్రవ్య మరియు మూలధన మార్కెట్లు రెండింటిలోనూ పనిచేస్తాయి.

आपत्काले रक्षिष्यामि
GIC Re

योगक्षेमं वहाम्यहम्

UTI Mutual Fund

NBFI లను విస్తృతంగా రెండు వర్గాలుగా వర్గీకరించవచ్చు. (1) స్టాక్ ఎక్స్ఛేంజ్; మరియు (2) ఇతర ఆర్థిక సంస్థలు. తరువాతి వర్గంలో ఫైనాన్స్ కంపెనీలు, ఫైనాన్స్ కార్పొరేషన్లు, చిట్‌ఫండ్స్, బిల్డింగ్ సొసైటీలు, ఇష్యూ హౌసెస్, ఇన్వెస్ట్మెంట్ ట్రస్ట్స్ మరియు యూనిట్ ట్రస్ట్స్ మరియు ఇన్సూరెన్స్ కంపెనీలు వస్తాయి.

6.5 కేంద్ర బ్యాంక్ (Central Bank)

కేంద్ర బ్యాంక్, రిజర్వ్ బ్యాంక్ లేదా మానిటరీ అథారిటీ అనేది ఒక ప్రభుత్వ కరెన్సీ, ద్రవ్య సరఫరా మరియు వడ్డీ రేట్లను నిర్వహించే సంస్థ అగును. కేంద్ర బ్యాంకులు సాధారణంగా ఆయా దేశాల వాణిజ్య బ్యాంకింగ్ వ్యవస్థను కూడా పర్యవేక్షిస్తుంది.

6.5.1 కేంద్ర బ్యాంక్ విధులు (భారతీయ రిజర్వ్ బ్యాంక్) (Functions of Central Bank (Reserve Bank of India))

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (RBI) అనేది ద్రవ్య పరపతి విధానాన్ని నియంత్రించే భారతదేశ కేంద్ర బ్యాంకింగ్ సంస్థ. 1934 భారతీయ రిజర్వు బ్యాంకు చట్టం ప్రకారం 1935 ఏప్రిల్ 1న ఇది తన కార్యకలాపాలను ప్రారంభించింది. ప్రారంభమున బ్యాంకు మూలధనం ₹ 100 విలువ కలిగిన సమ వాటాలుగా విభజించి ప్రైవేట్ వాటాదారుల ఆధీనంలో ఉండేది. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, 1949 జనవరి 1న RBI జాతీయం చేయబడింది.

भारतीय रिज़र्व बैंक · RESERVE BANK OF INDIA ·

1. ద్రవ్య అధికార సంస్థ (Monetary Authority): ఇది మారకం రేటును స్థిరీకరించడానికి

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 103 10-03-2023 11:21:34

భారతీయ రిజర్వు బ్యాంకు (RESERVE BANK OF INDIA)

చరిత్ర (History):

- 1934 చట్టం ప్రకారం 1935 ఏప్రిల్ 1న RBI ఏర్పడింది.
- జనవరి1, 1949న జాతీయం చేయబడింది. (GOI యాజమాన్యంలో ఉంది.)
- ప్రధాన కార్యాలయం 1937లో కలకత్తా నుండి ముంబైకి మారింది.
- ఓస్బోర్న్ స్మిత్ RBI తొలి గవర్నర్.

నిర్వహణ (Administration:)

- ఇది సెంట్రల్ బ్యాంక్. భారతదేశంలో అన్ని బ్యాంకులను క్రమబద్ధీకరించును.
- 'చివరి రుణదాత' అని కూడా పిలుస్తారు.
- గవర్నర్లు మరియు 4 డిప్యూటీ బోర్డ్ గవర్నర్లు మరియు సెంటల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల GOI ద్వారా నియమించబడతారు.

విధులు (Functions):

- కరెన్సీని జారీ చేయడం
- ప్రభుత్వానికి బ్యాంకర్ (ఇది నిధుల రాబడులను సేకరిస్తుంది మరియు ప్రభుత్వం తరపున చెల్లింపులు చేస్తుంది.
- భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించును.
- విదేశీ మారక ద్రవ్యమును సంరక్షించును.
- ఋణాలను నియంత్రించును.

18వ శతాబ్దంలో కాగితపు కరెన్సీ జారీ చేసే ప్రక్రియ ప్రారంభమైంది. బ్యాంక్ ఆఫ్ బెంగాల్, బ్యాంక్ ఆఫ్ బాంబే మరియు బ్యాంక్ ఆఫ్ మద్రాస్ వంటి ప్రైవేట్ బ్యాంకులు మొదటిసారిగా కాగితపు ద్రవ్యమును ముద్రించాయి.

రూపాయికి 40 రాగి ముక్కలు (పైసా) నిష్పత్తి ఆధారంగా మొట్టమొదట రూపాయిని షేర్ షా సూరి ప్రవేశపెట్టారు. రౌప్య (వెండి) అనే సంస్కృత పదం నుండి ఈ పేరు వచ్చింది. రౌప్య అనగా వెండి అని అర్థం. దేశంలోని వైవిధ్యాన్ని వివరిస్తూ ప్రతి బ్యాంకు నోటు విలువ 17 భాషలలో (ముందు వైపు ఇంగ్లీష్ మరియు హిందీ మరియు వెనుక వైపు 15 ఇతర భాషలలో) ముద్రించబడియుండును.

చెల్లింపు యొక్క అరోగ్యకరమైన సంతులనాన్ని నిర్వహించడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.

2. **కరెన్సీ జారీ చేయడం (The issuer of currency):** దేశం యొక్క కరెన్సీ మరియు క్రెడిట్ వ్యవస్థను కొనసాగించడమే దీని లక్ష్యం. కరెన్సీని జారీచేసే ఏకైక అధికారం ఇది కలిగి ఉన్నది. నకిలీ కరెన్సీ చలామణిని నియంత్రించేందుకు చర్యలు కూడా తీసుకుంటుంది.

3. **బ్యాంకింగ్ లైసెన్స్ జారీ సంస్థ (The issuer of Banking License):** బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 22 ప్రకారం, భారతదేశంలో బ్యాంకింగ్ వ్యాపారం నిర్వహించడం కొరకు ప్రతి బ్యాంకు కూడా RBI నుండి బ్యాంకింగ్ లైసెన్స్ పొందాలి.

4. **ప్రభుత్వ బ్యాంకరు (Banker to the Government):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బ్యాంకర్‌గా వ్యవహరిస్తుంది. ఇది స్వల్పకాలిక ఋణములను అందిస్తుంది. ఇది ప్రభుత్వ రుణాలకు సంబంధించిన క్రొత్త సమస్యలను నిర్వహిస్తుంది, ప్రభుత్వ రుణ బకాయిల సేవను అందిస్తుంది మరియు ప్రభుత్వ ఋణ పత్రములను విక్రయించుట ద్వారా బ్యాంకింగ్ మరియు అర్థిక అంశాలపై ప్రభుత్వానికి సలహాలు అందిస్తుంది.

5. **బ్యాంకులకు బ్యాంకు (Banker's Bank):** ఆర్‌బిఐ భారతదేశంలోని అన్ని బ్యాంకులకు ప్రధాన బ్యాంకు, ఎందుకంటే ఇది బ్యాంకులకు రుణాన్ని అందిస్తుంది. బ్యాంకుల డిపాజిట్‌ను అమోదించడం మరియు బ్యాంకుల యొక్క బిల్లులను తిరిగి తగ్గింపు చేస్తుంది.

6. **అంతిమ రుణదాత (Lender of last resort):** అత్యవసర లేదా సంక్షోభ సమయంలో, ఇతర

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 104 10-03-2023 11:21:34

వనరులు లేనప్పుడు అర్హత కలిగిన సెక్యూరిటీలను అనుషంఘికంగా (కుదువ) (RBI) ఉంచడం ద్వారా బ్యాంకులు RBI నుంచి రుణాలు తీసుకోవచ్చు.

7. **క్లియరింగ్ హౌస్‌గా వ్యవహరించుట (Act as clearing house):** బ్యాంకింగ్ లావాదేవీల పరిష్కారం కోసం RBI 14 క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. ద్రవ్య పరివర్తన సాధనాల మార్పిడి మరియు చెల్లింపులకు సంబంధించిన సూచనలను అందించును.

8. **విదేశీ మారక ద్రవ్య నిల్వల సంరక్షకుడు: (Custodian of foreign exchange reserves)** విదేశీ మారక నిల్వల యొక్క సంరక్షకునిగా పనిచేస్తుంది. ఇది ఫారిన్ ఎక్స్చేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (FEMA), 1999 యొక్క నిబంధనను నిర్వహిస్తుంది. మరియు అమలు చేస్తుంది. భారతీయ రూపాయి మారకం రేటు మరియు విదేశీ కరెన్సీల మారకం రేటును నిర్వహించడానికి ఆర్‌బిఐ విదేశీ కరెన్సీని కొనుగోలు చేసి విక్రయిస్తుంది.

9. **ఆర్థిక వ్యవస్థ యొక్క నియంత్రణ: (Regulator of Economy)** ఇది వ్యవస్థలోని డబ్బు సరఫరాను నియంత్రిస్తుంది, GDP ద్రవ్యోల్బణం మొదలైన వివిధ కీలక సూచీలను పర్యవేక్షిస్తుంది.

10. **ప్రభుత్వ సెక్యూరిటీల నిర్వహణ: (Managing Government securities)** ప్రభుత్వ సెక్యూరిటీలలో సంస్థల మొత్తం ఆస్తులు/అప్పులలో నిర్దిష్ట నిష్పత్తిలో పెట్టుబడి పెట్టినప్పుడు RBI ఆ పెట్టుబడులను నిర్వహిస్తుంది.

11. **చెల్లింపు మరియు పరిష్కార వ్యవస్థల నియంత్రణ మరియు పర్యవేక్షకుడు: (Regulator and Supervisor of Payment and Settlement Systems)** చెల్లింపు మరియు పరిష్కార వ్యవస్థల చట్టం 2007 (పి.ఎస్.ఎస్ యాక్ట్) దేశంలో చెల్లింపులు మరియు పరిష్కార వ్యవస్థల కొరకు PSS కు పర్యవేక్షణ అధికారాన్ని ఇస్తుంది. సురక్షితమైన మరియు సమర్థవంతమైన చెల్లింపు మరియు పరిష్కార యంత్రాంగాల అభివృద్ధి మరియు పనితీరుపై RBI దృష్టి సారిస్తుంది.

12. **అభివృద్ధి పాత్ర (Developmental Role):** RBI భారతదేశంలో నాణ్యమైన బ్యాంకింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయడం మరియు ఆర్థిక వ్యవస్థ యొక్క ఉత్పాదక రంగాలకు రుణం అందుబాటులో ఉండేలా చూస్తుంది. జాతీయ లక్ష్యాలకు మద్దతు ఇవ్వడం కొరకు ఇది విస్తృత అభివృద్ధి చర్యలకు తోడ్పాటు అందిస్తుంది. దేశ ఆర్థిక మౌలిక సదుపాయాలను నిర్మించడానికి రూపొందించిన సంస్థలను కూడా ఇందులో చేర్చారు. సులభతరమైన ఆర్థిక సేవలను విస్తరించడానికి మరియు ఆర్థిక, విద్య మరియు అక్షరాస్యతను ప్రోత్సహించడానికి కూడా ఇది సహాయపడుతుంది.

13. **ద్రవ్య దత్తాంశము మరియు ఇతర దత్తాంశాల ప్రచురణకర్త: (Publisher of monetary data and other data)** RBI అన్ని అత్యావశ్యక బ్యాంకింగ్ మరియు ఇతర ఆర్థిక డేటాను నిర్వహిస్తుంది మరియు అందిస్తుంది. భారతదేశంలో ఆర్థిక విధానాలను రూపొందించడం మరియు విమర్శనాత్మకంగా మదింపు చేస్తుంది. RBI డేటాను క్రమం తప్పకుండా సేకరిస్తుంది, మరియు ప్రచురణ చేస్తుంది.

14. **ద్రవ్య మారక నియంత్రణ నిర్వాహకుడు (ఎక్స్చేంజ్ మేనేజర్ మరియు కంట్రోలర్ (Exchange manager and controller)** అంతర్జాతీయ ద్రవ్య నిధి [IMF] లో సభ్యుడిగా ఆర్‌బిఐ భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. వాణిజ్య బ్యాంకుల్లో ఎక్కువ శాతం RBI అధీకృత డీలర్లు.

15. **బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ పథకం: (Banking Ombudsman Scheme)**

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 105 10-03-2023 11:21:34

1995లో RBI బ్యాంకింగ్ అంబుడ్స్‌మెన్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద, ఫిర్యాదుదారులు ఆన్‌లైన్‌తో సహా ఏ ఇతర రూపంలోనైనా తమ ఫిర్యాదులను దాఖలు చేయవచ్చు మరియు బ్యాంకులు ఇచ్చే అవార్డులు మరియు ఇతర నిర్ణయాలకు విరుద్ధంగా అంబుడ్స్మన్‌కు అప్పీల్ చేయవచ్చు.

16. బ్యాంకింగ్ కోడ్స్ మరియు స్టాండర్డ్స్ బోర్డ్ ఆఫ్ ఇండియా (Banking Codes and Standards Board of India): అంతర్జాతీయ వ్యవహారాల ఆధారంగా సంకేతాలు మరియు ప్రమాణాలకు విరుద్ధంగా బ్యాంకుల పనితీరును మదింపు చేయుట కొరకు, RBI బ్యాంకింగ్ కోడ్స్ మరియు స్టాండర్డ్స్ బోర్డ్ ఆఫ్ ఇండియా (BCSBI)ని ఏర్పాటు చేసింది.

6.5.2 పరపతి (ఋణ) నియంత్రణ చర్యలు (Credit Control Measures)



ద్రవ్య నిర్వహణ యొక్క లక్ష్యాలను సాధించడానికి కేంద్ర బ్యాంకులకు అందుబాటులో ఉన్న ప్రాథమిక యంత్రాంగం రుణ నియంత్రణ. అనేక రుణ నియంత్రణల కంటే RBI చాలా మెరుగ్గా ఉంది.

ఋణ నియంత్రణ చర్యలు

సాధారణ (పరిమాణాత్మక)	ఎంపికచేయబడ్డ (గుణాత్మక)
1. బ్యాంకు రేటు	1. ఋణ నిష్పత్తి
2. బహిరంగమార్కెట్ కార్యకలాపాలు	2 ప్రత్యక్ష చర్యలు
3. అస్థిరమైన నగదు రిజర్వు నిష్పత్తి	3. నైతిక విలువలు
	4. ప్రచారం
	5. వినియోగదారుల రుణ క్రమబద్ధీకరణ
	6. ఉపాంత అవసరాలు

రిజర్వ్ బ్యాంక్ రుణ వ్యవస్థను నియంత్రించడానికి చట్టబద్ధమైన ఆధారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934 మరియు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949లో పొందుపరచబడింది.

6.5.3 పరపతి నియంత్రణ పద్ధతులు (Methods of Credit Control)

1. పరిమాణాత్మక లేదా సాధారణ పద్ధతులు: (Quantitative or General Methods)

1. బ్యాంక్ రేటు విధానము: (Bank Rate Policy)

ఒక దేశం యొక్క సెంట్రల్ బ్యాంక్ మొదటి తరగతి సెక్యూరిటీలను తిరిగి డిస్కౌంట్ చేయడానికి సిద్ధంగా ఉన్న రేటునే బ్యాంక్ రేటు అని అంటారు. అంటే, ఆమోదించబడ్డ సెక్యూరిటీలపై రుణాలను తన సభ్య బ్యాంకులకు అడ్వాన్స్ చేయడానికి బ్యాంకు సిద్ధంగా ఉంది. సెంట్రల్ బ్యాంక్ అంతిమ రుణదాత కనుక, సాధారణంగా మార్కెట్ రేటు కంటే బ్యాంకు రేటు ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకు: సెంట్రల్ బ్యాంక్ ఋణ పరపతిని నియంత్రించాలనుకుంటే, అది బ్యాంకు రేటును పెంచుతుంది. ఫలితంగా, ద్రవ్య మార్కెట్లో డిపాజిట్ రేటు మరియు ఇతర రుణ రేట్లు పెరుగుతుంది. అప్పు చేయడం నిరుత్సాహపరచబడుతుంది, మరియు రుణ సంకోచానికి దారితీస్తుంది మరియు దీనికి విరుద్ధంగా ఉంటుంది.

2. బహిరంగ విపణి కార్యకలాపాలు (Open Market Operations)

సంకుచితమైన అర్థంలో కేంద్ర బ్యాంకు ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ సెక్యూరిటీల క్రయ విక్రయాలను ప్రారంభిస్తుంది. విశాల దృక్పథంలో, కేంద్ర బ్యాంక్ ప్రభుత్వ సెక్యూరిటీలను మాత్రమే కాకుండా, ప్రైవేట్ బిల్లులు మరియు సెక్యూరిటీలు వంటి ఇతర అర్హత కలిగిన సెక్యూరిటీలను కొనుగోలు చేస్తుంది మరియు విక్రయిస్తుంది. బ్యాంకులు, ప్రైవేటు వ్యక్తులు ఈ సెక్యూరిటీలను కొనుగోలు చేసినప్పుడు కేంద్ర బ్యాంకుకు చెల్లింపులు జరపాల్సి ఉంటుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 106 10-03-2023 11:21:34

3. చర నిల్వల నిష్పత్తి (Variable Reserve Ratio)

అ) నగదు నిల్వల నిష్పత్తి (Cash Reserves Ratio)

ఈ విధానం క్రింద కేంద్ర బ్యాంకు నగదు నిల్వల నిష్పత్తిని మార్చడం ద్వారా ఋణ పరపతిని నియంత్రిస్తుంది. ఉదాహరణకు, వాణిజ్య బ్యాంకులు అధిక నగదు నిల్వలను కలిగి ఉండి, అవి ఎక్కువ ఋణ పరపతిని సృష్టిస్తున్నట్లయితే, ఇది పెద్ద ఆర్థిక వ్యవస్థ యొక్క ఆసక్తికి హానికరం. అందువలన సెంట్రల్ బ్యాంకుతో వాణిజ్య బ్యాంకులు నిర్వహించాల్సిన నగదు నిల్వల నిష్పత్తిని ఇది పెంచుతుంది.

అదేవిధంగా, ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక పునరుద్ధరణను తీసుకురావడానికి వాణిజ్య బ్యాంకులు ఋణ పరపతి పరిమాణాన్ని పెంచాలని కేంద్ర బ్యాంకు కోరినప్పుడు, సెంట్రల్ బ్యాంక్ వాణిజ్య బ్యాంకుల ఋణ సామర్థ్యాన్ని విస్తరించాలనే ఉద్దేశంతో నగదు నిల్వ నిష్పత్తిని తగ్గిస్తుంది.



ద్రవ్య విధానం లక్ష్యంగా చర నగదు నిల్వ నిష్పత్తిని మొదట J.M. కీన్స్ సూచించారు. ఇది మొదట యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో ఫెడరల్ రిజర్వ్ వ్యవస్థ అనుసరించింది. చట్టప్రకారం వాణిజ్య బ్యాంకులు తమ డిమాండ్ డిపాజిట్ ఆధారంగా కేంద్ర బ్యాంకు వద్ద ఫిక్సిడ్ డిపాజిట్‌లను నిల్వయుంచుటను నగదు నిల్వల నిష్పత్తి అని అంటారు.

ఒకవేళ CRR ఎక్కువగా ఉంటే, వాణిజ్య బ్యాంకు యొక్క ఋణ పరపతిని సృష్టించే సామర్థ్యం తక్కువగా ఉంటుంది మరియు CRR తక్కువగా ఉన్నట్లయితే, వాణిజ్య బ్యాంకు యొక్క ఋణ సృష్టి ఎక్కువగా ఉంటుంది.

ఆ) చట్టబద్ధమైన ద్రవ్యత్వ నిష్పత్తి (Statutory Liquidity Ratio)

చట్టబద్ధమైన ద్రవ్యత్వ నిష్పత్తి (SLR) అనేది బ్యాంకు నిర్వహించాల్సిన మొత్తము నగదు, బంగారం లేదా ఆమోదించబడ్డ సెక్యూరిటీల రూపంలో ఉంచదగినది. క్వాంటం అనేది బ్యాంకు యొక్క మొత్తం డిమాండ్ మరియు కాలవ్యవధి అప్పులలో కొంత శాతం (అంటే, డిమాండ్‌పై చెల్లించాల్సిన బ్యాంకు యొక్క అప్పులు మరియు సెక్యూరిటీ కారణంగా ఒక నెల కాలంలో జమ అయ్యే అప్పులు)

II. గుణాత్మక లేదా ఎంపిక చేసిన రుణ నియంత్రణ పద్ధతులు (Qualitative or Selective Method of Credit Control)

గుణాత్మక లేదా ఎంపిక చేయబడ్డ విధానాలు ఆర్థిక వ్యవస్థలో నిర్దిష్ట ఉపయోగాలు లేదా ఎంపిక చేసిన రంగాలలో రుణాల మళ్లింపు దిశగా నిర్దేశించబడ్డాయి. ముఖ్యంగా నిర్దిష్ట పరిశ్రమలు లేదా వ్యాపారాలలోకి పరపతి ప్రవాహాన్ని ఇవి నియంత్రిస్తాయి మరియు క్రమబద్ధీకరిస్తుంది. దిగువ పేర్కొన్న రుణ నియంత్రణ పద్ధతులను ఎక్కువగా ఉపయోగించుచున్నారు.

1. రుణ విభజన
2. ప్రత్యక్ష చర్య
3. నైతిక ఒప్పందం
4. ప్రచార పద్ధతి
5. వినియోగదారుల రుణ నియంత్రణ
6. సెక్యూరిటీ రుణాలపై ఉపాంత ఆవశ్యకతలను నియంత్రించడం

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 107 10-03-2023 11:21:35

1. రుణ విభజన (Rationing of Credit)

ఇది రుణ నియంత్రణ యొక్క అత్యంత పురాతన విధానం. రుణ నియంత్రణ సాధనంగా రుణ విభజన చేయడం 18వ శతాబ్దం చివరినాటికి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌చే ఉపయోగించబడింది. వాణిజ్య బ్యాంకుల ద్వారా మంజూరు చేయబడ్డ ఋణ ఉద్దేశ్యాలను నియంత్రించడం మరియు క్రమబద్ధీకరించడం దీని యొక్క లక్ష్యం. ఇది సాధారణంగా రెండు రకాలు.

అ) **వేరియబుల్ పోర్ట్ పోలియో సీలింగ్ (The variable portfolio ceiling)**: ఇది సెంట్రల్ బ్యాంకు అన్ని వాణిజ్య బ్యాంకులకు ఇవ్వవలసిన రుణాలు మరియు అడ్వాన్సుల గరిష్ట మొత్తమును నిర్ణయం చేసే పద్ధతిని తెలియజేస్తుంది.

ఆ) **చర మూలధన నిష్పత్తి (The variable capital asset ratio):** వాణిజ్య బ్యాంకుల మొత్తం ఆస్తుల విలువలో మూలధనం ఏ నిష్పత్తిలో ఉండవలెనని కేంద్ర బ్యాంకు నిర్ణయిస్తుంది.

2. ప్రత్యక్ష చర్య (Direct Action)

తప్పు చేసిన బ్యాంకులపై ప్రత్యక్ష చర్య క్రింది రూపాలలో తీసుకోవచ్చు.

అ) అటువంటి బ్యాంకులకు కేంద్ర బ్యాంకు డిస్కౌంట్ సదుపాయాలను మంజూరు చేయడానికి పూర్తిగా నిరాకరించవచ్చు.

ఆ) మూలధన నిల్వల కంటే ఋణము అధికముగా ఉన్నచో అటువంటి వాణిజ్య బ్యాంకులకు తదుపరి ఆర్థిక సహాయాన్ని కేంద్ర బ్యాంకు నిరాకరించవచ్చును.

ఇ) నిర్ణీత ఋణ పరిమితికి మించి బ్యాంకు తీసుకున్న డబ్బుపై సెంట్రల్ బ్యాంకు జరిమానా వడ్డీ వసూలు చేయడం ప్రారంభించును.

3. నైతిక దావా (Moral Suasion)

వాణిజ్య బ్యాంకులపై నియంత్రణను అమలు చేయడానికి సెంట్రల్ బ్యాంక్ తరచుగా ఈ విధానాన్ని అనుసరిస్తోంది. ఈ విధానం క్రింద సెంట్రల్ బ్యాంక్ సలహాలు మరియు అభ్యర్థనలు ఇస్తుంది. మరియు వాణిజ్య బ్యాంకులు తన రుణ విధానాలను అమలు చేయడంలో సెంట్రల్ బ్యాంకుకు సహకరించేందుకు ఒప్పిస్తుంది.

4. ప్రచారం (Publicity)

సెంట్రల్ బ్యాంక్ తమ విధానాలను విజయవంతం చేయడానికి, ప్రచార మాధ్యమాన్ని ఉపయోగిస్తుంది. ఒక విధానాన్ని ప్రజాభిప్రాయానికి అనుకూలంగా రూపొందించినప్పుడే, ఆ విధానం సమర్థవంతంగా విజయం సాధిస్తుంది.

5. వినియోగదారుల ఋణ నియంత్రణ: (Regulation of Consumer's Credit)

వాయిదాల మొత్తం పెంచబడుతుంది మరియు రుణాలను తగ్గించుట కొరకు వాయిదాల సంఖ్య తగ్గించబడుతుంది.

6. సెక్యూరిటీ ఋణాలపై ఉపాంత అవశ్యకతల్లో మార్పులు: (Changes in the Marginal Requirements on Security Loans)

ఈ విధానాన్ని ఎక్కువగా యు.ఎస్.ఎ.లో పాటిస్తారు. ఈ వ్యవస్థలో, ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్ యొక్క బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అంచనాల కోసం రుణం యొక్క అధిక వినియోగాన్ని నిరోధించే ఉద్దేశ్యంతో మార్జిన్ అవసరాలను సూచించే అధికారాన్ని ఇచ్చారు.

సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ చట్టం, 1934 ప్రకారం సెక్యూరిటీలలో అంచనాల కోసం ఉపయోగించే క్రెడిట్ పరిమాణాన్ని నియంత్రించడంలో సెంట్రల్ బ్యాంకుకు సహాయం చేయడానికి ఈ వ్యవస్థ ప్రత్యేకంగా ఉద్దేశించబడింది.

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 108 10-03-2023 11:21:35

రెపో రేటు మరియు వ్యతిరేఖ రెపో రేటు అనేవి ఆర్థిక వ్యవస్థలో డబ్బు సరఫరాను నియంత్రించుటకు RBI తరచుగా ఉపయోగించే సాధనాలు. భారతదేశంలో RR ఎప్పుడూ RRR కంటే ఎక్కువగా ఉంటుంది.

రెపోరేటు: (RR)	రివర్స్ రెపోరేటు: (RRR)
వాణిజ్య బ్యాంకులకు RBI రుణం ఇచ్చు సమయములో వసూలుచేయు వడ్డీ రేటును రెపో రేటు అంటారు. బ్యాంకులకు నిధుల కొరత ఉన్నప్పుడల్లా RBI వద్ద సెక్యూరిటీల నుంచి అప్పు తీసుకోవచ్చు. RBI రెపో రేటును పెంచితే, అది బ్యాంకుల రుణ ఖర్చు అధికమగును. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించే సాధనంగా RBI రెపో రేటును పెంచుతుంది, దీనివల్ల బ్యాంకులు RBI నుండి రుణాలు తీసుకోవడం ఖరీదౌతుంది. అదేవిధంగా, ప్రతి ద్రవ్యోల్బణ వాతావరణంలో RBI ఖచ్చితమైన చర్చలను చేపట్టును.	వాణిజ్య బ్యాంకుల నుండి RBI అప్పు స్వీకరించినప్పుడు చెల్లించు వడ్డీ రేటును రివర్స్ రెపో రేటు అంటారు. RBI రివర్స్ రెపో రేటును పెంచితే, అది వాణిజ్య బ్యాంకులకు లాభదాయకమైన వడ్డీరేటుగా మారి, ఆ బ్యాంకులు తమ డబ్బును RBI వద్ద చేర్చుటకు తోడ్పడుచున్నది. దీని వలన ఆ డబ్బుకు అధిక భద్రత లభించుచున్నది. ఇది సహజంగానే అధిక వడ్డీ రేటుకు దారితీయుట వలన బ్యాంకులు తమ వినియోగదారులకు ఋణాలు ఇవ్వడాన్ని తగ్గిస్తాయి.

6.5.4 భారతీయ రిజర్వ్ బ్యాంక్ మరియు గ్రామీణ రుణాలు (Reserve Bank of India and Rural Credit)

భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో, కేంద్ర బ్యాంకు కేవలం ద్రవ్య నియంత్రణకే పరిమితం కాజాలదు మరియు ఇది అన్ని రంగాలలో ముఖ్యంగా వ్యవసాయం మరియు పరిశ్రమల అభివృద్ధిలో విధిగా పాల్గొనాలి.

6.5.5 వ్యవసాయ రంగ నిధుల పంపకంలో RBI పాత్ర (Role of RBI in agricultural credit)

దేశ వ్యవసాయ ఆర్థిక సదుపాయంలో RBI చాలా కీలక పాత్ర పోషిస్తోంది. భారతీయ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం యొక్క ముఖ్యత్వం మరియు అధికారిక ఏజెన్సీల యొక్క అసమర్థత కారణంగా ఈ రంగంలోని భారీ అవసరాలను తీర్చడానికి దీని యొక్క బాధ్యత పెరిగింది. ఈ ముఖ్యమైన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చడానికి, RBI ప్రత్యేక వ్యవసాయ రుణ విభాగాన్ని ఏర్పాటు చేసింది. అయినప్పటికీ, అనధికారిక రుణాల పరిమాణం తగినంతగా తగ్గలేదు.

6.5.6 వ్యవసాయ రుణ విభాగం విధులు: (Functions of Agriculture Credit Department)

ఎ) వ్యవసాయ రుణాలపై అన్ని ప్రశ్నలను అధ్యయనం చేయడానికి నిపుణులైన సిబ్బందిని నిర్వహించడం.

బి) కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర సహకార బ్యాంకులు మరియు ఇతర బ్యాంకింగ్ కార్యకలాపాలకు నిపుణులు సలహాలు ఇవ్వడం.

సి) వ్యవసాయ రుణ వ్యాపారంలో నిమగ్నమైన అర్హతగల సంస్థల ద్వారా గ్రామీణ రంగానికి ఆర్థిక సహాయం చేయడం మరియు వారి కార్యకలాపాలను సమన్వయం చేయడం.

వ్యవసాయ రుణాలలో RBI యొక్క విధులు చాలా పరిమితం చేయబడ్డాయి, ఎందుకంటే ఇది దేశంలోని సెంట్రల్ బ్యాంక్ యొక్క ఎక్స్-అఫిషియో సామర్థ్యంతో మాత్రమే పనిచేయవలసి ఉంది. ఇది

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 109 10-03-2023 11:21:35

రైతులకు నేరుగా రుణాలు ఇవ్వలేకపోయింది, అయితే గ్రామీణ రుణాల ప్రత్యేకత కలిగిన సంస్థలతో రీఫైనాన్స్ విధానం ద్వారా గ్రామీణ రుణాల సరఫరా జరిగింది. ప్రాథమిక సంఘాలు సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ నుండి రుణం తీసుకోవచ్చు, మరియు అపెక్స్ లేదా స్టేట్ కో–ఆపరేటివ్ బ్యాంక్ నుండి రుణం తీసుకోవచ్చు, దీనివల్ల RBI నుండి వసతి సౌకర్యాలు పొందవచ్చు.

భూమిని పునరుద్ధరించడం, నీటిపారుదల పనుల నిర్మాణం, యంత్రాల కొనుగోలు మొదలైన వాటి కోసం 15 నెలల నుండి 5 సంవత్సరాల దాటిన కాలానికి RBI మధ్యకాలిక రుణాలను అందిస్తోంది.

భూములను సమూలంగా మార్చుటకు మరియు పాత బకాయిలను తిరిగి చెల్లించుటకు అనుగుణముగా దీర్ఘకాలిక బుణాలను RBI అందిస్తుంది.

నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (NABARD) ఏర్పాటుతో, వ్యవసాయ రుణానికి సంబంధించిన RBI యొక్క అన్ని విధులను 1982 నుంచి నాబార్డ్ ద్వారా చేపట్టబడింది. అప్పటి నుంచి గ్రామీణ రుణాలకు సంబంధించిన అన్ని కార్యకలాపాలు పూర్తిగా నాబార్డు చూసుకొంటుంది.

6.6 వ్యవసాయ రీఫైనాన్స్ అభివృద్ధి సంస్థ (The Agricultural Refinance Development Corporation (ARDC))

భారతదేశంలో రైతులకు ప్రధానంగా మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక రుణాలు అవసరం అవుతాయి. వాటిని పొందడంలో వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీర్ఘకాలిక రుణాన్ని అందించే ఏకైక సంస్థ భూ అభివృద్ధి బ్యాంకు కేవలం పరిమిత విజయాన్ని మాత్రమే నమోదు చేసింది. వ్యవసాయ రంగానికి రుణ అవసరాలు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. వ్యవసాయ నిధులలో అంతరాన్ని పూడ్చడం మరియు వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులకు రుణాలను విస్తరించాలనే లక్ష్యంతో, వ్యవసాయ రీఫైనాన్స్ అభివృద్ధి సంస్థ (ARDC) అనే ఒక సంస్థ పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాటు చేయబడి, 1963 జూలై 1 నుంచి పనిచేయడం ప్రారంభించింది.

6.6.1 ARDC యొక్క లక్ష్యాలు (Objectives of the ARDC):

(i) కేంద్ర భూ అభివృద్ధి బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకులు, మరియు షెడ్యూల్ బ్యాంకులు వంటి అర్హత కలిగిన సంస్థలకు రీఫైనాన్స్ ద్వారా అవసరమైన నిధులను అందించడం.

(ii) కేంద్ర భూ అభివృద్ధి బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకులు, షెడ్యూల్ బ్యాంకులు, RBI ద్వారా ఆమోదించబడ్డ డిబెంచర్లకు చందా కట్టాల్సి ఉంటుంది.

6.7 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (Regional Rural Banks (RRBs))

అత్యవసరస్థితి ప్రకటన సమయంలో శ్రీమతి ఇందిరాగాంధీ చేపట్టిన 20 పాయింట్ల ఆర్థిక కార్యక్రమంలో ముఖ్యమైన అంశాల్లో ఒకటి గ్రామీణ రుణాన్ని దశలవారీగా మాఫీ చేయడం మరియు గ్రామీణ ప్రాంతాల్లో రైతులు మరియు చేతివృత్తులవారికి సంస్థాగత రుణాలను అందించడం. భారత ప్రభుత్వం 1975లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను (ఆర్ ఆర్. బి)లను ఏర్పాటు చేసింది. RRB యొక్క వాటా మూలధనమును కేంద్ర ప్రభుత్వం (50%), రాష్ట్ర ప్రభుత్వం (15%), మరియు సంబంధిత యాజమాన్య వాణిజ్య బ్యాంకు (35%)గా చందాలు చెల్లిస్తాయి.

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, వాణిజ్యం, వాణిజ్య పరిశ్రమలు మరియు ఇతర ఉత్పాదక కార్యకలాపాలను అభివృద్ధి చేయడం కొరకు, చిన్న మరియు సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తులు మరియు చిన్న వ్యవస్థాపకులకు బుణము

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 110 10-03-2023 11:21:35

మరియు ఇతర సదుపాయాలను కల్పించడం RRB ల యొక్క ప్రధాన లక్ష్యం.

6.7.1 RRBs లకు రాయితీలు (Concessions to RRBs)

మొదటి నుండి, స్పాన్సర్ బ్యాంకులు ఆర్ఆర్బిలకు నిర్వాహక మరియు ఆర్థిక సహాయాన్ని అందిస్తూనే ఉన్నాయి. స్పాన్సర్ బ్యాంకుల నుండి తీసుకొన్న రుణాలపై తక్కువ వడ్డీ రేటు (8.5 శాతం) వంటి ఇతర రాయితీలు కూడా ఇస్తున్నాయి. RRB లకు కేటాయించిన సిబ్బంది ఖర్చు మరియు సిబ్బంది శిక్షణ ఖర్చులను స్పాన్సర్ బ్యాంకులు భరిస్తాయి.

ఆర్ఆర్బి లకు ఆర్బిఐ అనేక రాయితీలు ఇస్తోంది:

అ) నగదు నిల్వ నిష్పత్తిని 3 శాతం, చట్టబద్ధమైన ద్రవ్యత్వ నిష్పత్తిని 25 శాతంగా నిర్వహించడానికి అనుమతి ఉంది;

ఆ) నాబార్డ్ ద్వారా రీఫైనాన్స్ సౌకర్యాలను కూడా అందిస్తారు.

6.8 నాబార్డ్ మరియు వ్యవసాయ రుణాలలో దాని పాత్ర (NABARD and its role in Agricultural credit)

నాబార్డ్ బ్యాంక్ ప్రారంభమైనప్పటి నుంచి, RBI వ్యవసాయ రుణాలపై ఆసక్తి కనబరిచడమే కాకుండా, ఇందుకోసం ప్రత్యేక శాఖను నిర్వహించింది. RBI రాష్ట్ర స్థాయి సహకార బ్యాంకులు మరియు భూ అభివృద్ధి బ్యాంకుల ద్వారా వ్యవసాయానికి స్వల్పకాలిక కాలానుగుణ రుణంతో పాటు మధ్యస్థ మరియు దీర్ఘకాలిక రుణాలను విస్తరించింది.

అదే సమయంలో, వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడానికి, బ్యాంకులకు రీఫైనాన్స్ సహాయాన్ని అందించడానికి RBI అగ్రికల్చరల్ రీఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్



మూడు అంచెల సహకార క్రెడిట్ నిర్మాణం

(ARDC) ను ఏర్పాటు చేసింది, ముఖ్యంగా నిర్ణీత కాల రుణ అవసరాల కొరకు, "వ్యవసాయ అభివృద్ధి" నుండి "గ్రామీణాభివృద్ధి" వరకు బ్యాంకు క్రెడిట్ పాత్రను విస్తృతం చేయడంతో ప్రభుత్వం విస్తృత మరియు ఆధారిత సంస్థను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ఋణ సంస్థలకు మద్ధతు మరియు మార్గదర్శకత్వం ఇవ్వడానికి మరియు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల సూత్రీకరణ అమలుకు నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చరల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డ్), జూలై 1982లో పార్లమెంటు చట్టం ద్వారా స్థాపించబడింది. ARDC యొక్క విధులను మరియు సహకార బ్యాంకులు మరియు RRB లకు సంబంధించి RBI యొక్క రీఫైనాన్సింగ్ విధులను చేపట్టడానికి ఈ బ్యాంకు ఏర్పాటు చేయబడింది.



నాబార్డ్ RBI తో సాంప్రదాయంగా అనుసంధానించబడి ఉంది. ఇది నాబార్డ్ మూలధనంలో సగం వాటా ఇస్తుంది. మిగిలిన సగం భారత ప్రభుత్వం (GOI) చేత అందించబడుతుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 111 10-03-2023 11:21:35

GOI తన ముగ్గురు సెంట్రల్ బోర్డ్ డైరెక్టర్లను నాబార్డ్ బోర్డులో నామినేట్ చేస్తుంది. RBI డిప్యూటీ గవర్నర్ నాబార్డ్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు.

6.8.1 నాబార్డ్ యొక్క విధులు (Functions of NABARD)

నాబార్డ్ RBI నుండి దాని అత్యున్నత పాత్రను వారసత్వంగా పొందింది. అనగా ఇది వ్యవసాయ ఋణానికి సంబంధించి RBI చేత మార్గనిర్దేశకం చేయబడిన అన్ని విధులను నిర్వహిస్తోంది.

(i) సమీకృత గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలు, కుటీర మరియు గ్రామీణ పరిశ్రమలు, హస్తకళలు మరియు గ్రామీణ వృత్తులు, చేతివృత్తులు మరియు ఇతర అనుబంధ ఆర్థిక కార్యకలాపాలకు నాబార్డ్ అన్ని రకాల ఉత్పత్తి మరియు పెట్టుబడుల ఋణాల కొరకు రీఫైనాన్సింగ్ సంస్థగా పనిచేస్తుంది.

(ii) RBI ద్వారా ఆమోదించబడ్డ రాష్ట్ర సహకార బ్యాంకులు (SCBs), RRB లు, LDB లు మరియు ఇతర ఆర్థిక సంస్థలకు స్వల్పకాలిక, మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక ఋణాలను అందిస్తుంది.

(iii) సహకార ఋణ సంఘాల వాటా మూలధనానికి సభ్యత్వాన్ని పొందడానికి వీలుగా నాబార్డ్ రాష్ట్ర ప్రభుత్వానికి దీర్ఘకాలిక ఋణాలను (20 సంవత్సరాల వరకు) ఇస్తుంది.

(iv) కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆమోదించబడ్డ ఏదైనా సంస్థకు నాబార్డ్ దీర్ఘకాలిక ఋణాలను ఇస్తుంది లేదా వాటా మూలధనమునకు దోహదం చేస్తుంది లేదా వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధికి సంబంధించిన ఏదైనా సంస్థ యొక్క సెక్యూరిటీల్లో పెట్టుబడి పెడుతుంది.

(v) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యకలాపాలను సమన్వయపరచే బాధ్యత నాబార్ట్‌నకు ఉంది. ప్రణాళికా సంఘము (ప్రస్తుతం నీతి అయోగ్) మరియు ఇతర అఖిల భారత మరియు రాష్ట్ర స్థాయి సంస్థల యొక్క కార్యకలాపాలు, చిన్న తరహా పరిశ్రమలు, గ్రామ మరియు కుటీర పరిశ్రమలు, గ్రామీణ చేతివృత్తులు, చిన్న మరియు వికేంద్రీకృత రంగాల్లోని పరిశ్రమలు మొదలైన వాటి యొక్క అభివృద్ధికి బాధ్యత వహించును.

(vi) RRBs లు సహకార బ్యాంకులను మరియు ప్రాథమిక సహకార సంఘాలను తనిఖీ చేసే బాధ్యత కూడా దీనికి ఉంది.

(vii) వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధిలో పరిశోధనను ప్రోత్సహించడానికి నాబార్డ్ బ్యాంక్ పరిశోధన మరియు అభివృద్ధి నిధిని నిర్వహిస్తుంది.

6.9 భారతీయ రిజర్వు బ్యాంక్ మరియు పారిశ్రామిక విత్తము (Reserve bank of India and industrial finance)



వాణిజ్య బ్యాంకుల నుండి పరిశ్రమలకు ఆర్థిక సహాయములు వచ్చినప్పటికీ, సాధారణముగా ఋణాల మొత్తము మరియు కాలపరిమితి చాలా తక్కువగానే ఉంటుంది. వాణిజ్య బ్యాంకులు స్వల్పకాలికంగా మాత్రమే ఋణాలు ఇస్తాయి. ఎందుకంటే అవి ప్రజల నుండి స్వల్పకాలిక డిపాజిట్లను మాత్రమే పొందగలవు. పరిశ్రమలకు మరింత ఋణాలు ఇవ్వడం అనేది బ్యాంకులు ఇచ్చే మొత్తం ఋణాల్లో ఒక భాగం మాత్రమే.

అందువలన పరిశ్రమలకు దీర్ఘకాలిక ఋణ సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని ప్రోత్సహించడానికి భారతదేశములో సంస్థాగత ఏర్పాటు ఈ క్రింది విధంగా ఉంది.

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 112 10-03-2023 11:21:35

6.9.1 సంస్థాగత స్థాపన (Institutional Set-up)

కేంద్ర సంస్థలు

- భారతదేశ పారిశ్రామిక ద్రవ్య సంస్థ (IFCI)
- భారతదేశ పారిశ్రామిక ఋణ మరియు పెట్టుబడి సంస్థ (ICICI)
- భారతదేశ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (IDBI)

రాష్ట్ర సంస్థలు

- రాష్ట్ర విత్త సంస్థలు (SFCs)
- రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (SIDCs)

6.9.2 అఖిల భారత స్థాయి సంస్థలు (All-India Level Institutions)

1. భారతదేశము యొక్క పారిశ్రామిక ఆర్థిక సంస్థ (IFCI) (Industrial Finance Corporation of India)

పారిశ్రామిక అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించేందుకు ఆర్థిక సంస్థలను ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం. ఇది 1848, జూలై 1న పార్లమెంటు చట్టం ద్వారా స్థాపించబడింది.

i) భారతదేశ రూపాయలలో మరియు విదేశీ కరెన్సీలలో దీర్ఘకాలిక ఋణాలు

ii) సమాన పెట్టుబడులు, ప్రాధాన్యతా పెట్టుబడులు మరియు ఋణ పత్రాలపై సంకల్పిత మూలధనముపై పూచీకత్తును అందించుచున్నది.

iii) సమాన పెట్టుబడులు, ప్రాధాన్యతా పెట్టుబడులు మరియు ఋణ పత్రాలను జారీచేయును.

iv) విదేశాల నుండి దిగుమతి చేసుకొన్న లేదా భారతదేశములో కొనుగోలు చేసే యంత్రాలకు సంబంధించి వాయిదా చెల్లింపులకు హామీ ఇవ్వడం.

v) విదేశీ ద్రవ్యంలో విదేశీ ఆర్థిక సంస్థల నుండి సేకరించిన ఋణాలకు హామీ ఇవ్వడం.

ప్రభుత్వ, ప్రైవేటు లేదా ఉమ్మడి రంగాలలోని ఏవైనా లిమిటెడ్ కంపెనీ ద్వారా లేదా భారతదేశములో అమలు చేయబడ్డ సహకార సంఘం ద్వారా IFCI యొక్క ఆర్థిక సహాయం పొందవచ్చు. ఇది నిర్దిష్ట పారిశ్రామిక కార్యకలాపాల్లో నిమగ్నం కావడానికి క్రొత్త పారిశ్రామిక ప్రాజెక్టుల ఏర్పాటుకు, ఇప్పటికే ఉన్న పరిశ్రమల విస్తరణ, పునరుద్ధరణ, ఆధునీకరణకు కూడా ఆర్థిక సాయం అందుబాటులో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ద్వారా సూచన చేయబడ్డ రాష్ట్రాలు లేదా కేంద్రపాలిత ప్రాంతాల్లో పారిశ్రామికంగా తక్కువ అభివృద్ధి చెందిన జిల్లాల్లో పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి IFCI రాయితీ నిబంధనలపై ఆర్థిక సాయాన్ని అందిస్తుంది.

అ) మార్కెట్లో ఋణ పత్రాల విక్రయం ద్వారా పొందును. ఆ) భారతదేశ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు ఇండియా మరియు కేంద్ర ప్రభుత్వం నుండి ఋణాలు పొందును. ఇ) విదేశీ ఆర్థిక సంస్థల నుండి సురక్షిత ఋణాలను మరియు అంతర్జాతీయ మూలధన మార్కెట్ల నుండి ఋణాలను పొందును.

2. భారతదేశ పారిశ్రామిక ఋణ మరియు మూలధన సంస్థ (Industrial Credit and Investment Corporation of India (ICICI))

ICICI [ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా]



12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 113 10-03-2023 11:21:36

ICICI యొక్క విధులు

- పరిశ్రమలకు సహాయము చేయుట
- విదేశీ మారక ద్రవ్య ఋణాలు అందించడం
- వాణిజ్య విధులు
- ఋణ పత్రములిచ్చుట
- ప్రణాళికలను ప్రోత్సహించుట
- గృహ ఋణాలు
- లీజింగ్ కార్యకలాపాలు

భారత ప్రభుత్వము ప్రపంచ బ్యాంకు మరియు USA ప్రభుత్వం కలిసి నియమించిన ముగ్గురు సభ్యుల కమీషన్ ఇచ్చిన సలహాపై ఉమ్మడి నిల్వ సంస్థగా ఇది 5, జనవరి 1955న ఏర్పాటు చేయబడింది. ఈ సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రపంచ బ్యాంకు నిధులను భారతదేశంలో పరిశ్రమలకు మళ్లించడం మరియు మూలధన మార్కెటును నిర్మించడానికి కూడా సహాయం చేయడం. ప్రారంభంలో ఐసిఐసిఐ యొక్క మూలధనం ప్రైవేట్ సంస్థలు, సంస్థలు మరియు వ్యక్తులచే నిర్వహించబడింది. కానీ ఇప్పుడు, దాని ఈక్విటీ మూలధనంలో చాలా భాగం ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు, ఎల్ఐసి, జిఐసి మరియు దాని అనుబంధ సంస్థలు కలిగి ఉన్నాయి. ఎందుకంటే ఈ ప్రైవేట్ సంస్థ జాతీయము చేయబడినది.

ICICI బ్యాంకు కార్యకలాపాలలో ముఖ్యమైన అంశం పరిశ్రమలకు ఈ సంస్థ ద్వారా మంజూరు చేయబడిన విదేశీ కరెన్సీ రుణాలు. ఇది ప్రారంభమైనప్పటి నుంచి, దాని చెల్లింపులలో దాదాపు 50 శాతం విదేశీ కరెన్సీలలో ఉంది. విదేశీ కరెన్సీల్లో నిధుల సమీకరణకు ఉన్న వెసులుబాటు వల్ల ఇది సాధ్యమవుతుంది. ఇలాంటి నిధులను అధికరించుటకు ప్రపంచ బ్యాంకు అతిపెద్ద ఆధారముగా నిలిచింది. 1973 నుండి విదేశీ కరెన్సీ రుణాల సమీకరణ కోసం అంతర్జాతీయ మూలధన మార్కెట్లలోకి కూడా LIC, GIC అడుగు పెట్టింది.

ICICI యొక్క ఆదాయ వనరులలో ప్రధాన భాగం మూలధన మార్కెట్లో ఋణ పత్రముల ద్వారా పెంచబడుతుంది. ICICI కూడా ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ప్రభుత్వం నుంచి రుణాలు పొందుతుంది. దాని సహాయంలో ప్రధాన భాగం ప్రైవేటు రంగానికి వెళ్తుంది.

3. భారతీయ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (IDBI) (Industrial Development Bank of India)

IDBI BANK

భారతీయ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు

బ్యాంకులతో సహా ఇతర ఆర్థిక సంస్థల కార్యకలాపాలను సమన్వయం చేయడానికి ఒక అత్యున్నత సంస్థను ఏర్పాటు చేయాలనే ప్రాథమిక లక్ష్యంతో ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేయబడింది. 1976 ఫిబ్రవరి వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థగా ఈ బ్యాంకు ఉండేది. ఇది 1976 ఫిబ్రవరి 16 నుండి RBI నుండి తొలగించబడింది మరియు పూర్తిగా భారత ప్రభుత్వ ఆధీనంలో ఉన్న స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థగా ఆవిర్భవించినది.

IDBI యొక్క విధులు (Functions of IDBI): ఐడిబిఐ యొక్క విధులు రెండు విధములుగా ఉంటాయి. (i) ఇతర ఆర్థిక సంస్థలకు సాయం మరియు (ii) పారిశ్రామిక సంస్థలకు నేరుగా సహాయం చేయడం లేదా ఇతర సంస్థల భాగస్వామ్యంతో సాయంచేయడం. IFC, SFC ప్రభుత్వం ద్వారా గుర్తించబడ్డ ఇతర ఆర్థిక సంస్థలు, షెడ్యూల్ బ్యాంకులు మరియు రాష్ట్ర సహకార బ్యాంకుల ద్వారా ఇవ్వబడ్డ పారిశ్రామిక సంస్థలకు సంబంధించిన కాలపరిమితి రుణాలకు సంబంధించి IDBI రీఫైనాన్సును అందిస్తుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 114 10-03-2023 11:21:36

అభివృద్ధి సహాయ నిధిగా పిలిచే ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడం అనేది ఐడిబిఐ యొక్క ప్రత్యేక లక్షణం. తక్కువ రాబడి రేటుతో భారీ పెట్టుబడులు అవసరమైన పరిశ్రమలకు సాయం అందించడానికి ఈ నిధి ఉద్దేశించబడింది. ఇటువంటి పరిశ్రమలు సాధారణ పరిస్థితులలో సహాయం పొందలేకపోవచ్చు. 1982 మార్చిలో EXIM BANK ఏర్పాటు చేయువరకు కూడా ఎగుమతులకు సంబంధించిన ఆర్థిక కార్యకలాపాలను ఐడిబిఐ చేపట్టింది.

6.9.3 రాష్ట్ర స్థాయి సంస్థలు (State Level Institutions)

1. రాష్ట్ర ఆర్థిక సంస్థలు (State Financial Corporation (SFCs))

1951లో భారత ప్రభుత్వం స్టేట్ ఫైనాన్షియల్ కార్పోరేషన్ చట్టం చేసిన తరువాత SFC లు అనేక రాష్ట్రాల్లో ఏర్పాటు చేయబడ్డాయి. SFC లు ప్రధానంగా అయా రాష్ట్రాలలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల యూనిట్ల అభివృద్ధికి ఉద్దేశించినవి. అయితే కొన్ని సందర్భాల్లో ఇది పొరుగు రాష్ట్రాలకు కూడా విస్తరిస్తాయి.



SFC లు చెల్లింపుల మూలధనం మరియు 1 కోటికి మించకుండా ఉండే నిలువలు కలిగిన పారిశ్రామిక యూనిట్లకు రుణాలు మరియు పూచీకత్తు సాయం అందిస్తాయి. SFC ద్వారా పరిశ్రమలకు మంజూరు చేయబడే గరిష్ట మొత్తం ₹60 లక్షలు.

SFC లు తాము మంజూరు చేసిన కాలపరిమితి రుణాలకు సంబందించి రీఫైనాన్స్ కొరకు ఐడిబిఐపై ఆధారపడతాయి. వీటితో పాటు SFC లు RBI నుంచి తాత్కాలిక రుణాలు, ఐడిబిఐ నుంచి రుణాలు, బాండ్ల విక్రయం ద్వారా కూడా రుణాలు తీసుకోవచ్చు.

2. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థలు (SIDCOs) (State Industrial Development Corporations)

పారిశ్రామిక అభివృద్ధి సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసి వాటిని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఈ సంస్థలు కేవలం ఆర్థిక ఏజెన్సీలు మాత్రమే కాదు; ఆయా రాష్ట్రాల పారిశ్రామికీకరణను వేగవంతం చేసే బాధ్యతను నిర్వర్తిస్తాయి.

SIDCO
చిన్న తరహా పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (Small Industrial Development Corporation)

చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థలు పారిశ్రామిక సంబంధిత రుణాల హామీలు మరియు వాటాలు మరియు డిబెంచర్లకు పూచీకత్తు (underwriting) లేదా ప్రత్యక్ష చందాల ద్వారా ఆర్థిక సహాయం అందించును. వీటితో పాటు, సాంకేతిక ఆర్థిక సర్వేలు, ప్రణాళిక గుర్తింపు, సాధ్యాసాధ్య అధ్యయనాల తయారీ, వ్యవస్థాపకుల ఎంపిక మరియు శిక్షణ వంటి వివిధ ప్రచార కార్యక్రమాలను ఇవి చేపట్టెను. ఇలాంటి ప్రాజెక్టులలో ప్రైవేట్ ప్రమోటర్‌తో కలిసి ఉమ్మడి రంగ ప్రాజెక్టులను కూడా ప్రోత్సాహిస్తాయి. సిడ్కో 26 శాతం, ప్రైవేట్ కో-ప్రమోటర్ ఈక్విటీలో 25 శాతం తీసుకుంటుంది. మిగిలినవి పెట్టుబడి పెట్టే అవకాశం ప్రజలకు అందించెను. సిడ్కో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా మరియు క్రొత్త వృద్ధి కేంద్రాలను ప్రారంభించడం ద్వారా పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధిని చేపట్టాయి. సిడ్కో వివిధ రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను కూడా

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 115 10-03-2023 11:21:36

నిర్వహించును. సిడ్కోలకు రీఫైనాన్స్ సదుపాయాలు ఐడిబిఐ రూపంలో లభిస్తాయి. సిడ్కో కూడా బాండ్ల ద్వారా రుణాలు తీసుకొంటాయి మరియు డిపాజిట్లను స్వీకరిస్తాయి.

6.10 ద్రవ్య విధానం (Monetary Policy)


మిల్టన్ ఫ్రైడ్‌మాన్

ద్రవ్య విధానం అనేది ద్రవ్య సరఫరా మరియు వడ్డీ రేటు నిర్వహణ దిశగా కేంద్ర బ్యాంకుచే రూపొందించబడే స్థూల ఆర్థిక విధానం. ఇది ఒక దేశ ప్రభుత్వం ద్వారా ద్రవ్యోల్బణం, వినియోగం, వృద్ధి మరియు ద్రవ్యత్వం వంటి స్థూల ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి ఉపయోగించే డిమాండ్ ఆధారిత ఆర్థిక విధానం. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ద్రవ్య విధానం ప్రాముఖ్యతను సంతరించుకుంది, మిల్టన్ ఫ్రైడ్‌మాన్ "మోనెటరిజం" సిద్ధాంతంతో చేసిన కృషి వలన 1976లో నోబెల్ బహుమతిని పొందినారు. 1930ల గొప్ప మాంద్యం ఫెడరల్ రిజర్వ్ వ్యవస్థ యొక్క ద్రవ్య విధానాల ఫలితంగానేనని ఆయన తన పుస్తకం "మానిటరీ హిస్టరీ అఫ్ ది యునైటెడ్ స్టేట్స్, 1867 – 1960"లో ధైర్యంగా ప్రకటించారు.

6.10.1 ద్రవ్య విధానం : విస్తరణ మరియు సంకోచం (Monetary Policy: Expansionary Vs. Contractionary)

విస్తరణ విధానం ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచేందుకు ద్రవ్య అధికార సాధనాలను ఉపయోగించినప్పుడు చౌక ద్రవ్య విధానం అమలగును. విస్తరణ విధానం స్వల్పకాలిక వడ్డీ రేట్లను సాధారణ రేటు కంటే తక్కువ స్థాయిలో నిర్వహిస్తుంది లేదా ఆర్థిక వ్యవస్థలో మొత్తం డబ్బు సరఫరాను సాధారణం కంటే వేగంగా పెంచుతుంది. తక్కువ ఖర్చుతో కూడిన రుణ వ్యాపారాలను విస్తరించేలా చేస్తుందనే ఆశతో వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా నిరుద్యోగాన్ని ఎదుర్కోవడానికి ఇది సాంప్రదాయకంగా ఉపయోగించబడుతుంది. ఇది మొత్తం డిమాండును పెంచుతుంది. (ఆర్థిక వ్యవస్థలో అన్ని వస్తువులు మరియు సేవలకు మొత్తం డిమాండ్) ఇది స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) వృద్ధి ద్వారా కొలవబడి, స్వల్పకాలిక వృద్ధిని పెంచుతుంది.

సంకోచ ద్రవ్య విధానం ఒక విలువైన ద్రవ్య విధానం. ఇది స్వల్పకాలిక వడ్డీ రేటును సాధారణం కంటే ఎక్కువగా చేయును. లేదా డబ్బు సరఫరా రేటును తగ్గించును. ఇది ఆర్థిక వృద్ధిని తగ్గిస్తుంది తద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గిస్తుంది. సంకోచ ద్రవ్య విధానం నిరుద్యోగ సమస్యను అధికరించి, వినియోగదారులు మరియు ఉత్పత్తిదారుల ఋణ పరపతిని తగ్గించుట ద్వారా ఆర్థిక మాంద్యానికి దారితీయును.

ద్రవ్య విధానం యొక్క రెండు ముఖాలు

ద్రవ్యోల్బణం

ద్రవ్యోల్బణ లక్షణాలు
1. ఋణం పొందుట సులభం
2. వినియోగదారులు ఎక్కువ కొందురు.
3. వ్యాపారము విస్తరించును
4. ఎక్కువ మంది ఉద్యోగం పొందుదురు
5. ప్రజలు ఎక్కువ ఖర్చు చేయుదురు

తిరోగమనం

ద్రవ్యోల్బణ లక్షణాలు
1. ఋణాలు పొందుట కష్టము
2. వినియోగదారులు తక్కువ కొందురు
3. వ్యాపార అభివృద్ధిని వాయిదావేయడం
4. నిరుద్యోగము పెరుగును
5. ఉత్పత్తి తగ్గును.

6.10.2 ద్రవ్య విధానం యొక్క లక్ష్యాలు (Objectives of Monetary Policy)

అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలలో ద్రవ్య విధానం స్థిరీకరణ మరియు సమతుల్యతను

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 116 10-03-2023 11:21:37

కాపాడుకోవాలి. అభివృద్ధి చెందని దేశాల విషయంలో, ఆర్థిక పురోగతికి తగిన పరిస్థితులను సృష్టించడం ద్వారా విస్తరిస్తున్న ఆర్థిక వ్యవస్థ యొక్క అవసరాలను తీర్చడానికి ద్రవ్య విధానం మరింత శక్తివంతంగా ఉండాలి. ఆర్థిక విధానం ఆర్థిక పరివర్తన యొక్క శక్తివంతమైన సాధనంగా ఉంటుందని ఇప్పుడు విస్తృతంగా గుర్తించబడింది.

6.10.3 ద్రవ్య విధానం యొక్క నిర్దిష్ట లక్ష్యాలు (The specific objectives of monetary policy are)



1. ద్రవ్య తటస్థత (Neutrality of Money)

విక్ స్టీడ్, హాయక్ మరియు రాబర్ట్ సన్ వంటి ఆర్థికవేత్తలు తటస్థ ద్రవ్యానికి ప్రధాన ప్రతిపాదకులు. ఆర్థిక అధికారం ఆర్థిక వ్యవస్థలో డబ్బు యొక్క తటస్థతను లక్ష్యంగా చేసుకోవాలి అనే అభిప్రాయాన్ని వారు కలిగి ఉండిరి. ఇది అన్ని ఆర్థిక హెచ్చుతగ్గులకు ద్రవ్య మార్పులు మూల కారణం కావచ్చు. తటస్థవాదుల ప్రకారం, ద్రవ్య మార్పులు దేశ ఆర్థిక వ్యవస్థ యొక్క సరియైన దారికి వక్రీకరణ మరియు అవాంతరాలను కలిగిస్తుంది.

2. మారకం రేటు స్థిరత్వం (Exchange Rate Stability)

మారకపు రేటు స్థిరత్వం ద్రవ్య అధికారం యొక్క సాంప్రదాయ లక్ష్యం. వివిధ దేశాలలో దీని కొరకు బంగారాన్ని ప్రమాణికంగా ఉంచుకొనుటయే ప్రధాన లక్ష్యం. దేశం యొక్క చెల్లింపుల నిల్వలందు అసమానత్వం ఏర్పడినప్పుడు, అది స్వయంచాలక కదలికల ద్వారా సరిదిద్దబడుతుంది. ఇది "బంగారం వచ్చినప్పుడు కరెన్సీ మరియు ఋణమును విస్తరించును, బంగారం బయటకు వెళ్ళేటప్పుడు "ఋణము మరియు కరెన్సీ సంకోచించును" అని ప్రముఖంగా చెప్పబడుచున్నది. ఈ వ్యవస్థ చెల్లింపుల బ్యాలెన్స్‌లోని అసమానత్వమును సరిచేస్తుంది. మరియు మార్పిడి రేటు స్థిరత్వంగా ఉంచబడుతుంది.

మార్పిడి రేట్లలో అస్థిరత ఉంటే, బంగారం బయటకు వెళ్ళడం లేదా లోపలికి రావడం వల్ల చెల్లింపుల బ్యాలెన్స్‌లో ఇది అసమతుల్యతను సృష్టిస్తుంది. అందువల్ల, స్థిరమైన మారకం రేట్లు సమర్థించబడతాయి.

3. ధర స్థిరత్వం (Price Stability)

క్రస్టేవ్ కాసెల్ మరియు కీన్స్ వంటి ఆర్థికవేత్తలు ద్రవ్య విధానం యొక్క ప్రధాన లక్ష్యంగా ధర స్టిరీకరణను సూచించారు. ధరల స్థిరత్వం ద్రవ్య విధానం యొక్క అత్యంత ముఖ్యమైన లక్ష్యం. స్థిరమైన ధరలు ప్రజలలో విశ్వాసాన్ని నింపుతాయి. ఇది వ్యాపార కార్యకలాపాలను ప్రోత్సహిస్తుంది మరియు ఆదాయం మరియు సంపద యొక్క సమాన పంపిణీని నిర్ధారిస్తుంది. పర్యవసానంగా, సమాజంలో శ్రేయస్సు మరియు సంక్షేమం సాధారణ అలలుగా ఉంది.

కానీ ధర స్థిరత్వం అంటే ధర స్థిరత్వం' లేదా ధర స్తబ్ధత 'అవి కాదు. ధరల స్థాయిలో తేలికపాటి పెరుగుదల ఆర్థిక వృద్ధికి ఒక ప్రోత్సాహకతను అందిస్తుంది. ఇది స్థిరమైన ధర యొక్క అన్ని ధర్మాలను పాటించును.

4. పూర్తి ఉపాధి (సంపూర్ణ ఉద్యోగం) (Full Employment)

ప్రపంచ మాంద్యం సమయంలో నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగింది. ఇది సామాజికంగా ప్రమాదకరమైనది, ఆర్థికంగా వ్యర్థమైనది మరియు నైతికంగా అపవిత్రమైనదిగా పరిగణించబడింది. అందువలన, పూర్తి ఉపాధి ద్రవ్య విధానం యొక్క ప్రధాన లక్ష్యంగా పరిగణించబడింది. కీన్స్ యొక్క

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 117 10-03-2023 11:21:37

సాధారణ ఉపాది, వడ్డీ మరియు ద్రవ్య సిద్ధాంతం, 1936లో ప్రచురించడంతో, పూర్తి ఉపాధి లక్ష్యం ద్రవ్య విధానం యొక్క ప్రధాన లక్ష్యంగా పూర్తి మద్దతును పొందింది.

5. ఆర్థిక వృద్ధి (Economic Growth)

ఆర్థిక పెరుగుదల అనేది ఒక దేశం యొక్క నిజమైన తలసరి ఆదాయం దీర్ఘకాలంపాటు పెరుగుతుంది ఇది మొత్తం భౌతిక లేదా వాస్తవ ఉత్పత్తిని పెంచుతుంది, మానవ కోరికలను సంతృప్తి చేయడం కొరకు వస్తువుల ఉత్పత్తిని అధికము చేయుట అగును.

అందువల్ల, ద్రవ్య విధానం మొత్తం డిమాండ్ మరియు మొత్తం ఉత్పత్తి సామర్థ్యం మధ్య సమతుల్యతను కొనసాగించడం ద్వారా స్థిరమైన మరియు నిరంతర ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించాలి. పొదుపు మరియు పెట్టుబడికి అనుకూలమైన పరిస్థితులను సృష్టించాలి. డిమాండ్ మరియు సరఫరా మధ్య సమానత్వాన్ని తీసుకురావడానికి, సరళమైన ద్రవ్య విధానం అనేది అత్యుత్తమ మార్గం అగును.

6. చెల్లింపుల సమతుల్యత (Equilibrium in the Balance of Payments)

చెల్లింపుల సమతుల్యత అనేది గణనీయమైన అభివృద్ధి చెందిన ద్రవ్య విధానం యొక్క మరో లక్ష్యం, ప్రపంచ యుద్ధముల తరువాత ప్రపంచ ద్రవ్యత్వం కంటే మరింత వేగంగా ప్రపంచ వాణిజ్యం వృద్ధి చెందడానికి అంతర్జాతీయ ద్రవ్యత్వ సమస్య కారణం.

చెల్లింపులు సమతుల్యతలో లోటును పెంచడం వల్ల ఇతర లక్ష్యాలను సాధించే ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని తగ్గించాల్సి ఉంటుందని భావించారు. ఫలితంగా, చాలా తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు తమ దిగుమతులను తగ్గించాల్సి ఉంటుంది. ఇది అభివృద్ధి కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అందువల్ల, ద్రవ్య అధికారం చెల్లింపుల సమతుల్యతను నిర్వహించడానికి ప్రయత్నాలు చేస్తుంది.

6.11 బ్యాంకింగ్ రంగంలో ఇటీవల పురోగతి (Recent Advancements in Banking Sector)

6.11.1 ఇ-బ్యాంకింగ్ (E- Banking)

ఇంటర్నెట్ బ్యాంకింగ్ అని కూడా పిలవబడే ఆన్‌లైన్ బ్యాంకింగ్ అనేది ఎలక్ట్రానిక్ పేమెంట్ సిస్టమ్, ఇది బ్యాంకు లేదా ఇతర ఆర్థిక సంస్థ యొక్క వినియోగదారులు ఆర్థిక సంస్థ యొక్క వెబ్‌సైట్ ద్వారా వివిధ రకాల ఆర్థక లావాదేవీలను నిర్వహించడానికి అవకాశం కల్పిస్తుంది. ఆన్‌లైన్ బ్యాంకింగ్ సిస్టమ్ సాదారణంగా బ్యాంకు ద్వారా ఆపరేట్ చేయబడే కోర్ బ్యాంకింగ్ వ్యవస్థను అనుసంధానించి చేయబడుతుంది లేదా ఒక భాగంగా ఉంటుంది. ఇది ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలను చేసుకునే సంప్రదాయ బ్యాంకింగ్ శాఖకు విరుద్ధంగా ఉంటుంది.



నేడు, "వర్చువల్ బ్యాంకులు" లేదా "ప్రత్యక్ష బ్యాంకులు" కేవలం ఇంటర్నెట్ ఉనికిని మాత్రమే కలిగి ఉన్నాయి. సాధారణ బ్యాంకు పద్ధతిలో పోల్చిన పరివర్తనలకు అగు ఖర్చు, కాలము చాలా తక్కువగా ఉన్నది.

6.11.2 RTGS మరియు NEFT (RTGS and NEFT)

బ్యాంకుల మధ్య లావాదేవీలు ఒక బ్యాంకులోని చెల్లింపు ఖాతా నుండి ఏ ఇతర బ్యాంకు శాఖతోనైనా లబ్దిదారుడి ఖాతాకు ఎలక్ట్రానిక్ బదిలీని అనుమతిస్తుంది. అంతర్ బ్యాంక్ బదిలీలో రెండు వ్యవస్థలు ఉన్నాయి – RTGS మరియు NEFT ఈ రెండు వ్యవస్థలు RBI చేత నిర్వహించబడుతుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 118 10-03-2023 11:21:37

NEFT	RTGS
జాతీయ ఎలక్ట్రానిక్ నిల్వ బదిలీ	వాస్తవ కాల స్థూల పరిష్కారం
లావాదేవీలు నెమ్మదిగా బ్యాచ్‌లలో జరుగుతాయి	లావాదేవీలు నిజ సమయంలో వేగంగా జరుగుతాయి
సమయం ఉదయం 800 నుండి 6,30 వరకు (శనివారం మద్యాహ్నం 12:30)	సమయం: ఉదయిం 9:00 నుండి సాయంత్రం వరకు (శనివారం మద్యాహ్నం 1:30)
కనీస పరిమితి లేదు	RTGS బదిలీకి కనీస మొత్తం 2 లక్షలు

NEFT అర్ధగంట బ్యాచ్‌లలో పనిచేస్తుంది. ప్రస్తుతం శనివారాలతో సహా అన్ని పని రోజులలో ఉదయం 8 నుండి సాయంత్రం 7 గంటల వరకు పనిచేయు ఇరవై మూడు పరిష్కారాంశాలు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల, శనివారంతో సహా అన్ని పని రోజులలో ఉదయం 8 నుండి సాయంత్రం 5,30 మధ్య జరిగే లావాదేవీల క్రెడిట్‌ను లబ్ధిదారుడు పొందవచ్చు.

శనివారాలతో సహా పని రోజులలో 6.30 మరియు 7 గంటల బ్యాచ్‌లలో స్థిరపడిన లావాదేవీల కోసం, క్రెడిట్ ఆదే రోజున లేదా తదుపరి పని రోజున ఇవ్వబడుతుంది.

6.11.3 ఆటోమేటెడ్ టెల్లర్ మిషిన్ (ATM (Automated Teller Machine))

1967లో మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టినారు. ఎటిఎంలు బ్యాంకు సాంకేతిక వ్యవస్థను మార్చాయి. ఎటిఎంలలో తదుపరి విప్లవం కాంటాక్ట్ లెస్ చెల్లింపులను కలిగి ఉంటుంది. ఆపిల్ పే లేదా గూగుల్ వాలెట్ వంటివి, త్వరలో మనం స్మార్ట్ ఫోన్‌ను ఉపయోగించి కాంటాక్ట్ లెస్ ఎటిఎం లావాదేవీలను నిర్వహించగలుగుతాము.

కొన్ని ఎటిఎం ఆవిష్కరణలు ఇప్పటికే విదేశాలలో అందుబాటులో ఉన్నాయి. ఉదాహరణకు, బయోమెట్రిక్ ప్రామాణీకరణ ఇప్పటికే భారతదేశంలో ఉపయోగించబడింది మరియు దాని గుర్తింపు ఖతార్ నేషనల్ బ్యాంక్ ఎటిఎంలలో ఉంది. ఈ సాంకేతికతలు ఎటిఎం మోసాల నుండి రక్షించడం ద్వారా మొత్తం బ్యాంక్ భద్రతకు సహాయపడతాయి.



6.11.4 పేటిఎమ్ (Paytm) పేమెంట్స్ బ్యాంక్

2015 ఆగస్టులో పేటీఎమ్ పేమెంట్స్ బ్యాంకును ప్రారంభించేందుకు RBI నుంచి లైసెన్స్ పొందింది. పేటిఎమ్ పేమెంట్స్ బ్యాంక్ ఒక ప్రత్యేక సంస్థ. దీనిలో పేటిఎమ్ వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ 51% వాటాను కలిగి ఉన్నారు. One97 కమ్యూనికేషన్ల సంస్థకు 39% వాటా ఉంది మరియు One97 కమ్యూనికేషన్స్ మరియు శర్మ యొక్క అనుబంధ సంస్థ 10% వాటాను కలిగియుంది.

6.11.5 డెబిట్ కార్డు మరియు క్రెడిట్ కార్డు (Debit card and Credit Card)



12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 119 10-03-2023 11:21:38

డెబిట్ కార్డు అనేది ఒక కార్డు. ఇది కొనుగోలు చేసేటప్పుడు ఖాతాదారుడు తన బ్యాంకు ఖాతా నుంచి డబ్బును ఎలక్ట్రానిక్ పద్ధతిలో బదిలీ చేయడానికి అనుమతిస్తుంది.



క్రెడిట్ కార్డ్ అనేది వినియోగదారులకు (కార్డుదారులకు) జారీ చేసిన చెల్లింపు కార్డు, కార్డు కలిగినవారు కార్డ్ జారీ చేసినవారికి ఇచ్చిన వాగ్దానం ఆధారంగా వస్తువులు మరియు సేవల కోసం లావాదేవీల్లో చెల్లించటానికి వీలు కల్పిస్తుంది. కార్డ్ జారీ చేసేవారు (సాధారణంగా బ్యాంక్) రివాల్వింగ్ ఖాతాను సృష్టించి, కార్డుదారునికి క్రెడిట్ రేఖను మంజూరు చేస్తారు, దీని నుండి కార్డు కలిగినవారు ఒక వ్యాపారికి నగదు చెల్లింపు చేయవచ్చు లేదా ముందస్తుగా డబ్బు తీసుకోవచ్చు. మరో మాటలో చెప్పాలంటే, క్రెడిట్ కార్డులు చెల్లింపు సేవలను క్రెడిట్ పాడిగింపులతో మిళితం చేస్తాయి క్రెడిట్ కార్డ్ పరిశ్రమలో సంక్లిష్ట రుసుము నిర్మాణాలు వినియోగదారుల కొనుగోలు సామర్థ్యాన్ని పరిమితం చేయవచ్చు.

6.11.6 ఇటీవలి సమస్యలు (Recent Issues)

రుణ గ్రహీత 90 రోజుల పాటు వడ్డీ లేదా అసలు చెల్లింపులు చేయడంలో విఫలమైనట్లయితే, రుణాన్ని పనిచేయని ఆస్తి (NPA) గా పరిగణిస్తారు. NPAలు ఆర్థిక సంస్థలకు సమస్యాత్మకమైనవి, ఎందుకంటే అవి ఆదాయం కొరకు వడ్డీ చెల్లింపులపై ఆధారపడతాయి. ప్రస్తుతం NPAలు పరిమాణం 10 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. ఫలితంగా బ్యాంకులకు తగిన మూలధనం ఉండుట లేదు. అందువల్ల ప్రభుత్వం (భారత ప్రభుత్వం) పేదల పన్నును ఉపయోగించి బ్యాంకులకు మూలధనాన్ని అందించాల్సి వస్తుంది. ఇప్పటికే రూ. 2 లక్షల కోట్ల మేర బ్యాంకులకు ఇవ్వడం జరిగింది. 2018 – 19లో భారత ప్రభుత్వం బ్యాంకింగ్ వ్యవస్థలోకి ₹68,000 కోట్లు నింపింది. కావున, NPA లు అంతిమంగా సామాన్య ప్రజల పై ప్రభావం చూపుతాయి.

6.11.7 బ్యాంకుల విలీనం (Merger of Banks)

స్టేట్ బ్యాంక్ గ్రూప్‌లోని మిగిలిన ఐదు అనుబంధ బ్యాంకులను 2017లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయాలని కేంద్ర మంత్రి మండలి నిర్ణయించింది. విలీన బిల్లును పార్లమెంటు ఆమోదించిన తర్వాత అనుబంధ బ్యాంకులు ఉనికిలో లేవు.

ఈ విలీనము తరువాత, 2017 ఏప్రిల్ 1 నుంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) లో ఐదు సహచర బ్యాంకులు, భారతీయ మహిళా బ్యాంక్ భాగస్వాములుగా మారాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రపంచంలోని టాప్ 50 బ్యాంకుల్లో ఒకటిగా నిలిచింది. విలీనమైన ఐదు సహచర బ్యాంకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ అండ్ జైపూర్ (SBBJ), స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (SBH), స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ (SBP), స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా (SBT), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్ కోర్ ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర అనే రెండు సహచర బ్యాంకులు ఇంతకు మునుపే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయబడ్డాయి. విలీనం తర్వాత ఎస్‌బిఐ యొక్క మొత్తం ఖాతాదారుల సంఖ్య 37 కోట్లకు పెరిగింది, ఇది దేశవ్యాప్తంగా 24,000 శాఖలను మరియు సుమారు 60,000 ATM లను కలిగి ఉంది.

6.12 ద్రవ్య మార్కెట్ (Money Market)

స్వల్పకాలిక నిధులను స్వీకరించి, వాటిని ఋణాలుగా అందించు వ్యవస్థను 'మనీ మార్కెట్' అంటారు. స్వల్పకాలిక ఋణాల కొనుగోలు,

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 120 10-03-2023 11:21:39

అమ్మకం మరియు పరివర్తనం చేయు ఆర్థిక సంస్థలను ఇది నిర్వర్తించును. వాణిజ్య బ్యాంకులు, అంగీకార సంస్థలు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ మరియు సెంట్రల్ బ్యాంక్ మొదలగునవి మనీ మార్కెట్లో స్వల్పకాలిక నిధుల అవసరాలను తీర్చగల సంస్థలు.

6.13 మూలధన మార్కెట్ (Capital Market)

క్యాపిటల్ మార్కెట్ అనేది షేర్లు, బాండ్లు మరియు ఇతర దీర్ఘకాలిక పెట్టుబడులను నిర్వహణ చేయడం ద్వారా మూలధనాన్ని పెంపొందించే ఆర్థిక వ్యవస్థలో ఒక భాగం.

బాండ్లు, ఈక్విటీలు, తనఖాలు వంటి పెట్టుబడి సాధనాలను వర్తకం చేసే మార్కెట్‌ను క్యాపిటల్ మార్కెట్ అంటారు.

6.14 నగదు ఉపసంహరణ (Demonetisation)



నగదు ఉపసంహరణ (డిమోనిటైజేషన్) అనేది ఒక కరెన్సీ యూనిట్ యొక్క చట్టబద్ధమైన హోదాను రద్దు చేసే చర్య. జాతీయ కరెన్సీలో మార్పు వచ్చినప్పుడల్లా ఇది జరుగుతుంది. ప్రస్తుత రూపంలో ఉన్న డబ్బు లేదా రూపాయలు చలామణి నుంచి తొలగించబడతాయి, బదులుగా క్రొత్త నాణేలు లేదా నోట్లతో భర్తీ చేయబడతాయి. 8 నవంబర్ 2016 నాడు, భారత ప్రధానమంత్రి శ్రీ. నరేంద్ర మోడీ మహాత్మాగాంధీ సీరిస్‌లోని అన్ని ₹500 మరియు ₹1000 విలువ కలిగిన బ్యాంకు నోట్ల నగదు ఉపసంహరణ (డీమానిటైజేషన్)ను ప్రకటించారు. అయితే, ఆ కరెన్సీల్లో 99 శాతానికి పైగా RBIకి తిరిగి వచ్చాయి.

6.14.1 నగదు ఉపసంహరణ లక్ష్యాలు (Aims of Demonetisation)

1. నల్లధనాన్ని దేశం నుంచి తొలగించడం
2. అవినీతిని ఆపడం.
3. ఉగ్రవాద నిధులను ఆపడం
4. నకిలీ నోట్లను అరికట్టుట

సారాంశము

ఒక దేశం యొక్క అభివృద్ధి ప్రక్రియలో ఆర్థిక రంగం కీలక పాత్ర పోషిస్తోందని బాగా గుర్తించబడింది. ఆర్థిక రంగంలో ఉన్న ఆర్థిక సంస్థలు, ఆర్థిక సాధనాలు మరియు మార్కెట్లు నికర పొదుపుదారుల నుండి నికర రుణగ్రహీతలకు వనరులను బదిలీ చేయడానికి ఒక సాధనంగా పనిచేస్తాయి, అంటే వారు సంపాదించే దానికంటే తక్కువ ఖర్చు చేసే వారి నుండి, సంపాదించే దానికంటే ఎక్కువ ఖర్చు చేసే వారికి అందిస్తారు. ఇప్పటివరకు వివిధ సంస్కరణ చర్యల యొక్క ఫలితం ఆకట్టుకుంది. బ్యాంకులు తమ కార్యాచరణను పునర్నిర్మించడం మరియు పనితీరు ప్రమాణాలను అప్ గ్రేడ్ వేయడం ద్వారా నియంత్రణ సడలింపు మరియు పెరుగుతున్న పోటీ వాతావరణంపై ప్రతిస్పందించాయి. అయితే, 2010వ సంవత్సరంలో ఎన్‌పీఏల వాల్యూమ్‌లు విపరీతంగా పెరిగాయి.

పదకోశము

- **వాణిజ్య బ్యాంకులు (Commercial Banks):** ఇవి వ్యాపారానికి స్వల్పకాలిక రుణాలు ఇచ్చే మరియు నగదును సృష్టించెడి సంస్థలు.
- **రుణ సృష్టి (Credit Creation):** దీని అర్థం రుణాలు మరియు అడ్వాన్స్‌ల గుణకార వృద్ధి,

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 121 10-03-2023 11:21:40

వాణిజ్య బ్యాంకులు ప్రజల నుండి డిపాజిట్లను అందుకుంటాయి మరియు రుణాలు ఇవ్వడానికి ఈ డిపాజిట్లను ఉపయోగిస్తాయి.

- **బ్యాంకేతర నిధుల సంస్థ (Non-Bank Financial Institution) (NBFI):** ఇది పూర్తి బ్యాంకింగ్ అధికారపూరిత అనుమతిలేని లేదా సెంట్రల్ బ్యాంక్ పర్యవేక్షణ లేని ఆర్థిక సంస్థ.
- **కేంద్ర బ్యాంకు (Central Bank):** ఇది ఒక దేశం యొక్క కరెన్సీ, ద్రవ్య సరఫరా మరియు వడ్డీ రేట్లను నిర్వహించే సంస్థ. సెంట్రల్ బ్యాంకులు సాధారణంగా వాణిజ్య బ్యాంకింగ్ వ్యవస్థను పర్యవేక్షిస్తాయి.
- **బ్యాంక్ రేటు (Bank Rate):** ఇది ఒక దేశం యొక్క కేంద్ర బ్యాంక్ మొదటి తరగతి పత్రములను తిరిగి డిస్కౌంట్ చేయడానికి నిర్ణయించిన రేటు.
- **చట్టపరమైన ద్రవ్యత నిష్పత్తి (Statutory Liquidity Ratio) (SLR):** ఇది నగదు, బంగారం లేదా ఆమోదించిన సెక్యూరిటీల రూపంలో బ్యాంకు నిర్వహించాల్సిన మొత్తం నిష్పత్తి.
- **నగదు రిజర్వు నిష్పత్తి (Cash Reserve Ratio) (CRR):** బ్యాంకులు తమ డిపాజిట్లలో కొంత భాగాన్ని RBI వద్ద నగదు రూపంలో నిల్వ ఉంచాలి. దీనిని CRR అంటారు.
- **ద్రవ్య విధానం (Monetary Policy):** ఇది ద్రవ్య సరఫరా మరియు వడ్డీ రేటు నిర్వహణ వైపు సెంట్రల్ బ్యాంక్ నిర్దేశించిన స్థూల-ఆర్థిక విధానం.
- **మూలధన మార్కెట్ (Capital Market):** ఇది ఒక ఆర్థిక మార్కెట్. దీనిలో దీర్ఘకాలిక రుణం లేదా ఈక్విటీ ఆధారిత సెక్యూరిటీలను కొనుగోలు చేసి విక్రయిస్తారు.
- **డీమోనిటైజేషన్ (Demonetisation):** ఇది ఒక దేశ కరెన్సీ యూనిట్‌ను చట్టబద్ధతకు లోబడి ఉపసంహరణగావించెడి చర్య. జాతీయ కరెన్సీలో మార్పు వచ్చినప్పుడల్లా ఇది జరుగుతుంది.

మాదిరి ప్రశ్నలు

భాగము - అ

బహుళ ఎంపిక ప్రశ్నలు

1. బ్యాంకు అనేది ఒక _____

   అ) ఆర్థిక సంస్థ
   అ) కార్పొరేట్
   ఇ) ఒక పరిశ్రమ
   ఈ) సేవా సంస్థలు.

2. వాణిజ్య బ్యాంకు అనేది _____ సేవలను అందించే సంస్థలు.

   అ) డిపాజిట్లను ఆమోదించడం
   ఆ) రుణాలు ఇవ్వడం
   ఇ) అ మరియు ఆ
   ఈ) పైవి ఏవీకావు

3 వాణిజ్య బ్యాంకుల విధులను _____ గా వర్గీకరించారు.

   అ) ప్రాథమిక విధులు
   ఆ) ద్వితీయ విధులు
   ఇ) ఇతర విధులు
   ఈ) అ, ఆ, మరియు ఇ

4. బ్యాంకు క్రెడిట్ అనునది _____

   అ) బ్యాంకు రుణాలు
   ఆ) అడ్వాన్సులు
   ఇ) బ్యాంకు రుణాలు మరియు అడ్వాన్సులు
   ఈ) పుచ్చుకొన్న రుణాలు

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 122 10-03-2023 11:21:40

5. ఋణ సృష్టి అనునది _____

అ) రుణాలు మరియు అడ్వాన్సుల యొక్క గుణకార వృద్ధి

ఆ) ఆదాయం

ఇ) వ్యయం

ఈ) రుణం

6. NBFI _____ ను కలిగిఉండదు.

అ) బ్యాంకింగ్ లైసెన్స్

ఆ) ప్రభుత్వ ఆమోదం

ఇ) ద్రవ్య మార్కెట్ ఆమోదం

ఈ) ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం

7. కేంద్ర బ్యాంకు అనేది ఏ దేశానికైనా _____ ఆధికార సంస్థ.

అ) ద్రవ్య

ఆ) ఆర్థిక

ఇ) వేతనం

ఈ) జాతీయాదాయం

8. భారత ప్రభుత్వానికి బ్యాంకర్‌గా ఎవరు వ్యవహరిస్తారు?

అ) SBI ఆ) NABARD

ఇ) ICICI ఈ) RBI

9. అంతిమ రుణదాత అనేది _____ యొక్క విధులలో ఒకటి.

అ) కేంద్ర బ్యాంక్

ఆ) వాణిజ్య బ్యాంకులు

ఇ) ల్యాండ్ డెవలప్ మెంట్ బ్యాంకులు

ఈ) సహకార బ్యాంకులు

10. బ్యాంక్ రేటు అనగా _____

అ) మొదటి తరగతి సెక్యూరిటీలను తిరిగి డిస్కౌంట్ చేయడం

ఆ) వడ్డీరేటు

ఇ) మారకం రేటు

ఈ) వృద్ధి రేటు

11. రెపో రేటు అనగా _____

అ) వాణిజ్య బ్యాంకులు RBI కి అప్పు ఇవ్వడానికి అంగీకరించిన రేటు

ఆ) RBI వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వడానికి ఒప్పుకున్న రేటు

ఇ) విదేశీ బ్యాంకు యొక్క మారకం రేటు

ఆ) ఆర్థిక వ్యవస్థ యొక్క వృద్ధి రేటు

12. నైతిక ప్రోత్సాహకతను _____ సూచిస్తుంది

అ) ఆప్టిమైజేషన్ (సర్వోత్తమీకరణం)

ఆ) గరిష్టీకరణ

ఇ) ఒప్పించడం

ఈ) కనిష్టం చేయడం

13. ARDC పనిచేయడం ప్రారంభించినది _____

అ) 1963 జూన్ 3

ఆ) 1963 జూలై 3

ఇ) 1963 జూన్ 1

ఈ) 1963 జూలై 1

14. నాబార్డ్ ఏర్పాటు చేయబడింది _____

అ) 1962 జూలై

ఆ) 1972 జూలై

ఇ) 1982 జూలై

ఈ) 1992 జులై

15. EXIM బ్యాంకును ప్రారంభించినది _____

అ) 1982 జూన్

ఆ) 1982 ఏప్రిల్

ఇ) 1982 మే

ఈ) 1982 మార్చి

16. రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్ చట్టమును ఆమోదించినది

అ) భారత ప్రభుత్వం

ఆ) తమిళనాడు ప్రభుత్వం

ఇ) కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వం

ఈ) స్థానిక ప్రభుత్వం.

17. ద్రవ్య విధానమును సూత్రీకరించినది.

అ) సహకార బ్యాంకులు
ఆ) వాణిజ్య బ్యాంకులు
ఇ) కేంద్ర బ్యాంకు
ఈ) విదేశీ బ్యాంకులు

18. ఆన్‌లైన్ బ్యాంకింగ్‌ను _____ అని కూడా అంటారు.

అ) ఈ–బ్యాంకింగ్
ఆ) ఇంటర్నెట్ బ్యాంకింగ్
ఇ) ఆర్ టి జి ఎస్
డి) ఎన్ ఈ ఎఫ్ టి

19. ATM విస్తరణ రూపం

అ) Automated Teller Machine
ఆ) Adjustment Teller Machine
ఇ) Automatic Teller mechanism
ఈ) Any Time Money

20. 2016 లో నగదు ఉపసంహరణ (డీమానిటైజేషన్) చేయబడిన కరెన్సీ నోట్లు

అ) ₹500 మరియు ₹1000
ఆ) ₹1000 మరియు ₹2000
ఇ) ₹200 మరియు ₹500
ఈ) పైన పేర్కొనవన్నీ

సమాధానాలు

1	2	3	4	5	6	7	8	9	10
అ	ఇ	ఈ	ఇ	అ	అ	అ	ఈ	అ	అ
11	**12**	**13**	**14**	**15**	**16**	**17**	**18**	**19**	**20**
ఆ	ఇ	ఈ	ఇ	ఈ	అ	ఇ	ఆ	అ	అ

భాగము – ఆ

క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానం ఇవ్వండి.

21. వాణిజ్య బ్యాంకులను నిర్వచింపుము.

22. ఋణ సృష్టి అంటే ఏమిటి?

23. కేంద్ర బ్యాంకును నిర్వచింపుము.

24, CRR మరియు SLR మధ్య తేడాను తెలుపుము

25. బహిరంగ (Open) మార్కెట్ కార్యకలాపాల యొక్క అర్థం రాయండి.

26. ఋణ పరిమితి (rationing of credit) అంటే ఏమిటి?

27. వ్యవసాయ రుణ విభాగము యొక్క విధులను తెలుపుము.

భాగము – ఇ

క్రింది ప్రశ్నలకు ఒక పేరాలో సమాధానం ఇవ్వండి.

28. వాణిజ్య బ్యాంకుల ద్వారా ఋణాన్ని సృష్టించే యంత్రాంగాన్ని గురించి వ్రాయుము.

29. NBFI పై ఒక జ్ఞాపిక వ్రాయుము.

30. ఋణ నియంత్రణ పద్ధతులను తెలపండి.

31. నాబార్డు యొక్క విధులను తెలుపుము.

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 124 10-03-2023 11:21:40

32. IFCI యొక్క విధులను పేర్కొనండి.

33. ద్రవ్య మార్కెట్ మరియు మూలధన మార్కెట్ మధ్య తేడాలను తెలుపుము.

34. డిమానిటైజేషన్ (నగదు ఉపసంహరణ) యొక్క లక్ష్యాలను పేర్కొనండి.

భాగము – ఈ

క్రింది ప్రశ్నలకు ఒక పేజీలో సమాధానం ఇవ్వండి

35. ఆర్థికాభివృద్ధిలో వాణిజ్య బ్యాంకుల పాత్రను వివరించండి.

36 వాణిజ్య బ్యాంకుల విధులను గురించి వివరించండి.

37 భారతీయ రిజర్వ్ బ్యాంక్ యొక్క విధులను వివరించండి.

38 ద్రవ్య విధానం యొక్క లక్ష్యాలు ఏమిటి? వివరించండి.

కార్యాచరణ

1. సమీపంలోని వాణిజ్య బ్యాంకును సందర్శించాలని, బ్యాంకు కార్యకలాపాలను పరిశీలించాలని విద్యార్థులను కోరాలి. వారి అభ్యసన అనుభవాల గురించి ఒక సంక్షిప్త నివేదికను సమర్పించాలని కూడా వారికి తెలియజేయాలి.
2. 2016 నోట్ల రద్దు ప్రభావం గురించి సామాన్య ప్రజానీకంపై చిన్న సర్వే చేయాలని విద్యార్థులను కోరాలి.

పరిశీలనా గ్రంథాలు

1. Jhingan, M.L. (2011), Monetary Economics, Vrinda publications (P) Ltd, Delhi.
2. Paul, R.R. (2011), Monetary Economics, Kalyani publications, New Delhi.
3. Hajela, T.N. (2009), Money, Banking and Public Finance – Ane books Pvt.Ltd, New Delhi.
4. Sankaran, S. (2010), Money, Banking and International Trade, Margham Publication, Chennai.
5. Sundharam, K.P.M. (2000), Money, Banking and International Trade, Sultan Chand & Sons, New Delhi.

వెబ్‌సైట్లు / e – పుస్తకాలు

1. Ken Hoyle (1982), Money and Banking, https://www.elsevier.com/books/money-and-banking/hoyle/978-0-434-98505-0
2. Robert Wright (2012), Money and Banking, https://open.umn.edu/ opentextbooks/textbooks/money-and-banking

12th_Economics_Telugu_Medium_Chapter_6.indd 125 10-03-2023 11:21:40

అధ్యాయము
7

అంతర్జాతీయ ఆర్థికశాస్త్రము
(International Economics)

"వస్తువుల వ్యాపారం ద్వారా మరియు ఆర్థిక మార్కెట్ల ద్వారా ఆర్థిక వ్యవస్థలు అంతర్జాతీయంగా, అనుసంధానించబడి ఉన్నాయి".

– డోర్న్ బుష్, ఫిషర్ మరియు స్టార్ట్జ్

అభ్యసన లక్ష్యాలు

1. అంతర్జాతీయ వాణిజ్యం యొక్క ప్రాముఖ్యత మరియు విభిన్న సిద్ధాంతాలను వివరించుట.
2. మారకపు రేటు నిర్ణయం, మారకపు రేటులో వైవిధ్యం మరియు చెల్లింపు నిల్వలు గురించి అవగాహన పొందుట.
3. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి మరియు వర్తకము గురించి తెలుసుకొనుట.

7.1 పరిచయము (Introduction)

అంతర్జాతీయ వాణిజ్యం యొక్క సాధారణ సిద్ధాంతం నుండి ఉద్భవించిన అంతర్జాతీయ ఆర్థికశాస్త్రము అనే అంశం కొన్ని ప్రాథమిక ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి రూపొందించబడింది. విదేశీ వాణిజ్యం యొక్క ప్రాముఖ్యత కారణంగా ఈ అంశం మొదట పశ్చిమ ఐరోపాలో ఉద్భవించింది. ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డో, ఎఫ్.డబ్ల్యు. తౌసిగ్, హేబెర్లర్, జె.ఎస్.మిల్ మరియు బేలా బాలస్సా వంటి శాస్త్రీయ ఆర్థికవేత్తల రచనలు అంతర్జాతీయ ఆర్థికశాస్త్రమునకు ఒక నిర్ధిష్ట రూపాన్ని ఇచ్చాయి.


హేబెర్లర్

వస్తువులు మరియు సేవల వాణిజ్యం మాత్రమే కాకుండా మూలధన పెట్టుబడులు, సాంకేతిక బదిలీ, ద్రవ్య మారక రేటు, చెల్లింపు నిల్వలు మరియు సుంకాలు, రక్షణ, స్వేచ్ఛా వాణిజ్యం, పెట్టుబడి మొదలగు అంశాలకు సంబంధించిన సమస్యలను, అంతర్జాతీయ ఆర్థిక లావాదేవీలను మరియు వివిధ దేశాలు అనుసరించే ఆర్థిక మరియు ద్రవ్య విధానాలను అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రం అధ్యయనం చేస్తుంది.

7.2 అంతర్జాతీయ ఆర్థికశాస్త్రము యొక్క అర్థం (Meaning of International Economics)

అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రం అంటే రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాల మధ్య వస్తువులు మరియు సేవం మార్పిడికి సంబంధించిన ఆర్థికశాస్త్ర

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 126 10-03-2023 11:21:36

శాఖ. అందువల్ల ఈ విషయం ప్రధానంగా విదేశీ వాణిజ్యానికి సంబంధించినది.

మరో మాటలో చెప్పాలంటే, అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రం అనేది ఆర్థిక శాస్త్రం యొక్క ప్రత్యేక రంగం. ఇది దేశాల మధ్య గల ఆర్థిక పరస్పరతను తెలియజేస్తుంది. అటువంటి పరస్పర ఆధారిత ప్రభావాలను మరియు దానిని ప్రభావితం చేసే కారకాలను అధ్యయనం చేస్తుంది.

7.3 అంతర్జాతీయ ఆర్థికశాస్త్రము యొక్క విషయాంశము (Subject Matter of International Economics)

అంతర్జాతీయ ఆర్థికము యొక్క విషయాలు ఈ క్రింది భాగాలుగా వర్గీకరించబడినవి.

1. స్వచ్ఛమైన వాణిజ్య సిద్ధాంతం (Pure Theory of Trade)

ఈ భాగం విదేశీ వాణిజ్య కారకాలు, కూర్పు, దిశ మరియు వాణిజ్య పరిమాణం మరియు మార్పిడి రేటు నిబంధనలను నిర్ణయించడం, వాణిజ్య సమతుల్యత మరియు చెల్లింపు నిలువలకు సంబంధించిన సమస్యలను వివరిస్తుంది.

2. విధాన సమస్యలు (Policy Issues)

ఈ భాగములో స్వేచ్ఛా వాణిజ్యం మరియు రక్షణ వాణిజ్యం, మూలధనం మరియు సాంకేతిక ప్రవాహాలను నియంత్రించే పద్ధతులు, పన్నులు వాడకం, రాయితీలు మరియు సరకుల నింపకం (డంపింగ్), మారక నియంత్రణ మరియు మారకం, విదేశీ సహాయం, బాహ్య రుణాలు మరియు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, విదేశీ చెల్లింపుల అసమతుల్యతను సరిదిద్దు చర్యలు మొదలగు అంశములు ఉన్నవి.

3. అంతర్జాతీయ వాణిజ్య విభాగాలు (International Cartels and Trade Blocs)

ఈ భాగం అంతర్జాతీయ వ్యాపార సంస్థలు, సుంక నిర్వహణ సంఘాలు, ద్రవ్య సంఘాలు, వాణిజ్య విభాగాలు, ఆర్థిక సంఘాలు మరియు ఇతర రూపాల్లోని ఆర్థిక సంస్థలను కలిగియున్నది. బహుళజాతి సంస్థలు (MNCs) కార్యాచరణ గురించి కూడా ఇది చర్చిస్తుంది.

4. అంతర్జాతీయ ఆర్థిక మరియు వాణిజ్య నియంత్రణ సంస్థలు (International Financial and Trade Regulatory Institutions)

అంతర్జాతీయ ఆర్థిక లావాదేవీలు మరియు సంబంధాలను ప్రభావితం చేసే IMF, IBRD, WTO మొదలైన ఆర్థిక సంస్థలు కూడా అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రములో ఒక భాగము.

7.4 వాణిజ్యం యొక్క అర్థము (Meaning of Trade)

ఆర్థిక సమైక్యత యొక్క శక్తివంతమైన శక్తులలో వాణిజ్యం ఒకటి. 'వాణిజ్యం' అనగా ప్రజల మధ్య జరిగెడి వస్తువుల మార్పిడి అని అర్థము.

వాణిజ్యం రెండు రకాలు. అవి:

అ) జాతీయ వాణిజ్యం మరియు

ఆ) అంతర్జాతీయ వాణిజ్యం.



7.4.1 జాతీయ వాణిజ్యం (Internal Trade)

ఇది ఒక దేశము యొక్క రాజకీయ మరియు భౌగోళిక సరిహద్దులలోపల వస్తువులు మరియు సేవల మార్పిడిని సూచిస్తుంది. ఇది ఒక

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 127 10-03-2023 11:21:36

దేశములోపలి వాణిజ్యం. దీనిని 'దేశీయ వాణిజ్యం' లేదా 'గృహ వాణిజ్యం' లేదా 'అంతర్–ప్రాంతీయ వాణిజ్యం' అని కూడా అంటారు.

7.4.2 అంతర్జాతీయ వాణిజ్యం (International Trade)

ఇది రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాల మధ్య వస్తువులు మరియు సేవల వాణిజ్యం లేదా మార్పిడిని సూచిస్తుంది. మరోమాటలో చెప్పాలంటే, ఇది వివిధ దేశాల మధ్య వాణిజ్యం లేదా రాజకీయ సరిహద్దుల్లో జరిగే వ్యాపారం. దీనిని 'బాహ్య వాణిజ్యం' లేదా 'విదేశీ వాణిజ్యం' లేదా 'అంతర్–జాతీయ వాణిజ్యం' అని కూడా పిలుస్తారు.

7.4.3 'జాతీయ వాణిజ్యం' మరియు 'అంతర్జాతీయ వాణిజ్యం' మధ్య భేదాలు (Differences between 'Internal Trade' and 'International Trade')

వ. సంఖ్య	జాతీయ వాణిజ్యం	అంతర్జాతీయ వాణిజ్యం
1.	ఒకే దేశములో వివిధ వ్యక్తులు మరియు సంస్థల మధ్య వాణిజ్యం జరుగుతుంది.	వివిధ దేశాలలోని వేర్వేరు వ్యక్తులు మరియు సంస్థల మధ్య వ్యాపారం జరుగుతుంది.
2.	శ్రమ మరియు మూలధనము ఒక ప్రాంతము నుండి మరొక ప్రాంతానికి స్వేచ్ఛగా కదులుతాయి.	శ్రమ మరియు మూలధనం ఒక దేశం నుండి మరొక దేశానికి సులభముగా వెళ్ళవు.
3.	పరిమితులు లేనందున వస్తువులు మరియు సేవల స్వేచ్ఛా ప్రవాహం ఉంటుంది.	సుంకం మరియు కోటా వంటి అనేక పరిమితులు ఉన్నందున, వస్తువులు మరియు సేవలు ఒక దేశము నుండి మరొక దేశానికి సులభముగా వెళ్ళవు.
4.	ఒక సాధారణ కరెన్సీ మాత్రమే ఉంటుంది.	వివిధ కరెన్సీలు ఉంటాయి.
5.	ఒక దేశం యొక్క భౌతిక మరియు భౌగోళిక పరిస్థితులు ఎక్కువ లేదా తక్కువ పోలికను కలిగియుంటాయి.	రెండు దేశాల భౌతిక మరియు భౌగోళిక పరిస్థితులలో తేడాలు ఉంటాయి.
6.	వాణిజ్యం మరియు ఆర్థిక నిబంధనలు ఎక్కువ లేదా తక్కువగా ఒకే విధంగా ఉంటాయి.	వడ్డీ రేటు, వాణిజ్య చట్టాలు వంటి వ్యాపార మరియు ఆర్థిక నిబంధనలు దేశాల మధ్య విభిన్నంగా ఉంటాయి
7.	రాజకీయ అనుబంధాలు, ప్రజల ఆచారాలు, అలవాట్లు మరియు ప్రభుత్వ విధానాలలో తేడా లేదు.	రాజకీయ అనుబంధాలు, అలవాట్లు, ప్రజల ఆచారాలు మరియు ప్రభుత్వ విధానాలలో తేడాలు ఉంటాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 128 10-03-2023 11:21:36

7.5 అంతర్జాతీయ వాణిజ్య సిద్ధాంతాలు (Theories of International Trade)

7.5.1 అంతర్జాతీయ వాణిజ్యం యొక్క శాస్త్రీయ సిద్ధాంతము (The Classical Theory of International Trade)

పరిచయము (Introduction)

ఆడమ్ స్మిత్ (1776) సంపూర్ణ వ్యయ ప్రయోజనం యొక్క సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశాడు. కాని డేవిడ్ రికార్డో ఒక స్పష్టమైన మరియు ఖచ్చితమైన సిద్ధాంతముగా రూపొందించారు. అనగా తులనాత్మక వ్యయ ప్రయోజనం యొక్క సిద్ధాంతం తరువాత దీనిని J. S. మిల్, కైర్నెస్, బాస్టేబుల్, తౌసిగ్ మరియు హేబెర్లర్ వంటి ఆర్థికవేత్తలు మెరుగుపరిచారు. మనం మొదట ఆడమ్ స్మిత్ యొక్క సంపూర్ణ వ్యయ ప్రయోజన సిద్ధాంతాన్ని చర్చిస్తాము.

సాంప్రదాయ వాణిజ్య సిద్ధాంతములు

వర్తకవాదం (16వ శతాబ్దానికి పూర్వం)

- మనము మరియు వారు అను వాణిజ్యాన్ని సూచిస్తుంది.
- ఇతర దేశాల లాభం మన దేశం యొక్క నష్టం

స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతాలు

- సంపూర్ణ ప్రయోజనం (ఆడమ్‌స్మిత్, 1776)
- తులనాత్మక ప్రయోజనం (డేవిడ్ రికార్డో, 1817)
- ఉత్పత్తి యొక్క ప్రత్యేకత మరియు వస్తువుల స్వేచ్ఛా ప్రవాహం అనునవి వాణిజ్య భాగస్వామి యొక్క ఆర్థిక వ్యవస్థలకు ప్రయోజనం చేకూరుస్తుంది.

సంస్కరించబడిన స్వేచ్ఛా వాణిజ్యం Free Trade refined

- కారకం – నిష్పత్తి (హెక్చర్–ఓహ్లిన్, 1919)
- అంతర్జాతీయ ఉత్పత్తి జీవిత చక్రం (రే వెర్నాన్, 1966)

7.5.2 ఆడమ్ స్మిత్ యొక్క సంపూర్ణ వ్యయ ప్రయోజన సిద్ధాంతము (Adam Smith's Theory of Absolute Cost Advantage)

ఆడమ్ స్మిత్ సంపూర్ణ వ్యయ ప్రయోజన పరంగా స్వేచ్ఛా వాణిజ్యం మరియు ప్రత్యేకత ఉన్నప్పుడు అన్ని దేశాలకు ప్రయోజనం చేకూరుతుందని వాదించారు.

సిద్ధాంతము (The Theory)

ఆడమ్‌స్మిత్ ప్రకారం, అంతర్జాతీయ వాణిజ్యం యొక్క ఆధారం సంపూర్ణ వ్యయ ప్రయోజనం. ఒక దేశము ఇతర దేశాల కొరకు సంపూర్ణ వ్యయ ప్రయోజనాలతో ఒక వస్తువును ఉత్పత్తి చేసినప్పుడు రెండు దేశాల మధ్య వాణిజ్యం పరస్పరం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇదేవిధముగా మొదటి దేశము సంపూర్ణ వ్యయ ప్రయోజనముతో మరొక వస్తువును ఉత్పత్తి చేసి దాని నుండి ప్రయోజనం పొందుతుంది.

ప్రమేయాలు (Assumptions)

1. రెండు దేశాలు మరియు రెండు వస్తువులు (2×2 నమూనా) ఉన్నాయి.
2. ఉత్పత్తికి శ్రమ మాత్రమే కారకం.
3. శ్రామిక యూనిట్లు సజాతీయంగా ఉంటాయి.
4. ఒక వస్తువు యొక్క వెల లేదా ధరను దానిని ఉత్పత్తి చేయడానికి అవసరమైన శ్రమ ఆధారంగా కొలుస్తారు.
5. రవాణా ఖర్చు లేదు.

వివరణ (Illustration)

ఈ క్రింది ఉదాహరణ సహాయముతో సంపూర్ణ వ్యయ ప్రయోజన సిద్ధాంతాన్ని వివరించవచ్చు.

సంపూర్ణ వ్యయ ప్రయోజనము

దేశము	ఇండియా	చైనా
గోధుమలు	20	08
వస్త్రములు	06	14

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 129 10-03-2023 11:21:36



పటము 7.1

చైనా కంటే గోధుమల ఉత్పత్తిలో భారతదేశానికి సంపూర్ణ ప్రయోజనం ఉందని, భారతదేశము కంటే వస్త్రాల ఉత్పత్తిలో చైనాకు సంపూర్ణ ప్రయోజనం ఉందని ఉదాహరణ నుండి స్పష్టమైనది. అందువలన, భారతదేశము గోధుమలను అధికముగా ఉత్పత్తి చేసి చైనాకు ఎగుమతి చేయవలెను మరియు చైనా నుండి వస్త్రాలను దిగుమతి చేసుకోవచ్చును. చైనా భారతదేశము నుండి గోధుమలను తీసుకొని వస్త్రములను భారతదేశమునకు విక్రయించును. ఈ విధమైన అంతర్జాతీయ వాణిజ్యము భారతదేశము మరియు చైనా దేశములకు ప్రయోజనకరముగా ఉంటుంది.

7.5.3 రికార్డో యొక్క తులనాత్మక వ్యయ ప్రయోజన సిద్ధాంతం (Ricardo's Theory of Comparative Cost Advantage)

బ్రిటీష్ ఆర్థికవేత్త డేవిడ్ రికార్డో 1817లో 'తులనాత్మక వ్యయ ప్రయోజన సిద్ధాంతం' అనే క్రమమైన సిద్ధాంతాన్ని రూపొందించారు. తరువాత దీనిని J.S మిల్, మార్షల్, తౌసిగ్ మరియు ఇతరులు మెరుగుపరిచారు.

"తులనాత్మక వ్యయ వ్యత్యాసం వాణిజ్యానికి ఆధారం" అని రికార్డో నిరూపించాడు. మరోమాటలో చెప్పాలంటే, సంపూర్ణ వ్యయ వ్యత్యాసం లేకపోయినా, తులనాత్మక వ్యయం వ్యత్యాసం ఉన్నప్పటికీ వాణిజ్యం జరుగుతుంది.

రికార్డో ప్రకారం, ఒక దేశం తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేసినప్పుడు వాణిజ్యం నుండి లాభం పొందవచ్చు. ఒక దేశం రెండు వస్తువులలో సంపూర్ణ ప్రయోజనాన్ని పొందినప్పుడు కూడా, ఆ వస్తువుల ఉత్పత్తి మరియు ఎగుమతుల్లో దేశం ప్రత్యేకత కలిగి ఉంటుంది, ఇవి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. అదేవిధంగా, రెండు వస్తువుల ఉత్పత్తిలో ఒక దేశానికి సంపూర్ణ ప్రతికూలత ఉన్నప్పటికీ, దేశం తక్కువ వస్తువుల ఉత్పత్తి మరియు ఎగుమతిలో ప్రత్యేకత కలిగి ఉంటుంది, దీనిలో తక్కువ ప్రతికూలత ఉంది.

ప్రమేయాలు

1. కేవలం రెండు దేశాలు మరియు రెండు వస్తువులు (2×2 నమూనా) మాత్రమే ఉన్నాయి.
2. ఉత్పత్తి వ్యయం యొక్క ఏకైక అంశం శ్రమ.
3. కార్మికులందరూ సమాన సామర్థ్యం కలిగి ఉంటారు.
4. శ్రమ ఒక దేశములో చలనము కలిగి ఉంటుంది. కానీ దేశాల మధ్య చలనము కలిగి ఉండదు.
5. ఉత్పత్తి స్థిరమైన రాబడి సూత్రానికి లోబడి ఉంటుంది.
6. విదేశీ వాణిజ్యం అన్ని అడ్డంకుల నుండి స్వేచ్ఛగా ఉంటుంది.
7. సాంకేతికతలో (టెక్నాలజీలో) మార్పు లేదు.
8. రవాణా ఖర్చు లేదు
9. పరిపూర్ణ పోటీ
10. పూర్తి ఉపాధి
11. ప్రభుత్వ జోక్యం లేదు.

వివరణ

రికార్డో యొక్క తులనాత్మక వ్యయ సిద్ధాంతాన్ని అమెరికా మరియు భారతదేశంలో వస్త్రం మరియు గోధుమల ఉత్పత్తి వ్యయాల యొక్క ఊహాత్మక ఉదాహరణతో వివరించవచ్చును.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 130 10-03-2023 11:21:36

తులనాత్మక వ్యయ ప్రయోజనం

(ఒక యూనిట్ ఉత్పత్తి చేయడానికి అవసరమైన శ్రమ యూనిట్లు)

దేశము	వస్త్రము	గోధుమలు	దేశీయ మార్పిడి నిష్పత్తి
అమెరికా	100	120	1 బస్తా గోధుమలు = 1.2 మీ వస్త్రం
ఇండియా	90	80	1 బస్తా గోధుమలు = 0.88 మీ వస్త్రం



పటము 7.2

గమనిక: వాలులు సమానము కాదు

వస్త్రం మరియు గోధుమల ఉత్పత్తిలో భారతదేశానికి సంపూర్ణ ప్రయోజనం ఉందని ఉదాహరణ నుండి స్పష్టంగా తెలుస్తుంది. ఏదేమైనా భారతదేశము గోధుమ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలి. దీనిలో భారతదేశము తులనాత్మక వ్యయ ప్రయోజనాన్ని పొందుతుంది. (80/120 < 90/100). అమెరికాకు వస్త్రాలు ఉత్పత్తిలో తులనాత్మక వ్యయ ప్రతికూలత తక్కువ. అందువలన అమెరికా గోధుమలకు బదులుగా వస్త్రాలను భారతదేశానికి ఎగుమతి చేస్తుంది. (ఒక యూనిట్ గోధుమకు బదులుగా 0.88 యూనిట్ల నుండి 1.2 యూనిట్ల వస్త్రం మధ్య ఏదైనా మార్పిడి నిష్పత్తి ఇరుదేశాలకు లాభాలను సూచిస్తుంది) వాణిజ్యంలో భారతదేశము తన 160 కార్మిక యూనిట్లను ఉపయోగించడం ద్వారా 1 యూనిట్ వస్త్రం మరియు 1 యూనిట్ గోధుమలను పొందవచ్చు. వాణిజ్యం లేనప్పుడు, ఈ ప్రయోజనం పొందడానికి, భారతదేశము 170 యూనిట్ల శ్రమను ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ వాణిజ్యం నుండి అమెరికా కూడా లాభపడుతుంది. వాణిజ్యంలో, అమెరికా తన 200 యూనిట్ల శ్రమను తన ఉపయోగించడం ద్వారా 1 యూనిట్ వస్త్రం మరియు ఒక యూనిట్ గోధుమలను పొందవచ్చును. లేకపోతే, అమెరికా 1 యూనిట్ వస్త్రం మరియు 1యూనిట్ గోధుమలను పొందడానికి 220 యూనిట్ల శ్రమను ఉపయోగించాల్సి ఉంటుంది.

విమర్శలు (Criticisms)

1. కార్మిక వ్యయం మొత్తం వ్యయంలో ఒక చిన్న భాగం. అందువలన, కార్మిక వ్యయం ఆధారంగా సిద్ధాంతం అవాస్తవికం.
2. వివిధ దేశాలలోని కార్మికులు సామర్థ్యంలో సమానం కాదు.

7.5.4 అంతర్జాతీయ వాణిజ్యము యొక్క ఆధునిక సిద్ధాంతము (Modern Theory of International Trade)

పరిచయము (Introduction)

అంతర్జాతీయ వాణిజ్యం యొక్క ఆధునిక సిద్ధాంతాన్ని స్వీడన్ ఆర్థికవేత్త ఎలి హెక్చెర్ మరియు అతని విద్యార్థి బెర్టిల్ ఓహ్లిన్ 1919లో అభివృద్ధి చేశారు. ఈ నమూనా యొక్కరికార్డియన్ అంతర్జాతీయ వాణిజ్య సిద్ధాంతంపై ఆధారపడియున్నది. ఈ సిద్ధాంతం అంతర్జాతీయ వాణిజ్యానికి ఆధార కారకాల ఎండోమెంట్లలో వ్యత్యాసం అని చెబుతుంది. దీనిని 'కారక ఎండోమెంట్ సిద్ధాంతము' '**Factor Endowment Theory**'అని పిలుస్తారు.

సిద్ధాంతం (The Theory)

శాస్త్రీయ సిద్ధాంతం విదేశీ వాణిజ్యానికి తులనాత్మక వ్యయ వ్యత్యాసం ఆధారం అని వాదించింది. ఇది కార్మిక కారకంగా మాత్రమే పరిగణించబడుతుంది. అంతర్జాతీయ వాణిజ్యం

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 131 10-03-2023 11:21:36

యొక్క ఆధునిక సిద్ధాంతం అటువంటి తులనాత్మక వ్యయ వ్యత్యాసానికి కారణాలను వివరిస్తుంది. ఈ సిద్ధాంతం తులనాత్మక వ్యయాలలో అంతర్జాతీయ వ్యత్యాసాలను ఆపాదిస్తుంది:

కారకాల ఎండోమెంట్ నమూనా (Factor endowment model)

- హెక్చర్ మరియు ఓహ్లిన్‌చే అభివృద్ధి చేయబడింది.
- సాపేక్ష కారకం సమృద్ధిగా ఉన్న దేశాలు ప్రత్యేకత కలిగి వ్యాపారం చేయవచ్చును.
  - నైపుణ్యం గల శ్రమ సమృద్ధి → ప్రత్యేకత ఎగుమతి → నైపుణ్యంలేని శ్రమ కలిగిన దేశాలు ఉత్పత్తి చేసిన వస్తు సేవలు మార్పిడి.
  - **ఎగుమతులు** సమృద్ధిగా ఉన్న, **కారకములకు సంబంధించినవి.**
  - **దిగుమతులు** కొరతగా ఉన్న కారకమునకు **సంబంధించినవి.**
  - కారకము అధిక స్థాయిని **వహిస్తుంది.**

i) దేశాల మధ్య ఉత్పత్తి కారకాల ఎండోమెంట్లలో వ్యత్యాసము, మరియు

ii) ఉత్పత్తికి అవసరమైన కారకాల నిష్పత్తిలో వ్యత్యాసాలు.

ప్రమేయాలు (Assumptions)

1. రెండు దేశాలు, రెండు వస్తువులు మరియు రెండు అంశాలు ఉన్నాయి. (2×2×2 నమూనా)
2. కారకాలు ఎండోమెంట్లలో దేశాలు విభిన్నంగా ఉంటాయి.
3. కారకాల తీవ్రత పరంగా వస్తువులు వర్గీకరించబడతాయి.
4. దేశాలు ఒకే ఉత్పత్తి సాంకేతికతను ఉపయోగిస్తాయి.
5. దేశాలకు ఒకేవిధముగా గిరాకీ పరిస్థితులు ఉన్నాయి.
6. రెండు దేశాలలో ఉత్పత్తి మరియు కారకాల మార్కెట్లలో ఖచ్చితమైన పోటీ ఉంటుంది.



వివరణ (Explanation)

హెక్చెర్ ఓహ్లిన్ (Heckscher - Ohlin) సిద్ధాంతం

హెక్చెర్ – ఓహ్లిన్ ప్రకారం, "మూలధనం సమృద్ధిగా ఉన్న దేశం అధిక మూలధన–వస్తువులను ఎగుమతి చేస్తుంది. అయితే శ్రామిక శక్తి దేశం అధిక శ్రమతో తయారైన వస్తువులను ఎగుమతి చేస్తుంది". ఇతర కారకాల పరిమాణానికి సంబంధించి ఒక కారకం సమృద్ధిగా ఉన్నదా లేదా లోటుగా ఉన్నదా, అని పరిగణించబడుతుంది. ఇతర దేశాల కంటే మూలధనం యొక్క నిష్పత్తి ఇతర కారకాలతో ఎక్కువగా ఉంటేనే, ఒక దేశాన్ని మూలధన సమృద్ధిగా పరిగణించవచ్చును.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 132 10-03-2023 11:21:36

ఉదాహరణము: (Illustration)

వివరములు	ఇండియా	అమెరికా
శ్రమ సరఫరా	50	24
మూలధన సరఫరా	40	30
మూలధనం–శ్రమల నిష్పత్తి	40/50 = 0.8	30/24 = 1.25

పై ఉదాహరణలో, భారతదేశం సంపూర్ణంగా ఎక్కువ మూలధనాన్ని కలిగి ఉన్నప్పటికీ, అమెరికాకు మరింత మూలధనం ఉంది. ఎందుకంటే భారతదేశంలో మూలధన నిష్పత్తి 0.8. ఇది అమెరికాలో ఉన్న 1.25 కంటే తక్కువ. క్రింది రేఖాచిత్రం ఆధునిక వాణిజ్యం యొక్క సరళిని వివరిస్తుంది.



పరిమితులు (Limitations)

1. ఒక దేశం యొక్క కారకాల ఎండోమెంట్ కాలక్రమేణా మారవచ్చును.
2. ఒకే కారకం యొక్క సామర్థ్యం (శ్రమ) రెండు దేశాలలో వేర్వేరుగా ఉండవచ్చును. ఉదాహరణకు, కార్మికుల సంఖ్య పరంగా అమెరికాకు కార్మికుల కొరత ఉండవచ్చును. కానీ సామర్థ్యం పరంగా, అమెరికా మొత్తం శ్రమ ఎక్కువగా ఉన్న దేశమగును.

7.5.5 శాస్త్రీయ సిద్ధాంతం మరియు ఆధునిక సిద్ధాంతములను పోల్చుట

(Comparison of Classical Theory and Modern Theory)

వ.సంఖ్య	అంతర్జాతీయ వాణిజ్యం యొక్క శాస్త్రీయ సిద్ధాంతము	అంతర్జాతీయ వాణిజ్యం యొక్క ఆధునిక సిద్ధాంతము
1.	శాస్త్రీయ సిద్ధాంతం కార్మిక విలువ సిద్ధాంతం ఆధారంగా అంతర్జాతీయ వాణిజ్యం యొక్క విషయాన్ని వివరిస్తుంది.	ఆధునిక సిద్ధాంతం సాధారణ విలువ సిద్ధాంతం ఆధారంగా అంతర్జాతీయ వాణిజ్యం యొక్క విషయాన్ని వివరిస్తుంది.
2.	ఇది ఒక కారక (శ్రమ) నమూనా అగును.	ఇది బహుళ–కారక (శ్రమ మరియు మూలధనం) నమూనా అగును.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 133 10-03-2023 11:21:36

3.	ఇది రెండు దేశాలలోని కార్మికుల ఉత్పాదక సామర్థ్యంలో గల తులనాత్మక వ్యయాల తేడాలను వివరిస్తుంది.	ఇది రెండు దేశాలలో కారకాల ఎండోమెంట్లలోని తులనాత్మక వ్యయాలలో తేడాలను వివరిస్తుంది.

7.6 అంతర్జాతీయ వాణిజ్యం వలన లాభాలు (Gains from International Trade)

ఒక దేశం తన మిగులు వస్తువులను ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి మరియు దాని కోసం మంచి మార్కెట్‌ను పొందటానికి అంతర్జాతీయ వాణిజ్యం సహాయపడుతుంది. అదేవిధంగా, అంతర్జాతీయ వాణిజ్యం ఎక్కువగా ఉత్పత్తి చేయబడని లేదా ఎక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేయబడు సరుకులను దిగుమతి చేసుకోవడానికి సహాయపడుతుంది. అంతర్జాతీయ వాణిజ్యం యొక్క లాభాలను నాలుగు విధములుగా వర్గీకరించవచ్చును.

I. సమర్థవంతమైన ఉత్పత్తి (Efficient Production)

అంతర్జాతీయ వాణిజ్యంలో పాల్గొనే ప్రతి దేశానికి సంపూర్ణ లేదా తులనాత్మక ప్రయోజనాలు కలిగిన వస్తువుల ఉత్పత్తిలో ప్రత్యేకతను పొందటానికి వీలు కల్పిస్తుంది. క్రింది లాభాలు అంతర్జాతీయ వాణిజ్యం యొక్క ప్రత్యేకతను సూచిస్తుంది.

1. వనరులను బాగా ఉపయోగించుకోవడం.
2. తులనాత్మక ప్రయోజనం ఉన్న వస్తువుల ఉత్పత్తిలో ఏకాగ్రత
3. కాలం ఆదా అగును.
4. ఉత్పత్తి నైపుణ్యాల పరిపూర్ణత.
5. ఉత్పత్తి సాంకేతికతలలో మెరుగుదల.
6. ఉత్పత్తిలో పెరుగుదల.
7. వాణిజ్య దేశాలలో ఉన్నతమైన జీవన ప్రమాణాలు ఉండును.

II. దేశాల మధ్య ధరల సమానత్వము (Equalization of Prices between Countries)

అన్ని వాణిజ్య దేశాలలో ధరలను సమం చేయడానికి అంతర్జాతీయ వాణిజ్యం సహాయపడవచ్చును.

1. వస్తువుల ధరలు దేశాల మధ్య సమానంగా ఉంటాయి. (అయితే, వాస్తవానికి ఇది జరగలేదు).
2. వ్యత్యాసం రవాణా ఖర్చుకు సంబంధించినది మాత్రమే
3. ఉత్పత్తి కారకాల ధరలు కూడా సమానం (అయితే, వాస్తవానికి ఇది జరగలేదు).

III. కొరత పదార్థాల సమాన పంపిణీ (Equitable Distribution of Scarce Materials)

వాణిజ్య దేశాలకు అరుదైన వనరులను సమానంగా పంపిణీ చేయడానికి అంతర్జాతీయ వాణిజ్యం, సహాయపడుతుంది.

IV. అంతర్జాతీయ వాణిజ్యం యొక్క సాధారణ ప్రయోజనాలు (General Advantages of International Trade)

1. ప్రజల వినియోగం కోసం వివిధ రకాల వస్తువుల లభ్యత.
2. ఎక్కువ ఉపాధి అవకాశాల కల్పన.
3. వెనుకబడిన దేశాల పారిశ్రామికీకరణ
4. దేశాల మధ్య సంబంధంలో మెరుగుదల (అయితే, వాస్తవానికి ఇది జరగలేదు).
5. కార్మిక విభజన మరియు వస్తు ఉత్పత్తిలో ప్రత్యేకత.
6. రవాణా సౌకర్యాల విస్తరణ.

7.7 వాణిజ్య నిబంధనలు (Terms of Trade)

అంతర్జాతీయ వాణిజ్యం వలన కలిగే లాభాలు వాణిజ్య నిబంధనలపై ఆధారపడి ఉంటాయి. ఇది ఎగుమతి ధరల నిష్పత్తిని దిగుమతి ధరలకు సూచిస్తుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 134 10-03-2023 11:21:37



7.7.1 అర్థం (Meaning)

ఇది ఒక దేశం యొక్క వస్తువులను మరొక దేశం యొక్క వస్తువుల కోసం మార్పిడి చేసే రేటు. ఇది ఎగుమతి ధరలు మరియు దిగుమతి ధరల మధ్య సంబంధంగా వ్యక్తీకరించబడింది. ఎగుమతుల సగటు ధర దిగుమతుల సగటు ధర కంటే ఎక్కువగా ఉన్నప్పుడు వాణిజ్య నిబంధనలు మెరుగుపడతాయి.

7.7.2 వాణిజ్య నిబంధనల రకాలు (Types of Terms of Trade)

వాణిజ్య నిబంధనల యొక్క విభిన్న భావనలను జెరాల్డ్ M మేయర్ మూడు వర్గాలుగా వర్గీకరించారు:

వస్తువుల మధ్య మార్పిడి నిష్పత్తికి సంబంధించిన వాణిజ్య నిబంధనలు



1. నికర వస్తు మార్పిడి వాణిజ్య నిబంధనలు (Net Barter Terms of Trade)

ఈ భావనను తౌసిగ్ 1927లో అభివృద్ధి చేశారు. ఎగుమతుల ధరలు మరియు దిగుమతుల ధరల మధ్య గల నిష్పత్తిని "నికర వస్తు మార్పిడి వాణిజ్య నిబంధనలు" అని అంటారు. దీనికి వినెర్ 'వస్తు వాణిజ్య నిబంధనలు' అని పేరు పెట్టారు.

ఇది ఇలా వ్యక్తీకరించబడింది.

$$T_n = (P_x / P_m) \times 100$$

ఇక్కడ,

T_n = నికర వస్తు మార్పిడి వాణిజ్య నిబంధనలు
P_x = ఎగుమతి ధరల సూచిక సంఖ్య
P_m = దిగుమతి ధరల సూచిక సంఖ్య

అంతర్జాతీయ వాణిజ్యం నుండి వచ్చే లాభాలను కొలవడానికి ఈ సూత్రము ఉపయోగించబడుతుంది. 'Tn'100 కన్నా ఎక్కువ ఉంటే, అది వాణిజ్యానికి అనుకూలమైన నిబంధనలు. దీనిలో ఒక్క రూపాయి ఎగుమతికి ఒక రూపాయి కంటే అధిక విలువ గల వస్తువులను ఆ దేశం దిగుమతి చేసుకోవచ్చు అని అర్థం.

2. మొత్త వస్తు మార్పిడి వాణిజ్య నిబంధనలు (Gross Barter Terms of Trade)

నికర వాణిజ్య నిబంధనలపై మెరుగుదలగా దీనిని 1927లో తౌసిగ్ అభివృద్ధి చేశాడు. ఇది దిగుమతుల మొత్తం భౌతిక పరిమాణం మరియు ఎగుమతుల మొత్తం భౌతిక పరిమాణం మధ్య గల సంబంధాల సూచిక అగును.

$$T_g = (Q_m / Q_x) \times 100$$

ఇక్కడ, Q_m = దిగుమతి పరిమాణాల సూచిక

Q_x = ఎగుమతి పరిమాణాల సూచిక

ఒక నిర్దిష్ట పరిమాణ ఎగుమతి కోసం, ఒక దేశం ఎక్కువ పరిమాణంలో దిగుమతి చేసుకోవచ్చును, అప్పుడు వాణిజ్య నిబంధనలు అనుకూలంగా ఉన్నాయని చెప్పవచ్చును.

3. ఆదాయ వాణిజ్య నిబంధనలు

ఆదాయ వాణిజ్య నిబంధనలను 1948లో జి.ఎస్.డోరేన్స్ అభివృద్ధి చేశారు. ఇది ఎగుమతుల విలువ యొక్క సూచికను దిగుమతుల ధరల సూచికతో విభజించబడి, నిపుణుల పరిమాణ సూచికతో గుణించబడుతుంది. మరో మాటలో చెప్పాలంటే, ఇది ఒక దేశము యొక్క నికర వస్తు మార్పిడి వాణిజ్య నిబంధనలను ఎగుమతుల పరిమాణముతో గుణించి లెక్కించబడును.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 135 10-03-2023 11:21:37

$$T_y = (P_x / P_m)Q_x$$

ఇక్కడ, P_x = ఎగుమతుల ధరల సూచిక
P_m = దిగుమతుల ధరల సూచిక
Q_x = ఎగుమతుల పరిమాణ సూచిక

7.7.3 ఉత్పాదక వనరుల మధ్య మార్పిడికి సంబంధించిన వాణిజ్య నిబంధనలు (Terms of Trade related to the Interchange between Productive Resources)

1. ఏక కారక వాణిజ్య నిబంధనలు (The Single Factoral Terms of Trade)

వాణిజ్య వస్తువుల నిబంధనలపై మెరుగుదలగా వినెర్ "వాణిజ్య ఏక కారక నిబంధనలు" అనే మరో భావనను రూపొందించారు. ఎగుమతుల ఉత్పత్తిలో దేశం యొక్క కారకాల ఉత్పాదకతలో మార్పుల కోసం సర్దుబాటు చేయబడిన దిగుమతి-ధర సూచికకు, ఎగుమతి-ధర సూచిక యొక్క నిష్పత్తిని ఇది సూచిస్తుంది. ప్రతీకగా, దీనిని ఇలా చెప్పవచ్చును.

$$T_f = (P_x / P_m) F_x$$

ఇక్కడ, T_f అనునది యొక్క ఏక కారక వాణిజ్య నిబంధనల సూచిక. F_x అంటే ఎగుమతుల్లో ఉత్పాదకత (ఇది ఎగుమతి యూనిట్ల ఉపయోగించే ఉత్పత్తి కారకాల పరిమాణం పరంగా ఖర్చు సూచికగా కొలుస్తారు).

2. ద్వి కారక వాణిజ్య నిబంధనలు (Double Factoral Terms of Trade)

వినేర్ "ద్వి కారక వాణిజ్య నిబంధనలు" అనే మరో సూచికను నిర్మించారు. ఇది క్రింది విధముగా వ్యక్తికరించబడినది.

$$T_{ff} = (P_x / P_m) (F_x / F_m)$$

ఇది దేశ ఎగుమతుల్లో ఉత్పాదకతను, అలాగే విదేశీ కారకాల ఉత్పాదకతను పరిగణనలోకి తీసుకుంటుంది. ఇక్కడ, F_m దిగుమతి సూచికను సూచిస్తుంది (ఇది దిగుమతుల యూనిట్‌కు ఉపయోగించే ఉత్పత్తి యొక్క కారకాల పరిమాణం పరంగా ఖర్చు సూచికగా కొలుస్తారు).

7.8 వాణిజ్య ప్రాప్తి మరియు విదేశీ చెల్లింపుల ప్రాప్తి (Balance of Trade Vs Balance of Payments)

వాణిజ్య ప్రాప్తి మరియు చెల్లింపుల ప్రాప్తి అనునవి అంతర్జాతీయ వాణిజ్య విషయంలో రెండు వేర్వేరు అంశాలు.

7.8.1 వాణిజ్య ప్రాప్తి (Balance of Trade) (BOT)

వాణిజ్య ప్రాప్తి (BOT) అనునది ఒక దేశం యొక్క ఎగుమతుల మొత్తం విలువను మరియు దిగుమతుల మొత్తం విలువను సూచిస్తుంది. వస్తువుల ఎగుమతి మరియు దిగుమతి మాత్రమే ఒక దేశం యొక్క వాణిజ్య ప్రాప్తి ప్రకటనలో చేర్చబడ్డాయి. వస్తువుల కదలికలను (వస్తువుల ఎగుమతి మరియు దిగుమతులు) 'కనిపించే వాణిజ్యం' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే దేశాల మధ్య వస్తువుల కదలికను కళ్ళతో చూడవచ్చును మరియు చేతులతో తాకవచ్చును మరియు ఒక దేశం యొక్క సుంక అధికారులు భౌతికంగా ధృవీకరించవచ్చును.



12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 136 10-03-2023 11:21:37

అనుకూల వాణిజ్య ప్రాప్తి (Favourable BOT)

ఒక దేశం యొక్క వస్తువుల ఎగుమతుల మొత్తం విలువ, ఆ దేశం యొక్క వస్తువుల దిగుమతుల మొత్తం విలువను మించినప్పుడు, ఆ దేశానికి అనుకూలమైన వాణిజ్య ప్రాప్తి ఉందని చెబుతారు.

ప్రతికూల వాణిజ్య ప్రాప్తి (Unfavourable BOT)

ఒక దేశం యొక్క వస్తువుల ఎగుమతుల మొత్తం విలువ, ఆ దేశం యొక్క వస్తువుల దిగుమతుల విలువ కంటే తక్కువగా ఉండినచో, ఆ దేశ వాణిజ్యానికి 'ప్రతికూల వాణిజ్య ప్రాప్తి' ఉందని చెబుతారు.

7.8.2 చెల్లింపుల ప్రాప్తి (Balance of Payments) (BOP)

చెల్లింపుల ప్రాప్తి అనేది ఒక నిర్దిష్ట కాలంలో ప్రపంచములోని మిగిలిన దేశాలతో ఒక దేశం యొక్క ఆర్థిక మరియు ఆర్థిక లావాదేవీల క్రమబద్ధమైన నమోదు.



ఒక విదేశం నుండి చెల్లింపు అందుకున్నప్పుడు, అది ఆ దేశానికి ఆదాయ లావాదేవీ (CREDIT) అయితే, చెల్లించిన దేశానికి ఖర్చు లావాదేవీ (DEBIT) అగును. ఆదాయం వైపు ఉన్న ప్రధాన వస్తువులు మరియు సేవల ఎగుమతులు, విదేశాల నుండి బహుమతి రూపంలో పొందిన బదిలీ నిధులు, విదేశీ ఋణాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మరియు బంగారంతో సహా నిల్వ (రిజర్వు) ఆస్తులను అధికారికంగా విదేశాలకు మరియు అంతర్జాతీయ ఏజెన్సీలకు అమ్మడం మొదలగునవి.

ఖర్చు (డెబిట్) వైపు ఉన్న ప్రధాన వస్తువులు వస్తువులు మరియు సేవల దిగుమతులు, విదేశీయులకు చెల్లింపులు, విదేశాలకు ఋణాలు ఇవ్వడం, విదేశాలలో పెట్టుబడులు పెట్టడం మరియు విదేశాలు మరియు అంతర్జాతీయ ఏజెన్సీల నుండి అధికారికంగా నిల్వ (రిజర్వు) ఆస్తులు లేదా బంగారాన్ని కొనుగోలు చేయడం.

7.8.3 చెల్లింపు ప్రాప్తి యొక్క అంశాలు (Components of BOPs)

ఆదాయము (CREDIT) మరియు వ్యయ (DEBIT) అంశాలు ఒక దేశం యొక్క BOP (చెల్లింపు నిలువ) ఖాతాలో నిలువుగా (vertical) చూపబడతాయి. ఇవి మూడు వర్గాలుగా విభజించబడ్డాయి, అవి:

అ) వర్తమాన ఖాతా (Current Account)
ఆ) మూలధన ఖాతా (Capital Account)
ఇ) అధికారిక పరిష్కార ఖాతా లేదా అధికారిక నిల్వ (రిజర్వు) ఆస్తుల ఖాతా (Official settlements account or official reserve assets account.)

అ) వర్తమాన ఖాతా : ఇందులో వస్తువులు మరియు సేవల యొక్క అన్ని అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీలు, అంతర్జాతీయ సేవా లావాదేవీలు (అనగా పర్యాటక, రవాణా మరియు రాయల్టీ ఫీజులు) మరియు అంతర్జాతీయ ఏకపక్ష ద్రవ్య పరివర్తనలు (అనగా బహుమతులు మరియు విదేశీ సహాయం) ఉన్నాయి.

ఆ) మూలధన ఖాతా: ప్రత్యక్ష పెట్టుబడులు మరియు వడ్డీని కలిగి ఉన్న ఆర్థిక సాధనాల కొనుగోళ్లు, వడ్డీ లేని డిమాండ్ డిపాజిట్లు మరియు మూలధన ఖాతా క్రింద బంగారం విలువ క్షీణత వంటి ఆర్థిక లావాదేవీలు ఉన్నాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 137 10-03-2023 11:21:38

ఇ) అధికారిక నిల్వ ఆస్తుల ఖాతా: అధికారిక నిల్వ ఖాతా లావాదేవీలు, వర్తమాన మరియు మూలధన ఖాతాల నుండి ఉత్పన్నమయ్యే అసమతుల్యతలకు అనుగుణంగా ప్రభుత్వాలు మరియు అధికారిక ఏజెన్సీల అంతర్జాతీయ నిల్వలను కలిగి ఉంటాయి.

ఒక దేశం యొక్క అధికారిక నిల్వ ఆస్తులలో దాని బంగారు నిల్వ, దాని పరివర్తనీయ విదేశీ ద్రవ్యం మరియు ప్రత్యేక ద్రవ్యం తీసుకొను హక్కు (SDRs) మరియు అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) లో నికర స్థానం ఉన్నాయి.

చెల్లింపుల ప్రాప్తి (BOP) ఖాతా రేఖా చిత్రము

క్రెడిట్ (రసీదులు) – డెబిట్ (చెల్లింపులు) = నిల్వలు (లోటు (–), మిగులు (+)

లోటు ఉన్నట్లయితే చెల్లింపు > ఆదాయము

7.8.4 చెల్లింపుల ప్రాప్తిలో అసమతుల్యత (Balance of Payments Disequilibrium)

స్వీకరణులు ఆదాయము (R) మరియు చెల్లింపులు (P) సమానంగా ఉన్నప్పుడు BOP సమతుల్యమని చెప్పబడింది. అనగా,

R / P =1.

చెల్లింపుల ప్రాప్తి (B.O.P) అసమతుల్యత

సంభవించినప్పుడు

డిమాండ్ ≠ సరఫరా

చెల్లింపు > ఆదాయము – లోటు



అనుకూల చెల్లింపుల ప్రాప్తి

ఒక దేశము యొక్క విదేశీ రాబడి ఆ దేశ ఖర్చుల కంటే ఎక్కువగా ఉన్నచో దానిని అనుకూలమైన చెల్లింపుల ప్రాప్తిగా చెప్పవచ్చును.

R / P > 1.

ప్రతికూల చెల్లింపుల ప్రాప్తి (Unfavourable BOP)

ఒక దేశము యొక్క విదేశీ రాబడి ఆ దేశ ఖర్చుల కంటే తక్కువగా ఉన్నచో దానిని ప్రతికూలమైన చెల్లింపుల ప్రాప్తిగా చెప్పవచ్చును.

R / P < 1.

7.8.5 చెల్లింపు ప్రాప్తి అసమతుల్యత రకాలు (Types BOP Disequilibrium):

చెల్లింపు ప్రాప్తి అసమతుల్యతలో మూడు ప్రధాన రకాలు ఉన్నవి. అవి:

(a) చక్రీయ అసమతుల్యత (Cyclical Disequilibrium),

(b) లౌకిక అసమతుల్యత (Secular Disequilibrium),

(c) నిర్మాణాత్మక అసమతుల్యత (Structural Disequilibrium).

అ) చక్రీయ అసమతుల్యత: చక్రీయ అసమతుల్యత రెండు కారణాల వలన సంభవిస్తుంది. మొదటిది రెండు దేశాల వ్యాపార చక్రం వేరువేరు దశల ద్వారా వెళ్ళునపుడు, రెండవది, దేశాల మధ్య డిమాండ్ యొక్క స్థితిస్థాపకత వత్యాసం ఉండవచ్చును.

ఆ) లౌకిక అసమతుల్యత: ఆర్థిక వ్యవస్థలో దీర్ఘకాలిక మరియు అధికమైన మార్పుల వలన BOP లో లౌకిక లేదా దీర్ఘకాలిక అసమతుల్యత ఏర్పడుతుంది. ఎందుకంటే ఇది ఒక దశ నుండి మరొక దశకు అభివృద్ధి చెందుతుంది. అభివృద్ధి యొక్క ప్రారంభ దశలో, దేశీయ పెట్టుబడులు దేశీయ పొదుపులను అధిగమించును మరియు దిగుమతులు ఎగుమతులను అధిగమించును. ఇది 1951 నుండి భారతదేశంలో జరుగుచున్నది.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 138 10-03-2023 11:21:38

ఇ) **నిర్మాణాత్మక అసమతుల్యత:** ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులు కూడా చెల్లింపుల ప్రాప్తి అసమతుల్యతకు కారణం కావచ్చును. ఇటువంటి నిర్మాణాత్మక మార్పులలో ప్రత్యామ్నాయ సరఫరా వనరుల అభివృద్ధి, ఉత్తమ ప్రత్యామ్నాయాల అభివృద్ధి, ఉత్పాదక వనరుల క్షీణత లేదా రవాణా మార్గాలలో మార్పులు మరియు ఖర్చులు ఉన్నాయి.

7.8.6 చెల్లింపుల ప్రాప్తి అసమతుల్యతకు కారణాలు (Causes for BoP Disequilibrium)

ఒక దేశం యొక్క చెల్లింపుల ప్రాప్తి అసమతుల్యతకు కారణమైయ్యే ప్రధాన కారణాలు క్రింద పేర్కొనబడినవి.

1. **చక్రీయ హెచ్చుతగ్గులు:** వివిధ దేశాలలో చక్రీయ అసమతుల్యత వాటి చక్రీయ హెచ్చుతగ్గులు, వాటి దశలు మరియు పరిమాణం కారణంగా సంభవిస్తుంది. మాంద్యం సమయంలో ప్రపంచ వాణిజ్యం తగ్గిపోతుంది, అయితే, అభివృద్ధి కాలంలో వాణిజ్యం వృద్ధి చెందుతుంది.

2. **నిర్మాణాత్మక మార్పులు:** అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో భారీ అభివృద్ధి మరియు పెట్టుబడి కార్యక్రమాల ద్వారా తీసుకువచ్చిన నిర్మాణాత్మక మార్పుల వలన నిర్మాణాత్మక అసమతుల్యత ఏర్పడుతుంది. ఇటువంటి ఆర్థిక వ్యవస్థలు వేగవంతమైన పారిశ్రామికీకరణకు కావలసిన మూలధన దిగుమతుల స్వీకరణ ప్రవృత్తిని కలిగి ఉండవచ్చు, అయితే ఎగుమతిని ఆ మేరకు పెంచకపోవచ్చు.

3. **అభివృద్ధి వ్యయం:** వేగవంతమైన ఆర్థికాభివృద్ధి వలన అభివృద్ధి అసమతుల్యత ఏర్పడుతుంది. దీని ఫలితంగా ఆదాయం మరియు ధరలు బాధింపబడును. అభివృద్ధి ప్రారంభ దశలో తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు స్వయం సమృద్ధిగా ఉండవు. ఆదాయం, పొదుపు మరియు పెట్టుబడి చాలా తక్కువగా ఉంటాయి. వస్తువుల దిగుమతి, మూలధనం మరియు సాంకేతిక పరిజ్ఞానం కొరకు అవి అభివృద్ధి చెందిన దేశాలపై ఆధారపడతాయి. ఎగుమతి ప్రాప్తి సామర్థ్యం తక్కువగా మరియు దిగుమతి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తక్కువ ఆభివృద్ధి చెందిన దేశాలు ప్రతికూల చెల్లింపు ప్రాప్తితో బాధపడుతుంటాయి.

4. **అధిక వినియోగ దోరణి:** వినియోగం భారీగా పెరగడం వలన దేశం యొక్క చెల్లింపుల ప్రాప్తి ప్రతికూలంగా ప్రభావితమవుతుంది. ఇది దిగుమతుల అవసరాన్ని పెంచి, ఎగుమతుల సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.

5. **ప్రదర్శన ప్రభావం:** అభివృద్ధి చెందుతున్న దేశాల చెల్లింపుల ప్రాప్తి, నిల్వల లోటు కూడా ప్రదర్శన ప్రభావం వలన సంభవిస్తుంది, ఇది పాశ్చాత్య శైలిని అనుకరించడానికి అభివృద్ధి చెందని దేశాలలోని (UDC) ప్రజలను ప్రభావితం చేస్తుంది. ఇది ప్రతికూల చెల్లింపుల ప్రాప్తికి కారణమయ్యే దిగుమతి ప్రవృత్తిని పెంచుతుంది. అభివృద్ధి చెందిన దేశాలకు ఇది అనుకూలమగును.

6. **ఋణాలు తీసుకోవడం:** అంతర్జాతీయ ఋణాలు మరియు పెట్టుబడి చెల్లింపుల ప్రాప్తి లోటుకు కారణం కావచ్చు. అంతర్జాతీయ ఋణాలు భారీగా ఉన్నప్పుడు, వడ్డీతో ఋణాలను తిరిగి చెల్లించేటప్పుడు దేశం యొక్క చెల్లింపుల ప్రాప్తి ప్రతికూలంగా ఉంటుంది. ఋణ సేవలు చేయడం చాలా భారం. అందుకే అభివృద్ధి చెందని దేశాలు (UDCలు) ఎక్కువ ఋణాలు తీసుకోవలసి వస్తుంది.

7. **సాంకేతిక వెనుకబాటుతనం:** సాంకేతిక వెనుకబాటుతనం కారణంగా, ప్రజలు (భారతీయులు) పరిసరములలో లభించే శక్తిని (సౌరశక్తి) ఉపయోగించుకొనలేరు. ఫలితంగా వారు విదేశాల నుండి భారీ పెట్రోలియం ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటారు. దీని వలన వాణిజ్య లోటు పెరుగుతుంది.

8. **ప్రపంచ రాజకీయాలు:** ధనిక దేశాలు (ఉదా॥ USA) తమ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి మరియు ఉపాధి కల్పించడానికి ఆయుధాలను

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 139 10-03-2023 11:21:38

విక్రయించాల్సిన అవసరం ఉంది. అందువలన, దేశాల మధ్య యుద్ధాలను (ఉదాహరణకు ఇరాన్ మరియు ఇరాక్, పాకిస్తాన్ మరియు భారతదేశం) ప్రోత్సహిస్తాయి. యుద్ధాలను గెలవడానికి, పేద దేశాలు ఆయుధాలను ధనిక దేశాల నుండి కొనుగోలు చేయవలసి వస్తుంది, వారి ఎగుమతి ఆదాయాన్ని ఉపయోగించి వాణిజ్య లోటును సృష్టిస్తుంది. ఆ విధముగా అభివృద్ధి చెందని దేశాలు (UDC లు) ఎప్పటికీ అప్పులలో చిక్కుకుపోతాయి.

7.8.7 చెల్లింపు ప్రాప్తి అసమతుల్యతను సరిచేయు చర్యలు (Measures to Correct BOP Disequilibrium)



చెల్లింపుల ప్రాప్తి అసమతుల్యతను సరిదిద్దడానికి అనేక చర్యలు అందుబాటులో ఉన్నాయి. వాటిని రెండు విస్తృత సమూహాలుగా విభజించారు. అవి: (i) స్వయంచాలక దిద్దుబాటు (ii) ఉద్దేశపూర్వక చర్యలు

I. స్వయంచాలక దిద్దుబాటు (Automatic Correction)

డిమాండు మరియు సరఫరా అనే మార్కెట్ శక్తులు స్వేచ్ఛగా అనుమతించబడితే, సమతుల్యత స్వయంచాలకంగా పునరుద్ధరించబడుతుంది. స్వేచ్ఛా మార్పిడి రేటు వ్యవస్థలో, ధర, వడ్డీ, ఆదాయం మరియు మూలధన ప్రవాహాలు వంటి చరరాశులలో మార్పుల ద్వారా చెల్లింపుల ప్రాప్తి యొక్క స్వయంచాలక దిద్దుబాట్లు జరుగుతాయి.

1. ధర సర్దుబాట్లు (Price Adjustments)

లోటు ఉన్న దేశం నుండి మిగులు దేశానికి విదేశీ మారక ప్రవాహం ఫలితంగా, లోటు ఉన్న దేశంలో డబ్బు సరఫరా తగ్గుతుంది. మిగులు దేశంలో డబ్బు సరఫరాలో పెరుగుదల ఉంటుంది. దీనివలన ధర పెరుగుతుంది. మిగులు దేశం దిగుమతులను ప్రోత్సహించి, ఎగుమతులను నిరుత్సాహపరుస్తుంది. లోటు ఉన్న దేశంలో ధరల పతనం ఎగుమతులను ప్రోత్సహిస్తుంది మరియు దిగుమతులను నిరుత్సాహపరుస్తుంది. ఇది చెల్లింపు ప్రాప్తి సమతుల్యతను పునరుద్ధరించడానికి దారితీస్తుంది.

2. వడ్డీ రేటు సర్దుబాట్లు (Interest Rate Adjustments)

చెల్లింపు ప్రాప్తిలో లోటు లేదా మిగులు ఫలితంగా డబ్బు సరఫరా యొక్క సంకోచం లేదా విస్తరణ వడ్డీ రేట్ల పెరుగుదలకు లేదా పతనానికి దారితీస్తుంది. లోటు ఉన్న దేశంలో వడ్డీ రేటు పెరగడం పెట్టుబడిదారులను విదేశాల నుండి తమ నిధులను ఉపసంహరించుకోవడానికి మరియు వారు స్వదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రోత్సహిస్తుంది. దీనికి విరుద్ధంగా మిగులు దేశంలో జరుగుతుంది.

3. ఆదాయ సర్దుబాట్లు (Income Adjustments)

చెల్లింపుల మిగులు ఉన్న దేశం పెరుగుతున్న ఆదాయాన్ని అనుభవిస్తుంది. ఇది దిగుమతులను పెంచుతుంది, తద్వారా చెల్లింపుల ప్రాప్తిలో సమతుల్యత పునరుద్ధరించబడుతుంది.

4. మూలధన ప్రవాహాలు (Capital Flows)

చెల్లింపుల ప్రాప్తి అసమతుల్యత ఫలితంగా వడ్డీ రేటులో మార్పులు మిగులు దేశాల నుండి లోటు ఉన్న దేశాలకు మూలధన ప్రవాహాన్ని ప్రోత్సహిస్తాయి. ఇవి చెల్లింపు ప్రాప్తి సమతుల్యతను పునరుద్ధరించడానికి సహాయపడతాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 140 10-03-2023 11:21:38



II. ఉద్దేశపూర్వక చర్యలు (Deliberate Measures)

ఉద్దేశపూర్వక చర్యలను విస్తృతంగా మూడు విధములుగా విభజించవచ్చును. (అ) ద్రవ్య సంబంధిత చర్యలు (ఆ) వాణిజ్య చర్యలు మరియు (ఇ) ఇతర చర్యలు.

అ. ద్రవ్య సంబంధిత చర్యలు (Monetary Measures)

1. ద్రవ్య సంకోచం (Monetary Contraction)

అధిక దేశీయ ధరల స్థాయి అధిక దిగుమతులు మరియు తక్కువ ఎగుమతులకు కారణమగును. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి, కేంద్ర ద్రవ్య నియంత్రణ సంస్థ ఋణాలను నియంత్రిస్తుంది. ఫలితంగా, ధరలు తగ్గుతాయి మరియు ఎగుమతులు పెరుగుతాయి. ప్రతికూల చెల్లింపు ప్రాప్తిని సరిచేయడానికి ఇది సహాయపడుతుంది. అయితే, ఋణం నియంత్రించబడితే, పెట్టుబడి తగ్గుతుంది, ఉత్పత్తి తగ్గుతుంది, ధరలు పెరుగుతాయి. 2010లో భారతదేశంలో ప్రభుత్వం మరియు RBI మధ్య గందరగోళానికి ఇది కారణం.

2. విలువ తగ్గింపు (Devaluation)

విలువ తగ్గింపు అంటే మరొక దేశ ద్రవ్యమునకు దేశీయ ద్రవ్యమును మార్పిడి చేసే అధికారిక రేటును ఉద్దేశపూర్వకంగా తగ్గించడం. మరో మాటలో చెప్పాలంటే, విలువ తగ్గింపు అనేది ఇతర ద్రవ్యముల పరంగా ద్రవ్యము యొక్క బాహ్య విలువను తగ్గించడాన్ని సూచిస్తుంది. ఉదాహరణకు, US$, 1 = రూ. 70 అను ద్రవ్య మార్పిడి నిష్పత్తి US$, 1 = రూ. 80 గా భారతీయ ద్రవ్యమును విలువ తగ్గించి మార్పిడి చేయుటను విలువ తగ్గింపు అని చెప్పవచ్చును.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 141 10-03-2023 11:21:38

భారతీయ ద్రవ్య విలువ తగ్గింపు

1947 నుండి భారతీయ రూపాయి విలువ మూడుసార్లు తగ్గించబడింది

1. సెప్టెంబర్ 29, 1949
2. జూన్ 6, 1966
3. జూలై 1, 1991



చెల్లింపుల ప్రాప్తిలో ప్రాథమిక అసమతుల్యత ఉన్న దేశం, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, దిగుమతులను నిరుత్సాహపరిచేందుకు దాని ద్రవ్య విలువను తగ్గించవచ్చును. విలువ తగ్గింపు ఎగుమతులను చౌకగా చేస్తుంది. మరియు దిగుమతులను ఖరీదుగా మార్చును. ఉదాహరణ భారతీయ వస్తువులు విదేశీయులకు చౌకగా, విదేశీ వస్తువులు భారతీయులకు ఖరీదైనవిగా ఉంటాయి.

3. ద్రవ్య మారక నియంత్రణ (Exchange Control)

ద్రవ్య మారక నియంత్రణ అంటే విదేశీ మార్కెట్లో ప్రభుత్వం జోక్యం కల్పించుకోవడం. ఇది ఒక దేశం యొక్క చెల్లింపు నిల్వల ప్రాప్తి నిష్పత్తిని ప్రభావితం చేయడానికి ఉపయోగించే ఒక ప్రత్యేక పద్ధతి. ద్రవ్య మారక నియంత్రణలో, ప్రభుత్వం లేదా కేంద్రీయ బ్యాంకు విదేశీ మారక నిల్వలు మరియు దేశం యొక్క సంపాదనపై పూర్తి నియంత్రణను కలిగి ఉంటుంది. విదేశీ మారక గ్రహీతలు, ఎగుమతిదారుల మాదిరిగా, దేశీయ ద్రవ్యమునకు బదులుగా విదేశీ మారకద్రవ్యాలను ప్రభుత్వానికి / కేంద్ర బ్యాంకుకు అప్పగించాలి. విదేశీ మారక ద్రవ్య వినియోగంపై దాని నియంత్రణ ద్వారా, ప్రభుత్వం దిగుమతులను నియంత్రించవచ్చును. ఇది భారతదేశంలో జరుగుతుందా? దిగుమతుల నియంత్రణ అక్రమ రవాణా వస్తువులను ప్రోత్సహిస్తుంది. భారతీయ విమానాశ్రయాలలో బంగారం అక్రమ రవాణా క్రమం తప్పకుండా జరుగుతుందని మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం తెలుస్తుంది.

III. వాణిజ్య చర్యలు (Trade Measures)

వాణిజ్య చర్యలలో ఎగుమతులను ప్రోత్సహించడానికి మరియు దిగుమతులను తగ్గించడానికి చర్యలు ఉన్నాయి.

1. ఎగుమతి ప్రోత్సాహం (Export Promotion)

ఎగుమతులను ప్రోత్సహించవచ్చు i) ఎగుమతి సుంకాలను తగ్గించడం లేదా రద్దు చేయడం, ii) ఎగుమతి రాయితీని అందించడం, iii) ద్రవ్య, ఆర్థిక, భౌతిక మరియు సంస్థాగత ప్రోత్సాహకాలను ఇవ్వడం ద్వారా ఎగుమతి ఉత్పత్తులను ప్రోత్సహించడం. (అప్పుడు స్థానిక ప్రజలు మరియు దేశీయ పరిశ్రమలు నష్టపోతాయి)

2. దిగుమతి నియంత్రణ (Import Control)

దిగుమతులను నియంత్రించవచ్చు. i)దిగుమతి సుంకాలను పెంచడం, ii) దిగుమతి కోటాల ద్వారా దిగుమతులను పరిమితం చేయడం, iii) కొన్ని ముఖ్యమైన వస్తువులను దిగుమతి చేసుకోవడానికి కావలసిన అనుమతిని పూర్తిగా నిషేధించడం. కాని ఇది అక్రమ రవాణాను ప్రోత్సహిస్తుంది.

IV. ఇతర చర్యలు (Miscellaneous Measures)

పైన పేర్కొన్న చర్యలతో పాటు, చెల్లింపుల ప్రాప్తి స్థానాన్ని మరింత అనుకూలంగా మార్చడానికి సహాయపడే అనేక ఇతర చర్యలు కూడా ఉన్నాయి. i) విదేశీ ఋణాలు, ii) స్వదేశంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం. iii) విదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి పర్యాటకమును అభివృద్ధి చేయుట iv) అంతర్గత చెల్లింపులను పెంచడానికి ప్రోత్సాహకాలను అందించడం మరియు iv) దిగుమతి ప్రత్యామ్నాయం.

7.9 మారకపు రేటు (Exchange Rate)

7.9.1 విదేశీ మారక ద్రవ్యం యొక్క అర్థం (ఫోరెక్స్) (Meaning of Foreign Exchange (FOREX)

ఒక దేశపు కేంద్రీయ బ్యాంకులో నిల్వయుండు విదేశీ ద్రవ్యమునే విదేశీ మారక ద్రవ్యము అని అందురు. దీనిని ఆంగ్ల భాషలో FOREX అను

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 142 10-03-2023 11:21:40

పదముతో సూచిస్తారు. ఒక్కొక్క దేశమునకు ప్రత్యేక కరెన్సీ మరియు నాణెముల విడుదల పద్ధతులు కలవు. వీటిని వివిధ దేశముల యొక్క ద్రవ్యములుగా మార్చుకొను ప్రక్రియలు, విధులు మరియు కార్యాలయ వ్యవస్థలను విదేశీ మారక ద్రవ్య వ్యవస్థ (FOREX system) అని అందురు. ఈ సంస్థ దేశముల మధ్య నియమ నిబందనలతో ద్రవ్య చలామణిని సులభతరం చేయగలదు.

7.9.2 విదేశీ మారక ద్రవ్యము (Definition of FOREX) యొక్క నిర్వచనము

విదేశీ మారక ద్రవ్యము అనేది ఒక దేశ ద్రవ్యమును మరొక దేశ ద్రవ్యముగా మార్చడం లేక ఒక దేశం నుండి మరొక దేశానికి డబ్బును బదిలీ చేసే వ్యవస్థ.

7.9.3 మారకపు రేటు (Rate of Exchange)

మార్కెట్ల లావాదేవీలు మారకపు రేట్ల వద్ద జరుగుతాయి. ఇది దేశీయ ద్రవ్యము యొక్క బాహ్య విలువను సూచించును. అందువలన, మారకపు రేటు అనునది ఒక యూనిట్ విదేశీ ద్రవ్యమునకు స్వదేశీ (భారతీయ) ద్రవ్యములో చెల్లించిన ధర (say ₹ 75) అనిచెప్పవచ్చును. ఇది ఒక అమెరికన్ డాలరుకు సమానము (say 1 US $). దీనిని రెండు విధాలుగా నిర్ధారించవచ్చును:

1. దేశీయ ద్రవ్యము (₹) లోని చాలా యూనిట్లకు ఒక యూనిట్ విదేశీ డబ్బు (1 డాలరు) లేదా
2. ఒక నిర్దిష్ట సంఖ్యలో విదేశీ ద్రవ్యము (USD) నుండి ఒక యూనిట్ దేశీయ డబ్బు (₹1)

ఉదాహరణకి:

1 యుఎస్ డాలర్ = ₹ 70, లేదా

₹ 1 = U.S.1.42 సెంట్లు



మారకపు రేటు

ఒక దేశం యొక్క ద్రవ్యమును మరొక దేశం యొక్క ద్రవ్యమునకు వర్తకం చేసే రేటు



7.9.4 సమతుల్య మారకపు రేటు యొక్క నిర్వచనము (Definition of Equilibrium Exchange Rate)

సమతుల్య మారకపు రేటు ఒక నిర్దిష్ట కాల వ్యవధిలో చెల్లింపుల ప్రాప్తిని సమతుల్యంగా ఉంచుతుంది".

–రాగ్నెర్ నర్క్సే

7.9.5 సమతుల్య మారకపు రేటును నిర్ణయించడం (Determination of Equilibrium Exchange Rate)

విలువ యొక్క సాధారణ సిద్ధాంతానికి అనుగుణంగా విదేశీ మారక మార్కెట్లో సమతుల్య మారకపు రేటు నిర్ణయించబడుతుంది, (అనగా, డిమాండ్ మరియు సరఫరా శక్తుల పరస్పర చర్యల ద్వారా). అందువలన విదేశీ డిమాండ్ మార్కెట్ సరఫరాకు సమానమైన చోట మారకపు రేటు నిర్ణయించబడుతుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 143 10-03-2023 11:21:41



మరియు సరఫరా

పటము 7.3

పై రేఖా చిత్రంలో, Y అక్షం మారకపు రేటును సూచిస్తుంది, అనగా డాలర్ల పరంగా రూపాయి విలువ, X అక్షం విదేశీ డిమాండ్ మరియు సరఫరాను సూచిస్తుంది. E అనునది సమతుల్య బిందువు, ఇక్కడ DD రేఖ SS రేఖను ఖండించును. మారకపు రేటు P_2.

7.9.6 మారకపు రేటు వ్యవస్థ యొక్క రకాలు (Types of Exchange Rate Systems)

విస్తృతంగా, రెండు ప్రధాన మారకపు రేటు వ్యవస్థలు ఉన్నాయి, అవి: (1) స్థిరమైన (లేదా పెగ్డ్) మారకపు రేటు వ్యవస్థ మరియు (2) సౌకర్యవంతమైన (లేదా తేలియాడే) మారకపు రేటు వ్యవస్థ. సౌకర్యవంతమైన మారకపు వ్యవస్థను కొన్ని దేశాలు (భారతదేశముతో సహా) అనుసరించును.

1. స్థిర మారకపు రేట్లు (Fixed Exchange Rates)

స్థిరమైన మారకపు రేటు మారక రేటు (stable exchange rate and pegged exchange rate) వ్యవస్థను అనుసరించే దేశాలు ప్రభుత్వం నిర్ణయించిన విధంగా తమ ద్రవ్యములను నిర్ణీత రేటులో ఉంచడానికి బంగారాన్ని ప్రామాణికంగా తీసుకొని అంగీకరిస్తాయి. ద్రవ్యముల విలువ బంగారం పరిమాణంతో నిర్ణయించబడింది.

2. సరళ మారకపు రేటు (Flexible Exchange Rates)

సరళ మారకపు రేటు (floating exchange rate) వ్యవస్థ ప్రకారం, డిమాండ్ మరియు సరఫరా వంటి మార్కెట్ శక్తులచే బహిరంగ మార్కెట్లో మారకపు రేట్లు స్వేచ్ఛగా నిర్ణయించబడతాయి.

7.9.7 మారకపు రేటు రకాలు (Types of Exchange Rates)

మారకపు రేట్లు అ) నామమాత్ర మారకపు రేటు (ఆ) వాస్తవిక మారకపు రేటు (ఇ) నామమాత్రపు ప్రభావశీల మారకపు రేటు (NEER) మరియు (ఈ) వాస్తవిక ప్రభావశీల మారకపు రేటు (REER)

1 US డాలర్ = ₹ 75, అయితే,

నామమాత్ర మారకపు రేటు = 75/1 = 75

ఇది ద్వైపాక్షిక నామమాత్ర మారకపు రేటు.

$$\text{వాస్తవిక మారకపు రేటు} = \frac{eP_f}{P}$$

ఇక్కడ, P = భారతదేశంలో ధర స్థాయిలు

P_f = విదేశాలలో ధర స్థాయిలు (US)

e = నామమాత్ర మారకపు రేటు.

ఒక కలం వెల భారతదేశంలో ₹ 50 మరియు దాని ధర US లో 5 USD,

వాస్తవ మారకపు రేటు = $\frac{75x5}{50} = 7.5$

వాస్తవ మారకపు రేటు 1కి సమానం అయితే, కరెన్సీలు కొనుగోలు శక్తి సమానత్వం వద్ద ఉంటాయి.

US లో కలం ధర 0.66 USD, అప్పుడు నిజమైన మారకపు రేటు = $\frac{0.66x75}{50} \cong 1$

అప్పుడు USD మరియు భారత రూపాయి కొనుగోలు శక్తి సమానత్వం వద్ద ఉన్నాయని చెప్పవచ్చును.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 144 10-03-2023 11:21:41

7.9.8. మారకపు రేట్లను నిర్ణయించు కారకాలు (Determinants of Exchange Rates)

మారకపు రేట్లు అనేక కారకాల ద్వారా నిర్ణయించబడతాయి. ఇవి రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధానికి సంబంధించినవి.

మారకపు రేటును నిర్ణయించే కారకాలు:



1. ద్రవ్యోల్బణంలో వ్యత్యాసాలు (Differentials in Inflation)

ద్రవ్యోల్బణం మరియు మారకపు రేట్లు విలోమ సంబంధం కలిగి ఉంటాయి. స్థిరమైన తక్కువ ద్రవ్యోల్బణ రేటు ఉన్న దేశం పెరుగుతున్న ద్రవ్య విలువను ప్రదర్శిస్తుంది, ఎందుకంటే ఇతర ద్రవ్యాలతో పోలిస్తే దాని కొనుగోలు శక్తి పెరుగుతుంది.

2. వడ్డీ రేట్లలో తేడాలు (Differentials in Interest Rates)

వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణం మరియు మారకపు రేట్ల మధ్య అధిక సహసంబంధం ఉంటుంది. వడ్డీ రేట్లను మార్చడం ద్వారా ద్రవ్యోల్బణం మరియు మారకపు రేట్లపై కేంద్ర బ్యాంకులు ప్రభావం చూపుతాయి. అధిక వడ్డీ రేట్లు విదేశీ మూలధనాన్ని ఆకర్షించడం ద్వారా మారకపు రేటు పెరగడానికి కారణమవుతాయి. తక్కువ వడ్డీరేట్లు వలన విదేశీ పెట్టుబడులు తగ్గి, మారకపు రేటు తగ్గడానికి కారణమగుచున్నది.

3. వర్తమాన ఖాతా లోటులు (Current Account Deficits)

వర్తమాన ఖాతా లోటు ఆదాయం కంటే ఎక్కువ చెల్లింపులను సూచిస్తుంది. లోటును తీర్చడానికి విదేశీ వనరుల నుండి మూలధనాన్ని తీసుకోవటానికి మొగ్గు చూపుతుంది. విదేశీ ద్రవ్యమునకు అధిక డిమాండ్ వలన దేశం యొక్క మారకపు రేటును తగ్గిస్తుంది.

4. ప్రభుత్వ ఋణాలు (Public Debt)

భారీ ప్రభుత్వ రుణాలు విదేశీ పెట్టుబడిదారులను తరిమివేస్తున్నాయి. ఎందుకంటే ఇది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. ఫలితంగా, మారకపు రేటు తక్కువగా ఉంటుంది.

5. వాణిజ్య నిబంధనలు (Terms of Trade)

ఒక దేశం యొక్క వాణిజ్య నిబంధనలు కూడా మారకపు రేటును నిర్ణయిస్తాయి. ఒక దేశం యొక్క ఎగుమతుల ధర దాని దిగుమతుల ధర కంటే ఎక్కువగా ఉన్నచో, దాని వాణిజ్య నిబంధనలు మెరుగుపడతాయి. వాణిజ్యానికి అనుకూలమైన నిబంధనలు దేశం యొక్క ఎగుమతులకు ఎక్కువ డిమాండను సృష్టిస్తాయి. తద్వారా చెల్లింపు ప్రాప్తి అనుకూలంగా మారుతుంది.

6. రాజకీయ మరియు ఆర్థిక స్థిరత్వం (Political and Economic Stability)

ఒక దేశం యొక్క రాజకీయ వాతావరణం స్థిరంగా ఉంటే మరియు ఆర్థిక పనితీరు బాగుంటే, ఎక్కువ విదేశీ మూలధనాన్ని ఆకర్షించడం ద్వారా దాని ద్రవ్య విలువ పెరుగును.

7. ఆర్థిక తిరోగమనము (Recession)

మాంద్యం దశలో వడ్డీ రేట్లు తక్కువగా ఉంటాయి. ఇది విదేశీ మూలధనం యొక్క ప్రవాహాన్ని

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 145 10-03-2023 11:21:41

తగ్గిస్తుంది. తత్ఫలితంగా, ఇతర ద్రవ్యములకు వ్యతిరేకంగా ద్రవ్య విలువ తగ్గుతుంది, తద్వారా మారకపు రేటు తగ్గుతుంది.

8. ప్రోత్సాహక వ్యాపారము (Speculation)

ఒక దేశం యొక్క ద్రవ్య విలువ పెరుగుతుందని భావిస్తే సమీప భవిష్యత్తులో లాభం పొందడానికి పెట్టుబడిదారులు ఆ ద్రవ్యములో ఎక్కువ పెట్టుబడులు ఉంచుతారు. ఇది మారకపు రేటును పెంచుతుంది. పై అంశాలతో పాటు, ప్రపంచ రాజకీయాల్లో సాపేక్ష ఆధిపత్యం మరియు ఇతర దేశాలపై ఆర్థిక ఆంక్షలను ప్రకటించే శక్తి కూడా మారకపు రేట్లను నిర్ణయిస్తాయి.

7.10 విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మరియు వాణిజ్యం (Foreign Direct Investment (FDI) and Trade)

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో FDI ఒక ముఖ్యమైన అంశం. విదేశీ వాణిజ్యం, FDI లు దగ్గరి సంబంధం కలిగి ఉన్నాయి. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో, స్థావర పెంపకముతో సహా సహజ వనరుల రంగంలో FDI వాణిజ్య పరిమాణాన్ని పెంచుతుంది. విదేశీ వాణిజ్యాన్ని ప్రత్యామ్నాయం చేయడానికి FDI ద్వారా విదేశీ ఉత్పత్తి ఉపయోగపడుతుంది. వాణిజ్య మరియు ప్రాంతీయ సమైక్యత పథకాల ద్వారా వచ్చే ఆదాయం కూడా FDI ను ప్రభావితం చేస్తుంది.

మూలధన వస్తువులు, సాంకేతిక పరిజ్ఞానం, ముడి పదార్థాలు మరియు ఇతర ఉత్పాదన మరియు అరుదైన వినియోగ వస్తువులు వంటి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి అవసరమైన దిగుమతులను సులభతరం చేయడం ద్వారా ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి FDI సహాయపడుతుంది.

ఒక పెట్టుబడి విదేశీ పెట్టుబడిగా మార్పుచెందు సందర్భం



ఒక దేశ (స్వదేశీ) పౌరులు మరియు ప్రభుత్వం మరొక దేశం (ఆతిథ్య దేశం) యొక్క పరిశ్రమలలో చేసిన పెట్టుబడి

ఒక దేశం యొక్క ఎగుమతి ఆదాయాలు దిగుమతుల కోసం ఆర్థికంగా సరిపోనప్పుడు, ఆ వాణిజ్య లోటును భర్తీచేయడానికి FDI అవసరం కావచ్చును.

విదేశీ మారకం కొరత, ఉపాధి కల్పించాలనే కోరిక, ఆర్థికాభివృద్ధి యొక్క వేగం వంటి అంశాలుFDI ని ప్రోత్సహిస్తాయి. చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలు దిగుమతుల కంటే విదేశీ పెట్టుబడులను ఎక్కువగా ఇష్టపడతాయి. ఏదేమైనా, ఆర్థిక వ్యవస్థ యొక్క వివిధ విభాగాలపై (భారతదేశం) FDI యొక్క నిజమైన ప్రభావానికి భిన్నంగా ఉండవచ్చు. ఇది కొంతమందికి ఒక వరం మరియు ఇతరులకు శాపంగా ఉంటుంది. IMF మరియు ప్రపంచ బ్యాంక్ విధానముల (FUND – BANK POLICIES) ద్వారా ఉత్పత్తి చేయబడిన USD కోసం ఎక్కువ డిమాండ్, దాని విలువను నిరంతరం పొందటానికి సహాయపడుతుంది. ప్రపంచ బ్యాంక్ యొక్క రహస్య కార్యక్రమ పట్టికలో ఇది ఒకటి.

7.10.1 యొక్క అర్థం (Meaning of FDI)

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అనగా ఇతర దేశాలలో పెట్టుబడి పెట్టిన సంస్థ నిర్వహణను తన ఆధీనంలో ఉంచుకొనుట. ఇది ఒక విదేశంలో ఒక

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 146 10-03-2023 11:21:42

బహుళజాతి సంస్థ చేసిన పెట్టుబడికి అనుగుణంగా ఉంటుంది. ఇది విధులకులోనై FDI పెట్టుబడికి భిన్నంగా ఉంటుంది, ఇది ప్రధానంగా స్వల్పకాలిక లాభంతో ప్రేరేపించబడుతుంది మరియు ఇది నిర్వహణ నియంత్రణను కోరుకోదు.

విదేశీ నిధులకు లోబడి పెట్టుబడి (Foreign Portfolio Investment) (FPI) విదేశీయులు ఒక దేశం యొక్క బ్యాంకులో డబ్బు డిపాజిట్‌చేయడం లేదా స్టాక్ మరియు బాండ్ మార్కెట్లలో వాటాలు కొనుగోలు చేయడం, కొన్నిసార్లు విదేశీ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టుటను విదేశీ నిధులతో కూడిన పెట్టుబడి అంటారు. FPI అనేది BOP యొక్క మూలధన ఖాతాలో ఒక భాగం.

7.10.2 FDI యొక్క లక్ష్యాలు (Objectives of FDI)

FDI క్రింది లక్ష్యాలను కలిగి ఉంటుంది.

1. అమ్మకాల విస్తరణ
2. వనరుల సముపార్జన
3. వైవిధ్యీకరణ
4. పోటీ ప్రమాదాన్ని తగ్గించడం.

విదేశీ సంస్థాగత పెట్టుబడి (FII) అనునది హెడ్జ్ ఫండ్స్, బీమా సంస్థలు, పెన్షన్ ఫండ్స్ మరియు మ్యూచువల్ ఫండ్లలో ఉంచే విదేశీ పెట్టుబడి అగును. భారతదేశ ఆర్థిక రంగంలో విదేశీ సంస్థాగత పెట్టుబడి అనేది ఒక సాధారణ పదం. ఉదాహరణకు అమెరికా (USA) మ్యూచువల్ ఫండ్ భారతదేశానికి చెందిన సంస్థలో పెట్టుబడి పెట్టవచ్చును.

7.10.3 విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి యొక్క ప్రయోజనాలు (Advantages of FDI)

విదేశీ పెట్టుబడులు ఎక్కువగా ప్రత్యక్ష పెట్టుబడి రూపంలో ఉంటాయి. అందువలన, వీటిని మనం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులుగా వ్యవహరిస్తాము. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల యొక్క ముఖ్యమైన ప్రయోజనాలు క్రింద ఇవ్వబడినవి:

1. పెట్టుబడి స్థాయిని పెంచడానికి, తద్వారా ఆతిథ్య దేశంలో ఆదాయం మరియు ఉపాధిని పెంచడానికి FDI సహాయపడుతుంది.
2. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు గ్రహీత దేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడానికి దోహదపడతాయి.
3. విదేశీ సంస్థల లాభాలకు పన్ను విధించినప్పుడు లేదా రాయితీ ఒప్పందాల నుండి రాయల్టీలు పొందినప్పుడు FDI ఆతిథ్య దేశ ప్రభుత్వానికి ఆదాయాన్ని తెస్తుంది.
4. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నుండి వచ్చే లాభంలో కొంత భాగాన్ని సంబంధిత పరిశ్రమల విస్తరణ, ఆధునీకరణ లేదా అభివృద్ధికి తిరిగి వినియోగిస్తారు.
5. ఇది వృత్తి నిర్వహణ, నూతన నిర్వహణ పద్ధతుల ద్వారా గ్రహీత దేశంలో నిర్వాహక విప్లవాన్ని రేకెత్తిస్తుంది.
6. విదేశీ మూలధనం దేశ ఎగుమతులను పెంచడానికి మరియు దిగుమతి అవసరాలను తగ్గించడానికి వీలు కల్పిస్తుంది. తద్వారా చెల్లింపుల ప్రాప్తి అసమతుల్యత తగ్గుతుంది.
7. విదేశీ పెట్టుబడులు పోటీని పెంచడానికి మరియు దేశీయ గుత్తాధిపత్యాలను విచ్ఛిన్నం చేయడానికి కూడా సహాయపడతాయి.
8. విదేశీ పెట్టుబడుల నుండి వచ్చే మూలధనం, రాబడి కంటే గ్రహీత దేశంలో FDI ఉత్పత్తికి ఎక్కువ విలువను సాధించినచో, విదేశీ పెట్టుబడులపై వచ్చే ప్రైవేట్ రాబడి కంటే సామాజిక రాబడి ఎక్కువగా ఉంటుంది.
9. మూలధనం మరియు విదేశీ మారక ద్రవ్యాలను తీసుకురావడం ద్వారా జాతీయ ఆర్థిక అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడానికి అనుగుణంగా పొదుపు

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 147 10-03-2023 11:21:42

అంతరాన్ని మరియు విదేశీ మారకద్రవ్య అంతరాన్ని పూరించడానికి FDI సహాయపడుతుంది.

10. విదేశీ పెట్టుబడులు విదేశీ సంస్థల సహకారంతో అనుబంధ పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టడానికి దేశీయ సంస్థను ప్రేరేపిస్తాయి.

11. అభివృద్ధి చెందుతున్న దేశంలోకి FDI ప్రవహించడం కూడా దాని వ్యవస్థాపకులను ఇతర అభివృద్ధి చెందని దేశాలు (LDC)లలో పెట్టుబడులు పెట్టడానికి ప్రోత్సహిస్తుంది. భారతదేశంలోని సంస్థలు నేపాల్, ఉగాండా, ఇథియోపియా, కెన్యా మరియు ఇతర LDC లలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాయి. అవి విదేశాల నుండి రుణాలు తీసుకుంటున్నాయి. భారతదేశానికి ఎక్కువ FDI ఒక చిన్న దేశం (మారిషస్) నుండి లభిస్తున్నది.

7.10.4 FDI యొక్క ప్రతికూలతలు (Disadvantages of FDI)

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులపై క్రింది విమర్శలు ఉన్నాయి.

1. ప్రైవేట్ విదేశీ మూలధనం ప్రాధాన్యతా రంగాలకు కాకుండా అధిక లాభదాయక ప్రాంతాలకు ప్రవహిస్తుంది.

2. విదేశీ పెట్టుబడిదారుడు తీసుకువచ్చిన సాంకేతికతలు, వినియోగ అవసరాలు, దేశీయ మార్కెట్ పరిమాణం, వనరుల లభ్యత, ఆర్థిక అభివృద్ధి దశ మొదలైన వాటికి తగినవి కావు.

3. విదేశీ పెట్టుబడులు, కొన్నిసార్లు, ఒక దేశం యొక్క చెల్లింపుల ప్రాప్తిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ఎందుకంటే రాయల్టీ, డివిడెండ్ మొదలైన వాటి ద్వారా విదేశీ మారక ద్రవ్యం ప్రవహించేటప్పుడు విదేశీయులు చేసే పెట్టుబడి కంటే ఇది ఎక్కువ .

4. విదేశీ మూలధనం కొన్నిసార్లు జాతీయ రాజకీయాల్లో జోక్యం చేసుకుంటుంది.

5. విదేశీ పెట్టుబడిదారులు కొన్నిసార్లు అన్యాయమైన మరియు అనైతిక వాణిజ్య పద్ధతుల్లో పాల్గొంటారు.

6. కొన్ని సందర్భాల్లో విదేశీ పెట్టుబడులు చిన్న మరియు మధ్యతరహా సంస్థల నాశనానికి లేదా బలహీనపడటానికి దారితీస్తాయి.

7. కొన్ని సార్లు విదేశీ పెట్టుబడులు పోటీని తగ్గించడం/ తొలగించడం వలన ప్రమాదకరమైన పరిస్థితికి దారితీయును మరియు గుత్తాధిపత్యాలు లేదా పరిమిత స్వామ్య నిర్మాణాలను సృష్టించును.

8. 'తరచుగా', విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం వలన అనేక ఇబ్బందులు ఉన్నాయి.

7.10.5 భారతదేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (FDI in India)

1991 సం॥ ప్రారంభంలో ఆర్థిక విధానంలో పలు సంస్కరణలు జరిగాయి. ఇది భారత మార్కెట్‌లలో FDI ప్రవేశానికి సహాయపడింది. కొన్నేళ్లుగా భారతదేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పెరిగింది. భారతదేశంలో, మూలధనం యొక్క స్వేచ్ఛా ప్రవాహం, మెరుగైన సాంకేతికత, నిర్వహణ నైపుణ్యం మరియు అంతర్జాతీయ మార్కెట్ల ప్రాప్యత పరంగా FDI ప్రయోజనకరంగా ఉంది.

భారతదేశంలో FDI ద్వారా లబ్ధి పొందిన ప్రధాన రంగాలు:

i) ఆర్థిక రంగం (బ్యాంకింగ్ మరియు నాన్-బ్యాంకింగ్)

ii) భీమా రంగం

iii) టెలికమ్యూనికేషన్ (తంతి ప్రసారాలు)

vi)ఆతిథ్యం మరియు పర్యాటకం

v) ఔషధాలు

vi) సాఫ్ట్‌వేర్ (మృదు సామాగ్రి) మరియు సాంకేతిక సమాచారం.

FDI కు కొన్ని పారిశ్రామిక రంగాలలో అనుమతి లేదు. అవి:

i) ఆయుధాలు మరియు మందుగుండు సామగ్రి

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 148 10-03-2023 11:21:42

ii) పరమాణు శక్తి

iii) రైల్వేలు

iv) బొగ్గు మరియు నేల బొగ్గు

v) ఇనుము, మాంగనీస్, క్రోమ్, జిప్సం, సల్ఫర్, బంగారం, వజ్రాలు, రాగి మొదలైన ఖనిజ తవ్వకాలు.

భారతదేశంలో FDI ల ప్రవాహం 1990-91లో 97 మిలియన్ డాలర్ల నుండి 2004-2005 లో 5,535 మిలియన్ డాలర్లకు పెరిగింది. ఇది 2011-2012లో, 32,955 మిలియన్ డాలర్లు. భారతదేశానికి FDI 2016 లో 44 బిలియన్ డాలర్ల నుండి 2017 లో 40 బిలియన్ డాలర్లకు తగ్గిందని వాణిజ్యం మరియు అభివృద్ధిపై ఐక్యరాజ్య సమితి సమావేశం (UNCTADS) యొక్క ప్రపంచ పెట్టుబడి నివేదిక 2018లో వెల్లడించింది.

సారాంశము

అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రము అనేది ఆర్థిక శాస్త్రము యొక్క విలువైన శాఖ. ఇది దేశాలకు వాణిజ్య ప్రయోజనాలు ఎలా ఉంటుందో వ్యవహరిస్తుంది. ఆడమ్ స్మిత్ మొదలగువారిచే అంతర్జాతీయ వాణిజ్య ప్రయోజనాల గురించి అనేక సిద్ధాంతాలు ప్రతిపాదించబడ్డాయి. ప్రత్యేక సిద్ధాంతం యొక్క ఆవశ్యకతపై వివాదం అంతర్జాతీయ వాణిజ్యము యొక్క ఆధునిక సిద్ధాంతము ద్వారా పరిష్కరించబడింది. వాణిజ్యం, వాణిజ్య నిబంధనలు, చెల్లింపుల ప్రాప్తి మొదలైన అంశాలు చర్చింపబడినవి.

స్థిరమైన లేదా సరళమైన మారకపు రేటు ఒక దేశం యొక్క ఆర్థిక బలాన్ని నిర్ణయించే ప్రధాన అంశం. విదేశీ వాణిజ్యం మరియు విదేశీ మూలధనం తరహాలో, తక్కువ అభివృద్ధి చెందిన దేశాల మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక అభివృద్ధిని నిర్ణయించడంలో విదేశీ పెట్టుబడులు (ముఖ్యంగా FDI) ప్రధాన పాత్ర పోషిస్తాయి. అంతర్జాతీయ వాణిజ్యం ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలకు ఎక్కువగా సహాయపడింది మరియు అనేక ఆఫ్రికన్, ఆసియా దేశాలను నిరాశపరిచింది.

అంతర్జాతీయ ఆర్థిక సంస్థలైన IMF, IBRD మరియు WTO మరియు అంతర్జాతీయ వాణిజ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న SAARC, ASEAN మరియు BRICS అను వాణిజ్య విభాగాలు తరువాతి అధ్యాయంలోఉన్నాయి.

ఆలోచించి చేయండి

1. భారతీయ ద్రవ్యము మరియు US డాలర్ ల మధ్య మారకపు రేటు $1= ₹65 అని అనుకుందాం. ఇది $1 = ₹55, కు మారితే, ఏ ద్రవ్య విలువ పెరిగింది మరియు ఏది తగ్గింది?
2. మన రాష్ట్రంలో ఒక VIP ఆరోగ్య స్థితిని నిర్ధారించడానికి ఇంగ్లాండ్ నుండి ఒక వైద్యుడిని ఆహ్వానించారని అనుకుందాం. మేము వైద్యుడికి చెల్లించే రుసుము చెల్లింపుల ప్రాప్తి యొక్క ఏ ఖాతాలోకి జమ చేయబడుతుంది?

పదకోశము

- **అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రము:** ఆర్థిక శాస్త్రము యొక్క ప్రత్యేక శాఖ, ఇది ప్రధానంగా అంతర్జాతీయ వాణిజ్యం యొక్క ప్రాథమిక విషయాలను చర్చించును.
- **జాతీయ వాణిజ్యం:** ఒక నిర్దిష్ట దేశం యొక్క భౌగోళిక సరిహద్దు లోపల జరుగు వాణిజ్యం.
- **అంతర్జాతీయ వాణిజ్యం:** రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాల మధ్య వాణిజ్యం. ఇది భౌగోళిక మరియు రాజకీయ సరిహద్దులను దాటి జరిగే వాణిజ్యం.
- **సంపూర్ణ వ్యయ వ్యత్యాసాలు:** రెండు దేశాల మధ్య వస్తువు యొక్క వాస్తవ ఉత్పత్తి వ్యయాలలోని వ్యత్యాసం.
- **తులనాత్మక వ్యయ వ్యత్యాసాలు:** రెండు దేశాల మధ్య రెండు వస్తువుల ఉత్పత్తి యొక్క సంపూర్ణ వ్యయాలలో వ్యత్యాసం.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 149 10-03-2023 11:21:42

- **కారక ఎండోమెంట్:** ఒక దేశంలో ఒక కారకం లభ్యతలో సమృద్ధి.
- **వాణిజ్య నిబంధనలు:** ఒక దేశం యొక్క వస్తువుల ఎగుమతి మరియు దిగుమతి మధ్యగల నిష్పత్తి.
- **వాణిజ్య ప్రాప్తి:** రెండు దేశాల మధ్య మార్పిడి చేయబడిన వస్తువుల విలువల మధ్య సంతులనము, ఇది వాణిజ్య వస్తువులు లేదా కనిపించే వస్తువులలో మాత్రమే వాణిజ్యము.
- **చెల్లింపుల ప్రాప్తి:** రెండు దేశాల మధ్య మార్పిడి చేయబడిన వస్తువులు మరియు సేవలు విలువల మధ్య సంతులనము. ఇది కనిపించే మరియు కనిపించని వస్తువుల మధ్య వర్తకము.
- **విలువ తగ్గింపు:** ఒక దేశం యొక్క బంగారం లేదా ఇతర ద్రవ్యముల విలువను అధికారికంగా తగ్గించడం అని అర్థం.
- **విదేశీ మారకం:** ఒకదేశపు కేంద్ర బ్యాంకులోగల బంగారు నిల్వలు మరియు ఇతర దేశముల నగదు (ద్రవ్యము).
- **మారకపు రేటు:** ఒక దేశము యొక్క ద్రవ్యమును మరొక దేశ ద్రవ్యముగా మార్చు రేటు.
- **స్థిరమైన మారకపు రేట్లు:** ఒక దేశపు ద్రవ్య అధికార సంస్థచే ప్రకటింపబడు మారకపు రేటు.
- **సరళమైన మారకపు రేట్లు:** సరళమైన మారకపు రేట్లు స్వేచ్ఛగా నిర్ణయించబడతాయి. బహిరంగ మార్కెట్లో ప్రధానంగా ప్రైవేట్ లావాదేవీలు మరియు ఇతర మార్కెట్ల మాదిరిగా వీటి ధరలు, రోజు రోజుకు మారుతూ ఉంటాయి.
- **విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి:** ఒక దేశములో మరొక దేశానికి చెందిన బహుళ జాతి సంస్థ ఉత్పత్తి రంగములో చేయు మూలధన పెట్టుబడినే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అందురు.

నమూనా ప్రశ్నలు

QBN5U

భాగము – అ

సరియైన సమాధానము ఎన్నుకొనుము.

1. రెండు దేశాల మధ్య వాణిజ్యమును _____ వాణిజ్యము అంటారు.

   అ) విదేశీ ఆ) అంతర్గత

   ఇ) ప్రాంతీయ ఈ) స్వదేశీ

2. క్రింది వాటిలో వాణిజ్యమును తీర్మానించు కారకము ఏది?

   అ) ఉత్పత్తి యొక్క అభివృద్ధి దశ

   ఆ) ఉత్పత్తి కారికాల అనుబంధ ధర

   ఇ) ప్రభుత్వము

   ఈ) పైవన్నీ

3. అంతర్జాతీయ వాణిజ్యం జాతీయ వాణిజ్యం నుండి భిన్నంగా ఉండుటకు కారణము

   అ) వాణిజ్య పరిమితులు

   ఆ) ఉత్పత్తి కారకాల చలనము లేమి

   ఇ) వివిధ ప్రభుత్వ విధానాలు

   ఈ) పైవన్నీ

4. సాధారణంగా, దేశాలు అంతర్జాతీయ వాణిజ్యాన్ని నిర్వహించడానికి ప్రధాన కారణము

   అ) కొన్ని దేశాలు ఒక నిర్దిష్టమైన వస్తువులను, మరొక దేశం మరొక నిర్దిష్టమైన వస్తువును ఉత్పత్తి చేయడానికి ఇష్టపడతాయి.

   ఆ) ఉత్పత్తి వనరులను అన్ని వాణిజ్య దేశాలకు సమానంగా పంపిణీ చేయుట అసాధ్యము

   ఇ) వాణిజ్యము లాభాలను సేకరించడానికి అవకాశాలను పెంచుతుంది.

   ఈ) అన్ని వాణిజ్య దేశాలలో వడ్డీ రేట్లు ఒకేవిధాముగా ఉండవు.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 150 10-03-2023 11:21:42

5. క్రింది వాటిలో ఏది అంతర్జాతీయ వాణిజ్యము యొక్క ఆధునిక సిద్ధాంతం?

అ) ఖచ్చితమైన వ్యయం

ఆ) తులనాత్మక వ్యయం

ఇ) కారక ఎండోమెంట్ సిద్ధాంతం

ఈ) వీటిలో ఏదీ లేదు.

6. మారకపు రేట్లను _____ నిర్ణయించును.

అ) ద్రవ్య మార్కెట్

ఆ) విదేశీ ద్రవ్య మార్కెట్

ఇ) స్టాక్ మార్కెట్

ఈ) మూలధన మార్కెట్

7. సరఫరా మరియు డిమాండ్‌లను ఆధారముగా చేసుకొని _____ ప్రకారం ద్రవ్య మారకపు రేటు నిర్ణయింపబడును.

అ) స్థిరమైన మారకపు రేటు

ఆ) సరళ మారకపు రేటు

ఇ) స్థిర మారకపు రేటు

ఈ) ప్రభుత్వ నియంత్రిత మారకపు రేటు

8. నికర ఎగుమతి అనునది _____

అ) ఎగుమతి × దిగుమతి

ఆ) ఎగుమతి + దిగుమతి

ఇ) ఎగుమతి – దిగుమతి

ఈ) సేవల ఎగుమతులు మాత్రమే

9. క్రింది వారిలో ఏక కారక వాణిజ్య నిబంధనను రూపొందించినవారు

అ) జాకబ్ వినేర్

ఆ) G S డోనెన్స్

ఇ) తౌసిగ్

ఈ) J S మిల్

10. ఒక దేశం యొక్క వాణిజ్య నిబంధనలు _____ గురించి తెలుపును.

అ) వస్తువుల ఎగుమతి మరియు దిగుమతి నిష్పత్తి

ఆ) దిగుమతి సుంకాల నిష్పత్తి

ఇ) ఎగుమతి మరియు దిగుమతి ధరల నిష్పత్తి

ఈ) (అ) మరియు (ఇ)

11. అనుకూలమైన వాణిజ్యము అనగా ఎగుమతులు దిగుమతుల కంటే _____ గా ఉండును.

అ) ఎక్కువ

ఆ) తక్కువ

ఇ) ఎక్కువ లేదా తక్కువ

ఈ) సమానము

12. దిగుమతి ఎగుమతి కంటే అధికముగా ఉన్నచో, క్రింది వాటిలో దేని ద్వారా సరిచేయ వచ్చును?

అ) సుంకాలను తగ్గించడం

ఆ) ఎగుమతి పన్ను పెంచడం

ఇ) ఎగుమతులను ప్రోత్సహించుట

ఈ) దిగుమతులను ప్రోత్సహించుట

13. చెల్లింపుల ప్రాప్తి (BOP) _____ కలిగి ఉంటుంది.

అ) కనిపించే అంశాలను మాత్రమే

ఆ) కనిపించని అంశాలను మాత్రమే

ఇ) కనిపించు మరియు కనిపించని అంశాలను

ఈ) సరుకుల వ్యాపారం మాత్రమే

14. విదేశీ చెల్లింపుల ప్రాప్తి యొక్క అంశాలు

అ) వర్తమాన ఖాతా ఆ) అధికారిక ఖాతా

ఇ) మూలధన ఖాతా ఈ) పైవన్నీ

15. BOT అనునది

అ) వస్తువుల లావాదేవీల నమోదు

ఆ) వస్తు సేవల లావదేవీల నమోదు

ఇ) మూలధన మరియు ద్రవ్య ఖాతాలను కలిగినది

ఈ) పైవన్నియూ

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 151 10-03-2023 11:21:42

16. పర్యాటకం మరియు విదేశీ ప్రయాణంతో సంబంధం ఉన్న విషయాలు ఏ చెల్లింపుల ప్రాప్తి ఖాతా క్రింద చూపబడును?

అ) వర్తక వ్యాపార ఖాతా

ఆ) సేవల ఖాతా

ఇ) ఏకపక్ష బదిలీ ఖాతా

ఈ) మూలధన ఖాతా

17. చెల్లింపుల ప్రాప్తిలో చక్రీయ ఆసమతుల్యమునకు కారణము

ఆ) వ్యాపార చక్రం యొక్క వివిధ మార్గాలు

ఆ) ఆదాయ వ్యాకోచ డిమాండ్ లేదా ధర వ్యాకోచ డిమాండ్ వేర్వేరుగా ఉండును

ఇ) ఆర్థిక వ్యవస్థలో సుదీర్ఘ మార్పులు

ఈ) (అ) మరియు (ఆ).

18. క్రింది వాటిలో ఏది విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి ఉదాహరణ కాదు?

అ) విదేశాలలో వాహన పరిశ్రమను నెలకొల్పుట

ఆ) విదేశాలలో నెలకొల్పిన ఉక్కు పరిశ్రమను కొనుగోలు చేయుట

ఇ) విదేశీ వస్త్ర పరిశ్రమ జారీ చేసిన ఋణపత్రాలు మరియు వాటాలను కొనుగోలు చేయుట

ఈ) విదేశాలలో పూర్తిగా స్వంత వ్యాపార సంస్థను ఏర్పాటు చేయుట

19. భారతదేశంలో ఏ రంగమున విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు అనుమతించబడలేదు?

అ) బ్యాంకింగ్ రంగం

ఆ) అణుశక్తి రంగం

ఇ) ఔషధాల రంగం

ఈ) భీమా రంగం

20. సిద్ధాంత పరంగా FDI యొక్క ప్రయోజనాలు

అ) ఆర్థిక అభివృద్ధిని ప్రేరేపించుట

ఆ) వస్తు సేవల ఎగుమతి, దిగుమతులను పెంచుట

ఇ) ఉద్యోగము మరియు నైపుణ్య స్థాయిలను పెంచుట

ఈ) పైవన్నియూ

సమాధానములు

1	2	3	4	5	6	7	8	9	10
అ	ఈ	ఈ	ఆ	ఇ	ఆ	ఆ	ఇ	అ	ఇ
11	**12**	**13**	**14**	**15**	**16**	**17**	**18**	**19**	**20**
అ	ఇ	ఇ	ఈ	అ	ఆ	ఈ	ఇ	ఆ	ఈ

భాగము - ఆ

క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు ఉంటాయి.

21. అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రము అనగా నేమి?

22. అంతర్జాతీయ వాణిజ్యాన్ని నిర్వచించుము.

23. వాణిజ్యం యొక్క రెండు ఉపయోగములను పేర్కొనుము.

24. విదేశీ వాణిజ్యం యొక్క ఆవిర్భావానికి సంబంధించి ఆడమ్ స్మిత్ మరియు రికార్డో అభిప్రాయాల మధ్య ప్రధాన వ్యత్యాసం ఏమిటి?

25. వాణిజ్య నిబంధనలను నిర్వచించండి.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 152 10-03-2023 11:21:42

26. 'చెల్లింపుల ప్రాప్తి అంటే ఏమిటి?

27. మారకపు రేటు అనగా ఏమి?

భాగము - ఇ

క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి. ప్రతి ప్రశ్నకు 3 మార్కులు.

28. అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రము యొక్క విషయాంశమును వివరించుము.

29. అంతర్జాతీయ వాణిజ్యం యొక్క శాస్త్రీయ సిద్ధాంతాన్ని ఆధునిక సిద్ధాంతంతో పోల్చండి.

30. మొత్తం మరియు నికర వస్తు మార్పిడి వాణిజ్య నిబంధనలను పేర్కొనుము.

31. వాణిజ్య ప్రాప్తి మరియు చెల్లింపుల ప్రాప్తి మధ్య గల భేదములేవి?

32. నియంత్రిత దిగుమతుల అంటే ఏమిటి?

33. సరళవంతమైన మారకపు రేటును వివరించుము.

34. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల లక్ష్యాలను తెలియజేయండి.

భాగము - ఈ

క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి. ప్రతి ప్రశ్నకు 5 మార్కులు.

35. స్వదేశీ వాణిజ్యం మరియు విదేశీ వాణిజ్యం మధ్య గల భేదములను చర్చించుము.

36. తులనాత్మక వ్యయ సిద్ధాంతాన్ని క్లుప్తంగా వివరించుము.

37. అంతర్జాతీయ వాణిజ్యం యొక్క ఆధునిక సిద్ధాంతాన్ని చర్చించుము.

38. వినేర్ సూచించిన వాణిజ్య నిబంధనల రకాలను వివరించండి.

39. చెల్లింపుల ప్రాప్తి ఖాతా యొక్క అంశాలను తెలుపుము.

40. చెల్లింపుల ప్రాప్తి యొక్క ఆసమతుల్య రకములను చర్చించుము.

41. మారకపు రేటు ఎలా నిర్ణయించబడుతుంది? ఉదాహరణతో వివరింపుము.

42. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI) లాభాలను వివరించుము.

కృత్యము

1. విద్యార్థులను ఏదైనా సంస్థ లేదా పరిశ్రమకు తీసుకొనిపోయి, విదేశీ వాణిజ్యంలో అనుసరించెడి విధానాలు మరియు కార్యకలాపాలు గురించి తెలుసుకోవడానికి తోడ్పడుట.
2. విద్యార్థులను దేశాలుగా వర్గీకరించి, వారికి కొన్ని వస్తువులను అందించి, వాటిని విద్యార్థుల మధ్య మార్పిడి చేసి, విదేశీ వాణిజ్యంలో పాల్గొనునట్లు ప్రదర్శింపజేయుట.

పరిశీలనా గ్రంథాలు

1. Bhargava, B.K (1992). Competition Success Review Economics for Civil Services Preliminary Examination, Sudha Publications Pvt. Ltd, New Delhi, 405 – 630.
2. Francis Cherunilam (2009). International Economics, Tata McGraw Hill Education Pvt. Ltd, New Delhi, 3-26,122-190, 357-373, 410-426.
3. Jhingan, M.L (2011). International Economics, Vrinda Publications (Pvt.) Ltd, Delhi, 295.
4. Mithani, D.M (2015). International Economics, Himalaya Publishing House, New Delhi, 1 – 250.
5. Neelamegam, V (2010). International Trade, Vrinda Publications (P) Ltd, Delhi, 1-160.
6. Sundharam, K.P.M (1986). Money, Banking, Trade and Finance, Sulthan Chand and Sons, New Delhi, 4.1 – 4.94.
7. True Man Book Company (2005). UGC NET / SET Economics, Danika Publishing Company, New Delhi, 156 – 205.

Websites

1. http://www.studyingeconomics.ac.uk/module-options/international-economics/
2. http://cis01.central.ucv.ro/iba/files/summary.pdf
3. https://www.thoughtco.com/definition-of-international-economics-1146350
4. https://keydifferences.com/difference-between-balance-of-trade-and-balance-of-payment.html
5. https://www.youtube.com/watch?v=IKDfze_KodA
6. https://www.investopedia.com/terms/f/foreign-portfolio-investment-fpi.asp
7. https://www.investopedia.com/terms/f/fii.asp
8. http://www.eiiff.com/investment/foreign-institutional.html
9. https://connectusfund.org/17-big-advantages-and-disadvantages-of-foreign-direct-investment.

12th_Economics_Telugu_Medium_Chapter_7.indd 154 10-03-2023 11:21:42

అధ్యాయము
8

అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు
(International Economic Organisations)

"లోపలికి రావడానికి నష్టాలు తప్పక ఉంటే, విదేశీ పెట్టుబడుల తలక్రిందులుగా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్న పరిస్థితులను ఇష్టపడతాయి"

– రూడి డోర్బుష్ (Rudi Dorbush)

అభ్యసన లక్ష్యాలు

1. ప్రపంచ వ్యాపారం యొక్క పరిమాణాన్ని పెంచడంలో అంతర్జాతీయ ఆర్థిక సంస్థల పాత్రను అర్థం చేసుకోవడం.
2. అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంక్ మరియు ప్రపంచ వాణిజ్య సంస్థ యొక్క లక్ష్యాలు, విధులు మరియు సాధనలను తెలుసుకోవడం.
3. ట్రేడ్ బ్లాక్ (వాణిజ్య కూటములు), అంటే, సార్క్ (SAARC), ఏసియాన్ (ASEAN) మరియు బ్రిక్స్ (BRICS) మొదలగు వాటి లక్ష్యాలు, విధులు మరియు సాధనలు గురించి అధ్యయనం చేయుట.

8.1 పరిచయము (Introduction)

ముసుపటి అధ్యాయంలో, మనము వాణిజ్య ప్రాతిపదిక, వాణిజ్యపు లాభాలు, వాణిజ్య నిబంధనలు, మరియు విదేశీ మారక ద్రవ్యాలను అధ్యయనం చేసాము. దేశాల మధ్య వాణిజ్యం జరిగినప్పుడు, అభివృద్ధి చెందిన దేశాలు ఎల్లప్పుడూ లాభం పొందటానికి ప్రయత్నిస్తాయి. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు (LDCs) ప్రతికూల నిబంధనలతో పాటు చెల్లింపుల నిల్వలతో బాధింపబడుతున్నవి. మరియు అవి ఆ దేశముల మారకపు రేట్లను ప్రభావితం చేస్తాయి. 1930లో ఏర్పడిన గొప్ప ఆర్థిక మాంద్యము మరియు రెండవ ప్రపంచ యుద్ధం జాతీయవాద విధానాలకు దారితీసింది. దీనితో దాదాపు ప్రతి దేశం వాణిజ్య పరిమితులు, మార్పిడి



జాన్ మేనార్డ్ కీన్స్ (కుడి) మరియు హారీ డెక్స్టార్ (ఎడమ) వంటివారు ప్రపంచ బ్యాంక్ మరియు అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) స్థాపనకు పితామహులుగా పిలువబడుతున్నారు.

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 155 08-02-2023 12:02:47

నియంత్రణలు మరియు మార్పిడి తరుగుదల విధించినవి. ఎగుమతులను పెంచడానికి మరియు దిగుమతులను గణనీయంగా పరిమితం చేయుటకు వాణిజ్య అడ్డంకులు, ద్రవ్య మార్పిడి విధివిధానములు మరియు కరెన్సీ విలువను తగ్గించుట మొదలగు మార్పులను చేసినవి.

బ్రెట్టన్ ఉడ్స్ సమావేశం 1944 లో ITO, ప్రపంచ బ్యాంక్ మరియు అంతర్జాతీయ వాణిజ్య సంస్థ (IMF) ను ప్రతిపాదించింది. IMF మరియు ప్రపంచ బ్యాంకు 1945లో ప్రారంభించబడ్డాయి. GATT కి బదులుగా, మధ్యంతర ఏర్పాట్లు చేసి ITO (అంతర్జాతీయ వాణిజ్య సంస్థ) అని పేరు పెట్టారు. GATT 1995 నుండి WTO (ప్రపంచ వాణిజ్య సంస్థ) గా మార్చబడింది. IMF, IBRD మరియు WTO ప్రధాన కార్యాలయాలు మరియు ప్రారంభింపబడిన కాలం పట్టికలో ప్రదర్శించబడ్డాయి.

సంస్థ	ప్రధాన కార్యాలయము	స్థాపించబడిన సంవత్సరము
అంతర్జాతీయ ద్రవ్య నిధి	వాషింగ్టన్ D.C	1945
ప్రపంచ బ్యాంకు	వాషింగ్టన్ D.C	1945
ప్రపంచ వాణిజ్య సంస్థ	జెనీవా	1995

8.2 అంతర్జాతీయ ద్రవ్య నిధి (International Monetary Fund)

అంతర్జాతీయ ద్రవ్య నిధి యొక్క ఉద్దేశ్యం సభ్య దేశాల మధ్య ఆర్థిక మరియు ద్రవ్య సహకారాన్ని ప్రోత్సహించడం స్వల్పకాలిక విదేశీ చెల్లింపుల అసమతుల్యతపై సభ్యదేశాలకు సహాయపడటానికి అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) స్థాపించబడింది. ప్రస్తుతం IMF 189 సభ్య దేశాలను కలిగి ఉంది. రిపబ్లిక్ ఆఫ్ నౌరు 2016లో సభ్యత్వం పొందినది.



అంతర్జాతీయ ద్రవ్య నిధి మరియు ప్రపంచ బ్యాంకుల 189వ సభ్యదేశంగా పసిఫిక్ సముద్రములో గల అతి చిన్న దక్షిణ ఫసిఫిక్ ద్వీపమైన రిప్లబిక్ ఆఫ్ నౌరు చేరినది.

8.2.1 అంతర్జాతీయ ద్రవ్య నిధి (Objectives Of IMF)

i) సభ్యదేశాల మధ్య అంతర్జాతీయ ద్రవ్య సహకారాన్ని ప్రోత్సహించడం.

ii) అంతర్జాతీయ వాణిజ్యం వేగవంతమైన మరియు సమతుల్య వృద్ధిని సులభతరం చేయడం.

iii) సభ్య దేశముల మధ్య ద్రవ్య మార్పిడి తరుగుదల పోటీని అరికట్టడం ద్వారా మార్పిడి రేటు స్థిరత్వాన్ని నిర్ధారించడం.

iv) సభ్య దేశాలు విధించిన మార్పిడి నియంత్రణలను తొలగించడం లేదా తగ్గించడం.

v) ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలకు బదులుగా ప్రస్తుత లావాదేవీలకు సంబంధించి బహుపాక్షిక వాణిజ్యం మరియు చెల్లింపు వ్యవస్థను ఏర్పాటు చేయడం.

vi) అభివృద్ధి చెందిన దేశాల నుండి అభివృద్ధి చెందుతున్న దేశాలకు మూలధన ప్రవాహాన్ని ప్రోత్సహించడం.

vii) అంతర్జాతీయ ద్రవ్య సమస్యలను పరిష్కరించుట.

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 156 08-02-2023 12:02:47

8.2.2 అంతర్జాతీయ ద్రవ్య నిధి యొక్క విధులు (Functions Of IMF)



i) ద్రవ్య మార్పిడి రేటులో స్థిరత్వాన్ని తీసుకురావడం (Bringing stability in exchange rate)

IMF మార్పిడి రేటు స్థిరత్వాన్ని కాపాడుకోవడం మరియు విలువ తగ్గింపు ప్రమాణాలను నొక్కి చెబుతోంది. బహుళ మార్పిడి రేట్ల కోసం సభ్య దేశములను పరిమితం చేస్తుంది మరియు ప్రకటించిన సమాన విలువ కాకుండా ఇతర ధరలకు బంగారాన్ని కొనుగోలు చేయడం లేదా అమ్మడం.

ii) BOP అసమానత్వము నుసరిదిద్దడం (Correcting BOP Disequilibrium)

సభ్యదేశాలకు విదేశీ కరెన్సీలను అమ్మడం లేదా రుణాలుగా ఇవ్వడం ద్వారా వారి చెల్లింపుల నిల్వలలో స్వల్పకాలిక అసమానత్వము తొలగించడానికి లేదా తగ్గించడానికి IMF సభ్య దేశాలకు సహాయం చేస్తుంది.

iii) సమాన విలువలను నిర్ణయించడం: (Determining par values)

సభ్యదేశాల కరెన్సీల సమాన విలువలను నిర్ణయించే వ్యవస్థను IMF అమలు చేస్తుంది. IMF యొక్క ఒప్పందం ప్రకారం, ప్రతి సభ్య దేశం తన నాణెపు విలువను బంగారం లేదా US డాలర్ల కరెన్సీకి సమాన విలువను ప్రకటించాలి. ఈ నిబంధన ప్రకారం, కొన్ని విదేశీ ద్రవ్య విధానపు తగిన కార్యాచరణను IMF నిర్ధారిస్తుంది.

iv) వివిధ కరెన్సీల డిమాండ్ మరియు సరఫరాను సమతుల్యం చేయడం : (Balancing demand and supply of currencies)

వివిధ దేశముల కరెన్సీల డిమాండ్ మరియు సరఫరా మధ్య సమతుల్యతను కాపాడుకునే ముఖ్యమైన పని IMF కు కలదు. ఎక్కువ డిమాండ్ ఉన్న ఏ దేశ కరెన్సీనైనను కొరత గల కరెన్సీగా IMF ప్రకటించగలదు మరియు సంబంధిత దేశం నుండి రుణాలు తీసుకోవడం ద్వారా లేదా బంగారానికి బదులుగా అదే కరెన్సీని కొనుగోలు చేయడం ద్వారా దాని సరఫరాను పెంచుతుంది.

v) వాణిజ్య పరిమితులను తగ్గించడం : (Reducing trade restrictions)

నిధుల చెల్లింపు ఆంక్షలను తగ్గించడం లేదా వివక్షతలను నివారించడం అనే ఉద్దేశ్యంతో సభ్య దేశాలు విధించిన సుంకాలు మరియు ఇతర వాణిజ్య అవరోధాలను తగ్గించడం కూడా ఈ నిధి యొక్క లక్ష్యం.

vi) రుణ సదుపాయాలు కల్పించడం: (Providing credit facilities)

సభ్య దేశాలకు సహాయం చేయాలనే లక్ష్యంతో IMF వివిధ రుణ సౌకర్యాలను అందిస్తుంది. ఇది అందించే రుణ సదుపాయాలలో ప్రాథమిక రుణ సౌకర్యం, మూడేళ్ల కాలానికి పొడిగించిన నిధి సౌకర్యం, పరిహార ద్రవ్య సౌకర్యం మరియు నిర్మాణాత్మక సర్దుబాటు సౌకర్యం ఉన్నాయి.

IMF యొక్క విధులు మూడు శీర్షికలుగా వర్గీకరించబడ్డాయి. అవి:

1. ఆర్థిక – BOP లో స్వల్ప మరియు మధ్యకాలిక లోటును సరిచేయడానికి సహాయం.
2. నియంత్రణ – ప్రవర్తనా నియమావళి మరియు
3. సంప్రదింపులు – సలహా మరియు సాంకేతిక సంప్రదింపు

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 157 08-02-2023 12:02:47

8.2.3 IMF అందించే సౌకర్యాలు (Facilities offered by IMF)

IMF తన సభ్యుల కోసం అనేక క్రొత్త రుణ సౌకర్యాలను సృష్టించింది. వాటిలో ప్రధానమైనవి:

(i) ప్రాథమిక రుణ సౌకర్యం: (Basic Credit Facility)

చెల్లింపుల బ్యాలెన్స్‌కు సంబంధించిన తాత్కాలిక ఇబ్బందులను అధిగమించడానికి IMF తన సభ్య దేశాలకు ఆర్థిక సహాయం అందిస్తుంది. సభ్య దేశం తన సొంత కరెన్సీకి బదులుగా, చెల్లింపు లోటులను తీర్చడానికి ఇతర కరెన్సీలు లేదా SDRs ల నుండి కొనుగోలు చేయవచ్చు. సభ్యదేశం తన సొంత కరెన్సీని ఇతర కరెన్సీలు లేదా ఎస్‌డిఆర్‌లతో తిరిగి కొనుగోలు చేసినప్పుడు బేషరతుగా తమ సంవత్సర వాటా అయిన 25% రుణం తీసుకోవచ్చు. ఈ షరతులు లేని రుణ హక్కును రిజర్వ్ ట్రాంకీ (Reserve tranche) అంటారు.

(ii) విస్తరించిన నిధి సౌకర్యం (Extended Fund Facility)

ఈ ఏర్పాటు ప్రకారం, ప్రాథమిక రుణ సదుపాయానికి మించి, సభ్యుల కోటాలో 140% వరకు అదనపు రుణాలు తీసుకునే సదుపాయాన్ని IMF అందిస్తుంది. పొడిగించిన సౌకర్యం 3 సంవత్సరాల వరకు పరిమితం చేయబడింది మరియు వడ్డీ రేటు తక్కువగా ఉంటుంది.

(iii) పరిహార నిధి సౌకర్యం (Compensatory Financing Facility)

1963 సం॥లో, సభ్య దేశాలకు అదనపు ఆర్థిక సహాయం అందించడానికి IMF పరిహార ఫైనాన్సింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసింది, ముఖ్యంగా తక్కువ ఎగుమతి ఆదాయం కలిగిన ప్రాథమిక రంగ ఉత్పత్తి దేశాలకు ప్రత్యేక రుణ పథకమే పరిహార నిధి సౌకర్యం అగును. ధాన్యపు పెట్టుబడి ఖర్చులో ఏర్పడు హెచ్చుతగ్గుల వల్ల దిగుమతి మొత్తమును చెల్లించుటకు వీలుకాని దేశములకు అదనపు రుణ సౌలభ్యం కలిగించు విధంగా 1981లో పరిహార ఫైనాన్సింగ్ సౌకర్యం యొక్క పరిధి విస్తరించబడింది.

(iv) బఫర్ స్టాక్ సౌకర్యం (Buffer Stock Facility)

బఫర్ నిల్వ నిధి సదుపాయం 1969లో ప్రారంభించబడింది. ప్రాథమిక ఉత్పత్తి ధరల స్థిరీకరణ కోసం బఫర్ స్టాక్ ఏర్పాట్లకు సహకారాన్ని సమకూర్చడానికి ప్రాథమిక వస్తువులు (ఆహార ధాన్యాలు) ఉత్పత్తి చేసే దేశాలకు సహాయం చేయడం ఈ పథకం యొక్క ఉద్దేశ్యం.

(v) అనుబంధ ఫైనాన్సింగ్ సౌకర్యం (Supplementary Financing Facility)

అనుబంధ ఫైనాన్సింగ్ సౌకర్యం క్రింద ప్రస్తుత కోటా పరిమాణాలకు సంబంధించిన చెల్లింపుల

ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు (Special Drawing Rights (SDRs))

ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు (SDRs) పథకాన్ని స్థాపించడంలో విజయవంతమైంది. దీనిని 'పేపర్ గోల్డ్' అని పిలుస్తారు. అంతర్జాతీయ ద్రవ్యత సమస్యను పరిష్కరించడానికి 1969లో IMF చేత సృష్టించబడిన అంతర్జాతీయ నిల్వలు అవి. IMF సభ్యులకు వారి నిధి కోటాకు అనులోమానుపాతంలో వాటిని కేటాయించారు. చెల్లింపుల లోటును మరియు నిధిలో మొత్తం రిజర్వ్ స్థితిని తీర్చడానికి SDRs సభ్యులు చెల్లింపు సాధనంగా IMF లను ఉపయోగిస్తారు. అందువల్ల SDRs లు అంతర్జాతీయ ఖాతాగా మరియు చెల్లింపు సాధనంగా పనిచేస్తాయి. రుణాల రూపంలో IMF చేసిన అన్ని లావాదేవీలు మరియు వాటి తిరిగి చెల్లింపులు, దాని ద్రవ్య నిల్వలు, మూలధనం మొదలైనవి SDR లో వ్యక్తీకరించబడతాయి.

'IMF ఒక అంతర్జాతీయ రిజర్వ్ బ్యాంక్ లాంటిది' అని Fund సాధించిన విజయాలను హైయన్ మాటల్లో చెప్పవచ్చు.

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 158 08-02-2023 12:02:47

సమస్యలను ఎదుర్కొంటున్న సభ్య దేశాలకు అనుబంధ ఆర్థిక సహాయం అందించడానికి IMF తాత్కాలిక ఏర్పాట్లు చేస్తుంది.

(vi) నిర్మాణాత్మక సర్దుబాటు సౌకర్యం (Structural Adjustment Facility)

పేద సభ్య దేశాలకు రాయితీ నిబంధనలపై అదనపు చెల్లింపుల సహాయాన్ని అందించడానికి IMF మార్చి 1986లో నిర్మాణాత్మక సర్దుబాటు సౌకర్యం (SAF) ను ఏర్పాటు చేసింది. 1987 డిసెంబరులో, తక్కువ ఆదాయ దేశాలకు రాయితీ వనరుల లభ్యతను పెంచడానికి మెరుగైన నిర్మాణాత్మక సర్దుబాటు సౌకర్యం (ESAF) ఏర్పాటు చేయబడింది. SAF మరియు ESAF యొక్క ఉద్దేశ్యం పేద దేశాలు వారి చెల్లింపుల సమతుల్యతను మెరుగుపరచడానికి మరియు ఆర్థిక పెరుగుదలను ప్రోత్సహించడానికి బలమైన స్థూల ఆర్థిక మరియు నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టమని ఒత్తిడి చేయడం.

8.2.4 IMF యొక్క విజయాలు (Achievements of IMF)

అంతర్జాతీయ ద్రవ్య నిధి యొక్క ప్రధాన విజయాలు క్రింది విధంగా ఉన్నాయి.

i) ద్రవ్య నిలువ నిధి ఏర్పాటు (Establishment of monetary reserve fund)

వివిధ దేశాల జాతీయ కరెన్సీల గణనీయమైన నిల్వను సాధించడంలో IMF ప్రధాన పాత్ర పోషించింది. సభ్య దేశాల విదేశీ మారక అవసరాలను తీర్చడానికి, సభ్య దేశాలకు సహాయపడటానికి IMF తన నిల్వను ఉపయోగిస్తుంది.

ii) ద్రవ్య క్రమశిక్షణ మరియు సహకారం (Monetary discipline and cooperation)

సభ్యదేశాల మధ్య ద్రవ్య క్రమశిక్షణ మరియు సహకారాన్ని కొనసాగించడానికి IMF చాలా ఆసక్తి చూపించింది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నాలు చేసే దేశాలకు మాత్రమే ఇది సహాయం అందిస్తుంది.

iii) UDCs ల సమస్యలపై ప్రత్యేక ఆసక్తి (Special interest in the problems of UDCs)

అభివృద్ధి చెందుతున్న దేశాల యొక్క తీవ్రమైన సమస్యలపై ప్రత్యేక ఆసక్తిని చూపడం ఈ నిధి యొక్క ముఖ్యమైన విజయం. అభివృద్ధి చెందని దేశాల (UDCs) చెల్లింపు నిల్వల సమస్యను పరిష్కరించడానికి ఆర్థిక నిధి సహాయం అందించింది. అయినప్పటికీ, అనేక UDCs లు ఇంకనూ UDCs లుగానే కొనసాగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు గణనీయమైన వృద్ధిని సాధించాయి.

8.2.5 భారతదేశం మరియు అంతర్జాతీయ ద్రవ్య నిధి (India and IMF)

1970 వరకు, భారతదేశం ఐదవ స్థానంలో ఉంది మరియు శాశ్వత ఎగ్జిక్యూటివ్ డైరెక్టరును నియమించే అధికారం కలిగి ఉండెను. IMF యొక్క ప్రధాన లబ్దిదారులలో భారతీదేశం ఒకటి. ఇది ఎప్పటికప్పుడు వివిధ ఫండ్ ఏజెన్సీల నుండి సహాయం పొందుతోంది మరియు క్రమం తప్పకుండా తన రుణాన్ని తిరిగి చెల్లిస్తోంది. IMF లో భారతదేశం యొక్క ప్రస్తుత కోటా SDRs లు (స్పెషల్ డ్రాయింగ్ రైట్స్) 5,821.5 మిలియన్లు. ఇది 2.44% వాటాతో IMF వద్ద 13 వ అతి పెద్ద కోటా కలిగిన భాగస్వామ్య దేశంగా ఉంది. చెల్లింపులు బ్యాలెన్స్‌లో లోటును తీర్చడానికి రుణాలు పొందడంతో పాటు, Fund సభ్యత్వం నుండి భారతదేశం కొన్ని ఇతర అంశాలలో ప్రయోజనం పొందింది.

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 159 08-02-2023 12:02:47

SDR అంటే ఏమిటి?

❖ IMF ఆదేశించిన డబ్బు

❖ అంతర్లీన కరెన్సీ బాస్కెట్ పై సమర్థవంతమైన దావా

SDR దేనిని సూచించును?

❖ ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు (SDR)

SDR ఎందుకు సృష్టించబడినది?

❖ ప్రపంచ నిల్వ కరెన్సీగా పనిచేయుటకు.

❖ ప్రపంచ స్థాయిలో ద్రవ్యతను సృష్టించుటకు

SDR ఏ విధంగా కొలువబడుతుంది?

❖ 1969లో అసలైన సృష్టి.

SDR యొక్క విలువను ప్రారంభములో 0.888671 గ్రాముల బంగారమునకు సమానమని నిర్వచించవచ్చును. ఆ సమయములో ఇది 1 U.S. డాలర్‌కు సమానము.

8.3 అంతర్జాతీయ పునర్నిర్మాణము మరియు అభివృద్ధి బ్యాంక్ లేదా ప్రపంచ బ్యాంకు (International Bank For Reconstruction And Development (IBRD) or World Bank)

ప్రపంచ బ్యాంక్ (WB) అని పిలువబడే అంతర్జాతీయ పునర్నిర్మాణం మరియు అభివృద్ధి బ్యాంకు (IBRD) 1945లో స్థాపించారు. దీనిని బెట్టన్ వుడ్స్ సమావేశంలో 1944 న తీర్మానించారు. యుద్ధ సమయంలో శాంతి–కాల ఆర్థిక వ్యవస్థకు సజావుగా మారడం దీని ఉద్దేశం. దీనిని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థకు సోదరి సంస్థగా పిలుస్తారు. ప్రపంచ బ్యాంకులో (International Monetary Fund) సభ్యత్వం పొందాలంటే అంతర్జాతీయ ద్రవ్య నిధి (IBRD) లో సభ్యునిగా ఉండాలి. సభ్య దేశాలకు దీర్ఘకాలిక ఆర్థిక సహాయం అందించడానికి IBRD స్థాపించబడింది.





12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 160 08-02-2023 12:02:47

8.3.1 IBRD యొక్క లక్ష్యాలు (Objectives of IBRD)

ప్రపంచ బ్యాంక్ యొక్క లక్ష్యాలు
(Objectives of the World Bank)

1. పునర్నిర్మాణము మరియు అభివృద్ధి.
2. మూలధన పెట్టుబడిని ప్రోత్సహించడం.
3. అంతర్జాతీయ వాణిజ్యమును ప్రోత్సాహించడం.
4. కాంతి కాల ఆర్థిక వ్యవస్థను స్థాపించుట.
5. పర్యావరణ సంరక్షణ

ప్రపంచ బ్యాంకు యొక్క లక్ష్యాలు క్రింది విధంగా ఉన్నాయి.

1. ఆర్థిక పునర్నిర్మాణం మరియు అభివృద్ధి కోసం సభ్య దేశాలకు సహాయం చేయడం.
2. చెల్లింపుల నిల్వల (BoP) సమతుల్యతను పునరుద్ధరించడానికి దీర్ఘకాలిక మూలధన పెట్టుబడిని ప్రేరేపించడం తద్వారా సభ్య దేశాలలో అంతర్జాతీయ వాణిజ్యం యొక్క సమతుల్య అభివృద్ధిని పెంపొందించడం.
3. సభ్య దేశాల మౌలిక మరియు పారిశ్రామిక ప్రాజెక్టులకు ఉద్దేశించిన రుణాలకు హామీలు ఇవ్వడం.
4. యుద్ధ వినాశన ఆర్థిక వ్యవస్థలను శాంతి ఆర్థిక వ్యవస్థలుగా మార్పు చెందడానికి సహాయపడటం.
5. ఉత్పాదక ప్రయోజనాల కోసం సొంత నిధుల నుండి ప్రత్యక్ష రుణాల ద్వారా విదేశీ ప్రైవేట్ పెట్టుబడులను భర్తీ చేయడం.

ప్రపంచ బ్యాంకు యొక్క రుణ విధానం: (World Bank's Lending Procedure)

బ్యాంకు సభ్యులకు రుణాలను మూడు విధాలుగా ఇస్తుంది.

i) దాని స్వంత నిధి నుండి రుణాలు ఇవ్వడం.

ii) రుణ మూలధనం నుండి రుణాలు ఇవ్వడం.

iii) బ్యాంకు హామీ ద్వారా రుణాలు ఇవ్వడం.

ప్రపంచ బ్యాంకు (WB) తన అభివృద్ధి రుణ వ్యూహాన్ని మార్చింది మరియు సభ్య దేశాల, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల మీద ప్రజల శ్రేయస్సును ప్రత్యక్షంగా ప్రభావితం చేసే ఫైనాన్సింగ్ పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. వ్యవసాయ రుణాల మొత్తం ఇతర రంగాల కంటే వేగంగా పెరిగింది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కార్యకలాపాలపై బ్యాంకు ఇప్పుడు ఆసక్తి చూపుతుంది.

అ) గ్రామీణ ప్రజలలో విద్యా వ్యాప్తి

ఆ) గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి

ఇ) గ్రామాల విద్యుద్దీకరణ

8.3.2 ప్రపంచ బ్యాంకు యొక్క విధులు: (Functions of IBRD)

సభ్య దేశాలకు, ముఖ్యంగా అభివృద్ధి చెందని దేశాలకు అభివృద్ధి పనులకు రుణాలు అందించడంలో ప్రపంచ బ్యాంకు ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రపంచ బ్యాంకు వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు దీర్ఘకాలిక రుణాలు అందిస్తుంది. ఆర్టికల్ 1 ప్రకారం ఈ క్రింది విధంగా ప్రపంచ బ్యాంక్ తన విధులను నిర్వహిస్తుంది.

1. ఉత్పాదక ప్రయోజనాల కోసం పెట్టుబడి: (Investment for productive purposes)

ఉత్పాదక ప్రయోజనాల కోసం పెట్టుబడి సౌకర్యం ద్వారా సభ్య దేశాల భూ సరిహద్దుల లోపల పునర్నిర్మాణం మరియు అభివృద్ధికి సహాయపడే పనిని ప్రపంచ బ్యాంకు నిర్వహిస్తుంది. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలలో ఉత్పాదక సౌకర్యాలు మరియు వనరుల అభివృద్ధిని కూడా ఇది ప్రోత్సహిస్తుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 161 08-02-2023 12:02:47

2. అంతర్జాతీయ వాణిజ్యం యొక్క సమతుల్య వృద్ధి: (Balanced growth of international trade)

అంతర్జాతీయ స్థాయిలో వాణిజ్యం యొక్క దీర్ఘకాలిక సమతుల్య వృద్ధిని ప్రోత్సహించడం మరియు అంతర్జాతీయ పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా సభ్య దేశాల BOPs లలో సమతుల్యతను కొనసాగించడం.

3. రుణాలు మరియు హామీల సదుపాయం: (Provision of loans and guarantees)

ముఖ్యమైన ప్రాజెక్టులను అమలు చేయడానికి రుణాలను ఏర్పాటు చేయడం లేదా వివిధ ఇతర మార్గాల ద్వారా రుణాలపై హామీలు ఇవ్వడం.

4. విదేశీ ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించడం: (Promotion of foreign private investment)

రుణాలు మరియు ప్రైవేటు పెట్టుబడిదారులు చేసే ఇతర పెట్టుబడులపై హామీల ద్వారా ప్రైవేట్ విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం. ఉత్పాదక ప్రయోజనం కోసం సొంత వనరుల నుండి లేదా రుణం తీసుకున్న నిధుల నుండి ఆర్థిక సహాయం అందించడం ద్వారా బ్యాంక్ ప్రైవేట్ పెట్టుబడులను భర్తీ చేస్తుంది.

5. సాంకేతిక సేవలు: (Technical services)

ప్రపంచ బ్యాంకు సిబ్బంది మరియు నిపుణుల ద్వారా సభ్య దేశాలకు వివిధ రకాల సాంకేతిక సేవలను అందిస్తుంది.

8.3.3 ప్రపంచ బ్యాంకు సాధించిన విజయాలు: (Achievements of World Bank)

యుద్ధ వినాశన దేశాల పునర్నిర్మాణం మరియు అభివృద్ధి యొక్క ప్రాథమిక లక్ష్యాన్ని సాధించడంలో ప్రపంచ బ్యాంక్ విజయవంతమైందని చెబుతారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా పునర్నిర్మాణంలో ఇది ఎంతో సహాయపడింది. ఇది అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల అభివృద్ధిలో తన వంతు సహాయం అందిస్తుంది.

i) బ్యాంక్ ప్రారంభము నాటి సభ్యత్వం 30 దేశాల నుండి 1960లో 68 దేశాలకు మరియు 1988లో 151 దేశాలకు పెగిగిందని గుర్తించబడింది. IBRD కి ప్రస్తుతం 189 సభ్య దేశాలు ఉన్నాయి.

ii) సభ్య దేశాలకు పునర్నిర్మాణం మరియు అభివృద్ధి ప్రయోజనాల కోసం మధ్యస్థ మరియు దీర్ఘకాలిక రుణాలను (అంటే 15- 20 సంవత్సరాల కాలంలో చెల్లించాలి) బ్యాంక్ మంజూరు చేస్తుంది. ఋణము యొక్క కాల పరిమితి పరికరాల ఉపయోగించే జీవిత కాలము లేదా స్థావరాల పెట్టుబడిపై ఆధారపడి ఉంటుంది.

iii) ప్రారంభంలో ప్రపంచ బ్యాంకు యొక్క రుణాలు ప్రధానంగా యూరోపియన్ దేశాలు వారి పునర్నిర్మాణ కార్యక్రమాలకు ఆర్థిక సహాయం కోసం సూచించబడ్డాయి. తరువాత అది తన రుణ పోర్ట్‌ఫోలియోను మార్చింది మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల పేద ప్రజల కోసం నిధి పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది.

iv) ప్రపంచ బ్యాంకు సభ్య దేశాలకు ముఖ్యంగా వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్ మరియు రవాణా మొదలగు ఉత్పాదక ప్రయోజనాల కోసం రుణాలు మంజూరు చేస్తుంది. మరో మాటలో చెప్పాలంటే, మరింత అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను బ్యాంక్ బలపరుస్తుంది.

v) బ్యాంక్ యొక్క సులభముగా ఋణము అందించు విభాగమైన అంతర్జాతీయ అభివృద్ధి సంఘము (IDA) UDCs లకు చాలా తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తుంది. అయితే, సభ్యదేశాలలో ఆర్థిక అసమానత పెరుగుతూనే ఉంది. ఇంకా చాలా ఆఫ్రికన్ దేశాలు తమ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోలేదు.

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 162 08-02-2023 12:02:47

8.3.4 భారతదేశం మరియు ప్రపంచ బ్యాంకు: (India and World Bank)

"అంతర్జాతీయ అభివృద్ధి మరియు పునర్నిర్మాణ బ్యాంక్" ("International Bank for Reconstruction and Development") అనే పేరును ముసాయిదా కమిటీకి భారతదేశం మొదట సూచించింది. అప్పటి నుండి అవి రెండూ భారతదేశంలో ఆర్థికాభివృద్ధి విధానాలను రూపొందించడం నుండి ఈ విధానాల అమలుకు ఆర్థిక సహాయం చేయడం వరకు ఒకరితో ఒకరు సన్నిహిత సంబంధాన్ని పెంచుకున్నాయి. ఆర్థికాభివృద్ధికి ప్రపంచ బ్యాంకు భారత్‌కు పెద్ద ఆర్థిక సహాయం అందించింది. విద్యుత్ శక్తి, రవాణా, సమాచారం, నీటిపారుదల ప్రాజెక్టులు మరియు ఉక్కు పరిశ్రమ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ప్రపంచ బ్యాంకు భారతదేశానికి ఇచ్చిన సహాయం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించవచ్చు.

భారతదేశంలో అనేక ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు సహాయపడింది. మూలధన మార్కెట్ అభివృద్ధి, ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు, విదేశీ మార్కెట్లకు ప్రవేశం, క్రొత్త మరియు విస్తరిస్తున్న సంస్థలలో ఈక్విటీ పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాలు అనే ఐదు ప్రాధాన్యతా రంగాలను IFC గుర్తించింది. ప్రపంచ బ్యాంకు భారతదేశానికి పేదరిక నిర్మూలన మరియు ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంలో సహాయపడింది. 1980లో చైనా ప్రపంచ బ్యాంకులో సభ్యత్వం పొందే వరకు, ప్రపంచ బ్యాంకు సహాయంతో భారతదేశం అతిపెద్ద లబ్ధిదారుడు.

భారతదేశము మరియు అంతర్జాతీయ పునర్నిర్మాణ మరియు అభివృద్ధి బ్యాంకు: ఒక సుస్థిర సంబంధం

- ప్రపంచ బ్యాంక్ గ్రూపులోని ఐదు విభాగాలలో నాలుగింటిలో భారతదేశం ఒక సభ్య దేశంగా ఉంది.
  - ★ **అంతర్జాతీయ పునర్నిర్మాణ మరియు అభివృద్ధి బ్యాంకు** (**IBRD**, 1945)
  - ★ **అంతర్జాతీయ అభివృద్ధి సంఘము** (**IDA**, 1960)
  - ★ **అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్** (**IFC**, 1956)
  - ★ **బహుళ పెట్టుబడి హామీ ఏజెన్సీ** (**MIGA**, 1958)
  - ★ **పెట్టుబడి వివాదాల పరిష్కారానికి అంతర్జాతీయ సంస్థ** (**ICSID**, 1966) (భారతదేశం ఇందులో సభ్యదేశంగా లేదు.)
- బారతదేశము IBRD, IDA మరియు IFC లో ఒక స్థాపక సభ్యుడు. భారతదేశమునకు ప్రపంచ బ్యాంక్ యొక్క సహాయము 1948లో ప్రారంభమై వ్యవసాయ యంత్రాల ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసినారు.
- ఇండియాలో IFC యొక్క మొదటి పెట్టుబడి 1959లో 1.5 మిలియన్ US డాలర్లు.
- జనవరి 1994లో ఇండియా MIGA యొక్క సభ్యత్వము పొందినది.
- IBRD / IFC / IDA/ MIGA యొక్క బోర్డు డైరెక్టర్స్ సభ్యులలో భారతదేశము తరుపున ఒక డైరెక్టరు ఉన్నారు.

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 163 08-02-2023 12:02:47

8.4 ప్రపంచ వాణిజ్య సంస్థ (World Trade Organization)

ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) 1995 సం॥లో GATT గా ఆవిర్భవించినది. ఇది శాశ్వత సంస్థగా ఏర్పాటు చేయబడిన క్రొత్త అంతర్జాతీయ సంస్థ. వస్తువులు మరియు సేవలు, విదేశీ పెట్టుబడులు మరియు మేధోసంపత్తి హక్కులు మొదలగు వాణిజ్య రంగాలలో పర్యవేక్షకుడిగా పాత్ర పోషిస్తుంది. ఆర్థర్ డంకెల్ రూపొందించిన డంకెల్ డ్రాఫ్ట్, దాని సెక్రటరీ జనరల్ WTO కి ఆధారం అయ్యారు.

ప్రతి రెండు సంవత్సరాలకు, ముఖ్యమైన సమస్యలు మరియు వాణిజ్య సంబంధిత విషయాలను చర్చించడానికి మరియు పరిష్కరించడానికి సభ్య దేశాల వాణిజ్య మంత్రుల సమావేశం నిర్వహిస్తున్నారు. మొదటి WTO సమావేశం 1996 లో సింగపూర్‌లో జరిగింది. ఇటీవలి సమావేశం 2017లో అర్జెంటీనాలో జరిగింది. 2020లో కజకిస్థాన్‌లో 12వ మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించడానికి ప్రణాళిక చేయబడింది.

ప్రపంచ వాణిజ్య కేంద్రం



WTC కార్యాలయము USA లోని న్యూయార్క్‌లో ఉంది. ద్వంద్వ గోపురములుగా పిలువబడు (Twin Towers) 1973, ఏప్రిల్ 4న స్థాపించబడింది. తర్వాత దానిపై సెప్టెంబర్ 11, 2001లో విమాన దాడి జరిగి నాశనమైంది. ఇది ప్రపంచవ్యాప్తంగా, అంతర్జాతీయ వాణిజ్యంలో పాల్గొన్న వ్యాపారాలను కలుపుతుంది.

8.4.1. ప్రపంచ వాణిజ్య సంస్థ యొక్క లక్ష్యాలు: (Objectives of WTO)

ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రాథమిక ఉద్దేశ్యం అంతర్జాతీయ వ్యాపారాన్ని విస్తరించడం మరియు సరళీకృత వ్యాపార పరిమితులు ద్వారా ఆర్థిక పెంపొందించును.

i) సుంకం తగ్గింపు మరియు ఇతర అడ్డంకులను తగ్గించడం.

ii) వాణిజ్యంలో వివక్షను తొలగించడం.

iii) ఉన్నత జీవన ప్రమాణాలను పెంపొందించడం.

iv) ప్రపంచ వనరులను సరియైన రీతిలో ఉపయోగించుకోవటం.

v) అంతర్జాతీయ వాణిజ్య వృద్ధిలో సరసమైన వాటాను పొందటానికి LDCs లను ప్రోత్సహించుట.

vi) వాణిజ్య విధానాలు, పర్యావరణ విధానాలు మరియు స్థిరమైన అభివృద్ధి మధ్య సంబంధాలను నిర్ధారించడం.

WTO ఒప్పందాలు

వాణిజ్య సంబంధిత అంశాలు మేధోసంపత్తి హక్కులపై ఒప్పందం (Agreement on Trade Related Intellectual Property Rights (TRIPs))



మేధోసంపత్తి హక్కులలో కాపీ హక్కు, వాణిజ్య గుర్తులు, పేటెంట్లు, భౌగోళిక సూచనలు, వాణిజ్య రహస్యాలు, పారిశ్రామిక నమూనాలు మొదలైనవి ఉన్నాయి. ప్రక్రియ హక్కులకు బదులుగా ఉత్పత్తి హక్కులను (industrial designs) ఇవ్వడానికి TRIPS ఒప్పందం అనుమతినిస్తుంది. రక్షణ కాల

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 164 08-02-2023 12:02:47

పరిమితి పేటెంట్లకు 20 సంవత్సరాలు, కాపీ హక్కులకు 50 సంవత్సరాలు, వ్యాపార గుర్తులకు 7 సంవత్సరాలు మరియు నమూనా రూపకల్పన (layout designs)కు 10 సంవత్సరాలు, TRIPS ఫలితంగా, విత్తనాలు, మందులు, ఎరువులు మరియు పురుగుమందుల కోసం అభివృద్ధి చెందిన దేశాలపై, LDCs లపై ఆధారపడటం పెరిగింది. రైతులు తమ విత్తనాల కోసం పారిశ్రామిక సంస్థలపై ఆధారపడి ఉన్నారు.

మీకు తెలుసా?

1995లో ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) ఒప్పందం వాణిజ్యంలో ఆస్తి ఒప్పందం అంతర్జాతీయ మేధోసంపత్తి చట్టం మరియు విధాన నిర్ణయం తయారీలో మార్పులను తీసుకువచ్చింది. మేధోసంపత్తి ఒప్పందంలోని లోపాలు మరియు అసమానతలు వాణిజ్యానికి హానికరం మరియు దాని ఉపయోగానికి ఆటంకం కలిగిస్తున్నప్పటికీ, TRIPS లు వాణిజ్య సంబంధిత కార్యకలాపాలకు మద్దతు ఇచ్చినప్పటికీ, సంస్థలు వివిధ జాతీయ విధానాలకు కట్టుబడి ఉండటానికి మార్గాలు ఉన్నాయి.

వాణిజ్య సంభందిత పెట్టుబడి చర్యలపై ఒప్పందము Agreement on Trade Related Investment Measures (TRIMs)

TRIMs లు దేశంలో విదేశీ పెట్టుబడులకు సంబంధించిన షరతులు లేదా పరిమితులకు సంబంధించినవి. జాతీయ సంస్థలతో సమానంగా విదేశీ కంపెనీలకు సమానమైన ప్రాధాన్యతను ఇవ్వాలని ఇది పిలుపునిచ్చింది. TRIMs లను అభివృద్ధి చెందుతున్న దేశాలు విస్తృతంగా ఉపయోగిస్తున్నాయి. క్రింది ప్రాతిపదికన విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలను తొలగించాలి.

- ఏ ప్రాంత పెట్టుబడిపై పరిమితి లేదు.
- స్థానిక వస్తువుల వాడకంపై ఎటువంటి నిర్బంధము ఉండరాదు.
- తప్పనిసరి ఎగుమతులు లేవు
- యాజమాన్య హక్కులు (రాయల్టీ) డివిడెండ్ మరియు వడ్డీ ఆదాయాన్ని దేశానికి రప్పించడానికి ఎటువంటి పరిమితి లేదు.
- వ్యాపార సమతుల్యత అవసరం లేదు. అనగా దిగుమతులు మరియు ఎగుమతులను మించకూడదు.

సేవల వాణిజ్యంపై సాధారణ ఒప్పందం [General Agreement on Trade in Services (GATS)]

బ్యాంకింగ్, భీమా, రవాణా, కమ్యూనికేషన్ మొదలైన సేవల వాణిజ్యాన్ని అంతర్లీనము చేసే మొదటి బహుపాక్షిక నియమాలు GATS . సభ్య దేశాలు ఎటువంటి వివక్ష లేకుండా MFN (మోస్ట్ ఫేవర్డ్ నేషన్) హోదాను మిగతా అన్ని దేశాలకు విస్తరించాల్సి ఉంది. సేవలపై అన్ని సంబంధిత చట్టాలు మరియు నిబంధనలను ప్రచురించడం ద్వారా పారదర్శకతను కొనసాగించాలి.

దశలవారీగా మల్టీ ఫైబర్ ఒప్పందము [Phasing out of Multi Fibre Agreement (MFA)]

మల్టీ ఫైబర్ ఒప్పందం 1974 నుండి వస్త్రాలు మరియు దుస్తులలో ప్రపంచ వాణిజ్యాన్ని నిర్వహిస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలు అభివృద్ధి చెందిన దేశాలకు వస్త్రాల ఎగుమతిపై కోటాను విధించింది. ఈ కోటా వ్యవస్థను పదేళ్ల వ్యవధిలో దశలవారీగా తొలగించాల్సి ఉంది. ఇది భారతదేశానికి మేలు చేసింది.

వ్యవసాయంపై ఒప్పందం [Agreement on Agriculture (AoA)]

వ్యవసాయాన్ని మొదటిసారి GATT క్రింద చేర్చారు. ఒప్పందం యొక్క ముఖ్యమైన అంశాలు సుంకం, సుంకం కోతలు మరియు సబ్సిడీ తగ్గింపు.

వివాదాల పరిష్కార సంస్థ (Dispute Settlement Body)

వివాదాల పరిష్కార సంస్థ విధానపరమైన జాప్యాలకు ముగింపు పలికింది. ఏదైనా వివాదాన్ని 18 నెలలు లోపల పరిష్కరించుకోవడం తప్పనిసరి.

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 165 08-02-2023 12:02:48

బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థ ద్వారా వివాదాలు పరిష్కరించబడతాయి. ఏదేమైనా, ఈ వ్యవస్థ నిర్దేశించిన షరతుల కారణంగా భారతదేశం భారీ ఎగుమతి ఆదాయాన్ని కోల్పోయింది.

8.4.2 ప్రపంచ వాణిజ్య సంస్థ యొక్క విధులు (Functions of WTO)

i) ఇది ఒప్పందం యొక్క లక్ష్యాలు మరియు బహుపాక్షిక వాణిజ్య ఒప్పందాల అమలు, పరిపాలన మరియు కార్యకలాపాలను సులభతరం చేస్తుంది.

ii) ఒప్పందాలకు సంబంధించిన విషయాలలో వారి బహుపాక్షిక వాణిజ్య సంబంధాలకు సంబంధించి, దాని సభ్యుల మధ్య చర్చలకు ఇది ఫోరమ్‌ను (సమావేశం) ఏర్పాటు చేస్తుంది.

iii) ఇది వివాదాల పరిష్కారానికి సంబంధించిన నియమాలు మరియు విధానాలపై అవగాహనను నిర్వహిస్తుంది.

iv) ప్రపంచ ఆర్థిక విధానం తయారిలో సమన్వయాన్ని సాధించాలనే ఉద్దేశ్యంతో IMF మరియు ప్రపంచ బ్యాంకు మరియు దాని అనుబంధ సంస్థలతో సహకరిస్తుంది.

ప్రపంచ వ్యాపార సంస్థ యొక్క ప్రధాన విధులు
(Major WTO Functions)

- ❖ WTO వర్తక ఒప్పందాలను నిర్వహించడం.
- ❖ వాణిజ్య చర్చలకోసం వేదిక.
- ❖ వాణిజ్య వివాదాలను పరిష్కరించడం.
- ❖ జాతీయ వాణిజ్య విధానాలను పర్యవేక్షించుట.
- ❖ అభివృద్ధి చెందుచున్న దేశాలకు సాంకేతిక సహాయం మరియు శిక్షణనిచ్చుట.
- ❖ ఇతర అంతర్జాతీయ సంస్థలతో సహకరించుట.

8.4.3 WTO యొక్క విజయాలు (Achievements of WTO)

WTO యొక్క ప్రధాన విజయాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1) BoP సమస్యలకు నియంత్రణ చర్యల ఉపయోగం గణనీయంగా తగ్గింది.

2) సేవల వాణిజ్యం బహుపాక్షిక వ్యవస్థలోకి తీసుకురాబడింది మరియు అనేక దేశాలు, వస్తువుల మాదిరిగా, వాణిజ్యం మరియు పెట్టుబడుల కోసం తమ మార్కెట్లను తెరుస్తున్నాయి.

3) వాణిజ్య విధాన సమీక్షా విధానం వాణిజ్య విధాన పరిణామాలను నిరంతరం పర్యవేక్షించే ప్రక్రియను సృష్టించింది.

మంత్రి వర్గ సమావేశం
(WTO Ministerial Conferences)

ప్రపంచ వాణిజ్య సంస్థ

01 సింగపూర్, 9-13 డిసెంబర్ 1996
02 జెనీవా, 18-20 మే 1998
03 సీటల్, నవంబర్ 30- డిసెంబర్ 3, 1999
04 దోహా, 9-13 నవంబర్ 2001
05 కాన్కున్, 10 - 14 సెప్టెంబర్, 2003
06 హాంగ్‌కాంగ్, 13- 18 డిసెంబర్ 2005
07 జెనీవా, 30 నవంబర్ - 2 డిసెంబర్, 2009
08 జెనీవా, 15-17 డిసెంబర్, 2011
09 బాలి, 3 - 6 డిసెంబర్ 2013
10 నైరోబి, 15 - 18 డిసెంబర్ 2015
11 బియూనోస్ ఏరీస్, 10-13 డిసెంబర్ 2017
12 కజకిస్తాన్ - 2020

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 166 08-02-2023 12:02:48

8.4.4 ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) మరియు భారతదేశం (WTO and India)

భారతదేశం WTO యొక్క వ్యవస్థాపక సభ్యదేశం. భారతదేశం బహుషాక్షిక వాణిజ్య విధానాన్ని ఇష్టపడుతుంది. ఇది MFN స్థితిని పొందుతుంది మరియు అన్ని ఇతర వ్యాపార భాగస్వాములకు ఒకే స్థితిని అనుమతిస్తుంది. ఈ క్రింది కారణాల వల్ల భారతదేశం WTO నుండి లాభపడింది:

1. ముడి పదార్థాలు, విడి భాగాలు మరియు మూలధన వస్తువులపై సుంకం రేట్లను తగ్గించడం ద్వారా, భారతదేశం అభివృద్ధి అవసరాలను తీర్చడానికి ఎక్కువ దిగుమతి చేసుకోగలిగింది. భారతదేశ దిగుమతులు పెరుగుతూనే ఉన్నాయి.
2. భారతదేశం అనేక దేశాలలో ఎటువంటి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు లేకుండా మార్కెటింగ్ సదుపాయం పొందుతుంది.
3. తక్కువ ఖర్చుతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం పొందబడింది.
4. వాణిజ్య వివాదాలను త్వరగా పరిష్కరించడంలో భారతదేశం మెరుగైన స్థితిలో ఉంది.
5. భారతీయ ఎగుమతిదారులు విస్తృత మార్కెట్ సమాచారం వలన లబ్ధిపొందారు.

8.5 వాణిజ్య బ్లాక్స్ (Trade Blocks)



కొన్ని దేశాలు తమ మధ్య అనవసరమైన పోటీని నివారించడానికి తమ ఆర్థిక వ్యవస్థలను ఏకీకృతం చేయడం ద్వారా తమకు వ్యాపార అవకాశాలను సృష్టిస్తాయి. ట్రేడ్ బ్లాక్స్ పరస్పర ప్రయోజనం కోసం దేశాల మధ్య లేదా వాటి మధ్య వివిధ రకాల ఏర్పాట్లను కలిగి ఉంటాయి. ఆర్థిక సమైక్యత సరళీకృత వాణిజ్యము, కస్టమ్స్ యూనియన్, సాధారణ మార్కెట్ మరియు ఆర్థిక యూనియన్ రూపంలో ఉంటుంది.

- **స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతం (A free trade area)** అంటే వాణిజ్య కూటమిని కలిగి ఉన్న ప్రాంతం. దీని సభ్య దేశాలు స్వేచ్ఛా-వాణిజ్య ఒప్పందం (FTA) పై సంతకం చేశాయి. ఇటువంటి ఒప్పందాలలో వాణిజ్య అవరోధాలను తగ్గించడానికి కనీసం రెండు దేశాల మధ్య సహకారం ఉంటుంది. ఉదా॥ SAFTA, EFTA.
- కస్టమ్స్ యూనియన్ ఒక రకమైన ట్రేడ్ బ్లాక్‌గా నిర్వచించబడింది. ఇది సభ్యదేశములలో సుంకం లేని స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతంతో మరియు (సభ్యులలో సున్నా సుంకాలు) సాధారణ బాహ్య సుంకంతో కూడి ఉంటుంది. ఉదా॥ BENELUX (బెల్జియం, నెదర్లాండ్ మరియు లక్సంబర్గ్)
- వాణిజ్య ఒప్పందాల ద్వారా సాధారణ మార్కెట్ స్థాపించబడింది. భౌగోళిక పరిధిలోని దేశాలచే ఏర్పడిన సమూహం, స్వేచ్ఛా వాణిజ్యం మరియు స్వేచ్ఛా ఉద్యమం, కార్మిక మరియు మూలధనం యొక్క స్వేచ్ఛా కదలికను ప్రోత్సహించే భాగం. ఉదా॥ యూరోపియన్ కామన్ మార్కెట్ (ECM)
- ఆర్థిక సంఘం కస్టమ్స్ యూనియన్‌లో ఒక సాధారణ మార్కెట్‌ను కలిగి ఉంటుంది. సభ్యదేశాలకు ఉత్పత్తి నియంత్రణ, వస్తువుల కదలిక స్వేచ్ఛ, సేవలు మరియు ఉత్పత్తి కారకాలు మరియు సాధారణ బాహ్య వాణిజ్య విధానం రెండింటిపై సాధారణ విధానాలు ఉన్నాయి. (ఉదా॥ యూరోపియన్ ఎకనామిక్ యూనియన్)

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 167 08-02-2023 12:02:48

సంస్థ (Institution)	ప్రధాన కార్యాలయము (Headquarters)	స్థాపించబడిన సంవత్సరము Year of Establishment
సౌత్ ఏషియన్ అసోసియేషన్ ఫర్ రీజినల్ కోపరేషన్ (SAARC)	ఖాట్మండు	1985
ఏసియన్ (ASEAN)	బ్యాంకాక్	1967
బ్రిక్స్ (BRICS)	షాంగై	2001

8.6 దక్షిణ ఆసియా ప్రాంతీయ సహకార సంఘము [South Asian Association For Regional Co-Operation (SAARC)]

సౌత్ ఏషియన్ అసోసియేషన్ ఫర్ రీజినల్ కో-ఆపరేషన్ (SAARC) అనేది దక్షిణాసియా దేశాల సంస్థ. ఇది 8 డిసెంబర్ 1985న స్థాపించబడింది. ఆర్థిక మరియు సామాజిక పురోగతి, దక్షిణాసియా ప్రాంతంలో సాంస్కృతిక అభివృద్ధి మరియు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో స్నేహం మరియు సహకారం కోసం స్థాపించబడింది. సార్క్ సమూహంలో బంగ్లాదేశ్ భూటాన్, ఇండియా, మాల్దీవులు, నేపాల్, పాకిస్తాన్ మరియు శ్రీలంక దేశములున్నవి. ఏప్రిల్ 2007లో, ఆఫ్ఘనిస్తాన్ ఎనిమిదవ సభ్యదేశమైనది. సహకారం అంగీకరించిన రంగాలలో ఉమ్మడి చర్య ద్వారా సభ్య దేశాల ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయడం సంస్థ యొక్క ప్రాథమిక లక్ష్యం. సార్క్ సెక్రటేరియట్ జనవరి 16, 1987 న ఖాట్మండు (నేపాల్) లో స్థాపించబడింది. మొదటి సార్క్ శిఖరాగ్ర సదస్సు 1985 సంవత్సరంలో ఢాకాలో జరిగింది. సార్క్ సమావేశములు రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగును. ఇటీవల, 20వ సార్క్ శిఖరాగ్ర సమావేశాన్ని శ్రీలంక 2018 లో నిర్వహించింది.

8.6.1 సార్క్ యొక్క లక్ష్యాలు (Objectives of SAARC)

సార్క్ యొక్క చార్టర్ (సంగ నిర్మాణ వ్యవహార నిబంధనలు) యొక్క ఆర్టికల్ (వ్యాసము) SAARC ప్రకారం, సంఘము యొక్క లక్ష్యాలు క్రింది విధంగా ఉన్నాయి

i) దక్షిణ ఆసియా ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడం మరియు వారి జీవన ప్రమాణ స్థాయిని మెరుగుపరచడం.

SAARC సభ్య దేశములు


భారత్


భూటాన్


పాకిస్థాన్


నేపాల్


బంగ్లాదేశ్


మాల్దీవులు


శ్రీలంక


ఆఫ్ఘనిస్తాన్

దాని ఏడుగురు వ్యవస్థాపక సభ్యులు బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, మాల్దీవులు, నేపాల్, పాకిస్తాన్ మరియు శ్రీలంక 3 ఏప్రిల్, 2007న ఆఫ్ఘనిస్తాన్ చేరింది.

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 168 08-02-2023 12:02:48

ii) ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతి మరియు సాంస్కృతిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి.

iii) దక్షిణ ఆసియా దేశాలలో సామూహిక స్వాలంబనను ప్రోత్సహించడం మరియు బలోపేతం చేయడం.

iv) పరస్పర విశ్వాసం, అవగాహన మరియు ఒకరి సమస్యలను పరిష్కరించుకోవడానికి దోహదం చేయడం.

v) ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, సాంకేతిక మరియు శాస్త్రీయ రంగాలలో క్రియాశీల సహకారం మరియు పరస్పర సహాయాన్ని ప్రోత్సహించడం.

vi) ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో సహకారాన్ని బలోపేతం చేయడం.

vii) ఆసక్తి గల ఉమ్మడి విషయాలపై అంతర్జాతీయ వేదికలలో తమలో తాము సహకారాన్ని బలోపేతం చేసుకోవడం.

viii) ఇలాంటి లక్ష్యాలు మరియు ప్రయోజనాలతో అంతర్జాతీయ మరియు ప్రాంతీయ సంస్థలతో సహకరించడం.

8.6.2 సార్క్ యొక్క విధులు (Functions of SAARC)

సార్క్ యొక్క ప్రధాన విధులు క్రింది విధంగా ఉన్నాయి.

1. ఈ ప్రాంతంలో సహకార నిర్వహణ
2. సభ్య దేశాలతో సంబంధం ఉన్న సాధారణ సమస్యల వివరణ.
3. సభ్య దేశాల మధ్య బలమైన సంబంధాన్ని ఏర్పరచుకోవడం.
4. వివిధ కార్యక్రమాల ద్వారా పేదరికాన్ని తొలగించడం.
5. ఈ ప్రాంతంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించడం.

8.6.3 సార్క్ సాధించిన విజయాలు (Achievements of SAARC)

1. సార్క్ వాణిజ్య ఒప్పంద ప్రాధాన్యత (SAARC) ఏర్పాటు మరియు దిగుమతులపై సుంకం మరియు సుంకం కాని అడ్డంకులను తగ్గించడం.
2. వ్యవసాయం, సమాచారం, విద్య, ఆరోగ్యం మరియు జనాభా, గ్రామీణాభివృద్ధి, విజ్ఞానము మరియు సాంకేతికము పర్యాటకం మొదలైన రంగాలలో సార్క్ దేశాల మధ్య ఆర్థిక సహకారానికి సాంకేతిక కమిటీలనుఏర్పాటు చేయడం.
3. పేదరికం తగ్గింపు కార్యక్రమాలపై సమాచారాన్ని మార్పిడి చేయడానికి సార్క్ మూడు అంచెల యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. ఇది సభ్య దేశాలకు పంపబడుతుంది.
4. 1988లో సార్క్ వ్యవసాయ సమాచార కేంద్రం [సార్క్ అగ్రికల్చరల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (SAIC)] మత్స్య, అటవీ మొదలైన వ్యవసాయ సంబంధిత వనరులకు కేంద్ర సమాచార సంస్థగా పనిచేస్తుంది.
5. అభివృద్ధి ప్రాజెక్టులు, మానవ వనరుల అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులకు దక్షిణాసియా అభివృద్ధి నిధి (ఎస్ఐడిఎఫ్) ఏర్పాటు చేయబడినది. ఈ సుదీర్ఘ లక్ష్యాల వలన, అంతర్ సార్క్ వాణిజ్యం గత 30 ఏళ్ళలో మూడు శాతానికి మించి లేదు.

8.7 ఆగ్నేయ ఆసియా దేశాల కూటమి (Association of South East Asian Nations (ASEAN))

ASEAN 8 ఆగస్టు, 1967న బ్యాంకాక్‌లో ఐదు అసలు సభ్య దేశాలచే స్థాపించబడింది. అవి: ఇండోనేషియా, మలేషియా, ఫిలిఫీన్స్, సింగపూర్ మరియు థాయ్‌లాండ్. తరువాత బ్రూనై దారుస్సలాం, వియత్నాం, లావోస్, మయన్మార్ మరియు కంబోడియా వంటి దేశాలు కూటమిలో చేరాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 169 08-02-2023 12:02:48

ఆగ్నేయ ఆసియా దేశాల కూటమి


బ్రూనర్ దారుస్సలం


కంబోడియా


ఇండోనేషియా


లావోస్


మలేషియా


మయన్మార్


ఫిలిఫీన్స్


సింగపూర్


థాయ్‌లాండ్


వియత్నాం

ASEAN యొక్క పది మంది సభ్యులతో పాటు, ఆరుగురు "సంభాషణ భాగస్వాములు" ఉన్నారు. వారు దాని చర్చలలో పాల్గొంటున్నారు. అవి చైనా, జపాన్, ఇండియా, దక్షిణ కొరియా, న్యూజిలాండ్ మరియు ఆస్ట్రేలియా ASEAN దేశాలు FTA నుండి లబ్ధిపొందుతాయని భావిస్తున్నారు. ఎందుకంటే ఇది సుంకం మరియు సుంకేతర అడ్డంకులను తగ్గిస్తుంది. సాధారణ చారిత్రక మరియు సాంస్కృతిక నేపథ్యం సభ్యదేశంగా చేసింది. ట్రేడ్ బ్లాక్‌ను స్థాపించడం ద్వారా సభ్యదేశాలు తమ ఐక్యతను మరియు సంఘీభావాన్ని కొనసాగించుచున్నవి. ప్రపంచీకరణ మరియు వివేకవంతమైన స్థూల ఆర్థిక విధానాలను అనుసరించు ASEAN దేశాలకు విదేశీ వాణిజ్యం జీవనాధీ వంటిది. సభ్య దేశాల ప్రభుత్వ అధిపతుల ASEAN శిఖరాగ్ర సదస్సు, ASEAN యొక్క సహకారానికి అత్యున్నత వేదిక. దీని సమావేశాలు మూడేళ్ళకు ఒకసారి జరుగుతాయి. ASEAN విదేశాంగ మంత్రుల సమావేశం తదుపరి అత్యున్నత నిర్ణయం తీసుకొనే సంస్థ.

ASEAN తో భారతదేశం యొక్క సంబంధం 1922లో ప్రారంభమైంది. భారతదేశం ASEAN యొక్క 'రంగాల సంభాషణ భాగస్వామి' మారింది. భారతదేశానికి ASEAN దేశాలు భౌగోళిక సామీప్యంగా ఉన్నందున రవాణా ఖర్చులు తగ్గి ఎగుమతులు వేగంగా మరియు సులభతరం చేస్తుంది.

8.7.1 ఆసియన్ యొక్క లక్ష్యాలు (Objectives of ASEAN)

ASEAN ప్రకటన కూటమి యొక్క లక్ష్యాలు మరియు ప్రయోజనాలను తెలియజేస్తుంది.

(i) ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధి సామాజిక పురోగతి మరియు సాంస్కృతిక అభివృద్ధిని వేగవంతం చేయడం.

(ii) ప్రాంతీయ శాంతి మరియు స్థిరత్వాన్ని ప్రోత్సహించుట మరియు ఐక్యరాజ్యసమితి చార్టరు యొక్క సూత్రాలకు కట్టుబడి ఉండడం.

(iii) ప్రభుత్వ తనిఖీ రంగంలో జ్ఞానం మరియు అనుభవ మార్పిడి ద్వారా ASEAN సభ్యులలో సహకారాన్ని ప్రోత్సహించడం.

(iv) సభ్యులలో పరిశోధన, శిక్షణ మరియు విద్యకు అనుకూలమైన వాతావరణం మరియు సౌకర్యాలు కల్పించడం.

(v) సమాచార కేంద్రంగా సేవలందించుట మరియు ఇతర అంతర్జాతీయ సంస్థలతో ASEAN ఒక బంధముగా ఏర్పడుట.

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 170 08-02-2023 12:02:48

8.7.2 ఆసియాన్ యొక్క విధులు (Functions of the ASEAN)

(i) ఇది యూరోపియన్ యూనియన్ వంటి ఒకే ప్రాంతీయ మార్కెట్‌ను సృష్టించడం ద్వారా ..... వస్తు సేవలు మరియు పెట్టుబడుల యొక్క స్వేచ్ఛా కదలికను సులభతరం చేస్తుంది.

(ii) ఇది ఒక సభ్య దేశం యొక్క విక్రయదారులకు అన్ని ఇతర సభ్య దేశాల మార్కెట్‌లలో స్వేచ్ఛగా అమ్మడానికి సదుపాయాన్ని అందిస్తుంది. ఈ ప్రాంతంలో వృద్ధిని ప్రోత్సహిస్తుంది.

(iii) ఇది వివిధ దేశాల వ్యాపారాల మధ్య వ్యాపార పోటీతత్వాన్ని మెరుగుపరుస్తుంది మరియు సభ్య దేశాల మధ్య అంతరాలను తగ్గిస్తుంది.

(iv) ఇది సభ్య దేశాలకు మార్కెట్ మరియు పెట్టుబడి అవకాశాలకు మార్గం సుగమం చేస్తుంది.

(v) ఇది పరిశ్రమ మరియు వాణిజ్యంతో సహా అనేక రంగాలలో సహకారాన్ని ప్రోత్సహిస్తుంది.

అన్ని ఆసియాన్ ఆర్థిక వ్యవస్థలు 1997 సంవత్సరంలో గొప్ప ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నాయి.

8.8 బ్రిక్స్ (BRICS)

బ్రిక్స్ ఐదు ప్రధాన అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థల సంక్షిప్త రూపం. అవి: బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా మరియు దక్షిణాఫ్రికా. వాస్తవానికి మొదటి నాలుగు దేశాలను దక్షిణాఫ్రికా ప్రవేశానికి ముందు 2010లో "బ్రిక్"గా వర్గీకరించారు. 2001లో 'బ్రిక్' అనే పదాన్ని రూపొందించారు. ప్రాంతీయ వ్యవహారాలపై గణనీయమైన ప్రభావానికి బ్రిక్స్ సభ్యులు ప్రసిద్ధి చెందారు. 2009 నుండి బ్రిక్స్ దేశాలు ఏటా అధికారిక శిఖరాగ్ర సమావేశాలలో సమావేశమవుతాయి. జూలై 2018లో దక్షిణాఫ్రికా 10 వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇచ్చింది. బ్రిక్స్ సమావేశం 2018 ఎజెండాలో సమగ్ర వృద్ధి, వాణిజ్య సమస్యలు, ప్రపంచ పాలన, సంపద వాటా, అంతర్జాతీయ శాంతి మరియు భద్రతను కల్పించాయి.



దీని ప్రధాన కార్యాలయం చైనాలోని షాంఘై నగరంలో ఉంది. గతంలో బ్రిక్స్ అభివృద్ధి బ్యాంక్ అని పిలువబడే ఆధునిక అభివృద్ధి బ్యాంక్ (ఎన్‌డిబి) ను బ్రిక్స్ దేశాలు స్థాపించాయి. మొట్టమొదటి బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం మాస్కోలో జరిగింది మరియు దక్షిణాఫ్రికాలో జూలై 2018లో జోహానెస్‌బర్గ్‌లో పదవ సదస్సును నిర్వహించింది. 2012 మరియు 2016లో వరుసగా నాల్గవ మరియు ఎనిమిదవ శిఖరాగ్ర సమావేశాలను నిర్వహించే అవకాశం భారతదేశానికి దక్కింది.

బ్రిక్స్ గురించి కొన్ని నిజాలు
(Few Facts About The BRICS)

- బ్రిక్స్ దేశాలు ప్రపంచ దేశీయ ఉత్పత్తి మొత్తములో 21 శాతము పొందినవి.గత 15 సంవత్సరములలో ప్రపంచ GDPలో తమ వంతును మూడు రెట్లు పెంచుకొన్నాయి.
- ప్రపంచ జనాభాలో 43 శాతము BRICS దేశాలలో ఉన్నారు.
- BRICS దేశాలు సుమారు $ 4.4 ట్రిలియన్ విదేశీ ద్రవ్య నిల్వను కలిగి ఉన్నాయి.

8.8.1 బ్రిక్స్ యొక్క లక్ష్యాలు (Objectives of BRICS)

1. ప్రత్యేకమైన ట్రేడ్ బ్లాక్ ఏర్పాటు చేయడం ద్వారా వాణిజ్య సహకారాన్ని పెంచడం.

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 171 08-02-2023 12:02:48

2. డాలర్‌కు బదులుగా ఇతర కరెన్సీని ఉపయోగించడం. డాలర్ ఆధిపత్య కరెన్సీ కాబట్టి BRICS డాలర్ ప్రభావాన్ని నియంత్రిస్తుంది. బ్రిక్స్ ప్రత్యామ్నాయ కరెన్సీలలో పనిచేసే దేశాలుకు సహాయపడుతుంది. ఈ విషయములో వారు ఎంతో విజయం సాధించారు.
3. ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడం.
4. వాణిజ్య సహకారం కోసం అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రత్యేక ట్రేడ్ బ్లాక్ (వాణిజ్య విభాగం)ను తయారుచేయుట.

8.8.2 బ్రిక్స్ యొక్క విధులు (Functions of BRICS)

1. ఇది మరింత చట్టబద్ధమైన అంతర్జాతీయ వ్యవస్థ యొక్క ప్రమోటర్‌గా (ప్రోత్సాహకుడిగా) పనిచేస్తుంది మరియు UN భద్రతా మండలి యొక్క సంస్కరణను కూడా సమర్థిస్తుంది.
2. ఈ గ్రూపులో గల దేశాలు దక్షిణ–దక్షిణ (South-South) దేశాల సహకారమును అభివృద్ధిపరచు సంస్థగా పనిచేస్తుంది.
3. అభివృద్ధి చెందుతున్న మరియు అభివృద్ధి చెందిన దేశాల మధ్య పెరుగుతున్న అంతరాన్ని తగ్గించడానికి ఇవి ఒక మధ్యవర్తిగా పనిచేస్తుంది. ఉదాహరణకు, BRICS , వ్యవసాయ విధానాలకు అనుకూలమైన రూపకల్పన చేయడానికి బ్రిక్స్ దేశాలు ప్రాధాన్యత ఇస్తున్నాయి.
4. అభివృద్ధి చెందుతున్న దేశాలకు వాణిజ్య మరియు వాతావరణ మార్పులు వంటి రంగాలలో చర్చల ద్వారా అభివృద్ధి చెందించుటకు ఇది ప్రశంసనీయమైన సహకారాన్ని అందిస్తుంది.
5. ఇది ఆర్థిక సహకారానికి మించి సమాచార మార్పిడికి వేదికగా (economic cooperation) పని చేస్తుంది.
6. గ్లోబల్ ఫోరమ్ (ప్రపంచ వేదిక) లో మధ్య తరగతి దేశముల యొక్క ప్రయోజనాలను పరిరక్షించుటలో ఇది ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది.

8.8.3 బ్రిక్స్ సాధించిన విజయాలు (Achievements of BRICS)

బ్రిక్స్ సాధించిన కొన్ని ప్రధాన విజయాలు

- అత్యవసర కాలానికి అరేంజ్‌మెంట్ (CRA) స్థాపన చేసినందున దాని సభ్యుల ఆర్థిక మరియు నిధి రంగాలలో ఎకీకృతమై పనిచేయుటను బలపరిచినది.
- బ్రెజిల్‌లో జరిగిన ఆరవ బ్రిక్స్ సదస్సులో, సభ్య దేశాలు, ఆసియా అభివృద్ధి బ్యాంకు మరియు ప్రపంచ బ్యాంకు తరహాలో 2015లో చైనాలోని షాంగైలో ప్రధాన కార్యాలయాలతో నూతన అభివృద్ధి బ్యాంకు (న్యూ డివలప్ మెంట్ బ్యాంక్) ను రూపొందించే ఒప్పందంపై సంతకం చేశాయి.
- ఆర్థిక సామర్థ్యం మరియు జనాభా అభివృద్ధి బ్రిక్స్ దేశాలను, ప్రపంచ ఎజెండాను నిర్ణయించడంలో మరియు ప్రపంచ పాలనలో ఆధిక్యము పొందుటలో ప్రముఖ స్థానంలో ఉన్నాయి.

ప్రపంచ జనాభాలో బ్రిక్స్ 43% వాటాను కలిగి ఉందని గుర్తుంచుకోవాలి. కానీ ప్రపంచ జిడిపిలో 21% మాత్రమే కలిగి ఉంది.

సారాంశము (Summary)

అంతర్జాతీయ ఆర్థిక సంస్థలపై ప్రస్తుత అధ్యాయం వాణిజ్య సంబంధిత సమస్యలు మరియు పరపతి సాకర్యాల సమస్యను పరిష్కరించడంలో IMF పోషించిన పాత్రను చర్చిస్తుంది. IMF యొక్క ఆర్థిక, నియంత్రణ మరియు సంప్రదింపుల విధులు మరియు భారతదేశానికి దాని ప్రయోజనాలు చర్చించబడ్డాయి. ఇంకా, ప్రపంచ బ్యాంక్ మరియు WTO యొక్క లక్ష్యాలు, విధులు మరియు విజయాలు ఉన్నాయి. అలాగే, WTO అమలు చేసిన వివిధ ఒప్పందాలైన TRIPS, TRIMS, GATS, AoA, MFA పై చర్చించారు.

అధ్యాయం యొక్క చివరి భాగం సార్క్ (దక్షిణాసియా దేశాలు), ఆసియాన్ (సౌత్ ఈస్ట్

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 172 08-02-2023 12:02:48

ఆసియా) మరియు బ్రిక్స్ వంటి వాణిజ్య విభాగాలలో ప్రాంతీయ ఆర్థిక సమైక్యత మరియు వారి విజయాలను గురించి వివరిస్తుంది.

పదకోశం

- **నిర్మాణాత్మక సర్దుబాటు సౌకర్యం (Structural Adjustment Facility):** బలమైన స్థూల ఆర్థిక మరియు నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టడానికి, పేద సభ్య దేశాలకు రాయితీ నిబంధనలపై అదనపు చెల్లింపుల సహాయాన్ని అందించడం.
- **ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు (Special Drawing Rights):** అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) చేత సృష్టించబడిన అంతర్జాతీయ ద్రవ్య రిజర్వ్ కరెన్సీ. ఇది సభ్య దేశాలకు ప్రస్తుతమున్న డబ్బు నిల్వలకు అనుబంధంగా పనిచేస్తుంది.
- **వాణిజ్య సంబంధిత మేధోసంపత్తి హక్కులు [Trade Related Intellectual Property Rights (TRIPs)]:** TRIPs లో కాపీ హక్కు, వ్యాపార చిహ్నం, పేటెంట్లు, భౌగోళిక సూచనలు, పారిశ్రామిక నమూనాలు మరియు సూక్ష్మజీవుల మొక్కల ఆవిష్కరణ ఉన్నాయి.
- **వాణిజ్య సంబంధిత పెట్టుబడి హక్కులు [Trade Related Investment Rights (TRIMs)]:** TRIMs దేశంలో విదేశీ పెట్టుబడులకు సంబంధించి విధించిన షరతులు లేదా పరిమితులకు సంబంధించినవి
- **బహుపాక్షిక వాణిజ్య ఒప్పందం (Multilateral trade agreement):** ఇది దేశాల మధ్య రూపొందు బహుళ జాతీయ చట్టపరమైన లేదా వాణిజ్య ఒప్పందాలు. ఇది రెండు కంటే ఎక్కువ దేశాల మధ్య ఒప్పందమే కానీ, చాలా దేశాల మధ్య కాదు.
- **వాణిజ్య విభాగాలు (Trade blocks):** అవి అంతర్జాతీయ వాణిజ్యంలో కలిసి పాల్గొనే దేశాల సమితి మరియు సాధారణంగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం లేదా ఇతర సంఘాల ద్వారా సంబంధం కలిగి ఉంటాయి.
- **స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతం (Free Trade Area):** వాణిజ్య కూటమిని కలిగి ఉన్న ప్రాంతం. దీని సభ్య దేశాలు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA) పై సంతకం చేశాయి. ఇటువంటి ఒప్పందాలలో వాణిజ్య అవరోధాలను తగ్గించడానికి కనీసం రెండు దేశాల మధ్య సహకారం ఉంటుంది.
- **సుంక సంఘము (Customs Union):** సాధారణ బాహ్య సుంకంతో స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతం (సభ్యుల మధ్య సున్నా సుంకాలు)
- **సాధారణ మార్కెట్ (Common Market):** సుంక రహిత వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి మరియు దాని సభ్యులలో కార్మిక మరియు మూలధనం యొక్క స్వేచ్ఛా కదలికను ప్రోత్సహించడానికి భౌగోళిక ప్రాంతంలోని దేశాలు ఏర్పాటు చేసిన సమూహం.
- **ఎకనామిక్ యూనియన్ (Economic Union):** ఇది సుంక సంఘముతో కూడిన సాధారణ మార్కెట్‌తో కలిసి ఉంటుంది. పాల్గొనే దేశాలకు ఉత్పత్తి నియంత్రణ, వస్తువుల కదలికలో స్వేచ్ఛా, సేవలు, ఉత్పత్తి కారకాలు మరియు సాధారణ, బాహ్య వాణిజ్య విధానం రెండిటిని కలిగియున్నవి.

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 173 08-02-2023 12:02:49

మాదిరి ప్రశ్నలు

I7XQH

భాగము – అ

బహుళ ఎంపిక ప్రశ్నలు

1. అంతర్జాతీయ ద్రవ్య నిధి _____ యొక్క ఫలితం

   అ) పాండుంగ్ సమావేశం

   ఆ) డంకెల్ డ్రాఫ్ట్ (ప్రతిపాదన)

   ఇ) బ్రెట్టన్ ఫుడ్స్ కాన్ఫరెన్స్

   ఈ) దోహా సమావేశం

2. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రధాన కార్యాలయం _____ లో ఉంది.

   అ) వాషింగ్టన్ డి.సి. ఆ) న్యూయార్క్

   ఇ) వియన్నా ఈ) జెనీవా

3. IBRD ని _____ అని కూడా పిలుస్తారు.

   అ) IMF

   ఆ) ప్రపంచ బ్యాంక్

   ఇ) ఆసియాన్ (ASEAN)

   ఈ) అంతర్జాతీయ ఆర్థిక సంస్థ

4. ప్రత్యేక డ్రాయింగ్ హక్కులకు గల మరొక పేరు

   అ) పేపర్ బంగారం

   ఆ) కోటాలు

   ఇ) స్వచ్ఛంద ఎగుమతి పరిమితులు

   ఈ) వీటిలో ఏదీ లేదు

5. దీర్ఘకాలిక రుణాన్ని అందించే సంస్థ _____

   అ) ప్రపంచ బ్యాంక్ (World Bank)

   ఆ) అంతర్జాతీయ ద్రవ్య నిధి (International Monetary Fund)

   ఇ) ప్రపంచ వాణిజ్య సంస్థ (World Trade Organisation)

   ఈ) బ్రిక్స్ (BRICS)

6. క్రింది దేశాలలో సార్క్ సభ్యుడు కాని దేశము

   అ) శ్రీలంక ఆ) జపాన్

   ఇ) బంగ్లాదేశ్ ఈ) ఆఫ్ఘనిస్తాన్

7. అంతర్జాతీయ అభివృద్ధి సంఘం అనుబంధ సంస్థ _____

   అ) అంతర్జాతీయ ద్రవ్య నిధి (Sri Lanka)

   ఆ) ప్రపంచ బ్యాంక్

   ఇ) సార్క్

   ఈ) ఆసియాన్

8. _____ పేటెంట్లు, కాపీరైట్లు, వాణిజ్య రహస్యాలు మొదలైన వాటికి సంబంధించినది,

   అ) TRIPS ఆ) TRIMS

   ఇ) GATS ఈ) NAMA

9. WTO యొక్క మొదటి మంత్రివర్గ సమావేశం _____ లో జరిగింది.

   అ) సింగపూర్ ఆ) జెనీవా

   ఇ) సీటెల్ ఈ) దోహా

10. ప్రతి _____ సంవత్సరాలకు ఒకసారి ఆసియాన్ సమావేశాలు జరుగుతాయి.

    అ) 2 ఆ) 3 ఇ) 4 ఈ) 5

11. క్రింది వాటిలో _____ సార్క్ సభ్య దేశం కాదు.

    అ) పాకిస్తాన్ ఆ) శ్రీలంక

    ఇ) భూటాన్ ఈ) చైనా

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 174 08-02-2023 12:02:49

12. సార్క్ _____ సంవత్సరాలకు ఒకసారి సమావేశమవుతుంది.

అ) 2 ఆ) 3

ఇ) 4 ఈ) 5

13. ఆసియాన్ ప్రధాన కార్యాలయం _____ లో కలదు.

అ) జహర్తా ఆ) న్యూఢిల్లీ

ఇ) కొలంబో ఈ) టోక్యో

14. బ్రిక్ అనే పదాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?

అ) 2001 ఆ) 2005

ఇ) 2008 ఈ) 2010

15. ఆసియాస్ _____ సం॥న సృష్టించబడింది.

అ) 1965 ఆ) 1967

ఇ) 1972 ఈ) 1997

16. పదవ బ్రిక్స్ సమావేశము జూలై 2018న _____ లో జరిగింది.

అ) బీజింగ్ ఆ) మాస్కో

ఇ) జోహన్నెస్‌బర్గ్ ఈ) బ్రిసిలియా

17. క్రొత్త అభివృద్ధి బ్యాంకు _____ తో సంబంధం కలిగి ఉంది.

అ) బ్రిక్స్ ఆ) ప్రపంచ వాణిజ్య సంస్థ

ఇ) సార్క్ ఈ) ఆసియాన్

18. క్రిందివాటిలో ఆసియాన్ యొక్క సిక్స్ డైలాగ్ పార్ట్‌నర్స్ పరిధిలోకి రానిది ఏది?

అ) చైనా ఆ) జపాన్

ఇ) భారతదేశం ఈ) ఉత్తర కొరియా

19. వ్యవసాయ సంబంధిత వనరుల కోసం కేంద్ర సమాచార సంస్థగా సార్క్ వ్యవసాయ సమాచార కేంద్రం (SAIC) ప్రారంభించిన సంవత్సరం _____

అ) 1985 ఆ) 1988

ఇ) 1992 ఈ) 1998

20. బెనెలుక్స్ ఒక రూపం

అ) స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతం

ఆ) ఎకనామిక్ యూనియన్

ఇ) సాధారణ మార్కెట్

ఈ) కస్టమ్స్ యూనియన్

సమాధానములు

1	2	3	4	5	6	7	8	9	10
ఇ	అ	ఆ	అ	అ	ఆ	ఆ	అ	అ	ఆ
11	12	13	14	15	16	17	18	19	20
ఈ	అ	అ	అ	ఆ	ఇ	అ	ఈ	ఆ	ఈ

భాగము - ఆ

క్రింది ప్రశ్నలకు ఒకటి, రెండు వాక్యములలో సమాధానం ఇవ్వండి. (2 మార్కులు)

21. ప్రత్యేక డ్రాయింగ్ హక్కుల యొక్క అర్థాన్ని వ్రాయండి.
22. ఆసియాన్ (ASEAN) యొక్క ఏదైనా రెండు లక్ష్యాలను పేర్కొనండి.
23. సభ్య దేశాలకు IBRD రుణాలు ఇచ్చే రెండు మార్గాలను సూచించండి.
24. సాధారణ మార్కెట్ (Common Market) ను నిర్వచించండి.
25. స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతం (Free trade area) అంటే ఏమిటి?
26. సార్క్ సెక్రటేరియట్ ఎప్పుడు, ఎక్కడ స్థాపించబడింది?
27. ప్రపంచ బ్యాంక్ గ్రూప్ యొక్క ఏదైనా రెండు అనుబంధ సంస్థలను పేర్కొనండి.

భాగము – ఇ

క్రింది ప్రశ్నలకు ఒక పేరాలో సమాధానం ఇవ్వండి. (3 మార్కులు):

28. ఆర్థిక సమైక్యత (economic integration) యొక్క వివిధ రూపాలను పేర్కొనండి.
29. ట్రేడ్ బ్లాక్స్ అంటే ఏమిటి?
30. IMF యొక్క ఏదైనా మూడు రుణ కార్యక్రమాలను పేర్కొనండి.
31. బహుపాక్షిక ఒప్పందం (Multilateral Agreement) అంటే ఏమిటి?
32. బ్రిక్స్ సమ్మిట్, 2018 యొక్క ఎజెండాను వ్రాయండి.
33. సార్క్ యొక్క విధులను క్లుప్తంగా చెప్పండి.
34. బ్రిక్స్ సాధించిన విజయాలను జాబితా చేయండి.

భాగము – ఈ

క్రింది ప్రశ్నలకు ఒక పేజీలో సమాధానం ఇవ్వండి. (5 మార్కులు)

35. IMF యొక్క లక్ష్యాలను వివరించండి.
36. ప్రపంచ బ్యాంక్ విధులను వివరించండి.
37. భారతదేశ సామాజిక ఆర్థిక అభివృద్ధిలో WTO పాత్ర గురించి చర్చించండి.
38. అ) సార్క్ (SAARC) ఆ) బ్రిక్స్ (BRICS) లను గూర్చి వివరించండి.

కృత్యము

1. విద్యార్థులు ప్రపంచ పటము ద్వారా వివిధ దేశముల స్థానాలు మరియు వాటి రాజధానులను అర్థము చేసుకొనుట.
2. విద్యార్థులు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు మరియు వాటి కార్యక్రమములను గురించి అర్థము చేసుకొనుట.

పరిశీలనా గ్రంథాలు

1. Cherunilam, Francis (2010), "International Economics", The McGraw Hill Publications, New Delhi.
2. Jhingan, M.L., (2000), "International Economics" Vrindha Publications Private Limited, New Delhi.
3. Krugman R. Paul (2003), "International Economics: Theory and Policy", Sixth Edition, Pearson Education, New Delhi.
4. Mithani, D M (1982), "International Economics", Himalaya Publishing House, New Delhi.
5. Rao, Subba, (2012), "International Business", Third Edition, Himalaya Publishing House, New Delhi.
6. Robert C. Feensta and Alan M. Taylor, (2008), "International Economics", Worth Publishers, New York.
7. Van Meerhaeghe, M.A.G. (1998), "International Economic Institutions", 7th edition, Kluwer Academic Publishers, Dordrecht.

Website Link

• http://www.worldbank.org • http://www.imf.org

12th_Economics_Telugu_Medium_Chapter_8.indd 176 08-02-2023 12:02:49

అధ్యాయము
9

కోశ అర్థశాస్త్రం
(Fiscal Economics)

ఆగాఁు అళవిట్టి తామినుంగ్ కేడిల్లై పోగాఁు అగలాక్ కడై

– తిరుక్కురళ్ 478

(ఆదాయం తక్కువైనా సరే ఖర్చులను అదుపులో పెట్టుకుంటే ఎటువంటి కీడు ఉండదు)

అభ్యసన లక్ష్యాలు

1. ప్రభుత్వ విత్త శాస్త్రము అర్థం మరియు పాఠ్య విషయాన్ని తెలుసుకొనుట.
2. ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులను అర్థం చేసుకొనుట.
3. ఆర్థిక కమీషన్ విధులను తెలుసుకొనుట.

9.1 పరిచయము (Introduction)

కోశ అర్థశాస్త్రం (ఫిస్కల్ ఎకనామిక్స్) అనే పదం కొత్తది: దీని ప్రాచీనమైన మరియు సాంప్రదాయ పదం ప్రభుత్వ విత్త శాస్త్రము అవుతుంది. ప్రభుత్వ విత్త శాస్త్రం అనేది రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాలకు సంబంధించినది. మరియు ప్రభుత్వ ఖజానా యొక్క ద్రవ్య వ్యవహారాలను వివరిస్తుంది. 'పిస్కల్' అను పదము గ్రీకు పదమైన "బుట్ట" నుండి ఉద్భవించింది. దీని అర్థం 'బాస్కెట్' మరియు ఇది సాధారణ సంచిని సూచిస్తుంది. కాబట్టి 'ప్రభుత్వ విత్త శాస్త్రం' అనే అంశాన్ని క్రొత్తగా 'ద్రవ్య అర్థశాస్త్రం' అని పిలువబడుతున్నది.

ప్రభుత్వ విత్తం అనేది ప్రభుత్వం తన ద్రవ్య వనరులను సమకూర్చుకోవడం మరియు ఖర్చు చేసే విధానాన్ని అధ్యయనం చేస్తుంది. పౌరుల సమిష్టి కోరికలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొంటుంది. ఆధునిక ప్రభుత్వం ఒక సంక్షేమ ప్రభుత్వం అగును. ప్రస్తుతం ప్రభుత్వ కార్యకలాపాలు విస్తృతంగా మరియు తీవ్రంగా పెరిగాయి. ఈ కార్యకలాపాలను నిర్వహించడానికి, ప్రభుత్వానికి నిధులు అవసరం. ఈ అధ్యాయం ప్రభుత్వ రాబడి, ప్రభుత్వ వ్యయం, ప్రభుత్వ రుణం, బడ్జెట్, సంయుక్త ప్రభుత్వ విత్తం మరియు స్థానిక విత్తములను గూర్చి వివరిస్తుంది.

9.2 ప్రభుత్వ విత్త శాస్త్రము అర్థము (Meaning of Public Finance)

ప్రభుత్వ విత్త శాస్త్రము అంటే ప్రభుత్వ ఆర్థిక అంశాలను అధ్యయనం చేయడం. ఇది ప్రభుత్వ రాబడి మరియు వ్యయాలను గురించి మరియు అవి ఒకదానికొకటి సర్దుబాటు చేసుకోవడాన్ని గురించి వివరిస్తుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 177 10-03-2023 11:21:42

9.3 నిర్వచనములు (Definitions)

"ఆర్థిక శాస్త్రము మరియు రాజకీయ శాస్త్రముల మధ్య సరిహద్దు రేఖగా ఉండే పాఠ్యాంశ భాగమే ప్రభుత్వ విత్త శాస్త్రము. ఇది ప్రభుత్వ ఆదాయ వ్యయాల గురించి మరియు వాటి మధ్య ఒకదానికొకటి సర్దుబాట్లకు సంబంధించిన విషయాలను పరిగణనలోకి తీసుకొంటుంది"

– హ్యూజ్ డాల్టన్

"ప్రభుత్వ ఆదాయ వ్యయాల స్వభావం మరియు నియమాల గురించి దర్యాప్తు చేసేదే ప్రభుత్వ విత్త శాస్త్రం"

– ఆడం స్మిత్

9.4 ప్రభుత్వ విత్తం యొక్క పాఠ్య విషయము/పరిధి (Subject Matter / Scope of Public Finance)

ఆధునిక కాలంలో, 'ప్రభుత్వ విత్తశాస్త్రం' అనే అంశంలో ఐదు ప్రధాన ఉప విభాగాలున్నాయి, అవి: ప్రభుత్వ రాబడి, ప్రభుత్వ వ్యయం, ప్రభుత్వ రుణం, ఆర్థిక పరిపాలన మరియు ద్రవ్య విధానం.



1. ప్రభుత్వ రాబడి (Public Revenue)

ప్రభుత్వ రాబడిని పెంచే మార్గాలైన పన్ను మరియు పన్నుయేతర రాబడులు, పన్నుల నియమాలు, పన్ను రేట్లు, ప్రభావం మరియు తాకిడి, పన్నుల బదిలీ మరియు వాటి ప్రభావాలు అనునవి ప్రభుత్వ ఆదాయాలుగా వ్యవహరిస్తాయి.

2. ప్రభుత్వ వ్యయం (Public Expenditure)

ఈ భాగం ప్రభుత్వ వ్యయం, ప్రభుత్వ వ్యయ ప్రభావాలు మరియు ప్రభుత్వ వ్యయాల నియంత్రణ మొదలైన వాటిని నియంత్రించే ప్రాథమిక సూత్రాలను అధ్యయనం చేస్తుంది.

3. ప్రభుత్వ రుణం (Public Debt)

ఈ భాగం అంతర్గత మరియు బహిర్గత వనరుల నుండి ప్రభుత్వం రుణాలు పొందే పద్ధతులను అధ్యయనం చేస్తుంది. ప్రభుత్వ రుణం యొక్క భారం, ప్రభావాలు మరియు విముక్తి ఈ అంశం క్రిందకు వస్తాయి.

4. ఆర్థిక నిర్వహణ (Financial Administration)

ఈ భాగం ప్రభుత్వ బడ్జెట్ యొక్క విభిన్న అంశాలను అధ్యయనం చేస్తుంది. బడ్జెట్ అనేది ప్రభుత్వ వార్షిక ఆర్థిక ప్రణాళిక. ప్రభుత్వ బడ్జెట్ యొక్క వివిధ లక్ష్యాలు మరియు బడ్జెట్‌ను తయారుచేయు మార్గదర్శకాలు, నిధుల కేటాయింపు, మూల్యాంకనం మరియు తనిఖీ మొదలైనవి ఆర్థిక నిర్వహణ క్రిందకు వస్తాయి.

5. కోశ విధానం (Fiscal Policy)

పన్నులు, రాయితీలు, ప్రభుత్వ రుణం మరియు ప్రభుత్వ వ్యయం మొదలైనవి ద్రవ్య విధాన సాధనాలు.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 178 10-03-2023 11:21:43

9.5 ప్రభుత్వ విత్తము మరియు ప్రైవేటు విత్తము (Public finance and Private finance)

ప్రభుత్వ విత్త శాస్త్రము అనేది ప్రభుత్వ ఆదాయం, వ్యయం, రుణం మరియు ఆర్థిక నిర్వహణ గురించి అధ్యయనం చేస్తుంది. ప్రైవేట్ విత్త శాస్త్రము అనేది వ్యక్తిగత లేదా ప్రైవేట్ సంస్థల ఆదాయం, వ్యయం, రుణం మరియు ఆర్థిక నిర్వహణ గురించి అధ్యయనం చేస్తుంది. ప్రభుత్వ మరియు ప్రైవేట్ విత్తములు రెండూ ప్రాథమికంగా స్వభావంలో ఒకటిగా ఉన్ననూ వివిధ కార్యాచరణ అంశాలలో ఒకదానికొకటి భిన్నంగా ఉంటాయి. ప్రభుత్వ మరియు ప్రైవేట్ విత్తముల మధ్య సారూప్యతలు మరియు అసమానతలు క్రింద వివరించబడ్డాయి.

9.5.1 సారూప్యతలు (Similarities)

1. **హేతుబద్ధత**
(Rationality)

ప్రభుత్వ విత్తం మరియు ప్రవేటు విత్తం రెండూ హేతుబద్ధతపై ఆధారపడి ఉంటాయి. ఇవి రెండూ కనిష్ఠ వ్యయంతో గరిష్ఠ సంక్షేమాన్ని పొందుటను ప్రధాన లక్ష్యంగా కలిగి ఉన్నాయి.

2. **రుణ పరిమితి**
(Limit to borrowing)

రుణాలు పొందడానికి సంబంధించి రెండింటికి పరిమితి కలదు. ప్రభుత్వం కూడా తన ఆదాయానికి మించి రుణం తీసుకోకూడదు. ప్రభుత్వ ఆర్థిక లోటుకి కూడా పరిమితి ఉంది.

3. **వనరుల వినియోగం**
(Resource utilisation)

ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాలకు పరిమిత వనరులు ఉన్నాయి. కాబట్టి రెండూ వనరులను అభిలషణీయంగా ఉపయోగించుకొనే ప్రయత్నం చేస్తాయి.

4. **నిర్వహణ**
(Administration)

ప్రభుత్వ మరియు ప్రైవేటు నిర్వహణ సామర్థ్యం వాటి పరిపాలనా యంత్రాంగంపై ఆధారపడి ఉంటుంది. పరిపాలనా యంత్రాంగం అసమర్థంగా మరియు అవినీతితో ఉంటే అది వ్యర్థాలు మరియు నష్టాలకు దారితీస్తుంది.

9.5.2 అసమానతలు (Dissimilarities)

1. ఆదాయ మరియు వ్యయం సర్దుబాటు
(Income and Expenditure adjustment)

ప్రభుత్వ వ్యయానికి తగిన విధంగా ఆదాయాన్ని సర్దుబాటు చేస్తుంది, అయితే వ్యక్తులు ఆదాయానికి తగినట్లు వ్యయాన్ని సర్దుబాటు చేస్తారు. ప్రైవేట్ విత్తం అందుబాటులో ఉన్న వస్తానికి అనుగుణంగా కోటును తయారుచేస్తుంది. అయితే ప్రభుత్వ విత్తం కోటుకి అవసరమైన వస్తాన్ని కొనడానికి నిర్ణయిస్తుంది.

2. **రుణం**
(Borrowing)

ప్రభుత్వం అంతర్గత మరియు బహిర్గత వనరుల నుండి రుణం తీసుకోవచ్చు. ప్రభుత్వం బాండ్లను జారీ చేయడం ద్వారా ప్రజల నుండి రుణం పొందవచ్చు. కానీ, ఒక వ్యక్తి తన నుండి తానే రుణం పొందలేడు.

3. కరెన్సీ ముద్రణ హక్కు
Right to print currency

ప్రభుత్వం కరెన్సీని ముద్రించవచ్చు. ఇది కరెన్సీని సృష్టించడం, పంపిణీ చేయడం మరియు పర్యవేక్షించడం మొదలైన హక్కులను కలిగి ఉంటుంది. ప్రైవేటు రంగం కరెన్సీని సృష్టించడము వీలు కాదు.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 179 10-03-2023 11:21:43

4. ప్రస్తుత మరియు భవిష్యత్ నిర్ణయాలు (Present vs. future decisions)

ప్రభుత్వ విత్తం భవిష్యత్ ప్రణాళికలను పరిగణనలోకి తీసుకొని దీర్ఘకాలిక నిర్ణయాలను తీసుకొంటుంది. ప్రభుత్వ పెట్టుబడుల్లో పాఠశాలలు, ఆసుపత్రుల భవన నిర్మాణాలు మరియు మౌలిక సదుపాయాలు ఉంటుంది. కానీ ప్రైవేటు విత్తం స్వల్పకాలిక దృష్టితో ప్రాజెక్టులపై ఆర్థిక నిర్ణయాలు తీసుకొంటుంది.

5. ఉద్దేశం (Objective)

ప్రభుత్వ రంగం ప్రధాన ఉద్దేశం అర్థిక వ్యవస్థలో సామాజిక ప్రయోజనాన్ని అందించడం. ప్రైవేటురంగం సొంత ప్రయోజనాన్ని పెంచడం అనగా సొంత లాభాన్ని పెంచుకోవడం.

6. నిర్బంధ ఆదాయం పొందడానికి మార్గాలు (Coercion to get revenue)

ఒక ప్రైవేట్ వ్యక్తి యొక్క ఆదాయ వనరులు సాపేక్షంగా పరిమితం. అయితే ప్రభుత్వ ఆదాయ వనరులు విస్తృతంగా ఉన్నాయి. ప్రభుత్వం తన అధికారాన్ని మరియు శక్తిని ఉపయోగించి ఆదాయాన్ని పొందవచ్చు.

7. భారీ మరియు ఉద్దేశపూర్వక మార్పులు చేయగల సామర్థ్యం (Ability to make huge and deliberate changes)

ప్రభుత్వ విత్తానికి ఆదాయంపై పెద్ద నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఉంది. ఉదాహరణకు, ప్రభుత్వం తన ఆదాయాన్ని సమర్థవంతంగా మరియు ఉద్దేశపూర్వకంగా సర్దుబాటు చేస్తుంది. కానీ వ్యక్తులు అటువంటి భారీ నిర్ణయాలు తీసుకోలేరు.

9.6 ఆధునిక ప్రభుత్వ విధులు (Functions of Modern State)

ప్రస్తుత ప్రభుత్వం భద్రతా రాజ్యం మాత్రమే కాదు, సంక్షేమ రాజ్యం కూడా. ఆర్థిక మరియు సామాజిక నిర్మాణాలను రూపొందించడంలో, దేశం లోపల మరియు వెలుపల సుస్థిరతను నిర్ధారించడంలో మరియు స్థిరమైన వృద్ధికి



12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 180 10-03-2023 11:21:44

కారకాలను పరిరక్షించడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ ప్రధాన విధులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(i) రక్షణ (Defence)

ప్రభుత్వ ప్రాథమిక విధి విదేశీ దురాక్రమణ నుండి, అంతర్గత ఆందోళనల నుండి ప్రజలను రక్షించడం. ప్రభుత్వం తగినంత పోలీసు మరియు సైనిక దళాలను నిర్వహించాలి మరియు రక్షణ సేవలను అందించాలి.

(ii) న్యాయవ్యవస్థ (Judiciary)

న్యాయ పరిపాలన మరియు వివాదాల పరిష్కారం ప్రభుత్వ విధి. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకున్యాయం చేయడానికి తగిన న్యాయ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

(iii) సంస్థలు (Enterprises)

ప్రైవేట్ సంస్థలపై నిబంధనలు మరియు నియంత్రణ ఆధునిక ప్రభుత్వ పరిధిలోకి వస్తాయి. కొన్ని సంస్థల యాజమాన్యం మరియు వాటిని విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ బాధ్యతలు.

(iv) సాంఘిక సంక్షేమం (Social Welfare)

దేశంలోని ప్రజల శ్రేయస్సు కోసం విద్య, సామాజిక భద్రత, సామాజిక భీమా, ఆరోగ్యం మరియు పారిశుద్ధ్యం మొదలగునవి ఏర్పాటు చేయడం ప్రభుత్వ విధి.

(v) మౌలిక సదుపాయాలు (Infrastructure)

ఆధునిక ప్రభుత్వం సామాజిక మరియు ఆర్థిక మౌలిక సదుపాయాలను సృష్టించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి పునాది వేస్తుంది.

(vi) స్థూల ఆర్థిక విధానం (Macro-economic policy)

స్థూల–ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం ఆర్థిక విధానం మరియు ద్రవ్య విధానాన్ని నిర్వహించాలి.

(vii) సామాజిక న్యాయం (Social Justice)

ఆర్థిక వ్యవస్థ వృద్ధి ప్రక్రియలో, సమాజంలోని కొన్ని వర్గాలు ఇతర వర్గాల కంటే ఎక్కువగా లాభపడతాయి. ప్రభుత్వం ఆర్థిక చర్యల ద్వారా ఆదాయాన్ని తిరిగి పంపిణీ చేయడానికి జోక్యం చేసుకోవాలి.

(viii) గుత్తాధిపత్య నియంత్రణ (Control of Monopoly)

కొందరి వద్ద ఆర్థిక శక్తి యొక్క కేంద్రీకృతం అనేది ప్రభుత్వం సరిదిద్దవలసిన మరో కీడు. కాబట్టి, ప్రభుత్వం ఆర్థిక శక్తి కేంద్రీకరణను అరికట్టడానికి గుత్తాధిపత్యాల నియంత్రణ మరియు వాణిజ్య పద్ధతుల నిర్బంధం ద్వారా జోక్యం చేసుకొంటుంది.

ప్రభుత్వం మూడు రకాల పాత్రలను పోషిస్తుంది.

i) వస్తువులు మరియు సేవల యొక్క ఉత్పత్తిదారునిగా

ii) ప్రజా వస్తువులు మరియు సామాజిక వస్తువుల సరఫరాదారునిగా

iii) ఆర్థిక వ్యవస్థ యొక్క నియంత్రకునిగా

9.7 ప్రభుత్వ వ్యయము (Public Expenditure)

9.7.1 అర్థం (Meaning)

ప్రభుత్వ వ్యయం అనేది ఒక దేశంలోని ప్రజల అవసరాలను తీర్చడానికి కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలు చేసిన వ్యయాన్ని సూచిస్తుంది.

9.7.2 నిర్వచనం (Definition)

కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలు ప్రజల సాంఘిక కోరికలను తీర్చడానికి చేసే వ్యయమే ప్రభుత్వ వ్యయం అని నిర్వచించబడింది.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 181 10-03-2023 11:21:44

9.7.3 ప్రభుత్వ వ్యయాల వర్గీకరణ క్రింది విధంగా ఇవ్వబడింది: (Classification of public expenditure are as follows):

1. ప్రయోజన ఆధారాలపై వర్గీకరణ (Classification on the Basis of Benefit):

కోన్ మరియు ప్లీన్ ప్రభుత్వ వ్యయాన్ని ప్రయోజనం ఆధారంగా నాలుగు విధములుగా వర్గీకరించారు.

అ) మొత్తం సమాజానికి ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ వ్యయం. ఉదా॥ సాధారణ పరిపాలన, రక్షణ, విద్య, ప్రజారోగ్యం, రవాణాల ఖర్చు.

ఆ) కొంతమందికి ప్రత్యేక ప్రయోజనాన్ని మరియు అదే సమయంలో మొత్తం సమాజానికి సాధారణ ప్రయోజనాన్ని అందించే ప్రభుత్వ వ్యయం. ఉదా॥ న్యాయ పరిపాలన

ఇ) ప్రభుత్వ వ్యయం నిర్దిష్ట వ్యక్తుల సమూహానికి ప్రత్యక్షంగా మరియు మొత్తం సమాజానికి పరోక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది. ఉదా॥ సామాజిక భద్రత, ప్రజా సంక్షేమం, పింఛను, నిరుద్యోగ భృతి మొదలైనవి.

ఈ) కొంతమంది వ్యక్తులకు ప్రత్యేక ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ వ్యయం. ఉదా॥ ఒక నిర్దిష్ట పరిశ్రమకు రాయితీ ఇవ్వడం.

2. విధుల ఆధారంగా వర్గీకరణ: (Classification on the Basis of Function):

ఆడమ్ స్మిత్ ప్రభుత్వ వ్యయాన్ని ప్రభుత్వ విధుల ఆధారంగా క్రింది సమూహాలుగా వర్గీకరించారు.

అ) రక్షణ విధులు (Protection Functions): ఈ సమూహంలో పౌరుల భద్రత, విదేశీ దురాక్రమణ మరియు అంతర్గత ఆందోళనలు నుండి రక్షించడానికి చేసే ప్రభుత్వవ్యయం ఉంటుంది. ఉదా॥ రక్షణ, పోలీసు, న్యాయస్థానాలు మొదలైన వాటి కోసం చేసే వ్యయం.

ఆ) వాణిజ్య విధులు (Commercial Functions): ఈ సమూహంలో వాణిజ్యం మరియు వ్యాపార అభివృద్ధికి చేసిన ప్రజా వ్యయం ఉంటుంది. ఉదా॥ రవాణా మరియు సమాచార సంబంధ వ్యవస్థ అభివృద్ధి మొదలైనవి.

ఇ) అభివృద్ధి విధులు (Development Functions): ఈ సమూహంలో మౌలిక సదుపాయాలు మరియు పరిశ్రమల అభివృద్ధి కోసం చేసిన ప్రభుత్వ వ్యయం ఉంటుంది.

9.7.4 ప్రభుత్వ వ్యయం పెరగడానికి కారణాలు (Causes for the Increase in Government Expenditure)

ఆధునిక ప్రభుత్వం ఒక సంక్షేమ రాజ్యం. ఒక సంక్షేమ రాజ్యంలో, ప్రభుత్వం సామాజిక, ఆర్థిక మరియు రాజకీయంగా అనేక విధులను నిర్వహించాలి. ఈ కార్యకలాపాలు ప్రభుత్వ వ్యయాన్ని పెంచడానికికారణం అగును.

1. జనాభా పెరుగుదల (Population Growth)

గత 67 సంవత్సరాల ప్రణాళికలలో, భారతదేశ జనాభా 1951లో 36.1 కోట్ల నుండి 2011లో 121 కోట్లకు పెరిగింది. జనాభా పెరుగుదలకు తగినట్లు ఆరోగ్యం మరియు విద్య, శాంతిభద్రతలు మొదలైన వాటిలో భారీ పెట్టుబడి అవసరం. యువ జనాభాకు విద్య మరియు యువత సేవలపై వ్యయం పెరుగుతున్నది. వృద్ధాప్య జనాభాకు వృద్ధాప్య పింఛను, సామాజిక భద్రత మరియు ఆరోగ్య సౌకర్యాలకు బదిలీ చెల్లింపులు అవసరం.

2. రక్షణ వ్యయం (Defence Expenditure)

ప్రణాళికా కాలంలో భారతదేశంలో రక్షణ వ్యయం అపారంగా పెరిగింది. రక్షణ పరికరాల ఆధునీకరణ కారణంగా రక్షణ వ్యయం భారీగా పెరిగింది. 1990-91లో ₹ 10,874 కోట్లుగా గల

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 182 10-03-2023 11:21:44

ప్రభుత్వ రక్షణ వ్యయం 2018–19లో ₹ 2,95,511 కోట్లకు గణనీయంగా పెరిగింది.

3. ప్రభుత్వ రాయితీలు (Government Subsidies)

భారత ప్రభుత్వం ఆహారం, ఎరువులు, ప్రాధాన్యతా రంగాలకు ఇచ్చే రుణాలపై వడ్డీ, ఎగుమతులు, విద్య మొదలైనవాటికి అనేక రాయితీలు అందిస్తోంది. భారీ మొత్తంలో రాయితీలు ఇవ్వడం వలన ప్రభుత్వ వ్యయం అనేక రెట్లు పెరిగింది.

1990–91లో కేంద్ర ప్రభుత్వం సబ్సిడీల కోసం చేసిన ఖర్చు ₹ 9581 కోట్లు, ఇది 2018–19లో 2, 29,715.67 కోట్లకు గణనీయంగా పెరిగింది. ఇది కాకుండా, కార్పొరేట్ రంగాలకు కూడా 5 లక్షల కోట్లకు పైగా రాయితీలు (ప్రోత్సాహకాలు) ఇచ్చి ఉన్నారు.

4. రుణ సేవలు (Debt Servicing)

ప్రభుత్వం అంతర్గత మరియు బహిర్గత వనరుల నుండి భారీగా రుణాలు పొందుతుంది. దీని ఫలితంగా, ప్రభుత్వం రుణాలు తీర్చుటకు పెద్ద మొత్తంలో తిరిగి చెల్లించాలి.

కేంద్ర ప్రభుత్వ వడ్డీ చెల్లింపు 1990–91లో, ₹ 21500 కోట్ల నుండి 2018–19లో ₹ 5,75,794 కోట్లకు పెరిగింది.

5. అభివృద్ధి పథకాలు (Development Projects)

నీటిపారుదల, ఇనుము మరియు ఉక్కు, భారీ యంత్రాలు, విద్యుత్, టెలికమ్యూనికేషన్ వంటి అభివృద్ధి ప్రాజెక్టులను ప్రభుత్వం చేపడుతోంది. ఈ అభివృద్ధి ప్రాజెక్టులకు భారీ పెట్టుబడులు అవసరం.

6. పట్టణీకరణ (Urbanisation)

పట్టణీకరణము అతి వేగముగా జరుగుతున్నది. 1950–51లో జనాభాలో 17% పట్టణాలలో ఉండెను. ఇప్పుడు పట్టణ జనాభా సుమారు 43% కి పెరిగింది. ఒక మిలియన్ కంటే ఎక్కువ జనాభా 54 నగరాల్లో ఉన్నారు. పట్టణీకరణ పెరుగుదల వలన శాంతి భద్రతలు, విద్య మరియు పౌర సంబంధ సౌకర్యాలపై భారీ వ్యయం అవసరమవుతుంది.

7. పారిశ్రామికీకరణ (Industrialisation)

ప్రాథమిక మరియు భారీ పరిశ్రమల స్థాపనకు అధిక మూలధన అవసరం మరియు ఉత్పత్తి చేయడానికి దీర్ఘకాలం పడుతుంది. ప్రభుత్వము ఇటువంటి పరిశ్రమలను ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో ప్రారంభించవలసి ఉంటుంది. మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలకు రవాణా, సమాచార వ్యవస్థ, విద్యుత్, శక్తి వనరులు మొదలైన మౌలిక సదుపాయాలు అవసరం.

8. రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు సహాయ నిధులు (గ్రాంట్లు) పెరుగుదల (Increase in grants in aid to state and union territories)

ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవటానికి రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు ఇవ్వబడు సహాయ నిధులు అధికరించబడియున్నవి.

9.8 ప్రభుత్వ రాబడి (Public Revenue)

ప్రభుత్వ విత్తశాస్త్రంలో ప్రభుత్వ రాబడి ఒక ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించింది. ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం అనేక విధులు నిర్వర్తించాలి. ప్రభుత్వ వ్యయం గణనీయంగా పెరగడం వలన ప్రభుత్వ రాబడితో సర్దుబాటు చేయాలి. పెంచాల్సిన ప్రభుత్వ రాబడి మొత్తం, ప్రభుత్వ వ్యయం ఆవశ్యకత మరియు ప్రజల చెల్లించే సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుంది.

9.8.1 అర్థం (Meaning)

అన్ని వనరుల ద్వారా ప్రభుత్వము పొందు ఆదాయాన్ని ప్రభుత్వ ఆదాయం లేదా ప్రభుత్వ రాబడి అంటారు.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 183 10-03-2023 11:21:44

డాల్టన్ ప్రకారం, "ప్రభుత్వ ఆదాయం" అనే పదం రెండు అర్థాలను కలిగి ఉంది. అది విస్తృత మరియు సంక్షిప్త కోణం కలిగి ఉంటుంది. విస్తృత కోణంలో, ఇది ఏ కాలంలోనైనా ప్రభుత్వం పొందగల అన్ని ఆదాయాలు లేదా రాబడులను కలిగి ఉంటుంది. సంక్షిప్త కోణంలో, ఇది సాధారణంగా "ఆదాయ వనరులు" అని పిలువబడే ప్రభుత్వం యొక్క ఆదాయ వనరులను మాత్రమే కలిగి ఉంటుంది. అస్పష్టతను నివారించడానికి పూర్వం "ప్రభుత్వ రాబడులు" అని పిలువబడి తరువాత "ప్రభుత్వ రెవెన్యూ" అని పిలుస్తున్నారు.

సంక్షిప్త కోణంలో, ఇది ప్రభుత్వ ఆదాయ వనరులను మాత్రమే కలిగి ఉండి "రెవెన్యూ వనరులు" అని వర్ణించబడింది. విస్తృత కోణంలో ప్రభుత్వం పెంచిన రుణాలు కూడా ఉన్నాయి.

9.8.2 ప్రభుత్వ రాబడి వర్గీకరణ (Classification of Public Revenue)

ప్రభుత్వ రాబడిని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.



9.9 పన్ను రాబడి (Tax Revenue)

9.9.1 అర్థం (Meaning)

పన్ను అనునది దేశ పౌరులు ఏ విధమైన ప్రతిఫలమును ఎదురుచూడకుండా ప్రభుత్వానికి తప్పనిసరిగా చెల్లించు నిధి. ఇది ప్రభుత్వం పన్ను చెల్లింపుదారునిపై చట్టబద్ధంగా విధించును. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ పన్ను చెల్లింపుదారుడు ప్రభుత్వానికి పన్ను చెల్లించడానికి నిరాకరించలేడు.



9.9.2 నిర్వచనాలు (Definitions)

"పన్ను అనేది ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా ప్రభుత్వమునకు తప్పనిసరిగా చెల్లించాల్సిన చెల్లింపు"

– అనాటోల్ ముర్రాడ్

"పన్ను అనేది ప్రజా అధికార వర్గముచే విధించబడిన తప్పనిసరిగా చెల్లించాల్సిన చెల్లింపు. దానికి బదులుగా పన్ను చెల్లింపుదారుడు సమానమైన ఫలితం ఆశించకుండా చెల్లించునది. ఇది జరిమానా మొత్తమో లేక చట్టరీత్యా నేరానికి విధించే అపరాధమో కాదు."

– డాల్టన్

9.9.3 పన్ను యొక్క లక్షణాలు (Characteristics of Tax)

1. పన్ను అనేది ప్రభుత్వానికి తప్పనిసరిగా చెల్లించాల్సిన చెల్లింపు. ప్రజలపై విధించిన పన్ను ప్రజలు తప్పనిసరిగా చెల్లించాలి. పన్ను చెల్లించడానికి నిరాకరించడం శిక్షార్హమైన నేరం.
2. పన్ను చెల్లింపుదారులు మరియు ప్రభుత్వ అధికారుల మధ్య ఎటువంటి ప్రతిఫల సిద్ధాంతం ఉండదు. దీని అర్థం పన్ను చెల్లింపుదారుడు

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 184 10-03-2023 11:21:45

పన్ను చెల్లింపుకు ప్రతిఫలంగా ఎటువంటి నిర్దిష్ట ప్రయోజనాన్ని పొందలేడు.

3. ప్రతి పన్నులోను పన్ను చెల్లించేవారి యొక్క కొంత త్యాగం ఉంటుంది.

4. చట్టాన్ని ఉల్లంఘించినందుకు జరిమానా లేదా అపరాధంగా పన్ను విధించబడదు.

కొన్ని పన్ను రాబడి వనరులు

- ❖ ఆదాయపు పన్ను
- ❖ కార్పొరేట్ పన్ను
- ❖ అమ్మకపు పన్ను
- ❖ సర్ చార్జ్ (అదనపు పన్ను) మరియు
- ❖ సెస్ (పన్ను కానటువంటి రుసుము)

9.9.4 పన్ను రహిత రాబడి (Non-Tax Revenue)

పన్ను కాకుండా ఇతర వనరుల నుండి ప్రభుత్వం పొందిన ఆదాయాన్ని పన్ను రహిత రాబడి అంటారు. పన్నేతర వనరులు క్రింద ఇవ్వబడినవి.

1. **రుసుము (Fees)**

ఫీజులు ప్రభుత్వానికి మరో ముఖ్యమైన ఆదాయ వనరు. పౌరులకు సేవ చేయడానికి ప్రభుత్వ అధికారులు రుసుము వసూలు చేస్తారు. పన్నులా కాకుండా, ఫీజు విషయంలో ఎటువంటి బలవంతం లేదు. ప్రభుత్వం కొన్ని సేవలను అందిస్తుంది మరియు వాటి కొరకు కొన్ని ఫీజులు వసూలు చేస్తుంది. ఉదాహరణకు, పాస్పోర్టులు, డ్రైవింగ్ లైసెన్సులు మొదలైన వాటిని జారీచేయడానికి ఫీజు వసూలు చేస్తారు.

2. **జరిమానా (Fine)**

జరిమానా అంటే చట్టాన్ని ఉల్లంఘించినందుకు ఒక వ్యక్తికి విధించే అపరాధం. ఉదాహరణకు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, నిర్ణీత గడువు తరువాత ఆదాయపు పన్ను చెల్లించడం మొదలైనవి.

3. **ప్రభుత్వ సంస్థల నుండి ఆదాయాలు (Earnings from Public Enterprises)**

ప్రభుత్వ సంస్థల మిగులు ద్వారా కూడా ప్రభుత్వం ఆదాయాన్ని పొందుతుంది. కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలు మంచి లాభాలను ఆర్జిస్తాయి. ప్రభుత్వానికి లభించే లాభాలు డివిడెండ్లను ప్రభుత్వ వ్యయానికి ఉపయోగించుకుంటుంది.

4. **మెరుగైన కార్యకలాపాలకు విధించు రుసుము (Special assessment of betterment levy)**

ఇది ప్రభుత్వం చేపట్టిన కొన్ని కార్యకలాపాలు లేదా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన కొంతమంది సభ్యులపై విధించే ప్రత్యేక ఛార్జీ. ఉదాహరణకు, పబ్లిక్ పార్క్ నిర్మాణం లేదా రహదారి నిర్మాణం కారణంగా ఆ ప్రాంత ప్రజలు తమ ఆస్తి లేదా భూమి విలువ అధికమగుటచే లాభములు పొందవచ్చు.

5. **బహుమతులు, గ్రాంట్లు మరియు సహాయాలు Gifts, Grants and Aids**

- ◆ ఆధునిక రోజుల్లో ఒక ప్రభుత్వం నుండి మరొక ప్రభుత్వానికి నిధులు మంజూరు చేయడం ఒక ముఖ్యమైన ఆదాయ వనరు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రాంట్లను అందిస్తుంది మరియు రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక ప్రభుత్వానికి వారి విధులను నిర్వహించడానికి గ్రాంట్లను అందిస్తాయి.

- ◆ విదేశాల నుండి వచ్చే నిధులను విదేశీ సహాయం అంటారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఇతర దేశాల నుండి సైనిక సహాయం, ఆహార సహాయం, సాంకేతిక సహాయం మొదలైన వాటిని పొందుతాయి.

6. ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే ఆస్తి (**Escheats**)

ఇది చట్టబద్ధమైన వారసులు లేదా వీలునామా లేకుండా మరణించే వ్యక్తుల ఆస్తిని ప్రభుత్వము స్వాధీనము చేసుకొంటుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 185 10-03-2023 11:21:45

9.9.5 పన్ను విధింపు నియమాలు (Canons of Taxation):

ఒక మంచి పన్ను కలిగి ఉండవలసిన లక్షణాలు లేదా అర్హతలను పన్నుల నియమావళిగా అభివర్ణించారు. ఈ నియమాలు మొత్తం పన్ను వ్యవస్థకు కాకుండా ప్రత్యేక పన్నుకి మాత్రమే వర్తిస్తాయి. మంచి పన్ను వ్యవస్థలో అన్ని రకాల పన్నులు వేర్వేరు నియమాలను సరియైన కలయికలో కలిగి ఉండాలి. ఆడమ్ స్మిత్ ప్రకారం, నాలుగు పన్ను నియమాలు ఉన్నాయి. అవి

పన్ను నియమములు

1. సామర్థ్యం నియమము
2 నిశ్చితత్వ నియమము
3. సౌలభ్యం నియమము
4. మితవ్యయ నియమము



1. సామర్థ్య నియమము (Canon of Ability)

ప్రజలు పన్ను చెల్లించు సామర్థ్యానికి అనుగుణంగా ప్రభుత్వం పన్ను విధించాలి. అలాంటి సందర్భంలో మధ్యతరగతి వ్యక్తి లేదా పేద వ్యక్తితో పోలిస్తే ధనవంతుడు ఎక్కువ పన్ను చెల్లించాలి.

2. నిశ్చితత్వ నియమము (Canon of Certainty)

పన్ను రేటు లేదా చెల్లింపు సమయానికి సంబంధించి అనిశ్చితి లేదని ప్రభుత్వం నిర్ధారించాలి. ప్రభుత్వం ఏకపక్షంగా పన్నులు వసూలు చేస్తే, ఇవి ప్రజల చెల్లింపు సామర్థ్యాన్ని మరియు వారి పని సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయి.

3. సౌలభ్య నియమము Canon of Convenience

పన్ను వసూలు చేసే పద్ధతి మరియు పన్ను చెల్లింపు సమయం ప్రజల సౌకర్యానికి అనుగుణంగా ఉండాలి. పన్ను చెల్లింపుదారులందరికీ ఇబ్బందులు లేకుండా పన్ను చెల్లించడానికి ప్రభుత్వం సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలి.

4. మితవ్యయ నియమము (Canon of Economy)

ప్రభుత్వం పన్నులు వసూలు చేయడానికి డబ్బు ఖర్చు చేస్తుంది. ఉదాహరణకు పన్నులు వసూలు చేసే వ్యక్తులకు జీతాలు ఇవ్వబడతాయి. పన్ను కంటే వసూలు ఖర్చులు ఎక్కువగా ఉన్న, పన్నులు అప్రమాణికమైన పన్నులుగా పరిగణించబడతాయి. అందువల్ల, స్మిత్ ప్రకారం, ప్రభుత్వం వసూలు ఖర్చులు చాలా తక్కువ మరియు చౌకగా ఉండే పన్నులను మాత్రమే విధించాలి.



9.9.6 ప్రత్యక్ష పన్నులు మరియు పరోక్ష పన్నులు (Direct Tax and Indirect Tax)

ప్రత్యక్ష పన్నులు (Direct Tax)

ప్రత్యక్ష పన్ను అనేది వ్యక్తి యొక్క ఆదాయం మరియు సంపదపై విధించే పన్ను. ఇది నేరుగా ప్రభుత్వానికి చెల్లించబడుతుంది; అటువంటి పన్ను భారాన్ని మార్చలేము. పన్ను స్వభావంలో ప్రగతిశీలమైనది. ఇది వ్యక్తి యొక్క చెల్లింపు సామర్థ్యానికి అనుగుణంగా వసూలు చేయబడుతుంది, అనగా పన్ను ధనికుల నుండి ఎక్కువగాను మరియు పేద ప్రజల నుండి తక్కువగాను వసూలు చేయబడుతుంది.

ప్రత్యక్ష పన్నుల ప్రణాళికలు మరియు విధానాలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (CBDT) సిఫార్సు చేస్తుంది.

9.9.7 ప్రత్యక్ష పన్నుల యొక్క ఉపయోగాలు (Merits of Direct Taxes)

1. ఈక్విటీ (సమానత్వము) (Equity)

ప్రత్యక్ష పన్నులు ప్రగతిశీలమైనవి, అంటే ఆదాయపు పన్ను ప్రకారం పన్ను రేటు మారుతుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 186 10-03-2023 11:21:45



ఉదాహరణకు, ఆదాయపు పన్ను సమానత్వ నియమమును సంతృప్తి పరుస్తుంది.

2. నిశ్చయత (Certainity)

ప్రత్యక్ష పన్నుల ద్వారా నిశ్చితత్వ నియమము నిర్ధారించబడుతుంది. ఉదాహరణకు, ఆదాయపు పన్ను చెల్లింపుదారునికి ఎప్పుడు, ఏ రేటుతో ఆదాయపు పన్ను చెల్లించాలో తెలుసు.

3. వ్యాకోచత్వం (Elasticity):

ప్రత్యక్ష పన్నులు వ్యాకోచత్వ నియమాన్ని సంతృప్తి పరుస్తాయి. ఆదాయపు పన్ను ఆదాయ స్థితిస్థాపకతకు అనుగుణంగా ఉంటుంది. ఆదాయ స్థాయి పెరిగేకొద్దీ ప్రభుత్వానికి పన్ను రాబడి పెరుగుతుంది.

4. పొదుపు (Economy)

ప్రత్యక్ష పన్నుల వసూలు ఖర్చు చాలా తక్కువ. పన్ను చెల్లింపుదారులు పన్నును నేరుగా ప్రభుత్వానికి చెల్లిస్తారు.

9.9.8 ప్రత్యక్ష పన్నుల యొక్క లోపాలు (Demerits of Direct Taxes)

1. జనాదరణ లేనిది (Unpopular)

ప్రత్యక్ష పన్నులు సాధారణంగా జనాదరణ పొందవు. అది అసౌకర్యంగా మరియు తక్కువ సరళత్వంగా ఉంటుంది.

2. ఉత్పాదకతపై ప్రభావము

చాలా మంది ఆర్థికవేత్తల ప్రకారం ప్రత్యక్ష పన్ను ఉత్పాదకతను ప్రభావితం చేస్తుంది. పౌరులు ఎక్కువ ఆదాయాన్ని సంపాదించడానికి ఇష్టపడరు ఎందుకంటే ఆ సందర్భంలో వారు ఎక్కువ పన్నులు చెల్లించాలి.

3. అసౌకర్యం (Inconvenient)

పన్ను చెల్లింపుదారులు ఖాతాలను నిర్వహించడం, పన్ను దాఖలు చేయడం మరియు ఒకే మొత్తంలో పన్ను చెల్లించడం అసౌకర్యంగా భావిస్తారు.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 187 10-03-2023 11:21:46

4. పన్ను ఎగవేత (Tax Evasion)

ప్రత్యక్ష పన్ను భారం చాలా భారీగా ఉంది. పన్ను చెల్లింపుదారులు ఎల్లప్పుడూ పన్నులను ఎగవేసేందుకు ప్రయత్నిస్తారు. ఇది చివరికి నల్లధనం ఉత్పత్తికి దారితీస్తుంది, ఇది ఆర్థిక వ్యవస్థకు హానికరం.

9.9.9 పరోక్ష పన్ను (Indirect Tax)

పరోక్ష పన్నును వస్తువులు మరియు సేవలను కొనుగోలు చేసే వ్యక్తిపై విధించే పన్నుగా సూచిస్తారు మరియు ఇది పరోక్షంగా ప్రభుత్వానికి చెల్లించబడుతుంది. పన్ను భారాన్ని మరొక వ్యక్తికి సులభంగా మార్చవచ్చు. ఇది ధనవంతుడైనా, పేదవారైనా అందరికీ సమానంగా విధించబడుతుంది.

పరోక్ష పన్నులలో అనేక రకాలు ఉన్నాయి, అవి:

ఉత్పత్తి పన్ను: (Excise Duty) ఉత్పత్తిదారుడు పన్ను చెల్లించి పన్ను భారాన్ని టోకు మరియు చిల్లర వ్యాపారులపై వేస్తాడు.

అమ్మకపు పన్ను: (Sales Tax) దుకాణదారుడు లేదా చిల్లర వర్తకుడి ద్వారా చెల్లించబడి, పిదప పన్ను భారాన్ని వస్తువులు మరియు సేవల అమ్మకపు పన్నుతో వినియోగదారులకు మార్చబడుతుంది.

విదేశీ వ్యవహారాల పన్ను: కస్టమ్ సుంకం (Custom Duty) విదేశాల నుండి వచ్చు వస్తువులపై విధించే దిగుమతి సుంకమును. చివరికి వినియోగదారులు మరియు చిల్లర వ్యాపారులు చెల్లిస్తారు.

వినోద పన్ను: (Entertainment Tax) సినిమా థియేటర్ యజమానులపై ఉన్న పన్ను భారము, సినిమా చూసే ప్రేక్షకులపై బదిలీ చేయబడుతుంది.

సేవా పన్ను: (Service Tax) టెలిఫోన్ బిల్లు, భోజనము బిల్లు, భీమా ప్రీమియం వంటి సేవలపై పన్ను వసూలు చేస్తారు.

9.9.10 పరోక్ష పన్నుల లాభములు (Merits of Indirect Taxes)

1) విస్తృత పరిమితి (Wider Coverage)

వినియోగదారులందరూ, వారు ధనవంతులైనా లేదా పేదవారైనా పరోక్ష పన్నులు చెల్లించాలి. ఈ కారణంగా ప్రత్యక్ష పన్నుల కంటే పరోక్ష పన్నులు ఎక్కువ మంది చెల్లిస్తారు. ఉదాహరణకు, భారతదేశంలో ప్రతి ఒక్కరూ పరోక్ష పన్నును చెల్లిస్తారు. కానీ కేవలం 2 శాతం మాత్రమే ఆదాయపు పన్ను చెల్లిస్తారు.

2) సమానమైనది (Equitable)

ధనవంతులు ఉపయోగించే విలాసాలపై అధిక పన్ను విధించిడం వలన పరోక్ష పన్ను సమానత్వ నియమాన్ని సంతృప్తిపరుస్తుంది.

(3) పొదుపైనది (Economical)

ఉత్పత్తిదారులు మరియు చిల్లర వ్యాపారులు పన్ను వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించుట వలన వసూలు ఖర్చు తక్కువగా ఉంటుంది. వ్యాపారులు గౌరవ పన్ను వసూలుదారులుగా వ్యవహరిస్తారు.

4) హానికర వస్తువుల వినియోగాన్ని తనిఖీ చేస్తుంది: (Checks harmful consumption)

ప్రభుత్వం ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువులపై పరోక్ష పన్నులు విధిస్తుంది. ఉదా॥ పొగాకు, మద్యం మొదలైన వాటిపై విధించు పన్ను కారణంగా దీనిని పొదుపు పన్ను అని పిలుస్తారు.

5) అనుకూలమైనది (Convenient)

వస్తువులు మరియు సేవలపై పరోక్ష పన్నులు విధిస్తారు. వినియోగదారులు కొనుగోలు చేసినప్పుడు, వారు ధరతో పాటు పన్నును చెల్లిస్తారు. కాబట్టి వారికి పన్ను చెల్లించే అనుభూతి వుండదు.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 188 10-03-2023 11:21:46

9.9.11 పరోక్ష పన్నుల లోపాలు (Demerits of Indirect Taxes)

1) వసూలు వ్యయం ఎక్కువ (Higher Cost of Collection)

ప్రత్యక్ష పన్నుల కంటే పరోక్ష పన్నుల వసూలు ఖర్చు ఎక్కువ. పరోక్ష పన్నులు వసూలు చేయడానికి ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తుంది.

(2) అవ్యాకోచము (Inelastic)

ప్రత్యక్ష పన్నులతో పోలిస్తే పరోక్ష పన్నులు తక్కువ వ్యాకోచం గలవి. పరోక్ష పన్నులు సాధారణంగా అనులోమానుపాతంలో ఉంటాయి.

3) తిరోగమనం (Regressive)

ధనవంతులు మరియు పేదలు వారి ఆదాయంతో సంబంధం లేకుండా సమానంగా పన్నులను చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి పరోక్ష పన్నులు కొన్నిసార్లు అన్యాయమైనవి మరియు తిరోగమనం కలిగిస్తాయి.

4) అనిశ్చితి (Uncertainity)

పరోక్ష పన్నుల పెరుగుదల ధరలను పెంచుతుంది మరియు డిమాండును తగ్గిస్తుంది. కాబట్టి ప్రభుత్వం ఊహించిన రాబడి వసూలు అనిశ్చితత్వంగా ఉండును. కాబట్టి పరోక్ష పన్నుల కింద 2 + 2 అనునది 4 కాదు. అది 3 లేదా 3 కన్నా తక్కువ అని డాల్టన్ చెప్పారు.

5) పౌర చైతన్యం లేదు (No civic Consciousness)

ధరలోనే పన్ను దాగియుండుట వలన వినియోగదారులకు పన్ను చెల్లించడం గురించి తెలియదు.

9.9.12 ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నుల పోలిక చార్ట్ (Comparison Chart)

పోలిక ఆధారం	ప్రత్యక్ష పన్ను	పరోక్ష పన్ను
అర్థం	ప్రత్యక్ష పన్నులు వ్యక్తి యొక్క ఆదాయం మరియు సంపదపై విధించబడి నేరుగా ప్రభుత్వానికి చెల్లించబడుతుంది.	పరోక్ష పన్నులు ఒక వ్యక్తి వినియోగించు వస్తువులు మరియు సేవలపై విధించబడి ప్రభుత్వానికి పరోక్షంగా చెల్లించబడుతుంది.
స్వభావము	ప్రగతిశీలమైనది.	తిరోగమనం
భారము మరియు ప్రభావం	ఒక వ్యక్తిపై పడటం	వేర్వేరు వ్యక్తులపై పడటం
ఆదాయ వనరు	పన్ను చెల్లింపుదారుని ఆదాయం మరియు సంపదపై	వస్తువుల కొనుగోలు / అమ్మకం / తయారీ మరియు సేవలను అందించడంపై
ఎగవేత	పన్ను ఎగవేత సాధ్యమే	పన్ను ఎగవేత సాధ్యం కాదు. ఎందుకంటే ఇది వస్తువులు మరియు సేవల ధరలో చేర్చబడుతుంది
ద్రవ్యోల్బణం	ప్రత్యక్ష పన్ను ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది.	పరోక్ష పన్నులు ధరల ద్రవ్యోల్బణాన్ని పెంచుతాయి

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 189 10-03-2023 11:21:46

విధింపు మరియు వసూలు	ఆదాయం పొందిన వారిపై విధింపబడి, వసూలింపబడును వ్యక్తిగత, HUF (హిందూ ఉమ్మడి కుటుంబం), కంపెనీ, సంస్థలు మొదలైనవి.	వస్తువులు మరియు సేవల వినియోగదారులపై విధించబడి వసూలు చేయబడుతుంది, కానీ వసూలు చేయువారు చెల్లించి జమ చేస్తారు
భారం	ఇతరులపై మార్చబడదు.	ఇతరులపై మార్చవచ్చు

9.9.13 వస్తువులు మరియు సేవల పన్ను (GST (Goods and Service Tax))

- భారతదేశంలో కనిపించే వివిధ పరోక్ష పన్నులకు ప్రత్యామ్నాయంగా ప్రవేశపెట్టిన వస్తువులు మరియు సేవల పన్ను 29 మార్చి, 2017 న పార్లమెంటులో ఆమోదించబడి జూలై 1, 2017 నుండి అమల్లోకి వచ్చింది. భారతదేశంలో వస్తువులు మరియు సేవల పన్ను పలు అంశాల ఆధారంగా మొత్తం విలువపై విధించబడుతుంది.

4VMSQ



వివిధ రకాలైన పన్నులు ఒకే పన్నుగా తయారీదారు /వినియోగదారులకు, సరఫరాదారులపై విధించునది.

- సంక్షిప్తంగా, వస్తువులు మరియు సేవా పన్ను (GST) అనేది వస్తువులు మరియు సేవల సరఫరాపై విధించే పరోక్ష పన్ను. ఈ చట్టం భారతదేశంలో గతంలో ఉన్న అనేక పరోక్ష పన్ను చట్టాలను భర్తీ చేసింది.
- GST మొత్తం దేశానికి ఒక పరోక్ష పన్ను
- GST నందు, అమ్మకం చివరి దశలో పన్ను విధించబడుతుంది. ఆంతర్రాష్ట్ర అమ్మకాల విషయంలో, కేంద్ర GST రాష్ట్ర GST వసూలు చేస్తారు. రాష్ట్రాంతర అమ్మకాలలో ఏకీకృత GST వసూలు చేయబడుతుంది.

గమ్యం ఆధారంగా (Destination Based)

తమిళనాడులో తయారైన వస్తువులను కర్ణాటకలోని వినియోగదారునికి విక్రయిస్తారు అని అనుకొందాం. వినియోగ సమయంలో వస్తువులు మరియు సేవా పన్ను విధిస్తారు కాబట్టి, ఈ సందర్భంలో మొత్తం పన్ను ఆదాయం కర్ణాటకకు వెళుతుంది తప్ప తమిళనాడు కాదు.

జీఎస్టీ యొక్క భాగాలు (Components of GST)

GST అంశాలు 3 రకాలు, అవి: CGST, SGST మరియు IGST

CGST : రాష్ట్రం లోపల జరిగే అమ్మకంపై కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తుంది. (ఉదా: రాష్ట్రంలోపల/ కేంద్ర పాలిత ప్రాంతం)

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 190 10-03-2023 11:21:46

SGST : రాష్ట్రము లోపల అమ్మకంపై రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తుంది. (ఉదా: రాష్ట్రం లోపల / కేంద్ర పాలిత ప్రాంతం)

IGST : రాష్ట్రముల మధ్య అమ్మకాలలో కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తుంది. (ఉదా: మహారాష్ట్ర నుంచి తమిళనాడు)

చాలా సందర్భాలలో, కొత్త పద్ధతిలో పన్ను నిర్మాణం క్రింది విధంగా ఉంటుంది.

లావాదేవి లేదా బేరం	క్రొత్త పాలన	పాత పాలన	
రాష్ట్రం లోపల అమ్మకం	CGST + SGST	వ్యాట్ + సెంట్రల్ ఎక్సైజ్ / సేవా పన్ను	ఆదాయాన్ని కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా పంచుకుంటాయి.
మరొక రాష్ట్రంలో అమ్మకం	IGST	కేంద్ర అమ్మకపు పన్ను + ఎక్సైజ్ / సేవా పన్ను	అంతర్-రాష్ట్ర అమ్మకాల విషయంలో ఒకే రకమైన పన్ను (కేంద్ర) ఉంటుంది. వస్తువుల గమ్యం ఆధారంగా కేంద్రం IGST ఆదాయాన్ని పంచుకుంటుంది.

అమ్మకపు పన్ను, VAT మరియు GST యొక్క స్వభావం (Nature of Sales tax, VAT and GST)

1. అమ్మకపు పన్ను అనేది ప్రభావం కలిగిన బహు అంశాల పన్ను
2. VAT అనేది పర్యవసాన ప్రభావం లేని బహు అంశాల పన్ను
3. GST అనేది పర్యవసాన ప్రభావంలేని ఒకే అంశ పన్ను.

జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలు (Advantages of GST)

1. GST ప్రధానంగా వస్తువులు మరియు సేవల అమ్మకంపై క్యాస్కేడింగ్ ప్రభావాన్ని తొలగిస్తుంది. క్యాస్కేడింగ్ ప్రభావాన్ని తొలగించడం వస్తువుల ధరను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఈ పద్ధతిలో పన్నుపై పన్ను తొలగించబడినందున, వస్తువుల ధర తగ్గుతుంది.
2. GST కూడా ప్రధానంగా సాంకేతికంగా నడపబడుతుంది. నమోదు, పన్ను నమోదు, అదనపు చెల్లింపు ఉపసంహరణ కోసం దరఖాస్తు మరియు అభ్యర్థనలకు ప్రతిస్పందన వంటి అన్ని కార్యకలాపాలు GST అంతర్జాలములో జరుగుట వలన అన్ని ప్రక్రియలను వేగవంతం చేస్తుంది.

9.10 ప్రభుత్వ ఋణం (Public Debt)



18 మరియు 19 వ శతాబ్దాలలో, ప్రభుత్వ పాత్ర కనిష్ఠంగా ఉండెను. కానీ 20వ శతాబ్దం నుండి ప్రభుత్వ బాధ్యతల్లో అపారమైన పెరుగుదల వచ్చింది. అందువల్ల ప్రభుత్వం సాంప్రదాయ రాబడితోపాటు ఆదాయ వనరులను వ్యక్తుల నుండి మరియు దేశం లోపల మరియు వెలుపల ఉన్న సంస్థల నుండి ఋణాలు తీసుకొంటున్నది. అభివృద్ధి కార్యకలాపాలకు ఆర్థిక సహాయం చేయడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఋణాలు తీసుకునే మొత్తం భారీగా ఉంది. ఋణ భారం ఒక పెద్ద సమస్య మరియు చాలా దేశాలు ఋణ ఉచ్చులో ఉన్నాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 191 10-03-2023 11:21:46

9.10.1 నిర్వచనాలు (Definitions)

"ఋణం అనేది ఒక రకమైన ప్రభుత్వ ఖజానా వాగ్దానం. ఇటువంటి ఋణ వాగ్దానాలు కలిగి ఉన్నవారికి అసలు మరియు అసలుకు వడ్డీ చెల్లించబడుతుంది. ప్రస్తుత ద్రవ్య లోటును తీర్చడానికి నిధుల కొరకు ఋణాలపై ఆశ్రయించబడతాయి"

– ఫిలిప్ ఇ. టేలర్

"ప్రైవేటు రంగంలోని వ్యక్తులు లేదా సంస్థలకు ప్రభుత్వం ఆర్థిక పరికరాల అమ్మకం నుండి రసీదు మానవశక్తి మరియు నిజమైన వనరులను విడుదల చేయడానికి ప్రైవేట్ రంగాన్ని ప్రేరేపించడానికి మరియు ఈ వనరుల కొనుగోలుకు ఆర్థిక సహాయం చేయడానికి లేదా సంక్షేమ చెల్లింపులు లేదా రాయితీలు ఇవ్వడానికి".

– కార్ల్ ఎస్.షూప్

9.10.2 ప్రభుత్వ ఋణం రకాలు (Types of Public Debt)

i) అంతర్గత ప్రభుత్వ ఋణం (Internal public debt)

అంతర్గత ప్రభుత్వ ఋణం అంటే ప్రభుత్వం పౌరుల నుండి లేదా దేశంలోని వివిధ సంస్థల నుండి తీసుకున్న ఋణం. అంతర్గత ప్రభుత్వ ఋణం సంపద బదిలీ మాత్రమే..

అంతర్గత ప్రభుత్వ ఋణం యొక్క ప్రధాన వనరులు:

- వ్యక్తులు కొనుగోలు చేసే ప్రభుత్వ బాండ్లు మరియు సెక్యూరిటీలు
- ప్రైవేటు మరియు పబ్లిక్ బ్యాంకులు ప్రభుత్వం నుండి బాండ్లను కొనుగోలు చేస్తాయి.
- UTI, LIC, GIC మొదలైన ఆర్థికేతర సంస్థలు కూడా ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేస్తాయి.
- సెంట్రల్ బ్యాంక్ నగదు సరఫరా రూపంలో ప్రభుత్వానికి ఋణాలు ఇవ్వగలదు. ప్రభుత్వ ఖర్చులను తీర్చడానికి సెంట్రల్ బ్యాంక్ నగదును కూడా జారీ చేయవచ్చు.

ii) బహిర్గత ప్రభుత్వ ఋణం (External public debt)

అంతర్జాతీయ సంస్థ మరియు విదేశాల నుండి ఋణం తీసుకున్నప్పుడు దానిని బహిర్గత ప్రభుత్వ ఋణం అంటారు. బహిర్గత ప్రభుత్వ ఋణం యొక్క ప్రధాన వనరులు IMF , ప్రపంచ బ్యాంక్, IDA మరియు ADB మొదలైనవి. ఇతర దేశాలు మరియు ప్రభుత్వాలు నుండి పొందే ఋణాలు.

జూన్ 2018 నాటికి వివిధ దేశాల బహిర్గత ఋణాలు

ర్యాంక్	దేశం / ప్రాంతం	బహిర్గత ఋణం (USD Millions)	తలసరి US dollars	GDP ఋణం %
1	అమెరికా	21,171,000	58,200	98
2	ఇంగ్లాండు	8,475,956	127,000	313
3	ఫ్రాన్సు	5,689,745	87,200	213
4	జర్మనీ	5,398,267	65,600	141
7	జపాన్	3,586,817	28,200	74
13	చైనా	1,710,625	1,200	14
21	రష్యా	537,458	3,700	40
22	ఇండియా	529,000	380	20

ఆధారం : ప్రపంచ బ్యాంకు నివేదిక మరియు భారతదేశ బహిర్గత ఋణ నివేదిక – మార్చ్ 2018. (REPORT DATED – నివేదిక – 29.06.2018)

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 192 10-03-2023 11:21:47

9.10.3 ప్రభుత్వ ఋణం పెరుగుదలకు కారణాలు (Causes for the Increase in Public debt)

ప్రభుత్వ ఋణం అపారంగా పెరగడానికి గల కారణాలను ఈ క్రింది ఉప శీర్షికల క్రింద అధ్యయనం చేయవచ్చు.

1. యుద్ధం మరియు యుద్ధ సన్నాహం (War and Preparation of war)

ప్రభుత్వ రుణం పెరగడానికి ప్రధాన కారణాలు యుద్ధం ప్రకటన మరియు సంక్షోభం. ఆధునిక కాలంలో యుద్ధ సన్నాహాలు మరియు అణు ఆయుధాల తయారీకి ప్రభుత్వం ఆదాయంలో ప్రధాన వాటాను ఖర్చు చేస్తున్నది. కనుక అప్పులు చేయవలసి వస్తుంది.

2. సామాజిక బాధ్యతలు (Social obligations)

ఆధునిక రాష్ట్రాలను 'సంక్షేమ రాష్ట్రాలు'గా పరిగణిస్తారు మరియు వారు దేశ పౌరులకు కనీస జీవిత అవసరాలను అందించడంతో పాటు ప్రజారోగ్యం, పారిశుధ్యం, విద్య, భీమా, రవాణా మరియు సమాచార మార్పిడి వంటి అనేక సామాజిక బాధ్యతలను చేపట్టాలి. వీటికి ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం భారీగా ఋణం పొందాల్సి వస్తుంది.

3. ఆర్థికాభివృద్ధి మరియు ద్రవ్య లోటు (Economic Development and Deficit)

దేశ ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక ప్రాజెక్టులను చేపట్టాలి. రైల్వేల నిర్మాణం విద్యుత్ ప్రాజెక్టులు, నీటిపారుదల ప్రాజెక్టులు, భారీ పరిశ్రమలు మొదలైన వాటికి అవసరమైన వనరులను ప్రభుత్వం ఋణం ద్వారా సేకరిస్తుంది. భారీ ప్రభుత్వ వ్యయం కారణంగా, ప్రభుత్వాలు ఎల్లప్పుడూ లోటు బడ్జెట్‌ను ఎదుర్కొంటాయి. ఇటువంటి లోటులను అప్పుల ద్వారా మాత్రమే తీర్చాలి.

4. ఉద్యోగ అవకాశాలు (Employment)

ఆధునిక కాలంలోని చాలా ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నాయి. భారీగా ప్రభుత్వ వ్యయం చేయడం ద్వారా దీనిని పరిష్కరించడం విధిగా మారింది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి, మరియు మాంద్యంపై పోరాడటానికి, ప్రభుత్వం భారీ ఖర్చులు చేయవలసి ఉంది. ఇందుకోసం రాష్ట్రాలు ప్రభుత్వ ఋణాన్ని ఆశ్రయించాలి.

5. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం (Controlling inflation)

ప్రభుత్వ ఋణాలను పెంచడం ద్వారా ప్రభుత్వం అధిక మొత్తాన్ని చెలామణి నుండి ఉపసంహరించుకోవచ్చు. తద్వారా ధరలు పెరగకుండా నిరోధించవచ్చు.

6. మందగమనంతో పోరాటం (Fighting depression)

మాంద్యం దశలో, ప్రైవేట్ పెట్టుబడి లోపిస్తుంది. దీనిని భర్తీచేయడానికి ప్రభుత్వం అంతర్గత మరియు బహిర్గత వనరుల నుండి ఋణాలు తీసుకొంటుంది.

9.10.4 ప్రభుత్వ ఋణ విముక్తి లేదా ఋణ విమోచన పద్ధతులు (Methods of Redemption of Public Debt)

ప్రభుత్వ ఋణాన్ని తిరిగి చెల్లించే విధానాన్ని ఋణ విముక్తి అంటారు. ప్రభుత్వం ప్రజలకు హామీ పత్రాలను విక్రయిస్తుంది మరియు పరిపక్వత సమయంలో, సెక్యూరిటీలను కలిగి ఉన్న వ్యక్తి దానిని ప్రభుత్వానికి అప్పగించి దాని మొత్తం వడ్డీతో కలిపి పొందుతాడు. ఋణ విముక్తి కోసం ఈ క్రింది పద్ధతులు అనుసరిస్తారు.

(1) ఋణ విమోచన నిధి (Sinking Fund)

ఈ పద్ధతి ప్రకారం ప్రభుత్వం "సింకింగ్ ఫండ్" అని పిలువబడే ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 193 10-03-2023 11:21:47

ప్రభుత్వం ప్రతి సంవత్సరం కొంత మొత్తాన్ని ఈ నిధికి జమ చేస్తుంది. ఋణం పరిపక్వమయ్యే సమయానికి వడ్డీతో పాటు అసలును చెల్లించడానికి తగినంత నిధి మొత్తాన్ని పొందుతుంది. ఈ పద్ధతిని మొట్టమొదట ఇంగ్లాండ్‌లో వాల్‌పోల్ (Walpol) ప్రవేశపెట్టారు.

(2) రుణ పరివర్తనం (Conversion)

ఋణాల మార్పిడి ప్రభుత్వ ఋణ విముక్తి యొక్క మరొక పద్ధతి. ఆంటే పాత ఋణం క్రొత్త ఋణంగా మార్చబడుతుంది. ఈ వ్యవస్థలో అధిక వడ్డీతో కూడిన ప్రభుత్వ ఋణం తక్కువ వడ్డీ కలిగిన ప్రభుత్వ ఋణంగా మార్చబడుతుంది. ఋణ పరివర్తనం వాస్తవానికి ఋణ భారాన్ని తగ్గిస్తుందని డాల్టన్ అభిప్రాయపడ్డాడు.

(3) మిగులు బడ్జెట్ (Budgetary Surplus)

ప్రభుత్వం మిగులు బడ్జెట్‌ను సమర్పించినప్పుడు, దానిని ఋణాన్ని తిరిగి చెల్లించడానికి ఉపయోగించుకోవచ్చు. ప్రభుత్వ ఆదాయం ప్రభుత్వ వ్యయాన్ని మించినప్పుడు మిగులు సంభవిస్తుంది. అయితే, ఈ పద్ధతి చాలా అరుదుగా సాధ్యమవుతుంది.

(4) కాలావధి (Terminal Annuity)

ఈ పద్ధతిలో, కాలావధి ఆధారంగా ప్రభుత్వ రుణాన్ని సమాన వార్షిక వాయిదాలలో ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రభుత్వ ఋణాన్ని తీర్చడానికి ఇది సులభమైన మార్గం.

(5) రుణం నిరాకరణ (Repudiation)

ఋణం చెల్లించే భారాన్ని వదిలించుకోవడానికి ప్రభుత్వానికి ఇది సులభమైన మార్గం. ఇటువంటి సందర్భాలలో, ఋణాన్ని తిరిగి చెల్లించాల్సిన బాధ్యతను ప్రభుత్వం గుర్తించలేదు నిరాకరిస్తుంది. ఇది ఖచ్చితంగా ఋణం తీర్చడం కాదు. కానీ దానిని నాశనం చేయునదగును. అయితే, సాధారణ సందర్భంలో ప్రభుత్వం అలా చేయదు: చేస్తే అది దాని విశ్వసనీయతను కోల్పోతుంది.

6) వడ్డీ రేటులో తగ్గింపు (Reduction in Rate of Interest)

ఋణ విముక్తి యొక్క మరొక పద్ధతి ఆర్థిక సంక్షోభ సమయంలో వడ్డీ రేటును తప్పనిసరిగా తగ్గించడం రుణాన్ని చెల్లించడం.

7) మూలధన సుంకం (Capital Levy)

ఒక వ్యక్తి లేదా ఏదైనా సంస్థ యాజమాన్యంలోని మూలధన ఆస్తులపై ప్రభుత్వం సుంకం విధించినప్పుడు, దానిని 'క్యాపిటల్ లెవీ' అంటారు. ఈ సుంకం మూలధన ఆస్తులపై కనీస పరిమితి ప్రగతిశీల స్థాయికి మించి విధించబడుతుంది. అలా సేకరించిన నిధిని యుద్ద సమయ ఋణాలను తీర్చడానికి ప్రభుత్వం ఉపయోగించవచ్చు. ఋణం తిరిగి చెల్లించే అత్యంత వివాదాస్పద పద్ధతి ఇది.

9.11 బడ్జెట్ (Budget)

"బడ్జెట్" అనే పదం ఫ్రెంచ్ పదం "బౌగెట్" నుండి ఉద్భవించింది. దీని అర్థం చిన్న తోలు సంచి. బడ్జెట్ అనేది వార్షిక ఆర్థిక ప్రకటన. ఇది రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం అంచనా వేసిన ఆదాయం మరియు వ్యయాన్ని చూపిస్తుంది.

9.11.1 నిర్వచనాలు (Definitions)

"ఇది ప్రాథమికముగా ఆమోదించిన ప్రభుత్వ ఆదాయం మరియు వ్యయ ప్రణాళికలను కలిగి ఉన్న పత్రం"

– రెనీ స్టోర్న్.

"బడ్జెట్" అనునది నిర్దిష్ట కాలవ్యవధిలోఆర్థిక ఏర్పాట్లను వెల్లడిస్తుంది. అవి ఆమోదం కోసం శాసనసభకు సమర్పించబడుతాయి."

– బస్తాబాలే

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 194 10-03-2023 11:21:47

9.11.2 కేంద్ర బడ్జెట్ మరియు రాష్ట్ర బడ్జెట్ (Union Budget and State Budget)

భారతదేశంలో సమాఖ్య ఆర్థిక వ్యవస్థ కలదు. ప్రభుత్వ బడ్జెట్‌ను రెండు భాగములుగా విభజించారు. భారత రాజ్యాంగం ప్రకారం, కేంద్ర ప్రభుత్వం వార్షిక ఆర్థిక నివేదికను, అంటే, అర్టికల్ 112 క్రింద కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి మరియు ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఆర్టికల్ 202 ప్రకారం రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టాలి.

9.11.3 బడ్జెట్ రకాలు (Types of Budget)

రాబడి మరియు మూలధన బడ్జెట్ (Revenue and Capital Budget)

రెవెన్యూ ఖాతా మరియు ఇతర ఖాతాలపై వ్యయం ఆధారంగా, బడ్జెటును రెండు విధాలుగా సమర్పించవచ్చు.

i) రెవెన్యూ బడ్జెట్ (Revenue Budget): ఇది రెవెన్యూ రాబడులు మరియు ఆదాయ వ్యయాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా, రెవెన్యూ రాబడులను పన్ను రాబడి మరియు పన్నేతర రాబడిగా వర్గీకరించవచ్చు. రెవెన్యూ వ్యయాన్ని ప్రణాళిక రెవెన్యూ వ్యయం మరియు ప్రణాళికేతర రెవెన్యూ వ్యయం అని కూడా వర్గీకరించవచ్చు.

ii) మూలధన బడ్జెట్ (Capital Budget): ఇది మూలధన రాబడి మరియు మూలధన వ్యయాన్ని కలిగి ఉంటుంది. ఈ సందర్భంలో, మూలధన రాబడి యొక్క ప్రధాన వనరులు ఋణాలు, అడ్వాన్సులు మొదలైనవి. మరోవైపు మూలధన వ్యయాన్ని ప్రణాళిక మూలధన వ్యయం మరియు ప్రణాళికేతర మూలధన వ్యయంగా వర్గీకరించవచ్చు.

iii) అనుబంధ బడ్జెట్ (Supplementary Budget): యుద్ధ పరిస్థితులు మరియు సునామి, వరదలు మొదలైన ప్రకృతి వైపరీత్యాల సమయంలో,



12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 195 10-03-2023 11:21:47

బడ్జెట్ నిబంధనలలో కేటాయించిన వ్యయం ఎల్లప్పుడూ సరిపోవు. ఈ పరిస్థితులలో, ఊహించని ఈ సంఘటనలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఒక అనుబంధ బడ్జెట్‌ను సమర్పించవచ్చు.

iv) అభిప్రాయ సేకరణ ఖాతా: (Vote - on - Account) భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 116 ప్రకారం బడ్జెట్‌ను సంవత్సరం మధ్యలో సమర్పించవచ్చు. కారణం రాజకీయ స్వభావం కావచ్చు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల కారణంగా సంవత్సరం పూర్తిగా కొనసాగవచ్చు లేదా ఉండకపోవచ్చు. కావున ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను 'కుంటి బాతు బడ్జెట్' అంటారు. దీన్ని 'ఓటు– ఆన్–అకౌంట్ బడ్జెట్' అని కూడా అంటారు.

పార్లమెంటులో బడ్జెట్ ఆమోదించబడే వరకు అవసరమైన వస్తువులపై ఖర్చు చేయడానికి ప్రభుత్వం పార్లమెంటు నుండి అనుమతి పొందే ఒక ప్రత్యేక నిబంధనే 'ఓటు–ఆన్–అకౌంట్ బడ్జెట్.' పార్లమెంటు ఉభయ సభల నుండి డబ్బును ఉపసంహరించుకోవటానికి చట్టపరమైన అనుమతి ఆమోదించబడే వరకు అవసరమైన ఖర్చులను తీర్చడానికి కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియాను ఓటు–ఆన్– అకౌంట్ బడ్జెట్ అంటారు. ఈ రకమైన బడ్జెట్ సాధారణంగా రెండు నెలలకు మించకుండా మంజూరు చేయబడుతుంది.

v) శూన్య ఆధారిత బడ్జెట్: (Zero Base Budget): భారత ప్రభుత్వం 1987–88లో శూన్య ఆధారిత బడ్జెట్ (ZBB మొదటి) ను సమర్పించింది. ఇది ప్రభుత్వ బడ్జెట్‌లో వ్యయాన్ని క్రొత్తగా అంచనా వేస్తుంది, ఇది క్రొత్త వస్తువుగా భావించబడుతుంది. ఈ ప్రాజెక్ట్ కోసం ఇప్పటికే ఏర్పాటు చేయబడిన సామాజిక–ఆర్థిక లక్ష్యాల దృష్ట్యా మరియు సమాజం యొక్క ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని మొత్తం ప్రాజెక్టుకు సమర్థన లేదా ఇతరత్రా సమీక్ష ఇవ్వబడింది.

vi) పనితీరు బడ్జెట్: (Performance Budget) ఒక కార్యాచరణ యొక్క ఫలితాన్ని ఏదైనా బడ్జెట్ యొక్క ఆధారంగా తీసుకున్నప్పుడు, అటువంటి బడ్జెట్‌ను 'పనితీరు బడ్జెట్' అంటారు. ప్రపంచంలో మొదటిసారి, పనితీరు బడ్జెట్ USA లో తయారు చేయబడింది. పరిపాలనా సంస్కరణ కమిషన్ 1949 లో అమెరికాలో సర్ హూవర్ ఆధ్వర్యంలో స్థాపించబడింది. ఈ కమిషన్ USA లో 'పనితీరు బడ్జెట్' తయారు చేయాలని సిఫారసు చేసింది. పనితీరు బడ్జెట్లో ప్రజల శ్రేయస్సు కోసం 'ఏమి జరుగుతుంది', 'ఎంత చేసారు' అని చెప్పడం ప్రభుత్వ నిర్బంధం. భారతదేశంలో, పనితీరు బడ్జెట్‌ను 'ఫలిత బడ్జెట్' అని కూడా అంటారు.

vii) సంతులిత బడ్జెట్ Vs అసంతులిత బడ్జెట్ (Balanced Budget Vs Unbalanced Budget)

అ) సంతులిత బడ్జెట్ (Balanced Budget)

సంతులిత బడ్జెట్ అనగా సంవత్సరంలో ప్రభుత్వం అంచనా వేసిన రాబడికి దాని అంచనా వ్యయానికి సమానం.

ప్రభుత్వం అంచనా వేసిన ఆదాయం
=
ప్రభుత్వం ప్రతిపాదించిన వ్యయం



ఆ) అసంతులిత బడ్జెట్ (Unbalanced Budget)

ప్రభుత్వ రాబడి మరియు వ్యయం ఒకదానికొకటి సమానంగా లేని బడ్జెట్‌ను అసంతులిత బడ్జెట్ అంటారు.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 196 10-03-2023 11:21:48

అసంతులిత బడ్జెట్ రెండు రకాలు

1. మిగులు బడ్జెట్
2. లోటు బడ్జెట్

1. మిగులు బడ్జెట్ (Surplus Budget)

సంవత్సరానికి అంచనా వేసిన ఆదాయాలు అంచనా వ్యయం కంటే ఎక్కువగా ఉన్న బడ్జెట్ మిగులు బడ్జెట్ అంటారు.

ప్రభుత్వం అంచనా వేసిన ఆదాయం
>
ప్రభుత్వ అంచనా వ్యయం

2. లోటు బడ్జెట్ (Deficit Budget)

లోటు బడ్జెట్ అంటే అంచనా వేసిన ప్రభుత్వ వ్యయం అంచనా ఆదాయం కంటే ఎక్కువ.

ప్రభుత్వం అంచనా వేసిన ఆదాయం
<
ప్రభుత్వం అంచనా వేసిన వ్యయం

9.11.4 బడ్జెట్ విధానం (Budgetary Procedure)

బడ్జెట్ విధానం అంటే బడ్జెట్‌ను తయారు చేసి, దాఖలు చేసి, అమలు చేసే వ్యవస్థను సూచిస్తుంది.

(అ) బడ్జెట్ తయారీ (Preparation of the Budget)

ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్‌ను సిద్ధం చేస్తుంది. రాష్ట్ర స్థాయిలో వార్షిక బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక శాఖ తయారు చేస్తుంది. బడ్జెట్‌ను సిద్ధం చేస్తున్నప్పుడు, ఈ క్రింది అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ప్రణాళిక వ్యవధిలో సాధించాల్సిన స్థూల ఆర్థిక లక్ష్యాలు:

- స్థూల ఆర్థికశాస్త్ర లక్ష్యాలను ప్రణాళిక కాలములోపల సాధించుట.
- బడ్జెట్ యొక్క ప్రాథమిక వ్యూహం.
- వివిధ ప్రాజెక్టుల ఆర్థిక అవసరాలు.
- రాబడి వ్యయాల అంచనాలు (రక్షణ వ్యయం, రాయితీ, రుణంపై వడ్డీ చెల్లింపు మొదలైనవి ఉన్నాయి)
- మూలధన వ్యయాల అంచనాలు (రైల్వేలు, రహదారులు, నీటిపారుదల మొదలైనవి ఉన్నాయి.)
- పన్ను మరియు పన్నేతర రాబడుల నుండి రాబడి రసీదుల అంచనాలు.
- రుణాల వసూలు, ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడులు పెట్టడం, మార్కెట్ రుణాలు మొదలైన వాటి నుండి మూలధన రసీదుల అంచనాలు.
- ఆదాయ రసీదులు మరియు ఆదాయ వ్యయాల మధ్య అంతరం యొక్క అంచనాలు;
- ద్రవ్య లోటు, ప్రాథమిక లోటు మరియు రాబడి లోటు యొక్క అంచనాలు.

బడ్జెట్ తయారీ ప్రక్రియ

బడ్జెట్ అంచనాలను ఆర్థిక మంత్రిత్వశాఖ తయారు చేస్తుంది.

↓

వివిధ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలు ఆదాయం మరియు వ్యయ అంచనాను ఆర్థిక మంత్రిత్వశాఖకు పంపుతుంది.

↓

బడ్జెట్ సిద్ధము చేయబడుతుంది.

↓

ఆర్థిక మంత్రి ఆమోదం కోసం మంత్రిమండలికి సమర్పిస్తారు.

↓

పార్లమెంటులో బడ్జెట్ సమర్పించడానికి సిద్ధముగా ఉంటుంది.

(ఆ) బడ్జెట్ ప్రవేశపెట్టుట (Presentation of the Budget)

గౌరవనీయ ఆర్థిక మంత్రి, కేంద్ర ప్రభుత్వం తరఫున, కేంద్ర ఆర్థిక బడ్జెట్‌ను కొత్త

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 197 10-03-2023 11:21:48

ఆర్థిక సంవత్సరం సందర్భంగా పార్లమెంటులో ప్రవేశపెడతారు, అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో, గౌరవ ఆర్థిక మంత్రి సంబందిత రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌ను రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెడతారు.

భారత రాజ్యాంగం ప్రకారం, అన్ని ద్రవ్య బిల్లులు దిగువ సభలో ప్రారంభించబడాలి. కేంద్ర ప్రభుత్వం అన్ని ద్రవ్య బిల్లులను మొదట లోక్‌సభలో మరియు రాష్ట్ర స్థాయిలో శాసనసభలో దాఖలు చేయును. వివిధ పన్ను ప్రతిపాదనల డిమాండ్లను బడ్జెట్‌లో చేర్చుదురు. ఆర్థిక బిల్లు ఆమోదించిన తరువాత, ఓటు వేసి చట్టబద్ధమైన ప్రభావాన్ని ఇవ్వడానికి మరియు బడ్జెట్ ప్రకారం ఖర్చులను అంగీకారం చేయడానికి ఒక కేటాయింపు బిల్లును సమర్పించెదరు. ఈ విధంగా, భారతదేశంలో బడ్జెట్లు అమలు చేయబడును.

(ఇ) బడ్జెట్ అమలు (Execution of the Budget)

బడ్జెట్ ప్రధానంగా ప్రభుత్వంలోని వివిధ విభాగాలచే అమలు చేయబడుతుంది. బడ్జెట్‌లో కేటాయించిన నిధులను సమర్థవంతమైన వినియోగానికి ఉపయోగించడం ముఖ్యమైనది.

బడ్జెట్ పై పార్లమెంటరీ నియంత్రణ (Parliamentary Control over the Budget)

భారతదేశంలో, ప్రభుత్వ ఖాతాలు మూడు భాగాలుగా నిర్వహించబడతాయి.

(i) ఏకీకృత నిధి (సంచిత నిధి)

(ii) అవసర నిధి

(iii) ప్రభుత్వ ఖాతా

బడ్జెట్‌ను నియంత్రించడానికి పార్లమెంటులో రెండు కమిటీలు ఉన్నాయి. అవి:

(i) పబ్లిక్ అకౌంట్స్ కమిటీ

(ii) అంచనాల కమిటీ

ఈ కమిటీలు ఖర్చుపై నిరంతరం అప్రమత్తంగా ఉంటాయి తద్వారా ఏ మంత్రిత్వశాఖ లేదా విభాగము దానికి మంజూరు చేసిన మొత్తాన్ని మించి ఖర్చు చేయుటను గమనిస్తాయి.

9.11.5 బడ్జెట్ లోటు (Budgetary Deficits)

బడ్జెట్ లోటు అంటే బడ్జెట్ వ్యయాల కంటే బడ్జెట్ రాబడులు తక్కువగా ఉండే పరిస్థితి. ఈ పరిస్థితిని ప్రభుత్వ లోటు అని కూడా అంటారు.

భారత ప్రభుత్వ బడ్జెట్ ఆధారముగా బడ్జెట్ లోటు ప్రధానంగా నాలుగు రకాలు.

ఎ) రెవెన్యూ లోటు
బి) బడ్జెట్ లోటు
సి) ద్రవ్యలోటు
డి) ప్రాథమిక లోటు

ఎ) రెవెన్యూ లోటు (Revenue Deficit)

ఇది ప్రభుత్వ రెవెన్యూ వ్యయం, రెవెన్యూ రాబడి కంటే అధికముగా ఉన్నచో దానిని 'రాబడి లోటు' అందురు. ఇది మూలధన రాబడి మరియు మూలధన వ్యయాన్ని లెక్కలోకి పరిగణించదు. రోజువారీ కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రభుత్వం తన పరిమితికి మించి ఖర్చు చేయడాన్ని రెవెన్యూ లోటు సూచిస్తుంది..

రెవెన్యూ లోటు (RD) – మొత్తం రెవెన్యూ వ్యయం (RE) – మొత్తం రెవెన్యూ రసీదులు (RR)

RE - RR > 0 గా ఉండును.

(బి) లోటు బడ్జెట్ (Budget Deficit)

మొత్తం రాబడి (రెవెన్యూ మరియు మూలధనం) మరియు మొత్తం వ్యయానికి మధ్య గల వ్యత్యాసమే లోటు బడ్జెట్.

లోటు బడ్జెట్ = మొత్తం వ్యయం – మొత్తం రాబడి

(సి) ద్రవ్య లోటు (Fiscal Deficit)

ద్రవ్య లోటు (FD) = లోటు బడ్జెట్ + ప్రభుత్వ మార్కెట్ రుణాలు మరియు బాధ్యతలు

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 198 10-03-2023 11:21:48

(డి) ప్రాథమిక లోటు (Primary Deficit)

ప్రాథమిక లోటు అనునది ద్రవ్య లోటు నుండి వడ్డీ చెల్లింపులను తీసివేసిన తరువాత ఉన్న లోటు అగును. ఇది ప్రభుత్వం యొక్క నిజమైన భారాన్ని చూపిస్తుంది మరియు గతంలో తీసుకున్న రుణాలపై వడ్డీ భారాన్ని కలిగి ఉండదు. అందువల్ల, ప్రాథమిక లోటు ప్రభుత్వ రుణాలకు వడ్డీ చెల్లింపుల అవసరాన్ని సూచిస్తుంది.

ప్రాథమిక లోటు (PD) = ద్రవ్య లోటు (PD) – వడ్డీ చెల్లింపు (IP)

9.12 సమాఖ్య ఆర్థిక వ్యవస్థ (Federal Finance)

సమాఖ్య ఆర్థిక వ్యవస్థ అనునది ప్రభుత్వ విధులను సమర్థవంతంగా నిర్వహించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయ వనరులను కేటాయించే వ్యవస్థను సూచిస్తుంది, అనగా కేంద్ర మరియు రాష్ట్ర అధికారుల మధ్య ఆదాయ వనరుల కేటాయింపు గురించి స్పష్టమైన విభజన జరుగుతుంది.

- **అధికారాల విభజన:** మన రాజ్యాంగంలో, అధికారాల యొక్క స్పష్టమైన విభజన ఉంది, తద్వారా ఎవరూ దాని పరిమితులను ఉల్లంఘించరు. మరియు మరొకరి విధులను ఆక్రమించడానికి పూనుకోరు మరియు సొంత బాధ్యతలతో పనిచేస్తారు. రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లో మూడు జాబితాలు ఉన్నాయి. అవి: కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా మరియు ఉమ్మడి జాబితా.
- **కేంద్ర జాబితాలో రక్షణ, రైల్వే,** తపాలా మరియు టెలిగ్రాఫ్ వంటి జాతీయ ప్రాముఖ్యత కలిగిన 100 విషయాలు ఉన్నాయి.
- **రాష్ట్ర జాబితాలో ప్రజారోగ్యం,** పోలీసు మొదలైన స్థానిక ఆసక్తి ఉన్న 61 విషయాలు ఉన్నాయి.
- **ఉమ్మడి జాబితాలో విద్యుత్తు,** వ్యాపారము, ఆర్థిక మరియు సాంఘిక ప్రణాళికలు మొదలైన కేంద్ర మరియు రాష్ట్రములు రెండింటికీ ముఖ్యమైన 52 అంశాలు ఉన్నాయి.

కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంబంధం (Central State Financial Relationship)

(I) కేంద్ర వనరులు (Union Sources)

1. కార్పొరేషన్ పన్ను
2. కరెన్సీ, నాణేలు మరియు చట్టపరమైన ప్రతిపాదనలు, విదేశీ మారకం.
3. ఎగుమతి సుంకాలతో కలిపి కస్టమ్స్ సుంకాలు
4. భారతదేశంలో తయారు చేసిన లేదా ఉత్పత్తి చేసే పొగాకు మరియు కొన్ని వస్తువులపై సుంకాలు
5. వ్యవసాయ భూమి కాకుండా ఇతర ఆస్తి విషయంలో ఎస్టేట్ సుంకము.
6. కేంద్ర జాబితాలోని ఏదైనా విషయాలకు సంబంధించిన రుసుమము, కానీ ఏ కోర్టులోనైనా తీసుకున్న రుసుములతో సహా.
7. విదేశీ రుణాలు
8. భారత ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించు లాటరీలు.
9. తపాల కార్యాలయం పొదుపు బ్యాంక్
10. తపాలాలు మరియు టెలిగ్రాఫ్, టెలిఫోన్లు, వైర్‌లెస్, ప్రసార మరియు ఇతర రకాల సమాచార వ్యవస్థ.
11. కేంద్ర ప్రభుత్వ ఆస్తి,
12. కేంద్ర ప్రభుత్వ రుణం.
13. రైల్వే
14. బిల్లుల మార్పిడి, చెక్కులు, ప్రమాణ పత్రాలు మొదలైన వాటిపై విధించే స్టాంప్ రేట్లు
15. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
16. వ్యవసాయ ఆదాయం కాకుండా ఇతర ఆదాయాలపై పన్నులు.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 199 10-03-2023 11:21:48

17. వ్యక్తులు మరియు సంస్థల వ్యవసాయ భూమి కాకుండా ప్రత్యేకమైన ఆస్తుల మూలధన విలువపై పన్నులు.

18. స్టాక్ ఎక్స్ఛేంజీలు మరియు భవిష్యత్ మార్కెట్లలో లావాదేవీలపై స్టాంప్ సుంకాలు కాకుండా ఇతర పన్నులు.

19. వార్తాపత్రికల అమ్మకం లేదా కొనుగోలుపై మరియు అందులో ప్రచురించబడిన ప్రకటనలపై పన్నులు.

20. రైల్వేలు, సముద్ర మార్గం లేదా వాయు మార్గం ద్వారా తీసుకువెళ్ళే వస్తువులు లేదా ప్రయాణికులపై విధించే పన్నులు.

(II) రాష్ట్ర వనరులు (State Sources)

1. క్యాపిటేషన్ పన్ను
2. వ్యవసాయ భూమికి వారసత్వ పన్ను
3. రాష్ట్రంలో ఉత్పత్తి చేయబడిన లేదా తయారు చేయబడిన మద్యం , నల్లమందు మొదలైన కొన్ని వస్తువులపై ఎక్సైజ్ సుంకాలు.
4. వ్యవసాయ భూమికి సంబంధించి ఎస్టేట్ సుంకము.
5. ఏ కోర్టులోనైనా తీసుకున్న ఫీజులు కాకుండా రాష్ట్ర జాబితాలోని ఏదైనా విషయాలకు సంబంధించి ఫీజులు.
6. భూమి ఆదాయం .
7. కేంద్ర జాబితాలో పేర్కొన్న పత్రాలు కాకుండా ఇతర పత్రాలకు సంబంధించి స్టాంప్ సుంకపు రేట్లు.
8. వ్యవసాయ ఆదాయంపై పన్నులు.
9. భూమి మరియు భవనాలపై పన్నులు.
10. ఖనిజ అభివృద్ధికి సంబంధించి పార్లమెంటు విధించే పరిమితులకు లోబడి ఖనిజ హక్కులపై పన్నులు.
11. విద్యుత్ వినియోగం లేదా అమ్మకంపై పన్నులు.
12. వినియోగం, ఉపయోగం లేదా అమ్మకం కోసం స్థానిక ప్రాంతానికి వస్తువుల ప్రవేశంపై పన్నులు.
13. వార్తాపత్రికలు కాకుండా ఇతర వస్తువుల అమ్మకం మరియు కొనుగోలుపై పన్నులు.
14. వార్తాపత్రికలలో ప్రచురించబడిన ప్రకటనలు కాకుండా ఇతర ప్రకటనలపై పన్నులు.
15. రహదారి ద్వారా లేదా జలమార్గాల ద్వారా రవాణా చేసే వస్తువులు మరియు ప్రయాణికులపై పన్నులు.
16. వాహనాలపై పన్నులు
17. జంతువులు మరియు పడవలపై పన్నులు
18. వృత్తులు, వర్తకాలు, మరియు ఉద్యోగాలపై పన్నులు
19. విలాసాలపై పన్నులు, వినోదం, విలాసాలు, పందెములు మరియు జూదం వంటి వాటిపై పన్నులు.
20. రహదారి సుంకములు

(III) కేంద్రముచే విధించబడి వసూలు చేయు రాష్ట్రాలకు కేటాయించబడ్డ పన్నులు (Art.269) (Taxes Levied and Collected by the union but Assigned to the States) (Art.269)

1. వ్యవసాయ భూమి కాకుండా ఇతర ఆస్తులపై పన్ను.
2. వ్యవసాయ భూమి కాకుండా ఇతర ఆస్తి విషయంలో ఎస్టేట్ సుంకము.
3. రైల్వే ఛార్జీలు మరియు సరుకులపై పన్నులు.
4. స్టాక్ ఎక్స్ఛేంజీలు మరియు భవిష్యత్ మార్కెట్లలో లావాదేవీలపై స్టాంప్ సుంకాలు కాకుండా ఇతర పన్నులు.
5. వార్తాపత్రికల అమ్మకం లేదా కొనుగోలుపై మరియు అక్కడ ప్రచురించబడిన ప్రకటనలపై పన్నులు.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 200 10-03-2023 11:21:48

6. రైల్వేలు, సముద్రం లేదా వాయు మార్గం ద్వారా రవాణా చేసే వస్తువులు లేదా ప్రయాణికులపై టెర్మినల్ పన్నులు.

7. అంతర్–రాష్ట్ర వాణిజ్యం లేదా వాణిజ్యం సమయంలో అమ్మకం లేదా కొనుగోలు పన్నులు (వార్తాపత్రికలు కాకుండా ఇతర వస్తువుల అమ్మకం లేదా కొనుగోలుపై పన్నులు)

(IV) కేంద్రం విధించి రాష్ట్రాలు వసూలుచేసి ఉపయోగించునవి. (Art.268) (Duties levied by the Union but collected and Appropriated by the states) (Art.268)

ఔషధ మరియు మరుగుదొడ్డి తయారీపై స్టాంప్ సుంకాలు మరియు ఎక్సైజ్ సుంకాలు (కేంద్ర జాబితాలో పేర్కొన్నవి) భారత ప్రభుత్వం విధించగా, రాష్ట్రాలచే సేకరించబడుతాయి.

(i) కేంద్ర పాలిత ప్రాంతాలలో పన్నులను భారత ప్రభుత్వం వసూలు చేస్తుంది.

(ii) ఇతర సందర్భాలలో, రాష్ట్రాలే అటువంటి పన్నులను వరుసగా అందించును.

(iii) కేంద్రముచే విధింపబడి, వసూలు చేయబడి కేంద్ర పాలిత ప్రాంతాలు మరియు రాష్ట్రాలకు మధ్య పంపిణీ చేయబడు పన్నులు (Arts 270 మరియు 272)

1. వ్యవసాయ ఆదాయం కాకుండా ఇతర ఆదాయాలపై పన్నులు.

2. ఔషధ మరియు మరుగుదొడ్డి ఉత్పత్తులపై విధించబడిన ఎక్సైజ్ పన్నులు కాకుండా కేంద్ర జాబితాలో పేర్కొన్న మరియు భారత ప్రభుత్వం సేకరించిన పన్నులు.

ఆదాయంపై పన్నులలో కార్పొరేషన్ పన్ను ఉండదు. కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య రాబడి పన్ను ఆదాయాన్ని పంపిణీ చేయడం ఆర్థిక కమిషన్ సిఫారసులపై జరుగుతుంది.

9.12.1 సంయుక్త విత్త సూత్రాలు (Principles of Federal Finance)

సంయుక్త ఆర్థిక పద్ధతి విషయంలో, ఈ కింది ప్రధాన సూత్రాలు తప్పనిసరిగా వర్తింపజేయాలి.

1. స్వాతంత్ర్య సూత్రం
2. సమానత్వ సూత్రం
3. ఏకత్వ సూత్రం
4. తగినంత వనరులను కలిగివుండు సూత్రం.
5. ఆర్థిక ప్రాప్యత సూత్రం
6. సంయుక్త మరియు సమన్వయ సూత్రం.
7. సమర్థత సూత్రం
8. మిత వ్యయ పరిపాలనా సూత్రం
9. బాధ్యాతాయుత సూత్రం.

1. స్వాతంత్ర్య సూత్రం (Principle of Independence)

సంయుక్త ఆర్థిక వ్యవస్థలో, ప్రభుత్వం స్వయంప్రతిపత్తి కలిగి ఉండాలి మరియు సంబంధిత అంతర్గత ఆర్థిక విషయాల గురించి స్వేచ్ఛగా ఉండాలి. అంటే ప్రతి ప్రభుత్వం రాబడి వనరులు, పన్ను విధించే అధికారం, రుణం పొందడం మరియు వ్యయాన్ని నియంత్రించడం మొదలైన వాటిపై స్వయంప్రతిపత్తిని కలిగి ఉండాలి.

2. సమానత్వ సూత్రం (Principle of Equity)

సమానత్వ దృక్పథంతో ప్రతి రాష్ట్రం ఆదాయంలో న్యాయమైన వాటాను పొందేవిధంగా వివిధ రాష్ట్రాల మధ్య వనరులను పంపిణీ చేయాలి.

3. ఏకత్వ సూత్రం (Principle of Uniformity)

సమాఖ్య వ్యవస్థలో, ప్రతి రాష్ట్రం సంయుక్త ఆర్థికం కోసం సమాన పన్నును చెల్లించాలి. కానీ ఈ సూత్రాన్ని ఆచరణలో పాటించడం సాధ్యం కాదు ఎందుకంటే పన్ను చెల్లించే సామర్థ్యం ప్రతి ప్రాంతానికి ఒకేలా ఉండదు.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 201 10-03-2023 11:21:48

4. తగినంత వనరులు కలిగివుండు సూత్రం (Principle of Adequacy of Resources)

సమర్థత యొక్క సూత్రం అంటే కేంద్ర మరియు రాష్ట్రాలు దాని విధులను సమర్థవంతంగా నిర్వహించడానికి తగినంత వనరులను కలిగి ఉండాలి. ప్రస్తుత మరియు భవిష్యత్తు అవసరాలకు సంబంధించి ఇక్కడ సమర్థత నిర్ణయించబడాలి. అంతేకాకుండా, పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి మరియు యుద్ధం, వరదలు వంటి ఊహించని వ్యయాలను తీర్చడానికి వనరులు లభ్యత ఉండాలి.

5. ఆర్థిక ప్రాప్యత సూత్రం (Principle of Fiscal Access)

సమాఖ్య వ్యవస్థ పెరుగుతున్న ఆర్థిక అవసరాలను తీర్చడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తమ నిర్దేశిత రంగాలలో కొత్త ఆదాయ వనరులను అభివృద్ధి చేసే అవకాశం ఉంది. క్లుప్తంగా, ప్రభుత్వ బాధ్యతలు పెరుగుదలకు అనుగుణంగా ఆదాయ వనరులు కూడా పెరగాలి.

6. సమైక్యత మరియు సమన్వయ సూత్రం (Principle of Integration and coordination)

ఆర్థిక వ్యవస్థ బాగా సమగ్రంగా ఉండాలి. దేశ ఆర్థిక వ్యవస్థ యొక్క వివిధ స్థాయిలలో సంపూర్ణ సమన్వయం ఉండాలి. అప్పుడు సంయుక్త వ్యవస్థ మాత్రమే మనుగడ సాగిస్తుంది. దేశ సమగ్ర ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించే విధంగా ఇది చేయాలి.

7. సమర్థత సూత్రం (Principle of Efficiency)

ఆర్థిక వ్యవస్థ చక్కగా నిర్వహించబడాలి మరియు సమర్థవంతంగా నిర్వహించాలి. ఎగవేత మరియు మోసాలకు అవకాశం ఉండకూడదు. సంవత్సరానికి ఒకటి కంటే ఎక్కువసార్లు ఎవరికీ పన్ను విధించకూడదు. రెట్టింపు పన్ను మానుకోవాలి.

8. మితవ్యయ పరిపాలనా సూత్రం (Principle of Administrative Economy)

ఏ సమాఖ్య ఆర్థిక వ్యవస్థకైనా మితవ్యయం అనేది ప్రధాన లక్షణముగా ఉంది. వసూలు వ్యయం కనీసంగా ఉండటంతో పాటు ఎక్కువ రాబడి పొంది ఇతర ప్రభుత్వ రంగాల ఖర్చులకు అందుబాటులో ఉండాలి.

9. బాధ్యతాయుత సూత్రం (Principle of Accountability)

ప్రతి ప్రభుత్వం తన ఆర్థిక నిర్ణయాలకు దాని స్వంత శాసనసభకు అంటే కేంద్రం పార్లమెంటుకు మరియు రాష్ట్రం అసెంబ్లీకి జవాబుదారీగా ఉండాలి.

9.13 ఆర్థిక కమిషన్ చరిత్ర (History of Finance Commission)

- ఆర్థిక కమిషన్ అనేది భారత రాజ్యాంగంలోని 280వ ఆర్టికల్ కింద ఏర్పాటు చేసిన పాక్షిక న్యాయ వ్యవస్థ. కేంద్రం మరియు రాష్ట్రం మధ్య ఆర్థిక సంబంధాల విషయాన్ని వివరించుటకు ఇది 1951 సంవత్సరంలో స్థాపించబడింది.
- కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య (లంబ అసంతులిత) మరియు రాష్ట్రాల మధ్య (సమాంతర అసంతులిత) ఆర్థిక అసంతులితను తగ్గించడం ఆర్థిక కమిషన్ లక్ష్యం. ఇది సమగ్రతను ప్రోత్సహిస్తుంది.
- ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఆర్థిక కమిషన్ ఏర్పాటు చేయబడుతుంది. ఇది సాధారణంగా రెండు సంవత్సరాల ముందు ఏర్పాటు చేయబడుతుంది. ఇది తాత్కాలిక సంస్థ.
- 14వ ఆర్థిక కమిషన్ 2013 లో స్థాపించబడింది. దీని సిఫార్సులు 2015 ఏప్రిల్ 1 నుండి 2020 మార్చి 31 వరకు చెల్లుతాయి.
- 15వ ఆర్థిక కమిషన్ 2017 నవంబర్ లో ఏర్పాటు చేయబడింది. దీని సిఫార్సులు 1 ఏప్రిల్ 2020 నుండి అమలు చేయబడతాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 202 10-03-2023 11:21:48

ఆర్థిక కమీషన్	ఏర్పరచిన సంవత్సరం	అధ్యక్షులు	కార్యాచరణ కాలము
మొదటి	1951	K. C. నియోగి	1952–57
రెండవ	1956	K. సంతానం	1957–62
మూడవ	1960	A. K. చందా	1962–66
నాల్గవ	1964	P. V. రాజమన్నార్	1966–69
ఐదవ	1968	మహావీర్ త్యాగి	1969–74
ఆరవ	1972	K. బ్రహ్మానంద రెడ్డి	1974–79
ఏడవ	1977	J. M. షాలట్	1979–84
ఎనిమిదవ	1983	Y. B. చవాన్	1984–89
తొమ్మిదవ	1987	N. K. P. సాల్వే	1989–95
పదవ	1992	K. C. పంత్	1995–2000
పదకొండవ	1998	A. M. కుర్రో	2000–05
పన్నెండవ	2002	C. రంగరాజన్	2005–10
పదమూడవ	2007	Dr. విజయ్ L. కేల్కర్	2010–15
పదునాల్గవ	2013	Dr. Y. V రెడ్డి	2015–20
పదిహేనవ	2017	N. K. సింగ్	2020–25

9.13.1 భారతదేశ ఆర్థిక కమిషన్ విధులు (Functions of Finance Commission of India)

ఆర్టికల్ 280 (3) ఆర్థిక కమిషన్ విధుల గురించి మాట్లాడుతుంది. రాష్ట్రపతికి సిఫారసులను చేయటం కమిషన్ యొక్క విధి అని ఆర్టికల్ పేర్కొంది.

1. పన్నుల నికర ఆదాయం కేంద్ర మరియు రాష్ట్రాల మధ్య పంపిణీ చేయడం మరియు అటువంటి ఆదాయాల యొక్క సంబంధిత వాటాలను రాష్ట్రాల మధ్య పంచడం.
2. రాష్ట్రాలకు (ఆర్టికల్ 275 (1) కేంద్రం ఇవ్వాల్సిన నిధుల-సాయం యొక్క పరిమాణాన్ని నిర్ణయించడం మరియు అటువంటి నిధుల సాయం పొందడం కోసం రాష్ట్ర అర్హతను నియంత్రించే సూత్రాలను రూపొందించడం.

పన్నులు ఎట్లు విభజింపబడును



GST ప్రకారం రాష్ట్రములు 50% పొందుట

- భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ఆర్థిక కమిషన్‌ను తప్పనిసరి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఏర్పాటుచేసి కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య పన్నుల నికర ఆదాయాన్ని పంపిణీ చేయాలని సిఫారు చేయడం.
- కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య పన్ను భాగస్వామ్యంపై 15వ ఆర్థిక కమిషన్ సిపార్సులు ఏప్రిల్ 2020 నుండి అమలవుతాయి.

3. మంచి దృడమైన ఆర్థికమును నెలకొల్పుటకు భారత రాష్ట్రపతి పరిశీలనకు తీసుకోనిపోవలసిన వివరములు, ఇతర సమస్యలైన రుణ ఉపశమనం, రాష్ట్రాలకు అందించు విపత్తు ఉపశమన నిధి, అదనపు ఎక్సైజ్ సుంకాలు మొదలగునవి.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 203 10-03-2023 11:21:48

9.14 స్థానిక విత్తం (Local Finance)

స్థానిక విత్తం అంటే భారతదేశంలోని స్థానిక సంస్థల ఆర్థికము. భారతదేశంలో అనేక రకాల స్థానిక సంస్థలు ఉన్నాయి. మన దేశంలో ప్రస్తుతం ఈ క్రింది నాలుగు ప్రధాన స్థానిక సంస్థలు ఉన్నాయి.

స్థానిక సంస్థలు రకాలు

1. గ్రామ పంచాయతీలు
2. జిల్లా బోర్డులు లేదా జిల్లా పరిషత్తులు
3. మునిసిపాలిటీలు
4. మునిసిపల్ కార్పొరేషన్లు

1. గ్రామ పంచాయతీలు: (Village Panchayats)



◆ **స్థాపన:** పంచాయతీ యొక్క అధికార పరిధి సాధారణంగా ఒక రెవెన్యూ గ్రామానికి పరిమితం. కొన్ని సందర్భాల్లో, రెండు లేదా అంతకంటే ఎక్కువ చిన్న గ్రామాలు ఒకే పంచాయతీ క్రింద గ్రూపుగా ఉంటుంది. పంచాయతీ రాజ్ స్థాపన అనేది భారతదేశంలోని చాలా రాష్ట్రాల విధానం.

◆ **విధులు:**

ఎ) గ్రామ పంచాయతీల విధులలో పౌర, ఆర్థిక మొదలైనవి విస్తృతంగా ఉంటాయి. అందువల్ల చిన్న వివాదాలను పంచాయతీలు అక్కడికక్కడే పరిష్కరించుకోవచ్చు

బ) రోడ్లు, ప్రాథమిక పాఠశాలలు, గ్రామ వైద్య చికిత్సా కేంద్రాలు మొదలైనవి పంచాయతీలు నిర్వహించాలి.

సి) త్రాగు నీరు మరియు నీటిపారుదల కొరకు నీటి సరఫరా వారి బాధ్యతల పరిధిలోకి వస్తుంది మరియు కొన్ని సందర్భాల్లో వ్యవసాయం, మార్కెటింగ్, నిల్వ మొదలైనవి వారికి అప్పగించబడతాయి.

గ్రామ పంచాయతీల ఆదాయ వనరులు

(i) సాధారణ ఆస్తి పన్ను

(ii) భూమిపై పన్నులు

(iii) వృత్తి పన్ను

(iv) జంతువులు మరియు వాహనాలపై పన్ను

సేవా పన్ను, ప్రవేశ పన్ను, సరకులపై విధించు పన్ను, థియేటర్ పన్ను, యాత్రికుల పన్ను, వివాహంపై పన్ను, జనన, మరణాలపై పన్ను మరియు కార్మిక పన్ను మొదలైనవి ఇతర పన్నులు. వాస్తవానికి, రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో మాత్రమే గ్రామ పంచాయతీలు పన్నులు వసూలు చేస్తాయి. మరియు పన్ను రేట్ల విషయంలో కొన్ని పరిమితులు ఉన్నాయని గమనించాలి.

2. జిల్లా బోర్డులు లేదా జిల్లా పరిషత్తు (District Boards Or ZilaParishads)



◆ **స్థాపన:** అన్ని గ్రామీణ ప్రాంతాలను కలిపి జిల్లా స్థాయిలో జిల్లా బోర్డులు మరియు జిల్లా పరిషత్‌లు స్థాపించబడ్డాయి. జిల్లా బోర్డు యొక్క ప్రాదేశిక అధికార పరిధి సాధారణంగా రెవెన్యూ జిల్లా అవుతుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 204 10-03-2023 11:21:49

◆ **విధులు**

తమిళనాడులో, జిల్లా పరిషత్ ఒక సమన్వయ సంస్థ, ఇది పంచాయతీ సమితుల పనులపై సాధారణ పర్యవేక్షణను నిర్వహిస్తుంది మరియు అభివృద్ధి పథకాల అమలుపై వారికి సలహా ఇస్తుంది.

జిల్లా బోర్డుల ఆదాయ వనరులు

(i) రాష్ట్ర ప్రభుత్వం నుండి పొందే సహాయ నిధులు (గ్రాంట్లు)

(ii) భూమి సెస్సులు.

(iii) టోల్, ఫీజు మొదలైనవి

(iv) ఆస్తి నుండి లభించు ఆదాయం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రుణాలు.

(v) అభివృద్ధి పనులకు సంబంధించిన కేంద్ర ప్రాయోజిత పథకాలకు నిధులు

(vi) సంతలు మరియు ఎగ్జిబిషన్ల నుండి వచ్చే ఆదాయం.

(vii) జిల్లా బోర్డులకు రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ఇచ్చే ఆస్తి పన్ను మరియు ఇతర పన్నులు.

3. మునిసిపాలిటీలు (Municipalities)



◆ **స్థాపన మరియు విధులు:** మునిసిపాలిటీలు పట్టణ ప్రాంతాలలో పారిశుధ్యం, ప్రజారోగ్యం, స్థానిక రోడ్లు, విద్యుత్ దీపములు, నీటి సరఫరా, వీధులను శుభ్రపరచడం, ఉద్యానవనాల నిర్వహణ మరియు తోటల నిర్వహణ వంటి స్థానిక వ్యవహారాలను చూసుకోవటానికి స్థాపించబడిన సంస్థలు. అస్పత్రులు, చికిత్సాలయాలు మరియు పశువైద్యశాలలు, మురుగునీరు పారుదల సదుపాయం, ప్రాథమిక విద్యను అందించడం, సంతలు మరియు ఎగ్జిబిషన్ల నిర్వహణ మొదలైనవి వీటి విధులు. అయితే, ఈ పనులన్నీ రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణకు లోబడి జరుగుతాయి.

మునిసిపాలిటీల ఆదాయ వనరులు

(i) ఆస్తిపై పన్నులు

(ii) వస్తువులపై పన్నులు, ముఖ్యంగా సరుకులపై విధించు పన్ను మరియు ప్రవేశ రుసుము

(iii) వ్యక్తిగత పన్నులు, వృత్తి పన్నులు, వర్తకాలు మరియు ఉపాధిపై పన్నులు.

(iv) వాహనాలు మరియు జంతువులపై పన్నులు

(v) థియేటర్ లేదా ప్రదర్శన పన్ను

(vi) రాష్ట్ర ప్రభుత్వం నుండి పొందే సహాయ నిధులు (గ్రాంట్లు)

4. మున్సిపల్ కార్పొరేషన్లు (Municipal Corporations)



స్థాపన మరియు విధులు:

మునిసిపాలిటీతో పోలిస్తే మున్సిపల్ కార్పొరేషన్లకు విస్తృత అధికారాలు మరియు ఎక్కువ స్వేచ్ఛ ఉన్నాయి. మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణంగా నీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల, విద్యుత్ దీపములు, రోడ్లు, మురికివాడలను ఖాళీ చేయుట, గృహాలు మరియు పట్టణ ప్రణాళిక వంటి విధులు అప్పగించబడతాయి. నగరాల

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 205 10-03-2023 11:21:49

జనాభా వేగంగా పెరుగుదల ఖచ్చితంగా మునిసిపల్ కార్పొరేషన్ల విధులను అధికపరచినది.

కార్పొరేషన్ల ఆదాయ వనరులు

(i) ఆస్తిపై పన్ను,

(ii) వాహనాలు మరియు జంతువులపై పన్ను

(iii) వర్తకాలు మరియు ఉపాధిపై పన్ను,

(iv) థియేటర్ మరియు ప్రదర్శన పన్ను

(v) నగరాల్లోకి అమ్మకానికి తీసుకువచ్చిన వస్తువులపై పన్నులు

(vi) ప్రకటనలపై పన్నులు.

(vii) సరకులపై విధించు పన్ను మరియు టెర్మినల్ పన్ను మొదలైనవి.

చట్టం ప్రకారం, తమ ఇష్టానుసారం గరిష్ట లేదా కనీస రేట్లలో న్యాయపరంగా పన్ను విధించుట లేదా పన్ను సవరణకు కార్పొరేషన్‌కి స్వేచ్ఛ కలదు.

9.15 కోశ విధానము (Fiscal policy)

ఆధునిక ప్రభుత్వాలలో స్థూల ఆర్థిక విధానం యొక్క సాధనంగా కోశ విధానం బాగా ప్రాచుర్యం పొందించి. కీన్స్ చే అభివృద్ధి చేయబడిన నూతన ఆర్థికము మరియు ప్రపంచ మహా మాంద్యమము వంటి వాటి నుండి కోశ విధానము ముఖ్యత్వం పొందినది.

9.15.1 కోశ విధానం అర్థం (Meaning of Fiscal Policy)

సాధారణ పరిభాషలో కోశ విధానం అంటే ఉత్పత్తి, ఉపాధి, పొదుపు, పెట్టుబడి మొదలగు స్థూల ఆర్థిక చలరాశులను ప్రభావితం చేసే బడ్జెట్ యొక్క మదింపు అగును.

9.15.2 నిర్వచనాలు (Definitions)

"కోశ విధానం అనే పదం ప్రభుత్వం తన ఖర్చు మరియు ఆదాయ కార్యక్రమాలకు కావాల్సిన ప్రభావాలను ఉత్పత్తి చేయడానికి మరియు జాతీయ ఆదాయం, ఉత్పత్తి మరియు ఉపాధిపై అవాంఛనీయ ప్రభావాలను నివారించడానికి ఉపయోగించే విధానాన్ని సూచిస్తుంది"

– ఆర్థర్ స్మిత్‌ీస్

కోశ విధానం అనునది మన జాతీయ ఆర్థిక లక్ష్యాలను మరింతగా పెంచడానికి ప్రభుత్వ విత్తం లేదా వ్యయం, పన్నులు, రుణాలు మరియు ఆర్థిక పరిపాలనను ఉపయోగించడం"

– బ్యూలర్

9.15.3 కోశ పరికరాలు (Fiscal Instruments)

కోశ విధానమును కోశ పరికరాల ద్వారా అమలు పరుస్తారు: ప్రభుత్వ వ్యయం, పన్ను మరియు రుణాలు తీసుకోవడం వంటివి కోశ సాధనాలు.

i) పన్ను : పన్నులు ప్రజల నుండి ఆదాయాన్ని ప్రభుత్వానికి బదిలీ చేస్తాయి. పన్నులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉంటాయి. పన్ను పెరుగుదల గుర్తు చేసే ఆదాయాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ద్రవ్యోల్బణ నియంత్రణకు పన్ను పెంచాలి. మాంద్య సమయంలో, పన్నులు తగ్గించాలి.

ii) ప్రభుత్వ వ్యయం: ప్రభుత్వ వ్యయం ఉద్యోగుల వేతనాలు మరియు కూలీలు వలన పెరుగుతుంది మరియు తద్వారా వస్తువులు మరియు సేవలకు మొత్తం డిమాండ్ ఏర్పడుతుంది. అందువల్ల మాంద్యంపై పోరాడటానికి ప్రజా వ్యయం పెంచబడుతుంది మరియు ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి తగ్గించబడుతుంది.

iii) ప్రభుత్వ ఋణం: ప్రభుత్వం ప్రజల నుండి ఋణం తీసుకున్నప్పుడు, ప్రజల నుండి ప్రభుత్వానికి నిధుల బదిలీ జరుగుతుంది. వడ్డీ చెల్లింపు మరియు ప్రభుత్వ రుణాన్ని తిరిగి చెల్లించే సమయంలో, నిధులు ప్రభుత్వం నుండి ప్రజలకు బదిలీ చేయబడతాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 206 10-03-2023 11:21:49



9.15.4 కోశ విధానం యొక్క లక్ష్యాలు (Objectives of Fiscal Policy)



కింది లక్ష్యాలను సాధించడానికి కోశ విధానం ఉపయోగపడుతుంది:

1. సంపూర్ణ ఉపాధి (Full Employment)

సంపూర్ణ ఉపాధి అనేది అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల కోశ విధానం యొక్క సాధారణ లక్ష్యం. సమాజముపై చేయు ప్రభుత్వ వ్యయం ఉపాధి అవకాశాలను సృష్టించడానికి సహాయపడుతుంది. భారతదేశంలో, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము (MGNREGS) వంటి గ్రామీణ ఉపాధి కార్యక్రమాలపై ప్రభుత్వ వ్యయం ఉపాధి కల్పన లక్ష్యంగా ఉంది.

2. ధర స్థిరత్వం (Price Stability)

ధర అస్థిరత వలన మొత్తం డిమాండ్ మరియు మొత్తం సరఫరా మధ్య అసమతుల్యత ఏర్పడుతుంది. వస్తువులకు అధిక డిమాండ్ ఉండడం వలన ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది. ఎక్కువ ప్రభుత్వ వ్యయం వలన నిజమైన ఉత్పత్తి కంటే అధిక డిమాండ్ ఏర్పడితే ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం అత్యంత ప్రభావవంతమైన చర్య. అదనపు డిమాండ్

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 207 10-03-2023 11:21:49

ఉంటే ఆదాయపు పన్ను విధించడం ద్వారా ప్రైవేటు వ్యక్తుల ఖర్చు సామర్థ్యాన్ని తగ్గించవచ్చు. పన్నులు వ్యయార్హ ఆదాయాన్ని మరియు మొత్తం డిమాండ్‌ను తగ్గిస్తుంది. మాంద్యంతో పోరాడటానికి ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచాలి మరియు పన్నును తగ్గించాలి.

3. ఆర్థిక వృద్ధి (Economic Growth)

ఆర్థిక విధానం యొక్క ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచడానికి ద్రవ్య విధానం ఉపయోగించబడుతుంది, పెట్టుబడిని ప్రోత్సహించడానికి పన్ను ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. పన్ను విరామము మరియు పన్ను రాయితీలు కొత్త పరిశ్రమల పెట్టుబడిని ఉత్తేజపరుస్తాయి. ప్రైవేటు పెట్టుబడులు మిగిల్చిన ఖాళీని పూరించడానికి ప్రభుత్వ రంగ పెట్టుబడులను పెంచాలి. పన్ను చర్యల ద్వారా వనరుల సమీకరణ సరిపోని సమయంలో, ప్రభుత్వం వృద్ధి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడానికి అంతర్గత మరియు బాహిర్గత వనరుల నుండి రుణాలు తీసుకుంటుంది.

4. సమాన పంపిణీ (Equitable distribution)

పన్ను చెల్లింపులో ప్రగతిశీల రేట్లు ధనిక మరియు పేదల మధ్య అంతరాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. అదేవిధంగా ఉచిత విద్య, పాఠశాల పిల్లలకు మధ్యాహ్నం భోజనం మరియు రాయితీలు వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వ వ్యయంలో ఏర్పడు ప్రగతిశీల రేట్లు పేద ప్రజల జీవన ప్రమాణాలను ప్రోత్సహిస్తాయి.

5. మార్పిడి స్థిరత్వం (Exchange Stability)

అంతర్జాతీయ వాణిజ్యంలో హెచ్చుతగ్గులు మారకపు రేటులో కదలికలకు కారణమవుతాయి. ఎగుమతి ఆధారిత యూనిట్లకు పన్ను రాయితీలు మరియు పోత్సాహకాలు ఎగుమతులను పెంచడానికి సహాయపడతాయి. దిగుమతి బిల్లును తగ్గించడానికి అవసరమైన వస్తువుల దిగుమతిపై కస్టమ్స్ సుంకాలు వేయుట, ముడి పదార్థాలు మరియు యంత్రాల దిగుమతిపై దిగుమతి సుంకాన్ని తగ్గించడం వలన వ్యయం తగ్గుతుంది మరియు ఎగుమతులలో సంస్థలు పోటీ చేస్తుంది.

6. మూలధన స్థాపన (Capital formation)

వేగవంతమైన ఆర్థికాభివృద్ధికి మూలధన స్థాపనం చాలా అవసరం. పన్ను ఉపశమనం వినియోగించలేని సంపాదనను పెంచుటకు మరియు పొదుపులు తద్వారా మూలధన స్థాపనను పెంచడానికి సహాయపడుతుంది. విద్యుచ్ఛక్తి మరియు రవాణా వంటి రంగాలలో మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది.

7. ప్రాంతీయ సమానత్వం (Regional balance)

వెనుకబడిన ప్రాంతాలలో గల పరిశ్రమలకు అందించే ఆర్థిక ప్రోత్సాహకాలు ప్రాంతీయ అసమతుల్యతను తగ్గించడానికి సహాయపడతాయి. పారిశ్రామిక ఎస్టేట్లను ప్రారంభించడానికి ప్రభుత్వ వ్యయం ఉపయోగపడుతుంది, తద్వారా వెనుకబడిన ప్రాంతాలలో పారిశ్రామిక కార్యకలాపాలు ప్రేరేపించబడతాయి.

సారాంశము

కేంద్రం, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వ ఆదాయాలు మరియు వ్యయాల గురించి అధ్యయనం చేసేదే ప్రభుత్వ విత్తశాస్త్రం. ఆధునిక కాలంలో, ఈ విషయం ఐదు ప్రధాన విభాగాలను కలిగి ఉంది: ప్రభుత్వ ఆదాయం, ప్రభుత్వ వ్యయం, ప్రభుత్వ ఋణం, ద్రవ్య పరిపాలన మరియు ద్రవ్య విధానం. అందువల్ల, అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందని ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వ విత్తం కీలక పాత్ర పోషిస్తుంది. అభివృద్ధి చెందిన లేదా అభివృద్ధి చెందని ఆర్థిక వ్యవస్థలలో, ఇది 'డిమాండ్ లేక పోవడం' లేదా 'అధిక డిమాండ్' కారణంగా ఆర్థిక అస్థిరతకు దారి తీస్తుంది.

అభివృద్ధి చెందిన దేశాలలో, ఆర్థిక విధానం వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించే సాధనాల్లో ఇది ఒకటి. మహా మాంద్యం తరువాత కోశ విధానం ప్రజాదరణ పొందింది. ఆర్థిక వ్యవస్థలు మాంద్యం నుండి

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 208 10-03-2023 11:21:49

బయటపడటానికి ప్రభుత్వాల జోక్యం అవసరమని జె.ఎం.కీన్స్ నొక్కి చెప్పారు. ప్రభుత్వ వ్యయం, ప్రైవేటు పెట్టుబడి, వడ్డీ రేటు, వినియోగం మరియు ఆదాయ వృద్ధి మధ్య సన్నిహిత సంబంధం ఉంది.

పదకోశం

పన్ను: పౌరులు ఎటువంటి ప్రతిఫలము ఆశించకుండా ప్రభుత్వానికి చెల్లించే తప్పనిసరి చెల్లింపు.

క్విడ్ ప్రో కో (ప్రతిఫలం) : పన్ను చెల్లించినందుకు ఆశించు ప్రతిఫలం లేదా ప్రయోజనం.

అనుపాత పన్ను: పన్ను ఆధారంతో సంబంధం లేకుండా అందరికి ఒకే రేటుతో పన్ను విధించబడుతుంది.

ప్రగతిశీల పన్ను: ఆదాయం పెరుగుదలతో పన్ను రేటు పెరుగుతుంది.

తిరోగమన పన్ను: పేదలపై అధిక పన్ను విధించబడుతుంది మరియు ధనికులపై తక్కువ పన్ను విధింపబడును.

అంతర్గత ప్రభుత్వ ఋణం: దేశంలోని పౌరుల నుండి లేదా వివిధ సంస్థల నుండి ప్రభుత్వం తీసుకున్న ఋణం.

బహిర్గత ప్రభుత్వ ఋణం: విదేశాల నుండి లేదా అంతర్జాతీయ సంస్థల నుండి ఋణం తీసుకోబడుతుంది.

కోశ విధానం: ప్రభుత్వ ఆదాయ మరియు వ్యయ ప్రక్రియకు సంబంధించిన విధానం.

లోటు బడ్జెట్: ప్రభుత్వం ఊహించిన ఆదాయానికి మరియు లక్ష్య వ్యయానికి మధ్య అంతరం.

బడ్జెట్: ఇది వార్షిక ఆర్థిక ప్రకటన, ఇది ప్రభుత్వ ఆదాయం మరియు వ్యయాన్ని చూపిస్తుంది.

సంయుక్త ఆర్థికము: ఆదాయ వనరులను కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించే వ్యవస్థ.

స్థానిక ఆర్థికం: స్థానిక ఆర్థికం అంటే భారతదేశంలోని స్థానిక సంస్థల ఆర్థికము.

RO2DT

మాదిరి ప్రశ్నలు

భాగము - అ

బహుళ ఎంపిక ప్రశ్నలు

1. ఆధునిక ప్రభుత్వం
   - అ) స్వేచ్ఛా విధాన ప్రభుత్వం
   - ఆ) పై మట్టమున ఉన్నవారి ప్రభుత్వం
   - ఇ) సంక్షేమ ప్రభుత్వం
   - ఈ) భద్రత ప్రభుత్వం
2. కింది వాటిలో ఒకటి ప్రైవేట్ విత్తము యొక్క లక్షణం కాదు
   - అ) ఆదాయం మరియు వ్యయాల సమతుల్యత
   - ఆ) రహస్యం
   - ఇ) ఆదాయంలో కొంత భాగాన్ని ఆదా చేయడం
   - ఈ) ప్రచారం
3. పన్ను కింది లక్షణాలను కలిగి ఉంటుంది
   - అ) తప్పనిసరి
   - ఆ) ప్రతిఫలం ఆశించదు
   - ఇ) చెల్లించడంలో వైఫల్యం నేరం
   - ఈ) పైవన్నీ
4. ఈ క్రింది వాటిలో ఏది ఆడమ్ స్మిత్ చే సూచింపబడని పన్ను సూత్రము
   - అ) సమానత్వ నియమం
   - ఆ) నిశ్చితత్వ నియమం
   - ఇ) సౌలభ్య నియమం
   - ఈ) సరళత నియమం

5. కింది వాక్యములను పరిశీలించి, సరైన వాటిని గుర్తించండి.

i. రాష్ట్ర లేదా ఉమ్మడి జాబితాలో పేర్కొనబడని పన్ను విధించే ప్రత్యేక అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదు

ii. కొన్ని పన్ను ఆదాయాలను కేంద్ర జాబితా నుండి రాష్ట్రాలకు బదిలీ చేయడానికి కూడా రాజ్యాంగం అంగీకరిస్తుంది

అ) i మాత్రమే

ఆ) ii మాత్రమే

ఇ) రెండూ

ఈ) ఏదీ లేదు

6. GST కు సమానం.

అ) అమ్మకపు పన్ను

ఆ) కార్పొరేషన్ పన్ను

ఇ) ఆదాయపు పన్ను

ఈ) స్థానిక పన్ను

7. ప్రత్యక్ష పన్ను ఈ క్రింది లాభములను కలిగి ఉంటుంది. ఒక్కటి తప్ప.

అ) సమానత్వము

ఆ) సౌకర్యవంతంగా ఉంటుంది

ఇ) నిశ్చితత్వం

ఈ) పౌర చైతన్యం

8. కింది వాటిలో ప్రత్యక్ష పన్ను ఏది?

అ) ఎక్సైజ్ సుంకం

ఆ) ఆదాయపు పన్ను

ఇ) కస్టమ్స్ సుంకం

ఈ) సేవా పన్ను

9. కింది వాటిలో ఏ పన్ను కేంద్ర జాబితాలో లేదు?

అ) వ్యక్తిగత ఆదాయపు పన్ను

ఆ) కార్పొరేషన్ పన్ను

ఇ) వ్యవసాయ ఆదాయపు పన్ను

ఈ) ఎక్సైజ్ సుంకం

10. ప్రభుత్వ "రెవెన్యూ రాబడులు" లెక్కలో చేర్చబడవు

అ) వడ్డీ

ఆ) లాభాలు మరియు డివిడెంట్లు

ఇ) రుణ వసూలు మరియు రుణాలు

ఈ) ఆస్తి నుండి లభించు అద్దె

11. రెవెన్యూ వ్యయం మరియు రెవెన్యూ రాబడుల మధ్య వ్యత్యాసం?

అ) ఆదాయ లోటు

ఆ) ద్రవ్య లోటు

ఇ) బడ్జెట్ లోటు

ఈ) ప్రాథమిక లోటు

12. మొత్తం వ్యయం, రుణం కాని మొత్తం ఆదాయం కంటే ఎక్కువగా ఉంటే, అది

అ) ద్రవ్య లోటు

ఆ) బడ్జెట్ లోటు

ఇ) ప్రాథమిక లోటు

ఈ) రెవెన్యూ లోటు

13. లోటు ఆర్థికము యొక్క ప్రాథమిక ఉద్దేశం

అ) ఆర్థికాభివృద్ధి

ఆ) ఆర్థిక స్థిరత్వం

ఇ) ఆర్థిక సమానత్వం

ఈ) ఉపాధి కల్పన

14. లోటు బడ్జెట్ అంటే

అ) ప్రభుత్వ వ్యయం కంటే ఆదాయం ఎక్కువ

ఆ) ప్రస్తుత ప్రభుత్వ వ్యయం ప్రస్తుత ప్రభుత్వ ఆదాయానికంటే ఎక్కువ

ఇ) ప్రభుత్వ మొత్తం వ్యయం మొత్తం ఆదాయం కంటే ఎక్కువ

ఈ) పైవి ఏవీ కావు.

15. ప్రభుత్వ రుణాన్ని తిరిగి చెల్లించే పద్ధతులు

అ) రుణ మార్పిడి

ఆ) మునిగిపోతున్న నిధి

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 210 10-03-2023 11:21:50

ఇ) నిధుల ఋణం

ఈ) ఇవన్నీయు

16. ప్రభుత్వ రుణ మార్పిడి అంటే

అ) పాత బాండ్లకు బదులుగా కొత్త బాండ్లు

ఆ) అధిక వడ్డీ బాండ్లకు బదులుగా తక్కువ వడ్డీ జాండ్లు

ఇ) స్వల్పకాలిక బాండ్లకు బదులుగా దీర్ఘకాలిక బాండ్లు

ఈ) పైవన్నీ

17. బడ్జెట్ అనే పదం ఫ్రెంచ్ పదం "బౌగెట్" నుండి వచ్చింది, దీని అర్థం

అ) ఒక చిన్న సంచి

ఆ) ఖాళీ పెట్టె

ఇ) కాగితాలతో కూడిన పెట్టె

ఈ) పైవేవి కావు

18. క్రింది వానిలో ఏది భారతదేశపు అతిపెద్ద లోటు?

అ) రాబడి లోటు

ఆ) బడ్జెట్ లోటు

ఇ) ద్రవ్య లోటు

ఈ) ప్రాథమిక లోటు

19. ఆర్థిక కమిషన్ నిర్ణయిస్తుంది

అ) భారత ప్రభుత్వ విత్తము

ఆ) ఆర్థిక వనరులు రాష్ట్రాలకు బదిలీ చేయడము

ఇ) ఆర్థిక వనరులు వివిధ రంగాలకు బదిలీ చేయడము

ఈ) పైవేవి కావు

20. కింది ప్రకటనలను పరిశీలించి, సరైన వాటిని గుర్తించండి.

i. ఆర్థిక కమిషన్‌ను రాష్ట్రపతి నియమిస్తారు

ii. ఆర్థిక కమిషన్ పదవీకాలం ఐదేళ్లు

అ) i మాత్రమే

ఆ) ii మాత్రమే

ఇ) రెండూ సరి

ఈ) ఏదీ కాదు

సమాధానాలు

1	2	3	4	5	6	7	8	9	10
ఇ	ఈ	ఈ	ఈ	ఆ	అ	ఆ	ఆ	ఇ	ఈ
11	12	13	14	15	16	17	18	19	20
అ	అ	అ	ఇ	ఈ	ఆ	అ	ఇ	ఆ	ఇ

భాగము - ఆ

రెండు మార్కుల ప్రశ్నలు

21. ప్రభుత్వ విత్తమును నిర్వచించండి.

22. ప్రభుత్వ రాబడి అంటే ఏమిటి?

23. పన్ను మరియు ఫీజ్‌ను వేరు చేయండి.

24. శూన్య ఆధారిత బడ్జెట్‌పై చిన్న జ్ఞాపికను రాయండి.

25. ప్రత్యక్ష పన్నుకు రెండు ఉదాహరణలు ఇవ్వండి.

26. GST లోని భాగాలు ఏమిటి?

27. ప్రభుత్వ రుణం అంటే ఏమిటి?

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 211 10-03-2023 11:21:50

భాగము – ఇ

మూడు మార్కుల ప్రశ్నలు

28. పన్ను విధింపు నియమాలను (Canons of Taxation) వివరించండి.
29. ప్రభుత్వ విత్తము మరియు ప్రైవేట్ విత్తము మధ్య ఏదైనా మూడు సారూప్యతలను పేర్కొనండి.
30. ఆధునిక ప్రభుత్వం యొక్క విధులు ఏమిటి?
31. పన్ను విధింపు యొక్క ఏదైనా మూడు లక్షణాలను పేర్కొనండి.
32. ప్రత్యక్ష పన్ను మరియు పరోక్ష పన్ను మధ్య ఏదైనా మూడు తేడాలు సూచించండి.
33. ప్రాథమిక లోటు అంటే ఏమిటి?
34. ప్రభుత్వ రుణము నుండి విముక్తి పొందుటకు అనుసరించు ఏదైనా మూడు పద్ధతులను పేర్కొనండి?

భాగము – ఈ

ఐదు మార్కుల ప్రశ్నలు

35. ప్రభుత్వ విత్తము యొక్క పరిధిని వివరించండి.
36. పరోక్ష పన్నుల యొక్క లాభాలను వ్రాయండి.
37. రుణ విముక్తి పద్ధతులను వివరించండి.
38. ద్రవ్య విధానము యొక్క సాధనాలను పేర్కొనండి.
39. సంయుక్త విత్తం సూత్రాలను వివరించండి.
40. బడ్జెట్‌లో వివిధ రకాల లోటులను వివరించండి.
41. ఇటీవల ప్రభుత్వ వ్యయం పెరగడానికి కారణాలు ఏమిటి?

కార్యాచరణ

వివిధ రకాల వస్తువులు మరియు సేవల బిల్లులను సేకరించి, వాటి GST రేట్లను పట్టికీకరించండి.

పరిశీలనా గ్రంథాలు

1. Public Finance – Dr.H.L.Bhatia – Vikas Publishers-2018
2. Public Finance – R.K.lekhi – Joginder Sing – Kalyani Publications-2010
3. Public Finance – AmbarGhose, Chandra Ghosh – PHI Publications -2014
4. Public FinaceTheroy and Practice – Dr. S.K.Sing – S.Chand Publication -2010

Website Link

https://edurev.in/courses/10460_Public-Finance-Notes--Videos.
https://eclass.uoa.gr/modules/document/file.php/ECON123/Lectures/Lecture%2001%20Introduction.pdf

12th_Economics_Telugu_Medium_Chapter_9.indd 212 10-03-2023 11:21:50

అధ్యాయము
10

పర్యావరణ ఆర్థికశాస్త్రం
(Environmental Economics)

"పర్యావరణ సమస్యలు వాస్తవానికి సామాజిక సమస్యలు..... అవి ప్రజలతోనే ప్రారంభమవుతాయి మరియు వాటి వలన ప్రజలే బాధింపబడుదురు"

– సర్.ఎడ్మండ్ హిల్లరీ

అభ్యసన లక్ష్యాలు

1. ఆర్థిక వ్యవస్థ మరియు పర్యావరణం మధ్య సంబంధమును అర్థం చేసుకోవడం
2. వివిధ రకాల పర్యావరణ కాలుష్యం మరియు వాటి ప్రభావాలను వివరించడం.
3. సుస్థిర అభివృద్ధి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం

10.1 పరిచయము (Introduction)

పర్యావరణ ఆర్థికశాస్త్రం (Environmental Economics) అనేది మానవ ఆర్థిక కార్యకలాపాలు మరియు సహజ పర్యావరణం మధ్య గల పరస్పర చర్యలను గురించి అధ్యయనం చేయు శాస్త్రము. పర్యావరణ వనరులను సమర్థవంతంగా కేటాయించడానికి సంబంధించిన ఆర్థిక శాస్త్రం యొక్క ఉప విభాగమే పర్యావరణ ఆర్థికశాస్త్రం. ప్రత్యక్ష విలువ కలిగిన మరియు ముడిపదార్థములను ఆర్థిక కార్యకలాపాల కోసం పర్యావరణం అందించును, తద్వారా పర్యావరణం మరియు ఆర్థిక వ్యవస్థ పరస్పరం ఆధారపడి ఉంటుంది.

సహజ వనరుల పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, వ్యర్థాల నిర్వహణ, పునఃచక్రీయం వంటి అంశాలను పర్యావరణ ఆర్థికశాస్త్రం పరిగణనలోకి తీసుకుంటుంది. వనరులు – మానవ, సహజ లేదా ద్రవ్య–పరిమితమైనవి అయినప్పటికీ, ఈ ప్రభుత్వ విధానాలు అత్యంత ప్రభావవంతమైనవి. అవి సాధ్యమైనంత ఎక్కువ ప్రయోజనాన్ని అత్యంత సమర్థవంతంగా సాధించినప్పుడు మాత్రమే మేలు చేకూరుతుంది. సహజ వనరుల యొక్క అత్యంత సమర్థవంతమైన కేటాయింపు దిశగా మార్కెట్టును తరలించే నిర్దిష్ట విధానాలు లేదా విధాన ప్రత్యామ్నాయాలను గుర్తించడం పర్యావరణ ఆర్థికశాస్త్రం (EE) యొక్క ప్రధాన లక్ష్యం.



12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 213 10-03-2023 11:21:54

10.2 పర్యావరణం యొక్క అర్థం (Meaning of Environment)

పర్యావరణం అనే పదం "ఎన్విరోనియా" అను ఫ్రెంచ్ పదం నుండి వచ్చింది. దీనికి అర్థము ఆవరించుకొనుట. పర్యావరణం అంటే "ఒక జీవి లేదా జీవుల సమూహం యొక్క అభివృద్ధిని ప్రభావితం చేసే అన్ని నియమాలు, పరిస్థితులు మరియు ప్రభావాలు". ఒక జీవి లేదా ఒక జీవావరణ సముదాయంపై చర్యలు చూపు భౌతిక, రసాయన మరియు జీవ సంబంధ కారకాల సముదాయం చివరికి దాని రూపం మరియు మనుగడను నిర్ణయిస్తుంది.

పర్యావరణ ఆర్థికశాస్త్రం యొక్క అర్థం (Meaning of Environmental Economics)

ఇది పర్యావరణం మరియు ఆర్థిక కార్యకలాపాలు రెండింటి యొక్క విలువను గుర్తించి, ఆ విలువల ఆధారంగా ఎంపికలు చేసే ఒక విభిన్న అర్థశాస్త్ర విభాగం. అన్ని ఖర్చులు మరియు ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలు మరియు పర్యావరణ ప్రభావాలను సమతుల్యం చేయడమే దీని లక్ష్యం. క్లుప్తంగా చెప్పాలంటే పర్యావరణ ఆర్థిక శాస్త్రం అనేది పర్యావరణ సమస్యలు మరియు విధానాల యొక్క ఆర్థిక ప్రభావాన్ని అధ్యయనం చేసే ఆర్థిక శాస్త్రం.

పర్యావరణ ఆర్థికశాస్త్రం ప్రపంచవ్యాప్తంగా జాతీయ లేదా స్థానిక పర్యావరణ విధానాల యొక్క ఆర్థిక ప్రభావాలను గురించి సిద్ధాంతపరమైన మరియు అనుభవ పూర్వక అధ్యయనాలు కలిగి ఉంటుంది.

10.3 పర్యావరణ (ఆవరణ) వ్యవస్థ (Eco System)

పర్యావరణ వ్యవస్థ అనునది ఒక నిర్ణీత ప్రాంతంలోని అన్ని రకాల జీవులు (మొక్కలు, జంతువులు మరియు జీవులు) మరియు వాటి నిర్జీవులు (వాయుమండల స్థితి, భూమి, సూర్యుడు, నేల, శీతోష్ణస్థితి, వాతావరణం) మున్నగునవి వాటి మధ్య గల పరస్పర సంబంధమునే ఆవరణ వ్యవస్థ అని అందురు. ఆవరణ వ్యవస్థ జీవావరణ వ్యవస్థ యొక్క పునాదులు. ఇవి మొత్తం భూమి వ్యవస్థ యొక్క శ్రేయస్సును నిర్ణయిస్తాయి.



10.4 ఆర్థిక వ్యవస్థకు మరియు పర్యావరణమునకు మధ్య గల సంబంధం (Linkage between Economy and Environment)

మనిషి జీవితం వివిధ జీవ, నిర్జీవ వస్తువులతో ముడిపడి ఉంటుంది. జీవితం కూడా ఆర్థిక వ్యవస్థలోని సామాజిక, రాజకీయ, నైతిక, తాత్విక, ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది. నిజానికి మనిషి జీవితం అతని జీవన వాతావరణంతో రూపుదిద్దుకోబడుతుంది. ఆర్థిక వ్యవస్థ, మరియు పర్యావరణం మధ్య సంబంధం సాధారణంగా అలెన్ నీస్ మరియు ఆర్.వి. ఆయెరిస్ అభివృద్ధి చేసిన "పదార్థ సమతుల్యత నమూనా" (Material

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 214 10-03-2023 11:21:54

Balance Model) రూపంలో వివరించబడుతుంది. మొత్తం ఆర్థిక ప్రక్రియ ఉత్పత్తి కారకాలు (ఇన్పుట్లు) మరియు ఉత్పాదితాలకు (Outputs) మధ్య భౌతికంగా సమతుల్యం చేయబడ్డ ప్రవాహంగా ఈ నమూనా పరిగణిస్తుంది. ఉత్పాదకాలు (ఇన్పుట్లు) పర్యావరణం నుంచి స్వీకరించబడ్డ భౌతిక శక్తితో చేయబడినవి. ఆర్థికశాస్త్రం మరియు పర్యావరణం యొక్క పరస్పర సంబంధమును పటం 10.1 మరియు ప్రవాహ పటములో ఇవ్వబడింది.



పటము 10.1



పదార్థ సమతుల్య నమూనా ప్రవాహ చిత్రం

ఉష్ణగతిక సిద్ధాంతం (Thermodynamics) యొక్క మొదటి నియమం, అనగా పదార్థం మరియు శక్తి పరిరక్షణ సూత్రం, ఏదైనా ఉత్పత్తి వ్యవస్థలో "లోపలికి వెళ్ళేది బయటకు రావాలి" (what goes in must come out) అని నొక్కి చెబుతుంది. దీనిని పదార్థ సమతాస్థితి విధానం లేదా పదార్థ సమతాస్థితి సిద్ధాంతం అంటారు. పదార్థ ప్రవాహ చిత్రము ప్రతి ప్రక్రియలో భారీ ఉత్పాదకాలు (ఇన్పుట్లు) భారీ ఉత్పాదితాలకు (అవుట్పుట్లకు) సమానంగా ఉండాలని సూచిస్తుంది. అంతేకాక, పర్యావరణం నుండి సేకరించిన అన్ని వనరులు చివరికి అవాంఛిత వ్యర్థాలు మరియు కాలుష్య కారకాలుగా మారుతాయి. ఉత్పాదకాల నుంచి పరిశ్రమల ద్వారా ఉత్పత్తి చేయడం ఫలితంగా ఘన, ద్రవ మరియు వాయు వ్యర్థాలు విడుదల చేయబడుతాయి. అదేవిధంగా, వ్యర్థ పదార్థాలు ఇంటిలో వినియోగించబడ్డ కార్యకలాపాల వలన జరుగుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే, పర్యావరణం నుంచి పదార్థాలు మరియు శక్తిని తీసుకొని, ఉత్పత్తి మరియు వినియోగ కార్యకలాపాల కొరకు ఉపయోగిస్తారు మరియు తిరిగి పర్యావరణానికి వ్యర్థాలు తిరిగి పంపబడును. సూక్ష్మరూపంలో పదార్థ సమతుల్య విధానమును సమీకరణంలో సూచించవచ్చును.

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 215 10-03-2023 11:21:54

$$M = G-(R_C- R_P) + (R^r_P + R^r_c) = R^d_p + R^d_c$$

సహజ ప్రపంచం (M) నుండి పొందెడి పదార్థం మరియు శక్తి ప్రవాహం	=	వస్తువులు మరియు సేవా ఉత్పత్తి యొక్క ఆర్థిక కార్యకలాపాలు (G) – వినియోగం మరియు ఉత్పత్తి కార్యకలాపాల నుండి ఏర్పడు వ్యర్థాలు (R_C+R_P) – పునఃచక్రీయం చేయబడిన ఉత్పత్తి మరియు వినియోగ వ్యర్థాలు. ($R^r_P + R^r_C$)	=	సహజ ప్రపంచంలోకి ఉత్పత్తి మరియు వినియోగం నుండి విడుదలైన అంతిమ వ్యర్థాలు (R^d_p+ R^d_C)

ఆర్థికము – పర్యావరణం మధ్య సంబంధం (పదార్థ సమతుల్య నమూనా)



W_1 & W_2 = గృహ మరియు ఉత్పత్తి రంగ వ్యర్థాలు
F= అంతిమ ఉత్పాదన

ఇది సరైనదా? పర్యావరణం అనేది పునరుత్పాదక మరియు పునరుత్పాదకతలేని అన్ని రకాల వనరుల సరఫరాదారు, మరియు ఇది వ్యర్థాలను గుమ్మరించు ఒక స్థలముగా కూడా వ్యవహరిస్తోంది. కుటుంబాలు మరియు సంస్థలు పర్యావరణానికి అనుసంధానించబడి ఉంటాయి. వనరుల కొరకు కుటుంబాలు మరియు సంస్థలు ప్రకృతిపై ఆధారపడతాయి. గృహములు, సంస్థలు రెండూ కూడా వరుసగా వినియోగ, ఉత్పత్తి అవశేషాలను ప్రకృతికి పంపుతాయి. అన్ని రకాల వ్యర్థాలను కూడా భరించు శక్తి ప్రకృతికి ఉంది. కానీ, ఈ శక్తి షరతులతో కూడినది.. అన్నింటికీ ఒక పరిమితి ఉంది. భూమి సంతృప్త స్థితికి చేరుకుంది. కావున, ఇది అనేక రకాల వ్యర్థాలను శుభ్రం చేయలేకపోతున్నది. భూమి కూడా నిస్సహాయ స్థితికి చేరుకున్నదనుటను మనం గ్రహించాలి.

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 216 10-03-2023 11:21:55

10.5 పర్యావరణ వస్తువులు (Environmental Goods)

పర్యావరణ వస్తువులు సాధారణంగా మార్కెటేతర వస్తువులు. వీటిలో స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు, ప్రకృతి దృశ్యం, హరిత రవాణా మౌలిక సదుపాయాలు (కాలిదారిలు, సైకిల్ మార్గాలు, హరితదారులు మొదలైనవి). ప్రజా ఉద్యానవనాలు, పట్టణ ఉద్యానవనాలు, నదులు, పర్వతాలు, అడవులు మరియు సముద్ర తీరాలు ఉన్నాయి. అందరికీ ఉపయోగపడు పర్యావరణ వస్తువులను లాభాపేక్ష కలవారి దోపిడీ నుండి కాపాడుట మానవ శ్రేయస్సుకు ఆధారమగును.

10.6 పర్యావరణ నాణ్యత (Environmental Quality)

పర్యావరణ నాణ్యత అనేది పర్యావరణం యొక్క సాధారణ లేదా ప్రాంతీయ ధర్మాలు మరియు లక్షణాల యొక్క కలయిక. అవి మానవులపై మరియు ఇతర జీవులపై ప్రభావాన్ని చూపుతాయి. ఇది ఒకటి లేదా అంతకంటే ఎక్కువ జీవజాతుల అవసరాలకు మరియు ఏదైనా మానవ అవసరాలకు సంబంధించి పర్యావరణం యొక్క పరిస్థితిని కొలమానం చేస్తుంది. పెట్టుబడిదారీ పనితీరు కారణంగా పర్యావరణ నాణ్యత నిరంతరం తగ్గుతూ వస్తోంది.

పర్యావరణం అనేది స్వచ్ఛమైన ప్రజా ప్రయోజనం, దీనిని అందరూ ఒకేసారి వినియోగించవచ్చును మరియు దీని నుంచి ఎవరూ మినహాయించబడరు. స్వచ్ఛమైన ప్రజా వస్తువు అంటే వినియోగం పునరుజ్జీవనం కానిది మరియు దాని నుండి వినియోగదారుని మినహాయించడం అసాధ్యమనైనది. స్వచ్ఛమైన ప్రజా వస్తువులు స్వేచ్ఛా తరలింపు సమస్యను (Free-Rider Problem) కలిగిస్తాయి. ఫలితంగా, వనరులు క్షీణిస్తాయి. GDP కి ప్రకృతి యొక్క సహకారం మరియు సహజ వనరుల క్షీణత ప్రస్తుత జాతీయ ఆదాయ గణన వ్యవస్థలో లెక్కించబడదు.

బాహ్యతలు మరియు పర్యావరణం (Externalities and the environment)

పరిచయము (Introduction)

పర్యావరణ ఆర్థికశాస్త్రంలో, చాలా ముఖ్యమైన మార్కెట్ వైఫల్యాలు వస్తు సేవల ఉత్పత్తి మరియు వినియోగం నుండి ఉత్పన్నమయ్యే ప్రతికూల బాహ్యతల వలన సంభవిస్తాయి. వస్తువులు మరియు సేవల ఉత్పత్తి మరియు వినియోగం నుండి ఉత్పన్నమయ్యే బాహ్యతలు అన్యవ్యక్తుల వలన రూపొందే ప్రభావాలు వీటికి తగిన పరిహారం చెల్లించబడదు. మార్కెట్ వెలుపల బాహ్యతలు సంభవిస్తాయి, అనగా అవి వస్తు సేవల ఉత్పత్తి మరియు వినియోగంలో ప్రత్యక్షంగా పాల్గొనని వ్యక్తులను ప్రభావితం చేస్తాయి. వాటిని ఎక్కువ వెదజల్లు ప్రభావం (spill-over effect) అని కూడా అంటారు.

10.6.1 బాహ్యతలు యొక్క అర్థం (Meaning of Externalities)

బాహ్య ఫలితాలు అనునవి మార్కెట్టుకు వెలుపల ప్రభావం చూపే కారకాలు. ఉత్పత్తి లేదా వినియోగం వలన సమాజంలోని ఎవరికీ ఎలాంటి బాధింపు కలుగదు. ఆర్థిక సమూహాల మధ్య గల పరస్పర సంబంధము వలన బాహ్య ఫలితాలు ఏర్పడుతున్నవి.

నిర్వచనాలు (Definitions)

వైయుక్తిక వ్యక్తుల వినియోగం మరియు ఉత్పత్తి కార్యకలాపాలలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొనని మరియు ఎలాంటి చెల్లింపు లావాదేవిలతో సంబంధం లేని సమాజంలోని ఇతర వ్యక్తులపై విధింపబడు వ్యయము లేదా లాభములు 'బాహ్యతలు' అని పిలువబడును.

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 217 10-03-2023 11:21:55



ఉత్పత్తి మరియు వినియోగ కార్యకలాపాలు రెండింటి నుండి బాహ్య ఫలితాలు ఉత్పన్నం కావొచ్చు మరియు వాటి ప్రభావం లాభదాయకంగా లేదా ప్రతికూలంగా ఉండవచ్చు. ప్రయోజనకరమైన బాహ్యతలను "అనుకూల (Positive) బాహ్య ఫలితాలు" అని, ప్రతికూలమైన (Negative) బాహ్యతలను "ప్రతికూల బాహ్యఫలితాలు" అని అంటారు.

సానుకూల వినియోగ బాహ్యత (Positive Consumption Externality)

ఒక ప్రాంతంలోని కొంతమంది నివాసితులు తమ ప్రాంతంలో రక్షణ కోసం ఒక ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీని నియమించినప్పుడు, ఈ ప్రాంతంలోని ఇతర నివాసితులు కూడా ఖర్చు లేకుండా మంచి భద్రత ద్వారా ప్రయోజనం పొందుతారు.

ప్రతికూల వినియోగ బాహ్యత (Negative Consumption Externality)

సిగరెట్ తాగే వ్యక్తి దాని వలన సంతృప్తిని పొందుతాడు. కానీ, ఈ చర్య ధూమపానం చేయనివారికి కష్టాలను (అసంతృప్తిని) కలిగిస్తుంది.

సానుకూల ఉత్పత్తి బాహ్యతలు (Positive Production Externality)

తేనెటీగలకు అనువైన ప్రదేశం తోటలు (మొదట పెరుగుతున్న పొలాలు). తేనెటీగలు తేనెను (మకరందమును) సేకరించునపుడు ఆపిల్ పూలలో పరాగాసంపర్కము జరుగుటకు సహాయపడును. దీని వలన ఇరు ఉత్పత్తిదారులకు (తేనె మరియు ఆపిల్) ప్రయోజనాలు లభిస్తాయి. దీనిని 'పరస్పర విలోమ వాణిజ్యలేమి' (Reciprocal Untraded Interdependency) అంటారు.

ఒక కంపెనీలో పనిచేసే వారికి శిక్షణ ఇవ్వబడుతుంది అనుకోండి. శిక్షణ పొందిన కార్మికులు వేరే కంపెనీలో చేరడానికి కంపెనీని విడిచిపెట్టినట్లయితే, తరువాత చేరిన కంపెనీ శిక్షణకు అయ్యే ఖర్చును చెల్లించకుండానే నైపుణ్యం కలిగిన కార్మికుల నుండి ప్రయోజనాన్ని పొందుతుంది.

ప్రతికూల ఉత్పత్తి బాహ్యతలు (Negative Production Externality)

కర్మాగారములో వెలువడే ఉద్గారాలు, మరియు పారిశ్రామిక వ్యర్థ జలం గాలి కాలుష్యానికి, నీటి కాలుష్యానికి కారణమవుతున్నాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 218 10-03-2023 11:21:55

ప్రతికూల ఉత్పత్తి బాహ్యతలకు ఉదాహరణ

ప్రతికూల ఉత్పత్తి బాహ్యతలలో కర్మాగారం ద్వారా ఉత్పన్నమయ్యే కాలుష్యం వలన ఇతరులకు ఏర్పడు వ్యయంను సూచింపవచ్చును.

ప్రతికూల బాహ్యఫలితాలపై ఏదైనా ప్రశ్నకు సమాధానమిచ్చేటప్పుడు బాహ్య ఖర్చులు గణనీయంగా ఉన్నాయా, అట్లయితే వాటిని ఖచ్చితముగా కొలిచి, విలువ కట్టవచ్చునా?


పరిశ్రమల నుండి గాలి కాలుష్యం


ఎరువుల నుండి కాలుష్యం


శబ్ద కాలుష్యం


పరిశ్రమల వ్యర్థాలు


చెడిపోయిన చేపల వ్యర్థాలు


మీథేన్ ఉద్గారాలు

నీరు కలుషితమై, తాగడానికి పనికిరాకుండా పోతున్నాయి. ఉదా॥ చర్మశుద్ధి కర్మాగారం నుండి వెలువడు కాలుష్యాలు భర్తీచేయుటకు వీలుకాని నష్టాలు ఏర్పరచుట వలన అమాయక ప్రజలు బాధింపబడుతున్నారు.

10.7 కాలుష్యం (Pollution)

అర్థం (Meaning)

కాలుష్యం అంటే సహజ వాతావరణంలో ప్రతికూల మార్పులకు కారణమయ్యే కలుషితాలను ప్రవేశపెట్టడం, ప్రాణాలను హరించడం, పర్యావరణాన్ని విషపూరితం గావించడం, పర్యావరణ వ్యవస్థకు నష్టం కలిగించడం మరియు మన పరిసరాల సౌందర్యానికి హాని చేయడం వంటి చర్యల ఫలితము.

కాలుష్య రకాలు (Types of Pollution)

1. గాలి కాలుష్యం
2. నీటి కాలుష్యం
3. ధ్వని కాలుష్యం
4. భూ కాలుష్యం

10.7.1 గాలి కాలుష్యం (Air Pollution)



నిర్వచనం (Definition

"వాతావరణంలోని ఆస్తి, స్థావరములు, జంతువులు, మానవ సమూహానికి హాని కలిగించే ఘన, ద్రవ మరియు వాయు రూపంలో ఉన్న కలుషితాలను గాలి కాలుష్యం అంటారు".

– గాలి కాలుష్య నివారణ మరియు నియంత్రణ చట్టం, 1981.

గాలి కాలుష్యం రకాలు (Types of Air pollution)

- **అంతర్గత గాలి కాలుష్యం (Indoor Air Pollution):** అంతర్గత వాయు కాలుష్యం: ఇది మన ఇళ్లలో, పాఠశాలల్లో మరియు కార్యాలయాల్లో మనదైనందిన జీవితంలో ఎదుర్కొనే విష కలుషితాలను సూచిస్తుంది. ఉదాహరణకు, బహిరంగ మంటలు లేదా సాంప్రదాయ పొయ్యిలపై ఘన ఇంధనాలతో వంట చేయడం మరియు వేడి చేయడం వలన

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 219 10-03-2023 11:21:55

అధిక స్థాయిలో అంతర్గత గాలి కాలుష్యం ఏర్పడుతుంది.

- **బహిరంగ గాలి కాలుష్యం (Outdoor Air Pollution):** బహిరంగ వాయు కాలుష్యం: ఇది పరిసర గాలిని సూచిస్తుంది. బహిరంగ వాయు కాలుష్యం మోటారు వాహనాలు, ఘన ఇంధన దహనం మరియు పరిశ్రమల నుండి వెలువడు పొగ వలన సంభవిస్తాయి.

గాలి కాలుష్యానికి కారణాలు (Causes of Air Pollution)

1. **వాహనాల నుండి వెలువడు పొగ:** అధిక మొత్తంలో కార్బన్ మోనాక్సైడ్ విడుదల చేయబడడానికి వాహనాలు కారణం. నగరాల్లో ప్రతిరోజూ మిలియన్ల సంఖ్యలో వాహనాలు నడుస్తాయి. ఇవి ప్రతి ఒక్కటి పర్యావరణంపై దాని ప్రత్యేక కార్బన్ కారకాలను వదిలివేస్తాయి.
2. **శిలాజ ఇంధన ఆధారిత విద్యుత్ యంత్రాలు:** విద్యుత్ యంత్రాలలో విద్యుత్ శక్తి కోసం శిలాజ ఇంధనాలను విస్తృత స్థాయిలో వినియోగించినపుడు దహన ప్రక్రియలో సల్ఫర్ డయాక్సైడ్ వంటి రసాయనాలు విడుదలవుతాయి. ఇవి నేరుగా వాతావరణంలోకి ప్రవేశిస్తాయి. ఈ రకమైన కాలుష్య కారకాలు నీటి అణువులతో చర్య నొంది ఆమ్ల వర్షం కురవడానికి కారణమగును.
3. **పరిశ్రమలు మరియు కర్మాగారాల నుండి వెలువడు పొగ:** పెద్ద కర్మాగారాలు, పరిశ్రమలు ఉపయోగించే భారీ యంత్రాలు కూడా కాలుష్యకారకాలను గాలిలోకి విడుదల చేస్తాయి.
4. **నిర్మాణ మరియు వ్యవసాయ కార్యకలాపాలు:** నిర్మాణ శిధిలాల వలన తలెత్తే ప్రభావాలలో దుమ్ము కణాలు మరియు నిర్మాణ ప్రదేశాల నుండి వాయు కలుషితాలు గాలిలో కలుస్తాయి. అదేవిధంగా, వ్యవసాయం కోసం అమ్మోనియాను ఎక్కువగా ఉపయోగించడం జరుగుతుంది. దీని తయారీలో ప్రమాదకరమైన వాయువులు వెలువడుతాయి. ఇది గాలిని ప్రభావితం చేసే అత్యంత ప్రమాదకరమైన వాయువులలో ఒకటి.
5. **సహజ కారణాలు:** అగ్నిపర్వతాలు, అటవీ మంటలు మరియు ధూళి తుఫానుల ద్వారా భూమి అతిపెద్ద కాలుష్య కారకాలలో ఒకటిగా ఉంది. ప్రకృతి ద్వారా సంభవించే ఈ సంఘటనలు, భారీ మొత్తంలో వాయు కాలుష్యాన్ని వాతావరణంలోకి పంపుతాయి.
6. **గృహ కార్యకలాపాలు:** గృహ కార్యకలాపాలు వంట, వేడి చేయుట, దీపాలు వెలిగించుట, వివిధ రకాల దోమ వికర్షకాల (Mosquito Repellents) వాడకం, ఇంట్లో శుభ్రపరచడానికి పురుగుమందులు, రసాయనాలు మరియు కృత్రిమ పరిమళాల వాడకం వాయు కాలుష్యానికి దోహదపడే కొన్ని వనరులు.

గాలి కాలుష్యం యొక్క ప్రభావాలు (Effects of Air Pollution)

1. **శ్వాస మరియు గుండె సమస్యలు:** క్యాన్సర్‌తో పాటు అనేక శ్వాస మరియు గుండె సంబంధిత రుగ్మతలను ఇది సృష్టిస్తుంది. పిల్లలు ఎక్కువగా గాలి కాలుష్యానికి గురై, న్యుమోనియా మరియు ఆస్తమాతో బాధింపబడుతారు.
2. **భూతాపము (గ్లోబల్ వార్మింగ్):** వాతావరణంలో ఉష్ణోగ్రత పెరగడం వలన భూతాపం పెరిగి సముద్ర మట్టం పెరగడం, ధ్రువ ప్రదేశములో మంచుగడ్డలు కరిగిపోవడం, స్థానభ్రంశం, నివాసస్థలాలకు నష్టం వంటి సమస్యలు తలెత్తుతాయి.
3. **ఆమ్ల వర్షం (ఆసిడ్ రెయిన్):** నైట్రోజన్ ఆక్సైడ్లు, సల్ఫర్ ఆక్సైడ్లు వంటి హానికర వాయువులు శిలాజ ఇంధనాలను మండించే సమయంలో వాతావరణంలోకి విడుదల అవుతాయి. తత్ఫలితంగా రూపొందెడి ఆమ్ల వర్షం వలన మానవులు, జంతువులు మరియు పంటలకు చాలా నష్టం వాటిల్లుతుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 220 10-03-2023 11:21:55

4. **యూట్రోఫికేషన్ (Eutrophication):** గాలిలో అధిక శాతము కలిసియున్న నత్రజని వంటి విష వాయువుల వలన చేపలు, మొక్కలు మరియు జంతుజాలములు తీవ్ర ప్రభావమునకు లోనగుచున్నవి.

5. **వన్యప్రాణులపై ప్రభావం:** గాలిలో ఉండే విషపూరితమైన రసాయనం వన్య ప్రాణులను క్రొత్త ప్రదేశానికి తరలించి వాటి ఆవాసాలను మార్చుకొనుటకు కారణమగుచున్నది.

6. **ఓజోన్ పొర క్షీణత:** భూ వాతావరణంలో ఉన్న ఓజోన్ పొర హానికరమైన అతినీలలోహిత (UV) కిరణాల నుండి మానవులను రక్షించే బాధ్యత వహిస్తుంది. వాతావరణంలో ఉన్న క్లోరోఫ్లోరో కార్బన్లు, హైడ్రో క్లోరోఫ్లోరో కార్బన్లు ఎక్కువగుట వలన ఓజోన్ పొర క్షీణిస్తోంది.

7. **మానవ ఆరోగ్యం:** ప్రపంచవ్యాప్తంగా మరణాలకు మరియు రోగాల వ్యాప్తికి ప్రధాన కారణం బహిరంగ వాయు కాలుష్యం. అనారోగ్య ప్రభావాలు పెరిగినందు వలన ఆసుపత్రి ప్రవేశాలు, అకాల మరణాలు పెరుగుతూనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 4.2 బిలియన్ అకాల మరణాలు పరిసర వాయు కాలుష్యంతో ముడిపడి ఉన్నాయని అంచనా.

ప్రతిరోజూ ప్రపంచంలోని 93% మంది 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు (1.8 బిలియన్ పిల్లలు) కలుషితమైన గాలిని శ్వాసించుట వలన వారి ఆరోగ్యం మరియు అభివృద్ధిని తీవ్రమైన ప్రమాదంలో ఉంచుతున్నది. – ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO)

వాయు కాలుష్యాన్ని నియంత్రించు నివారణ చర్యలు (Remedial measures to control Air Pollution)

1. పట్టణాలు, నగరాలకు దూరంగా పరిశ్రమల స్థాపన
2. పరిశ్రమలలో చిమ్నీల పొడవును పెంచడం
3. ఎక్కువ మొక్కలు మరియు చెట్లను పెంచడం
4. బయోగ్యాస్, CNG మరియు LPG వంటి సంప్రదాయేతర ఇంధనాలను ఉపయోగించడం
5. ప్రజా రవాణాను ఉపయోగించడం.

10.7.2 నీటి కాలుష్యం (Water Pollution)

నిర్వచనం (Definition)

"సముద్ర వాతావరణంలో (నది ముఖద్వారాలతో సహా) పదార్థాలు లేదా శక్తిని ప్రవేశపెట్టడం వలన (ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా) జీవన వనరులకు హానికరమైన ప్రభావాలకు దారితీస్తుంది, మానవ ఆరోగ్యానికి, సముద్ర కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తుంది."

– ఐక్యరాజ్యసమితి, 1971



నీటి కాలుష్యంలోని రకాలు (Types of Water Pollution)

i. **ఉపరితల నీటి కాలుష్యం (Surface water pollution):** నదులు, సరస్సులు, మడుగులు మరియు మహాసముద్రాలు వంటివి భూమి యొక్క ఉపరితలంపై కనిపించే సహజ నీటి వనరులు. ఈ వనరులలోకి ప్రమాదకరమైన వ్యర్థాలు చేరి, భౌతికంగా నీరు కలుషితం చెందుటయే "ఉపరితల నీటి కాలుష్యం" అనబడును.

ii. **భూగర్భజల కాలుష్యం (Groundwater pollution):** మానవ నిర్మిత ఉత్పత్తులైన భూగర్భ వాయువు, చమురు మరియు రసాయనాలు భూగర్భ జలాల్లోకి ప్రవేశించినప్పుడు భూగర్భజల కాలుష్యం సంభవిస్తుంది. అదనంగా, సెప్టిక్ ట్యాంకుల నుండి శుద్ధి చేయని వ్యర్థాలు, భూగర్భ

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 221 10-03-2023 11:21:57

నిల్వ ట్యాంకులు మరియు పల్లపు ఊటలు నుండి వెలువడు విష రసాయనాలు భూగర్భ జలాలను కలుషితం చేస్తాయి.

iii. **సూక్ష్మజీవుల కాలుష్యం (Microbiological pollution):** ప్రపంచవ్యాప్తంగా అనేక సమాజాలలో ప్రజలు శుద్ధి చేయని నీటిని (చెరువు, నది లేదా వాగు నుండి నేరుగా) త్రాగుతున్నారు. కొన్నిసార్లు వైరస్ మరియు బాక్టీరియా వంటి సూక్ష్మజీవుల వలన సహజ కాలుష్యం కలుగుతుంది. ఈ ప్రకృతి కాలుష్యం వలన జలచర, మానవ వ్యాధులు రెండూ కలుగుతాయి.

iv. **ఆక్సిజన్ క్షీణత కాలుష్యం (Oxygen depletion pollution):** నీటిలో ఆక్సిజన్ స్థాయిలు క్షీణించినప్పుడు సాపేక్షంగా హానిచేయని వాయు సహిత (ఏరోబిక్) సూక్ష్మజీవులు చనిపోతాయి మరియు వాయురహిత (Anaerobic) సూక్ష్మజీవులు వృద్ధి చెందడం ప్రారంభిస్తాయి. కొన్ని వాయురహిత సూక్ష్మజీవులు ప్రజలకు, జంతువులకు మరియు పర్యావరణానికి హానికరం. ఎందుకంటే అవి అమ్మోనియా మరియు సల్ఫైడ్ వంటి హానికరమైన విషాన్ని ఉత్పత్తి చేస్తాయి.

నీటి కాలుష్యానికి కారణాలు (Causes of Water Pollution)

నీటి కాలుష్యం అనేక కారణాల వలన ఏర్పడుతుంది. నీటి కాలుష్యానికి కొన్ని ప్రధాన కారణాలు ఇవి:

1. **మురికి మరియు వ్యర్థపు నీటిని విడుదల చేయుట (Discharge of sewage and waste water):** గృహాల మురుగునీరు, చెత్త మరియు ద్రవ వ్యర్థాలు, వ్యవసాయ కలుషితాలు మరియు కర్మాగారాల నుండి వచ్చే వ్యర్థాలను సరస్సులు మరియు నదులలోకి విడుదల చేస్తారు. ఈ వ్యర్థాలలో హానికరమైన రసాయనాలు మరియు విష పదార్థాలు ఉంటాయి. ఇవి జలచరాలకు మరియు మొక్కలకు ఆధారమైన నీటిని విషపూరితం చేస్తాయి.

2. **ఘన వ్యర్థాలను నిలువ చేయడం (Dumping of solid wastes):** ఘన వ్యర్థాలు మరియు చెత్తను నీటి వనరులలో పడవేయడం వలన భారీ సమస్యలు వస్తాయి.

3. **పారిశ్రామిక వ్యర్థాల విడుదల (Discharge of industrial wastes):** పారిశ్రామిక వ్యర్థాలలో ఉన్న ఆస్బెస్టాస్, సీసం, పాదరసం, గ్రీజునూనె మరియు పెట్రోలియం సంబంధిత రసాయనాలు వంటివి ప్రజలకు మరియు పర్యావరణానికి చాలా హానికరం.

4. **ఒలికిపోయే నూనెలు (Oil Spill):** ప్రయాణ సమయంలో ఓడలు, ట్యాంకర్ల నుండి ఒలికిపోయే నూనెల వలన సముద్ర జలాలు కలుషితం అవుతున్నాయి. ఒలికిపోయిన నూనె నీటిలో కరగదు మరియు నీటిని కలుషితం చేసే చిక్కటి బురదగా ఏర్పడుతుంది.

5. **ఆమ్ల వర్షం (ఆసిడ్ రెయిన్) (Acid rain):** ఆమ్ల వర్షం అంటే వాయు కాలుష్యం వలన కలిగే నీటి కాలుష్యం. వాతావరణంలో వాయు కాలుష్యం వలన కలిగే ఆమ్ల కణాలు నీటి ఆవిరితో కలిసినప్పుడు, అది ఆమ్ల వర్షానికి దారితీస్తుంది.

6. **భూతాపము (Global warming):** భూతాపము కారణంగా నీటి ఉష్ణోగ్రత పెరగడంతో జలచరాలు మరియు జంతువులు ప్రభావితం అవుతాయి.

7. **యూట్రోఫికేషన్ (Eutrophication):** యూట్రోఫికేషన్ అనేది నీటి వనరులలో పోషకాల యొక్క స్థాయిని పెంచుతుంది. దీనివల్ల నీటిలో అల్గే వికసిస్తుంది. ఇది నీటిలోని ఆక్సిజన్‌ను కూడా తగ్గిస్తుంది. ఇది చేపలు మరియు ఇతర జలచరములను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 222 10-03-2023 11:21:57

నీటి కాలుష్యం యొక్క ప్రభావాలు (Effects of Water Pollution)

నీటి కాలుష్యం మానవులు, జంతువులు మరియు మొక్కల ఆరోగ్యం మరియు జీవితాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. కాలుష్య నీరు వ్యవసాయానికి కూడా హానికరం. ఎందుకంటే ఇది పంటలను మరియు భూసారమును ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. సముద్రపు నీటి కాలుష్యం సముద్ర జీవితాన్ని దెబ్బతీస్తుంది. రసాయనాల రకాన్ని బట్టి, కాలుష్య కారకాల సాంద్రతలను బట్టి ప్రభావాలు ఉంటాయి. నీటి కాలుష్యం యొక్క ప్రభావాలు వైవిధ్యంగా ఉంటాయి. ఏ రసాయనాలు వేయబడతాయి? ఏ ప్రదేశాలలో వేయబడతాయి? అనే దానిపై ఆధారపడి ఉంటాయి. పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఉన్న అనేక నీటి వనరులు అధిక కలుషితమై ఉన్నాయి. ఉత్పాదక పరిశ్రమలు, ఆరోగ్య కేంద్రాలు మరియు మార్కెట్ల ద్వారా వ్యక్తులు లేదా పరిశ్రమలు చట్టబద్ధంగా లేదా చట్టవిరుద్ధంగా విసిరిన చెత్త యొక్క ఫలితం ఇది.

i. **జలచరాల మరణం (Death of aquatic animals):** నీటి కాలుష్యం వలన కలిగే ప్రధాన సమస్య ఏమిటంటే, ఈ జల వనరులపై ఆధారపడే జీవులను అది చంపుతుంది. చనిపోయిన చేపలు, పీతలు, పక్షులు, సముద్రపు గల్లలు, డాల్ఫిన్లు మరియు అనేక ఇతర జంతువులు తరచూ సముద్ర తీరానికి కొట్టుకు వస్తాయి. వాటి నివాసాలు కాలుష్య కారకాలచే నాశనమవుతాయి.

ii. **ఆహార గొలుసు యొక్క విఘాతము (Disruption of food-chains):** కాలుష్యం సహజ ఆహార గొలుసును కూడా దెబ్బతీస్తుంది. సీసం మరియు కాడ్మియం వంటి కాలుష్య కారకాలను చిన్న జంతువులు తింటాయి. తరువాత, ఈ జంతువులను చేపలు తింటాయి. దీని వలన ఆహార గొలుసు సహజ ఉన్నత స్థాయిలలో దెబ్బతింటుంది.

iii. **వ్యాధులు (Diseases):** శుద్ధి చేయని మరియు తక్కువ శుద్ధి చేయబడ్డ వ్యర్థ పదార్థములను నీటిలోకి విడుదల చేయడం వలన తీవ్రమైన పర్యావరణ క్షీణతకు కారణం అవుతోంది. బహిరంగ మలవిసర్జన, ఘన వ్యర్థాల డంపింగ్, డ్రైనేజీ నీరు విడుదల చేయడం వంటి విచక్షణారహిత మానవ కార్యకలాపాలు హెపటైటిస్-ఎ, టైఫాయిడ్, మలేరియా, విరేచనాలు, కామెర్లు, డెంగ్యూ జ్వరం, వైరల్ జ్వరం మరియు నులిపురుగుల సంక్రమణ వంటి రోగకారక బ్యాక్టీరియా నీటి ద్వారా వ్యాప్తి చెంది వ్యాధులకు కారణమగును.

iv. **పర్యావరణ వ్యవస్థలను నాశనం చేయడం (Destruction of Ecosystems):** నీటి కాలుష్యం వలన పర్యావరణ వ్యవస్థ తీవ్రంగా నాశనం చేయబడుచున్నది. అజాగ్రత్త, మానవ కాలుష్యం వలన ఇప్పుడు చాలా ప్రాంతాలు ప్రభావితమవుతున్నాయి. ఈ కాలుష్యం అనేక విధాలుగా మానవులకు బాధలను కలిగించుచున్నాయి.

నీటి కాలుష్యాన్ని నియంత్రించడానికి తీసుకోవలసిన చర్యలు (Remedial measures to control Water Pollution)

1. సమగ్ర నీటి నిర్వహణ ప్రణాళిక
2. సరియైన వరద కాలువలు మరియు చెరువులను నిర్మించడం
3. మురికి నీటి కాలువ మార్గాల నిర్వహణ
4. ప్రవాహ మరియు మురుగునీటి శుద్ధి కర్మాగారములను అమర్చుట
5. నీరు మరియు వ్యర్థ జలాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం
6. వ్యర్థాలను నీటి వనరులలో అక్రమంగా వేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకొనుట

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 223 10-03-2023 11:21:57

10.7.3 శబ్ద కాలుష్యం (Noise Pollution)



నిర్వచనం (Definition)

శబ్ద కాలుష్యం అనగా అవాంఛిత లేదా అధిక శబ్దం, ఇది మానవ ఆరోగ్యం మరియు పర్యావరణ నాణ్యతపై హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది. శబ్ద కాలుష్యం సాధారణంగా అనేక కర్మాగారాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. ఇది రవాణా వాహనాలు, రైళ్ళు, విమానాలు మరియు బహిరంగ నిర్మాణ కార్యకలాపాల నుండి కూడా వస్తుంది.

–జెర్రీ ఎ. నాథన్సన్ మరియు
రిచర్డ్ ఇ. బెర్గ్, 2018

శబ్ద కాలుష్యం యొక్క రకాలు (Types of Noise Pollution)

i. **వాతావరణ శబ్దం (Atmospheric Noise):** ఉరుములు, మెరుపులు మరియు వాతావరణంలో సంభవించే ఇతర సహజ విద్యుత్ అవాంతరాల వలన వాతావరణంలో శబ్ద కాలుష్యం ఏర్పడుతుంది.

ii. **పారిశ్రామిక శబ్దం (Industrial Noise):** పారిశ్రామిక శబ్దం కర్మాగారాల్లో సృష్టించబడిన శబ్దాన్ని సూచిస్తుంది. ధ్వని శబ్దంగా మారుతుంది అది అవాంఛితమైనది. ఓడ నిర్మాణం, ఇనుము మరియు ఉక్కు వంటి భారీ పరిశ్రములు చాలా కాలంగా శబ్ద ప్రేరిత వినికిడి నష్టం (Noise Induced Hearing Loss (NIHL)) తో సంబంధం కలిగి ఉన్నాయి.

iii. **మానవులచే సృష్టించబడు శబ్దం (Man made Noise):** మానవులచే సృష్టించబడు శబ్ద కాలుష్యమునకు ప్రధాన వనరులు ఓడలు, విమానం, భూకంప అన్వేషణ, సముద్రలోని నిర్మాణాలు, డ్రిల్లింగ్ మరియు మోటారు పడవలు.

శబ్ద కాలుష్యానికి కారణాలు

i. **పట్టణ ప్రణాళిక సరిలేకపోవుట (Poor urban planning) :** అధ్వానమైన పట్టణ ప్రణాళిక, నగర ప్రయాణికులలో మరింత విసుగును కలిగిస్తుంది.

ii. **మోటారు వాహనాల నుండి వచ్చే శబ్దాలు (Sounds from motor vehicles):** మోటారు వాహనాల నుండి వచ్చే శబ్దాలు తాత్కాలిక వినికిడి నష్టాన్ని కలిగిస్తాయి.

iii. **టపాకాయలు (Crackers):** కొన్ని సందర్భాలలో పెద్ద మొత్తంలో టపాసులు పేలుస్తారు. ఇటువంటి కార్యకలాపాలు ప్రజలకు హాని కలిగించే విధముగా పెద్ద శబ్దాన్ని సృష్టిస్తుంది. కొన్నిసార్లు, ఇవి పిల్లలకు మరియు పెద్దలకు కూడా బధిరత్వాన్ని (చెవిటితనం) కలిగిస్తాయి.

iv. **కర్మాగారములు యంత్రాలు (Factory machinery):** మిల్లులు, యంత్రాలు మరియు వాయు కసరత్తుల (Pneumatic Drills) యొక్క నిరంతర కార్యకలాపాల వలన ఏర్పడే పారిశ్రామిక శబ్దం కార్మికులకు భరించలేని విసుగును కలిగిస్తుంది.

శబ్దకాలుష్యం యొక్క ప్రభావాలు (Effects of Noise Pollution)

అ. **వినికిడి కోల్పోవుట:** ఎక్కువ శబ్దాన్ని దీర్ఘకాలికంగా వినడం వలన వినికిడి నష్టానికి కారణం కావచ్చు. వృద్ధులు వృత్తిపరమైన శబ్దానికి గురవుతారు మరియు తద్వారా వినికిడి సున్నితత్వం తగ్గుతుంది.

ఆ. **శరీర మరియు మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడం:** అవాంఛిత శబ్దం శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఉదాహరణకు, కోపం

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 224 10-03-2023 11:21:57

మరియు దూకుడు, రక్తపోటు మరియు అధిక ఒత్తిడి స్థాయిలు.

ఇ. **గుండె సంబంధిత ప్రభావాలు:** అధిక శబ్ద స్థాయిలు గుండె సమస్యలు మరియు రక్తపోటు ప్రభావానికి కారణం కావచ్చును .

ఈ. **జంతువులు మరియు జలచర జీవితంపై హానికరమైన ప్రభావం:** శబ్దం జంతువులపై హానికరమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది మరణ ప్రమాదాన్ని పెంచుతుంది.

ఉ. **వన్యమృగాలు మరియు జలచర జంతువులపై ప్రభావాలు:** ఇది హార్మోన్ అసమతుల్యత, దీర్ఘకాలిక ఒత్తిడి, భయాందోళనలు మరియు తప్పించుకునే ప్రవర్తన మరియు గాయాలను సృష్టిస్తుంది.

శబ్దకాలుష్యాన్ని నియంత్రించడానికి నివారణ చర్యలు (Remedial measures to control Noise Pollution)

1. శబ్ద నిరోధకాలను వాడుట
2. ఉపరితల రవాణా కొరకు క్రొత్త రోడ్డు మార్గములను ఏర్పరచుట
3. సంచార నియంత్రణ
4. భారీ వాహనాల ప్రయాణ సమయాన్ని కేటాయించడం
5. పని ప్రాంతంలో శబ్ద అవరోధాలను స్థాపించడం
6. లౌడ్ స్పీకర్ల నియంత్రణ

10.7.4 భూ(నేల) కాలుష్యం (Land Pollution)



నిర్వచనం (Definition)

భూ కాలుష్యం "భూమిపై వ్యర్థాలను పారవేయడం వలన భూమి క్షీణించడం" అని నిర్వచించబడింది. పర్యావరణాన్ని మార్చే విధంగా పర్యావరణంలో విడుదలయ్యే లేదా జమ చేసే ఏదైనా పదార్థం (ఘన, ద్రవ లేదా వాయువు) భూ కాలుష్యానికి కారణమవుతుంది.

– పర్యావరణ కార్యకలాపాల రక్షణ చటం, 1997.

భూ కాలుష్యం రకాలు (Types of Land Pollution)

i. **ఘన వ్యర్థాలు (Solid waste):** కాగితం, ప్లాస్టిక్ జాడీలు, సీసాలు, డబ్బాలు, ఆహారం, వాడిన కార్లు, విరిగిన ఎలక్ట్రానిక్ వస్తువులు, పురపాలక వ్యర్థాలు మరియు ఆసుపత్రి వ్యర్థాలు వంటి అన్ని రకాల వ్యర్థాలు ఇందులో ఉన్నాయి.

ii. **పురుగు మందులు మరియు ఎరువులు (Pesticides and Fertilizers):** అధిక పంట దిగుబడి కొరకు ఎరువులు, పురుగుమందులు మరియు క్రిమిసంహారకాలను ఉపయోగించడంలో అనేక వ్యవసాయ కార్యకలాపాలు నిమగ్నం అవుతాయి. ఇవి భూమిని కలుషితం చేస్తాయి.

iii. **అడవుల నరికివేత (Deforestation):** మానవులు చెట్లపై ఆధారపడి జీవిస్తారు. చెట్లు గాలి నుంచి కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకొని, ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. ఇది జీవితానికి అవసరం. అడవులు నేల పోషకాలను భర్తీ చేయడానికి మరియు మట్టి కోతను అరికట్టడానికి సహాయపడును. అడవుల నరికివేత భూ కాలుష్యానికి దారి తీస్తుంది.

భూ కాలుష్యానికి కారణాలు (Causes of Land Pollution)

i. **అటవీ నిర్మూలన మరియు నేల కోత (Deforestation and soil erosion):** పొడి భూములను సృష్టించడానికి చేపట్టు అటవీ

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 225 10-03-2023 11:21:57

నిర్మూలన భూ కాలుష్య ప్రధాన కారణాలలో ఒకటి. ఒక్కసారి పొడి లేదా బంజరు భూమిగా మార్చబడిన భూమి, ఏ విధమైన చర్యల వలనను తిరిగి సారవంతమైన భూమిగా మార్చలేము.

ii. **వ్యవసాయ కార్యకలాపాలు (Agricultural activities):** మానవుడు మరియు పెంపుడు జంతువుల జనాభా పెరుగుతున్నప్పుడు, ఆహారం కొరకు డిమాండ్ గణనీయంగా పెరుగుతుంది. రైతులు తమ పంటల నుంచి కీటకాలు, శిలీంధ్రాలు మరియు బాక్టీరియాలను తొలగించడం కొరకు తరచుగా అత్యంత విషపూరిత ఎరువులు మరియు క్రిమిసంహారకాలను ఉపయోగిస్తారు. అయితే ఈ రసాయనాలను ఎక్కువగా ఉపయోగించడం వలన భూమి కలుషితం కావడం మరియు విషతుల్యం కావడం జరుగుతుంది.

iii. **గనుల (మైనింగ్) కార్యకలాపాలు (Mining activities):** ఖనిజాల వెలికితీత మరియు మైనింగ్ కార్యకలాపాల సమయంలో, భూ ఉపరితలం క్రింద అనేక ఖాళీ ప్రదేశాలు సృష్టించబడతాయి. దీని ద్వారా భూమి కాలుష్యము అగుచున్నది.

iv. **మట్టిలో పాతి పెట్టుట (లాండ్ ఫిల్స్) (Landfills):** మారుతున్న ఆర్థిక జీవనశైలి కారణంగా ప్రతి సంవత్సరం ప్రతి ఇల్లు ఎక్కువ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తుంది. ప్లాస్టిక్, కాగితం, వస్త్రం, కలప, ఆసుపత్రి వ్యర్థాలు వంటి చెత్త పేరుకుపోతుంది. రీసైకిల్ చేయలేని ఇలాంటి వస్తువులు భూ కాలుష్యానికి కారణమగుచున్నవి.

v. **పారిశ్రామికీకరణ (Industrialization):** పెరుగుతున్న వినియోగదారుల కారణంగా ఎక్కువ పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. ఇది అటవీ నిర్మూలనకు దారితీసింది. పరిశోధన మరియు అభివృద్ధి ఫలితంగా వినియోగించెడి ఆధునిక ఎరువులు మరియు రసాయనాలు అధిక విషపూరితమైనవి. ఇవి నేల కలుషితానికి దారితీశాయి.

vi. నిర్మాణ కార్యకలాపాలు: **(Construction activities):** పట్టణీకరణ కారణంగా పెద్ద ఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరుగుతున్నాయి. దీని ఫలితంగా కలప, లోహం, ఇటుకలు, ప్లాస్టిక్ వంటి అధిక వ్యర్థ పదార్థాలు పేరుకు పోయాయి. భూ కాలుష్యానికి దారితీసే విధంగా పట్టణ ప్రాంతాల శివార్లలో వీటిని కుప్పలుగా పోస్తున్నారు.

vii. **అణు వ్యర్థం (Nuclear waste):** మిగిలిపోయిన రేడియోధార్మిక పదార్థాలు, హానికరమైన మరియు విష రసాయనాలు మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. కావున ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వాటిని భూమి క్రింద పాతిపెట్టుదురు. దీని వలన భూ కాలుష్యం జరుగుచున్నది.

భూ కాలుష్యం యొక్క ప్రభావాలు (Effects of Land Pollution)

1. **మట్టి కాలుష్యం (Soil pollution):** మట్టి కాలుష్యం భూమి కాలుష్యం యొక్క మరొక రూపం. భూ కాలుష్యం వలన మట్టి పై పొర దెబ్బతింటుంది. రసాయన ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వాడకం వలన ఇది సంభవిస్తుంది. ఇది సారవంతమైన భూమిని కోల్పోయేలా చేస్తుంది. పురుగుమందులు తెగుళ్ళను మాత్రమే కాకుండా మానవ జాతిని కూడా నశింపజేస్తాయి.

2. **ఆరోగ్యంపై ప్రభావం (Health Impact):** విష రసాయనాలు మరియు పురుగుమందులతో భూమి కలుషితమైనప్పుడు చర్మ క్యాన్సర్ మరియు మానవ శ్వాసకోశ సంబంధ వ్యాధులకు దారితీస్తుంది. ఈ విషపూరిత రసాయనాలు ఆహారము మరియు కూరగాయల ద్వారా మన శరీరానికి చేరతాయి.

3. **వాయు కాలుష్యానికి కారణం (Cause for Air pollution):** వ్యర్థాలను భూమిలో పాతిపెట్టుట మరియు కుప్పలుగా పోయడం వలన వాయు కాలుష్యం ఏర్పడుతుంది. అసాధారణ విష

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 226 10-03-2023 11:21:57

పదార్థాలు వాతావరణంలో చేరి, ప్రజలలో శ్వాసకోశ వ్యాధులను వ్యాపింపజేస్తాయి.

4. **వన్యప్రాణులపై ప్రభావం (Effect on wildlife):** జంతు రాజ్యం గత దశాబ్దాలలో ఎక్కువగా భాదించబడినది. అవి అవాసాలు మరియు సహజ వాతావరణాన్ని కోల్పోవటానికి సంబంధించి తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటున్నాయి. భూమిపై నిరంతరం మానవ కార్యకలాపాల వలన కలుషితం పెరిగి జంతుజాతులు మరింత దూరం పోవలసి వస్తుంది. కొన్నిసార్లు అనేక జంతుజాతులు క్షీణ దశకు నెట్టబడతాయి లేదా అనానుకుల వాతావరణం కారణంగా ఎక్కువ జాతులు అంతరించిపోతున్నాయి.

భూ కాలుష్యాన్ని నియంత్రించడానికి నివారణ చర్యలు (Remedial measures to control Land Pollution)

1. ప్రజా వినియోగము తగ్గించుట, పునఃచక్రీయం మరియు పునర్వినియోగం అనే భావన గురించి ప్రజలకు అవగాహన కల్పించడం
2. మట్టిలో మగ్గు (బయో డిగ్రేడబుల్) ఉత్పత్తులను వాడడం
3. పురుగుమందుల వాడకాన్ని తగ్గించడం
4. సాగు పద్ధతులను మార్చడం
5. అవాంఛిత వ్యర్థాలను సరియైన విధముగా దహనం చేయడం లేదా నేల అడుగులో పాతిపెట్టడం.
6. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం

10.8 భూతాపము (Global Warming)

భూతాపము అంటే భూమి యొక్క ఉపరితలం (భూమి మరియు నీరు రెండూ) మరియు దాని వాతావరణం యొక్క ఉష్ణోగ్రత పెరుగుదల. గత 100 సంవత్సరాలలో ప్రపంచవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలు 0.75^0C (1.4^0 F) పెరిగాయి. ఈ పెరుగుదలలో మూడింట రెండు వంతులు 1975 నుండి సంభవించినవి. కార్బన్ డయాక్సైడ్, మీథేన్, క్లోరోఫ్లోరో కార్బన్, నైట్రస్ ఆక్సైడ్లు మరియు హరిత వాయువుల వలన భూమి యొక్క ఉపరితలం అధిక ఉష్ణోగ్రతను పొందుతున్నది. దీనిని హరితవాయు ప్రభావము అని కూడా అంటారు. భూతాపమునకు 50% దోహదం చేసే హరిత వాయువులలో CO_2 చాలా ముఖ్యమైనది. శిలాజ ఇంధనం మరియు ఇతర జీవపదార్థాలను కాల్చడం మరియు అటవీ నిర్మూలన వలన CO_2 పెరుగుదలకు దారితీస్తుంది. గతంలో, భూమి ఉష్ణోగ్రత పెరిగినప్పుడు అది సహజ కారణాల ఫలితమే. కానీ, నేడు అది మానవ కార్యకలాపాల వలన కలుగుతోంది.



భూతాపము వ్యవసాయం, తోట పని మరియు పర్యావరణ వ్యవస్థను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రత మరియు పెరిగిన తెగులు/కలుపు పెరుగుదల వ్యవసాయానికి ఆటంకం కలిగిస్తాయి. మలేరియా, డెంగ్యూ జ్వరం, మెదడు వాపు (ఎన్సెఫాలిటిస్) మరియు పసుపు జ్వరం వంటి వ్యాధులను వ్యాపింపజేసే దోమలు (వెక్టర్స్) పెరగడం వలన ఆరోగ్యానికి ఆటంకాలు తలెత్తుతాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 227 10-03-2023 11:21:57

అటువంటి ప్రభావం వలన ప్రపంచ సగటు ఉపరితల గాలి ఉష్ణోగ్రత పెరుగుదల చెంది, వర్షపాతం మరియు ఇతర వాతావరణ పరిస్థితులలో భయంకరమైన మార్పులను తెస్తుంది. దీని ఫలితంగా తీవ్రమైన పర్యావరణ అసమతుల్యత ఏర్పడుతుంది.

10.9 శీతోష్ణస్థితి మార్పు (Climate Change)

శీతోష్ణస్థితి మార్పు అనునది వాతావరణంలో పెరుగుతున్న హరిత వాయువుల కొలతకు సంబంధించి సుదీర్ఘ కాలంలో సంభవించెడి కాలానుగుణ మార్పులను సూచిస్తుంది. పారిశ్రామిక విప్లవం ప్రారంభమైనప్పటి నుండి మానవ కార్యకలాపాలు వాతావరణంలో కార్బన్ డైఆక్సైడ్ యొక్క సాంద్రత 40% వరకు పెరగడానికి దోహదపడ్డాయని ఇటీవలి అధ్యయనాలు తెలుపుతున్నాయి. పారిశ్రామిక పూర్వకాలంలో మిలియన్‌కు 280 భాగాలుగా (parts per million) ఉన్న హరిత వాయువులు 2016లో మిలియనుకు 402 భాగాలకు చేరుకొన్నది. ఇది భూమి వీడెక్కుటకు దారితీసింది.

ప్రపంచంలోని అనేక ప్రాంతాలు ఇప్పటికే తీరప్రాంత జలాలు వేడెక్కడం, అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాత నమూనాలలో గణనీయమైన మార్పు మరియు తుఫానుల యొక్క తీవ్రతను తరచుగా అనుభవించాయి. సముద్ర మట్టాలు, ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు.

10.10 ఆమ్ల వర్షము (Acid Rain)

వాయు కాలుష్యం యొక్క పరిణామాలలో ఆమ్ల వర్షం ఒకటి. కర్మాగారాలు, కార్లు లేదా తాపన బాయిలర్ల నుండి ఉద్గారాలు వాతావరణంలోని నీటితో కలిసినప్పుడు ఇది సంభవిస్తుంది. ఈ ఉద్గారాలలో నత్రజని ఆక్సైడ్లు, సల్ఫర్ డయాక్సైడ్ మరియు సల్ఫర్ ట్రైయాక్సైడ్ ఉంటాయి. ఇవి నీటితో కలిపినప్పుడు సల్ఫరస్ ఆమ్లం, నైట్రిక్ ఆమ్లం మరియు సల్ఫ్యూరిక్ ఆమ్లమును ఇస్తుంది. ఈ ప్రక్రియ అగ్ని పర్వత విస్ఫోటనాల ద్వారా కూడా జరుగుతుంది. ఇది మొక్కలు, జలచరాలు మరియు మౌలిక సదుపాయాలపై హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది.



12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 228 10-03-2023 11:21:57



10.11 e-వ్యర్థాలు (e-Wastes)



ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సాధారణంగా "ఇ-వ్యర్థాలు" అని పిలుస్తారు. ఇది సాంకేతిక పరిజ్ఞాన సమాజము యొక్క క్రొత్త ఉప ఉత్పత్తి, ఇది పారవేయబడ్డ, కాలం చెల్లిన ఎలక్ట్రానిక్ వస్తువుల రూపంలోని భౌతిక వ్యర్థం. రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, సెల్యులార్ ఫోన్లు, కంప్యూటర్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు వంటి పెద్ద గృహోపకరణాల ఎలక్ట్రానిక్ పరికరాలు ఇందులో ఉన్నాయి. అదేవిధంగా వినియోగదారులు, వ్యాపారులు మరియు గృహ పరికరాలు పునఃచక్రీయం కోసం పారవేయడం లేదా పంపడం ఫలితంగా ఇ-వ్యర్థాలు రూపొందుచున్నాయి. (ఉదాహరణకు, టెలివిజన్, కంప్యూటర్లు, ఆడియో-పరికరాలు, వి.సి.ఆర్, డివిడి, టెలిఫోన్, ఫ్యాక్స్, జిరాక్స్ యంత్రాలు, వైర్‌లెస్ పరికరాలు, వీడియో గేమ్స్, ఇతర గృహ ఎలక్ట్రానిక్ వ్యర్థ పరికరాలు)

ఘన వ్యర్థాలు (Solid Waste)

ఘన వ్యర్థాలు ప్రాథమిక మానవ కార్యకలాపాల ఫలితంగా పనికిరాని మరియు అనవసరమైన పదార్థాలను విసిరివేయడం వలన ఏర్పడుతుంది. సర్వసాధారణంగా, అవి ఘనపదార్థాలు, పాక్షిక ఘన పదార్థాలు లేదా ద్రవాలతో కూడి ఉంటాయి. ఘన వ్యర్థాలలో గృహ వ్యర్థాలు, ఆసుపత్రి వ్యర్థాలు, చనిపోయిన జంతువులు, నిర్మాణ శిధిలాలు, బూడిద, వ్యవసాయ వ్యర్థాలు మరియు పారిశ్రామిక వ్యర్థాలు మొదలైనవి ఉంటాయి. వీధులు మరియు బహిరంగ ప్రదేశాల నుండి వ్యర్థాలను సకాలంలో తొలగించనప్పుడు, అది తీవ్రమైన ప్రజారోగ్యం మరియు పరిశుభ్రతకు ప్రమాదాలు కలిగిస్తుంది.

10.12 స్థిరమైన అభివృద్ధి (Sustainable Development)

అర్థం (Meaning)

స్థిర అభివృద్ధి అనేది ప్రస్తుత తరం వారి సంక్షేమానికి మాత్రమే కాదు, భవిష్యత్ తరానికి కూడా సంబంధించినది. దీని లక్ష్యం ఉన్నత వర్గాల ఆడంబర అవసరాలను సంతృప్తిపరిచేందుకు మాత్రమే కాకుండా, పేద ప్రజల కనీస అవసరాలైన ఆహారం, పారిశుధ్యం, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి వాటి అవసరాలను కూడా కలిగించు విధముగా ఉండవలెను. గత తరంలో మిగిలి ఉన్న వనరులను ప్రస్తుత తరం పూర్తిగా ఉపయోగించుకోకుండా, భవిష్యత్ తరం కోసం అలాగే వదిలేయాలి. దీనిని తరాల మధ్య సమానత్వం (inter – generational equity) అని అంటారు.

నిర్వచనాలు (Definitions)

సుస్థిర అభివృద్ధి అనేది భవిష్యత్ తరాల వారి స్వంత అవసరాలను తీర్చే సామర్థ్యంలో రాజీపడకుండా ప్రస్తుత అవసరాలను తీర్చే అభివృద్ధి.

–పర్యావరణ అభివృద్ధిపై ప్రపంచ కమిషన్, 1987.

"ప్రత్యామ్నాయ విధానం (స్థిరమైన అభివృద్ధి) సహజ మూలధన ఆస్తులపై దృష్టి కేంద్రీకరించి, అవి కాలంతో పాటు క్షీణించకూడదని సూచించాలి."

–పియర్స్, మార్కండియా మరియు బార్బియర్, 1989.

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 229 10-03-2023 11:21:58

10.12.1 ధారణీయ/సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (Sustainable Development Goals (SDGs))

ఆర్థిక వృద్ధి, సామాజిక చేరిక మరియు పర్యావరణ పరిరక్షణ వంటి మూడు ప్రధాన అంశాలను సమన్వయం చేయడం చాలా ముఖ్యం. ఐక్యరాజ్యసమితి విశ్వవ్యాప్త అనుసంధానము మరియు పరివర్తన వంటి మూడు ఏకగ్రీవ సూత్రాలతో 2030 కి ముందు ప్రపంచ భవిష్యత్తు కోసం 17 లక్ష్యాలను సాధించవలెనని తీర్మానించినది.

1. ప్రతిచోటా పేదరికాన్ని అన్ని రకాలుగా అంతం చేయుట.
2. ఆకలిని అంతం చేయుట, ఆహార భద్రత మరియు మెరుగైన పోషణను సాధించుట మరియు స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించుట.
3. ఆరోగ్యకరమైన జీవితాలను నిర్ధారించుట మరియు అన్ని వయసుల వారికీ శ్రేయస్సును ప్రోత్సహించుట.
4. అందరికీ నాణ్యమైన విద్యను అందించడం మరియు జీవితకాల అభ్యాసాన్ని ప్రోత్సహించడం.
5. లింగ సమానత్వాన్ని సాధించుట, మహిళలు మరియు బాలికలను శక్తివంతం చేయుట.
6. అందరికీ నీరు మరియు పారిశుద్ధ్యం ఉండేలా చూసుకోవడం.
7. అందరికీ సరసమైన, నమ్మదగిన, స్థిరమైన మరియు ఆధునిక శక్తికి ప్రాప్యత ఉండేలా చూసుకోవడం.
8. సమగ్ర మరియు స్థిరమైన ఆర్థిక వృద్ధి, ఉపాధి మరియు అందరికీ మంచి పనిని ప్రోత్సహించుట.



12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 230 10-03-2023 11:21:58

9. స్థితిస్థాపక మౌలిక సదుపాయాలను నిర్మించడం, స్థిరమైన పారిశ్రామికీకరణను ప్రోత్సహించడం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం.
10. దేశాలందు మరియు దేశాల మధ్య అసమానతలను తగ్గించడం.
11. నగరాలలో అందరిని కలుపుకొని, సురక్షితంగా, స్థితిస్థాపకంగా మరియు స్థిరంగా మార్చడం.
12. స్థిరమైన వినియోగం మరియు ఉత్పత్తి సరళిని నిర్ధారించుకోవడం.
13. వాతావరణ మార్పులను మరియు దాని ప్రభావాలను ఎదుర్కోవడానికి అత్యవసర చర్యలు తీసుకోవడం.
14. మహాసముద్రాలు, సముద్రాలు మరియు సముద్ర పనరులను పరిరక్షించడం మరియు స్థిరంగా వాడడం.
15. అడవులను సంరక్షించడం, ఎడారీకరణను ఎదుర్కోవడం, భూ సారము తగ్గకుండా ఆపడం భూసారాన్ని తిరిగి తేవడం, జీవవైవిధ్య నిష్టాన్ని ఆపడం.
16. న్యాయమైన, శాంతియుత మరియు సమగ్ర సమాజాలను ప్రోత్సహించుట.
17. స్థిరమైన అభివృద్ధి కోసం ప్రపంచ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించుట.

10.13 హరిత కార్యక్రమాలు (Green Initiatives)



నేడు, ప్రపంచవ్యాప్తంగా స్థిరత్వం మరియు మరింత పర్యావరణ అనుకూల జీవన శైలి కోసం ప్రయత్నిస్తున్న సంస్థలు, వ్యాపారులు మరియు ప్రజల సంఖ్య పెరుగుతోంది. వారు భూమిని రక్షించడం పట్ల మక్కువ చూపుతున్నారు. ఎందుకంటే ఇది మనకు గల ఏకైక జీవనాధార వ్యవస్థ. అందువల్ల, రాజకీయ, పౌరుల చర్య మరియు వినియోగదారుల ఒత్తిడి ద్వారా మనం మార్పు తీసుకురావాలి. శాంతియుత పద్ధతిలో ప్రత్యక్ష చర్యలో పాల్గొనడం ద్వారా మనం భూమిని రక్షించాలి. పచ్చని శాంతియుత భవిష్యత్తుకు పరిష్కారం కనుగొనాలి. భూతాపము ప్రపంచ సమస్య కాబట్టి, కాలుష్యానికి కారణమగు అభివృద్ధి చెందిన దేశాలు ఆ కాలుష్య నియంత్రణ ప్రయత్నాల ఖర్చును భరించాలి.

10.14 సేంద్రియ వ్యవసాయం (Organic Farming)

సేంద్రీయ వ్యవసాయం అనేది వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థ. ఇది జంతువుల ఎరువు, సేంద్రీయ వ్యర్థాలు, పంట మార్పిడి, మరియు జీవ తెగుళ్ళ నియంత్రణపై ఆధారపడుతుంది. ఇది సింథటిక్ ఎరువులు, పురుగుమందులు మరియు పశువుల సంకలితాల వాడకాన్ని నివారిస్తుంది. సేంద్రీయ ఎరువుల వలన సూక్ష్మజీవుల కోసం మట్టిని సుసంపన్నం చేయడం వంటి కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి.

సేంద్రీయ ఉత్పత్తి అనేది వ్యవసాయ – పర్యావరణ వ్యవస్థలోని మట్టి జీవులు, మొక్కలు, పశువులు మరియు ప్రజలతో సహా విభిన్న వర్గాల ఉత్పాదకత మరియు ఉత్పాదకతను అనుకూలం చేయడానికి రూపొందించిన సమగ్ర వ్యవస్థ. సేంద్రీయ ఉత్పత్తి యొక్క ప్రధాన లక్ష్యం పర్యావరణంతో స్థిరమైన మరియు సామరస్యంగా ఉండే సంస్థలను అభివృద్ధి చేయడం. సేంద్రీయ వ్యవసాయం యొక్క సాధారణ సూత్రాలు:

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 231 10-03-2023 11:21:58



పచ్చని ఆకుల ఎరువు



వానపాముల ఎరువు



పంట మార్పిడి



ఎరువులు

సేంద్రీయ వ్యవసాయం



జీవసంబంధ నిర్వహణ



జీవసంబంధ ఎరువులు



పశువుల పెంపకం

క్షార వ్యవసాయం (Alkali Farming)

శుష్క (సారహీన) మరియు పాక్షిక శుష్క ప్రాంతాలలో సాగునీటి భూమిలో దాదాపు 50 శాతం లవణీకరణ సమస్యలు ఉన్నాయి. మొక్కల వేర్ల బాగాలలో అధిక ఉప్పు / ఆమ్లం పేరుకుపోవడం, నేల ఉత్పాదకత పాక్షికంగా లేదా పూర్తిగా నష్టానికి దారితీస్తుంది. అటువంటి నేలను 'సమస్యాత్మక (క్షార, ఉప్పు & ఆమ్లం) నేలలు' అని నిర్వచించారు. ప్రధానంగా ఈ సమస్య శుష్క మరియు పాక్షిక శుష్క ప్రాంతాలలో ఉండును.

క్షార నేలలు ప్రధానంగా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలోని సింధు-గంగా మైదానాలలో ఉన్నాయి. చత్తీస్‌ఘర్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక మరియు తమిళనాడులో పాక్షికంగా ఉన్నాయి.

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 232 10-03-2023 11:21:59

1. పర్యావరణాన్ని రక్షించుట, నేల యొక్క నిస్సారము మరియు కోతను తగ్గించుట, జీవ ఉత్పాదకతను అనుకూలత చేయుట మరియు ఆరోగ్య స్థితిని మెరుగుపరుచుట.
2. మట్టిలో జీవసంబంధ కార్యకలాపాలకు పరిస్థితులను అనుకూలం చేయడం ద్వారా దీర్ఘకాలిక భూసారాన్ని పెంపొందించుట.
3. వ్యవస్థలో జీవ వైవిధ్యాన్ని నిర్వహించుట.
4. వ్యవస్థలలో సాధ్యమైనంతవరకు పదార్థాలు మరియు వనరులను పునఃచక్రీయం చేయుట.
5. పశువుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించి మరియు వాటి అవసరాలను తీర్చగల సంరక్షణను అందించుట.
6. ఉత్పత్తి యొక్క అన్ని దశలలో సేంద్రీయ సమగ్రతను మరియు ఉత్పత్తుల యొక్క ముఖ్యమైన లక్షణాలను నిర్వహించడానికి సేంద్రీయ ఉత్పత్తులను సిద్ధం చేయుట మరియు జాగ్రత్తగా భద్రపరచు పద్ధతులను నిర్వహించుట.
7. స్థానికంగా వ్యవస్థీకృత వ్యవసాయ వ్యవస్థలలో పునరుత్పాదక వనరులపై ఆధారపడుట

10.15 చెట్ల పెంపకం (Tree Plantation)

చెట్లు ప్రాణ వాయువును అందించడం, గాలి నాణ్యతను మెరుగుపరచడం, వాతావరణ మెరుగుదల, నీటిని సంరక్షించడం, మట్టిని సంరక్షించడం మరియు వన్యప్రాణులకు మద్దతు ఇవ్వడం ద్వారా పర్యావరణానికి దోహదపడుతాయి. కిరణజన్య సంయోగక్రియ జరిగే సమయంలో చెట్లు కార్బన్ డై ఆక్సైడును తీసుకొని మనం శ్వాసించే ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తుంది. కాబట్టి, చెట్లు భూమి యొక్క ఊపిరితిత్తులుగా పరిగణించబడతాయి. సహజ అడవులు మరియు చెట్ల పెంపకం నీటి చక్రాన్ని మెరుగుపరుస్తుంది మరియు భూగర్భ నీటి మట్టం పెరగడానికి దోహదపడతాయి.

10.16 విత్తన బంతి (Seed Ball)



విత్తన బంతులు



విత్తన బంతి (సీడ్ బాల్ లేదా సీడ్ బాంబ్) అనేది ఒక విత్తనం. ఇది మట్టి పదార్థాలతో చుట్టబడి ఉంటుంది. సాధారణంగా మట్టి మరియు ఎరువు మిశ్రమంతో చుట్టబడి, ఆపై ఎండబెట్టబడుతుంది. ముఖ్యంగా, విత్తనం 'ముందే నాటినది' మరియు విత్తన బంతిని అనువైన చోట వేయడం ద్వారా విత్తవచ్చును . ఈ బంతి సరియైన అంకురోత్పత్తి వాతావరణం వచ్చే వరకు విత్తనాన్ని సురక్షితంగా ఉంచుతుంది. విత్తనాల బంతులు మొక్కలను పెంచడానికి సులభమైన మరియు స్థిరమైన మార్గం.

సారాంశము

ఈ అధ్యాయం యొక్క పరిచయ భాగం మానవ కార్యకలాపాలు మరియు సహజ వాతావరణంతో వ్యవహరిస్తుంది. పర్యావరణ ఆర్థిక శాస్త్రం యొక్క

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 233 10-03-2023 11:21:59

భావన పర్యావరణ వనరుల సమర్థవంతమైన కేటాయింపుకు సంబంధించిన ఆర్థిక శాస్త్రం యొక్క ఉపసమితి. ఇంకా, ఇది అలెన్ నీస్ మరియు ఆర్.వి.ఐరెస్ (Alen Kneese and R.V. Ayres.) అభివృద్ధి చేసిన పదార్థ సమతుల్య నమూనా సహాయంతో ఆర్థిక వ్యవస్థ మరియు పర్యావరణం మధ్య సంబంధాన్ని చర్చిస్తుంది.

రెండవ భాగం గాలి, నీరు, శబ్దం మరియు భూ కాలుష్యం వంటి వివిధ రకాల కాలుష్యాలకు, కారణం, ప్రభావాలు మరియు వివిధ తగ్గింపు వ్యూహాలకు సంబంధించినది. పర్యావరణ క్షీణతకు కారణమయ్యే భూతాపము, వాతావరణ మార్పు, ఆమ్ల వర్షం, ఇ-వ్యర్థాలు మరియు ఘన వ్యర్థాల యొక్క ముఖ్యమైన అంశాలతో ఇది వ్యవహరించింది. చివరగా, ఇది హరిత కార్యక్రమాలు, సేంద్రీయ వ్యవసాయం, చెట్ల పెంపకం, విత్తన బంతి మరియు క్షార వ్యవసాయం వంటి సామూహిక కార్యక్రమాల ద్వారా సాధించడానికి ప్రయత్నిస్తున్న స్థిరమైన అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను మరియు దాని లక్ష్యాలను కూడా ప్రతిబింబిస్తుంది. ఏదేమైనా, ఈ రోజు పారిశ్రామిక కాలుష్యం, వాతావరణ ఉద్గారాలు, నేల కోత మరియు భూసార క్షీణత, అటవీ నిర్మూలన మరియు ధనిక ప్రజల దురాశ కారణంగా జీవవైవిధ్యం యొక్క కోలుకోలేని నష్టం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. భారతదేశం వంటి దేశాలలో పర్యావరణ క్షీణతకు మూలకారణం మార్కెట్ మరియు సంస్థల వైఫల్యం. ఇది దిద్దుబాటు చర్యలపై తగినంతగా దృష్టి పెట్టలేదు. అలాగే, కాలుష్యం హద్దులు దాటిన సమస్య. అన్ని దేశాలు ఏకకాలంలో సమస్యను అధిగమించడానికి ప్రయత్నిస్తే తప్ప భూతాపమును ఆపలేము. భూతాపమునకు కారణమైన ధనిక దేశాలు, వాటి వలన కలిగే నష్టాలను సరిచేయు బాధ్యతను తీసుకోవాలి.

పదకోశము

- **పర్యావరణం (Environment):** గాలి, నీరు, భూమి, సహజ వనరులు, వృక్షజాలం, జంతుజాలం, మానవులు మరియు వాటి పరస్పర సంబంధాలతో సహా ఒక వ్యవస్థగా పనిచేసే పరిసరాలు.
- **జీవావరణ శాస్త్రం (Ecology):** జీవుల యొక్క పరస్పర సంబంధము మరియు వాటి పర్యావరణం గురించి అధ్యయనముచేయుట.
- **పర్యావరణ వ్యవస్థ (Eco System):** జీవ సంబంధ సమాజం మరియు దాని యొక్క నిర్జీవ పర్యావరణ పరిసరాలను పరస్పర సంకర్షణ చేసే వ్యవస్థ.
- **బాహ్య ఫలితాలు (Externalities):** ఒక వ్యక్తి లేదా సంస్థ ఒక చర్య తీసుకొని మూడవ వ్యక్తి యొక్క వినియోగం లేక ఉత్పత్తి వలన ఆ వ్యక్తికి, సంస్థకు ఏర్పడ్డ నష్టాలను లేదా ప్రతికూల బాహ్యత ప్రయోజనాలు (సానుకూల బాహ్యత) పొందలేని స్థితిని బాహ్య ఫలితం అవుతుంది.
- **కాలుష్యం (Pollution):** సహజ వాతావరణంలో గాలి లేదా నీటికి కలుషితాలు లేక అవశేషాలు చేరడం.
- **వాయు కాలుష్యం (Air Pollution):** పరిసరాలు, జంతువులు, చెట్లు మరియు మానవజాతి మొదలగువాటికి అపాయము కలిగించు విధముగా వాయుమండలంలో ఘన, ద్రవ మరియు వాయు రూపంలో కలుషితాలు కలసి ఉండడాన్ని గాలి కాలుష్యం అంటారు.
- **నీటి కాలుష్యం (Water Pollution):** నీటి నాణ్యతను దెబ్బతీసే హానికరమైన లేదా అభ్యంతరకరమైన పదార్థం ఉండటం.
- **భూమి కాలుష్యం (Land Pollution):** నేల మరియు భూగర్భ జలాలను కలుషితం చేసే విధంగా ఘన లేదా ద్రవ వ్యర్థ పదార్థాలను భూమిపై లేదా భూగర్భంలో నిల్వ చేయడం వలన ప్రజారోగ్యానికి ముప్పు కలిగించడం మరియు ఇబ్బందికర పరిస్థితులు కలిగించుటను భూ కాలుష్యం అని అందురు.

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 234 10-03-2023 11:21:59

- **భూతాపం (Global warming):** హరిత వాయువుల కారణంగా భూ ఉపరితలం యొక్క ఉష్ణోగ్రత పెరుగుదల.
- **శీతోష్ణస్థితి మార్పు (Climate Change):** శీతోష్ణస్థితి మార్పు అనేది కొన్ని దశాబ్దాలు లేదా అంతకంటే ఎక్కువ కాలంలో సంభవించే ఉష్ణోగ్రత, అవక్షేపము, అవపాతం లేదా గాలి నమూనాల్లో ఏదైనా గణనీయమైన మార్పును సూచిస్తుంది.
- **ఆమ్ల వర్షం (Acid Rain):** సల్ఫర్ డయాక్సైడ్ (SO_2) మరియు నైట్రోజన్ ఆక్సైడ్‌లు (NO_x) వాతావరణంలోని నీటితో చర్య జరిపి వర్షం, పొగమంచు లేక మంచు వలె భూమిపై పడుట.
- **ఘన వ్యర్థాలు (Solid Wastes):** ద్రవరహిత, కరగని పదార్థాలు, పురపాలక చెత్త నుంచి పారిశ్రామిక వ్యర్థాల వరకు, దీనిలో సంక్లిష్టమైన, ప్రమాదకరమైన పదార్థాలు ఉంటాయి. ఘన వ్యర్థాలు మురుగు నీటిలోని బురద, వ్యవసాయ వ్యర్థాలు, కూల్చివేత వ్యర్థాలు మరియు మైనింగ్ అవశేషాలు ఉన్నాయి.
- **సుస్థిర అభివృద్ధి (Sustainable Development):** భవిష్యత్ తరాల వారి అవసరాలను తీర్చే సామర్థ్యంలో రాజీపడకుండా ప్రస్తుత తరం అవసరాలను తీర్చే అభివృద్ధి.
- **సేంద్రియ వ్యవసాయం (Organic Farming):** కృత్రిమ ఎరువులు మరియు క్రిమిసంహారకాలను వదలిపెట్టి సేంద్రియ ఎరువులు, జంతు, వృక్ష వ్యర్థాలను మరియు సహజ క్రిమిసంహారకాలను ఉపయోగించి పండించు విధానం.

మాదిరి ప్రశ్నలు

భాగము - అ

Z9YGJ

బహుళ ఎంపిక ప్రశ్నలు

1. పర్యావరణం అనే పదం _____ ఫ్రెంచ్ పదం నుండి వచ్చింది.

   అ) ఎన్విరాన్ ఆ) ఎన్విరాన్స్

   ఇ) ఎన్విరోనియా ఈ) ఎన్విర్

2. బయోటిక్ అనే పదానికి _____ పరిసరం అని అర్థం.

   అ) జీవ ఆ) నిర్జీవ

   ఇ) భౌతిక ఈ) పైన పేర్కొన్నవేవీ కావు

3. ఆవరణ వ్యవస్థ యొక్క అతి చిన్న ప్రమాణం _____.

   అ) అయనోస్పియర్

   ఆ) లితోస్పియర్

   ఇ) జీవావరణం (బయోస్పియర్)

   ఈ) మెసోస్పియర్

4. పదార్థ సమతుల్య నమూనాను ఎవరు అభివృద్ధి చేశారు?

   అ) థామస్ మరియు పికార్డీ

   ఆ) అలెన్ కెనీస్ మరియు ఆర్.వి.ఆయిరెస్

   ఇ) జోన్ రాబిన్సన్ మరియు జె.ఎం.కీన్స్

   ఈ) జోసెఫ్ స్టిగ్లిట్జ్ మరియు ఎడ్వర్డ్ చాంబర్లిన్

5. పర్యావరణ వస్తువులు _____

   అ) మార్కెట్ వస్తువులు

   ఆ) మార్కెట్ కాని వస్తువులు

   ఇ) రెండూ

   ఈ) పైన పేర్కొన్నవేవీ కావు

6. స్వచ్ఛమైన ప్రజా వస్తువులలో, వినియోగం _____

   అ) పోటీ పడునవి ఆ) పోటీ పడనివి

   ఇ) రెండూ ఈ) పైవి ఏవీ కావు

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 235 10-03-2023 11:21:59

7. అతి ముఖ్యమైన మార్కెట్ వైఫల్యం _____ వలన సంభవించును.

అ) సానుకూల బాహ్య ఫలితాలు
ఆ) ప్రతికూల బాహ్య ఫలితాలు
ఇ) రెండూ
ఈ) పైన పేర్కొన్నవేవీ కావు

8. బహిరంగ గాలి కాలుష్యానికి కారణమగు సాధారణ వనరు _____

అ) తాపనం మరియు వంట చేయడం
ఆ) సంప్రదాయ పొయ్యిలు
ఇ) మోటారు వాహనాలు
ఈ) పైన పేర్కొన్నవన్నీ

9. కార్బన్ మోనాక్సైడ్ యొక్క ప్రధాన వనరు _____

అ) ఆటోమొబైల్స్ (వాహనాలు)
ఆ) పారిశ్రామిక ప్రక్రియ
ఇ) ఇంధన దహనము
ఈ) పైన పేర్కొన్నవేవీ కావు

10. క్రిందివాటిలో భూతాపానికి కారణం ఏది?

అ) భూ గురుత్వాకర్షణ బలం
ఆ) ఆక్సిజన్
ఇ) కేంద్రిత బలం
ఈ) ఉష్ణోగ్రత పెరగడం

11. హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి మానవులను రక్షించటానికి ఈ క్రింది వాటిలో ఏది బాధ్యత వహిస్తుంది.

అ) UV-A
ఆ) UV-C
ఇ) ఓజోన్ పొర
ఈ) పైన పేర్కొన్నవేవీ కావు

12. భూ తాపము (గ్లోబల్ వార్మింగ్) ను ఇలా కూడా సూచిస్తారు.

అ) పర్యావరణ మార్పు
ఆ) శీతోష్ణస్థితి మార్పు
ఇ) వాతావరణ మార్పు
ఈ) పైన పేర్కొన్నవేవీ కావు

13. ఈ కింది వాటిలో భూతాపము ప్రభావం ఏది?

అ) పెరుగుతున్న సముద్ర మట్టాలు
ఆ) అవపాతంలో మార్పు
ఇ) ఎడారుల విస్తరణ
ఈ) పైన పేర్కొన్నవన్నీ

14. పోషక సుసంపన్నతను పెంపొందించే ప్రక్రియను ఇలా అంటారు.

అ) యూట్రోఫికేషన్
ఆ) పోషకాలను పరిమితం చేయడం
ఇ) సుసంపన్నం
ఈ) స్మిస్టోసోమిసిస్

15. భూ కాలుష్యానికి ప్రధాన కారణం _____

అ) చీడ/తెగులు నియంత్రణ చర్యలు
ఆ) భూసమీకరణ
ఇ) వ్యవసాయ ప్రవాహం
ఈ) రసాయన ఎరువులు

16. క్రింది వాటిలో అటవీ నిర్మూలనకు ఏది ప్రధాన కారణం?

అ) కలప పరిశ్రమ
ఆ) సహజ అటవీ నిర్మూలన
ఇ) నేల స్థిరీకరణ
ఈ) శీతోష్ణస్థితి స్థిరీకరణ

17. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సాధారణంగా _____ అని అంటారు.

అ) ఘన వ్యర్థాలు
ఆ) మిశ్రమ వ్యర్థాలు
ఇ) ఈ -వ్యర్థాలు
ఈ) ఆసుపత్రి వ్యర్థాలు

18. ఆమ్ల వర్షం ___ యొక్క పర్యవసానాల్లో ఒకటి.

అ) వాయు కాలుష్యం ఆ) నీటి కాలుష్యం
ఇ) భూ కాలుష్యం ఈ) శబ్ద కాలుష్యం

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 236 10-03-2023 11:21:59

19. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు నిర్ణయించిన గడువు _____

అ) 2020

ఆ) 2025

ఇ) 2030

ఈ) 2050

20. క్షార నేలలు _____ మైదాన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటాయి.

అ) సింధు-గంగ

ఆ) ఉత్తర భారతదేశము

ఇ) గంగా మైదానాలు

ఈ) పైన పేర్కొన్నవన్నీ

సమాధానాలు

1	2	3	4	5	6	7	8	9	10
ఇ	అ	ఇ	ఆ	ఆ	ఆ	ఆ	ఆ	అ	ఈ
11	12	13	14	15	16	17	18	19	20
ఇ	ఈ	ఆ	అ	ఈ	అ	ఇ	అ	ఇ	ఈ

భాగము - ఆ

ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానమునిమ్ము.

21. పర్యావరణమునకు అర్థమును పేర్కొనుము.

22. ఆవరణ వ్యవస్థ అంటే ఏమిటి?

23. ప్రపంచంలో ఎక్కువ తలసరి కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేయు కొన్ని దేశాలను పేర్కొనుము.

24. పర్యావరణ వస్తువులు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.

25. ధ్వని కాలుష్యాన్ని నియంత్రించడానికి తీసుకోవలసిన చర్యలు ఏవి?

26. భూతాపమును (గ్లోబల్ వార్మింగ్) నిర్వచింపుము.

27. విత్తన బంతి యొక్క అర్థాన్ని పేర్కొనుము.

భాగము - ఇ

క్రింది ప్రశ్నలకు ఒక పేరాలో సమాధానమునిమ్ము.

28. ఆర్థిక వ్యవస్థ మరియు పర్యావరణం మధ్య గల సంబంధమును వివరించుము.

29. పదార్థ సమతుల్య సూత్రం యొక్క అర్థాన్ని పేర్కొనుము

30. గాలి కాలుష్యం యొక్క వివిధ రకాలను వివరించుము.

31. నీటి కాలుష్యానికి గల కారణాలు ఏవి?

32. ఈ-వేస్ట్ యొక్క అర్థాన్ని పేర్కొనుము

33. భూ కాలుష్యం అనగానేమి? భూ కాలుష్యానికి గల కారణాలను తెలుపుము.

34. అ) శీతోష్ణస్థితి మార్పు బి) ఆమ్ల వర్షం పై ఒక జ్ఞాపికను వ్రాయుము.

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 237 10-03-2023 11:21:59

భాగము – ఈ

క్రింది ప్రశ్నలకు ఒక పేజీలో సమాధానమునిమ్ము.

35. GDP పెరుగుదలకు మరియు పర్యావరణ నాణ్యతకు మధ్యగల సంబంధాన్ని క్లుప్తంగా వివరించుము.

36. బాహ్య ఫలితం యొక్క భావనలు మరియు వాటి వర్గీకరణను వివరించుము.

37. సుస్థిర అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను మరియు దాని లక్ష్యాలను వివరించుము.

కార్యాచరణ

పర్యావరణాన్ని దెబ్బతీసే ప్రస్తుత ధోరణిని సరిచేయడానికి ఎవరు ఎక్కువ కృషిచేయాలి? అభివృద్ధి చెందిన దేశాలు లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలు? ఎందుకు?

పరిశీలనా గ్రంథాలు

1. Karpagam M. (1993). Environmental Economics, Sterling Publishers, New Delhi.
2. Sankaran S. (1994). Environmental Economics, Margham, Chennai.
3. Sacratees J. and Karthigarani (2008). Environment Impact Assessment, APH Publishing Corporation, New Delhi.
4. Garge, M.R. (Ed.) (1996). Environmental Pollution and Protection, Deep and Deep Publications, New Delhi.
5. Lodha S.L (Ed.) (1991). Economics of Environment, publishers, New Delhi.
6. The Hindu Survey of Environment: Annual Reports.

12th_Economics_Telugu_Medium_Chapter_10.indd 238 10-03-2023 11:21:59

అధ్యాయము
11
ఆర్థిక అభివృద్ధి మరియు ప్రణాళిక రచన
(Economics of Development and Planning)

"సక్రమముగా అమలు చేయబడని కారణంగా మంచి ప్రణాళిక కూడా విఫలం కావచ్చు. కాని క్రమముగా అమలు చేయబడిననూ లోపముతో కూడిన ప్రణాళిక విజయవంతం కాదు".

"ఈ దినం మరియు ప్రతిదినం, మీ పనిని ప్రణాళిక పరచండి, పిదప అమలుపరచండి."

మార్గరెట్ థాచర్

అభ్యసన లక్ష్యాలు

1. ఆర్థిక అభివృద్ధి యొక్క ప్రక్రియ, లక్షణాలు మరియు కారకములను అర్థం చేసుకొనెదరు.
2. జాతీయ ఆదాయమును గణించు పద్ధతులను తెలుసుకొనెదరు.
3. నీతి ఆయోగ్ యొక్క విధులను తెలుసుకొనెదరు.

11.1 అభివృద్ధి చెందిన మరియు వెనుకబడిన ఆర్థిక వ్యవస్థ - అర్థము (Meaning of Development and Underdevelopment)

పరిచయము (Introduction)

"అభివృద్ధి" అను భావన మెరుగుదల దిశగా జరుగు నిర్మాణాత్మక మార్పులను సూచించును. రెండవ ప్రపంచ యుద్ధము వరకు మూడవ ప్రపంచ దేశములుగా పిలువబడు పేద దేశముల సమస్యలపై ఎవరూ ఆసక్తి కనుపరుచలేదు. రెండవ ప్రపంచ యుద్ధం పిదప ఆర్థికవేత్తలు దేశముల సమస్యలను పరిశోధించుటకు నూతన మరియు అభివృద్ధి సిద్ధాంతములను, నమూనాలను రూపొందించుటకు ప్రారంభించిరి. అభివృద్ధి చెందని దేశములు (UDCs) ఒకప్పుడు ఇంగ్లాండు మరియు ఇతర ఐరోపా దేశముల వలస కాలనీలగా ఉండినవి. స్వాతంత్ర్యము పొందిన పిదప ఆర్థికాభివృద్ధియే ఈ దేశముల ముఖ్య లక్ష్యముగా ఉండెను.

ఆర్థికాభివృద్ధి విధానములు

"అభివృద్ధి" అను భావనకు రెండు ప్రధాన విధానములు కలవు. అవి: సాంప్రదాయ విధానం, నూతన సంక్షేమ ఆధారిత విధానం.

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 239 10-03-2023 11:52:15

1. సాంప్రదాయ విధానం: ఈ విధానము ద్వారా ప్రాథమిక ఆర్థిక సిద్ధాంతముల ద్వారా మాత్రమే అభివృద్ధి నిర్వచించబడుచున్నవి. జాతీయోత్పత్తి పెరుగుదలతో పాటు, ఉత్పత్తి మరియు ఉపాధిలో వ్యవసాయ రంగపు వాటా తగ్గి, తయారీ మరియు సేవారంగముల వాటాను పెంచుటనే సాంప్రదాయ ఆర్థిక విధానము అని అనబడుచున్నది. ఇది పారిశ్రామికీకరణ యొక్కప్రాముఖ్యతను తెలియజేయు విధానముగా ఉన్నది. తలసరి ఆదాయపు పెరుగుదల ఆర్థికంగా వెనుకబడిన ప్రజల ఆదాయమును కూడా పెంచుననెడి ప్రాథమిక భావన ద్వారా అభివృద్ధి నిర్వచించబడుచున్నది.

2. నూతన సంక్షేమ ఆధారిత విధానం: ఆర్థిక అభివృద్ధి 1970వ సం॥లో పునర్నిర్వచించబడినది. దీని ప్రకారం పేదరికం, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగ సమస్యలను తగ్గించడం మరియు జాతీయ ఆదాయమును పెంపొందించుట మొదలగు ప్రక్రియలన్ని కలియుటయే ఆర్థిక అభివృద్ధిగా పేర్కొనబడుచున్నది. ఆ కాలఘట్టంలో "వృద్ధితో కూడిన పునఃపంపిణి" అనునది ప్రజాదరణ పొందిన నినాదంగా మారెను.

మైఖేల్.పి.తోడారో అభిప్రాయం ప్రకారం ఆర్థిక అభివృద్ధి అనునది సామాజిక నిర్మాణం. ప్రజల మనోభావములు మరియు జాతీయ సంస్థలు మొదలగు వాటియందు జరుగు ముఖ్య మార్పులు, వేగవంతమైన అభివృద్ధి, ఆర్థిక అసమానతల తొలగింపు మరియు పేదరిక నిర్మూలన మొదలగు అంశముల కలయిక.

వెనుకబడిన ఆర్థిక వ్యవస్థ

వెనుకబడిన ఆర్థిక వ్యవస్థ అనునది, ఒక దేశములో తక్కువ తలసరి ఆదాయం, విస్తృతమైన పేదరికం మరియు సంపద పంపిణిలో గల అధిక అసమానతలు, అధిక జనాభా, తక్కువ మూలధన ఏర్పాటు, అధిక నిరుద్యోగ రేటు, సాంకేతిక వెనుకబాటుతనం మరియు ద్వంద్వవాదం మొదలగు అంశములను కలిగియుండును.

వెనుకబడిన ఆర్థిక వ్యవస్థ యొక్క లక్షణములు

పరిచయం

- ఆర్థికంగా వెనుకబడిన దేశాలను ఒకదానితో ఒకటి పోల్చి తెలుసుకొనవచ్చును.
- ప్రపంచ బ్యాంకు యొక్క అభివృద్ధి నివేదిక, తలసరి జాతీయ ఆదాయం ప్రకారం దేశములను వర్గీకిరించినది.



వెనుకబడిన ఆర్థిక వ్యవస్థ అర్థము (Meaning of Underdevelopment)

వెనుకబడిన ఆర్థిక వ్యవస్థ అనునది ఒక దేశములో తలసరి ఆదాయం చాలా తక్కువ స్థాయిలో ఉండుట ద్వారా ఉత్పాదకత తగ్గి మరియు అధిక జనాభా కారణంగా ఆ దేశ ప్రజల జీవన ప్రమాణములు తక్కువగా ఉండుటను సూచించును.

11.2 ఆర్థిక వృద్ధి మరియు ఆర్థిక అభివృద్ధి (Economic Growth Vs Economic Development)

1. అభివృద్ధి స్థితి

సాధారణంగా, ఆర్థిక అభివృద్ధి అనునది ఆర్థికంగా వెనుకబడిన దేశముల సమస్యలను మరియు ఆర్థిక వృద్ధి అనునది ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశముల సమస్యలను సూచించును.

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 240 10-03-2023 11:52:15

2. స్వభావము మరియు మార్పు స్థాయి

అభివృద్ధి అనునది నిరంతరము కానిది మరియు ఆకస్మికమైనది. అయితే వృద్ధి అనునది క్రమముగాను మరియు స్థిరమైనదిగాను ఉండును.

3. మార్పు యొక్క ఉద్దేశ్యం

ఆర్థిక వృద్ధి అనునది అధిక ఔట్‌పుట్‌ను సూచించును. కాని ఆర్థిక అభివృద్ధి అనునది ఉత్పత్తి సామర్థ్యాన్ని సూచించును. అనగా, ఉత్పత్తిలో ఒక యూనిట్ ఉత్పత్తికైన దిగుబడి కొలతను చూపును. ఇది వనరుల కేటాయింపు, పేదరికం, అసమానతలు మరియు నిరుద్యోగ సమస్యలు మొదలగు వాటి యొక్క మిశ్రమ మార్పులను సూచించును.



ఆర్థిక వృద్ధి & ఆర్థిక అభివృద్ధి

4. మార్పు యొక్క విస్తృతి (Extent of change)

ఆర్థిక అభివృద్ధి (ఆర్థిక వృద్ధి కంటే విస్తృతమైనది) అనగా వృద్ధి మరియు నిర్మాణాత్మక మార్పు యొక్క కలయిక.

ఆర్థిక వృద్ధి మరియు ఆర్థిక అభివృద్ధి మధ్య గల వ్యత్యాసములు

ఆర్థిక వృద్ధి	ఆర్థిక అభివృద్ధి
అభివృద్ధి చెందిన దేశముల సమస్యలతో వ్యవహరించును.	ఆర్థికంగా వెనుకబడిన దేశముల సమస్యలతో వ్యవహరించును.
మార్పు క్రమంగా మరియు స్థిరంగా ఉండును.	మార్పు నిరంతరము కానిదిగా మరియు ఆకస్మికముగా ఉండును.
మరింత ఉత్పత్తిని సూచించును.	ఉత్పత్తిని అధికరించుటయే గాక ఉత్పత్తి చేయబడు వస్తువుల కూర్పును సూచించును.
పరిమాణాత్మక ఆధారితమైనది అనగా తలసరి ఆదాయపు పెరుగుదలను సూచించును.	పరిమాణాత్మక మరియు గుణాత్మక అంశముల ఆధారితమైనది.
తక్కువ పరిధి కలది.	విస్తృత భావనకు సంబందించినది అభివృద్ధి = వృద్ధి + మార్పు

11.3 ఆర్థికాభివృద్ధిని కొలుచు పద్ధతులు (Measurement of Economic Development)

ఆర్థికాభివృద్ధిని నాలుగు ప్రమాణాల ఆధారంగా కొలువవచ్చును.

- **స్థూల జాతీయ ఉత్పత్తి (GNP):** ఒక దేశం యొక్క భౌగోళిక సరిహద్దులో, ఒక సంవత్సర కాలంలో ఉత్పత్తి చేయబడిన అంతిమ వస్తువులు మరియు సేవల మార్కెట్ విలువతో ఆ దేశ ప్రజలు విదేశములలో ఆర్జించిన ఆదాయమునకు, విదేశీయులు ఆర్జించి తమ దేశమునకు పంపించిన ఆదాయమునకు మధ్య గల తేడాను కూడగా వచ్చు మొత్తమునే స్థూల జాతీయ ఉత్పత్తి అందురు. ఈ ప్రమాణము ద్వారా ఒక దేశపు ఆర్థిక స్థితిని మదింపు చేయవచ్చును. ఒక దేశపు స్థూల జాతీయ ఉత్పత్తి అధికముగా ఉండినచో ఆ దేశ ప్రజల జీవన ప్రమాణము హెచ్చు స్థాయిలో ఉండునని భావించబడుచున్నది.

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 241 10-03-2023 11:52:15

- **తలసరి స్థూల జాతీయోత్పత్తి:** ఈ పద్ధతి దీర్ఘకాలమునకు తలసరి ఉత్పత్తి మదింపు విలువ అధికరించుటను సూచించుచున్నది. తలసరి ఆదాయము అధికరించు వేగము, జనాభా రేటు అధికరించు వేగము కంటే ఎక్కువగా ఉండవలెనని ఈ పద్ధతి నొక్కి వక్కాణించుచున్నది.
- **సంక్షేమం:** ఈ పద్ధతిలో వస్తువులు మరియు సేవల వినియోగమును ప్రజల మధ్య అధికరించుటయే ఆర్థిక అభివృద్ధిగా పరిగణించబడుచున్నది. ప్రజా సంక్షేమం అను ద్రక్పథంలో ఆర్థిక అభివృద్ధిని ప్రజల ఆరోగ్యం విద్య మరియు జీవన ప్రమాణములలో గుర్తించదగినంత అభివృద్ధిని పొందుటకు సంబందించి నిర్వచించవచ్చును.
- **సామాజిక సూచికలు:** ప్రజల ప్రాథమిక మరియు మిశ్రమ అవసరములను సామాజిక సూచికలుగా సూచించబడుచున్నవి. ఆరోగ్యం, విద్య, ఆహారం, నీరు, పారిశుధ్యం మరియు గృహ వసతి వంటి ప్రాథమిక అవసరాలను ప్రత్యక్షంగా అందించడం ద్వారా సామాజిక వెనుకబాటుతనం దూరం చేయబడుచున్నది.

11.4 ఆర్థికాభివృద్ధిని నిర్ణయించు కారకములు (Determinants of Economic Development)

ఆర్థికాభివృద్ధి ఏ ఒక్క కారకం ద్వారా నిర్ణయించబడదు. ఇది ఆర్థిక, సామాజిక, రాజకీయ మరియు మత పరమైన కారకములపై ఆధారపడియుండును. మనము వీటిని సాధారణముగా ఆర్థిక మరియు ఆర్థికేతర కారకములుగా వర్గీకరించవచ్చు.

11.5 ఆర్థిక మరియు ఆర్థికేతర కారకములు (Economic and Non-Economic Factors)

ఆర్థిక అభివృద్ధిని నిర్ణయించు కారకములు

ఆర్థిక కారకములు	ఆర్థికేతర కారకములు
1. సహజ వనరులు	1. మానవ వనరు
2. మూలధన నిర్మాణం	2. సాంకేతిక పరిజ్ఞానం
3. మార్కెట్ పరిమాణం	3. రాజకీయ స్వేచ్ఛ
4. నిర్మాణాత్మక మార్పు	4. సామాజిక సంస్థ
5. ఆర్థిక వ్యవస్థ	5. అవినీతి రహిత పాలన
6. విక్రయించదగిన వస్తువుల మిగులు	6. అభివృద్ధి చెందుటకైన కోరిక
7. విదేశీ వాణిజ్యం	7. నీతి, నైతిక మరియు సామాజిక విలువలు
8. ఆర్థిక వ్యవస్థ	8. కాసినో పెట్టుబడిదారి విధానం
	9. వారసత్వ పెట్టుబడిదారి విధానం

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 242 10-03-2023 11:52:15

11.5.1 ఆర్థిక కారకములు (Economic Factors)

1. **సహజ వనరు:** ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే ప్రధాన అంశం సహజ వనరుల లభ్యత. అభివృద్ధికి అవసరమైనంత సహజ వనరులను ఒక దేశము కలిగియుండవలెను. సహజ వనరుల కొరత కలిగిన దేశం త్వరగా అభివృద్ధి చెందలేదు. అయితే జపాన్ వంటి దేశములో సహజ వనరుల కొరత ఉన్నప్పటికీ వాటిని దిగుమతి చేసుకొని సాంకేతిక నైపుణ్యం సహాయంతో వేగంగా ఆర్థికాభివృద్ధిని సాధించుచున్నది. కాని భారత దేశమందు సహజ వనరులు అధికముగా ఉన్నప్పటికినీ ఇది సరియైన అభివృద్ధికి నోచుకొనలేదు.

2. **మూలధన నిర్మాణం:** ఆర్థిక వృద్ధికి మూలధన నిర్మాణం అత్యంత ప్రధానమైనది. మూలధన నిర్మాణం అనునది అంతకుమునుపే గల సరుకుల నిల్వతో ప్రస్తుతం చేరు నికర మూలధనమే మూలధన ఏర్పాటు అనుబడుచున్నది. ఇందులో కంటికి కనిపించదగిన పరిశ్రమలు, యంత్రములు మరియు కంటికి కనబడని ఆరోగ్యం, విద్య మరియు పరిశోధన వంటి రెండు విషయముల కలయిక ఉండును. శ్రామికుల ఉత్పత్తి సామర్థ్యమును పెంచి, ఆదాయమును అధికరించుటకు మూలధనము సహాయపడుచున్నది. ఇది ఉత్పత్తి యొక్క అధునాతన పద్ధతులను అనుసరించుటకు వీలు కల్పించును. ఇది ఆర్థిక అభివృద్ధికి ఎంతో అవసరమైన సహజ వనరులను సక్రమముగా ఉపయోగించుకొనుటకు, పారిశ్రామికీకరణకు మరియు మార్కెట్‌ల విస్తరణకు దారి కల్పించుచున్నది.

3. **మార్కెట్ పరిమాణం:** మార్కెట్ పరిమాణం అధికముగా ఉన్నచో నికర ఉత్పత్తి, అధిక ఉపాధి మరియు జాతీయ తలసరి ఆదాయం మొదలగు అంశములు ఉత్తేజితమగును. ఇందులకు గాను అభివృద్ధి చెందిన దేశములు ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా తమ మార్కెట్ పరిధిని విదేశములకు విస్తరించుట ద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించుచున్నవి.

4. **నిర్మాణాత్మక మార్పు:** నిర్మాణాత్మక మార్పు అనునది ఆర్థిక వ్యవస్థ యందలి వృత్తి నిర్మాణములో ఏర్పడు మార్పును సూచించును. ప్రతి దేశములోను, ఆర్థిక వ్యవస్థను మూడు రంగములుగా విభజించెదెరు. ప్రాథమిక రంగము నందు వ్యవసాయము, పశుపోషణ, అడవుల సంరక్షణ మొదలగునవి కలవు. ద్వితీయ రంగము నందు పారిశ్రామిక ఉత్పత్తి, నిర్మాణ పనులు కలవు. తృతీయ రంగము నందు వాణిజ్యం, బ్యాంకింగ్ మరియు వర్తకము కలవు. వ్యవసాయం ప్రధానంగా ఉన్న ఆర్థిక వ్యవస్థ వెనుకబడియుండును.

5. **ఆర్థిక విధానము:** ఇది దేశంలో గల సమర్థవంతమైన మరియు వ్యవస్థీకృత బ్యాంకింగ్ వ్యవస్థ ఉనికిని సూచించుచున్నది. మూలధన ఏర్పాటును సులభతరం చేయుటకు ఒక వ్యవస్థీకృత ద్రవ్య మార్కెట్ ఉండవలెను.

6. **విక్రయించదగిన వస్తువుల మిగులు:** వ్యవసాయ రంగములో కుటుంబ అవసరముల కంటే ఎక్కువగా గల మిగులును విక్రయించదగిన వస్తువుల మిగులు అందురు. ఈ మిగులును మార్కెట్‌లో అమ్మి ఆదాయమును పొందవచ్చును. ఇది వారి కొనుగోలు శక్తిని ఎక్కువ చేయును. తద్వారా దేశములో వస్తు ఉత్పత్తి పెరిగి ఉపాధి మరియు జాతీయ ఆదాయము పెరిగి దేశము అభివృద్ధి చెందును.

7. **విదేశీ వాణిజ్యము:** వాణిజ్య మరియు వాణిజ్య నిభంధనల యందు అనుకూలమైన సమతుల్యతను కలిగియున్న దేశము ఎల్లప్పుడు అభివృద్ధి చెందును. ఇవి భారీ విదేశీ మారక ద్రవ్యమును మరియు స్థిరమైన మారకపు రేటును కలిగియుండును.

8. **ఆర్థిక వ్యవస్థ:** నియంత్రిత ఆర్థిక వ్యవస్థతో పోలిస్తే స్వేచ్ఛా వాణిజ్యమును అనుసరించు దేశములు మెరుగైన వృద్ధి రేటును పొందును. ఇది కొన్ని దేశములకు మాత్రమే వర్తించును.

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 243 10-03-2023 11:52:15

11.5.2 ఆర్థికేతర కారకములు (Non- Economic Factors)

మానవ వనరులు, సాంఘిక వైఖరులు, రాజకీయ స్థితిగతులు మరియు చారిత్రిక సంఘటనలు ఆర్థిక అభివృద్ధికి దారితీయును. – రాగ్నార్ నర్క్సే

1. **మానవ వనరు:** మానవ వనరులు, మానవ మూలధనముగా చెప్పబడుచున్నది. ఎందుకనగా, ఇది ఉత్పత్తి సామర్థ్యమును పెంచి జాతీయ ఆదాయమును పెంచు సామర్థ్యమును కలిగియున్నవి. ప్రజల అభివృద్ధికి, ఆర్థిక వృద్ధికి మధ్య పరస్పర సంబంధము కలదు. విద్యావంతులైన, ఆరోగ్యవంతమైన మరియు నైపుణ్యమైన శ్రామికులు ఒక దేశము యొక్క ఉత్పత్తి సామర్థ్యమును పెంచు ఆస్తిగా పరిగణించబడుచున్నారు. ప్రజల జ్ఞానం, నైపుణ్యతలు మరియు ఉత్పాదక సామర్థ్యమును పెంచు ప్రక్రియను మానవ మూలధన నిర్మాణం అందురు. ప్రజా ఆరోగ్యం, విద్య మరియు ప్రజల సౌకర్యముల కొరకు చేయబడు వ్యయము మానవ మూలధన నిర్మాణమును పెంచును. శ్రామికశక్తి నైపుణ్యవంతముగా ఉన్నచో, వృద్ధికి దోహదపడు సామర్థ్యం ఎక్కువగా ఉండును. ఉదా జపాన్ మరియు చైనా దేశములు.

2. **సాంకేతిక పరిజ్ఞానం:** శాస్త్రీయ మరియు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుకొలది అధునాతన పద్ధతులు వెతికి వచ్చును. నూతన సాంకేతిక పద్ధతులు ఉత్పత్తి సామర్థ్యమును పెంచును. ఇది ఆర్థికాభివృద్ధికి కారణమగునని జోసఫ్ ఘంపీటర్ పేర్కొనెను.

3. **రాజకీయ స్వేచ్ఛ:** అభివృద్ధి ప్రక్రియ, రాజకీయ స్వేచ్ఛతో ముడిపడియున్నది. బ్రిటీషు పాలనలో భారతదేశం నుండి సంపదను తరలించడం పేదరికమునకు ప్రధాన కారణమని దాదాబాయి నౌరోజి తన రచన అయిన "పావర్టీ అండ్ అన్ బ్రిటీష్ రూల్ ఇన్ ఇండియా" లో పేర్కొనెను.

4. **సామాజిక నిర్మాణము:** అభివృద్ధి ఫలములు అన్ని వర్గముల మధ్యసమానముగా పంపిణీ చేయబడుననే భావన కలిగినప్పుడు మాత్రమే ప్రజలు అభివృద్ధి కార్యకలాపాలపై ఆసక్తి చూపెదరు. ఆర్థికాభివృద్ధి త్వరిత గతిన జరుగుటకు ప్రజలు పాలుపంపు ప్రాముఖ్యమైనది. లోపములు కలిగిన సామాజిక నిర్మాణము ఒక వర్గమును మాత్రము అభివృద్ధి ఫలములను అనుభవించుటకు అనుమతించినచో ఆర్థిక అభివృద్ధి కార్యకలాపములలో ప్రజలు పాలుపంచుకొనరు. ఈ పద్ధతిని క్రోని పెట్టుబడిదారి విధానం అందురు.

5. **అవినీతి రహిత పాలన**: ఆర్థిక వృద్ధి ప్రక్రియకు, అవినీతి ప్రతికూల కారకముగా ఉన్నది. దేశ పరిపాలనలో అవినీతిని తొలగించక పోయినచో పెట్టుబడిదారులు మరియు వ్యాపారులు దేశపు వనరులను దోపిడీ చేయుదురు. తద్వారా పన్ను ఎగువేత మరియు అవినీతి అధికరించి ఆర్థిక పురోగతి తడబడును.

6. **అభివృద్ధి కొరకైన ఆకాంక్ష:** అభివృద్ధి కొరకైన కోరిక ఉండినయెడల మాత్రమే ప్రజలు ఆ కార్యకలాపములను కొనసాగించెదరు. ఆర్థికాభివృద్ధికి ప్రజల ఆకాంక్ష ఎంతో అవసరము. సాధారణ ప్రజల విచక్షణా జ్ఞానం తక్కువగా ఉండి వారు పేదరికాన్ని విధి నిర్ణయముగా అంగీకరించినచో ఆ దేశమునందు ఆర్థికాభివృద్ధికైన అవకాశము తక్కువగా ఉండును.

7. **నీతి, నైతిక మరియు సామాజిక విలువలు:** ఇవి మార్కెట్ యొక్క సామర్థ్యమును నిర్ణయించు కారకములు. ప్రజలు నిజాయితిపరులుగా ఉండక పోయినచో మార్కెట్ ప్రభావంతముగా ఉండదని డగ్లస్ సి. నార్త్ పేర్కొనెను.

8. **క్వాసినో (జూదం) పెట్టుబడిదారి విధానం**: ప్రజలు ఆదాయంలోని ఎక్కువ భాగమును వినోదం, మద్యం మరియు ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపములకు ఖర్చు చేసినచో ఉత్పాదక

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 244 10-03-2023 11:52:15

కార్యకలాపములు కుంటుపడునని థామస్ పికెట్టి పేర్కొనెను.

9. వారసత్వ పెట్టుబడిదారి విధానం: భూములు మొదలగు ఆస్తులు తల్లిదండ్రుల నుండి వారసత్వ ఆస్తులుగా వచ్చి చేరినచో, పిల్లలు కష్టపడి పని చేయుటకు ఇష్టపడరు. ఈ వైఖరి ఉత్పాదకతను తగ్గించునని థామస్ పికెట్టి పేర్కొనెను.

11.6 పేదరికపు విషవలయం (Vicious Circle of Poverty)



తక్కువ అభివృద్ధి చెందిన దేశములలో (LDCs) గల తక్కువ అభివృద్ధియే, అభివృద్ధిని తక్కువ శాతంలో కొనసాగింపజేయు చక్రమును (వలయం) ఏర్పరచుచున్నది. ఈ పేద దేశములను అదే స్థాయిలలో కొనసాగింపజేయునని రాగ్నర్ నర్క్స్ పేర్కొనెను. ఉదాహరణముగా ఒక పేదవాని వద్ద సరిపడా ఆహారము లేకుండెను. అల్ప ఆహారము అతని శారీరక స్థితిని బలహీనపరచును. బలహీనముగా ఉండు వ్యక్తి యొక్క పని సామర్థ్యము తక్కువగా ఉండును. పని సామర్థ్యము తక్కువగా ఉండుట వలన తక్కువ ఆదాయమును

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 245 10-03-2023 11:52:15

పొందును. ఆదాయము తక్కువగా ఉండుట వలన అతడు పేదవాడుగా ఉన్నాడు. తద్వారా అతనికి సరిపడా ఆహారము లభించదు. ఈ స్థితి కొనసాగుచునే ఉండును. ఇటువంటి పరిస్థితిని ఒక దేశముతో పోల్చినచో క్రింది విధముగా చెప్పవచ్చును. "ఒక దేశము పేదదేశము, ఎందులకనగా అది పేదల యొక్క దేశము".

పేదరికపు విషవలయము డిమాండ్ మరియు సప్లై వలన ఇరువైపులా బాధింపబడును

సరఫరా (సప్లై) వైపు, తక్కువ వాస్తవిక ఆదాయం తక్కువ పొదుపును సూచించును. తక్కువ పొదుపు తక్కువ పెట్టుబడికి మరియు మూలధన లోటుకు దారితీయును. మూలధనములో లోటు వలన ఉత్పాదకత తగ్గి, అల్ప ఆదాయమే లభించును. తర్వాత సరఫరా వలన కూడా పేదరికపు విషవలయం ఏర్పడును.

గిరాకీ (డిమాండు) పరంగా చూసినట్లైతే, తక్కువ వాస్తవిక ఆదాయం వలన తక్కువ గిరాకీ రూపొంది, తక్కువ పెట్టుబడికి, తక్కువ మూలధనమునకు తద్వారా అల్ప ఉత్పాదకత మరియు అల్పాదాయం రూపొందుట వలన, పేదరికపు విషవలయం ఏర్పడుచున్నది.

11.6.1 పేదరికపు విషవలయమును విచ్ఛిన్నం చేయు ప్రక్రియ (Breaking the Vicious Circle of Poverty)

సరఫరా వైపున పేదరికపు విష వలయం, తక్కువ పొదుపు మరియు తక్కువ పెట్టుబడి ద్వారా కొనసాగును. అందువలన ఆర్థికముగా వెనుకబడిన దేశములలో పెట్టుబడిని, మూలధన నిర్మాణమును ఎక్కువ చేసినపుడు వినియోగము ఎక్కువగా ఉండవలెను.

డిమాండ్ వైపు ఉన్న పేదరికపు విషవలయమును విచ్ఛిన్నం చేయుటకు నర్క్సే సమతుల్య వృద్ధిని సూచించెను. ఒక దేశము, ఒకే సమయంలో వేర్వేరు వృత్తులలో పెట్టుబడులు పెట్టినచో శ్రామికులకు ఆయా వృత్తులలో ఉపాధి లభించును. వారు ఇతర వృత్తులలో ఉత్పత్తి అయిన వస్తువులకు వినియోగదారులుగా మారెదరు. వీరు ఇతర వృత్తుల ఉత్పత్తులను కొనుగోలు చేయు సమయమున సమతుల్య వృద్ధి జరుగునని నర్క్సే పేర్కొనెను. ఈ విధంగా డిమాండ్ వైపు ఉన్న పేదరిక విషవలయమును అడ్డుకొనవచ్చును.

11.7 ప్రణాళికా రచన (Planning)

ప్రణాళికా రచన అర్థం

కేంద్ర ప్రణాళికా సంఘముచే చక్కగా రూపకల్పన చేయబడి, ముందుగా నిర్ణయించబడిన లక్ష్యములను, ఉద్దేశ్యములను సాధించు ప్రక్రియనే ప్రణాళికా అందురు. ఆర్థిక, రాజకీయ, సామాజిక మరియు సైనిక లక్ష్యములను ప్రణాళిక పరచడం ద్వారా సాధించవచ్చును.

ప్రణాళిక – నిర్వచనములు

ఆర్థిక ప్రణాళిక అనునది "ప్రైవేటు యాజమాన్యపు ఉత్పత్తి మరియు వినియోగ కార్యకలాపములను ఉమ్మడిగా కట్టడి చేయుటను లేదా అణచివేయుటను సూచించును". – రాబిన్స్

"ఆర్థిక ప్రణాళిక అనునది ఎంచుకోబడిన లక్ష్యములను సాధించుటకు ఆ పదవిలో గల వారు నిదానముగా ఆలోచించి, అందుబాటులో గల సహజ వనరులను పెద్ద మొత్తంలో ఉపయోగించుటకుగాను సూచించు సూచనలే అగును". – డాల్టన్

11.7.1 భారతదేశంలో ఆర్థిక ప్రణాళికా రచన (Economic Planning in India)

ఒక నిర్ధిష్ట కాలంలో సాధించవలసిన లక్ష్యములను, ముందస్తుగా నిర్ణయించబడిన ఆర్థిక లక్ష్యాలను, సూచనలను ఆధారితం చేసుకొని,

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 246 10-03-2023 11:52:15

నిర్ణయించబడిన పథకములను, ప్రణాళికలను కలిగిన ఒక పథకరచనయే ఆర్థిక ప్రణాళిక అగును. ప్రస్తుతమున్న ఆర్థిక ప్రణాళిక ఆలోచనలు చాలా క్రొత్తవి, కాని మార్క్స్ సోషలిజం భావనలలో కొంత వరకు పాతుకుపోయినది. 20వ శతాబ్దంలో, కొంత మంది మేధావులు, ఆర్థికవేత్తలు, సిద్ధాంతకర్తలు ఐరోపా పరిస్థితులను ముందుంచి, పెట్టుబడిదారి విధానము మరియు తద్వారా రూపొంద గల సామాజిక అసమానతలను తొలగించుటకు ప్రభుత్వపు జోక్యము అవసరమని పేర్కొనిరి.

1928లో సోవియట్ యూనియన్ మొదటిసారి ఆర్థిక ప్రణాళికను అవలంబించినది. ఈ ప్రణాళికల ద్వారానే సోవియట్ యూనియన్ అగ్రరాజ్యంగా ఎదిగినది. 1930వ సం॥ లో ఏర్పడిన ఆర్థిక మాంద్యము అమెరికా ప్రజల కొనుగోలు శక్తిని తగ్గించి, క్లిష్టమైన పరిస్థితులను ఏర్పరచడంతో ఆర్థిక ప్రణాళిక ఆలోచన బలపడినది. రెండవ ప్రపంచ యుద్ధము ద్వారా ఏర్పడిన పరిస్థితులు, దేశపు వనరులను అందరికి సమానముగా పంచవలసిన నిర్బంధమును ఏర్పరచినవి. యుద్ధానంతర ప్రభావాలను నిర్వహించుటకు ప్రణాళికలను సిద్ధపరచడమే సరియైన ఆలోచన అనెడి భావన ప్రబలసాగినది.

భారతదేశ స్వాతంత్ర్యానంతరం 1948వ సం॥లో పారిశ్రామిక విధానం ప్రకటించబడినది. ఈ విధానం కేంద్ర ప్రణాళికా సంఘమును మరియు మిశ్రమ ఆర్థిక విధానాన్ని ప్రతిపాదించినది. భారత రాజ్యాంగం జనవరి 26, 1950 వ సం॥ లో ప్రణాళికా సంఘం ఏర్పాటు చేయబడినది. మార్చి15, 1950న ప్రణాళిక సంఘము ఏర్పాటు చేయబడి, 1951, ఏప్రిల్4న మొదటి పంచవర్ష ప్రణాళిక అమలుతో (1951–56) ప్రణాళికాకాలము ప్రారంభమైంది. భారతదేశములో ప్రణాళిక కార్యక్రమం యొక్క పరిణామ అభివృద్ధిని క్రింది సంఘటనల ద్వారా అర్థము చేసుకొనవచ్చును.

1. **సర్.ఎం.విశ్వేశ్వరయ్య (1934):** ప్రముఖ ఇంజనీర్ మరియు రాజకీయవేత్తయైన సర్.ఎం.విశ్వేశ్వరయ్య 1934లో ఆర్థిక ప్రణాళికకు పునాది వేసెను. ఇతను తన ప్రణాళికగా పది సంవత్సరముల ప్రణాళికను తను రచించిన పుస్తకమైన "ప్లాన్డ్ ఎకానమి ఆఫ్ ఇండియా"లో ప్రస్తావించెను.

2. **జవహర్‌లాల్ నెహ్రూ (1938):** జాతీయ ప్రణాళికా సంఘమును ఏర్పరచెను. ఆనాటి రాజకీయ పరిస్థితులు మరియు రెండవ ప్రపంచ యుద్ధ కారణంగా ఇతని ప్రయత్నములు కొనసాగలేదు.

3. **బాంబే పథకము (1940):** బొంబాయికి చెందిన 8 మంది ప్రముఖ పారిశ్రామికవేత్తలు బాంబే పథకమును ప్రతిపాదించిరి. ఇది 15 సంవత్సరముల పెట్టుబడి ప్రణాళిక.

4. **ఎస్.ఎన్. అగర్వాల్ (1944):** ఇతను "గాంధేయ ప్రణాళిక" అను పథకమును 1944లో రూపొందించెను.

5. **ఎం.ఎన్.రాయ్ (1945):** "పీపుల్స్ ప్లాన్" అను ప్రణాళికను సిద్ధము చేసెను. ఇది వ్యవసాయ ఉత్పత్తులు మరియు పంపిణీ ప్రక్రియను యాంత్రీకరించుటను మరియు వినియోగవస్తువులను ప్రభుత్వమే పంపిణీ చేయుటను ప్రతిపాదించినది.

6. **జయప్రకాశ్ నారాయణన్ (1950):** గాంధేయ ప్రణాళిక మరియు వినోబా భావేల ఆలోచనలతో ప్రేరణ చెంది "సర్వోదయ ప్రణాళిక" అను పథకమును ప్రతిపాదించెను. ఈ ప్రణాళిక యందు వ్యవసాయానికి మాత్రమే కాక చిన్న మరియు కుటీర పరిశ్రమలకు కూడా ప్రోత్సాహము ఇవ్వబడినది.

అదే సంవత్సరములో పై ఆరు ప్రణాళికలను నిశితంగా పరిశీలించి, పంచవర్ష ప్రణాళికలను అమలు చేయుటకుగాను భారతదేశమునందు

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 247 10-03-2023 11:52:15

ప్రణాళికా సంఘమును జవహర్‌లాల్ ఏర్పరచెను. అతను భారత ప్రణాళికా సంఘము యొక్క మొదటి అధ్యక్షుడు.

11.7.2 ప్రణాళికా రచనకైన అనుకూల భావనలు (Case for planning)

ఆర్థిక ప్రణాళికారచన క్రింద పేర్కొనిన ఆకాంక్షల వలన రూపొందెను.

1. **మార్కెట్ యంత్రాంగమును వేగవంతం మరియు బలోపేతం చేయుట:** అభివృద్ధి చెందని దేశములలో మార్కెట్ యంత్రాంగం అసంపూర్ణంగా ఉండుటకు అవగాహన కొరత మరియు ప్రాభల్యము చెందకుండుటయే కారణముగా ఉన్నది. దేశమునందలి పలు ప్రాంతములలో ధన రహిత వర్తకము జరుగుచున్నది. వస్తువులు, ఉత్పత్తి కారకములు, ద్రవ్య మరియు మూలధన మార్కెట్ల వ్యవస్థాపన మొదలగునవి సరిగ్గా లేకుండుట కారణముగా ఉన్నది. అందువలన ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థ స్వేచ్ఛా వాణిజ్య వ్యవస్థకు మంచి ప్రత్యామ్నాయంగా పరిణించబడుచున్నది.

2. **నిరుద్యోగ తొలగింపుకు:** మూలధన కొరత, పెరుగుతున్న శ్రామికుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధి కల్పించడం ప్రభుత్వములకు ఒక సవాలుగా ఉన్నది. అభివృద్ధి చెందని దేశములలో నిరుద్యోగ తొలగింపు మరియు పరోక్ష నిరుద్యోగత తొలగింపుకు ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థ ఆవశ్యకముగా ఉన్నది.

3. **సమతుల్య అభివృద్ధిని సాధించుటకు:** పలు ఆర్థిక రంగపు కార్యకలాపాల కొనసాగింపుకు సరిపడు పెద్ద సంస్థలు లేని పరిస్థితులలో ప్రణాళికా సంఘము సమతుల్య అభివృద్ధిని ఏర్పరచుటకు సహాయపడును. అభివృద్ధి చెందని దేశములలో వ్యవసాయం, వర్తకము, సామాజిక నిర్మాణము, స్వదేశీ మరియు విదేశీ వాణిజ్యము మొదలగు రంగముల అభివృద్ధి, ఒక దేశము యొక్క ఆర్థిక అభివృద్ధిని వేగవంతము చేయుటకు అవసరమగుచున్నది.

i) **వ్యవసాయం మరియు పారిశ్రామిక రంగముల అభివృద్ధి:** వ్యవసాయము మరియు పారిశ్రామికరంగములు పరస్పరం ఒకదానిపై ఒకటి ఆధారపడటం వలన పారిశ్రామిక రంగంతో పాటు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరమున్నది. వ్యవసాయ రంగమును పునర్వ్యవస్థీకరించు సమయములో ఆ రంగపు మిగులు శ్రామికశక్తిని పారిశ్రామిక రంగము గ్రహించుకొనును. వ్యవసాయరంగ అభివృద్ధి వలన పారిశ్రామిక రంగమునకు అవసరమయిన ముడి సరుకులు లభించును. తద్వారా వ్యవసాయ రంగముతో బాటు పారిశ్రామిక రంగము కూడా అభివృద్ధి చెందును.

ii) **మౌలిక సదుపాయముల అభివృద్ధి:** వ్యవసాయ మరియు పారిశ్రామిక రంగముల అభివృద్ధి, ఆర్థిక మరియు సాంఘిక మౌలిక సదుపాయముల నిర్మాణము లేనిచో సాధ్యమగదు. వ్యవసాయం మరియు పారిశ్రామిక రంగముల అభివృద్ధికి కాలువలు, రహదారులు, రైలు మార్గములు, శక్తి వనరులు మొదలగు వాటిని సమకూర్చుట ఎంతో ప్రాముఖ్యము. మౌలిక సదుపాయముల ఏర్పాటుకు అధిక మూలధనము మరియు దీర్ఘ కాలమునకు ప్రయోజనము కల్పించు కొన్ని సంవత్సరములు అవసరము. ప్రభుత్వము మాత్రమే ఆర్థిక ప్రణాళికల ద్వారా బలమైన మౌలిక వసతులను అందించగలదు.

iii) **ద్రవ్య మరియు మూలధన మార్కెట్ల అభివృద్ధి:** స్వదేశీ మరియు విదేశీయ వాణిజ్యముల అభివృద్ధికి వ్యవసాయరంగము, పారిశ్రామిక రంగముల అభివృద్ధితో పాటు సామాజిక మరియు ఆర్థిక రంగముల భాగస్వామ్యమే

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 248 10-03-2023 11:52:15

కాక ఆర్థిక సంస్థల భాగస్వామ్యము కూడా ఆవశ్యకముగా ఉన్నది. ద్రవ్య మరియు మూలధన మార్కెట్లు అభివృద్ధి చెందని దేశములలో సరిపడా లేవు. ఈ అంశము పారిశ్రామిక మరియు వాణిజ్య అభివృద్ధికి అద్దంకిగా ఉన్నది. కాబట్టి, క్రమబద్ద ద్రవ్య మరియు మూలధన మార్కెట్లను రూపొందించుటకు ప్రణాళిక ఆవశ్యకమగుచున్నది.

4. పేదరికం మరియు అసమానతల తొలగింపుకు: అభివృద్ధి చెందని దేశాలకు తమ జాతీయ మరియు తలసరి ఆదాయమును పెంచుకొనుటకు, అసమానతలు మరియు పేదరికమును తగ్గించుటకు, మెరుగైన ఉపాధి అవకాశములు ఏర్పరచుటకు ప్రణాళిక పరచడము ఒక్కటే మార్గముగా ఉన్నది. కాని గత 65 ఏళ్ళలో భారతదేశంలో ఇది జరిగినదా?

కాబట్టి ఆర్థర్ లూయిస్, " ఆర్థికంగా వెనుకబడిన దేశములలో జాతీయ ఆదాయమును పెంచుటకు సమగ్ర ప్రయత్నములు ఎంతో ప్రాముఖ్యము, ఇందుకు గాను ప్రణాళిక పరచడం అనునది మార్గములను, పద్ధతులను కలిగియున్న ఒక సాధనముగా ఉన్నది". అని ప్రస్తావించెను.

11.7.3 ప్రణాళిక రచనకైన ప్రతికూల వాదనలు (Case against planning)

మార్కెట్ యంత్రాంగం వైఫల్యం చెందడం వలన, ఆర్థిక కార్యకలాపములలో ప్రభుత్వం సరియైన ప్రణాళికల ద్వారా జోక్యం చేసుకొనవలసిన పరిస్థితి ఏర్పడెను. అభివృద్ధి చెందిన దేశములలో ఆర్థిక స్థిరీకరణను సాధించుట, ఆర్థికంగా వెనుకబడిన దేశములలో ఆర్థిక వృద్ధిని చేరుకొనడం అనునవి ఆర్థిక ప్రణాళిక యొక్క ముఖ్య లక్ష్యములు. ఆర్థిక ప్రణాళికను ఎటువంటి కొరతలు లేని ఆర్థిక విధానముగా పరిగణించలేము. ఇది ప్రైవేట్ కార్యకలాపములను మందగించవచ్చును. ఎంపిక స్వేచ్ఛను దెబ్బతీయవచ్చు. భారి పరిపాలనా వ్యయాన్ని కలిగియుండును. ధర నిర్ణయ రేటును క్రమబద్ధీకరించుటను సరిచేయును. ప్రణాళిక రచనకైన ప్రతికూల వాదనలను, కొరతలను దిగువ గమనించవచ్చును.

1. స్వేచ్ఛా లేమి

నిర్ణయాల ఎంపికలో స్వేచ్ఛ లేనందువలన, ఇది ఆర్థిక వృద్ధికి అడ్డంకిగా ఉన్నది. ఆర్థిక ప్రణాళిక నియంత్రణల మరియు పరిమిత పద్ధతులను విధించడం ద్వారా ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వలే ఉన్నది. స్వేచ్ఛా ఆర్థిక వ్యవస్థ యందు వినియోగం, వృత్తిని ఎంపిక చేయు స్వేచ్ఛ, ఉత్పత్తి మరియు ధర నిర్ణయం చేయుటలో స్వేచ్ఛగా వ్యవహరింపగలరు. కాని ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో క్లిష్టమైన నిర్ణయములన్నియూ జాతీయ ప్రణాళికా కేంద్రముచే తీసుకొనబడుచున్నవి. ఇది వినియోగదారులను, ఉత్పత్తిదారులను మరియు శ్రామికులను కట్టడి చేయుచున్నది. హాయక్ రచించిన "రోడ్ టు సెర్ఫోడమ్" అను పుస్తకములో ఆర్థిక ప్రణాళిక ప్రజల ఆర్థిక స్వేచ్ఛను కట్టడి చేసి దేశమును మందస్థితికి దిగజార్చునని పేర్కొనెను. ప్రభుత్వపు ఆలోచనలు అన్ని సమయములందు హేతుబద్ధముగా ఉండుట లేదు. కాని ప్రైవేటు ఉత్పత్తిదారులకు ఆర్థిక స్వాతంత్ర్యము ఇచ్చునప్పుడు, అది వారి ఇష్టానుసారము ఉపయోగించబడి ప్రజా శ్రేయస్సు పట్టించుకోబడదు. అంతేగాక లాభమునకు మాత్రమే అధిక ప్రాముఖ్యత ఇవ్వబడును.

2. చొరవ లేమి

కేంద్రీకృత ప్రణాళిక యందు ఆర్థిక కార్యకలాపములు మరియు నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఉండదు. ఆర్థిక ప్రణాళిక సాధారణ విధానాన్ని అనుసరించడం ద్వారా వృద్ధిలో స్తబ్దతను ఏర్పరచును. ఇది వృద్ధిని క్రింది మార్గములలో ప్రభావితం చేయును.

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 249 10-03-2023 11:52:15

అ) ప్రైవేటు యాజమాన్యమునకు అవకాశం లేనందువలన లాభ దృష్టిని తగ్గించి, వ్యవస్థాపకులు సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకొనుటను, అందులో కలుగు నష్టములను భరించు తత్వమును తగ్గించుచున్నది. అపరిమితమైన లాభాపేక్ష నూతన పద్ధతులను అన్వేషించుటకు మరియు వాటిని ఆదరించుటకు అందులో కలుగు నష్టములను భరించి నూతనత్వమును పరిచయం చేసి లాభాపేక్షను ప్రోత్సహించును. కాని ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానములో ఇటువంటి ప్రోత్సాహము ఉండదు.

ఆ) ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో, ప్రజల ప్రయత్నములు, నైపుణ్యములు మరియు ఉత్పత్తి నైపుణ్యము మొదలగు అంశములను పరిగణనలోకి తీసుకోకుండా అందరికి సమానమైన ఫలితములు లభించును. కనుక కొత్త మరియు క్లిష్టభరిత వ్యాపారములు చేపట్టుటకు ఎవ్వరూ ఆసక్తి చూపరు.

ఇ) ఉన్నత పదవులందు గల అధికారులు అధికార దుర్వ్రయోగం చేయు స్థితి ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థలో అనివార్యముగా ఉన్నది. ప్రభుత్వ సేవలను ఉపయోగించుటలో సమయం వృధా అగుచున్నది. ఇది ఉత్పత్తి కార్యకలాపములను దెబ్బతీయుచున్నది.

3. అధిక నిర్వహణ వ్యయం

పారిశ్రామికీకరణ, సామాజిక న్యాయం మరియు ప్రాంతీయ సమతుల్యత వంటి ఉన్నత లక్ష్యాలను ఆర్థిక ప్రణాళిక కలిగియున్నప్పటికి, అందుకు గాను ప్రభుత్వము చేయు ఖర్చు, పొందబోవు ప్రయోజనముల కంటే అధికముగా ఉన్నది. దత్తాంశములను సేకరించి, ప్రణాళికలను రూపొందించి, అమలు పరచుటకు అధిక సిబ్బంది అవసరమగుచున్నది. లూయిస్ దీనిని గురించి ప్రస్తావించునపుడు "మంచి ప్రణాళికను రూపొందించుటకు పెక్కు ఆర్థిక నిపుణుల అవసరము"న్నదని పేర్కొనెను. సరియైన దత్తాంశముల కొరత, తప్పుగా లెక్కించడం, ప్రణాళికను సక్రమంగా అమలు చేయకపోవడం వంటివి వనరులను వృథా చేసి మిగులు లేదా కొరత స్థాయికి తెచ్చును.

4. ముందస్తు గణింపులో గల ఇబ్బందులు

స్వేచ్ఛా ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వము, ధర విధానం, డిమాండ్ మరియు సరఫరా మరియు పంపిణీ మొదలగునవి స్వయంచాలక సర్దుబాటులో ఒకటిని ఒకటి సరిచేసుకొనును. ఉత్పత్తిదారులు మరియు వినియోగదారులు ధర మార్పుల ఆధారంగా వారి సరఫరా మరియు డిమాండ్‌ను సర్దుబాటు చేయుదురు. ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్వవస్థ గల దేశంలో ఇటువంటి సౌకర్యము లేదు. వినియోగం మరియు ఉత్పత్తి స్థాయిలను ముందస్తుగా గణించుట కష్టతరము. మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలో అదనపు సరఫరా మరియు అదనపు డిమాండ్ ఏర్పడవచ్చును. అమెరికా వంటి దేశములలో ఈ పరిస్థితి ఏర్పడియున్నది.

ప్రణాళికకు వ్యతిరేకంగా గల వాదనలన్నియూ కేంద్రీకృత ప్రణాళికకు సంబందించినవి. విస్తరించబడిన ప్రణాళికా విధానము, మిశ్రమ ఆర్థిక వ్యవస్థ గల దేశములలో ప్రైవేటు యాజమాన్యం మరియు ప్రభుత్వ రంగములకు సమాన ప్రాధాన్యతను ఇచ్చి సమర్థవంతంగా పనిచేయుచున్నది. ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థ మార్కెట్ ఆర్థిక వ్యవస్థ కంటే సమర్థవంతంగా యున్నట్లు కనిపించుచున్నది. ప్రభుత్వ జోక్యమును, మార్కెట్ యంత్రాంగమును సరియైన విధానంలో అనుమతించడం వలన వేగవంతమైన మరియు స్థిరమైన ఆర్థికాభివృద్ధిని, సాంఘిక సమానత్వమును ప్రణాళికబద్ధమైన ఆర్థిక వ్వవస్థ ద్వారా సాధించవచ్చునని అర్థం చేసుకొనవలెను.

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 250 10-03-2023 11:52:15

11.8

ప్రణాళికా రకములు (Types of planning)



ఆర్థిక ప్రణాళికా అనునది ఒక నిర్దిష్ట వ్యవధిలో ఆర్థికాభివృద్ధికి కావలసిన లక్ష్యాలను సాధించుటకు చేయు ప్రయత్నముల ప్రక్రియ. ఇది, సిద్ధాంత పరంగా మరియు ఆచరణాత్మక పర ఆధారంగా పలు రకములుగా విభజింపబడుచున్నది.

1. ప్రజాస్వామ్య మరియు నిరంకుశత్వ ప్రణాళికా:

నిరంకుశత్వ ప్రణాళిక



కేంద్ర ప్రణాళికా సంఘము ద్వారా పథకమును రూపొందించి, ప్రభుత్వపు అన్ని ఆర్థిక కార్యకలాపములను కట్టడి చేయుచు, తన ప్రమేయం మేరకు నడుచుకొనుటయే నిరంకుశత్వ ప్రణాళికా విధానము.

ప్రణాళికను రూపొందించడం మరియు అమలు చేయడంలో గల అన్ని కార్యకలాపములలో ప్రజలు పాలు పంచుకొను విధానమునే ప్రజాస్వామ్య ప్రణాళిక అందురు. ఇది, ప్రభుత్వము, ప్రైవేటు మరియు సామాన్య ప్రజలు మొదలగు వారి ఆలోచనలను సంప్రదించిన పిదప రూపొందించబడి, వారి ద్వారానే అమలు చేయబడు విధానము అగును. ప్రణాళికా సంఘము ద్వారా రూపొందించబడిన విధాన మార్గములను తూచ తప్పకుండా అనుసరించవలసిన ఆవశ్యకము లేదు. దీనిని ఆ దేశపు పార్లమెంటు ఆమోదించవచ్చు లేదా ఆమోదించకపోవచ్చు లేదా సవరించవచ్చు.

నిరంకుశత్వ ప్రణాళికలో అన్ని ఆర్థిక కార్యకలాపాలు కేంద్ర నియంత్రణ మరియు మార్గదర్శకత్వం ప్రకారం జరుగు ఒకే ప్రణాళికకు అనుగుణంగా ఉండును. వినియోగం, పెట్టుబడి, మారకము మరియు పంపిణీలన్నియూ వారి ప్రభుత్వమే నియంత్రించును. అధికారిక ప్రణాళికయందు ప్రణాళికా బృందమే సర్వోన్నత అంగము. ఈ అంగమే ప్రణాళిక యొక్క లక్ష్యాలు, పథకాలు, కేటాయింపులు, పద్ధతులు అమలుచేయు విధానాలను తీర్మానించును.

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 251 10-03-2023 11:52:16

2. కేంద్రీకృత మరియు వికేంద్రీకృత ప్రణాళిక:



కేంద్రీకృత ప్రణాళిక మరియు వికేంద్రీకృత ప్రణాళిక

కేంద్రీకృత ప్రణాళిక యందు, అన్ని స్థాయిలలోను ప్రణాళిక సంబందిత కార్యకలాపములు కేంద్ర ప్రణాళికా సంఘపు ఆదీనములో ఉండును. ప్రణాళికా సంఘమే ప్రణాళికలను రూపొందించును, లక్ష్యములను ఎన్నుకొనును మరియు తీర్మానించును. మరో మాటలో చెప్పాలంటే దీనిని "పై స్థాయి నుండి చేయు ప్రణాళిక" అని అనవచ్చును.

వికేంద్రీకృత ప్రణాళికలో కేంద్ర ప్రణాళికా సంస్థల జోక్యం లేకుండా, స్థానిక సంస్థలు మరియు సంస్థలు పథకములను రూపొందించి, అమలు చేయును మరియు పర్యవేక్షించును. అందువలన దీనిని "క్రింది స్థాయి ప్రణాళిక" అందురు.

3. మార్గదర్శకత్వపు ప్రణాళికా మరియు ప్రేరేపిత ప్రణాళిక: ప్రణాళిక కేంద్రపు మార్గదర్శకత్వం ద్వారా ప్రణాళికను రూపొందించి, పథకమును అమలునకు తెచ్చినచో దానిని మార్గదర్శకత్వపు ప్రణాళికా అందురు. ముందస్తుగానే నిర్ణయించబడిన లక్ష్యములు ప్రాధాన్యతలకు ఆధారంగా పథకము అమలు చేయబడును.

ప్రణాళికా సంఘము నిర్ణయించిన లక్ష్యములను పలు విధ ఆర్థిక మరియు ద్రవ్య సంబంద మార్గముల ద్వారా ప్రేరణ కలిగించి, దాని కార్యకలాపములు ప్రజలచే ఆచరించబడుటనే ప్రేరేపిత ప్రణాళికా అందురు. రాయితీ వంటి సౌకర్యములు కల్పించబడి ఒక వస్తువును ఉత్పత్తి చేయవచ్చును. ఇది వ్యక్తిగత స్వేచ్ఛను తగ్గించక తగిన ఫలితములను ఇవ్వగల స్వభావమును కలిగియున్నది.

4. సూచనా ప్రణాళిక విధానం మరియు అత్యవసర ప్రణాళికా విధానం: మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కలిగియున్న దేశములకు అనువైన ప్రణాళికా విధానముగా "మోనట్ విధానము" కలదు. దీనిని ఫ్రాన్సు దేశము 1947 నుండి 1950 వరకు అమలు పరచినది. ప్రణాళికా సంఘము సూచించిన లక్ష్యములను సాధించు పద్ధతులను చిట్కాలుగా రూపొందించి, వాటిని ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు, వినియోగ సంఘములు, ఆర్థిక సంస్థలు మరియు శాఖ సంబందిత ఇతర నిపుణలతో సంప్రదించిన పిదప అమలుచేయు ప్రణాళికనే సూచనా ప్రణాళికా విధానం అందురు. ప్రణాళిక యొక్క ముఖ్య విధి వివిధ ఆర్థిక యూనిట్ల సమన్వయం ప్రైవేటు రంగానికి ప్రభుత్వం అన్ని రకాల సాకర్యాలను కల్పించి లక్ష్యములను సాధించుటకు ప్రోత్సహించును.

అత్యవసర ప్రణాళికా విధానములో, ప్రణాళికను రూపొందించడంలో మరియు అమలు చేయడంలో ప్రభుత్వమునకు ఎక్కువ అధికారము కలదు. ఒక ప్రణాళికను రూపొందించిన పిదప ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రణాళిక అమలు చేయబడును. రష్యా యొక్క మాజీ అధ్యక్షుడైన స్టాలిన్ "మన ప్రణాళికలు మనకైన సూచనలు" అని ప్రస్తావించెను. ప్రభుత్వమునకు మొత్తం వనరులపై పూర్తి నియంత్రణ ఉండును. ఈ పద్ధతిలో వినియోగదారుల సార్వభౌమాధికారం లేదు. ప్రభుత్వ విధానాలు మరియు పద్ధతులు మార్పు లేక స్థిరంగా ఉండును. చైనా మరియు రష్యా దేశములు ఈ ప్రణాళికను అవలంబించును.

5. స్వల్ప, మధ్యంతర మరియు దీర్ఘకాలిక ప్రణాళిక: ఒక సంవత్సర కాలములో అమలు చేయబడు ప్రణాళికలను స్వల్ప కాలిక ప్రణాళిక అందురు. దీనిని "నియంత్రణ పథకము", వార్షిక పథకము అని కూడా అందురు.

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 252 10-03-2023 11:52:16



మధ్యస్థ ప్రణాళికలు 3 నుండి 7 సంవత్సరాల కాల వ్యవధిని కలిగియుండును. కాని సాధారణముగా ఇవి ఐదేళ్ళ కాల ప్రణాళికలుగానే అమలుచేయబడుచున్నవి. దీర్ఘకాల ప్రణాళికలు 10 నుండి 30 సంవత్సరాల కాల వ్యవధిని కలిగి ఉంటాయి. వీటిని దృక్పథ ప్రణాళికలు అని కూడా అంటారు. ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులను పరిచయం చేయటమే దీర్ఘకాలిక ప్రణాళికల ముఖ్య ఉద్దేశ్యముగా ఉన్నది.

6. ద్రవ్య ప్రణాళిక మరియు భౌతిక ప్రణాళిక: ప్రణాళికను అమలుచేయుటకుగాను కావలసిన ధనమును ద్రవ్య రూపమున కేటాయించినచో అది ద్రవ్య ప్రణాళికగా పిలువబడును. అమలుకాక సహజ వనరులు మరియు యంత్రములు, మరియు మానవ వనరుల రూపమున కేటాయించబడినచో దానిని భౌతిక ప్రణాళిక అంటారు.

7. క్రియాత్మక మరియు నిర్మాణాత్మక ప్రణాళిక: ఒక దేశము యొక్క ఆర్థిక మరియు సామాజిక విధాన పద్ధతులను మార్పు చేయక, ఆర్థిక ఇబ్బందులను తగ్గించుటకు మార్గదర్శకత్వమును మాత్రము చేయు ప్రణాళికను క్రియాత్మక ప్రణాళిక అని అంటారు. ఆర్థిక వ్యవస్థలో తగిన మార్పులను చేసి తద్వారా లక్ష్యములను సాధించు ప్రణాళికనే నిర్మాణాత్మక ప్రణాళిక అని అంటారు. అభివృద్ధి చెందని దేశాలలో ఈ రకమైన ప్రణాళికను ఎక్కువగా అనుసరించెదరు.

8) సమగ్ర మరియు పాక్షిక ప్రణాళిక: దేశము యొక్క అన్ని ఆర్థిక సమస్యలను తీర్చుటకుగాను ఏర్పరచబడిన ప్రణాళికను సమగ్ర ప్రణాళిక అని అంటారు. కొన్ని ప్రత్యేక రంగములకు మాత్రమే లక్ష్య నిర్దేశ్యముచేసి దానిని సాధించుటకు గాను చేయబడిన ప్రణాళికను పాక్షిక ప్రణాళిక అని అంటారు.

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 253 10-03-2023 11:52:16

11.9 నీతి ఆయోగ్ (NITI Aayog)



NITI (National Institution for Transforming India) అను పదముల క్లుప్త సారాంశమే నీతి ఆయోగ్. దీనిని భారతదేశమును పరివర్తన గావించుటకుగాను ఏర్పరచిన జాతీయ సంస్థగా పరిగణించవచ్చును. దీనిని ప్రణాళికా సంఘమునకు ప్రత్యామ్నాయముగా ఏర్పరచుటకు ఆగస్టు 13, 2014న భారతదేశము తీర్మానించినది. దీని ప్రకారము మంత్రిమండలి అనుమతితో జనవరి 1, 2015న నీతి ఆయోగ్ ఏర్పాటు చేయబడినది. భారతదేశ ప్రధానమంత్రి నీతి ఆయోగ్ అధ్యక్షుడు. కేంద్ర మంత్రులు ఇందులో సభ్యులుగా కలరు. నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు దీని కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఉంటారు. దీని మొదటి ఉపాధ్యక్షులుగా అరవింద్ పనగారియా నియమించబడెను.

11.9.1 నీతి ఆయోగ్ విధులు (Functions of NITI Aayog)

నీతి ఆయోగ్ విధులు దిగువ జాబితాపరచబడినవి.

1) సహకార మరియు పోటీతత్వ సమాఖ్య పరిపాలన: జాతీయ విధానముల రూపకల్పనలో రాష్ట్రాలు చురుకుగా పాల్గొనుటకు వీలుకల్పించడం.

2) దేశపు కార్యకలాపములలో రాష్ట్రములను పాల్గొనచేయడం: దేశపు అభివృద్ధికైన ప్రాధాన్యతను మరియు వ్యూహాలలో రాష్ట్రముల భాగస్వామ్యాన్ని పెంపొందించడం.

3) వికేంద్రీకృత ప్రణాళిక: ప్రణాళికా రచనను క్రింది నుండి పైకి అను పద్ధతిలో సవరించడం.

4) ముందస్తు మరియు దృశ్య ప్రణాళిక: దేశము యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మధ్యస్థ మరియు దీర్ఘకాలిక వ్యూహాత్మక ప్రణాళికలను రూపొందించడం.

5) నిపుణుల సమాఖ్యను ఏర్పరచుట: ప్రభుత్వపు విధానములను రూపొందించుటకు, ప్రణాళికలను అమలుచేయుటకు బాహ్య పరిధిలో గల నిపుణులను సమైఖ్యపరచడం.

6) సమన్వయపరచడం: ప్రభుత్వములోని వివిధ స్థాయిలలో, ముఖ్యముగా బహుళ రంగములు కలిసి పనిచేయు ప్రదేశములలో ఏర్పడు సమస్యలను పరిష్కరించుటకు వారిని సంప్రదించడం, సమన్వయపరచడం ద్వారా తన విధులను నీతి ఆయోగ్ నిర్వర్తించుచున్నది.

7) వివాద పరిష్కారం: ప్రభుత్వ విధానములను వేగవంతముగా అమలుచేయుటకు, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వములకు మధ్య, రాష్ట్రముల మధ్య, ప్రభుత్వ రంగముల మధ్య నెలకొనియుండు వివాదముల పరిష్కారముకుగాను ఒక వేదికను ఏర్పరచును.

8) విదేశీ సంబంధములను సమన్వయపరచడం: విదేశీ నిపుణుల ఆలోచనలను, విదేశీ సంస్థల ద్వారా అందు ఆర్థిక వనరులను దేశపు అభివృద్ధికి ఉపయోగపరచుటకుగాను అందించు బాధ్యత సంస్థగా నీతి ఆయోగ్ ఉన్నది.

9) దేశీయ సలహాదారు: విధానములు మరియు ప్రణాళికలను రూపొందించుటకు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వములకు సలహాలను అందించును.

10) సామర్థ్యమును పెంపొందించును: ప్రభుత్వ రంగములలో సామర్థ్యమును పెంచుటకు సాంకేతిక నైపుణ్యమును పెంపొందించుటకు ప్రపంచ స్థాయిలో ప్రస్తుతం ఆచరణలో గల పద్ధతులను, నిర్వహణా వ్యూహాలను ఉపయోగించి సామర్థ్యమును పెంచు బాధ్యతలను నీతి ఆయోగ్ నిర్వర్తించుచున్నది,

11) పర్యవేక్షణ మరియు మదింపు చేయుట: ప్రభుత్వం అమలుచేయు ప్రణాళికలను నీతి ఆయోగ్ పర్యవేక్షించి, వాటి ఫలితములను మదింపు చేయుచున్నది.

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 254 10-03-2023 11:52:16



అటల్ ఇన్నోవేషన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ విధానము మొదలగునవి జల వనరులను సంరక్షించు విధముగాను, ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌కు జాతీయ వైద్య బోర్డుగా పేరు మార్చుటకు పార్లమెంటులో నీతి ఆయోగ్ నివేదికను సమర్పించినది.

నీతి ఆయోగ్ బాధ్యతను కూడా ఏర్పరచుచున్నది. దీని పర్యవేక్షణ మరియు మదింపుజేయు కార్యాలయం దేశములోని పలు రంగముల కార్యాలయముల దత్తాంశములను సేకరించి వాటిని మదింపుజేయును. రాష్ట్రములను ర్యాంకింగ్ పద్ధతిలో జాబితా పరచి పోటీ స్ఫూర్తిని పెంచును. నీతి ఆయోగ్ విజయములను కొంత కాలము తరువాత మదింపు చేయగలము.

సారాంశము

ఈ అధ్యాయం యొక్కమొదటి భాగములో 20వ శతాబ్దములో ఏర్పడిన ఆర్థిక వృద్ధి యొక్క ప్రాధాన్యత వివరించబడినది. ఆర్థిక వృద్ధి మరియు ఆర్థికాభివృద్ధి అను భావనలు ఒకే విధముగా అనిపించినప్పటికీ

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 255 10-03-2023 11:52:18

అందులో సూక్ష్మ వ్యత్యాసములుగలవని తెలియజేయబడినది. ఆర్థికాభివృద్ధిని నిర్ణయించు పలు కారకములు, ఆర్థిక కారకములు మరియు ఆర్థికేతర కారణములుగా వర్గీకరించి చూపబడినవి. ఆర్థికాభివృద్ధి ఆటంకమునకు పలు కారణములు ఉన్నప్పటికీ, పేదరిక విషవలయం ముఖ్య కారకముగా ఉన్నది.

అధ్యాయం యొక్క రెండవ భాగములో ప్రణాళికా రచనను వివరించడమైనది. మార్కెట్ యంత్రాంగం వైఫల్యమే ప్రణాళికా రచనకు కారణమైనది. ఇది రష్యా మరియు భారతదేశము వంటి మిశ్రమ ఆర్థిక వ్యవస్థ గల దేశములకు విస్తరించినది. పలు కారణములు మరియు వివాదములు ప్రణాళికా రచనకు అనువుగాను, కొన్ని కారణములు వ్యతిరేఖముగా ఉన్నవి. ప్రణాళిక పద్ధతులు ప్రభుత్వ నియంత్రణ ఆధారితంగా పలు రకములుగా ఉన్నవి. ఇది సమానత్వము గల దేశములలో నిరంకుశత్వ ప్రణాళికగాను, ఫ్రాన్స్ వంటి దేశములలో ప్రజాస్వామ్య మరియు సూచన ప్రణాళికా పద్ధతులు కలవు. భారత ప్రణాళికా సంఘమునకు ప్రత్యామ్నాయముగా నీతి ఆయోగ్ అను క్రొత్త సంస్థ స్థాపించబడుటను ఈ పాఠమునందు మనము నేర్చుకొంటిమి.

పదకోశము

- **వృద్ధి:** ఆర్థికవృద్ధి GDP లో పెరుగుదలను సూచించును.
- **అభివృద్ధి:** నిర్దిష్ట లక్ష్యాలు మరియు అవసరాలను తీర్చుటకు ఉపయోగించు శాస్త్రీయ మరియు సాంకేతిక పద్ధతులు.
- **సామాజిక సూచికలు:** ఆరోగ్యము, విద్య, పారిశుద్ధ్యం, నీరు మొదలైనవి ఆర్థికాభివృద్ధిని కొలుచు సూచికలు.
- **మూలధన నిర్మాణం:** ప్రస్తుత మూలధన నిల్వకు అదనంగా జోడించబడు నిల్వ.
- **ఆర్థిక ప్రణాళిక:** ద్రవ్య రూపమున వనరులను కేటాయించు ప్రక్రియ.
- **భౌతిక ప్రణాళిక:** వస్తువులు, మానవ వనరులు మరియు యంత్రములను వనరులుగా కేటాయించు ప్రక్రియ.
- **దృక్పథ ప్రణాళిక:** దీర్ఘకాలిక ప్రణాళిక అనగా 15 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలానికి చేయు ప్రణాళిక.
- **అభివృద్ధి చెందని ఆర్థిక వ్యవస్థ:** తక్కువ తలసరి ఆదాయం, పేదరికం, తక్కువ అక్షరాస్యత రేటు, తక్కువ ఆయు ప్రమాణం మొదలగు అంశములు తక్కువ అభివృద్ధిని సూచించును.
- **మానవ మూలధనము:** మానవులను అధిక ఉత్పత్తి నైపుణ్యము గలవారిగా మార్చు విద్య మరియు శిక్షణ మానవ మూలధనముగా పరిగణించబడుచున్నది.
- **పేదరికపు విషవలయము:** ఆర్థికముగా వెనుకబడిన దేశములలో కొన్ని కారణములచే అభివృద్ధి బాధించబడుటను సూచించుచున్నది.
- **ప్రణాళికా రచన:** నిర్దిష్ట కాల వ్యవధిలో లక్ష్యములను సాధించు దిశగా ఆర్థిక కార్యకలాపములను సాగించు ప్రక్రియ.

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 256 10-03-2023 11:52:18

నమూనా ప్రశ్నలు

భాగము - అ

సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. "ఆర్థిక వృద్ధితో కూడిన పునఃపంపిణి" క్రింది ఏ విధానం యొక్క నినాదం
   అ) సాంప్రదాయ విధానం
   ఆ) సంక్షేమ ఆధారిత నూతన విధానం
   ఇ) పారిశ్రామిక విధానం
   ఈ) పైవేవి కావు

2) ఈ క్రింది వాటిలో ఆర్థికవృద్ధి యొక్క లక్షణం కానిది ఏది?
   అ) అభివృద్ధి చెందిన దేశాలకు సంబంధించినది.
   ఆ) క్రమమైన మార్పు
   ఇ) పరిమాణాత్మక అంశం ఆధారితంగా ఏర్పడినది.
   ఈ) విస్తృత భావన

3) క్రింది వాటిలో అభివృద్ధి చెందని దేశముల లక్షణం ఏది?
   అ) పేదరికపు విషవలయం
   ఆ) వినియోగమును పెంచుట
   ఇ) పారిశ్రామికాభివృద్ధి
   ఈ) అధిక పట్టణీకరణ రేటు

4) క్రింది వానిలో ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే ఆర్థికేతర కారకమును గుర్తించుము.
   అ) సహజ వనరులు
   ఆ) మానవ వనరులు
   ఇ) మూలధన నిర్మాణము
   ఈ) విదేశీ వాణిజ్యము

5) ఆర్థికాభివృద్ధి _____ ను కొలుచును.
   అ) ఉత్పాదకత సామర్థ్య పెరుగుదల
   ఆ) నామమాత్రపు ఆదాయ పెరుగుదల
   ఇ) ఉత్పత్తి పెరుగుదల
   ఈ) పైవేవి కావు

6) సరఫరా వైపు నుండి నడుచు పేదరికపు విషవలయము ప్రకారము పేదదేశములు పేదదేశములుగానే ఉన్నవి, ఎందుకనగా
   అ) పొదుపు తక్కువగా ఉన్నది.
   ఆ) పెట్టుబడి తక్కువగా ఉన్నది.
   ఇ) సమర్థవంతమైన ప్రభుత్వం లేకపోవడం.
   ఈ) అ మరియు ఆ

7) క్రింది ప్రణాళికలలో ఏది వ్యవసాయ మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై దృష్టి సాధించినది?
   అ) ప్రజల ప్రణాళిక
   ఆ) బొంబాయి ప్రణాళిక
   ఇ) గాంధేయ ప్రణాళిక
   ఈ) విశ్వేశ్వరయ్య ప్రణాళిక

8) క్రింది ప్రణాళికలను సరియైన కాలక్రమములో అమర్చండి.
   అ) ప్రజల ప్రణాళిక
   ఆ) బొంబాయి ప్రణాళిక
   ఇ) జవహర్‌లాల్ ప్రణాళిక
   ఈ) విశ్వేశ్వరయ్య ప్రణాళిక

జవాబు ఐచ్ఛికాలు

అ)	(i)	(ii)	(iii)	(iv)
ఆ)	(iv)	(iii)	(ii)	(i)
ఇ)	(i)	(ii)	(iv)	(iii)
ఈ)	(ii)	(i)	(iv)	(iii)

9) క్రింది వానిలో ఎం.ఎన్.రాయ్ ప్రతిపాదించిన ప్రణాళిక ఏది?
   అ) కాంగ్రెస్ ప్రణాళిక
   ఆ) ప్రజల ప్రణాళిక
   ఇ) బొంబాయి ప్రణాళిక
   ఈ) పైవేవి కావు

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 257 10-03-2023 11:52:18

10) సూచనా ప్రణాళికను అమలుపరచిన దేశమేది?

అ) ఫ్రాన్స్ ఆ) జర్మన్

ఇ) ఇటలీ ఈ) రష్యా

11) స్వల్పకాలిక ప్రణాళికను _____ అని కూడా పిలుచుదురు.

అ) నియంత్రిత ప్రణాళిక

ఆ) అనియంత్రిత ప్రణాళిక

ఇ) రోలింగ్ ప్రణాళిక

ఈ) డి-రోలింగ్ ప్రణాళిక

12) దీర్ఘకాలిక ప్రణాళికను _____ అని కూడా పిలుచుదురు.

అ) ప్రగతిశీల ప్రణాళికలు

ఆ) అభివృద్ధి రహిత ప్రణాళికలు

ఇ) దృక్పథ ప్రణాళికలు

ఈ) దృక్పథ రహిత ప్రణాళికలు

13) దీర్ఘకాలిక ప్రణాళిక యొక్క ప్రాథమిక తత్వం దేశం యొక్క _____ మార్పు.

అ) ఆర్థిక

ఆ) వ్యవసాయ

ఇ) పారిశ్రామిక

ఈ) నిర్మాణాత్మక

14) సర్వోదయ ప్రణాళికను ప్రతిపాదించిన వారు ఎవరు?

అ) మహాత్మగాంధీ

ఆ) జయప్రకాశ్ నారాయణ్

ఇ) ఎస్.ఎన్.అగర్వాల్

ఈ) ఎమ్.ఎన్.రాయ్

15) భారతదేశములో ప్రణాళికా సంఘం ఏర్పాటు చేయబడిన సంవత్సరం _____

అ) 1950

ఆ) 1951

ఇ) 1947

ఈ) 1948

16) "ది రోడ్ టు సెర్ఫోడమ్" పుస్తక రచయిత ఎవరు?

అ) ఫ్రెటరిక్ హాయక్

ఆ) హెచ్.ఆర్.హిక్స్

ఇ) డేవిడ్ రికార్డో

ఈ) థామస్ రాబర్ట్ మాల్టస్

17) దృక్పథ ప్రణాళికను _____ అని కూడా అంటారు.

అ) స్వల్ప కాలిక ప్రణాళిక

ఆ) మధ్యస్థ ప్రణాళిక

ఇ) దీర్ఘకాలిక ప్రణాళిక

ఈ) పైవేవి కావు

18) NITI ఆయోగ్ _____ చే ఏర్పాటయినది.

అ) అధ్యక్షుని శాసనము

ఆ) భారతదేశ అధ్యక్షుని వ్యాపార కేటాయింపు షరతులు

ఇ) కేబినెట్ ఆమోదం

ఈ) పైవేవీ కావు

19) నీతి ఆయోగ్ (NITI AAYOG) యొక్క సరియైన ఆంగ్ల విస్తరణ _____

అ) National Institute to Transform India

ఆ) National Institute for Transforming India

ఇ) National Institution to Transform India

ఈ) National Institution for Transforming India

20) నీతి ఆయోగ్ యొక్క అధ్యక్షుడెవరు?

అ) ప్రధానమంత్రి

ఆ) రాష్ట్రపతి

ఇ) ఉపాధ్యక్షుడు

ఈ) ఆర్థిక మంత్రి

12th_Economics_Telugu_Medium_Chapter_11.indd 258 10-03-2023 11:52:18

సమాధానములు

1	2	3	4	5	6	7	8	9	10
ఆ	ఈ	అ	ఆ	ఇ	ఈ	ఇ	ఆ	ఆ	అ
11	12	13	14	15	16	17	18	19	20
అ	ఇ	ఈ	ఆ	అ	అ	ఇ	ఇ	ఈ	అ

భాగము - ఆ

క్రింది ప్రశ్నలకు ఒకటి రెండు వాక్యములలో సమాధానములు ఇవ్వండి

21) ఆర్థికాభివృద్ధిని నిర్వచించుము.

22) ఆర్థికాభివృద్ధి సూచికలను పేర్కొనుము.

23) ఆర్థిక వృద్ధి మరియు అభివృద్ధి మధ్యగల తేడాలను గుర్తించుము.

24) స్థూల జాతీయోత్పత్తి అనగానేమి?

25) ఆర్థిక ప్రణాళికను నిర్వచించుము.

26) ఆర్థికాభివృద్ధి యొక్క సామాజిక సూచికలను జాబితా పరచుము.

27) నీతి ఆయోగ్ విధులను తెలుపుము.

భాగము - ఇ

క్రింది ప్రశ్నలకు ఒక పేరాలో సమాధానం ఇవ్వండి.

28) పేదరికపు విషవలయం యొక్క ప్రధాన కారణాలను చిత్రపటముతో గుర్తించండి.

29) ఆర్థికాభివృద్ధిని నిర్ణయించు ఆర్థికేతర కారకములేవి?

30) పేదరికపు విషవలయమును ఎట్లు విచ్ఛిన్నం చేయవచ్చును?

31) భారతదేశములో ఆర్థిక ప్రణాళిక వ్యవస్థ యొక్క పరిణామ అభివృద్ధిని మదింపు చేయుము.

32) ప్రణాళికా రచనకైన అనుకూల భావనలను వివరించుము.

33) క్రియాత్మక మరియు నిర్మాణాత్మక ప్రణాళికల మధ్య తేడాను గుర్తించుము.

34) నీతి ఆయోగ్ విధులను తెలుపుము.

భాగము - ఈ

క్రింది ప్రశ్నలకు ఒక పేజీలో సమాధానం ఇవ్వండి

35) ఆర్థికాభివృద్ధిని నిర్ణయించు ఆర్థిక కారకములను చర్చించండి.

36) వివిధ రకములైన ప్రణాళికలను వివరించండి.

37) ప్రణాళికా రచనకైన ప్రతికూల భావనలను వివరించండి.

పరిశీలనా గ్రంథాలు

1. Jhingan M.L. (2011). The Economics of Development and Planning, 40th Edition, Vrinda Publications (P) Ltd.
2. Todaro M.P and Smith S.C, (2011). Economic Development , Addison Wesley, New York
3. Vaidehi Shriram Daptardar (2015): India: Economic Policies and Performances – 1947-48 to 2015-16, New Century Publications, New Delhi.

అధ్యాయము
12

గణాంక పద్ధతులు మరియు ఆర్థిక కొలతల పరిచయం (Introduction to Statistical Methods and Econometrics)

"గణాంకశాస్త్రం అనునది విజ్ఞానశాస్త్రమునకు వ్యాకరణము వంటిది".

కార్ల్ పియర్సన్

అభ్యసన లక్ష్యాలు

1 ఆర్థిక సమస్యలను విశ్లేషించడానికి ఉపయోగపడే కొన్ని గణాంక పద్ధతులను వివరించుట.

2 ఆర్థిక కొలతలు మరియు దాని అనువర్తనముల సంక్షిప్త విషయాన్ని పరిచయం చేయుట.

12.1 ప్రపంచ స్థాయిలో గణాంకశాస్త్రం యొక్క పుట్టుక మరియు దాని పెరుగుదల ఘట్టములు (Etymology and Milestones of Statistics in Global Level)

గణాంకశాస్త్రం (Statistics) అనే పదం పశ్చిమ దేశాలలో ఉద్భవించింది. దీనిని లాటిన్‌లో 'స్టాటస్' (status), జర్మన్‌లో 'స్టాటిస్టిక్ ఫ్రెంచ్‌లో 'స్టాటిస్క్' (statisque) వంటి వివిధ పేర్లతో పిలువబడుతుంది. వివిధ దేశాల రాజకీయ విజ్ఞానశాస్త్రము అని అర్థము వచ్చు విధముగా గాట్ఫ్రైడ్ అచెన్వాల్ 1749లో 'స్టాటిస్టిక్' అను పదాన్ని ఉపయోగించారని చెబుతారు. ఈ పేర్లన్నీ రాజకీయ స్థితిని సంక్షిప్తంగా వివరించును.

1845లో ఫ్రాన్సిస్ GP నీసన్ రచించిన "జీవ గణాంకాల తోడ్పాటు" (Contributions to vital Statistics) అను శీర్షిక గణాంకశాస్త్రంలో ప్రచురించబడిన మొదటి పుస్తకం. ఇది ప్రజల జనన, మరణ సంబంధ దత్తాంశాన్ని క్రమానుసారంగా అధ్యయనం చేస్తుంది.

గణాంకశాస్త్ర పితామహుడు



రొనాల్డ్ ఫిషర్

గత శతాబ్దంలో ఇంగ్లాండులో జన్మించిన జీవశాస్త్రవేత్త రొనాల్డ్ ఫిషర్ గణాంక శాస్త్రంలో ప్రాథమిక సూత్రాలను అభివృద్ధి చేశాడు. అతని గణాంకశాస్త్ర అధ్యయనాలు పరిణామక్రమం మరియు ఆధునిక జన్యుశాస్త్రం విశ్లేషణకు ఆధారంగా ఉన్నాయి.

గణాంక శాస్త్రానికి స్మారక సహకారాన్ని R.A. ఫిషర్ (1890–1962) జీవపరిమాణం, జన్యుశాస్త్రం, విద్య, వ్యవసాయం మరియు ఇతర

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 260 10-03-2023 11:52:19

రంగాలకు విస్తరించాడు. ఇంకా ఇతను అంచనా సిద్ధాంతం, వైవిధ్య విశ్లేషణ మరియు పరిశోధనల రూపకల్పనలకు మార్గదర్శకునిగా ఉండెను. అందువలన ఇతనిని "గణాంక శాస్త్ర పితామహుడు" అని పిలుస్తారు.

12.2 భారతదేశములో గణాంకశాస్త్ర పరిణామక్రమం (Evolution of Statistics in India)

చంద్ర గుప్త మౌర్యుని పాలనలో, జననాలు మరియు మరణాల నమోదుతో సహా కీలకమైన ఆయురారోగ్య గణాంకాలను నిర్వహించే వ్యవస్థ ఉందని చరిత్ర నుండి ఆధారములు రుజువు చేస్తున్నాయి. క్రీ.పూ 300కి ముందే కౌటిల్య అర్థశాస్త్రంలో ఇటువంటి ఆధారములు చూడవచ్చును. "ఐని ఎ-అక్బరి" (1596-97) పుస్తకంలో అక్బర్ పాలనలో నిర్వహించిన గణాంక మరియు పరిపాలనా సర్వేల గురించి ప్రస్తావించబడింది. పి.సి.మహాలనోబిస్ ఆధునిక గణాంకశాస్త్ర స్థాపకుడిగా మరియు భారతదేశంలో గణాంకశాస్త్ర పితామహుడిగా ప్రసిద్ధి చెందారు. 2007 నుండి ప్రతి సంవత్సరం జూన్ 29వ తేదీ ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని గణాంక దినోత్సవంగా జరుపుకుంటారు.



పి.సి.మహలనోబిస్

12.3 గణాంకశాస్త్ర నిర్వచనములు (Definitions of Statistics)

గణాంకశాస్త్రము (Statistics) అను పదము ఏకవచనము మరియు బహువచనము అను రెండు అర్థాలలో వాడుతున్నారు. ఏకవచనంలో దీని అర్థం గణాంక పద్ధతులు. ఏకవచన రూపంలో ఉపయోగించినపుడు దత్తాంశ వివరాల సేకరణ, సమర్పణ, విశ్లేషణ మరియు విపులీకరణ సులభంగా చేయడానికి సహాయపడతాయి. దీనిని బహువచన రూపంలో చెప్పినప్పుడు సంఖ్యా గణాంకాలు వాస్తవాల సేకరణను సూచిస్తుంది. సూక్ష్మకోణంలో దీనిని లెక్కింపు శాస్త్రము మరియు సగటుల శాస్త్రముగా నిర్వచించబడినది.

గణాంకశాస్త్రం - నిర్వచనాలు

"గణాంకశాస్త్రం అనునది అంచనాలు మరియు సంభావ్యతల విజ్ఞానశాస్త్రం"

– బోడింగ్టన్

"గణాంకశాస్త్రం అనేది సాంఖ్యా దత్తాంశాన్ని సేకరించడం, నిర్వహించడం, సమర్పించడం, విశ్లేషించడం మరియు విపులీకరించడం అవుతుంది"

– క్రాక్స్టన్ & కౌడెన్

12.4 గణాంకశాస్త్ర లక్షణాలు మరియు విధులు (Characteristics and Functions of Statistics)

i) **గణాంకాలు అంటే వాస్తవాల మొత్తం.** ఉదాహరణకు, ఒక సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌లోని సంఖ్యలను గణాంకాలు అని పిలవరు. కానీ ఇది గణాంకాలలో చేర్చబడి వరుస సంఖ్యలతో సుదీర్ఘ సంబంధాలను కలిగి ఉండును.

ii) **గణాంకాలు సంఖ్యాపరంగా లెక్కించబడతాయి,** అంచనా వేయబడతాయి మరియు వ్యక్తీకరించబడతాయి.

iii) **గణాంక సేకరణ ముందుగా నిర్ణయించిన ఉద్దేశ్యంతో క్రమబద్ధంగా ఉండాలి:** ఖచ్చితమైన సమాచారం పొందడానికి గణాంకాల సేకరణ యొక్క ఉద్దేశ్యాన్ని ముందే నిర్ణయించాలి.

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 261 10-03-2023 11:52:20

iv) **ఇది పోలిక కోసం వసతి కల్పించు ఒక సాంకేతికతగా ఉపయోగించగల సామర్థ్యం కలిగి ఉండాలి.** సగటులు, నిష్పత్తులు రేట్లు, గుణకాలు మొదలైన సాధనాల ద్వారా రెండు వేర్వేరు జతల వివరాల మధ్య పోలిక చేయగల సామర్థ్యం ఉండాలి.

గణాంకశాస్త్రం విధులు

- గణాంకాలు వాస్తవ రూపాలను ఖచ్చితమైన రూపంలో అందిస్తాయి.
- ఇది పెద్ద విషయాలను సులభతరం చేస్తుంది.
- ఇది పోలికను సులభతరం చేస్తుంది
- ఇది సూత్రీకరించడానికి మరియు పరీక్షించడానికి సహాయపడుతుంది.
- ఇది అంచనా వేయడానికి సహాయపడుతుంది
- సరియైన విధానాలను రూపొందించడంలో ఇది సహాయపడుతుంది.

12.5 గణాంకశాస్త్రం స్వభావము (Nature of Statistics)

వేర్వేరు గణాంకవేత్తలు మరియు ఆర్థికవేత్తలు గణాంకాల స్వభావం గురించిన అభిప్రాయాలలో విభేదిస్తున్నారు. కొందరు దీనిని సైన్స్ అని పిలుస్తారు మరికొందరు దీనిని ఒక కళ అని అంటారు.

మరోవైపు 'టిపెట్' గణాంకాలను ఒక విజ్ఞానశాస్త్రముగా మరియు ఒక కళగా పరిగణించారు.

12.6 గణాంకశాస్త్రం –పరిధి (Scope of Statistics)

గణాంకాలు అన్ని మానవ కార్యకలాపాలైన సామాజిక మరియు భౌతిక – జీవశాస్త్రం, వాణిజ్యం, విద్య, ప్రణాళిక, వ్యాపార నిర్వహణ, సమాచార సాంకేతికత మొదలైన వాటిలో అనువర్తింపబడ్డాయి.

గణాంకశాస్త్రం మరియు ఆర్థిక శాస్త్రం (Statistics and Economics):

వేతనాలు, ధరలు, ఉత్పత్తి, ఆదాయ పంపిణీ మరియు సంపద వంటి అనేక ఆర్థిక సమస్యలను పరిష్కరించడంలో గణాంకాల దత్తాంశం మరియు పద్ధతులు ఎంతగానో ఉపయోగపడతాయి.

గణాంకశాస్త్రం మరియు సంస్థలు (Statistics and Firms):

ఉత్పత్తి నాణ్యతా లక్షణాలకు అనుగుణంగా ఉందో లేదో తెలుసుకోవడానికి గణాంకాలు చాలా సంస్థలలో విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి.

గణాంకశాస్త్రం మరియు వాణిజ్యం (Statistics and Commerce):

గణాంకాలు విజయవంతమైన వాణిజ్యానికి జీవనాడి. ప్రస్తుత పరిస్థితులను ప్రదర్శించడానికి మరియు భవిష్యత్తులో జరిగే మార్పులను అంచనా వేయడానికి మార్కెట్ సర్వే ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

గణాంకాలు మరియు విద్య (Statistics and Education):

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా క్రొత్త కోర్సును ప్రారంభించడానికి, విధానాల సూత్రీకరణకు గణాంకాలు అవసరం. గత జ్ఞానాన్ని పరీక్షించడానికి మరియు క్రొత్త జ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి, పరిశోధన మరియు అభివృద్ధి పనులలో నిమగ్నమైన ప్రభుత్వ మరియు ప్రైవేట్ యాజమాన్యంలోని అనేక విద్యాసంస్థలు ఉన్నాయి. గణాంకాల ద్వారా మాత్రమే ఇవి సాధించుటకు సాధ్యమవుతాయి.

గణాంకాలు మరియు ప్రణాళిక (Statistics and Planning):

ప్రణాళికలో గణాంకాలు ఎంతో అవసరం. ఆధునిక ప్రపంచంలో, దీనిని "ప్రణాళికా ప్రపంచం" అని పిలుస్తారు. ప్రభుత్వంలోని దాదాపు అన్ని సంస్థలు సమర్థవంతమైన పని

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 262 10-03-2023 11:52:20

కోసం, విధాన నిర్ణయాలు రూపొందించడానికి మరియు అమలు చేయడానికి ప్రణాళిక సహాయం కోరుతున్నాయి. పై లక్ష్యాలను సాధించడానికి, వివరాలను విశ్లేషించడానికి మరియు వివరించడానికి వివిధ అధునాతన గణాంక పద్ధతులు ఉపయోగించబడతాయి. భారతదేశంలో, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో ప్రణాళికలో గణాంకాలు ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి, కానీ దత్తాంశముల నాణ్యత చాలా అశాస్త్రీయమైనది.

గణాంకాలు మరియు వైద్యం (Statistics and Medicine):

వైద్య శాస్త్రాలలో, గణాంక సాధనాలు విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి. క్రొత్త ఔషధం యొక్క సామర్థ్యాన్ని పరీక్షించడానికి లేదా రెండు మందులు లేదా రెండు ఔషధాల సామర్థ్యాన్ని పోల్చడానికి, రెండు నమూనాలు పరీక్షకు ఉపయోగించబడును. గణాంకాల యొక్క ఎక్కువ అనువర్తనాలు ప్రస్తుతం క్లినికల్ దర్యాప్తులో ఉపయోగించబడుతున్నాయి.

గణాంకాలు మరియు ఆధునిక అనువర్తనాలు (Statistics and Modern applications)

కంప్యూటర్ మరియు సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో ఇటీవలి పరిణామాలు గణాంకాలను వాటి నమూనాలను ఏకీకృతం చేయడానికి వీలు కల్పించాయి మరియు తద్వారా గణాంకాలను అనేక సంస్థల నిర్ణయాత్మక విధానాలలో భాగంగా మార్చాయి. అనుకరణ సమస్యలను పరిష్కరించడానికి అనేక సాఫ్ట్‌వేర్ ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి.

12.7 గణాంకాల పరిమితులు (Limitations of statistics)

మానవ కార్యకలాపాల యొక్క ప్రతి రంగాలలో దాని విస్తృత అనువర్తనంతో గణాంకాలు దాని స్వంత పరిమితులను కలిగి ఉన్నాయి. వాటిలో కొన్ని క్రింద ఇవ్వబడ్డాయి.

1. గుణాత్మక దృగ్విషయం యొక్క అధ్యయనానికి గణాంకాలు తగినవి కావు: గణాంకాలు ప్రాథమికంగా ఒక విజ్ఞానశాస్త్రం మరియు సంఖ్యా దత్తాంశ సమితితో వ్యవహరిస్తాయి. కాబట్టి పరిమాణాత్మక కొలతల అధ్యయనానికి ఇది వర్తిస్తుంది. వాస్తవానికి, సాధికారత, నాయకత్వం, నిజాయితీ, పేదరికం, మేధస్సు మొదలైన గుణాత్మక అంశాలను సంఖ్యాపరంగా వ్యక్తీకరించలేము మరియు ఈ గుణాత్మక దృగ్విషయాలపై గణాంక విశ్లేషణను నేరుగా ఉపయోగించలేము.

2. గణాంక సిద్ధాంతములు ఖచ్చితమైనవి కావు: గణిత మరియు భౌతిక శాస్త్రాలు ఖచ్చితమైనవని అందరికీ తెలుసు– కాని గణాంక సిద్ధాంతాలు ఖచ్చితమైనవి కావు మరియు గణాంక సిద్ధాంతాలు ఉజ్జాయింపులు మాత్రమే. గణాంక తీర్మానాలు విశ్వవ్యాప్తంగా నిజం కాదు. అవి సగటున మాత్రమే నిజం.

3. గణాంకాల పట్టిక దుర్వినియోగం కావచ్చు: గణాంకాలను నిపుణులు మాత్రమే ఉపయోగించాలి. లేకపోతే, గణాంక పద్ధతులు అనుభవం లేనివారి చేతిలో అత్యంత ప్రమాదకరమైన సాధనాలగును. అనుభవం లేని మరియు శిక్షణలేని వ్యక్తులు గణాంక సాధనాలను ఉపయోగించడం ద్వారా తప్పుడు నిర్ణయాలకు దారితీయవచ్చు.

4. సమస్యను అధ్యయనం చేసే అనేక పద్ధతుల్లో గణాంకాలు ఒకటి: గణాంక పద్ధతి సమస్యల యొక్క పూర్తి పరిష్కారాన్ని అందించదు. ఎందుకంటే దేశాల సంస్కృతి, తత్వశాస్త్రం, మతం మొదలైన వాటి నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకొని సమస్యలను అధ్యయనం చేయాలి. అందువల్ల గణాంక అధ్యయనం ఇతర ఆధారాలతో భర్తీ చేయాలి.

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 263 10-03-2023 11:52:20

12.8 గణాంకాల రకాలు (Types of Statistics)

గణాంకాలు ప్రధానంగా రెండు రకాలు, అవి: వివరణాత్మక గణాంకాలు మరియు అనుమితి గణాంకాలు.

వివరణాత్మక గణాంకాలు (Descriptive Statistics)

దత్తాంశము యొక్క సారాంశం మరియు వివరణకు అంకితమైన గణాంకాల శాఖను వివరణాత్మక గణాంకాలు అంటారు.

అనుమితి గణాంకాలు (Inferential Statistics)

నమూనా వివరాలను విశ్లేషణ చేసి దాని నమూనా గణాంకాలు తెలుసుకొనుట మూలముగా పూర్తి మొత్తం వివరాలను తీసుకొని ఉపయోగించు దత్తాంశమును అనుమితి గణాంకాలు అందురు.



వివరణాత్మక గణాంకాలు మరియు అనుమితి గణాంకాల మధ్య ప్రధాన తేడాలు (Major differences between Descriptive Statistics and Inferential Statistics)

క్రమ సంఖ్య	వివరణాత్మక గణాంకాలు (Descriptive statistics)	అనుమితి గణాంకాలు (Inferential statistics)
1.	ఇది అధ్యయనంలో ఉన్న మొత్తం వివరాలను వివరిస్తుంది.	ఇది నమూనా ఫలితం ఆధారంగా మొత్తం వివరాలను తీర్మానం చేస్తుంది.
2.	ఇది పదాలను వివరించడం మినహా చార్టులు, రేఖాచిత్రాలు, గ్రాఫ్‌ల ద్వారా డేటాను అర్థవంతమైన రీతిలో అందిస్తుంది.	ఇది ఫలితం ఆధారంగా పరికల్పనలను, పరీక్షలను అంచనా వేస్తుంది.
3.	ఇది డేటా యొక్క సారాంశాన్ని ఇస్తుంది.	ఇది నమూనాకు మించిన మొత్తం వివరాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది.

12.9 దత్తాంశము (Data)

దత్తాంశము అంటే పరిశీలనలు మరియు నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడే వాస్తవాలు లేదా సంఖ్యల గురించిన సేకరించిన సమాచారం. గణాంకశాస్త్రానికి ప్రాథమికమైనది దత్తాంశము. గణాంకశాస్త్రంలో దత్తాంశమును రెండు విస్తృత వర్గాలుగా వర్గీకరించారు. అవి:

1. పరిమాణాత్మక దత్తాంశము
2. గుణాత్మక దత్తాంశము

1. పరిమాణాత్మక దత్తాంశం (Quantitative data) అంటే కొలత యొక్క ఖచ్చితమైన యూనిట్లలో లెక్కించబడుతుంది. ఇవి వరుస కొలతలు లెక్కించదగిన పరిశీలనల లక్షణాలను సూచిస్తాయి. ఉదా॥ వయస్సు, ఆదాయం, సంస్థల సంఖ్య మొదలైనవి.

2. గుణాత్మక దత్తాంశం (Qualitative data) అనునది కొన్ని లక్షణాలను ఉన్నాయో లేదో మాత్రమే చెప్పగలము. ఉదా॥ లింగము జాతి. కొన్ని లక్షణాలను కొలవలేము. కానీ క్రమబద్ధీకరించవచ్చు. ఉదాహరణ నిజాయితీ అటువంటి గుణాత్మక లక్షణాలనే గుణాత్మక దత్తాంశము అందురు.

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 264 10-03-2023 11:52:20

(i) నామమాత్రపు దత్తాంశం (Nominal data) అంటే కొన్ని నాణ్యత లక్షణాల ప్రకారం ఒక నమూనా లేదా మొత్తమును కలిగి ఉన్న రెండు లేదా అంతకంటే ఎక్కువ వర్గాలు లేదా యూనిట్లుగా వర్గీకరించడం. విద్యార్థులను లింగం ప్రకారం వర్గీకరంచడం (పురుషులు మరియు స్త్రీలు), కార్మికులు వారి నైపుణ్యం ప్రకారం (నైపుణ్యం, మధ్యస్థ నైపుణ్యం మరియు నైపుణ్యం లేనివారు), మరియు ఉద్యోగులు వారి విద్యా స్థాయికి అనుగుణంగా (మెట్రిక్యులేట్లు, అండర్ గ్రాడ్యుయేట్లు మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్లు).

(i) రాంక్ డేటా అనునది కొలిచిన వివరాలను అంకెలలో ఇవ్వక వాటిని ర్యాంకులలో ఇస్తే ఆ వివరాలను ర్యాంక్ పద్ధతిలో కొలుచుట అంటారు. ఉదాహరణకు, విద్యార్థులు పొందిన మార్కులను 1,2,3..... వంటి వాటిని ర్యాంకింగ్ వివరాలు అంటారు. ఒక పరుగు పందెములో పాల్గొన్న వారికి పోటీలో గెలిచిన స్థానాలు మొదలగు వివరాలు ర్యాంకింగ్‌నకు ఉదాహరణ.

దత్తాంశ సేకరణ యొక్క వనరులు (Sources of Collection of data)

దత్తాంశం వనరులు ఆధారంగా, దత్తాంశమును రెండు రకాలుగా చూడవచ్చు. అనగా, ప్రాథమిక దత్తాంశం మరియు ద్వితీయ దత్తాంశం. రెండింటిని ఈ క్రింది విధంగా నిర్వచించవచ్చు.

(i) ప్రాథమిక దత్తాంశం (Primary data): ఇంతకు ముందు ఏ రూపంలో లేని, ప్రాథమిక వనరుల నుండి మొదటిసారిగా సేకరించబడిన దత్తాంశం. వాటి స్వభావం ప్రకారం, ఈ డేటా తాజావి మరియు ప్రజల నుండి మొదటిసారి మొత్తం వివరాలను లేదా నమూనాను సేకరిస్తుంది.

(ii) ద్వితీయ డేటా (Secondary data): అవి ఇప్పటికే ఏదో ఒక రూపంలో ఉన్నాయి. గుర్తించదగిన ద్వితీయ వనరులో ప్రచురించబడినవి లేదా ప్రచురించబడనివి. అవి సాధారణంగా ప్రచురించబడిన వనరుల నుండి లభిస్తాయి. అయితే అవి వాస్తవానికి అవసరమైన రూపంలో ఉండాల్సిన అవసరం లేదు. ఉదా॥ CSO, NSSO, RBI.... ల నుండి సేకరించిన దత్తాంశము.



దత్తాంశం ఆధారంగా వర్గీకరణ

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 265 10-03-2023 11:52:20

12.10 అంకమధ్యమము లేదా సగటు (Arithmetic mean or mean ($\bar{X}$))

కేంద్ర విలువను కేంద్ర స్థాన కొలత లేదా సగటు లేదా స్థానాల కొలత అంటారు. ఇందులో ఐదు సగటులు ఉన్నాయి. వాటిలో సగటు, మధ్యగతము మరియు బాహుళకములను సాధారణ సగటులని పిలుస్తారు. మిగతా రెండు సగటులు గుణోత్తర మధ్యమము మరియు హరాత్మక మధ్యమములను (Geometric Mean and Harmonic Mean).

సగటు అర్థం (Meaning of Average)

- ఇవ్వబడిన సమూహములోని అన్ని విలువలకు మధ్యస్తంగా ఉన్న విలువనే కేంద్ర స్థాన కొలత అని అంటారు.
- దత్తాంశములోని అన్ని విలువలకు ప్రాతినిధ్యం వహిస్తున్న విలువను సగటు అంటాం.
- విస్తృతంగా ఉపయోగించే సమితుల గుణాంకాల మొత్తమే ఆ సంఖ్యల కేంద్రము అనబడును.

పరిశీలనాంశాల మొత్తాన్ని పరిశీలనాంశాల సంఖ్యతో భాగిస్తే ఉత్పన్నమయ్యేదే ఒక చరరాశి యొక్క సగటు అని నిర్వచించబడింది. x అనే చరరాశి n విలువలకు $x_1, x_2 \ldots x_n$ అని అనుకొనండి. ఇప్పుడు x విలువల మొత్తాన్ని x విలువల సంఖ్యతో భాగిస్తే సగటు లభిస్తుంది.

$$\bar{X} = \frac{X_1+X_2+X_3+X_4+\cdots+X_n}{n} = \frac{1}{n}\sum_{i}^{n}=_1 X_i,$$

ఈ సూత్రం అవర్గీకృత లేదా ముడి దత్తాంశం కొరకు.

ఉదాహరణ 1: ఇవ్వబడిన దత్తాంశానికి సగటును లెక్కించండి 2,4,6,8, 10.

ప్రత్యక్ష విధానం $\bar{X} = \frac{\Sigma X}{n}$

ఇక్కడ ΣX = విలువల మొత్తం

N = అంశాల సంఖ్య

సాధన:

$$\bar{X} = \frac{2+4+6+8+10}{5} = \frac{30}{5} = 6$$

సూక్ష్మ పద్ధతి

సగటును కనుగొనటానికి సూత్రం

$$\bar{X} = A + \frac{\Sigma d}{n}$$

ఇక్కడ A= ఊహించిన సగటు లేదా X యొక్క ఏదైనా విలువ

d = ఊహించిన సగటు నుండి తీసుకొన్న విచలనాలు

ఉదాహరణ 2: ఒక విద్యార్థి 5 పాఠాలలో పొందిన మార్కులు 75,68,80,92 మరియు 56. అతని సగటు మార్కును కనుగొనండి.

సాధన:

X	d = X - A
75	7
68 → A	**0**
80	12
92	24
56	-12
మొత్తం	**31**

$$\bar{X} = A + \frac{\Sigma d}{n}$$

$$= 68 + \frac{31}{5}$$

$$= 68 + 6.2$$

$$= 74.2$$

12.11 క్రమ విచలనం(σ) (Standard Deviation)

కేంద్ర స్థాన కొలతలు ఒక దత్తాంశ వ్యాప్తిలో మధ్యస్త కేంద్ర విలువను మాత్రమే సూచిస్తుంది. కానీ కేంద్రం నుండి ప్రతి సంఖ్య ఎంత దూరంలో వ్యాపించి ఉందని వెల్లడించవు. సాధారణంగా

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 266 10-03-2023 11:52:20

పౌనఃపున్య పంపిణీ యొక్క ఈ లక్షణాన్ని విస్తరణ అంటాం. ఇటువంటి విస్తరణ గురించి మనకు విస్తరణ కొలతలు తెలియజేస్తుంది. విస్తరణ కొలతలు రెండు రకములు

1. సంపూర్ణ విస్తరణ కొలత (Absolute measure of dispersion)
2. సాపేక్ష విస్తరణ కొలత (Relative measure of dispersion)

సాపేక్ష విస్తరణ కొలతలు యూనిట్ల కొలతల నుండి మినహాయించబడ్డాయి. కాబట్టి బహుళ విస్తరణ కొలతలు వేర్వేరు యూనిట్లలో ఇచ్చినప్పటికీ, వాటిని పోల్చవచ్చును.

సంఖ్య పంపిణీ ఏ యూనిట్లలో ఇవ్వబడియున్నదో, అదే కొలతలలో విస్తరణ కొలతలు లెక్కించి ఇవ్వబడినచో వాటిని సంపూర్ణ విస్తరణ కొలతలు అని అంటారు.

క్రమ విచలనమును 1893వ సం॥లో కార్ల్ పియర్సన్ మనకు పరిచయం చేసినారు. క్రమ విచలనమును విస్తరణ వర్గముల సరాసరి వర్గమూలము (Root mean square Deviation) అని కూడా అంటారు. ఎందుకనగా, అంకగణిత సగటు నుండి వర్గవిచలనము యొక్క సరాసరి వర్గమూలమగును. ఇది ఖచ్చితమైన ఫలితాన్నిస్తుంది. క్రమ విచలనము యొక్క వర్గమును విస్తృతి (Variance) అని అంటారు.

నిర్వచనము

అంకగణిత సరాసరి నుండి ఇచ్చిన పరిశీలన విచలనం యొక్క, వర్గము యొక్క అంకగణిత సరాసరి యొక్క అనుకూల వర్గమూలముగా నిర్వచించబడినది.

క్రమ విచలనమును గ్రీకు అక్షరం **σ (sigma)** తో గుర్తించెదరు. ప్రతిరూప క్రమ విచలనమును 's' గా గుర్తించెదరు.

క్రమ విచలనమును లెక్కించు పద్ధతులు

వ్యక్తిగత శ్రేణిలో క్రమ విచలనాన్ని లెక్కించుటకు రెండు పద్ధతులు కలవు. అవి:

ఎ) వాస్తవ సగటు విచలనాలు

బి) ఊజ్జాయింపు సగటు విచలనం

$$\text{క్రమ విచలనం} = \sqrt{\left(\frac{\sum(x-\bar{x})^2}{n}\right)}$$

ఇక్కడ, $\bar{x}$ = పంపిణీ యొక్క సరాసరి విలువ

n = పరిశీలనల సంఖ్య.

దశలు:

1. ఇచ్చిన నమూనా ($\bar{X}$) నుండి వాస్తవ సగటును కనుగొనుము.
2. సగటు ($x = X - \bar{X}$) నుండి ప్రతి విలువకు విచలనాన్ని కనుగొనుము.
3. విచలనాలను వర్గము చేయుము మరియు వర్గ విచలనాల మొత్తమును కనుగొనము.
4. మొత్తం $\sum x^2$ ను పరిశీలన సంఖ్యతో భాగించుము. $\left(\frac{\sum x^2}{n}\right)$
5. $\left(\frac{\sum x^2}{n}\right)$ యొక్క వర్గమూలమే క్రమ విచలనం.

$$\sigma = \sqrt{\left(\frac{\sum x^2}{n}\right)} \quad \text{లేదా} \quad \sqrt{\left(\frac{\sum(x-\bar{x})^2}{n}\right)}$$

$$\frac{\sum x^2}{n} = \text{విస్తృతి} = \frac{\sum(x-\bar{x})^2}{n}$$

నమూనా పరిమాణం 30 కన్నా తక్కువగా ఉన్నప్పుడు, విస్తృతి $= \frac{\sum(x-\bar{x})^2}{n-1}$;

ఇక్కడ, n = పదముల సంఖ్య

ఉదాహరణ 1: క్రింద ఇచ్చిన నమూనా నుండి క్రమ విచలనాన్ని వాస్తవ సరాసరి పద్ధతి ద్వారా లెక్కించుము.. 25, 15, 23, 42, 27,25, 23, 25, మరియు 20.

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 267 10-03-2023 11:52:20

సాధన: క్రమ విచలనమును కనుగొను పద్ధతి

క్ర. సంఖ్య	విలువలు (X)	$X-\bar{X}$	$(X-\bar{X})^2$
1	25	25-25=0	0
2	15	15-25=10	100
3	23	23-25= -2	4
4	42	42-25=17	289
5	27	27-25=2	4
6	25	25-25=0	0
7	23	23-25=-2	4
8	25	25-25=0	0
9	20	20-25=-5	25
N=9	225	0	426

$$\bar{X} = \frac{225}{9} = 25$$

$$\sigma = \sqrt{\left(\frac{\sum(x-\bar{x})^2}{n}\right)} = \sqrt{\frac{426}{9}} = \sqrt{47.33}$$

σ = 6.88 జవాబు

ఉదాహరణ 2: ఇచ్చినటువంటి నమూనాకు సరాసరి పద్ధతి ద్వారా క్రమ విచలనాన్ని కనుగొనుము. 43, 48, 65, 57, 31,60, 37, 48, 78, 59

సాధన: ఉజ్జాయింపు సగటు నుండి క్రమ విచలనమును కనుగొను పద్ధతి

క్ర. సంఖ్య	(X)	d=X-A (A=57)	d^2
1	43	-14	196
2	48	-9	81
3	65	8	64
4	57	0	0
5	31	-26	676
6	60	3	9
7	37	-20	400
8	48	-9	81
9	78	21	441
10	59	2	4
N=10		$\sum d = -44$	$\sum d^2=1952$

$$\sigma = \sqrt{\frac{\sum d^2}{n} - \left(\frac{\sum d}{n}\right)^2} = \sqrt{\frac{1952}{10} - \left(\frac{-44}{10}\right)^2}$$

$$= \sqrt{195.2-19.36} = \sqrt{175.84} = 13.26,$$

జవాబు = 13.26

12.12 సహ సంబంధం / పరస్పర సంబంధం (Correlation (ϒ))

పరిచయం

సహసంబంధం అనేది రెండు కేదా అంతకంటే ఎక్కువ చలరాశుల యొక్క సహచలరాశులను విశ్లేషించడానికి సహాయపడే గణాంక సాధనం. సహసంబంధ గుణకం యొక్క గణనకు సర్. ఫ్రాన్సిస్ గాల్టన్ బాధ్యత వహించారు.

సహసంబంధ రకములు (Types of Correlation)


కార్ల్ పియర్సన్

సహసంబంధము అనేక రకములుగా వర్గీకరించడినది. సహ సంబంధమును వర్గీకరించడానికి మూడు ముఖ్యమైన మార్గాలు ఉన్నవి. అవి:

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 268 10-03-2023 11:52:21



రకము 1 : చలరాశుల మార్పు దిశ ఆధారముగా (Based on the direction of change of variables)

చలరాశులు మార్పు దిశ ఆధారంగా సహసంబంధాన్ని రెండు రకములుగా వర్గీకరించిరి. అవి: ధనాత్మక సహసంబంధము మరియు ఋణాత్మక సహసంబంధము.

ధనాత్మక సహసంబంధము
(Positive Correlation):

రెండు చలరాశుల యొక్క విలువలు ఒకే దిశలో పయనించిన దానిని ధనాత్మక సంబంధం అని అంటారు.

ఉదా 1: కుటుంబ ఆదాయం మరియు వ్యయం ఏకకాలంలో పెరిగినా లేదా తగ్గినా, దానిని ధనాత్మక సహసంబంధం అంటారు. ఉదా॥ $Y = a + bx$

ఋణాత్మక సహసంబంధము
(Negative Correlation):

చలరాశుల విలువలు వ్యతిరేక దిశలలో పయనించిన దానిని ఋణాత్మక సంబంధము అని అంటారు. ఉదా॥ $Y = a - bx$

ఉదా॥ వస్తువుల ధర మరియు డిమాండ్ వ్యతిరేక దిశలో ఉండును.

రకము II: అధ్యయనం చేసిన చలరాశుల సంఖ్య ఆధారంగా (Type II: Based upon the number of variables studied.)

అధ్యయనం చేసిన చలరాశుల సంఖ్య ఆధారంగా మూడు రకములుగా విభజించవచ్చును. అవి:

అ) సాధారణ సహసంబంధం (Simple Correlation)

ఆ) బహుళ సహ సంబంధం (Multiple Correlation)

ఇ) పాక్షిక సహ సంబంధం (Partial Correlation)

సాధారణ సహ సంబంధం
(Simple Correlation):

అధ్యయనం చేయుటకు రెండు చలరాశులను మాత్రమే తీసుకొనిన, దానిని సాధారణ సహ సంబంధం అని అంటారు.

బహుళ సహసంబంధం
(Multiple Correlations):

మూడు లేదా అంతకంటే ఎక్కువ చలరాశులను ఏకకాలంలో అధ్యయనం చేసిన, దానిని బహుళ సహసంబంధం అంటారు. ఉదా॥ డిమాండ్ పరిమాణాన్ని నిర్ణయించే అంశాలు

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 269 10-03-2023 11:52:21

$$Q_d = f(P, Pc, Ps, t, y)$$

ఇక్కడ Q_d డిమాండు పరిమాణమును, f కార్యకలాపాలను సూచించును.

P – పరిమాణ డిమాండ్

P_c – ప్రమేయం / సంబంధం పోటీ వస్తువుల ధర

P_s – వస్తువుల ధర

t రుచి మరియు ప్రాధాన్యత

y ఆదాయం

పాక్షిక సహసంబంధం: (Partial Correlation)

పాక్షిక సహసంబంధములో రెండు కన్నా ఎక్కువ చలరాశులు ఉన్న యెడల అందులో రెండు చలరాశులను మాత్రమే (మిగిలిన చలరాశులు స్థిరముగా నున్నవి – మార్పు లేకుండా అనుకొనిన) విశ్లేషించిన దానిని పాక్షిక సహసంబంధము అని అంటారు.

రకము III: రెండు చరరాశుల నిష్పత్తి స్థిరత్వంతో మార్పుల ఆధారంగా

చలరాశులు మరియు నిష్పత్తి మార్పు ఆధారంగా సహసంబంధము రెండు రకములుగా విభజింపబడినది. అవి: సరళ సహసంబంధము మరియు వక్రీయ సహసంబంధము.

సరళ సహసంబంధం: రెండు చలరాశుల మార్పు నిష్పత్తులు ఒకే పరిమాణములో ఉన్న యెడల దానిని సరళ సహసంబంధం అని అంటారు.

ఉదా॥ $Y = a + bx$

వక్రీయ సహసంబంధం: (Non Linear)

రెండు చలరాశుల మార్పు నిష్పత్తి ఒకే పరిమాణములో లేని యెడల దానిని వక్రీయ సహసంబంధం అని అంటారు.

ఉదా॥ $Y = a + bx^2$

సహసంబంధాన్ని అధ్యయనం చేసే పద్ధతులు

రెండు చలరాశులు సంబంధం కలిగి ఉన్నాయో లేదో నిర్ధారించే వివిధ పద్ధతులు

1. స్కాటర్ పటము పద్ధతి
2. రేఖా పటము పద్ధతి
3. కార్ల్ పియర్సన్ సహసంబంధ గుణకము
4. తక్కువ వర్గముల పద్ధతి

వీటిలో మొదటి రెండు రేఖా చిత్రములు. పటముల పరిజ్ఞానమును తెలుపుచున్నవి మిగిలినవి గణిత పద్ధతులు.

1. స్కాటర్ పటము పద్ధతి: (Scatter Diagram Method)

ఇచ్చిన చలరాశుల (Scatter) విలువలను రేఖా చిత్రములో గుర్తించి, ఆ విలువలు ఏ విధముగా విచలనము చెందియున్నవో వాటి యొక్క సంబంధము ఏ విధముగా ఉన్నదో పరిశీలన ద్వారా మనము సహసంబంధమును తెలుసుకొనవచ్చును.

స్కాటర్ పటము పద్ధతి యొక్క లాభములు

1) ఇది చాలా సులభమైన మరియు గణిత రహిత పద్ధతి

2) అది ఉపాంత విలువలచే ప్రభావితం కాదు.

3) రెండు చలరాశుల మధ్య సంబంధాన్ని కనుగొనడంలో ఇది మొదటి దశ.

స్కాటర్ పటము పద్ధతి యొక్క నష్టములు

స్కాటర్ పటము పద్ధతి ద్వారా చలరాశుల మధ్య సంబంధమును ఖచ్చితముగా లెక్కించుటకు వీలుకాదు. (కొన్ని సందర్భములలో తప్ప) వాటి మధ్య సంబంధము ఎక్కువగా ఉన్నదా లేక తక్కువగా ఉన్నదా అనుదానిని మాత్రమే మనము చెప్పగలము.

2. రేఖా పటము పద్ధతి (Graphic method)

ఈ పద్ధతిలో ఒకే రేఖాచిత్రములో మనము సహసంబంధ విశ్లేణకు ఎన్నుకొనబడిన చలరాశుల విలువలను గుర్తించి ఆయా చలరాశుల విలువలు x మరియు y లను సరళరేఖలో కలుపుము. X మరియు Y రెండు చలరాశులు ఒకే దిశలో పైకి లేదా క్రిందకి పయనించిన ఇందులో పరస్పర సంబంధము ధనాత్మకముగా ఉండును. X మరియు

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 270 10-03-2023 11:52:21



Y రెండు చలరాశులు వ్యతిరేఖ దిశలో పయనించిన ఇందులో పరస్పర సంబంధము ఋణాత్మకముగా ఉండును.



3. కార్ల్ పియర్సన్ యొక్క సహసంబంధ గుణకము: (Karl Pearson's Coefficient of Correlation)

కార్ల్ పియర్సన్ యొక్క పద్ధతి పియర్సన్ సహసంబంద గుణకముగా ప్రసిద్ధి చెందింది. దీనిని r అను చిహ్నంతో గుర్తించిరి. ఈ గుర్తు రెండు చలరాశులు X మరియు Y మధ్య గల సంబంధ పరిమాణమును మరియు సంబంధ దిశను గుర్తించును. కార్ల్ పియర్సన్ సహసంబంధ గుణక సూత్రము

AEWOB

$$1)\ r = \frac{N\Sigma XY - (\Sigma X)(\Sigma Y)}{\sqrt{N\Sigma X^2 - (\Sigma X)^2}\sqrt{N\Sigma Y^2 - (\Sigma Y)^2}}$$

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 271 10-03-2023 11:52:21

వాస్తవ సగటు లేదా ఊహించిన సగటు పదాల విచలనమును తీసుకోకుండా ప్రత్యక్ష పద్ధతి ద్వారా "r" విలువను కనుగొనవచ్చును.

2) r వాస్తవ సగటు నుండి విచలన పద్ధతి ద్వారా "**Deviation from actual mean**" విలువను కనుగొనవచ్చును.

$$r = \frac{\sum xy}{\sqrt{\sum x^2 \sum y^2}}$$ ఇచ్చట $x = (x-\bar{x})$, $y = (y-\bar{y})$

3) ఊహించిన సగటు పద్ధతి ద్వారా "r" విలువను కనుగొనవచ్చును.

$$r = \frac{N\sum dxdy - (\sum dx)(\sum dy)}{\sqrt{N\sum dx^2 - (\sum dx)^2}\sqrt{N\sum dy^2 - (\sum dy)^2}}$$

ఇచ్చట dx ఒక్కొక్క x విలువలో ఊహించిన సగటు విలువను తీసివేయుట. A (X-A) ఒక్కొక్క y విలువలో ఊహించిన సగటు విలువను తీసివేయుట θ (Y-B).

$\sum dxdy$ = x మరియు y రెండింటిని గుణించగా లభించు మొత్తము.

$\sum dx^2$ = ఊహించిన సగటు నుండి x శ్రేణిలోని యొక్క విచలనాల వర్గముల మొత్తం.

$\sum dy^2$= ఊహించిన సగటు నుండి y శ్రేణిలోని యొక్క విచలనాల వర్గముల మొత్తం.

$\sum dx$ = x విలువల మొత్తము.

$\sum dy$ = y విలువల మొత్తము.

సహసంబంధ గుణకమును లెక్కించు పద్ధతులు: (వాస్తవ సగటు పద్ధతి నుండి ప్రత్యక్ష మరియు విచలనం ద్వారా కనుగొనుట).

- **దశ-1** X మరియు Y చలరాశుల మొత్తము సగటును లెక్కించుట.
- **దశ -2** X మరియు Y విలువలు దాని దాని సగటు విలువల నుండి కనుగొనుము.
- **దశ-3** X విలువల వర్గమును Y లెక్కించి కూడుము (Squared deviation) అదేవిధముగా Y విలువల వర్గమును X లెక్కించి కూడుము.
- **దశ- 4** X యొక్క ప్రతి విచలనాన్ని యొక్క విచాలనాలతో గుణించిన 'xy' పొందవచ్చును. X,Y మొత్తమును కూడిన $\sum xy$ లభించును.
- **దశ-5** ఈ విలువలను సూత్రములో ప్రతిక్షేపించుము.

కార్ల్ పియర్సన్ యొక్క సహసంబంధ గుణకము - ముడి దత్తాంశం

ప్రత్యక్ష పద్ధతి	పరోక్ష పద్ధతి
చలరాశులను ఉపయోగించుట	వాస్తవ సగటు విచలన పద్ధతి

1 $$r = \frac{\sum xy}{\sqrt{\sum x^2 \sum y^2}}$$

$$r = \frac{N\Sigma XY - (\Sigma X)(\Sigma Y)}{\sqrt{N\Sigma X^2 - (\Sigma X)^2}\sqrt{N\Sigma Y^2 - (\Sigma Y)^2}}$$

ఇచ్చట $x = (x-\bar{x})$, $y = (y-\bar{y})$

2. వాస్తవ సగటు విచలన పద్ధతి

$$r = \frac{N\sum dxdy - (\sum dx)(\sum dy)}{\sqrt{N\sum dx^2 - (\sum dx)^2}\sqrt{N\sum dy^2 - (\sum dy)^2}}$$

2. ఊహించిన సగటు విచలన పద్ధతి

$dx = (x-\bar{x})$ మరియు $dy = (y-\bar{y})$

r ఊహించిన సగటులు

r ఆది బిందువు మార్పు వలన నష్టము లేదు. $-1 \le r \le +1$

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 272 10-03-2023 11:52:21

ప్రత్యక్ష పద్ధతి:

ఉదాహరణ 1: క్రింది నమూనాకు కార్ల్ పియర్సన్ సహసంబంధ గుణకాన్ని కనుగొని దానిని వివరించుము.

ధర :X	10	12	14	15	19
సరఫరా:Y	40	41	48	60	50

సాధన: ధరను X గాను, సరఫరాను Y గాను తీసుకొనుము.

పియర్సన్ సహసంబంధ గుణకం యొక్క విలువ				
ధర: X	సరఫరా: Y	XY	X^2	Y^2
10	40	400	100	1600
12	41	492	144	1681
14	48	672	196	2304
15	60	900	225	3600
19	50	950	361	2500
$\sum x = 70$	$\sum y = 239$	$\sum xy = 3414$	$\sum x^2 = 1026$	$\sum y^2 = 11685$

$$r = \frac{N\Sigma XY - (\Sigma X)(\Sigma Y)}{\sqrt{N\Sigma X^2 - (\Sigma X)^2}\sqrt{N\Sigma Y^2 - (\Sigma Y)^2}} \qquad r = \frac{(5 \times 3414) - (70 \times 239)}{\sqrt{(5 \times 1026) - (70)^2}\sqrt{5x11685 - (239)^2}}$$

$$r = \frac{17,070 - 16,730}{\sqrt{230 \times 1304}} \qquad r = \frac{340}{547.65} = +0.621$$

ఉత్పత్తి ధర మరియు ఉత్పత్తి సరఫరా ధనాత్మక సంబంధము కలిగియున్నది. ఉత్పత్తి ధర పెరిగినప్పుడు ఉత్పత్తి సరఫరా కూడా పెరుగుతుంది.

వాస్తవ సగటు పద్ధతి

ఉదా॥ -1: ఈ క్రింది నమూనాకు వాస్తవ సగటు పద్ధతిలో సహసంబంధ గుణకాన్ని అంచనా వేయుము.

కారు వయస్సు (సంవత్సరములలో)	3	6	8	9	10	6
సంవత్సరాంతపు నిర్వహణ ఖర్చులు (000 ₹)	1	7	4	6	8	4

సాధన:

$$r = \frac{\sum xy}{\sqrt{\sum x^2 \ \sum y^2}}$$ ఇచ్చట $x = x - \bar{x}$, $y = y - \bar{y}$

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 273 10-03-2023 11:52:21

క్రమ సంఖ్య	x	$x-\bar{x}$ $x-7=x$	$(x-\bar{x})^2=x^2$	Y	$y-\bar{y}$ $Y-5=y$	$(y-\bar{y})^2=y^2$	xy
1	3	-4	16	1	-4	16	16
2	6	-1	1	7	2	4	-2
3	8	+1	1	4	-1	1	-1
4	9	2	4	6	1	1	2
5	10	3	9	8	3	9	9
6	6	-1	1	4	-1	1	+1
	$\bar{x}\ \frac{42}{6}=7$	0	32	$\bar{y}\ \frac{42}{6}=7$	0	32	25

$$\sum x^2 = 32 \qquad \sum y^2 = 32 \qquad \sum xy = 25$$

సూత్రమును ఉపయోగించి

$$r = \frac{\sum xy}{\sqrt{\sum x^2\ \sum y^2}} = \frac{25}{\sqrt{32 \subseteq 32}} = \frac{25}{32} = 0.781$$

$r = 0.781$, సంవత్సరాల్లో కారు పాతబడుట వలన నిర్వహణ ఖర్చు కూడా పెరుగుతుంది. కారు వయస్సు మరియు దాని నిర్వహణ ధనాత్మక సంబంధం కలిగి ఉన్నది.

ఊహించిన సగటు విచలన పద్ధతి (Assumed Mean Deviation Method)

ఉదా॥ 1: క్రింది నమూనా నుండి X మరియు Y ల మధ్య కార్ల్ పియర్సన్ పరస్పర సంబంధ గుణకాన్ని కనుగొనుము.

X:	10	12	13	16	17	20	25
Y:	19	22	26	27	29	33	37

సాధన

ఊహించిన సగటు విచలన పద్ధతి సూత్రము

$$r = \frac{N\sum dxdy - (\sum dx)(\sum dy)}{\sqrt{N\sum dx^2 - (\sum dx)^2}\sqrt{N\sum dy^2 - (\sum dy)^2}}$$

క్రమ సంఖ్య	X	Y	(X-A)=dx	(Y-A)=dy	dx2	dy2	Dxdy
1	10	19	-6	-8	36	64	48
2	12	22	-4	-5	16	25	20
3	13	26	-3	-1	9	1	3
4	16	27	0	0	0	0	0
5	17	29	1	2	1	4	2
6	20	33	4	6	16	36	24
7	25	37	9	10	81	100	90
N=7	∑X=113	∑Y=193	∑(X-A)=1	∑(Y-A)=4	$\sum dx^2$=159	$\sum dy^2$=230	∑dxdy=187

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 274 10-03-2023 11:52:21

$$\bar{x}=\frac{\sum X}{N}=\frac{113}{7}=16\frac{1}{7}$$

$$\bar{y}=\frac{\sum Y}{N}=\frac{193}{7}=27\frac{4}{7}$$

ఊహించిన విలువలు A = 16 మరియు B = 27 అయిన dx = X – A ⇒X – 16 మరియు

dy = Y- A ⇒ Y – 27

$$\therefore r=\frac{N\sum dxdy-(\sum dx)(\sum dy)}{\sqrt{N\sum dx^2-(\sum dx)^2}\sqrt{N\sum dy^2-(\sum dy)^2}}$$

$$=\frac{7\times187-1\times4}{\sqrt{7\times159-(1)^2}\sqrt{7\times230-(4)^2}}$$

$$=\frac{1309-4}{\sqrt{1112}\sqrt{1610-16}}$$

$$=\frac{1305}{\sqrt{1112}\sqrt{1594}}=\frac{1305}{(33.34)(39.92)}$$

$$=\frac{1305}{1330.9}=0.9865 \qquad r=0.986$$

X మరియు Y ల మధ్య ధనాత్మక అధిక సహ సంబంధం కలిగియున్నది.

12.13 తిరోగమన విశ్లేషణ (Regression)

తిరోగమనం – అభివృద్ధి

'రిగ్రెషన్' అనే పదాన్ని మొట్టమొదటగా 1877లో ఫ్రాన్సిస్ గాల్టన్ ఉపయోగించారు.


ఫ్రాన్సిస్ గాల్టన్

అతడు తండ్రులు మరియు కుమారుల ఎత్తుల మధ్య గల సంబంధాన్ని అధ్యయనం చేసారు. ప్రత్యేకమైన ఎత్తు గల తల్లిదండ్రులకు జన్మించిన పిల్లల సగటు ఎత్తు మొత్తము పరిమాణ సగటు విలువను అనుసరించి వెళ్ళుటను ధృవీకరించారు. ఈ కారణము వలన దీనికి తిరోగమనం (రిగ్రెషన్) అని పేరు పెట్టారు. గాల్టన్ తిరోగమన చట్టం అతని స్నేహితుడు కార్ల్ పియర్సన్ చేత ధృవీకరించబడినది. అతను కుటుంబ సమూహాల సభ్యుల ఎత్తును వెయ్యికి పైగా నమూనాలతో సేకరించాడు. "రిగ్రెషన్" అనే పదానికి సాహిత్య అర్థం "సగటు వైపు వెనుకడుగు వేయడం."

తిరోగమనం (రిగ్రెషన్) అనునది చరరాశుల మధ్య గల సంబంధమును అధ్యయనం చేయుట. Y ఆధారిత చలరాశి అనియు, X స్వతంత్ర చలరాశి అనియు అనుకొనిన, రెండు చలరాశుల మధ్య ఉన్న సరళ సంబంధాన్ని Y పై X యొక్క తిరోగమన (రిగ్రెషన్) సమీకరణం Y తెలిసున X విలువకు అనుగుణంగా X విలువను అంచనా వేయవచ్చును. వివరించే పంక్తి తిరోగమనం లేదా తిరిగి వెళ్ళే ఈ ధోరణిని గాల్టన్ **'రిగ్రెషన్ లైన్'** అని పిలుస్తారు.

సహ సంబంధం మరియు తిరోగమనం మధ్య గల భేదములు

క్రమ సంఖ్య	సహసంబంధం	తిరోగమనం
1	రెండు లేదా అంతకన్నా ఎక్కువ చలరాశుల విలువలు ఒకే మార్గములో మార్పు చెందుచున్నవా లేదా వ్యతిరేఖ మార్గములో మార్గములో మార్పు చెందుచున్నవా అని పరిశీలించుట.	ఒక చలరాశి విలువలో మార్పు వేరొక చలరాశి విలువలో ఏ విధమైన మార్పును కలిగించునో దానిని తిరోగమనం అని అంటారు.
2	X మరియు Y చలరాశులు రెండూ యాధృచ్ఛిక చలరాశులు.	రెండు చలరాశులు యాదృచ్ఛిక చలరాశులు కావచ్చు.

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 275 10-03-2023 11:52:22

3	ఇది రెండు చలరాశుల మధ్య సంబంధం యొక్క స్థాయిని కనుగొంటుంది. కారణం మరియు ప్రభావ సంబంధమును తెలుపదు.	ఇది చలరాశుల మధ్య కారణం మరియు ప్రభావ సంబంధాన్ని సూచిస్తుంది. మరియు క్రియాత్మక సంబంధాన్ని ఏర్పరుస్తుంది.
4	ఇది రెండు చలరాశుల మధ్య సంబంధాన్ని పరీక్షించడానికి మరియు ధృవీకరించడానికి ఉపయోగించబడుతుంది మరియు పరిమిత సమాచారాన్ని ఇస్తుంది.	ధృకవీకరణతో పాటు, ఇచ్చిన విలువకు సంబంధించి, ఒక విలువ యొక్క అంచనా కోసం ఇది ఉపయోగించబడుతుంది.
5	పరస్పర సంబంధ గుణకమును సాపేక్ష కొలత అంటారు. సంబంధ పరిధి −1 నుండి +1 మధ్య ఉంటుంది.	తిరోగమన గుణకమును కూడా సాపేక్ష కొలత అంటారు. స్వతంత్ర విలువ మనకు తెలిసినప్పుడు ఆధారిత చలరాశి యొక్క విలువను కనుగొనవచ్చును.
6	రెండు చరలాశుల మధ్య నకిలీ సహసంబంధం ఉండును.	తిరోగమనములో ఎటువంటి నకిలీ తిరోగమనము లేదు.
7	ఇది పరిమిత అనువర్తనాన్ని కలిగి ఉంటుంది. ఎందుకంటే ఇది చలరాశుల మధ్య సరళ సంబంధానికి మాత్రమే పరిమితం చేయబడింది.	ఇది విస్తృత అనువర్తనాన్ని కలిగి ఉంటుంది. ఎందుకంటే ఇది చలరాశుల మధ్య సరళ మరియు నాన్ లీనియన్ (సరళము కాని) సంబంధాన్ని అధ్యయనం చేస్తుంది.
8	ఇది గణిత లెక్కింపుకు ఎక్కువగా ఉపయోగపడును.	ఇది గణిత లెక్కింపునకు విస్తృతముగా ఉపయోగించబడుతుంది.

రెండు తిరోగమన రేఖలు
(Two Regression lines)

$$X \text{ on } Y \Rightarrow X = a + by$$
$$Y \text{ on } X \Rightarrow Y = a + bx$$

ఒక చలరాశి విలువను వేరొక చలరాశి విలువకు అంచనా చేయుటనే తిరోగమన రేఖ అని అంటారు. రెండు చలరాశుల మధ్య ఉన్న సగటు సంబంధాన్ని ఈ రేఖ గణిత రూపములో తెలుపుచున్నది. తిరోగమన రేఖ ఒక చలరాశి యొక్క విలువకు ఇతర చలరాశి యొక్క ఏదైనా నిర్దిష్ట విలువకు ఉత్తమమైన అంచనాను ఇస్తుంది.

X మరియు Y విలువలపై మరియు Y విలువ X విలువపై ఆధారపడిన తిరోగమన సమీకరణములగును.

క్రింద ఇవ్వబడిన ఉదాహరణము ద్వారా వివరించబడినది.

ఇచ్చిన నమూనా నుండి Y విలువ X విలువపై మరియు Y విలువ X విలువపై ఆధారపడిన తిరోగమన సమీకరణములను కనుగొనుము.

$\bar{X}=12$, $\bar{Y}=10$, $\sigma y= 0.2$, $\sigma x =0.1$ మరియు $r = 0.85$

సాధన

X విలువ Y విలువపై ఆధారపడిన తిరోగమన రేఖా సమీకరణము

$$(X-\bar{X}) = r \times \frac{\sigma x}{\sigma y} \times (Y-\bar{Y})$$

ఇచ్చిన $\bar{X} = 12$, $\bar{Y} =10$

$r = 0.85$, $\sigma x = 0.1$ మరియు $\sigma y = 0.2$

ఇచ్చిన విలువలను సూత్రములో ప్రతిక్షేపించిన

$$(X-12) = 0.85 \times (0.1/0.2) \times (Y-10)$$
$$(X-12) = 0.85 \times (0.5) \times (Y-10)$$
$$X = 0.425 \times (Y-10) + 12$$

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 276 10-03-2023 11:52:22

$$X = 0.425Y - 4.25 + 12$$

$$X = 0.425Y + 7.75$$

X on Y

జవాబు $X = 0.425Y + 7.75$

Y విలువ X విలువపై ఆధారపడిన తిరోగమన రేఖ సమీకరణము

$$(Y-\bar{Y}) = r \times \frac{\sigma y}{\sigma x} \times (X-\bar{X})$$

ఇచ్చిన $\bar{X} = 12$, $\bar{Y} = 10$

$r = 0.85$, $\sigma x = 0.1$ మరియు $\sigma y = 0.2$

ఇచ్చిన విలువలను సూత్రములో ప్రతిక్షేపించిన

$$(Y-10) = 0.85 \times (0.2/0.1) \times (X-12)$$

$$(Y-10) = 0.85 \times (2) \times (X-12)$$

$$Y = 1.7 \times (X-12) + 10$$

$$Y = 1.7X - 20.4 + 10$$

$$Y = 1.7X - 10.4$$

Y on X

జవాబు $Y = 1.7X - 10.4$

12.14 ఆర్థిక కొలతల పరిచయము (Introduction To Econometrics)

ఆర్థిక కొలతల మూలాధారము

ఆర్థికవేత్తలు పురాతన కాలము నుండే వారి ఆలోచనలను గణాంకాలు మరియు చిత్రపటముల ద్వారా వివరించారు. నమూనాల సహాయంతో ద్రవ్య పరిమాణ సిద్ధాంతంలో గణిత సమీకరణాన్ని అభివృద్ధి చేసిన మొదటి వ్యక్తి ఇర్వింగ్ ఫిషర్ . నార్వే దేశానికి చెందిన ఆర్థిక మరియు గణాంకవేత్త రాగ్నార్ ఫ్రిస్ 1926లో గణితం.



నోబెల్ బహుమతి, 1969

ఆర్థికశాస్త్రము + గణితం = గణిత ఆర్థికశాస్త్రము

గణిత ఆర్థికశాస్త్రము + గణాంకముల నమూనా మరియు దాని పద్ధతులు = ఎకోనొమెట్రిక్స్ (అర్థశాస్త్ర కొలతలు)

(ఆర్థికశాస్త్రము + గణాంకములు + గణితం) + సంఖ్యా రూప నమూనా = ఎకోనొమెట్రిక్స్ (అర్థశాస్త్ర కొలతలు)

నిర్వచనములు

ఆర్థర్ ఎస్.గోల్డ్‌బెర్గర్ (**Arthur S. Goldberger**) మాటల్లో చెప్పాలంటే, "ఎకోనొమెట్రిక్స్/(ఆర్థిక శాస్త్ర కొలతలు) అనునది ఆర్థిక సిద్ధాంతము, గణితము, గణాంక అనుమితి మొదలగు సాధనములతో ఆర్థికశాస్త్ర అంశాలను విశ్లేషణ చేయు ఒక సాంఘికశాస్త్రం అగును.

గెర్‌హార్డ్ టిన్‌బెర్గన్ (**Gerhard Tinbergen**) ఆర్థిక కొలత అనునది ఆర్థికశాస్త్రమును గురించి కొన్ని ధృక్పథాల ఫలితంగా, ఆర్థిక విషయాలపై గణిత గణాంకాలను చొప్పించి గణిత ఆర్థికశాస్త్రములో నిర్మించిన ఆర్థిక నమూనాలకు అనుగుణమైన సంఖ్యా నైపుణ్యత పొందు ఒక పార్శ్వాంశము అగును.

హెచ్.థీల్ (**H Theil**) ప్రకారం, "ఆర్థికకొలత అనునది ఆర్థిక చట్టాలకు సంఖ్యా వివరాలను అందించునది".

రాగ్నార్ ఫ్రిస్చ్ (**Ragnar Frisch**) మాటలలో "పరిమాణాత్మక ఆర్థిక కొలతల సిద్ధాంతం మరియు గణాంక పరిశీలనలు అను రెండూ ఒకదానికొకటి పరస్పర సంబంధము కలిగియున్నవని" పేర్కొనెను.

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 277 10-03-2023 11:52:22



గణాంకశాస్త్రము, గణితశాస్త్రము మరియు ఆర్థిక శాస్త్రము అను మూడు పాఠ్యాంశాలను అనుసంధానము చేసి ఆర్థిక కొలతలు అను పాఠ్యాంశమును సృష్టించాడు. ఎకోనొమెట్రిక్స్ (oukovouia) రెండు గ్రీకు పదముల ఆధారముగా ఏర్పడినది. అవి: 'ఓకోవౌయా (uetpov) అంటే ఆర్థిక వ్యవస్థ మరియు 'యుట్పోవ్' (economic phenomena) అంటే కొలత.

ఎకోనొమెట్రిక్స్ ఆర్థిక విషయాలను అధ్యయనం చేసే స్వతంత్ర విభాగంగా ఉద్భవించింది.

ఆర్థిక కొలతలు అనునవి ఆర్థికశాస్త్రము, గణాంకాలు మరియు గణితశాస్త్రం మున్నగు మూడింటి అనుసంధానమగును. ఆర్థిక కొలత అనునది మూడు పాఠ్యాంశాల సమ్మేళనము. దీనిని వెన్‌చిత్రము మరియు చిత్ర ప్రాతినిధ్యము ద్వారా సులభముగా అర్థము చేసుకొనవచ్చును.

ఆర్థికకొలతల యొక్క లక్ష్యాలు (Objectives of Econometrics)

ఆర్థిక సిద్ధాంతానికి ఆచరణాత్మక విషయమును అందించడము ఆర్థికకొలతల సాధారణ లక్ష్యమగును. దీనికి కొన్ని నిర్ధిష్ట లక్ష్యాలు ఉన్నవి. అవి:

1. ఇది ఆర్థిక అంశాలను అంచనా వేస్తున్న రాబోయే కాలం యొక్క ప్రవర్తనను వివరించడానికి సహాయపడుతుంది.
2. ఇది చలరాశుల పైన లేదా చలరాశుల మధ్య పాత మరియు స్థిరపడిన సంబంధాలను నిరూపించడానికి సహాయపడుతుంది.
3. ఇది క్రొత్త సిద్ధాంతాలను మరియు క్రొత్త సంబంధాలను ఏర్పరచటానికి సహాయపడుతుంది.
4. ఇది పరామితి అంచనా వేయుటకు మరియు ప్రతిపాదనను పరీక్షించడానికి సహాయపడుతుంది.



ఈ మూడు పాఠ్యాంశముల సమ్మేళనమే ఆర్థిక కొలతలు అగును.

ఆర్థిక కొలతల పరిశోధన పద్ధతి స్థాయిలు (Methodology of Econometrics)

విస్తృతంగా చెప్పాలంటే, సాంప్రదాయ లేదా శాస్త్రీయ ఆర్థిక కొలత పద్ధతి ఈ క్రింది దశలను కలిగియున్నది. అవి:

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 278 10-03-2023 11:52:22

1. సిద్ధాంతం లేదా ప్రతిపాదనను చెప్పుట.
2. సిద్ధాంతం యొక్క గణిత నమూనాను నిర్మించుట.
3. సిద్ధాంతం యొక్క ఆర్థిక కొలత నమూనాను నిర్మించుట.
4. నమూనాను సేకరించుట.
5. ఆర్థిక కొలతల నమూనా మొత్తము లక్షణాలను అంచనా వేయుట.
6. పరికల్పన పరీక్ష
7. అంచనా లేదా ఊహ
8. నియంత్రణ లేదా విధాన ప్రయోజనాల కోసం నమూనాను ఉపయోగించుట.

ఆర్థిక కొలతల నిర్మాణము / పరిశోధన పద్ధతుల రేఖా చిత్రము (Flow Chart of Anatomy / Methodology of Econometrics)

ఆర్థిక కొలతల నిర్మాణ మాదిరి

ఆర్థిక సిద్ధాంతము

సిద్ధాంతమునకు గణిత నమూనా

సిద్ధాంతమునకు ఆర్థిక నమూనా

నమూనా

ఆర్థిక కొలత నమూనాను అంచనా వేయుట

పరికల్పన పరీక్ష

అంచనా లేదా ఊహ

నియంత్రణ లేదా విధాన ప్రయోజనాల కొరకు నమూనాను ఉపయోగించుట.

ఆర్థిక కొలతల నమూనాకు, గణిత మరియు గణాంక నమూనాలకు మధ్య గల వ్యత్యాసములు

1. గణిత ఆర్థిక శాస్త్రంలో నమూనాలు ఆర్థిక సిద్ధాంతాల ఆధారంగా అభివృద్ధి చెందినవి. అయితే, వాస్తవ నమూనా ద్వారా వాస్తవానికి ఆర్థిక సిద్ధాంతాల ప్రామాణికతను పరీక్షించడానికి ఆర్థిక సిద్ధాంతాల ఆధారంగా ఆర్థికకొలతల నమూనాలు అభివృద్ధి చేయబడినవి.
2. గణాంకాలలోని తిరోగమన విశ్లేషణ లోప పదములపై ఎక్కువ దృష్టి పెట్టదు, ఆర్థిక కొలతల నమూనా (మాదిరి) నిబంధనలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించును.

గణాంకాల తిరోగమనము

$$Yi = \beta_0 + \beta_1 X_i$$

ఆర్థిక కొలతల తిరోగమనము:

$$Yi = \beta_0 + \beta_1 X_i + U_i$$

(రెండు కంటే ఎక్కువ చలరాశులు ఉన్న యెడల)

లేదా $Y = \beta_0 + \beta_1 X_1 + \beta_2 X_2 + \beta_3 X_3 + U_i$

$\beta_0 + \beta_1$ అనుదానిలో U_i అనునది వివరించు భాగమగును. U_i అనునది తిరోగమనములో వివరించని భాగమగును. ఈ నమూనాలో విడిపోయిన అన్ని కారకముల మొత్తమును సూచించును. X కావున Y కారకమును నిర్లక్ష్యం చేయుటకు వీలుకాదు.

సరళ తిరోగమన నమూనా యొక్క అంచనాలు

1. వాటిలో కొన్ని యాదృచ్ఛిక చలరాశుల పంపిణీని సూచిస్తాయి.
2. వాటిలో కొన్ని U_i మరియు వివరణాత్మక చలరాశుల మధ్య సంబంధాన్ని సూచిస్తాయి. (పై ఉదాహరణలో ఇచ్చిన x_1, x_2, x_3)
3. విలువల పంపిణీ యొక్క అంచనాలను సాధారణ కమీస వర్గముల U_i పద్ధతిలో పేర్కొనిన యాదృచ్ఛిక చలరాశుల అంచనాలు అగును. U_i మరియు వివరణాత్మక చలరాశుల మధ్య సంబంధము మరియు వివరణాత్మక చలరాశులపై గల సంబంధము మున్నగువాటిని ఇతర అంచనాలు అని అంటారు.

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 279 10-03-2023 11:52:22

విలువల పంపిణీ యొక్క ప్రమేయాలను 'సామాన్య కనిష్ట వర్గమూల ప్రమేయాలు' (OLS) అంటారు. 'U_i' మరియు వివరణాత్మక చలరాశుల మధ్య గల సంబంధము వలన రూపొందిన మరియు వివరణాత్మక చలరాశుల మధ్య రూపొందు సంబంధాలను 'ఇతర ప్రమేయాలు' అంటారు.

అంచనాలు (Assumptions)

1. "U" అనునది యాదృచ్ఛిక నిజ చలరాశి, "U" విలువ అనుకూల, ప్రతికూల లేదా సున్నాగా అంచనా వేయవచ్చును. కావున "U" యొక్క సగటు సున్నా అవుతుంది.
2. విస్తృత విలువ "U" చలరాశికి స్థిరంగా ఉంటుంది.
3. "U" చలరాశి సాధారణ పంపిణీ కలిగి ఉన్నది.
4. సహచర విలువ U_i చలరాశికి ఏదైనా U_j చలరాశికి సున్నాగా ఉండును.
5. "U" చలరాశి వివరణాత్మక చలరాశుల నుండి స్వతంత్రంగా ఉంటుంది.
6. వివరణాత్మక చలరాశులను తప్పులు లేకుండా కొలుస్తారు.
7. వివరణాత్మక చలరాశులు సంపూర్ణ సరళరేఖ సంబంధం కలిగి యుండవు.
8. చరరాశులు అన్నియూ సరిగ్గా సమగ్రంగా ఉంటాయి.
9. సంబంధం సరిగ్గా గుర్తించబడింది మరియు పేర్కొనబడింది.
10. అనుబంధ కొలతలు సరళంగా ఉంటాయి.

12.15 అధికారిక గణాంకాలు (Official Statistics)

అధికారిక గణాంకాలు అనునవి ప్రభుత్వ సంస్థలు, అంతర్జాతీయ సంస్థలతో కూడిన ఇతర ప్రజాసంఘాలతో ప్రచురించబడినది అగును. ఇది పౌరుల జీవనానికి సంబంధించిన అనేక పరిమాణాత్మక లేదా గుణాత్మక సమాచారాన్ని ప్రచురిస్తుంది. అధికారిక గణాంకాలు ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి సమాచారమును ప్రచురిస్తుంది. ఇది ప్రభుత్వ విధానాలను అంచనా వేయుటకు ఉపయోగపడును. ప్రభుత్వ జవాబుదారీతనం పెరుగుతుంది.

గణాంక శాఖను కార్యాచరణ శాఖతో విలీనం చేసినప్పటి నుండి గణాంకాలు మరియు కార్యాచరణ మంత్రిత్వశాఖ 1999 నుండి ఒక స్వతంత్ర మంత్రిత్వ శాఖగా పనిచేయుచున్నది.

ఈ శాఖలో రెండు విభాగాలు కలవు. అవి: గణాంకాలు మరియు కార్యాచరణ శాఖ.



12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 280 10-03-2023 11:52:22

జాతీయ గణాంకాల కార్యాలయం (NSO) అని పిలువబడు గణాంకాల శాఖ యందు కేంద్ర గణాంకాల కార్యాలయం (CSO), కంప్యూటర్ కేంద్రము మరియు జాతీయ నమూనా సర్వే కార్యాలయం (NSSO) మొదలగు విభాగాలు కలవు.

కేంద్ర గణాంక కార్యాలయము (Central Statistical Office (CSO))

కేంద్ర గణాంక కార్యాలయము (CSO) అనునది జాతీయ గణాంక కార్యాలయము (NSO) యొక్క రెండు విభాగాలలో ఒకటి. దేశంలో గణాంక కార్యకలాపాల సమన్వయానికి మరియు గణాంక ప్రమాణాలను రూపొందించడానికి మరియు నిర్వహించడానికి ఇది బాధ్యత వహిస్తుంది. దీని కార్యకలాపాలలో జాతీయ ఖాతాల సంకలనం ఉన్నాయి. పరిశ్రమలు మరియు ఆర్థిక జనాభా గణనల వార్షిక సర్వే, పారిశ్రామిక ఉత్పత్తి సూచిక మరియు వినియోగదారు ధర సూచికల సంకలనం. ఇది వివిధ సామాజిక గణాంకాలు, శిక్షణ, అంతర్జాతీయ సహకారం, పారిశ్రామిక వర్గీకరణ మొదలైన వాటితో కూడా వ్యవహరిస్తుంది.

కేంద్ర గణాంక కార్యాలయమునకు డైరెక్టర్ జనరల్ నేతృత్వం వహిస్తారు, వీరికి జాతీయ ఖాతా విభాగము, సామాజిక గణాంక విభాగము, ఆర్థిక గణాంక విభాగము, శిక్షణ విభాగము మరియు నిర్వహణ మరియు ప్రచురణ విభాగములను చూసుకునే ఐదుగురు అదనపు డైరెక్టర్ జనరల్‌లు సహాయం చేస్తారు.

కేంద్ర గణాంక కార్యాలయము న్యూఢిల్లీలో ఉన్న పార్లమెంట్ వీధిలోని సర్దార్ పటేల్ భవనములో ఉన్నది. కేంద్ర గణాంక కార్యాలయము యొక్క పారిశ్రామిక గణాంక విభాగము కలకత్తాలో కలదు. కేంద్ర గణాంక కార్యాలయము యొక్క కంప్యూటర్ సెంటర్ న్యూఢిల్లీలోని ఆర్.కె. పురంలో ఉంది.

జాతీయ నమూనా సర్వే సంస్థ (National Sample Survey Organisation (NSSO))

జాతీయ నమూనా సర్వే కార్యాలయము అని పిలువబడే జాతీయ నమూనా సర్వే సంస్థ. ఇది భారత గణాంకాల మంత్రిత్వ శాఖ దిగువ గల ఒక సంస్థ. ఇది భారతదేశంలో అతిపెద్ద సంస్థ. ఇది సాధారణ సామాజిక–ఆర్థిక సర్వేలను నిర్వహిస్తుంది. ఇది 1950లో స్థాపించబడింది. NSSO లో నాలుగు విభాగాలు ఉన్నవి.

1. సర్వే రూపకల్పన మరియు పరిశోధన శాఖ (Survey Design and Research Division (SDRD))
2. ఫీల్డ్ ఆపరేషన్స్ విభాగం (Field Operations Division (FOD))
3. డేటా ప్రాసెసింగ్ విభాగం (Data Processing Division (DPD))
4. కో–ఆర్డినేషన్ అండ్ పబ్లికేషన్ విభాగం (Co-ordination and Publication Division (CPD))

కార్యాచరణ అమలులో మూడు విభాగాలు ఉన్నవి. అవి:

(i) ఇరవై అంశాల ప్రణాళిక

(ii) మౌలిక సదుపాయాల పర్యవేక్షణ మరియు ప్రణాళిక పర్యవేక్షణ

(iii) పార్లమెంట్ సభ్యుల ప్రాంతీయ అభివృద్ధి పథకము

ఈ మూడు విభాగాలతో పాటు, భారత ప్రభుత్వ తీర్మానం ద్వారా (MOSPI) జాతీయ గణాంక కమిషన్ అను ఒక స్వయం ప్రతిపత్తి సంస్థ సృష్టించబడినది. అనగా, ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ పార్లమెంటు చట్టం ద్వారా జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా భారతదేశ పార్లమెంటు చట్టంచే ప్రకటించబడింది.

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 281 10-03-2023 11:52:22

సారాంశము

మొదటి భాగం గణాంకాలు, ప్రకృతి, రకం మరియు పరిధి యొక్క అర్థంతో వ్యవహరిస్తుంది. డేటా, డేటా సోర్స్ మరియు దాని రకాలు గురించి సంక్లిప్త సమాచారం రెండవ భాగంలో ఇవ్వబడింది. ఈ అధ్యాయం యొక్క మూడవ భాగం x మరియు y అనే రెండు పరిమాణాత్మక చలరాశుల మధ్య సరళ అనుబంధం యొక్క బలం మరియు దిశను కొలిచే పరస్పర సంబంధం 'r' ను వివరిస్తుంది. నాల్గవ విభాగం తిరోగమనాన్ని వర్ణిస్తుంది. ఈ అధ్యాయం యొక్క చివరి భాగం ఎకోనొమెట్రిక్స్‌ను పరిచయం చేస్తుంది. తరువాత భారతీయ గణాంక వ్యవస్థ యొక్క సంస్థాగత నిర్మాణం సారాంశంలో ఇవ్వబడింది.

నమూనా ప్రశ్నలు

O6TZD

భాగము - అ

బహుళ ఎంపిక ప్రశ్నలు

1. గణాంకాలు' (statistics) అను పదాన్ని ఇలా ఉపయోగిస్తారు _____
   అ) ఏకవచనం
   ఆ) బహువచనం
   ఇ) ఏకవచనం మరియు బహువచనం
   ఈ) పైవి ఏవీ కావు
2. గణాంకాలను విజ్ఞానశాస్త్ర అంచనాలు మరియు సంభావ్యతలు అని ఎవరు పేర్కొన్నారు?
   అ) హోరేస్ సెక్రెస్ట్.
   ఆ) R.A ఫిషర్
   ఇ) యా-లున్-చౌ
   ఈ) బోడింగ్టన్
3. ద్వితీయ నమూనాలకు గల ఆధారములు _____
   అ) ప్రచురించిన ఆధారాలు
   ఆ) ప్రచురించని ఆధారాలు
   ఇ) ప్రచురించబడిన లేదా ప్రచురించని ఆధారాలు
   ఈ) (అ) మరియు (ఆ) రెండూ.
4. ప్రశ్నాపత్రాల ద్వారా సేకరించిన నమూనా _____
   అ) ప్రాథమిక నమూనా
   ఆ) ద్వితీయ నమూనా
   ఇ) ప్రచురించిన నమూనా
   ఈ) సమూహ నమూనా
5. సరళ సంబంధాన్ని కలిగియున్న రెండు చలరాశుల మధ్య సంబంధాన్ని కొలిచే పద్ధతి _____ అంటారు.
   అ) వాలు
   ఆ) అంతరాయం
   ఇ) సహసంబంధ గుణకం
   ఈ) తిరోగమన సమీకరణం
6. X మరియు Y రెండు చలరాశులు ఏకకాలంలో పెరిగిన లేదా తగ్గిన పరస్పర సంబంధ గుణకం ఎట్లుండును?
   అ) ధనాత్మకం ఆ) ఋణాత్మకం
   ఇ) సున్న ఈ) ఒకటి
7. స్కాటర్ రేఖా చిత్రంలోని ఒక చలరాశి పెరిగేకొద్దీ ఇంకొక చలరాశి తగ్గుచున్న యెడల r విలువ _____
   అ) సంపూర్ణ ధనాత్మకం
   ఆ) సంపూర్ణ ఋణాత్మకం
   ఇ) రుణాత్మకం
   ఈ) సున్న
8. సహసంబంధ గుణకం r విలువ వీటి మధ్య ఉండును.
   అ) 0 మరియు 1
   ఆ) −1 మరియు 0
   ఇ) −1 మరియు +1
   ఈ) −0.5 మరియు +0.5

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 282 10-03-2023 11:52:22

9. తిరోగమనం అను పదము వీరిచే ఉపయోగించబడింది.

అ) న్యూటన్ ఆ) పియర్సన్

ఇ) స్పియర్‌మాన్ ఈ) గాల్టన్

10. సాధారణ సరళ తిరోగమన విశ్లేషణ ఉద్దేశ్యం: _____

అ) ఒక చలరాశి నుండి వేరొక చలరాశి విలువను కనుగొనుట

ఆ) స్కాటర్ రేఖాచిత్రంలో ఉన్న బిందువులకు బదులుగా సరళ రేఖా చిత్రము గీయుట

ఇ) రెండు చలరాశులు ఎంతవరకు సరళంగా సంబంధము కలిగి ఉన్నవో తెలుసుకొనుట

ఈ) ఇచ్చిన ఆధారిత చలరాశి విలువతో స్వతంత్ర యాదృచ్ఛిక చలరాశి విలువను పొందుట

11. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ స్వతంత చలరాశుల ఆధారంగా ఆధారిత చలరాశి విలువను మనము అంచనా వేయు ప్రక్రియను _____ అంటారు.

అ) సహసంబంధం ఆ) తిరోగమనము

ఇ) అవశేషము ఈ) వాలు

12. Y = 2 - 0.2X అయితే, Y అంతర ఖండము విలువ _____ కు సమానము.

అ) −0.2 ఆ) 2

ఇ) 0.2 X ఈ) పైవన్నీయూ

13. $Y=\beta_0+\beta_1X$, అను తిరోగమన సమీకరణములో Y అనునది _____

అ) స్వతంత్ర చలరాశి ఆ) ఆధారిత చలరాశి

ఇ) నిరంతర చలరాశి ఈ) పైవి ఏవీ కావు

14. $Y=\beta_0+\beta_1X$, అను తిరోగమన సమీకరణములో X అనునది

అ) స్వతంత్ర చలరాశి ఆ) ఆధారిత చలరాశి

ఇ) నిరంతర చలరాశి ఈ) పైవి ఏవీ కావు

15. ఆర్థిక కొలతల అనుసంధానము _____

అ) ఆర్థికశాస్త్రం మరియు గణాంకాలు

ఆ) ఆర్థికశాస్త్రం మరియు గణితశాస్త్రం

ఇ) ఆర్థికశాస్త్రం, గణితశాస్త్రం మరియు సాంఖ్యాకశాస్త్రం (గణాంకాలు)

ఈ) పైన ఉన్నవి ఏవీ కావు

16. ఆర్థికకొలతఅనుపదమునుఉపయోగించినవారు

అ) ఫ్రాన్సిస్ గాల్టన్

ఆ) రాగ్నార్ ఫ్రిష్

ఇ) కార్ల్ పియర్సన్

ఈ) స్పియర్స్‌మాన్

17. ఆర్థిక కొలతల ముడి పదార్థాలు _____

అ) నమూనా ఆ) వస్తువులు

ఇ) గణాంకాలు ఈ) గణితం

18. తిరోగమన సమీకరణములో Uiin అను పదం _____ అగును.

అ) అవశేషాలు ఆ) ప్రామాణిక లోపం

ఇ) యాదృచ్ఛిక లోపం ఈ) ఏవీ కాదు

19. Ui అను పదమును ఏ ప్రాతినిధ్యం కొరకు ప్రవేశపెట్టారు?

అ) వదిలివేయబడిన చరరాశి

ఆ) ప్రామాణిక లోపం

ఇ) పక్షపాతము

ఈ) నిరంతరముకాని చరరాశి

20. ఆర్థిక కొలతల సమ్మేళనం

అ) 3 పార్శ్వాంశములు ఆ) 4 పార్శ్వాంశములు

ఇ) 2 పార్శ్వాంశములు ఈ) 5 పార్శ్వాంశములు

సమాధానాలు

1	2	3	4	5	6	7	8	9	10
ఇ	ఈ	ఈ	అ	ఇ	అ	ఇ	ఇ	ఈ	అ
11	12	13	14	15	16	17	18	19	20
ఆ	ఆ	ఆ	అ	ఇ	ఆ	అ	ఇ	అ	అ

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 283 10-03-2023 11:52:23

భాగము – ఆ

క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములిమ్ము.

21. గణాంకాలు అనగానేమి?
22. గణాంకాల రకాలను పేర్కొనుము.
23. అనుమితి గణాంకాలు అనగానేమి?
24. నమూనా రకాలను పేర్కొనుము.
25. సహసంబంధాన్ని నిర్వచింపుము.
26. తిరోగమనమును నిర్వచింపుము.
27. ఆర్థిక కొలతలు అనగానేమి?

భాగము – ఇ

క్రింది ప్రశ్నలకు ఒక పంక్తిలో సమాదానములిమ్ము.

28. గణాంకాల విధులను పేర్కొనుము.
29. క్రింది నమూనాకు క్రమ విచలనమును కనుగొనుము.

14, 22, 9, 15, 20, 17, 12, 11 (సమాధానం 4.18)

30. వివిధ రకాల సహసంబంధాలను పేర్కొని వివరించుము.
31. తిరోగమన విశ్లేషణ ఉపయోగములను పేర్కొనుము.
32. ఆర్థిక కొలతల లక్ష్యాలను పేర్కొనుము.
33. ఆర్థిక కొలతల నమూనాలతో ఆర్థిక సమూనాలను వేరుపరుచుము.
34. భారతదేశంలో ఉన్న ముఖ్యమైన గణాంక సంస్థల (కార్యాలయాలు) ముఖ్యత్వమును చర్చించుము.

భాగము– ఈ

క్రింది ప్రశ్నలకు సమాధానములిమ్ము.

35. గణాంకాల స్వభావం మరియు పరిధిని వివరించుము.
36. క్రింది నమూనాకు కార్ల్ పియర్సన్ సహసంబంధ గుణకమును కనుగొనుము.

ఉత్పత్తి డిమాండ్ X:	23	27	28	29	30	31	33	35	36	39
ఉత్పత్తి అమ్మకం Y:	18	22	23	24	25	26	28	29	30	32

జవాబు: r=0.9955)

37. క్రింది నమూనాలో Y పై X మరియు X పై తిరోగమన సమీకరణమును కనుగొనుము.

Y:	45	48	50	55	65	70	75	72	80	85
X:	25	30	35	30	40	50	45	55	60	65

(జవాబు: Y = 0.787X + 7.26, మరియు X =0.87Y + 26.65)

38. ఆర్థిక శాస్త్రంలో ఆర్థిక కొలతల యొక్క అనువర్తనాన్ని వివరించుము.

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 284 10-03-2023 11:52:23

కార్యాచరణ

1. మీ పాఠ్యపుస్తకాలైన ఆర్థికశాస్త్రం, వాణిజ్య శాస్త్రం, చరిత్ర , తమిళం మరియు ఇంగ్లీష్ పుస్తకాల పేజీల సంఖ్యను లెక్కించి, తనిఖీ చేసి, నమూనాను తయారుచేయుము.

పరిశీలనా గ్రంథాలు

1. Agarwal.D.R (2003)"Statistics for Economists" Vrinda Publications (P) Ltd New Delhi,
2. Christopher Dougherty (2007), Introduction to Econometrics, Oxford University Press, 3rd edition, Indian Edition.
3. Greene W.H., (2003) Econometric analysis , 5ed., Prentice Hall,
4. Gujarati.N and Sangeetha (2012) Basic Econometrics, McGraw Hill, Indian Reprint
5. Gupta.S.P, Gupta.M.P (1998) "Business Statistic" Sultan Chand & Sons. 16th revised) enlarge edition.
6. Gupta.S.P(2012), "Statistical method" Sultan Chand, New Delhi.
7. Jan Kmenta (2008), Elements of Econometrics, Indian Reprint, Khosla Publishing House, 2nd edition.
8. Kapur.J.N&Saxena,H.C (2001) "Mathematical statistics" Sultan chand and Company Ltd., New Delhi.
9. Koutsoyiannis.A, Theory of Econometrics , Indian Reprint, Replika Press Pvt. LtdKundli
10. Maddala G.S. 1992 , Introduction to econometrics , 2ed., Macmillan
11. Mehta.B.C&KrantiKapoor(2005), Fundamental of Econometrics, Second Revised Edition, Himalaya Publishing House.
12. Phillips,C(2002)"Statistics – I Economics, management, Finance and the social science" Published by University of London Press, University of London.
13. Vittal P.R (1986), "Business mathematics and statistics," Marghan Publications Madras.

12th_Economics_Telugu_Medium_Chapter_12.indd 285 10-03-2023 11:52:23

పదశోశము

Accelerator	వేగ వర్ధిణి (త్వరణ సూత్రం)
Balance of trade	వాణిజ్య ప్రాప్తి (విదేశీ వాణిజ్య స్థితి)
Balance of payments	చెల్లింపుల ప్రాప్తి (చెల్లింపు శేషం)
Budget	ఆదాయ వ్యయ ప్రణాళిక
Budgetary deficit	బడ్జెట్ లోటు (ఆర్థిక లోటు)
Commercial Banks	వాణిజ్య బ్యాంకు
Central Bank	కేంద్ర బ్యాంకు
Credit creation	ఋణ సృష్టి
Cash Reserve Ratio	నగదు నిల్వ నిష్పత్తి
Capitalism	పెట్టుబడిదారి వ్యవస్థ
Capital formation	మూలధన ఏర్పాటు
Capital	మూలధనము
Consumption function	వినియోగ ప్రవృత్తి (వినియోగ విధి)
Comparative cost advantage	తులనాత్మక వ్యయ ప్రయోజనం
Customs union	సుంక సంఘము (సుంక సమితి)
Common market	సాధారణ మార్కెట్టు
Capital accumulation	మూలధన సేకరణ
Casino capitalism	జూద పెట్టుబడి విధానము
Crony capitalism	సన్నిహిత పెట్టుబడిదారీ విధానము
Credit control	ఋణ కట్టుబాటు
Credit Rationing	ఋణ కోటా
Correlation co-efficient	సహసంబంధ గుణకము
Development	అభివృద్ధి
Disposable income	వ్యయార్హ ఆదాయం
Deflation	ప్రతి ద్రవ్యోల్బణం
Disinflation	ద్రవ్యోల్బణ రాహిత్యం
Demonetization	నగదు చెలామణి రద్దు (నగదు ఉపసంహరణ)
Devaluation	ద్రవ్య విలువ తగ్గింపు
Developing countries	అభివృద్ధి చెందుతున్న దేశాలు
Developed countries	అభివృద్ధి చెందిన దేశాలు
Demand deposit	డిమాండ్ డిపాజిట్
Economics	ఆర్థికశాస్త్రము
Exchange rate	మార్పిడి రేటు

13_12th_Economics_Telugu_Medium_Author.indd 286 08-02-2023 11:35:39

Exchange control	మార్పిడి రేటు నియంత్రణ
Economic union	ఆర్థిక సమితి
Eco system	పర్యావరణము
Econometrics	ఆర్థిక కొలతలు
Face value	ముఖ విలువ
Foreign country	విదేశము
Fiscal policy	కోశ విధానము
Finance commission	ఆర్థిక సంఘము
Fiscal deficit	ద్రవ్యలోటు
Free Trade Area	స్వేచ్ఛా వాణిజ్య ప్రదేశము
Firm	సంస్థ
Growth	పెరుగుదల
General agreement on tariffs and trade	సుంకము మరియు వాణిజ్య సంబంధమైన సాధారణ ఒప్పందము
Goods and services Tax	వస్తువుల మరియు సేవల పన్ను
Industry	పరిశ్రమ
Investment	పెట్టుబడి
Intrinsic value	అంతర్గత విలువ
Inflation	ద్రవ్యోల్బణం
Induced investment	ప్రేరేపిత పెట్టుబడి
International economics	అంతర్జాతీయ ఆర్థికశాస్త్రము
International monetary fund	అంతర్జాతీయ ద్రవ్య నిధి
Indicative planning	నిశ్చిత /ప్రయోగ ప్రణాళిక
Imperative planning	అత్యవసర ప్రణాళిక
Incidence of Taxation	పన్ను భారం
IDBI	భారతదేశ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు
Laissez – Faire capitalist economy	ప్రభుత్వ ప్రమేయంలేని పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ
Liquidity	ద్రవ్యత్వం
Macro economics	స్థూల ఆర్థిక శాస్త్రము
Mixed economy	మిశ్రమ ఆర్థిక వ్యవస్థ
Marginal propensity to consume	ఉపాంత వినియోగ ప్రవృత్తి
Marginal propensity to save	ఉపాంత పొదుపు ప్రవృత్తి
Multiplier	గుణకము
Multilateral Trade Agreement	బహుళ పాక్షిక వాణిజ్య ఒప్పందము
Monetary policy	ద్రవ్య విధానము
Moral suasion	నైతిక సూచన
Measure of central Tendency	కేంద్ర ఉన్ముఖత కొలత
Measure of dispersion	విక్షేపణ కొలత

13_12th_Economics_Telugu_Medium_Author.indd 287 08-02-2023 11:35:39

National Income	జాతీయ ఆదాయం
Negative externalities	ప్రతికూల బాహ్యతలు
NABARD	జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణ అభివృద్ధి బాంకు
Omitted variable	విస్మరించిన చలరాశులు
Personal income	వ్యక్తిగత ఆదాయం
Per capita income	తలసరి ఆదాయం
Proportional Tax	దామాషా పన్ను / అనుపాత పన్ను
Progressive Tax	ప్రగతిశీల పన్ను
Public Debt	ప్రభుత్వ ఋణం
Positive externalities	అనుకూల బాహ్యతలు
Patrimonial capitalism	వారసత్వ (పితృస్వామ్య) పెట్టుబడిదారీ విధానము
Planning commission	ప్రణాళికా సంఘము
Primary data	ప్రాథమిక దత్తాంశము
RRB	ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు
Regression Coefficients	తిరోగమన గుణకములు
Subjective factors	ఆత్మాశ్రయ కారకాలు
Stagflation	స్తబ్ధత
Speculation	ఊహా వాణిజ్యము
Special Drawing Rights	ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు
Sustainable development	స్థిరమైన అభివృద్ధి
Social justice	సాంఘిక న్యాయము
Statutory liquidity Ratio	చట్టపూర్వక ద్రవ్యత్వ నిష్పత్తి
Statistics	సాంఖ్యకశాస్త్రం / గణాంక శాస్త్రం
Secondary data	ద్వితీయ దత్తాంశ వివరాలు
Terms of Trade	వాణిజ్య నిబంధనలు
Trade Blocs	వాణిజ్య కూటములు
Tax evasion	పన్ను ఎగవేత
Tax avoidance	పన్ను తప్పించుట
Time deposit	కాలపరిమితి డిపాజిట్
Underdeveloped Countries	అభివృద్ధి చెందని దేశాలు/ బడుగు దేశాలు
Undeveloped Countries	అభివృద్ధి చెందని దేశాలు
Vicious circle of poverty	పేదరిక విష వలయము
World Bank	ప్రపంచ బ్యాంకు
World Trade Centre	ప్రపంచ వాణిజ్య కేంద్రము
World Trade Organisation	ప్రపంచ వాణిజ్య సంస్థ

13_12th_Economics_Telugu_Medium_Author.indd 288 08-02-2023 11:35:39

Higher Secondary - Class XII - Economics
List of Reviewers & Translators
TELUGU MEDIUM

Academic Coordinators

Dr. M.Ethirajulu,
Senior Lecturer,
SCERT,
Chennai-6.

K.Chandrasekaran,
Lecturer, DIET,
Chennai.

Reviewers

V. Harinath,
P.G.T. (Economics),
G.H.S.S. Uthokottai,
Thiruvallur District

T. Gangulappa,
P.G.T. (Economics`),
G.H.S.S. Pallipattu,
Thiruvallur District

K. Penchil rao
P.G.T. (Economics),
Chennai Girls Higher Scecondary School
Rottler Street, Chennai

K. Jayanthi,
P.G.T. (Economics),
G.H.S.S. K.G. Kandigai,
Thiruvallur District

B. Leelavathy
P.G.T. (Economics),
Dr R.K.B. G.BH.S.S, Thiruthani,
Thiruvallur District

Translators

M. Chandra Sekar,
P.G.T. (Economics)
Govt. H.S.S, Kelamangalam,
Krishnagiri District.

V. Choodesh,
P.G.T. (Economics)
Govt. H.S.S. Thalli,
Krishnagiri District.

P. Manjunath,
P.G.T. (Economics)
Govt. B.H.S.S, Denkanikottai,
Krishnagiri District.

S. Umapathy,
P.G.T. (Economics)
R.V. Govt. B.H.S.S, Hosur,
Krishnagiri District.

M. Sukanya,
B.T. (History)
Govt. High School, Nerigam,
Krishnagiri District.

V. Iyyappa,
S.G.T.
PUP School, Medimuthukota,
Thally Block,
Krishnagiri District.

R. Ramesh,
B.T. (Telugu)
G.H.S, Vannalavadi,
Krishnagiri District.

V. Murali,
B.T. Assistant
G.H.S, Muthali,
Krishnagiri District.

ICT

D. Vasuraj
P.GT. & H.O.D., (Maths),
KRM Public School, Chennai.

EMIS Technology Team

R.M. Satheesh
State Coordinator Technical,
TN EMIS, Samagra Shiksha.

K.P. Sathya Narayana
IT Consultant,
TN EMIS, Samagra Shikaha

R. Arun Maruthi Selvan
Technical Project Consultant,
TN EMIS, Samagra Shiksha

Wrapper Design

Kathir Arumugam

In-House QC

Yogesh
Mathan Raj
Jerald Wilson
Reajesh Thangappan
Balasubramani

Co-ordinator

Ramesh Munisamy

Typist

M. Madhavi, SCERT.

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.

Printed by offset at:

13_12th_Economics_Telugu_Medium_Author.indd 289 08-02-2023 11:35:39

NOTES

13_12th_Economics_Telugu_Medium_Author.indd 290 08-02-2023 11:35:39